GOVERNMENT OF TAMIL NADU

పదకొండవ తరగతి

HIGHER SECONDARY FIRST YEAR

అర్థశాస్త్రము

ECONOMICS

TELUGU MEDIUM

Department of School Education

Untouchability is Inhuman and a Crime

11th_Economics_Telugu_Medium_Introduction.indd 1 17-03-2023 11:31:56

Government of Tamil Nadu

First Edition - 2021

Revised Edition - 2022, 2023

Reprint - 2024

(Published under New Syllabus)

Content Creation

State Council of Educational
Research and Training
© SCERT 2021

Printing & Publishing

Tamil NaduTextbook and Educational
Services Corporation

www.textbooksonline.tn.nic.in

11th_Economics_Telugu_Medium_Introduction.indd 2 17-03-2023 11:31:56

HOW TO USE THE BOOK?

Chapter content	It presents a complete overview of the chapter
Introduction	Summary of the presentation in every chapter
Objectives	Goals to transform the class room processes into learner centric with a list of bench marks
Think and Do	Amazing facts and rhetorical questions to lead students to economic inquiries
Boxes	Additional inputs to the content is provided
Activity	Directions are provided to students to conduct activities in order to explore and enrich the concept.
	To motivate the students to further explore and enrich the concept
ICT	To improve the computer based learning skills.
Tables	Give the values derived from functions which are graphed in the diagrams
Concept Diagrams	Conceptual diagrams that depict relationships between concepts to enable students to learn the content schematically.
Diagrams	To illustrate the situations.
Glossary	Explanation of scientific terms
Model Question Papers	For Evaluation
References	List of related books for further details of the topic
Web links	List of digital resources

11th_Economics_Telugu_Medium_Introduction.indd 3 17-03-2023 11:31:57

11th_Economics_Telugu_Medium_Introduction.indd 4

CAREER GUIDANCE

CAREER PROSPECTS IN ECONOMICS

The career prospects for economics graduates are many. Numerous fields are waiting for economic graduates both in public as well as private sectors. In the government sector, one may try for Indian Economic Services, jobs in Reserve Bank of India, PSUs and other public sector banks. All these jobs have wonderful career options. These jobs give social prestige along with financial stability. Private sector also offers jobs for economic graduates in the fields like private banks, MNCs, BPOs, KPOs, Business journals and newspapers. A good opportunity is also waiting for economic students in higher education. One can pursue Ph.D. in economics to enter into the field of teaching in schools, colleges and universities and research in hundreds of Research Institutes and funding agencies – national & international.

One makes a successful career as a Corporate Lawyer after BA in economics followed by LLB. BA in economics and MBA placed one at a better position in the private sector. Economic Journalism is another shining area for job perspective.

FAMOUS UNIVERSITIES AND COLLEGES OFFERING ECONOMICS

There are many institutes, colleges and universities that have economics in its BA, MA and Ph.D. level courses. Here are the lists of institutions offering economics. One can easily see other information related with the respective universities/colleges/institutes with their given website.

Delhi School of Economics www.econdse.org	**Sri Ram College of Commerce** www.srcc.edu	**University of Delhi, South Campus** www.south.du.ac.in	**University of Agriculture Science** www.uasbangalore.edu.in
Jawaharlal Nehru University, Delhi www.jnu.ac.in	**St. Stephen College, Delhi** www.ststephens.edu	**University of Bombay** www.mu.ac.in	**Ravenshaw University, Cuttack** www. ravenshawuniversity.ac.in
IIT Kanpur www.jnu.ac.in	**Madras School of Economics** www.mse.ac.in	**BITS –Pilani** www.bits-pilani.ac.in	**Gokhale Institute of Economics & Politics, Pune** www.gipe.ac.in
IIT Madras https://www.iitm.ac.in	**Presidency College, Kolkata** www.presiuniv.ac.in	**Indian Statistical Institute, Kolkata Bangalore** www. isical.ac.in	**Symbiosis School of Economics** www.sse.ac.in
Banaras Hindu University www.bhu.ac.in	**University of Hyderabad** www.uohyd.ernet.in	**IGIDR-Mumbai** www.igidr.ac.in	**Centre for Development Studies Thiruvananthapuram** www.cds.edu

For world recognised institution in the field of economics, everybody wishes to join London School of Economics

17-03-2023 11:31:57

11th_Economics_Telugu_Medium_Introduction.indd 5

Jobs in Economics Field

An array of employment opportunities is available in economics field. Meritorious candidates can get excellent job opportunities after successfully completing their BA or MA in economics.

Government Sectors

Economics graduates can get prestigious jobs in the government sectors like

- **Indian Civil Services**
- **Indian Economic Services**
- **Reserve Bank of India**
- **National Sample Survey**
- **Ministry of Economic Affairs**
- **Planning Board**
- **Planning Commission (State & Central)**
- **National Council for Applied Economic Research and**
- **National Institute of Public Finance and Policy.**

Other than Government Sectors

Job opportunities are also waiting in the private sectors, NGOs and International Aid Agencies. The firms like World Bank, Asian Development Bank, IMF, and other Development Banks, Aid agencies, Financial Consultancy firms are hiring the economic graduates for their various positions. One can assume in these organisations as economist, economic advisor, executive, analyst, consultant, researcher, financial analyst, business analyst, economic research analyst and stock market analyst. As far as salary is concerned, lots of candidates are hired through campus placement. The average salary is Rs. 4 to 8 lakh per annum. But for the deserving candidates, the field opens plethora of options and remuneration is also beyond expectation. The filed like accountancy, actuarial, banking, insurance also open many jobs opportunities.

Economics Employment Opportunities

The various fields are offering better job opportunity after passing BA or MA in economics. Some of the high demand sectors are given below where job prospects are huge.

CAREERS FOR AN ECONOMIST			
Banking and Finance	**Government and Public Sector**	**Education and Communications**	**Business**
Commodities Broker	Claims Examiner	Professor	Market Research Analyst
Bank Management Trainee	Foreign Trade analyst	Technical Writer	Retail Buyer
Financial Analyst	Tax Auditor	Journalist/Columnist	Staff Training and Development Specialist
Economic Forecaster	Public Administrator	Teacher	Insurance Underwriting Trainee
Investment Banker	Legislative Assistant	Higher Education, Administration	Management Consultant
Loan Counsellor	Regional/Urban Planner	Educational Television Advisor	Strategic Planner
Securities Analyst	Financial Planner	Information Analyst	Business Administrator

17-03-2023 11:31:57

విషయసూచిక

అర్థశాస్త్రము

అధ్యాయములు	పాఠ్యశీర్షిక	పుట సంఖ్య	నెల
అధ్యాయము 1	సూక్ష్మ అర్థశాస్త్రం పరిచయం	1	జూన్
అధ్యాయము 2	వినియోగ విశ్లేషణ	25	జూన్
అధ్యాయము 3	ఉత్పత్తి విశ్లేషణ	54	జూన్
అధ్యాయము 4	వ్యయం మరియు రాబడి విశ్లేషణ	80	జూలై
అధ్యాయము 5	మార్కెట్ నిర్మాణం మరియు ధర నిర్ణయం మొదటి కాలావధి పరీక్ష 1 నుండి 5 అధ్యాయాలు	99	జూలై
అధ్యాయము 6	పంపిణీ విశ్లేషణ	121	ఆగస్టు
అధ్యాయము 7	భారతదేశ ఆర్థిక వ్యవస్థ	143	ఆగస్టు
అధ్యాయము 8	స్వాతంత్ర్యానికి ముందు మరియు తరువాత భారత ఆర్థిక వ్యవస్థ త్రైమాసిక పరీక్ష 1 నుండి 8 అధ్యాయాలు	166	సెప్టెంబరు
అధ్యాయము 9	భారతదేశంలో అభివృద్ధి అనుభవాలు	189	అక్టోబరు
అధ్యాయము 10	గ్రామీణ అర్థశాస్త్రం	205	అక్టోబరు
అధ్యాయము 11	తమిళనాడు ఆర్థిక వ్యవస్థ రెండవ కాలావధి పరీక్ష 9 నుండి 11 అధ్యాయాలు	225	నవంబరు
అధ్యాయము 12	ఆర్థిక శాస్త్రమునందు గణిత పద్ధతులు	248	నవంబరు

YIXND

అంతర్జాల పుస్తకము

S4VK6

మూల్యాంకనము

11th_Economics_Telugu_Medium_Introduction.indd 6 17-03-2023 11:31:57

అధ్యాయము

1 సూక్ష్మ అర్థశాస్త్రం పరిచయం

(Introduction To Micro Economics)





"అర్థశాస్త్రము ప్రతి చోట ఉంది మరియు అర్థశాస్త్రాన్ని అర్థం చేసుకోవడం మంచి నిర్ణయాలు తీసుకోవడానికి మరియు సంతోషకరమైన జీవితాన్ని గడపడానికి మీకు సహాయపడుతుంది"

– టైలర్ కోవెన్

అభ్యసన లక్ష్యాలు (Learning Objectives)

1. అర్థశాస్త్రం అనే అంశముపై ప్రాథమిక జ్ఞానాన్ని పొందడము మరియు దాని స్వభావము మరియు పరిధిని అర్థం చేసుకోవడం.
2. అర్థశాస్త్రము యొక్క ప్రాథమిక భావనల యొక్క అర్థాన్ని అర్థం చేసుకోవడం మరియు అర్థశాస్త్రంపై రూపొందించిన వివిధ నిర్వచనాలతో అవి ఎలా వర్తించబడుతున్నాయో అర్థం చేసుకోవడం.

1.1 పరిచయము (Introduction)

ఒక అంశానికి దాని విషయాలపై స్పష్టమైన మరియు సరైన అవగాహన కల్పించే పేరు లేదా శీర్షిక ఉండాలి. అర్థశాస్త్రం వంటి పాఠాల ప్రకారము "పరిచయ ఆర్థిక శాస్త్రము" "ఆర్థిక శాస్త్రము ఒక పరిచయము", "అర్థశాస్త్ర అంశాలు" అర్థశాస్త్రము యొక్క "ప్రాథమిక అర్థశాస్త్రము" వంటి శీర్షికలతో చాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. కాని ఈ పుస్తకాలలో ఒకే రకమైన విషయాలు ఉన్నాయి. అయితే ప్రతి ఒక్కటి విభిన్న స్థాయిల ఆసక్తి మరియు సామర్థ్యాన్ని పాఠకులకు అందించడానికి ఉద్దేశించినవి.

ఒక అంశానికి మంచి పరిచయం దాని శీర్షిక యొక్క అర్థాన్ని కలిగి ఉండటంతో పాటు విషయము యొక్క స్వభావము మరియు పరిధి గురించి వివరణ ఉండాలి అనగా ఈ విషయం సాంప్రదాయ లేదా ఆధునిక, స్థిరమైన లేదా గతిశీలమైనది. పాఠకులు ఈ అంశాన్ని కళలకు లేదా విజ్ఞాన శాస్త్రానికి మాత్రమే లేదా రెండింటికి స్పష్టంగా వర్గీకరించే స్థితిలో ఉండాలి. ఈ అంశానికి చెందిన అన్ని శాఖల యొక్క ప్రాముఖ్యత, దానిలో ఒక స్థానాన్ని కలిగి ఉండాలి. వారు పరిచయము ద్వారా వెళ్ళేటప్పుడు పాఠకులు ఇతర విషయాలతో సంబంధాలను అర్థం చేసుకోగలిగి ఉండాలి. ఈ అంశములో కొత్త భాగాలు మరియు దాని విషయాలను గ్రహించే క్రొత్త మార్గాలు పరిచయంలో ప్రత్యేకంగా చూపించవలెను. దాని సూత్రాల తయారిలో వర్తించే పద్ధతులు అటువంటి పరిచయంలో పేర్కొనబడాలి.

11th_Economics_Telugu_Medium_Chapter-01.indd 1 06-02-2023 16:04:08

1.2 అర్థశాస్త్రం: అర్థం (Economics: Meaning)

"అర్థశాస్త్రం" అనే పదము ప్రాచీన గ్రీకు పదం ఓయికోనోమికోస్ (*oikonomikos*) (ఓయికోస్ అంటే గృహం మరియు నెమన్ అంటే "నిర్వహణ" "ఆచారం" లేదా సూత్రము నుండి ఉద్భవించినది. ఈ విధంగా "అర్థశాస్త్రం" అనే పదానికి గృహల నిర్వహణ అని అర్థం. అర్థశాస్త్రాన్ని ప్రారంభములో 'రాజకీయ అర్థశాస్త్రం" అని పిలిచేవారు, దీనిని 19 వ శతాబ్దం చివరలో ఆల్ఫ్రెడ్ మార్షల్‌చే అర్థశాస్త్రంగా పేర్కొనబడినది.

1.3 అర్థశాస్త్రం: దాని స్వభావము (Economics: Its Nature)

ఒక విషయము యొక్క స్వభావము దాని విషయాలను సూచిస్తుంది మరియు వారు ఈ అంశాలలో ఎలా మరియు ఎందుకు ఒక స్థానాన్ని కనుగొంటారు. ప్రముఖ ఆర్థిక వేత్తలు ఇచ్చిన వివిధ నిర్వచనాలను అధ్యయనం చేయడం ద్వారా ఈ స్వభావం అర్థం అవుతుంది. నిర్వచనాల యొక్క ఉనికి బహుముఖ ఆర్థిక వేత్తలు అర్థశాస్త్రము యొక్క స్పష్టమైన నిర్వచనాలు కోసం అన్వేషణ వ్యర్థం అని వ్యాఖ్యానించిరి. ఉదాహరణకు J.M. కీన్స్ "రాజకీయ ఆర్థిక వ్యవస్థ నిర్వచనాలతో గొంతుకోసి చంపబడిందని చెప్పబడింది" వారి ఉనికికి ఒక విషయాన్ని అధ్యయనం చేయడం ఆసక్తికరంగా ఉత్తేజకరమైనదిగా ఆహ్లాదకరమైన విలువ కలిగి ఉంటాయి. వాస్తవంగా సాంఘిక శాస్త్ర ప్రదర్శనలు విజ్ఞాన శాస్త్ర అభివృద్ధిలి సూచనలు కల్పిస్తుంది. సైన్స్‌తో సంబంధము ఉన్న వ్యక్తులకు తాజా నిర్వచనాలను రూపొందించడానికి స్వేచ్ఛ ఇది సూచిస్తుంది. ఈ సహచరులు తమకు లభించిన అవకాశానికి అభినందిస్తున్నారు మరియు ఉపయోగించుకుంటు అనేక నిర్వచనాలతో సంతోషంగా ముందుకు సాగడానికి దోహద పడుతున్నాయి. ప్రతి నిర్వచనము ఒకే విధమైన సాధారణీకరణను సూచిస్తుంది. అనేక రకాల నిర్వచనాలు అర్థశాస్త్రము యొక్క విషయముపై పూర్తి ఒప్పందానికి రావడానికి మార్గం సుగమం చేస్తుంది. ఒక శాస్త్రం దశల వారిగా అభివృద్ధి చెందుతుంది మరియు ప్రతి దశలో దాని కొత్త నిర్వచనం ఉద్భవిస్తుంది. మరియు దానితో సంబంధము ఉన్న ఒక భావన కొంత ప్రత్యేక ప్రాధాన్యతను పొందుతుంది. ఏదేమైన ఒక విషయము యొక్క అధ్యయనం దాని స్పష్టమైన నిర్వచనము మరియు సరిహద్దును కలిగి ఉన్నప్పుడు సాధ్యమవుతుంది.

నాలుగు నిర్వచనాలు: ప్రతి ఒక్కటి అర్థశాస్త్రము యొక్క పెరుగుదల నిర్దిష్ట దశను సూచిస్తాయి. అవి

01. ప్రాచీన (సాంప్రదాయ) యుగానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆడంస్మిత్ సంపద నిర్వచనం.

02. నూతన ప్రాచీన యుగానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మార్షల్ సంక్షేమ నిర్వచనం.

03. కొత్త యుగానికి ప్రాతినిధ్యం వహిస్తున్న రాబిన్స్ కొరత నిర్వచనం.

04. ఆధునిక యుగాన్ని సూచించే శామ్యూల్సన్ యొక్క వృద్ధి నిర్వచనం.

1.3.1 సంపద నిర్వచనం: ఆడంస్మిత్ (Wealth Definition: Adam Smith)

సాంప్రదాయ యుగం *(The classical era)*

ఆడంస్మిత్ (1723–1790) తన గ్రంధము "దేశాల సంపద – స్వభావం కారణాల పరిశోధన" 1776 లో "సంపద అధ్యయనమే" అర్థశాస్త్రముగా నిర్వచించినారు. సమాజంలోని ప్రతి వ్యక్తి స్వార్థచింతనతో సంపద సృష్టిస్తాడు మరియు



ఈ ప్రక్రియలో అతను "అదృశ్యహస్తం" ద్వారా మార్గ నిర్దేశ్యం చేయబడుతాడు మరియు నడిపిస్తాడు. ప్రతి మనిషి తన స్వలాభముతో ప్రేరేపించబడ్డాడని అతను పేర్కొన్నాడు. ప్రతి వ్యక్తి తన మంచి కోసమే పనిచేస్తాడని దీని అర్థం.

ఉత్పత్తి యొక్క పరిమాణాన్ని పెంచడానికి "శ్రమ విభజనను" ఆడంస్మిత్ ప్రవేశపెట్టారు. పరిశ్రమలలో మరియు సమాజములో అధిక ఉత్పత్తిని పెంచడంలో సహాయపడుతుంది. సరఫరా శక్తి చాలా చురుకుగా

11th_Economics_Telugu_Medium_Chapter-01.indd 2 06-02-2023 16:04:09

ఉంటుంది మరియు ఒక వస్తువు వినియోగదారులకు అతి తక్కువ ధరలో అందుబాటులో ఉంటుంది.

1776 సం॥లో ఆడంస్మిత్ యొక్క "దేశముల సంపద" అనే గ్రంధములో అర్థశాస్త్రము యొక్క సమర్థవంతమైన పుట్టుక ప్రత్యేక క్రమశిక్షణగా వర్ణించబడినది.

విమర్శలు *(Criticism)*

ఆడంస్మిత్ ప్రకారము అర్థశాస్త్రములో "సంపద సంపాదించెడు" కార్యకలాపాలు "సంపద ఖర్చు" కార్యకలాపాలు కలిగి ఉంటాయి. భౌతిక సంపదకు అవసరమైన ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. సంపద ఒక ముగింపుగా పరిగణించబడుతుంది. ఈ అభిప్రాయం అతన్ని అర్థశాస్త్రములో ముఖ్యమైన భాగంగా మానవ సంక్షేమాన్ని విస్మరించడానికి దారితీస్తుంది. మతపరమైన మరియు ఆధ్యాత్మిక విలువలకు ఎక్కువగా ఆడంస్మిత్ తన నిర్వచనములో ప్రాధాన్యత ఇచ్చాడు. రస్కిన్ మరియు కర్లైల్ ప్రకారము అర్థశాస్త్రం నైతిక విలువలకు వ్యతిరేకమైనది మరియు స్వలాభముగా ఉన్నదని, అర్థశాస్త్రం నందు వర్ణించబడుటచే, దీనిని దుర్భరమైన శాస్త్రంగా భావిస్తారు. ఎందుకంటే ఇది నైతిక విలువలకు వ్యతిరేకంగా పనిచేస్తుంది.

1.3.2 సంక్షేమ నిర్వచనము: ఆల్ఫ్రెడ్ మార్షల్ (Welfare Definition: Alfred Marshall)

నూతన సాంప్రదాయ యుగం
(The Neo- classical era)

ఆల్ఫ్రెడ్ మార్షల్ (1842–1924) తన "ఆర్థిక శాస్త్రం సూత్రాలు" అను గ్రంధములో అర్థశాస్త్రానికి నిర్వచనం ఇచ్చినారు. 1890 లో "మానవుని శ్రేయస్సుకు కారణభూతాలైన భౌతిక సాధనాల సముపార్జన వాటి వినియోగాలతో సంబంధము కలిగిన వ్యక్తిగత సామాజిక కార్యకలాపాల అధ్యయనాన్ని అర్థశాస్త్రం" అందురు. ఇది సాధనతో మరియు శ్రేయస్సు యొక్క భౌతిక అవసరాల వాడకంతో చాలా దగ్గరగా అనుసంధానించబడింది. అందువలన ఒకవైపు సంపద అధ్యయనం, మరొక వైపు మానవుని గురించి అధ్యయనం చేస్తుంది.


ఆల్ఫ్రెడ్ మార్షల్

మార్షల్ నిర్వచనము యొక్క ముఖ్యమైన లక్షణాలు (The important features of Marshall's definition are):

అ. అర్థశాస్త్రములో అన్ని ఆర్థిక కార్యకలాపాలకు సంపదే అంతిమ లక్ష్యం కాదు. మనిషి ప్రధానంగా సంక్షేమాన్ని ప్రోత్సహిస్తాడు తప్ప సంపదను కాదు.

ఆ. అర్థశాస్త్రములో సాధారణ ప్రజల ప్రేమతో కూడిన ఆందోళనలు ఉన్నాయి మరియు గరిష్ట ద్రవ్య ప్రయోజనం పొందాలనే కోరికతో మార్గనిర్దేశనం చేయబడవు లేదా నిర్దేశించబడవు.

ఇ. అర్థశాస్త్రము ఒక సామాజిక శాస్త్రము. ఇది సమాజంలో ఒకరినొకరు ప్రభావితం చేసే వ్యక్తులను అధ్యయనం చేస్తుంది.

విమర్శలు *(Criticism)*

అ. మార్షల్ భౌతిక విషయాలును మాత్రమే పరిగణిస్తాడు. వైద్యుడు, ఉపాధ్యాయుడి సేవలు వంటివి అభౌతిక విషయాలుగా పరిగణించాడు. వారు కూడ ప్రజల సంక్షేమాన్ని అభివృద్ధి చేస్తారు.

ఆ. వేతనాల సిద్ధాంతాలలో మార్షల్ పట్టించుకోకపోవడం వలన సేవలకు ప్రతిఫలంగా వెళ్లె నగదును విస్మరించినారు.

ఇ. మార్షల్ యొక్క నిర్వచనము సంక్షేమ భావనపై ఆధారపడి ఉంటుంది. కాని అది స్పష్టంగా నిర్వచించబడలేదు. సంక్షేమం వ్యక్తికి వ్యక్తికి, దేశానికి దేశానికి మరియు కాలానికి మరొక కాలానికి మారుతూ ఉంటుంది. ప్రజల సంక్షేమాన్ని ప్రోత్సహించగల సామర్థ్యం లేని వాటి మధ్య మార్షల్ స్పష్టంగా వివరించాడు. సంక్షేమాన్ని ప్రోత్సహించగల సామర్థ్యంలేని మధ్యం ధరను నిర్ణయించే వంటివి అర్థశాస్త్ర పరిధిలోకి వస్తాయి.

11th_Economics_Telugu_Medium_Chapter-01.indd 3 06-02-2023 16:04:09

ఈ. ఏదేమైన సంక్షేమం అంటే ఒక వ్యక్తి లేదా ప్రజల సమూహం యొక్క ఆనందము లేదా సౌకర్యవంతమైన జీవన పరిస్థితులు. ఒక వ్యక్తి లేదా దేశం యొక్క సంక్షేమం కలిగి ఉన్న సంపద నిల్వపై మాత్రమే కాకుండ, దేశము యొక్క రాజకీయ, సామాజిక మరియు సాంస్కృతిక కార్యకలాపాలపై కూడ ఆధారపడి ఉంటుంది.

1.3.3 కొరత నిర్వచనం: లియోనెల్ రాబిన్స్ (Scarcity Definition: Lionel Robbins)

క్రొత్త యుగం *(The New Age)*

లియోనెల్ రాబిన్స్ 1932 వ సం॥ లో 'అర్థశాస్త్రము యొక్క స్వభావము మరియు ప్రాముఖ్యతపై ఒక వ్యాసం' అనే పుస్తకాన్ని ప్రచురించాడు. అర్థశాస్త్రం అనేది "మానవుని కోరికలకు ప్రత్యామ్నాయ ప్రయోజనాలు కలిగి ఉన్న పరిమిత సాధనాలకు ఉండే సంబంధము పట్ల మానవ ప్రవర్తన అధ్యయనమే" అర్థశాస్త్ర మందురు.



లియోనెల్ రాబిన్స్

రాబిన్స్ నిర్వచనము యొక్క ప్రధాన లక్షణాలు (The major features of Robbins' definition are):

అ. మానవుని కోరికలు అపరిమితాలు, మానవుని కోరికల అవసరాలును సూచిస్తుంది.

ఆ. మరోవైపు అపరిమిత మానవ కోరికలు తీరడానికి పరిమిత వనరులు లేదా సరఫరాలో కొరత. ఒక వస్తువు యొక్క కొరతను దాని పరిమితి సరఫరా డిమాండు కు సంబంధం కలిగి ఉంటుంది.

ఇ. పరిమిత వనరులుకు బహుళ ప్రయోజనాలు కలిగి ఉంటాయి. అందువలన వ్యక్తి తన కోరికలును తరగతులుగా విభజించి మొదట తన అత్యవసర కోరికలను తీర్చుకొంటాడు. ఈ విధంగా రాబిన్స్ ప్రకారము అర్థశాస్త్రము ఎంపిక శాస్త్రము.

విమర్శలు *(Criticism)*

అ. రాబిన్స్ మానవ సంక్షేమానికి అనుకూలమైన వస్తువులు మరియు లేని వస్తువుల మధ్య తేడాను గుర్తించలేదు. బియ్యం మరియు మధ్యపానీయాల ఉత్పత్తిలో అరుదైన వనరులు ఉపయోగించబడతాయి. కాని బియ్యం మానవుని సంక్షేమాన్ని ప్రోత్సహిస్తుంది. మధ్యపానీయాలు సంక్షేమాన్ని ప్రోత్సహించవు. వేరేమైన రాబిన్స్ అర్థశాస్త్రము చివరల మధ్య తటస్తంగా ఉందని తేల్చారు.

ఆ. అర్థశాస్త్రం వనరుల కేటాయింపు యొక్క సూక్ష్మ ఆర్థిక అంశాలతో మరియు ఒక వస్తువు యొక్క ధరను నిర్ణయించడమే కాకుండ, జాతీయ ఆదాయం ఎలా ఉత్పత్తి అవుతుంది వంటి స్థూల ఆర్థిక అంశాలతో కూడ వ్యవహరిస్తుంది. కాని రాబిన్స్ అర్థశాస్త్రాన్ని వనరుల కేటాయింపు సిద్ధాంతానికి పరిమితం చేసాడు.

ఇ. రాబిన్స్ నిర్వచనం ఆర్థిక వృద్ధి మరియు అభివృద్ధి సిద్ధాంతాన్ని పూర్తిచేయదు.

1.3.4 వృద్ధి నిర్వచనము : శామ్యుల్సన్ (Growth Definition: Samuelson)

ఆధునిక యుగం *(The Modern Age)*



పాల్ శామ్యుల్సన్

పాల్ శామ్యుల్సన్ 1948 వ సం॥లో "ఒక అంతర్గత విశ్లేషణ" అనే పుస్తకాన్ని ప్రచురించాడు. అతను అర్థశాస్త్రాన్ని "శామ్యుల్సన్ ప్రకారము ప్రత్యామ్నాయ ప్రయోజనాలు గల పరిమిత ఉత్పాదక వనరులును ప్రజల సమాజం ద్రవ్యముతో లేద ద్రవ్యము లేకుండ ఎంపిక చేసుకొని, వాటితో వస్తూత్పత్తి చేపట్టి దానిని సమాజంలోని వివిధ వర్గాల ప్రజల మధ్య ప్రస్తుతం లేద భవిషత్తు కాలములో ఏ విధంగా పంపిణి చేసుకోవడం జరుగుతుందనే విషయాన్ని పరిశీలించు శాస్త్రమే అర్థశాస్త్రము."

ఈ నిర్వచనము యొక్క ప్రధాన సమస్యలు క్రింది విధంగా ఉన్నాయి (The major implications of this definition are as follows):

అ. రాబిన్స్ మాదిరిగా శామ్యుల్సన్ కూడ వనరుల కొరత, అపరిమితమైన కోరికలు, ప్రత్యామ్నాయ

11th_Economics_Telugu_Medium_Chapter-01.indd 4 06-02-2023 16:04:09

ప్రయోజనాలు అనే అంశాలును ప్రధానంగా ప్రస్తావించాడు.

ఆ. శామ్యుల్సన్ తన నిర్వచనాన్ని సమయం యొక్క మూలకాన్ని చేర్చడం ద్వారా డైనమిక్ చేస్తుంది. అందువల్ల అతని నిర్వచనము ఆర్థికవృద్ధి సిద్ధాంతాన్ని వివరిస్తుంది.

ఇ. శామ్యుల్సన్ యొక్క నిర్వచనము ద్రవ్యమును ఉపయోగించని వస్తు మార్పిడి ఆర్థిక విధానంలో కూడ వర్తిస్తుంది.

ఈ. అతని నిర్వచనము ఉత్పత్తి, పంపిణి మరియు వినియోగం వంటి వివిధ అంశాలును వివరిస్తుంది.

ఉ. శామ్యుల్సన్ అర్థశాస్త్రాన్ని ఒక సామాజిక శాస్త్రంగా పరిగణిస్తాడు అయితే రాబిన్స్ దీనిని వ్యక్తిగత ప్రవర్తన యొక్క శాస్త్రంగా భావిస్తాడు.

పైన చర్చించిన అన్ని నిర్వచనాలలో శామ్యుల్సన్ చెప్పిన వృద్ధి నిర్వచనం చాలా సంతృప్తికరంగా ఉంది.

1.4 అర్థశాస్త్రం యొక్క పరిధి (Scope of Economics)

అర్థశాస్త్రము యొక్క పరిధి అర్థశాస్త్రము యొక్క విషయాన్ని సూచిస్తుంది. ఇది ఒక కళ లేదా విజ్ఞాన శాస్త్రం ఆనీ అంశాన్ని ప్రతీబింబిస్తుంది. ఒక వేళ శాస్త్రం అయితే నిశ్చయాత్మకమైనదా లేదా నిర్ణయాత్మకమైనదా అనే వాగ్వివాదమున్నది.

1.4.1 అర్థశాస్త్రము: దాని విషయము (Economics: Its Subject-Matter)



- ఆర్థిక వ్యవస్థకు చెందిన ఆర్థిక ఏజెంట్లు, వ్యక్తులు మరియు సమూహాల మధ్య ప్రవర్తన మరియు పరస్పర చర్యలపై దృష్టి పెడుతుంది. ఇది వస్తువులు మరియు సేవల వినియోగము ఉత్పత్తి మరియు ఉత్పత్తి కారకాల మధ్య ఆదాయ పంపిణి వంటి కార్యకలాపాలతో వ్యవహరిస్తుంది. ప్రస్తుత సామాజిక, సూత్రపరమైన మరియు సంస్థాగత అమరిక క్రింద సాధారణ జీవిత వ్యాపారములో హేతుబద్ధమైన మానవుల కార్యకలాపాలు అర్థశాస్త్రములో చేర్చబడ్డాయి. అసాధారణ వ్యక్తులు మరియు సామాజికంగా ఆమోదయోగ్యము కాని మరియు అనైతిక కార్యకలాపాలు మినహాయింపుబడ్డాయి.
- ప్రజలు తమ అవసరాలను తీర్చుకోవడానికి అందుబాటులో ఉన్న వనరులును ఉపయోగించే మార్గాలును అర్థశాస్త్రము అధ్యయనం చేస్తుంది. కొరత అనేది ప్రజలు ఏమి కోరుకొంటున్నారో మరియు వారు పొందగలిగే వాటి మధ్య అంతరాన్ని సూచించే సమస్య. ఈ కొరతను మానవ కోరికలను పరిమితం చేయడం ద్వారా లేదా మానవుని కోరికలను తీర్చగల వస్తువుల సరఫరాను పెంచడం ద్వారా తొలగించవచ్చును. తక్కువ పొందే పద్ధతికి బదులుగా ఎక్కువగా పొందే పద్ధతి ఆశ్రయించబడుతుంది.
- అర్థశాస్త్రం మానవుడి కార్యకలాపాలకు మాత్రమే సంబంధించినది. మానవులు ఒకదానితో ఒకటి సంబంధము కలిగి ఉంటారు మరియు ఒక మనిషి చర్యలు సమాజంలోని ఇతర సభ్యుల చర్యలను ప్రభావితం చేస్తాయి. అందువల్ల అర్థశాస్త్రాన్ని మానవశాస్త్రం లేదా సామాజిక శాస్త్రం అందురు.
- హేతుబద్ధమైన లేదా సాధారణ మానవుల కార్యకలాపాలు అర్థశాస్త్రం యొక్క విషయం.
- సంపదకు సంబంధించిన అన్ని మానవ కార్యకలాపాలు అర్థశాస్త్రం యొక్క విషయం అందువలన సంపదకు సంబంధములేని మానవ కార్యకలాపాలు (ఆర్థికేతర కార్యకలాపాలు) అర్థశాస్త్రంలో అధ్యయనం చేయబడవు. ఉదాహరణకు ఆనందం కోసం క్రికెట్ ఆడటం, తల్లి పిల్లల సంరక్షణ.

11th_Economics_Telugu_Medium_Chapter-01.indd 5 06-02-2023 16:04:10

అర్థశాస్త్రము ఒక కళ లేదా విజ్ఞాన శాస్త్రం కాదా అని స్పష్టం చేయడం ఆచారం మరియు ఒక శాస్త్రము అయితే దాని నిర్ధిష్ట లక్షణాలును గమనించడం.

1.4.2 అర్థశాస్త్రం ఒక కళ మరియు విజ్ఞాన శాస్త్రం (Economics is an Art and a Science)

i. అర్థశాస్త్రం ఒక కళ (Economics as an Art)

కళ అనేది నిర్ధిష్ట లక్షణాలును సాధించడానికి జ్ఞానం యొక్క ఆచరణాత్మక అనువర్తనం. అన్ని ఆర్థిక సమస్యల పరిష్కారాలకు అర్థశాస్త్రం మార్గదర్శకత్వాన్ని అందిస్తుంది.

A.C. పిగూ, మార్షల్ మరియు కొందరు అర్థశాస్త్రాన్ని కళకు సంబంధించిన శాస్త్రంగా పేర్కొన్నారు.

ii. అర్థశాస్త్రము ఒక విజ్ఞాన శాస్త్రం (Economics as a Science)

విజ్ఞానము అనేది జ్ఞానము యొక్క క్రమ బద్ధీకరించిన అధ్యయనం. దాని సంబందిత వాస్తవాలన్ని దాని కొలతతో సేకరించబడుతాయి, వర్గీకరించబడుతాయి మరియు విశ్లేషించబడుతాయి. ఈ వాస్తవాలను ఉపయోగించి విజ్ఞానం కారణం మరియు ప్రభావం సహ సంబంధాన్ని అభివృద్ధి చేస్తుంది. సేకరించిన శాస్త్రీయ సూత్రాలు ప్రయోగాల ద్వారా ఆమోదించబడినాయి మరియు భవిష్యత్తు అంచనాలు తయారు చేయబడుతాయి. ఈ సూత్రాలు విశ్వవ్యాప్తంగా వర్తిస్తాయి మరియు అంగీకరించబడుతాయి. రాబిన్స్, జోర్డాన్ మరియు రాబర్ట్‌సన్ వంటి ఆర్థిక వేత్తలు అర్థశాస్త్రం భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం వంటి శాస్త్రము అని వాదించారు. ఎందుకంటే దీనికి అనేక సారూప్య లక్షణాలు ఉన్నాయి. అర్థశాస్త్రం సమస్యలు యొక్క కారణాలు మరియు ప్రభావాల మధ్య సంబంధాలను పరిశీలిస్తుంది. అందువల్ల ఇది ఒక కళ మరియు విజ్ఞాన శాస్త్రం రెండింటిని సరిగ్గా పరిగణిస్తుంది. నిజానికి కళ మరియు శాస్త్రము ఒకదానికొకటి పూరికమైనవి.

1.4.3 అర్థశాస్త్రం: నిశ్చయాత్మక శాస్త్రం మరియు నిర్ణయాత్మక శాస్త్రం (Economics: Positive Science and Normative Science)

నిశ్చయాత్మక శాస్త్రం అది ఏమిటో వ్యవహరిస్తుంది. అంటే ఇది వాస్తవాల ఆధారంగా ఒక సమస్యను విశ్లేషిస్తుంది మరియు దాని కారణాలను పరిశీలిస్తుంది. ఉదాహరణకు ధరల పెరుగుదల సమయంలో దాని కారణాలు విశ్లేషించబడుతాయి.



మరొక వైపు నిర్ణయాత్మక శాస్త్రం ఎలా ఉండాలో వంటి ప్రశ్నలకు ప్రతిస్పందిస్తుంది. ఇక్కడ తీర్మానాలు మరియు ఫలితాలు వాస్తవాలపై ఆధారపడి ఉండవు, కాని సామాజిక, సాంస్కృతిక, రాజకీయ, మత రంగాలకు చెందిన విభిన్న పరిగణలపై ఆధారపడి ఉంటాయి. అవి ప్రాధమికంగా ప్రకృతిలో ఆత్మాశ్రయమైనవి.

సంక్షిప్తంగా నిశ్చయాత్మక శాస్త్రం ఎలా? మరియు ఎందుకు? మరియు ఏమి ఉండాలితో నిర్ణయాత్మక శాస్త్రము. రెండింటి మధ్య వ్యత్యాసాన్ని వివరించవచ్చును. ఒక వడ్డి రేటు పెరుగుదల నిశ్చయాత్మక శాస్త్రం క్రింద ఎందుకు మరియు ఎలా తగ్గించవచ్చో పరిశీలిస్తారు. అయితే నిర్ణయాత్మక శాస్త్రములో ఇది మంచిదా చెడ్డదా అని చూడవచ్చును.

ప్రతి రకము గురించి మూడు ప్రకటనలు క్రింద ఇవ్వబడ్డాయి.

నిశ్చయాత్మక అర్థశాస్త్రము (Positive Economics)

అ. ద్రవ్య సరఫరాలో పెరుగుదల ఆర్థిక వ్యవస్థలో ధరల పెరుగుదలను సూచిస్తుంది.

11th_Economics_Telugu_Medium_Chapter-01.indd 6 06-02-2023 16:04:10

ఆ. నీటి పారుదల సౌకర్యాలు మరియు రసాయన ఎరువుల వాడకం విస్తరించడంతో ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరుగుతుంది.

ఇ. జనన రేటు పెరుగుదల మరియు మరణాల రేటు తగ్గుదల జనాభా పెరుగుదల రేటును ప్రతి ఫలిస్తుంది.

నిర్ణయాత్మక అర్థశాస్త్రము *(Normative Economics)*

అ. ప్రతి ద్రవ్యోల్బణం కంటే ద్రవ్యోల్బణం మంచిది.

ఆ. తక్కువ అభివృద్ధి చెందిన దేశాలుకు ఆడంబర వస్తువుల అధిక ఉత్పత్తి మంచిది కాదు.

ఇ. సంపద మరియు ఆదాయాల పంపిణిలో అసమానతలు తగ్గించాలి.

1.5 అర్థశాస్త్రములో ప్రాథమిక అంశాలు (Basic Concepts in Economics)

ఇతర శాస్త్రాల మాదిరిగానే అర్థశాస్త్రములో కూడా దాన్ని సిద్ధాంతాలును వివరించే అంశాలున్నాయి. వాటితో సంబంధము ఉన్న సిద్ధాంతాలను అధ్యయనం చేసినపుడు వాటి అర్థాన్ని పూర్తిగా మరియు స్పష్టంగా గ్రహించడము అవసరము. ప్రాథమిక పరిచయస్తుడు మాత్రమే ఇప్పుడు ఇక్కడ ప్రయత్నించడమైనది.

1.5.1 వస్తువులు మరియు సేవలు (Goods and Services)

వస్తువులు మరియు సేవలు రెండు కూడ మానవ కోరికలను సంతృప్తి పరుస్తాయి. అర్థశాస్త్రములో వస్తువులు అనే పదం సేవలు అనే పదాన్ని కూడ సూచిస్తుంది.



వస్తువులు (దీనిని ఉత్పత్తులు, సరకులు, వస్తువులు అని కూడ పిలుస్తారు)

అ. భౌతిక వస్తువులుగా అవి స్పష్టంగా ఉంటాయి.

ఆ. భౌతిక కొలతలు కలిగి ఉంటాయి. అనగా వాటి భౌతిక లక్షణాలు కాలక్రమేణా భద్రపరచవచ్చును.

ఇ. వారి యాజమాని నుండి స్వతంత్రంగా వ్యవహరిస్తారు

ఈ. కొంత మంది వ్యక్తుల సొంతము

ఉ. మారకం చేయదగినవి

ఊ. మార్పిడి ధర కలిగి ఉంది

వస్తువులోని రకాలు (మరియు సేవలు) *(Kinds of Goods (and Services))*

అ. ఉచిత వస్తువులు మరియు ఆర్థిక వస్తువులు (Free and Economic goods)

ఉచిత వస్తువులు ప్రకృతిలో సమృద్ధిగా లభిస్థాయి. వాటిని సొంతము చేసుకోవడానికి మనిషి ఎటువంటి ఖర్చు చేయాల్సిన అవసరం లేదు. ఉదాహరణకు గాలి మరియు సూర్యరశ్మి. గతంలో నీరు కూడా ఒక ఉదాహరణ, కాని ప్రస్తుతం నీరు మార్పిడి విలువ కలిగి ఉంది. కనుక నీరు ఉచిత వస్తువు కాదు, ఆర్థిక వస్తువు.

నోబెల్ గ్రహీత మిల్టన్ ఫ్రైడ్‌మాన్ ఒక సామెత ప్రాచుర్యము పొందినది. “ఉచిత ఆహారం వంటివి ఏమి లేవు. ఒకటిని కోల్పోకుండా మరొకటి పొందుట సాధ్యం కాదు. ఉచితం అందించేవారు కూడ ఎల్లప్పుడు ఒక వ్యక్తి లేదు సమాజానికి మొత్తం ఖర్చు అగును. అయితే దాని ఖర్చు దాగి ఉంది. ఇది బాహ్యత్వం. ఎవరైన బాహ్యత్వం నుండి లేదా ప్రజా మంచి నుండి ప్రయోజనం పొందవచ్చు. కాని ఈ ప్రయోజనాలును ఉత్పత్తి చేసే ఖర్చును మరొకరు చెల్లించాలి. అర్థశాస్త్రంలో ఇది అవకాశ వ్యయం అని సూచిస్తుంది.

11th_Economics_Telugu_Medium_Chapter-01.indd 7 06-02-2023 16:04:10

పబ్లిక్ మరియు ప్రైవేటు వస్తువులు

- **పబ్లిక్ వస్తువులు (PUBLIC GOODS)**

ఎవరు చెల్లించినా ఎవరు చెల్లించకపోయిన అందరి వినియోగానికి లభ్యమగును. ఆ వస్తువు ప్రయోజనాలు అందరికి లభ్యమగును.

- వినియోగంలో అవాంచనీయత మరియు మినహాయించలేని సామర్థ్యం.
- ఉదా: జాతీయ భద్రత మరియు చట్టం అమలు.

- **ప్రైవేటు వస్తువులు (PRIVATE GOODS)**

ఒక వస్తువును వ్యక్తి లేదా కుటుంబము వినియోగించును.

ఆ వస్తువు ప్రయోజనాలు లేవు.

- వినియోగములో ప్రత్యర్థిని మినహాయింప బడినది.
- ఉదాహరణకు ఆహారం మరియు పానీయం.

మరొక వైపు ఆర్థిక వస్తువులు పుష్కలంగా అందుబాటులో లేవు. అవి సరఫరాలో కొరత. వాటిని సొంతము చేసుకోవడానికి లేదా ఉపయోగించుకోవడానికి మనిషి ద్రవ్యంను ఖర్చు చేయాలి.

ఆ. వినియోగ వస్తువులు మరియు మూలధన వస్తువులు (Consumer goods and Capital goods):

వినియోగదారుని కోరికలను TV, ఫర్నిచరు, ఆటోమొబైల్ మొదలైన వినియోగవస్తువులు సంతృప్తి పరుస్తాయి.



మూలధన వస్తువులు (Capital-goods) (నిర్మాణ వస్తువులు అని కూడ పిలుస్తారు) వినియోగదారుల కోరికలను నేరుగా సంతృప్తిపరచవు. అవి వినియోగ వస్తువులును ఉత్పత్తి చేయడానికి సహాయపడుతాయి. ఉదాహరణకు యంత్రాలు వినియోగదారులకు నేరుగా ఉపయోగపడవు, కాని పరిశ్రమలలో తయారిదారులుకు అవి అవసరం.



ఇ. నశ్వర వస్తువులు మరియు అనశ్వర వస్తువులు (Perishable goods and Durable goods):

నశ్వర వస్తువులు స్వల్పకాలమే ఉంటాయి. వాటి జీవిత కాలము పరిమితము. ఉదాహరణకు చేపలు, పండ్లు, పూలు మొదలైన వాటికి ధీర్ఘాయువు ఉండదు.



అనశ్వర వస్తువులు మరియు స్వల్పకాల అనశ్వర వస్తువులు నశ్వర వస్తువుల కంటే ఎక్కువ జీవిత కాలమును కలిగి ఉంటాయి. ఉదాహరణకు టేబుల్, కుర్చి మొదలైనవి.



11th_Economics_Telugu_Medium_Chapter-01.indd 8 06-02-2023 16:04:12

సేవలు *(Services)*

వస్తువులతో పాటు సేవలు ఉత్పత్తి చేయబడుతాయి మరియు వినియోగించబడుతాయి. అవి సాధారణంగా క్రింది విధంగా కలిగి ఉంటాయి.

- **కనిపించనివి (Intangible):** కనిపించని వస్తువులు భౌతిక వస్తువులు కాదు, ఇతర విషయాలుకు సంబంధించి వాడుకలో ఉంటాయి. ఉదాహరణకు బ్రాండ్ ఇమేజ్, గుడ్విల్ మొదలైనవి. కాని నేడు కనిపించని విషయాలు మార్చబడి మ్యాజిక్ పీస్‌ను పెన్ – డ్రైవ్‌లో రికార్డు చేయడం వంటి స్పష్టమైన వస్తువులుగా నిల్వ చేయబడుతాయి. అవి మంచిగా మార్కెట్టు చేయబడుతాయి.
- **భిన్నమైనవి (Heterogeneous)** సాంస్కృతిక నేపధ్యాలలో ప్రాంతాల సేవలు మారుతూ ఉంటాయి. ఒకే రకం సేవ బహుళ అనుభవాలును ఇస్తుంది. ఉదాహరణకు సంగీతం, డాక్టరును కలవడం మొదలైనవి.
- **వారి తయారిదారుల నుండి విడదీయరానివి (Inseparable from their makers)** సేవలు వారి తయారిదారుల నుండి విడదీయరాని విధంగా అనుసంధానించబడి ఉన్నాయి. ఉదాహరణకు శ్రమ శ్రామికుడి నుండి విడదీయరానివి.
- **నశ్వరం (Perishable)** నశ్వర వస్తువులును ఆస్తుల వంటి జాబితాగా నిల్వ ఉంచలేము. ఉదాహరణకు క్రికెట్ మ్యాచ్ ముగిసిన తరువాత క్రికెట్ మ్యాచ్ టికెట్టు కలిగి ఉండటం పనికి రానిది. ఇది నిల్వ చేయలేము మరియు దానికి మార్పిడి ధర లేదు.

1.5.2 ప్రయోజనము (Utility)

అ. అర్థం (Meaning)

యుటిలిటి అనగా ప్రయోజనము. అర్థశాస్త్రములో "ఒక కోరికను సంతృప్తి పరచగలిగే శక్తిని ప్రయోజనం" అందురు. ఒక వినియోగదారుడు ఒక నిర్ధిష్ట సమయములో మరియు ఒక నిర్ధిష్ట ప్రదేశములో ఒక కోరికను సంతృప్తిపరుచుటను ప్రయోజనం అందురు.



ఆ. ప్రయోజనం లక్షణాలు (Characteristics of Utility)

1. ప్రయోజనం మానసిక భావన. ఇది వినియోగదారుని యొక్క మానసిక వైఖరిపై ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు శాఖాహారి మాంసం నుండి ఎటువంటి ప్రయోజనాన్ని పొందలేడు.
2. ఉపయోగమంత ప్రయోజనానికి సమానం కాదు. ధూమపాని సిగరెట్టు నుండి ప్రయోజనాన్ని పొందుతాడు. కాని ఖచ్చితంగా అది ఆనందాన్ని అందించదు. అతని ఆరోగ్యం దెబ్బతింటుంది.
3. ప్రయోజనం ఆనందము లాంటిది కాదు. అనారోగ్య వ్యక్తి ఔషదం తీసుకోవడం వలన ప్రయోజనాన్ని పొందుతాడు కాని ఖచ్చితంగా అది ఆనందాన్ని అందించదు.
4. ప్రయోజనం వ్యక్తిగతం మరియు సాపేక్షమైనది. ఒక వ్యక్తి వేర్వేరు పరిస్థితులలో మరియు ప్రదేశాలలో ఒకటి నుండి ఒకే వస్తువు నుండి వైవిధ్యమైన ప్రయోజనాన్ని పొందుతాడు.
5. ప్రయోజన మనేది మానవ కోరిక యొక్క తీవ్రతను తెలుపుతుంది. ఒక వినియోగదారుడు క్రమ క్షీణోపాంత ప్రయోజనాన్ని ఎదుర్కొన్నాడు.

11th_Economics_Telugu_Medium_Chapter-01.indd 9 06-02-2023 16:04:14

6. ప్రయోజనమనేది మానసిక భావన, దీనిని నిష్పాక్షికంగా కొలవలేము మరియు దానిని సంఖ్యాపరంగా కొలువలేము.

7. ప్రయోజనానికి నైతిక లేదా నీతి ప్రాధాన్యత లేదు. ఉదాహరణకు ఒక వంటవాడు కత్తి నుండి ప్రయోజనం పొందుతాడు, దానిని ఉపయోగించి అతను కూరగాయలను కత్తిరిస్తాడు. ఒక కిల్లర్ తన శత్రువును కత్తిపోటుకు గురిచేయాలని చూస్తాడు. అర్థశాస్త్రంలో ఒక వస్తువు మానవుని కోరికను తీర్చినట్లయితే అది ప్రయోజనం కలిగి ఉంటుంది.

ఇ. ప్రయోజనంలోని రకాలు (Types of Utility)

క్రింద ఉన్నవి ప్రయోజనంలోని రకాలు

1. **ఆకార ప్రయోజనము (Form Utility)** ఒక వినియోగదారుడు ఒక వస్తువు లేదా సేవ ఒక ఆకారాన్ని పొందినప్పుడు మాత్రమే ప్రయోజనాన్నిపొందుతాడు. ముడి పదార్థాలు వాటి అసలు రూపంలో వినియోగదారునికి ప్రయోజనం ఉండకపోవచ్చు. ముడి పదార్థాలు ఉత్పత్తులుగా మారినపుడు అవి అతనికి ప్రయోజనాన్ని అందిస్తాయి. ఉదాహరణకు ముడి పదార్థంగా ప్రత్తి ప్రయోజనం కలిగి ఉండకపోవచ్చు కాని అది వస్త్రంగా క్రొత్త రూపాన్ని పొందినపుడు, అది వినియోగదారునికి ప్రయోజనాన్ని ఇస్తుంది.

2. **కాల ప్రయోజనము (Time Utility)** జబ్బు పడిన వ్యక్తికి రక్తము దానము చేసినపుడు కాకుండ, ఆపరేషన్ సమయంలో మాత్రమే ఆ రక్తాన్ని ఉపయోగించినపుడు దానిని కాల ప్రయోజనం అందురు.

3. **స్థల ప్రయోజనం (Place Utility)** ఒక విద్యార్థి ఒక పుస్తకం నుండి దాని ప్రచురణ (ఉత్పత్తి) కేంద్రం వద్ద కాకుండ అతని విద్యా (వినియోగ) కేంద్రం వద్ద మాత్రమే స్థల వినియోగాన్ని పొందుతాడు.

4. **సేవా ప్రయోజనం (Service Utility)** ఒక వినియోగదారుడు తనకు చాలా అవసరమైన సమయములో అందుబాటులో ఉంచిన సేవ నుండి సేవా ప్రయోజనము పొందుతాడు. ఉదాహరణకు క్లయింట్లు వారి న్యాయవాదుల నుండి సేవ ప్రయోజనాన్ని పొందుతాడు. రోగులు డాక్టరు నుండి సేవా ప్రయోజనాన్ని పొందుతారు.

5. **స్వాధీన ప్రయోజనం (Possession Utility)** ఒక విద్యార్థి పుస్తక విక్రేత నుండి పుస్తకం లేదా నిఘంటువు కొనుగోలు చేసినపుడు అది మాత్రమే ప్రయోజనం ఇస్తుంది.

6. **జ్ఞాన ప్రయోజనం** (Knowledge Utility) ఇది ఒక నిర్ధిష్టమైన విషయంపై జ్ఞానం కలిగి ఉండటం ద్వారా పొందిన ప్రయోజనం. ప్రకటన ఒక వస్తువుపై సమాచార వనరుగా పని చేస్తుంది.

ఈ. కొలత యొక్క ప్రయోజనము (Measurability of Utility)

ఒక వ్యక్తి యొక్క కోరికలు వినియోగం ద్వారా సంతృప్తి చెందుతాడు. ప్రయోజనాన్ని యుటిల్స్‌లో కొలుస్తారు. మూటిల్స్ అనేది ప్రయోజనము యొక్క కొలమానము. ఒక వ్యక్తి ఒక వస్తువు కోసము ధరను చెల్లిస్తాడు, ఇది పొందిన ప్రయోజనానికి సమానము. "నగదు కొలిచే పరికరాన్ని ఉపయోగించి పరోక్షంగా ప్రయోజనాన్ని కొలువవచ్చని మార్షల్ పేర్కొన్నాడు."

1.5.3 ధర (Price)

ధరను విలువ రూపములో వ్యక్తము చేయవచ్చును. ఒక వస్తువు ధర డిమాండు మరియు సరఫరా ద్వారా నిర్ణయించబడుతుంది. ఒక వస్తువుకు మంచి ధర ఆ వస్తువుకు ఉన్న డిమాండు, సప్లయి నిర్ణయిస్తాయి. వస్తువులను ఎలా ఉత్పత్తి చేయాలో కూడా ఇది నిర్ణయిస్తుంది.

11th_Economics_Telugu_Medium_Chapter-01.indd 10 06-02-2023 16:04:14

1.5.4 సంత (మార్కెట్టు) (Market)

సాధారణంగా మార్కెట్టు అంటే వస్తువులు అమ్మకాలు కొనుగోలు జరిగే ప్రదేశము.

కాని అర్థశాస్త్రములో కొనుగోలుదారులు మరియు అమ్మకందారులు ఒక ధర వస్తువులు మరియు సేవలు మార్పిడి జరిగితే దానిని మార్కెట్టు అందురు.

1.5.5 వ్యయం (Cost)

ఒక వస్తువును ఉత్పత్తి చేయడానికి అయ్యే ఖర్చులను వ్యయం అని అందురు. ఆదాయంతో కలిపి సంస్థకు లాభాన్ని లేదా నష్టాన్ని నిర్ణయిస్తుంది.

1.5.6 రాబడి (Revenue)

రాబడి అనగా వస్తువులు మరియు సేవలు అమ్మకం ద్వారా పొందిన ఆదాయం. మొత్తం రాబడి అన్ని యూనిట్లు అమ్మకం ద్వారా పొందిన డబ్బును సూచిస్తుంది. ఈ విధంగా $TR = P \times Q$ ఇక్కడ TR మొత్తము రాబడి P ధర మరియు Q అనేది అమ్మిన వస్తువుల మొత్తం పరిమాణము.

1.5.7 సమతౌల్యం (Equilibrium)

అ. స్థిరమైన సమతౌల్యము (Stable Equilibrium)

ప్రొఫెసర్ స్టిగ్లెర్ ప్రకారము సమతౌల్యము అంటే కదలకుండ ఉండే నికర ధోరణి అని పేర్కొన్నారు. దాని లేకపోవడాన్ని అసమతౌల్యం సూచిస్తుంది. వినియోగదారుడు గరిష్ఠ ప్రయోజనాన్ని పొందినపుడు సమతౌల్యస్థితి ఏర్పడుతుంది. ఉత్పత్తి దారుడు గరిష్ఠ లాభము పొందినపుడు సమతౌల్య స్థితి ఏర్పడుతుంది. ఒక వనరును పూర్తిగా ఉపయోగించినపుడు మరియు దాని గరిష్ఠ వేతనం పొందినపుడు సమతుల్యతలో ఉంటుంది. ఈ విధంగా సమతుల్యత స్థిరమైన ధరలు, పరిమాణాలు, ఆదాయం, సాంకేతికత, జనాభా మొదలైన వాటిపై ఆధారపడి ఉంటుంది.



రేఖా పటము 1.1

ఆ. ప్రత్యేక సమతౌల్యం మరియు సాధారణ సమతౌల్యం (Particular Equilibrium and General Equilibrium)

సమతౌల్యము ఒక స్థితి నుంచి మార్పు వస్తే తిరిగి సమతౌల్యం చేరకపోతే అది అస్థిర సమతౌల్యం లేదా ప్రత్యేక సమతౌల్యం అందురు.

ఒక సమతౌల్యం మరొకవైపు ఇది అనేక మార్పులు లేదా మొత్తం ఆర్థిక వ్యవస్థతో సంబంధము కలిగి ఉన్నప్పుడు సాధారణ సమతౌల్యం అని పిలువబడుతుంది.

1.5.8 ఆదాయం (Income)

ఆదాయం ద్రవ్య లేదా ఇతర రాబడిని సూచిస్తుంది. కొంచెం లేదా ఎక్కువగా సంపాదించిన, సంపాదించక పోయిన కొంత కాలానికి ఆర్థిక రంగముకు చేరుతుంది. నామమాత్రపు ఆదాయాన్ని సూచిస్తుంది. ఇది ద్రవ్య పరంగా వ్యక్తీకరించబడుతుంది. దీనిని నగదు ఆదాయం అని పిలుస్తారు.

వాస్తవమైన ఆదాయం అంటే నగదుతో ఆదాయంగా కొనుగోలు చేయగల వస్తువులు మొత్తం. ఇది ద్రవ్యోల్బణ రేటుపై ఆధారపడిన ఆదాయ కొనుగోలు శక్తి.

11th_Economics_Telugu_Medium_Chapter-01.indd 11 06-02-2023 16:04:15

1.6 అర్థశాస్త్రము: దాని పద్ధతులు, వాస్తవాలు, సిద్ధాంతాలు మరియు సూత్రాలు (Economics: Its Methods, Facts, Theories and Laws)

1.6.1 అర్థశాస్త్ర పద్ధతులు: నిగమన పద్ధతి మరియు ఆగమన పద్ధతి (Methods of Economics: Deduction and Induction)

ఇతర శాస్త్రాల మాదిరిగానే అర్థశాస్త్రానికి కూడ దాని సూత్రాలు లేదా సాధారణీకరణం ఉన్నాయి. ఈ సూత్రాలు వినియోగము, ఉత్పత్తి, మారకం మరియు పంపిణి వంటి అర్థశాస్త్రములోని వివిధ భాగాలలోని కార్యకలాపాలను నియంత్రిస్తాయి. ఒక శాస్త్రములో ఒక సూత్రం లేదా సాధారణీకరణకు వచ్చే తార్కిక ప్రక్రియను దాని పద్ధతి అందురు.



అర్థశాస్త్రము రెండు పద్ధతులను ఉపయోగిస్తుంది. అవి నిగమన పద్ధతి మరియు ఆగమన పద్ధతి.

అ. నిగమన పద్ధతి ద్వారా అర్థశాస్త్ర విశ్లేషణ (Deductive Method of Economic Analysis)

నిగమన పద్ధతి ద్వారా అర్థశాస్త్ర విశ్లేషణను నైరూప్య పద్ధతి లేదా విశ్లేషణాత్మక పద్ధతి అని అందురు. ఇది సాధారణ సత్యాల నుండి తీర్మానాలను రూపొందిస్తుంది. ఇది కొన్ని సాధారణ సూత్రాలును తీసుకొంటుంది మరియు తీర్మానాలు చేయడానికి వాటిని ఉపయోగిస్తుంది. సాంప్రదాయ ఆర్థిక వేత్తలైన రికార్డో, మార్షల్, సీనియర్, J.S.మిల్, మాల్థస్, పిగు మొదలగువారు వారి ఆర్థిక పరిశోధనలో నిగమన పద్ధతిని ఉపయోగించారు.

నిగమన పద్ధతి యొక్క దశలు *(Steps of Deductive Method)*

- **దశ 1:** విశ్లేషకుడి సమస్య గురించి స్పష్టమైన మరియు ఖచ్చితమైన ఆలోచన ఉండాలి.
- **దశ 2:** విశ్లేషణలో ఉపయోగించిన సాంకేతిక పదాలును విశ్లేషకుడు స్పష్టంగా నిర్వచిస్తాడు. ఇంకా సిద్ధాంతము యొక్క అంచనాలు ఖచ్చితంగా ఉండాలి.
- **దశ 3:** తీసుకొన్న అంచనాల నుండి పరికల్పనలను తగ్గించండి.
- **దశ 4:** వాస్తవ ప్రపంచములోని సంఘటలను ప్రత్యక్షంగా పరిశీలించడము ద్వారా మరియు గణాంక పద్ధతుల ద్వారా పరికల్పనలను ధృవీకరించాలి. ఉదా: ధర మరియు డిమాండు పరిమాణం మధ్య విలోమ సంబంధము ఉంది.

ఆ. ఆగమన పద్ధతి ద్వారా అర్థశాస్త్ర విశ్లేషణ (Inductive Method of Economic Analysis)

ఆగమన పద్ధతిని అనుభవ పద్ధతి అని కూడ అందురు. "చారిత్రక పాఠశాల ఆర్థికవేత్తలు" దీనిని అవలంభిస్తున్నారు. ఇది నిర్ధిష్ట వాస్తవాల నుండి సాధారణ సూత్రానికి తార్కిక ప్రక్రియను కలిగి ఉంటుంది.

ఆర్థిక సాధారణీకరణ ఈ క్రింది పద్ధతుల వలన ఉద్భవించాయి.

(i) ప్రయోగాలు

(ii) పరిశీలనలు మరియు

(iii) గణాంక పద్ధతులు

- **దశ 1:** ఒక నిర్ధిష్ట ఆర్థిక ధృగ్విషయం గురించి దత్తాంశము సేకరించబడుతుంది. ఇవి క్రమ పద్ధతిలో అమర్చబడి వాటి నుండి సాధారణ తీర్మానాలు తీసుకోబడతాయి.

11th_Economics_Telugu_Medium_Chapter-01.indd 12 06-02-2023 16:04:16

- **దశ 2:** దత్తాంశమును పరిశీలించడం ద్వారా తీర్మానాలు సులభంగా తీసుకోబడతాయి.
- **దశ 3:** దత్తాంశము సాధారణీకరణ మరియు తరువాత పరికల్పన సూత్రీకరణ.
- **దశ 4:** పరికల్పన యొక్క దృవీకరణ (ఉదా: ఏంజిల్ యొక్క సూత్రం)

ఏంజిల్ నియమం ప్రకారము మొత్తం ఖర్చులు (ఇది ఆదాయానికి ప్రత్యామ్నాయం) పెరుగుతున్న కొద్ది ఆహార వస్తువులపై చేసిన మొత్తం వ్యయం తగ్గుతుంది.

నిగమన పద్ధతి ఆగమన పద్ధతి రెండు పద్ధతులు కూడ పూరకమైనవి అని ఆర్థిక వేత్తల అభిప్రాయము. మార్షల్ ఇలా వ్యాఖ్యానించాడు, "శాస్త్రీయ ఆలోచనకు నిగమన, ఆగమన రెండు పద్ధతులు అవసరము". మనిషి నడవాలంటే కుడి, ఎడమ రెండు పాదాలు అవసరము అలాగే ఆర్థిక వ్యవస్థకు నిగమన, ఆగమన రెండు పద్ధతులు అవసరము.

1.6.2 అర్థశాస్త్రం: వాస్తవాలు, సిద్ధాంతాలు (Economics: Facts, Theories)

పద్ధతులను ఉపయోగించి ఆర్థిక వేత్త ఒక వస్తువు ధరలో మార్పు వంటి వాస్తవాలను గమనిస్తాడు. అదే విధంగా ఆ వస్తువు యొక్క డిమాండు పరిమాణం కూడ మారుతుంది, మరియు అతను ఈ మార్పులు గమనిస్తాడు మరియు ఈ రెండు మార్పులు విలోమ సంబంధము కలిగి ఉన్నాయని ఒక సిద్ధాంతముతో ముందుకు వచ్చాడు. అనగా ధర పెరిగినపుడు ఆ వస్తువు యొక్క డిమాండు పరిమాణం తగ్గుతుంది మరియు దీనికి విరుద్ధంగా ఉంటుంది. అందువలన అతను తన డిమాండు సిద్ధాంతాన్ని సూత్రీకరిస్తాడు.

అతను మరింత వాస్తవాలను సేకరించడం ద్వారా తన సిద్ధాంతాన్ని పరీక్షిస్తాడు. అతని సిద్ధాంతము సమయ పరీక్షగా నిలిచి సార్వత్రిక అంగీకారము పొందినపుడు సిద్ధాంతం ఒక సూత్రం యొక్క స్థితికి పెంచుతుంది.

1.6.3 అర్థశాస్త్రం సూత్రాల స్వభావము (Nature of Economic Laws)

ఒక సూత్రము రెండు లేదా అంతకంటే ఎక్కువ దృగ్విషయాల మధ్య కారణ సంబంధాన్ని వ్యక్తపరుస్తుంది. ఆర్థిక సూత్రాలు దోరణుల ప్రకటన అని మార్షల్ పేర్కొన్నాడు, మరియు ఆ సామాజిక సూత్రాలు, ప్రవర్తనా శాఖలకు సంబంధించినవి. ఇందులో ప్రధానంగా ఉద్దేశించిన బలాన్ని ద్రవ్యం ద్వారా కొలువవచ్చు.

ప్రకృతి విజ్ఞాన శాస్త్రాలలో ఒక నిర్ధిష్ట కారణం నుండి ఖచితమైన ఫలితం వస్తుందని భావిస్తున్నారు. అర్థశాస్త్రములో సూత్రాలు కారణం మరియు ప్రభావముతో పనిచేస్తాయి. దత్తాంశము అంచనా వేసిన పరిణామాలు, తప్పనిసరిగా మరియు స్థిరంగా అనుసరిస్తాయి.

ఏదేమైన అర్థశాస్త్రాలు భౌతిక శాస్త్రాల సూత్రాల వలె బలమైన సూత్రాలు కావు. గురుత్వాకర్షణ సూత్రముతో ఖచ్చితత్వంతో పోల్చగల అర్థశాస్త్ర సూత్రాలు లేవని మార్షల్ అభిప్రాయము.

సూక్ష్మ అర్థశాస్త్రం యొక్క ప్రాముఖ్యత (Importance of Micro Economics)

- ఆర్థిక వ్యవస్థ పనితీరును అర్థము చేసుకోవడానికి
- ఆర్థిక విధానాలకు సాధనాలను అందించడానికి
- ఆర్థిక సంక్షేమం యొక్క పరిస్థితిని పరిశీలించడానికి
- వనరుల సమర్థవంతమైన వినియోగం.
- అంతర్జాతీయ వ్యాపారములో ఉపయోగపడుతుంది.
- నిర్ణయం తీసుకోవడంలో ఉపయోగపడుతుంది
- సరైన వనరుల కేటాయింపు
- అంచనా కోసం ఆధారాలు ధర నిర్ణయము

11th_Economics_Telugu_Medium_Chapter-01.indd 13 06-02-2023 16:04:16

భౌతిక శాస్త్రవేత్త తన ప్రయోగశాలలో నియంత్రిత ప్రయోగాలు చేస్తున్నప్పుడు అక్కడ పొందే పరిస్థితులును మార్చడం ద్వారా శాస్త్రీయ సూత్రాలును చాలా సులభంగా పరీక్షించవచ్చు. అర్థశాస్త్రం విజ్ఞాన శాస్త్రములో మార్పులును తేలికగా తీసుకురాలేము. తత్ఫలితంగా మానవ ప్రవర్తనకు సంబంధించిన అంచనా తప్పు కావచ్చు. డిమాండు సిద్ధాంతం మినహాయింపులు ఉన్నాయి. అందువల్ల ఆర్థిక సూత్రాలు అనివార్యము కానిదగును.

అనూహ్యత అనేది ఆర్థిక సూత్రాలతో ముడిపడి ఉంటుంది. మార్షల్ వాటిని ఆటు పోట్లు సూత్రాలతో పోల్చారు. అర్థశాస్త్రములో అధిక ఆటు పోట్లు తక్కువ ఆటుపోట్లును అనుసరిస్తాయని ఊహించలేము మరియు ఖచ్చితంగా చెప్పలేము, అర్థశాస్త్రములో మానవ ప్రవర్తన అస్థిరమైనది. ఆర్థిక సూత్రాలు దృడమైనవి కావు అని సూచించబడినాయి. డిమాండు సిద్ధాంతము అదే విధంగా మిగిలి ఉన్న ఇతర వస్తువులు స్థిరంగా ఉంటే ఒక వస్తువు యొక్క డిమాండు పరిమాణం పెరిగితే ధర తగ్గుతుంది మరియు ఇది డిమాండు సిద్ధాంతానికి విరుద్ధంగా ఉంటుంది.

అర్థశాస్త్రములో ప్రమేయాలు ఉపయోగించినపుడు (మిగిలిన పరిస్థితులు స్థిరంగా ఉన్నప్పుడు) ఆర్థిక సూత్రాలును ఊహాత్మకమైనదిగా చేస్తుంది. ఇతర శాస్త్రాలలోని సిద్ధాంతాలును ఊహాత్మకమైనదిగా వాదించవచ్చును. అర్థశాస్త్రములోని సిద్ధాంతాలు ఊహాత్మక అంశాలు భౌతిక శాస్త్రాల సూత్రాల కంటే కొంచెము తక్కువగా ఉపయోగిస్తారని అంగీకరించాలి.

ద్రవ్యమును కొలిచే కొలమానంగా ఉపయోగించడం వలన అర్థశాస్త్రములోని సిద్ధాంతాలు ఇతర శాస్త్రాల కంటే ఖచ్చితమైనవి. ద్రవ్యంను కొలిచే కొలమానం విలువ స్థిరంగా లేనందున అర్థశాస్త్ర సూత్రాల చుట్టు ఒక ఊహాత్మక అంశం ఎప్పుడూ ఉంటుంది.

కొన్ని ఆర్థిక సూత్రాలు కేవలం నిజాలు. ఉదాహరణకు పొదుపు అనేది ఆదాయం యొక్క పని. ట్రూయిజం యొక్క మరొక ఉదాహరణ: మానవ కోరికలు అపరిమితమైనవి.

1.7 అర్థశాస్త్రము: దాని ఉప విభాగాలు (Economics: Its Sub Divisions)

అర్థశాస్త్రాన్ని కొన్ని భాగాలుగా విభజించినారు. అవి

1.7.1 వినియోగము (Consumption)

ఆర్థిక కార్యకలాపాలు ప్రారంభానికి ప్రధాన కారణం మానవుని కోరికలు వినియోగము కిందికి రావడము. ఈ విభాగములో మానవుని లక్షణాలు వినియోగదారుని ప్రవర్తన మీద ఆదారపడి ఉంటుంది, క్షీణోపాంత ప్రయోజన సూత్రమును మరియు వినియోగదారుని మిగులుతో వ్యవహరింపబడుతుంది.

1.7.2 ఉత్పత్తి (Production)

ఉత్పత్తి అనగా ఉత్పత్తికి, ఉత్పత్తి కారకాలకు మధ్య ఉన్న సంబంధము. ఇది ఉత్పత్తి కారకాల లక్షణాలు, ఉత్పత్తి కారకాల పాత్ర, ఉత్పత్తి కారకాలైన భూమి, శ్రమ, మూలధనము మరియు వ్యవస్థాపకుడు మరియు ఉత్పత్తికి, ఉత్పత్తి కారకాలకు మధ్య ఉన్న సంబంధమును తెలుపుతుంది.

1.7.3 మారకం (Exchange)

ధర మారకముతో సంబంధము కలిగి ఉండి వివిధ మార్కెట్లలో నిర్ణయించబడును. ఈ విభాగము వ్యాపారం మరియు వాణిజ్యాన్ని కలిగి ఉంటుంది. తయారైన వస్తువులు వినియోగదారునికి లభించినపుడు వినియోగించుటకు సాధ్యమగును.

1.7.4 పంపిణి (Distribution)

ఉత్పత్తి సమన్వయ ఫలితం ఉత్పత్తి కారకాలు. ఒక వస్తువును ఉత్పత్తి కారకాలైన భూమి, శ్రామికుడు, మూలధనము మరియు వ్యవస్థాపకుడుతో ఉత్పత్తి చేస్తారు. ఉత్పత్తిదారుడు ఉత్పత్తి చేసిన సంపదను ఉత్పత్తి కారకాలకు పంపిణి చేస్తాడు. ఈ విభాగములో ఉత్పత్తి కారకాలకు ఇచ్చే ప్రతిఫలాలును భాటకం, వేతనాలు, వడ్డీ మరియు లాభాలుగా అధ్యయనం చేస్తారు. పంపిణి ఉత్పత్తి కారకాల ధరను నిర్ణయిస్తుంది.

11th_Economics_Telugu_Medium_Chapter-01.indd 14 06-02-2023 16:04:17

1.8 అర్థశాస్త్రము: దాని రకాలు (Economics: Its Types)

అర్థశాస్త్రము వేగంగా అభివృద్ధి చెందుతున్న శాస్త్రం మరియు విశ్వమంత విస్తరిస్తోంది. అర్థశాస్త్రము యొక్క ప్రధాన నమ్మకము కొరతగా ఉన్న అరుదైన వనరులును ప్రజలు గరిష్ట ప్రయోజనం పొందడానికి సమర్థవంతంగా పంపిణి చేయాలి. క్రింద ఇవ్వబడిన అర్థశాస్త్రము యొక్క ప్రధాన శాఖల ద్వారా సమర్థవంతంగా వనరుల కేటాయింపు జరుగుతుంది.

1.8.1 సూక్ష్మ – అర్థశాస్త్రము (Micro-economics)

సూక్ష్మ అర్థశాస్త్రము వ్యక్తిగత (చిన్న) యూనిట్లను అధ్యయనం చేస్తుంది. అవి గృహాలు, సంస్థలు లేదా పరిశ్రమలు. విభిన్న మార్కెట్లు పరిస్థితులలో వ్యాపార సంస్థలు ఏ విధంగా పనిచేస్తాయి. అమ్మకదారులు, కొనుగోలుదారుల మధ్య ధరను ఏ విధంగా నిర్ణయిస్తాడో సూక్ష్మ అర్థశాస్త్రము నిర్ణయిస్తుంది.

(i) విలువ సిద్ధాంతము వస్తువు ధర మరియు కారకం ధర

(ii) అర్థశాస్త్రము యొక్క సంక్షేమ సిద్ధాంతము.

1.8.2 స్థూల అర్థశాస్త్రము (Macro-economics)

స్థూల అర్థశాస్త్రము సూక్ష్మ అర్థశాస్త్రం ను పరిశీలించును. స్థూల అర్థశాస్త్రము దేశం మొత్తానికి సంబంధించినది. జాతీయ ఉత్పత్తి, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం మరియు పన్నులు దేశానికి సంబంధించిన మొత్తం అంశాలును విశ్లేషిస్తుంది. స్థూల అర్థశాస్త్రానికి కీన్స్ రచించిన "సాధారణ ఉద్యోగిత, వడ్డీ మరియు ద్రవ్యము" అనునది సిద్ధాంత ప్రాతిపదిక అయినది.

1933 సం॥లో నార్వే దేశానికి చెందిన ఆర్థికవేత్త రాగ్నార్ ప్రిష్ అనునతడు సూక్ష్మ మరియు స్థూల అర్థశాస్త్రం అను పదములను మొదటిసారిగా ఉపయోగించిరి. తరువాత 1936 సం॥ లో J.M. కీన్స్ వెలువరించిన సాధారణ ఉద్యోగిత, వడ్డీ మరియు ద్రవ్యమును గురించి తన గ్రంధము నందు ఈ రెండు పదములకు గల వ్యత్యాసములును క్షుణ్ణముగా వివరించి దాని ప్రాధాన్యతను తెలియచేసెను.

సూక్ష్మ అర్థశాస్త్రము, స్థూల అర్థశాస్త్రము మధ్య గల భేదాలు
(Difference between Micro Economics and Macro Economics)

సూక్ష్మ అర్థశాస్త్రం (Micro Economics)	స్థూల అర్థశాస్త్రము (Macro Economics)
1. సూక్ష్మఅర్థశాస్త్రముఉత్పత్తిదారుడు,వినియోగదారుడు మొదలగు వ్యక్తిగత ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడంలో సంబంధము కలిగి ఉంటారు.	1. స్థూల అర్థశాస్త్రము దేశానికి సంబంధించిన మొత్తం అంశాలును వివరిస్తుంది. ఉదా: మొత్తం ఉత్పత్తి జాతీయ ఆదాయం మొత్తం పొదుపు మరియు పెట్టుబడి మొ॥నవి.
2. మొత్తం ఆర్థిక వ్యవస్థలో చిన్న అంశాలును విశ్లేషణ చేస్తుంది.	2. దేశం మొత్తం ఆర్థిక వ్యవస్థలోని అంశాలును పరిగణలోకి తీసుకొని విశ్లేషణ చేస్తుంది.
3. సూక్ష్మ అర్థశాస్త్రము వ్యక్తిగత ఉత్పాదక మరియు ఉత్పత్తి కారకాల ధరలను నిర్ణయిస్తాయి.	3. ఏ ఆర్థిక వ్యవస్థలోనైన సాధారణ ధరల స్థాయిని నిర్ణయిస్తాయి.
4. దీనిని ధరల సిద్ధాంతము అని అందురు.	4. దీనిని ఆదాయ సిద్ధాంతము అని అందురు.
5. ఉత్పత్తి దారులు మరియు వినియోగదారుల వ్యక్తిగత లక్ష్యాలుకు సంబంధము కలిగి ఉంటుంది.	5. దేశానికి చెందిన మొత్తం ఆర్థిక అభివృద్ధి విధానము నందు ఉత్తమ లక్ష్యాలుకు సంబంధం కలిగి ఉంటుంది.

11th_Economics_Telugu_Medium_Chapter-01.indd 15 06-02-2023 16:04:17



1.8.3 అంతర్జాతీయ అర్థశాస్త్రము (International Economics)

ఆధునిక ప్రపంచములో ఏ దేశము విడిగా అభివృద్ధి చెందలేదు. ప్రతి దేశము ఇతర దేశాలతో విదేశీయుల ధనము, పెట్టుబడి (విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి) మరియు అంతర్జాతీయ వ్యాపారము ద్వారా సంబంధము కలిగి ఉంటాయి.

1.8.4 పబ్లిక్ అర్థశాస్త్రము (Public Economics) *(Public Finance)*

ప్రభుత్వ అర్థశాస్త్రం ఆదాయం లేదా రాబడి పెరిగి మరియు ప్రభుత్వ అధికారులు ఖర్చు కార్యకలాపాలను ఒకరినొకరు సర్దుబాటు చేస్తారు. ప్రభుత్వ అర్థశాస్త్ర పరిధిలో ప్రభుత్వ ఖర్చు, ప్రభుత్వ రాబడి, ప్రభుత్వ ఋణం ఆర్థిక నిర్వహణ మరియు సమాఖ్య ఆర్థికం కలిగి ఉంటాయి.

1.8.5 అభివృద్ధి అర్థశాస్త్రము (Developmental Economics)

దేశాలను అభివృద్ధి చెందిన దేశాలుగాను, అభివృద్ధి చెందుతున్న దేశాలుగాను, అభివృద్ధి చెందని దేశాలుగాను విభజించినారు. తలసరి ఆదాయము, మానవ వనరుల అభివృద్ధి, ఆనంద సూచి ప్రమాణాల ఆధారంగా విభజించినారు. అర్థశాస్త్ర అభివృద్ధి, అభివృద్ధి చెందిన దేశాలతో సంబంధము కలిగి, దేశ అభివృద్ధి ఆర్థిక అంశాలు, ఆర్థికేతర అంశాలు అడ్డుకుంటాయి అని వివిధ వృద్ధి నమూనాలు మరియు వ్యూహాలు తెలియచేస్తున్నాయి.

1.8.6 ఆరోగ్య అర్థశాస్త్రము (Health Economics)

ఆరోగ్య అర్థశాస్త్రము ఒక నిర్ణీత ప్రాంతానికి వర్తింపచేసిన అర్థశాస్త్రము. ముందు జాగ్రత్త మరియు నివారణ మార్గాలు, వైద్య పరిశోధన మరియు విద్య, గ్రామీణ ఆరోగ్య మిషన్, మందుల ధరల నియంత్రణ, నియోజన సంరక్షణ, ప్రసూతి మరియు పిల్లల ఆరోగ్యాల కోసం బడ్జెట్టులో వనరులను కేటాయిస్తారు.

1.8.7 పర్యావరణ అర్థశాస్త్రం (Environmental Economics)

సహజ వనరుల నిల్వ తగ్గుదల, వేగవంతమైన ఆర్థికాభివృద్ధి ఫలితంగా కాలుష్యం పెరిగినది. అందువలన పర్యావరణ అర్థశాస్త్రాన్ని విశ్లేషణ చేసి అర్థశాస్త్రానికి పర్యావరణ అర్థశాస్త్రానికి మధ్య గల సంబంధాన్ని తెలుసుకోవాలి. పర్యావరణ అర్థశాస్త్రం పరిసరాలు, ఎకాలజి మరియు ఆర్థికం యొక్క సమస్యలను అధ్యయనం చేస్తుంది.

1.9 ప్రాథమిక ఆర్థిక సమస్యలు (Basic Economic Problems)

వనరులు పుష్కలంగా ఉండి కోరికలు తక్కువగా ఉంటే అప్పుడు అక్కడ ఆర్థిక సమస్యలు ఏర్పడవు. కాని ఈ పరిస్థితి ఎప్పుడు ఉండదు. వనరులు ఎప్పుడు పరిమితంగా కోరికలు అనేకంగా ఉంటాయి. అందువల్ల ప్రతి సమాజములో ఎంపికలు చేయాలి.

ఆర్థిక సమస్యలు (The Economic Problem)

- కోరికలు అపరిమితాలు
- ఉచితంగా లభ్యమగుట లేదు
  - వనరుల కొరత
- ఆర్థిక ఎంపిక
- అర్థశాస్త్రము
  - ప్రజలు ఎలా పరిమిత వనరులతో అపరిమిత కోరికలను సంతృప్తి చెందుతారు అని తెలుపుతుంది.

11th_Economics_Telugu_Medium_Chapter-01.indd 16 06-02-2023 16:04:17

ఏమి మరియు ఎంత ఉత్పత్తి *(What and how much to produce?)*

ప్రతి సమాజం ఏ వస్తువును ఉత్పత్తి చేయాలి ఎంత ఉత్పత్తి చేయాలి మరియు ఎవరి కోసం ఉత్పత్తి చేయాలి. ఈ ప్రక్రియలో కీలక నిర్ణయాలు ఉన్నాయి.

అ. ఎక్కువగా ఆహారాన్ని, దుస్తులు మరియు గృహాలు ఉత్పత్తి చేయాలా లేదా విలాస వస్తువులు ఉత్పత్తి చేయాలా.

ఆ. ఎక్కువగా వ్యవసాయ వస్తువులు ఉత్పత్తి చేయాలా లేదా పారిశ్రామిక మరియు సేవలను ఉత్పత్తి చేయాలా.

ఇ. ఎక్కువ వనరులను విద్య, వైద్యానికి ఉపయోగించాలా లేదా సైనికుల సేవలకు ఎక్కువగా ఉపయోగించాలా

ఈ. వినియోగ వస్తువులకు ఖర్చు చేయలా లేదా పెట్టుబడి వస్తువుల మీద ఖర్చు చేయాలా.

ఉ. ప్రాథమిక విద్య కోసం ఎక్కువగా ఖర్చు చేయాలా లేదా ఉన్నత విద్య కోసము ఖర్చుచేయాలా.



ఎలా ఉత్పత్తి చేయాలి ? *(How to Produce?)*

ప్రతి సమాజము శ్రమ సాంద్రత వస్తువులు ఉత్పత్తి చేయాలా, మూలధన సాంద్రత వస్తువులు ఉత్పత్తి చేయాలా నిర్ణయించుకోవాలి. శ్రమ ఎక్కువగా యంత్రాలు తక్కువగా ఉపయోగించాలా.

ఎవరికోసం ఉత్పత్తి చేయాలి ? *(For whom to produce?)*

సమాజములోని వివిధ వర్గాల ప్రజలకు ఉత్పత్తులును ఏ విధంగా పంపిణి చేయాలో సమాజం నిర్ణయించాలి. ఎవరు ఎక్కువ పొందాలి ఎవరు తక్కువ పొందాలి నిర్ణయించాలి. సమాజములో ప్రతి ఒక్కరికి కనీస వినియోగము ఉందో లేదో నిర్ణయించుకోవాలి. వనరుల కొరతతో తయారైన వివిధ రకాల వస్తువులు మరియు సేవలు మరియు వస్తువులు సేవలను దేశములో పంపిణి చేయాలంటే, లేదా కేటాయించాలంటే అనేక రకాల సమస్యలు ఎదుర్కొనాలి.

1.10 ఉత్పత్తి అవకాశ రేఖ (Production Possibility Curve)



వనరుల కొరతతో తక్కువ ఉత్పత్తి చేసినపుడు, వస్తువుల ఎంపికలో వచ్చే సమస్యలును అంకశ్రేణిలో రేఖా పటం ద్వారా తెలుపడాన్ని ఉత్పత్తి అవకాశ రేఖ అందురు. ఉత్పత్తి అవకాశ రేఖ సమాజానికి ఒక వస్తువు బదులు మరొక వస్తువును ఎన్నిక చేసుకోవడానికి వరుస పట్టికను సూచిస్తుందని తెలిపిన సాంకేతిక పరిజ్ఞానము మరియు మొత్తం సహజ వనరులు ప్రమేయాలు ఆధారంగా ఉదాహరించబడింది.

ఉత్పత్తి అవకాశ రేఖ కొన్ని ప్రమేయాలు ఆధారంగా వివరణ మరియు విశ్లేషణ ఇవ్వడం జరిగింది. కొన్ని ప్రమేయాలు క్రింద ఇస్తున్నాం.

(i) కాల వ్యవధి మారదు. ఇది రేఖ అంతట ఒకే విధంగా ఉంటుంది

(ii) ఉత్పత్తిలో సాంకేతిక పరిజ్ఞానం స్థిరంగా ఉంటుంది.

(iii) ఆర్థిక వ్యవస్థలో సంపూర్ణ ఉద్యోగిత ఉంటుంది.

(iv) ఉన్న వనరులతో రెండు వస్తువులు మాత్రమే ఉత్పత్తి చేయవచ్చును.

11th_Economics_Telugu_Medium_Chapter-01.indd 17 06-02-2023 16:04:17

(v) ఉత్పత్తి కారకాలకు పూర్తిగా గమనశీలత ఉంటుంది.

(vi) ఉత్పత్తి కారకాలు పరిమాణము మరియు నాణ్యతతో ఇవ్వబడినాయి. క్షీణ ప్రతిఫల సిద్ధాంతం మీద ఆధారపడి ఉంటుంది.

(vii) ప్రతి ఒక్క ఉత్పత్తి అవకాశ రేఖ కొన్ని ప్రమేయాలు మీద ఆధారపడి ఉంటుంది. కొన్ని ప్రమేయాలు మార్చబడుతాయి లేదా నిర్లక్ష్యం చేయబడుతాయి దాని ప్రభావము ఉత్పత్తి అవకాశ రేఖ మీద పడుతుంది.

ఉత్పత్తి అవకాశ రేఖను గీయడానికి ఉత్పత్తి అవకాశ పట్టికను క్రింద ఇవ్వబడినది.

ఉత్పత్తి అవకాశ పట్టిక *(Production possibilities schedule)*

ఉత్పత్తి అవకాశాలు	ఆహారం ఉత్పత్తి పరిమాణం టన్నులలో	కార్ల ఉత్పతి సంఖ్య
I	0	25
II	100	23
III	200	20
IV	300	15
V	400	8
VI	500	0

పై పట్టికలో మనుకున్న వనరులును అన్నింటిని మరి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని గరిష్టంగా 500 టన్నుల ఆహార ధాన్యాన్ని ఉత్పత్తి చేసినారు. మరొక వైపు బదులుగా అన్ని ఉత్పత్తి కారకాలును ఉపయోగించుకొని 25 కార్లను ఉత్పత్తి చేసినారు. ఈ రెండింటి మధ్య తీవ్ర అవకాశాలున్నాయి. మేము కొన్ని కార్లు పొందడానికి కొంత ఆహారాన్ని వదులుకోవడానికి సిద్ధంగా ఉన్నాము.

పై రేఖా పటములో x-అక్షము మీద ఆహార ఉత్పత్తి y-అక్షము మీద కార్ల సంఖ్యను తీసుకొంటిమి. ఉత్పత్తి అవకాశ పట్టిక ఉపయోగించి ఉత్పత్తి అవకాశ రేఖను గీచి పొందవచ్చును. 6 ఉత్పత్తి



రేఖా పటము 1.2

అవకాశ బిందువులును P_1 P_2 P_3 P_4 P_5 & P_6 గా గుర్తించారు..



రేఖా పటము 1.3

ఆహార ఉత్పత్తి *(Food production)*

మేము అసంఖ్యాకమైన ఉత్పత్తి అవకాశాలను ఊహిస్తే, రెండు ఉత్పత్తి అవకాశాలు P_1 నుండి P_6 వరకు ఉత్పత్తి అవకాశ రేఖ ఏర్పడింది. రెండు వస్తువుల మధ్య ఏర్పడే వివిధ బిందువులను కలుపగా ఉత్పత్తి అవకాశ రేఖ వస్తుంది, ఒక సంస్థ లేదా ఆర్థిక వ్యవస్థ వనరులును మరియు సాంకేతిక పరిజ్ఞానమును ఉపయోగించుకొని ఉత్పత్తి చేస్తారు. ఉత్పత్తి వెలుపల పాయింట్లు అవకాశం (ఉదా: P పాయింట్) సాధించలేము. సమాజములోని వనరులుకు మించి ఉత్పత్తి చేయ్యలేదు. వక్రరేఖలో P_7 వంటివి సమాజం ద్వారా సాధించగలవు. ఈ బిందువుల వద్ద వనరులు సంపూర్ణ ఉద్యోగిత సాధించలేము. ఉదాహరణకు సమాజం P_4 వద్ద ఉత్పత్తి చేస్తుంటే అప్పుడు ఇది ఆహార ఉత్పత్తిని

11th_Economics_Telugu_Medium_Chapter-01.indd 18 06-02-2023 16:04:19

పెంచుతుంది, కార్ల ఉత్పత్తిని స్థిరంగా లేదా ఆహార ఉత్పత్తిని క్రమంగా పెంచుతుంది లేదా ఏక కాలములో కార్ల ఉత్పత్తి ఆహారధాన్యాల ఉత్పత్తి పెరుగుతుంది.

ఉత్పత్తి అవకాశ రేఖ యొక్క కదలికలు

ఉత్పత్తి అవకాశ రేఖ క్రింది కారణాల వలన కిందికి పైకి కదులుతుంది.

1. ఉత్పాదక వనరుల సరఫరా మారినపుడు.
2. సాంకేతిక పరిజ్ఞానం స్థితిలో మార్పు దేశములో వనరుల సప్లయి పెరిగినపుడు, సాంకేతిక పరిజ్ఞానము పెరిగినపుడు ఉత్పత్తి సామర్థ్యము పెరిగి కాలక్రమేణ దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతుంది. క్రింది రేఖా పటములో ఉత్పత్తి అవకాశ రేఖ నుండి AE నుంచి A_1E_1 కు పైకి మారుతుంది. ఉత్పత్తి అవకాశ రేఖ మారడానికి ప్రాథమిక లక్షణము ఆర్థిక వృద్ధి.

ఉత్పత్తి అవకాశ రేఖ యొక్క ప్రయోజనాలు *(Uses of production possibility curve)*

ఉత్పత్తి అవకాశ రేఖ (PPC) అనే పరికరమును అనేక విశ్లేషణాత్మక ప్రయోజనాలు కోసము ఉపయోగిస్తాము. మేము కొన్ని క్రింద జనాధరణ పొందిన ఉపయోగాలను చర్చిస్తున్నాం.

(i) ఎంపిక సమస్య (The problem of choice)

ఎంపిక సమస్య ఎందుకు ఏర్పడుతుంది అంటే కారణం వనరులు పరిమితము, అపరిమిత కోరికలు, వనరుల కేటాయింపు, అధిక ఆదాయం గల సమూహం తక్కువ ఆదాయం గల సమూహం మధ్య వనరుల కేటాయింపున పలు విధములైన పౌరుల మధ్య వస్తువుల పంపిణి యందు సమస్యలు ఏర్పడవచ్చును. ఉత్పత్తి అవకాశ రేఖలలో కొన్ని సంధించుట వలన (కొన్ని అవకాశాలు) ఎన్నికకు సమస్య ఏర్పడవు.

(ii) కొరత యొక్క భావన
(The Notion of Scarcity)

మనము ఉత్పత్తి అవకాశ రేఖ ద్వారా కొరత యొక్క భావనను వివరిస్తాము. మనకు తెలుసు ప్రతి సమాజంలో కొంత వరకు సహజ వనరులు మాత్రమే కలిగి ఉంటాయి. మంచి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి కొంత ఉత్పత్తి మాత్రమే చేస్తారు. అర్థశాస్త్రం యొక్క కొరత జీవితం యొక్క ఉత్తమ వాస్తవం. ఉత్పత్తి అవకాశ రేఖ ఆర్థిక కొరత యొక్క అవరోధాలను ప్రతిభింబిస్తుంది.

(iii) ప్రధాన సమస్యల పరిష్కారము
(Solution of central problems)

ఉత్పత్తి అవకాశ రేఖ ద్వారా ప్రధాన సమస్యల పరిష్కారం కోసము ప్రయత్నిస్తారు. సమస్య పరిష్కారం కోసము ఏమి ఉత్పత్తి చేయాలి అనే నిర్ణయానికి సంబంధించి ప్రాంతం యొక్క ఎంపిక ఉత్పత్తి అవకాశ రేఖ నిర్ణయిస్తుంది. ఒక ఉత్పత్తి ప్రాతినిధ్యం వహిస్తున్న కలయిక ఉత్పత్తి అవకాశ రేఖ ఏ బిందువు వద్ద అయిన అసమర్థ ఉత్పత్తి పద్ధతి మరియు అసమర్థ వనరుల కలయిక ఉన్నదని సూచిస్తుంది లేదా తెలుపుతుంది.

1.11 ముగింపు (Conclusion)

ఈ అధ్యాయము అర్థశాస్త్రానికి విస్తృత అవలోకనాన్ని ఇచ్చింది. అంతేకాక వర్తమానము యొక్క సాధారణ లక్షణాలు, అర్థశాస్త్రము యొక్క సంపద నిర్వచనము, సంక్షేమ నిర్వచనము, కొరత మరియు ఉత్పత్తుల పెరుగుదలలేని ఆర్థిక వ్యవస్థ పరిష్కరించాల్సిన ప్రశ్నలు, ఏమి ఉత్పత్తి చేయాలి, ఎలా ఉత్పత్తి చేయాలి, ఎవరి కోసము ఉత్పత్తి చేయాలి మరియు అర్థశాస్త్రము విభజన చేసింది. సూక్ష్మ అర్థశాస్త్రము, స్థూల అర్థశాస్త్రానికి మధ్యగల భేదాలకు దారి తీసింది. ఈ పాఠము పూర్తిగా కొన్ని ప్రాథమిక అంశాలు తరుచు పరిచయం చేస్తారు.

అర్థశాస్త్రము బహుశ రెండు ప్రాముఖ్యతలు కలిగియున్నది. అవి మేధోపరమైనది మరియు మనోహరమైన సాహసం గలది. ఇది ప్రజల జీవితాన్ని ప్రభావితం చేస్తుంది. అప్పుడప్పుడు పాఠము నేర్చుకొన్న తరువాత మీరు మరియు చుట్టు పక్కల ఆర్థిక కార్యకలాపాలు గురించి ఆలోచించండి. బహుశా ఈ విధంగా అర్థశాస్త్రాన్ని నేర్చుకొంటే ఆర్థికవేత్తలాగా ఆలోచించేలాగా చేస్తుంది.

11th_Economics_Telugu_Medium_Chapter-01.indd 19 06-02-2023 16:04:19

పదకోశం: (Glossary)

- **కొరత** : ప్రజలు ఏమి కోరుకొంటున్నారు మరియు ప్రజలు ఎంత పొందుతున్నారు మధ్య ఉన్న తేడాను కొరత అందురు.
- **ఉత్పతి** : ప్రయోజనాన్ని సృష్టించడము.
- **పంపిణీ** : జాతీయ ఆదాయాన్ని నాలుగు ఉత్పత్తి కారకాలకు పంచడాన్ని పంపిణి అందురు.
- **సేవలు** : సేవలు వస్తువులు వంటివి, ఆర్థిక అంశాలు మరియు శ్రమను శ్రామికుని నుండి విడదీయరానిది మరియు కనిపించని, ప్రకృతిలో నశించేవి (నశ్వరం)
- **విలువ** : ఒక వస్తువు విలువ యొక్క శక్తి ఇతర వస్తువులును ఆదేశించడానికి ఒక మార్పిడి.
- **ధర** : ఒక వస్తువు యొక్క విలువను ద్రవ్వపరంగా వ్యక్తపరచడాన్ని ధర అని అందురు.
- **ఆదాయం** : ఒక నిర్ణీత కాలములో సంపాదించిన, సంపాదించకపోయిన లభించు ద్రవ్వ రాబడిని ఆదాయం అందురు.
- **నిగమన పద్ధతి** : నిగమన పద్ధతి ఒక ప్రక్రియలో తర్కము సులభతరం లేక చేరుకోవడం వద్ద అనుమతించు ఇది సాధారణ సత్యాల నుండి ప్రత్యేక తీర్మానాలను రూపొందిస్తుంది.
- **ఆగమన పద్ధతి** : ఆగమన పద్ధతి ఒక ప్రక్రియలో తర్కము సులభతర లేక చేరుకోవడం వద్ద అనుమతించు ప్రత్యేక తీర్మానాల నుండి సాధారణ తీర్మానాలను రూపొందిస్తుంది.

11th_Economics_Telugu_Medium_Chapter-01.indd 20 06-02-2023 16:04:19

నమూనా ప్రశ్నలు

భాగం - అ సరియైన సమాధానమును ఎన్నుకొనుము.

1. అర్థశాస్త్రము మానవుని సాధారణ జీవితాన్ని పరిశీలించే శాస్త్రము అని చెప్పినవారు.

అ. ఆడంస్మిత్

ఆ. లయెనల్ రాబిన్స్

ఇ. ఆల్ఫ్రెడ్ మార్షల్

ఈ. శామ్యుల్సన్

2. అర్థశాస్త్రములో ఏ ప్రాథమిక సమస్యలును అధ్యయనం చేస్తుంది.

అ. అపరిమిత కోరికలు

ఆ. అపరిమిత వనరులు

ఇ. కొరత

ఈ. మన కోరికలు నెరవేర్చడానికి వ్యూహం

3. సూక్ష్మ అర్థశాస్త్రము దేనికి సంబంధించినది?

అ. మొత్తం ఆర్థిక వ్యవస్థ

ఆ. అర్థశాస్త్రం యొక్క వివిధ భాగాలు

ఇ. అర్థశాస్త్ర వ్యక్తిగత యూనిట్ల ప్రవర్తన అధ్యయనం

ఈ. మొత్తం ఆర్థిక వ్యవస్థలో పరస్పరం చర్య

4. ఈ క్రింది వాటిలో సూక్ష్మ అర్థశాస్త్రము యొక్క సంబంధించినది ఏది?

అ. చివరి సం॥ దేశీయ ఉత్పత్తి పెరుగుదల 2.5%

ఆ. చివరి సం॥ నిరుద్యోగ కార్మిక శక్తి పెరుగుదల 9.8%.

ఇ. గోధుమ డిమాండును బట్టి ధరను నిర్ణయిస్తారు

ఈ. చివరి సం॥ సాధారణ ధరల స్థాయి 4 శాతం పెరిగింది.

5. ఈ క్రింది వాటిలో (ప్రత్యేకమైన) వాటిని కనుగొనండి?

అ. దేశాల సంపద స్వభావము కారణాల పరిశోధన

ఆ. అర్థశాస్త్ర సూత్రాలు

ఇ. ప్రకృతి మరియు అర్థశాస్త్ర ప్రాముఖ్యత

ఈ. మిగిలిన అంశాలన్ని సమానంగా ఉన్న పక్షములో

6. సమతౌల్య ధర వద్ద ఇది

అ. అంత అమ్ముతారు

ఆ. కొనుగోలు దారులు తమ ద్రవ్యం ఖర్చుచేస్తారు

ఇ. డిమాండు పరిమాణం సప్లయి పరిమాణానికి సమానం

ఈ. అదనపు డిమాండు సున్న

7. దేశాల సంపద స్వభావము కారణాల పరిశోదన అనే గ్రంధాన్ని రచించిన ఆర్థిక వేత్త ఎవరు?

అ. ఆల్ఫ్రెడ్ మార్షల్

ఆ. ఆడంస్మిత్

ఇ. లయెనల్ రాబిన్స్

ఈ. పాల్ A శామ్యుల్సన్

8. మానవుని కోరికలకు ప్రత్యామ్నాయ ప్రయోజనాలున్న పరిమిత సాధనాలకు ఉండే సంబంధము పట్ల మానవ ప్రవర్తన అధ్యయనమే అర్థశాస్త్రం అని చెప్పినది ఎవరు.

అ. లయెనల్ రాబిన్స్

ఆ. ఆడంస్మిత్

ఇ. ఆల్ఫ్రెడ్ మార్షల్

ఈ. పాల్ A శామ్యుల్సన్

11th_Economics_Telugu_Medium_Chapter-01.indd 21 06-02-2023 16:04:19

9. అర్థశాస్త్ర పితామహుడు ఎవరు?

అ. ముక్స్‌ముల్లర్ ఆ. ఆడంస్మిత్

ఇ. కార్ల్‌మార్క్స్ ఈ. పాల్ A శామ్యుల్సన్

10. అర్థశాస్త్రము అనేది ఒక శాస్త్రము అని చెప్పుటకు గల కారణం —

అ. కారణం మరియు ప్రభావం మధ్య సంబంధం

ఆ. సూత్రాలు నిర్మాణానికి నిగమన, ఆగమన పద్ధతి ఉపయోగించడం

ఇ. ప్రయోగాలు

ఈ. పై అన్నియు

11. ప్రయోజనం అనగా

అ. సప్లయి, డిమాండు సమానం అయిన సమతౌల్య బిందువు

ఆ. వస్తువులు మరియు సేవలు కోర్కెలను సంతృప్తి పరచడం

ఇ. వస్తువు యొక్క మొత్తం విలువ

ఈ. వస్తువులు మరియు సేవల కోరిక

12. మార్కెట్టు అనగా

అ. వస్తువులు కొనడానికి స్థలం మాత్రమే

ఆ. వస్తువులను అమ్మే స్థలం మాత్రమే

ఇ. ధరలు సర్దుబాటు చేసే స్థలం మాత్రమే

ఈ. వ్యక్తులు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా కొనుగోలు లేదా అమ్మకాలు జరిపే వ్యవస్థ

13. ఈ క్రింది వాటిలో సంక్షేమ నిర్వచనంలో ఒకటి కానిది ఏది?

అ. ఒక సాధారణ మానవుని అధ్యయనము

ఆ. అర్థశాస్త్రం సంపద మీద దృష్టి పెట్టదు

ఇ. అర్థశాస్త్ర మంటే భౌతిక సంక్షేమ అధ్యయనం

ఈ. అర్థశాస్త్రము అపరిమిత కోరికలు కలిగి మరియు పరిమితంగా వనరులు కలిగి ఉండాలి.

14. వృద్ధి నిర్వచనాన్ని క్రింది వానిలో దేనిని పరిగణలోకి తీసుకొంటుంది?

అ. అర్థశాస్త్రములో డైనమిక్ ఫ్రేమ్ వర్క్ ఎంపిక సమస్య

ఆ. అపరిమిత మార్గాల సమస్య కోరికలకు సంబంధించి

ఇ. ఉత్పత్తి మరియు సంపద పంపిణి

ఈ. మానవుని భౌతిక సంక్షేమ జీవులు

15. ఈ క్రింది సూక్ష్మ అర్థశాస్త్రములో చేర్చబడే సిద్ధాంతం ఏది?

అ. ధరల సిద్ధాంతము

ఆ. ఆదాయ సిద్ధాంతము

ఇ. ఉపాధి సిద్ధాంతము

ఈ. వ్యాపార సిద్ధాంతము

16. ..... మార్పిడి విలువలను కలిగి ఉండి మరియు వారి యాజమాన్య హక్కులు స్థాపించబడి మరియు మార్పిడి చేయబడింది

అ. వస్తువులు

ఆ. సేవలు

ఇ. మార్కెట్లు

ఈ. రాబడి

17. ప్రయోజనం యొక్క సరైన లక్షణాన్ని గుర్తించండి?

అ. ఇది ప్రయోజనంకు సమానం

ఆ. దీనికి నైతిక ప్రాధాన్యత ఉంది

ఇ. ఇది ఆనందం వలె ఉంటుంది

ఈ. ఇది వినియోగదారుని మానసిక పరిస్థితిపై ఆధారపడి ఉంటుంది.

18. అర్థశాస్త్రానికి కొరత నిర్వచనాన్ని నిర్వచించినది ఎవరు?

అ. ఆడంస్మిత్ ఆ. మార్షల్

ఇ. రాబిన్స్ ఈ. రాబర్టసన్

11th_Economics_Telugu_Medium_Chapter-01.indd 22 06-02-2023 16:04:19

19. తార్కిక ప్రక్రియ సాధారణ పరిస్థితుల నుండి ప్రత్యేక పరిస్థితులుకు ఏ పద్ధతిలో మారుతారు?

అ. నిగమన పద్ధతి

ఆ. ఆగమన పద్ధతి

ఇ. ఆశవాద అర్థశాస్త్రము

ఈ. సాధారణ అర్థశాస్త్రము

20. మొత్తం ఆదాయంను కనుగొనుటకు మొత్తం ఉత్పత్తిని దేనితో గణించవలెను

అ. ధర

ఆ. మొత్తం ఖర్చు

ఇ. ఉపాంత రాబడి

ఈ. ఉపాంత వ్యయం

సమాధానాలు (భాగం - అ)

1	2	3	4	5	6	7	8	9	10
ఇ	ఇ	ఇ	ఇ	ఈ	ఇ	ఆ	అ	ఆ	ఈ
11	12	13	14	15	16	17	18	19	20
ఆ	ఈ	ఈ	అ	అ	అ	ఈ	ఇ	ఆ	అ

భాగం - ఆ ఈ క్రింది ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యములలో సమాధానములు వ్రాయుము

21. అర్థశాస్త్రము అనగానేమి?

22. సూక్ష్మ అర్థశాస్త్రము నిర్వచింపుము.

23. వస్తువులు అనగానేమి?

24. సేవల నుండి వస్తువులను వేరుపరచండి?

25. ప్రయోజనంలోని రెండు రకాలను వ్రాయుము

26. నిశ్చయాత్మక అర్థశాస్త్రమును నిర్వచింపుము

27. నిగమన పద్ధతి అనగానేమి అర్థమును వ్రాయుము?

భాగం - ఇ ఈ క్రింది ప్రశ్నలుకు సమాధానమును ఒక పేరాలో వ్రాయుము

28. కొరత నిర్వచనాన్ని వివరించండి మరియు దాన్ని అంచనా వేయండి?

29. ఏమి ఉత్పత్తి చేయాలి అనే అంశములో కీలకమైన నిర్ణయాలు ఏమిటి?

30. వివిధ రకాల ఆర్థిక కార్యకలాపాలను వివరించండి?

31. సేవల యొక్క విభిన్న లక్షణాలను తెలుపుము?

32. ప్రయోజనం యొక్క ముఖ్య లక్షణాలును తెలుపుము?

33. సూక్ష్మ అర్థశాస్త్రము, స్థూల అర్థశాస్త్రము మధ్య గల భేదాలు?

34. నిశ్చియాత్మక శాస్త్రానికి, నిర్ణయాత్మక శాస్త్రానికి మధ్యగల పోలికలు వ్రాయుము?

భాగం – ఈ ఈ క్రింది ప్రశ్నలుకు ఒక పేజిలో సమాధానములు వ్రాయుము

35. అర్థశాస్త్ర నిర్వచనములోని పోలికలు, వ్యతిరేకతలను తెలపండి?

36. నిగమన, ఆగమన పద్ధతులలోని వివిధ దశలను వివరించండి?

37. అర్థశాస్త్ర స్వభావము మరియు పరిధిని వివరించండి?

38. ఉత్పత్తి అవకాశరేఖ సహాయముతో ఆర్థిక వ్యవస్థ యొక్క ప్రాథమిక సమస్యలను వివరించండి?

కార్యాచరణ

క్లాసులోని 10 మంది విద్యార్థులను కలుసుకొని చర్చించి అర్థశాస్త్రం చదవటం వలన కలిగే లాభాలును ఒక నివేదికను తయారు చేయాలి.

సంప్రదింపు గ్రంథాలు

- *Shashi kumar – Micro Economics (2004) - Anmol Publication Pvt Ltd*
- *Ben S.Bernake – Principles of Micro Economics (2001) - MC Graw Hill Education*
- *M.L.Seth – Micro Economics (2012) - Lakshmi Narain Agarwal Publication*
- *M.L. Jhingan – Modern Micro Economics (Fourth Edition) (2012) - Virnda Publication Pvt Ltd*
- *Ryan ఇ. Amacher – Principles of Micro Economics (1980) - South-Western Puఅ. Co*
- *http://wikieducator.org/Introduction_to_Economics_and_Microeconomic_Theory*

అధ్యాయము

2

వినియోగ విశ్లేషణ
(Consumption Analysis)

"వినియోగమే ఆర్థిక కార్యకలాపాల ముఖ్య ఉద్దేశము"

జె.ఎమ్. కీన్స్

అభ్యసన లక్ష్యాలు (Learning Objectives)

1 ధరలో ఏర్పడు మార్పు వలన వినియోగదారుని ప్రవర్తనలోని మార్పును అర్థం చేసుకొనుట.

2 కార్డినల్ మరియు ఆర్డినల్ విధానములను ఉపయోగించి వినియోగదారుని సమతౌల్యం అర్థం చేసుకొనుట.

2.1 పరిచయము (Introduction)

వినియోగము అనునది ఆర్థిక ముఖ్య కార్యాచరణము అగును. వినియోగ నాణ్యత మరియు పరిమాణమును అనుసరించి ప్రజల జీవన విధానమును నిర్ణయించబడుచున్నది.

ప్రజల యొక్క కోరికలను తీర్చగల శక్తి వినియోగమునకు ఉండును. వినియోగము అనునది కోరికలను తృప్తి చేయగల చర్య. వినియోగము వస్తువులు మరియు సేవలనుపయోగించుట ద్వారా కోరికలను పూర్తిచేయగల శక్తి గలదు. ఆర్థిక శాస్త్రములో మనము వినియోగం గురించి సూక్ష్మ మరియు స్థూల అర్థశాస్త్రం రెండింటిలో అధ్యయనం చేస్తున్నారు.

ఆర్థిక శాస్త్ర ప్రారంభమే వినియోగము అగును. వినియోగము లేకుండా ఉత్పత్తి, మారకము, పంపణి సాధ్యము కాదు. ఉత్పత్తి యొక్క ముగింపు వినియోగం అగును. ప్రజల యొక్క కోరికలను తీర్చుటకు ఉత్పత్తిదారులు వస్తువులను ఉత్పత్తి చేయుచున్నారు.

2.2 మానవుని కోరికలు (Human Wants)

సాధారణ భాషలో అవసరములను, కోరికలను ఒకటే విధమైన అర్థముగా తెలుపబడియున్నది. కాని ఆర్థిక శాస్త్రములో అవి వేరే వేరు అర్థములను తెలిపియున్నారు. మానవులు వస్తువుల కొనుగోలు మరియు వినియోగ ప్రవర్తనకు అవసరములే ఆధారముగా ఉండును.

2.3 మానవుని కోరికల లక్షణములు (Characteristics of Human Wants)

అ. మానవుని కోరికలు అపరిమితమైనవి (Wants are unlimited)

మానవుని కోరికలు అపరిమితమైనవి మరియు పలు రకములైనవి. ఒక కోరిక తీరిన వెంటనే మరొక కోరిక పుడుతుంది. పెరుగుదల మరియు నాగరికత అభివృద్ధి వలన కోరికలు అధికముగా పెరుగుచున్నవి.

11th_Economics_Telugu_Medium_Chapter-02.indd 25 06-02-2023 16:04:28

ఆ. కోరికలు అలవాట్లుగా మారుతాయి (Wants become habits)

కోరికలు అలవాట్లుగా మార్పు చెందును. ఉదాహరణమునకు ఉదయము వార్తాపత్రికలు చదవడం అలవాటుగా మారును. అదే విధముగా టీ త్రాగడము, తమలపాకు వేసుకోవడము అను కోరిక కూడ అలవాటుగా మారుచున్నది.

ఇ. కోరికలు సంతృప్తి పరచవచ్చును (Wants are Satiable)

మనము మన యొక్క అన్ని విధములైన కోరికలను తృప్తి పొందుటకు వీలుకాదు. కాని కొన్ని ప్రత్యేకించిన కొన్ని కోరికలను మాత్రము నిర్ణయించిన కాల పరిమితిలో తృప్తి పొందవచ్చును. ఒకరికి ఆకలిగా వున్నప్పుడు భోజనము చేయుట వలన ఆ కోరిక తృప్తి చెందును.

ఈ. కోరికలు ప్రత్యామ్నాయం (Wants are Alternative)

ఒక ప్రత్యేకమైన కోరికను ప్రత్యామ్నాయన మార్గముల ద్వారా పూర్తి చేసుకొనవచ్చును. ఉదా: ఇడ్లి, దోస, చపాతి వంటి వాటిలో ఏదైన ఒక ఆహార పదార్థములతో తన ఆకలి కోరికను తృప్తి చెందవచ్చును.

ఉ. కోరికలు పరస్పరం పోటిపడుతాయి (Wants are Competitive)

అన్ని కోరికలకు సమానమైన ముఖ్యత్వము ఇవ్వడము లేదు, కావున కోరికలు పూర్తి చేయునపుడు అవి ఒకదానికొకటి పోటిపడును. కోరికలు పరస్పరం పోటీ పడతాయి. తక్కువ ప్రాధాన్యత గల కోరికల కంటే అధిక ప్రాధాన్యత గల కోరికలకు ప్రాధాన్యత ఇస్తారు.

ఊ. కోరికలు పరస్పరం పూరకాలు (Wants are Complementary)

కొన్ని సమయములలో ఒక కోరికను తృప్తి చేయుటకు అనేక వస్తువులు కావలెను. ఉదా: కారు మరియు పెట్రోల్, ఇంకు మరియు పేనా.

ఋ. కొన్ని కోరికలు మళ్ళి మళ్ళి పుడతాయి (Wants are Recurring)

కొన్ని కోరికలు మరల మరల సంభవించును. ఉదా: ఆహారము కావలెను అను కోరిక ఆహారము భుజించినచో తృప్తి చెందును, కొన్ని గంటల కాలములో మరలా ఈ కోరిక ఏర్పడును. కాబట్టి కోరికలు మరలా మరలా సంభవించు స్వభావం కల్గియున్నది.

2.4 వస్తువుల వర్గీకరణ (Classification Of Goods)

అర్థశాస్త్రలలో వస్తువులను మూడు విధములుగా వర్గీకరించవచ్చును. అవి



అవసరాలు (Necessaries)

మానవుని జీవితమునకు కావలసిన నిత్యవసర మరియు ప్రాథమిక వస్తువులను అవసరాలు అందురు. ఉదా: ఆహారము, వస్త్రము, గృహము మొదలగునవి.

సౌకర్యములు (Comforts)

సౌకర్యములు కొన్ని వస్తువులు జీవితమునకు అత్యవసర సౌకర్య జీవితము గడుపుటకు కావలసిన వస్తు సేవలు అగును. అవి ఉదా: టీవి, ఫ్యాన్, ఫ్రిజ్ మరియు శీతోష్ణ నియంత్రం.



11th_Economics_Telugu_Medium_Chapter-02.indd 26 06-02-2023 16:04:28

ఆడంబరములు (Luxuries)

ఆడంబర వస్తువులు జీవితమునకు అవసరమైనవి కావు. ఉన్నత జీవిత స్థాయిని తెల్పుటకు సహాయపడు వస్తువులు ఉదా: నగలు, వజ్రములు మరియు కార్లు. ఎప్పుడైతే ప్రజలు అధిక ఆదాయము సంపాదించగలరో వారికి ఆడంబర వస్తువులు అవసరములుగా యుండును.

2.5 కార్డినల్ ప్రయోజన విశ్లేషణ (Cardinal Utility Analysis)

2.5.1 క్షీణోపాంత ప్రయోజన సూత్రము (The Law of Diminishing Marginal Utility (DMU))

పరిచయము (Introduction)

క్షీణోపాంత ప్రయోజన సూత్రమును మొదటిసారిగా H.H గాసెన్ (H.H.Gossen) అను ఆస్ట్రియా దేశపు ఆర్థిక వేత్త 1854 వ సంవత్సరంలో పరిచయము చేసిరి. అప్పటి నుండి దీనిని గాసెన్ ప్రథమ వినియోగ సూత్రంగా చెప్తారు. కాని ఈ సూత్రము యొక్క గౌరవం మార్షల్‌కు (Marshall) దక్కినది. ఆల్ఫ్రెడ్ మార్షల్ కార్డినల్ ప్రయోజన విశ్లేషణ ఆధారంగా వినియోగదారుని ప్రవర్తన అధ్యయనం చెప్పారు. ఈ సిద్ధాంతము మానవుని కోరికల ప్రాతిపదికన రూపొందించబడిన ఆందువలన కోరికలు సంతృప్తి చెందును.

నిర్వచనం (Definition)

మార్షల్ నిర్వచనము "ఒక వ్యక్తి తన దగ్గర ఉన్న వస్తువు నిల్వ మరింత అధికమగు కొలది అధికమగు ఒక్కొక్క యూనిట్ నుండి సంక్రమించే ప్రయోజనము తగ్గుతుంది.

ప్రమేయములు (Assumptions)

1. ప్రయోజనమును ఊహాత్మక యూనిట్ కార్డినల్ సంఖ్యతో కొలవడానికి వీలవుతుంది 1,2,3 కార్డినల్ సంఖ్యలు
2. వినియోగదారులు మొక్క ద్రవ్య ఉపాంత ప్రయోజనము స్థిరంగా వుండును.
3. వినియోగదారుడు హేతువాది. అతను ఎప్పుడూ సంతృప్తిని గరిష్టంగాను, ఖర్చులు తక్కువగా చేసుకోవడానికి ప్రయత్నిస్తాడు.
4. వినియోగించే పరిమాణం ఒకే విధంగా ఉండాలి.
5. వస్తువు యొక్క అన్ని యూనిట్లు నాణ్యతలోకాని, రుచి, రంగు మరియు బరువు లేదా పరిమాణము అన్నింటిలోను ఒకే విదమైన లక్షణాలు కలిగి ఉండాలి.
6. వస్తువు యొక్క వినియోగం క్రమంగా లేదా నిరాటంకంగా ఉండాలి. యూనిట్‌కు, యూనిట్‌కు మధ్య కాల వ్యవధి ఉండరాదు.
7. వినియోగించు కాలములో వినియోగ దారుని అభిరుచులు, అలవాట్లులో రుచి ప్రాధాన్యతలు, ఆహారం, ఆదాయము వంటి విషయాల్లోను మార్పు వుండకూడదు.

వివరణము (Explanation)

వినియోగదారుడు మరల మరలా ఒక వస్తువును ఎడతెరపి లేకుండా కాలము విరామం లేకుండా ఉపయోగించుట వలన అధనముగా ఉపయోగించు ఒక్కొక్క వస్తువు ద్వారా లభించు ఉపాంత ప్రయోజనము తగ్గుచూ ఉండును అని ఈ సూత్రం తెలుపుచున్నది. వస్తువుల యొక్క సంఖ్య అధికముగా ఉండునప్పుడు అధిక వస్తువుల నుండి లభించు ప్రయోజనము తగ్గుతూ వుండును.

ఉదాహరణ వివరణము (Illustration)

ఒక సులభ ఉదాహరణముతో ఈ సూత్రములను వివరించవచ్చును. వినియోగదారుడు 7 ఆపిల్ పండ్లను ఒకదాని తర్వాత ఒకటిగా ఉపయోగించెను. మొదటి ఆపిల్ నుండి తనకి లభించిన ప్రయోజనము 20 యూనిట్స్ కాని రెండవ ఆపిల్ నుండి లభించిన ప్రయోజనము మొదటి ఆపిల్ కంటే తక్కువ (15 యూనిట్) మూడవ ఆపిల్ నుండి లభించిన ప్రయోజనము రెండవ ఆపిల్ నుండి లభించిన ప్రయోజనము కంటే తక్కువ (10 యూనిట్స్) తర్వాత చివరిగా 5 వ ఆపిల్ నుండి లభించిన ప్రయోజనము సున్నా అగును. తర్వాత 6,7 వ ఆపిల్ ఉపయోగించుట వలన లభించు ప్రయోజనము ప్రతికూల (negative) ప్రయోజనము అగును. (అసమర్థత లేక అయిష్టంను తెలుపును) ఈ యొక్క విధానమును క్షీణోపాంత ప్రయోజన సూత్రము అందురు. దీనిని ఈ క్రింది పట్టిక మరియు రేఖా చిత్రము ద్వారా వివరించుచున్నది.



పట్టిక 2.1 క్షీణోపాంత ప్రయోజన సూత్రము

ఆపిల్ యూనిట్లు	మొత్త ప్రయోజనము (TU)	ఉపాంత ప్రయోజనము (MU)
1	20	20
2	35	15 (35-20)
3	45	10 (45-35)
4	50	5 (50-45)
5	50	0 (50-50)
6	45	-5 (45-50)
7	35	-10 (35-45)

పట్టిక 2.1 లో మొత్త ప్రయోజనము పెరుగుతున్న రేటులో తగ్గుదల కనిపిస్తుంది. ఉపాంత ప్రయోజనం



రేఖా పటము 2.1

తగ్గుతూ ఉంటుంది. మొత్తం ప్రయోజనం, మొత్తం సంతృప్తస్థాయి ఉపయోగించబడిన వస్తువు యొక్క పరిమాణముపై ఆధారపడి ఉంటుంది. అదనపు యూనిట్లు స్వీకరించుట వలన పొందు ప్రయోజనం ఉపాంత ప్రయోజనం అందురు.

విమర్శ (Criticism)

1. ప్రయోజనమును సంఖ్యాపరంగా కొలవలేము. ఎందుకంటే ప్రయోజనము అనునది ఆత్మాశ్రమ అంశము (మనసుకు సంబంధించినది).
2. ఈ సిద్ధాంతము ఊహాజనిమైన (unrealistic) ప్రమేయాలపై ఆధారపడి ఉంటుంది.
3. విడదీయరాని వస్తువులకు ఈ సూత్రము వర్తించదు.

ఈ సూత్రము యొక్క మినహాయింపులు (Exceptions to the Law)

1. అభిరుచులు 2. త్రాగుబోతులు 3. పిశినారులు 4. సంగీతం మరియు కవిత్వము 5. చదవడం

ఈ (DMU) సూత్రము యొక్క ముఖ్యత్వము లేదా అనువర్తనములు (Importance or Application of the Law of DMU)

1. ఈ సూత్రము వినియోగమునకు సంబంధించి విధులకు ప్రాథమికముగా యున్నది. పలు విధములైన ప్రయోగములకు ఉపయోగపడుచున్నది.

11th_Economics_Telugu_Medium_Chapter-02.indd 28 06-02-2023 16:04:29

2. డిమాండ్ సూత్రము, వ్యాకోచ డిమాండ్, వినియోగదారుని మిగులు సూత్రము, మరియు ప్రత్యామ్నాయ సూత్రములు వంటి వినియోగ సూత్రములకు ప్రాథమికముగా (లేక) ఆధారముగా నున్నది.
3. ఆర్థిక మంత్రిగారు అధిక ధనవంతులకు అధిక పన్నులు, తక్కువ ధనవంతులకు తక్కువ పన్నులు విధించుతురు. ఒక మనిషికి ధనము అధికమగు కొలది పన్నుల నిష్పత్తి కూడ అధికమగును. ఒకరి అధికమగు ఆదాయము వలన లభించు ఉపాంత ప్రయోజనము తగ్గును. దీని ద్వారా క్షీణోపాంత సిద్ధాంతము ప్రగతిశీల పన్నుల సిద్ధాంతమునకు ఆధారముగా నున్నది.
4. ఈ విధమైన సంపద పంపిణి విధానములో సమధర్మమును పాటించబడుచున్నది. అధిక సంపద గల వారి యొక్క ఉపాంత ప్రయోజనము తగ్గుట వలన సంపద గల వారి మీద విధించిన పన్నుల నుండి లభించు ఆదాయమును పేద ప్రజల విద్య కొరకు ఖర్చు చేయవచ్చును. దీని వలన ధనవంతుల సంపద తగ్గుట కంటే పేదల ప్రయోజనము అధికముగా నుండును. ఈ విధముగా ఈ సిద్ధాంతము సమానత్వమునకు ఉపయోగపడుచున్నది.
5. ఆడమ్‌స్మిత్ తన యొక్క "నీరు-రత్నం" (వాటర్ - డైమండ్) వైపరీత్యానికి సమాధానం చెప్పుతుంది. అంటే డైమండ్ ఉపయోగితా విలువ చాల తక్కువ అయినప్పటికీ వినిమయ విలువ చాలా ఎక్కువ. కాని నీరు అనేది జీవితానికి అత్యవసరమైనది, దాని మొత్తం ప్రయోజనం చాల ఎక్కువ కాని ఉపాంత ప్రయోజనం చాలా తక్కువ, డైమండ్ ధరను నీటి ధరతో పోల్చిన నీటి ధర చాలా తక్కువ.



2.6 సమోపాంత ప్రయోజన సూత్రం (The Law of Equi-Marginal Utility)

క్షీణోపాంత ప్రయోజన సూత్రము ఒక్క వస్తువు వినియోగమును మాత్రమే అధ్యయనము చేయును. కాని కోరికలు అనునవి అపరిమితమైనవి మరియు అవి సంతృప్తి చేయగలిగినవి. అటువంటి పరిస్థితులలో క్షీణోపాంత ప్రయోజన సూత్రము విస్తరింపచేయబడి సమోపాంత ప్రయోజన సూత్రముగా రూపొందించబడినది. ఈ సిద్ధాంతము ప్రత్యామ్నాయ సిద్ధాంతముగాను, వినియోగదారుల సమతౌల్య సిద్ధాంతముగాను గాసన్ రెండవ సిద్ధాంతముగాను మరియు గరిష్ట ప్రయోజన సూత్రంగాను పిలువబడుచున్నది.

నిర్వచనము : (Definition)

మార్షల్ సిద్ధాంతము ప్రకారము ఒక వేళ ఒక వ్యక్తికి అనేక ఉపయోగాలకు ఉపయోగపడే వస్తువు తన దగ్గర ఉంటే, ఆ వస్తువు యొక్క పలు ప్రయోజనముల మధ్య విభజించునపుడు ఆ వస్తువు యొక్క ఉపాంత ప్రయోజనము ఒకే మాదిరిగా కలిగి ఉన్న విధముగా పంపిణి చేయును. ఒక వేళ ఒకదానికంటే మరియొక్క దానిలో అధిక ఉపాంత ప్రయోజనము లభించునట్లు ఉండిన, అధిక ప్రయోజనము పొందు ఉద్దేశముతో తక్కువ ప్రయోజనము లభించు వస్తువు నుండి అధిక ప్రయోజనము లభించు వస్తువును మొదట తీసుకుంటారు.

ప్రమేయములు (Assumptions)

1. వినియోగదారుడు హేతుబద్ధంగా వ్యవహరిస్తాడు. అంటే సంతృప్తిని గరిష్టం చేసుకోవడానికి ప్రయత్నిస్తాడు.
2. ప్రతి వస్తువు నుండి లభించు ప్రయోజనమును కార్డినల్ సంఖ్యా రూపంలో కొలువుటకు వీలుగా వుంటుంది.
3. ద్రవ్య ఉపాంత ప్రయోజనము స్థిరముగా వుండును.
4. వినియోగదారుని ఆదాయం పరిమితంగా ఉంటుంది.
5. వస్తువుల యొక్క మార్కెట్‌లో సంపూర్ణ పోటీ ఉన్నది.
6. వస్తువుల యొక్క ధర నిర్ణయించబడినది.
7. క్షీణోపాంత ప్రయోజన సిద్ధాంతములో పనిచేయును.

వివరణము (Explanation)

ఈ సిద్ధాంతము ఒక ఉదాహరణము ద్వారా వివరించబడియున్నది. ఒక వినియోగదారుడు తన యొక్క పరిమితమైన ఆదాయమును రెండు ఆహార పదార్థముల మీద ఖర్చు చేయుటను తీసుకొనెదము అవి ఒకటి ఆపిల్ మరియొకటి ఆరంజి పండ్లు. అతని యొక్క పరిమితమైన ఆదాయములో గరిష్ట

11th_Economics_Telugu_Medium_Chapter-02.indd 29 06-02-2023 16:04:29

సంతృప్తి పొందునట్లు ఖర్చు చేయుట వలన అతను సమతుల్యతను పొందుచున్నారు.

$$\frac{\text{ఆపిల్ యొక్క ఉపాంత ప్రయోజనము}}{\text{ఆపిల్ యొక్క ధర}}$$

$$= \frac{\text{ఆరంజి యొక్క ఉపాంత ప్రయోజనము}}{\text{ఆరంజి యొక్క ధర}} = K$$

కావున $= \frac{MU_A}{P_A} = \frac{MU_O}{P_O} = K$

ఉదా $^{50}/_{10} = {}^{20}/_{4} = 5$

K- అనునది ద్రవ్య యొక్కస్థిర ఉపాంత ప్రయోజనము (K- Constant Marginal Utility of Money)

పైన చెప్పబడిన విధానముగా ఈ సిద్ధాంతము వినియోగదారుని సమతుల్య సిద్ధాంతముగా పేర్కొనబడుచున్నది.

పట్టిక 2.2 సమోపాంత ప్రయోజన సూత్రం

వస్తువుల యొక్క యూనిట్లు	ఆపిల్:			ఆరంజి:		
	మొత్త ప్రయోజనము	ఉపాంత ప్రయోజనము	$\frac{MU_A}{P_A}$	మొత్త ప్రయోజనము	ఉపాంత ప్రయోజనము	$\frac{MU_O}{P_O}$
1.	25	25	25/2 = 12.5	30	30	30/1 = 30
2.	45	20	20/2 = 10	41	11	11/1 = 11
3.	63	18	18/2 = 9	49	8	8/1 = 8
4.	78	15	15/2 = 7.5	54	5	5/1 = 5
5.	88	10	10/2 = 5	58	4	4/1 = 4
6.	92	4	4/2 = 2	61	3	3/1 = 3



రేఖా పటం 2.2

ఒకవేళ $\frac{MU_A}{P_A}$ కంటే $\frac{MU_O}{P_O}$ తక్కువగా వుండినట్లు అయితే అతను ఆపిల్‌కు చేయు ఖర్చు కంటే ఆరంజి పండ్లుకు ఎక్కువ ఖర్చు చేయుదురు. ఈ విధంగా రెండు వస్తువుల నుండి ప్రయోజనమును పొందగలరు. కావున ఈ విధమైన సిద్ధాంతమును ప్రత్యామ్నాయ సిద్ధాంతము అందురు. ఉదా: ఆపిల్ 50/25 = 2 ఆరంజి 20/4 = 5 ఇటువంటి పరిస్థితులలో ఆపిల్‌ను కొనుట కంటే ఆరంజిని అధికముగా కొనెదరు లేదా అధికముగా ఖర్చు చేయుటకు ఇష్టపడుదురు.

ఉదాహరణ వివరణము (Illustration)

ఈ సిద్ధాంతమునకు పటము 2.2 పట్టిక 2.2 ద్వారా వివరించవచ్చును. ఊహాజనితమైనది. వినియోగదారుని ఆదాయము 14 రూ అతని మొత్త ఆదాయమును ఆపిల్, ఆరంజిలకు ఖర్చు చెయ్యాలి అనుకుంటున్నారు. ఆపిల్ ధర 2 రూ, ఆరంజి ధర 1 రూ ఈ సిద్ధాంతము క్రింది పటము సహాయముతో ఉదాహరణముతో వివరించబడియున్నది.

11th_Economics_Telugu_Medium_Chapter-02.indd 30 06-02-2023 16:04:30

ఒక వేళ వినియోగదారుడు పూర్తి ప్రయోజనమును పొందదలచి ఇతను 5 యూనిట్ల ఆపిల్స్‌ను 4 యూనిట్ల ఆరంజి పళ్ళను కొన్నట్లైతే అతను పొందు ప్రయోజనము (88+54) = 142 మొత్తం ప్రయోజనము యూనిట్లు

ఇక్కడ $\frac{MU_A}{P_A} = \frac{MU_o}{P_O}$ అయితే $\frac{10}{2} = \frac{5}{1} = 5$

పటము యొక్క వివరణము (Diagrammatic Illustration)

పటము నందు 2.2 లో X అక్షము నందు ఖర్చు యొక్క కొలత, Y అక్షము నందు ఆపిల్ మరియు ఆరంజి పండ్ల యొక్క ఉపాంత ప్రయోజనమును గుర్తించబడియున్నది. వినియోగదారుడు ఆపిల్ కోసము రూ 10, ఆరంజి కోసము రూ 4 ఖర్చు చేసారు అని తీసుకుంటే ఉపాంత ప్రయోజనము సమానముగా యుండును. అది $AA_1 = BB_1 (5 = 5)$. కావున, వినియోగదారుడు గరిష్ఠ ప్రయోజనమును పొందగలడు.

A_2 A_3 మరియు B_2 B_3 గీతలు ఈ వివరణము నందు ఉపయోగించలేదు.

విమర్శలు (Criticisms)

1. ప్రయోజనమును కొలుచుటకు వీలుకాదు కాని మానసిక భావన కలుగును.
2. ఈ సిద్ధాంతము దీర్ఘకాల ఉపయోగ వస్తువులకు వర్తించదు.

2.7 వినియోగదారుని మిగులు (Consumer's Surplus)

వినియోగదారుని మిగులు అను భావనను మొదట శాస్త్రీయ ఆర్థిక వేత్తలు పరిచయము చేసిరి, తర్వాత ఫ్రెంచ్ దేశపు ఇంజనీర్ ఆర్థికవేత్త జెవన్స్ (Jevons) మరియు జూల్ డూపిట్ (Jule Dupuit) 1844 వ సంవత్సరములో ఈ భావనలో కొన్ని మార్పులు చేసారు. కాని ఈ వినియోగదారుని మిగులు అను భావనను అభివృద్ధి చేసిన వారు ఆల్ ఫ్రెడ్ మార్షల్. ఈ భావన క్షీణోపాంత సిద్ధాంతముపై ఆధారపడియున్నది.

నిర్వచనము (Definition)

మార్షల్ యొక్క నిర్వచనము ఒక వస్తువును కొనుట మానుట కన్నా కొనుటయే మేలు అని నిర్ణయించి ఆ వస్తువుకు చెల్లించడానికి ఇష్టపడు ధరకు, దాని వాస్తవ ధరకు మధ్యగల తేడాను వినియోగదారుని మిగులు అని అందురు.

ప్రమేయములు (Assumptions)

1. మార్షల్ యొక్క ఊహా ప్రకారము వస్తువుల యొక్క ప్రయోజనమును కొలవవచ్చును.
2. వినియోగదారుని ద్రవ్య ఉపాంత ప్రయోజనము స్థిరముగా యుండును.
3. అలభ్యము కాని వస్తువులకు ప్రత్యామ్నాయ వస్తువులు లేవు.
4. వినియోగదారుని ఆదాయము రుచి, అలవాట్లు మరియు స్వభావంలో మార్పు ఉండకూడదు.
5. ఒక వస్తువు యొక్క ప్రయోజనము మరియొక వస్తువు ప్రయోజనము మీద ఆధారపడి ఉండదు.

వివరణము (Explanation)

వినియోగదారుని మిగులు అను భావనను ఒక ఉదాహరణ ద్వారా వివరించవచ్చును. వినియోగదారుడు ఒక ఆపిల్‌ను కొనదలచుకున్నాడు అనుకొనెదము. దాని కోసము అతను రూ 4 ఇచ్చుటకు సిద్ధముగా వున్నాడు. కాని ఆపిల్ యొక్క నిజమైన ధర రూ 2 అగును. (రూ 4, రూ 2) కావున ఇక్కడ వినియోగదారుని మిగులు అనునది అతను ఇచ్చుట ఇష్టపడు అధిక ధరకు దాని వాస్తవ ధరకు మధ్య గల తేడాను వినియోగదారుని మిగులు అగును.

వినియోగదారుని మిగులు = ఇచ్చుటకు ఇష్టపడు ధర – వాస్తవ ధర

లేక

వినియోగదారుని మిగులు = సంభావ్యత ధర – వాస్తవ ధర

గణిత శాస్త్ర ప్రకారము:

వినియోగదారుని మిగులు = TU – (P x Q)

ఇక్కడ,

TU = మొత్త ప్రయోజనము, P = ధర మరియు Q= వస్తువు యొక్క పరిమాణము

వినియోగదారుని మిగులును 2.3 పటము ద్వారా వివరించవచ్చును.

పట్టిక 2.3 లో ఇచ్చిన ప్రకారము వినియోగదారుడు రూ 6,5,4,3 మరియు 2 ను మళ్ళి మళ్ళి ఆపిల్ పండ్లకు ఇచ్చుటకు తయారుగా వున్నాడు. ఆపిల్ పండ్ల కోసము అతను రూ 20

11th_Economics_Telugu_Medium_Chapter-02.indd 31 06-02-2023 16:04:30

పట్టిక 2.3 వినియోగదారుని మిగులు

వస్తువుల యొక్క యూనిట్ (ఆపిల్)	చెల్లించడానికి ఇష్టపడు ధర (ఉపాంత ప్రయోజనము)	వాస్తవ ధర	వినియోగదారుని మిగులు = సంభావ్యత ధర – వాస్తవ ధర
1	6	2	6 - 2 = 4
2	5	2	5 - 2 = 3
3	4	2	4 - 2= 2
4	3	2	3 - 2 = 1
5	2	2	2 - 2 = 0
మొత్తము	20	10	10

ఖర్చు చేయుటకు తయారుగా వున్నాడు. కాని అతను 5 యూనిట్ల ఆపిల్ కోసము చెల్లించిన వాస్తవమైన ధర 10 అగును (రూ 2×5) కావున

వినియోగదారుని మిగులు = మొత్త ప్రయోజనము (వాస్తవమైన ధర) x వస్తువుల యొక్క యూనిట్లు

= TU – (P x Q)

= 20 –(2 x 5)

= 20-10 = 10.

వినియోగదారుని మిగులును పటము ద్వారా వివరించవచ్చును.



రేఖా పటము 2.3

పటము 2.3 లో X అక్షములో డిమాండు యొక్క పరిమాణమును మరియు Y అక్షములో ధరను గుర్తించియున్నారు. DD1 లో వినియోగదారుడు వివిధ వస్తువుల ద్వారా పొందిన ప్రయోజనమును గుర్తించబడియున్నది. ధర OP గా ఉండునప్పుడు పరిమాణము యొక్క డిమాండు కొలత OQ గా వున్నది. కావున వాస్తవిక ధర OPCQ (OP x OQ) అగును. ఇష్టపడు ధర (మొత్త ప్రయోజనము) ODCQ దీని ద్వారా

వినియోగదారుని మిగులు = ODCQ – OPCQ

= 20-10 = 10

= PDC (వినియోగదారుని మిగులు)

విమర్శలు (Criticism)

1. ప్రయోజనమును కొలువలేము ఎందుకంటే ఇది మనస్తత్వం ఆధారంగా వుండును.
2. ద్రవ్యము యొక్క ఉపాంత ప్రయోజనము స్థిరముగా ఉండదు.
3. ఇష్టపడు ధర అనునది అంతర్గత భావన దానిని వినియోగదారుడు మాత్రమే గ్రహించగలడు.

2.8 డిమాండ్ సూత్రము (Law of Demand)

ఒక సంస్థ యొక్క సృష్టి, మనుగడ మరియు లాభదాయకత కోసం డిమాండు అవసరం. ఒక వస్తువు యొక్క డిమాండ్ అనునది ఆ వస్తువును కొనుటకు కావలసిన కోరికను మరియు కొన గల సామర్థ్యాన్ని కొనాలన్న కోరికను కలిగి ఉంటాయి.

– జె. హార్వే

"ఆర్థిక శాస్త్రములో డిమాండు అనునది వస్తువును కొనుటకు గల సామర్థ్యముతో పాటు కోరికను సూచించును. అని "స్టోనియర్ మరియు హేగ్" తెలిపిరి.

11th_Economics_Telugu_Medium_Chapter-02.indd 32 06-02-2023 16:04:30

2.8.1 డిమాండు యొక్క లక్షణములు (Characteristics of Demand)

- **ధర (Price)** : డిమాండు ఎల్లప్పుడూ ధరతో సంబంధం కలిగి వుంటుంది.
- **కాలము (Time)** : డిమాండ్ అనునది ఒక నిర్ణయించిన వస్తువులకు, నిర్ణయించిన రోజు, నిర్ణయించిన వారము, నిర్ణయించిన నెలలో లేక ఒక సంవత్సరమునందలి డిమాండును (గిరాకీ) సూచించును.
- **మార్కెట్ (Market)**: డిమాండు ఎల్లప్పుడూ మార్కెట్‌లో నుండు కొనుగోలుదారులు మరియు అమ్మకపు దారులకు సంబంధించిన ప్రక్రియ అగును.
- **మొత్తము (Amount)**: డిమాండు అనునది వినియోగదారుడు కొనుటకు ఇష్టపడు పరిమాణము

2.8.2 డిమాండు ఫంక్షన్ (లేదా) డిమాండ్ ఫలం (Demand Function)

డిమాండ్ ధరపై ఆధారపడి ఉంటుంది. దీని అర్థం డిమాండ్ అనునది ఒక వస్తువు యొక్క ధరపై ఆధారపడి యుండును (లేదా) ధరతో సంబంధము కలిగియుండును. డిమాండ్ ఫంక్షన్ గణిత శాస్త్రంలో సూచించినట్లుగా గుర్తించవచ్చును.

$D = f(P)$ ఇక్కడ, D = డిమాండు,
f = ఫంక్షన్ (ఫలం) P = ధర

2.8.3 డిమాండ్ సూత్రము (Law of Demand)

డిమాండ్ సూత్రమును 1838 లో మొట్టమొదట ప్రారంభించిన అగస్టిన్ కోర్నాట్ తర్వాత దీనిని ఆల్ఫ్రెడ్ మార్షల్ విస్తరింప చేసి వివరించారు.

నిర్వచనములు (Definitions)

"ధర తగ్గినప్పుడు డిమాండు పెరుగును. ధర పెరిగినప్పుడు డిమాండు తగ్గును అని ధర, డిమాండుకు మధ్య విలోమ సంబంధము కలిగియుండెనని తెలిపెను".

– మార్షల్

"ఇతర విషయములు మారకుండా వుండునప్పుడు ఒక వస్తువు యొక్క ధర తగ్గినపుడు ఆ వస్తువును ప్రజలు అధికముగా కొనుగోలు చేయుదురు. ధర పెరిగినపుడు తక్కువగా కొనెదరు".

- శామ్యూల్‌సన్

డిమాండు సూత్ర ప్రమేయములు (Assumptions of Law of Demand)

1. వినియోగదారుని ఆదాయంలో మార్పు ఉండరాదు.
2. వినియోగదారుని రుచులు, అభిరుచులు, అలవాట్లలో మార్పుయుండరాదు.
3. ఇతర సంబంధిత వస్తువుల ధరలో మార్పు ఉండరాదు.
4. నూతన ప్రత్యామ్నాయ వస్తువులు అందుబాటులో వుండరాదు.
5. వస్తువు యొక్క డిమాండు నిరంతరము ఉండవలయును.
6. వస్తువు యొక్క నాణ్యతలో ఎటువంటి మార్పు ఉండరాదు.

పైన పేర్కొనిన ప్రమేయముల యొక్క ఆధారముతో ఈ డిమాండు సూత్రము పనిచేయును. పైన చెప్పబడిన ప్రమేయములలో ఏదైన ఒకటి మార్పు వచ్చిన ఈ సూత్రము పనిచేయదు.

పట్టిక 2.4 డిమాండ్ పట్టిక

ధర (₹)	డిమాండ్ పరిమాణము యూనిట్స్
5	1
4	2
3	3
2	4
1	5

వివరణ (Explanation)

డిమాండు సూత్రము అనునది వస్తువు యొక్క ధరకు డిమాండు పరిమాణమునకు మధ్య గల సంబంధమును తెలుపును. ధర తగ్గినప్పుడు డిమాండు పెరుగును. ధర పెరిగినప్పుడు డిమాండ్ తగ్గును. కాని వేరు విధముగా ధర పెరుగుదల డిమాండు తగ్గును. ధర తగ్గినప్పుడు డిమాండ్ పెరుగును. కావున డిమాండు సూత్రము ఒక వస్తువు

11th_Economics_Telugu_Medium_Chapter-02.indd 33 06-02-2023 16:04:30



యొక్క డిమాండుకు దాని యొక్క ధరకు ఉన్న విలోమ సంబంధమును తెలుపును.



రేఖా పటము **2.4**

రేఖా చిత్రము 2.4 లో X అక్షము నందు వస్తువు యొక్క డిమాండు పరిమాణము మరియు Y అక్షములో వస్తువు యొక్క ధరను గుర్తించియున్నది. DD అనునది డిమాండు రేఖ ఈ రేఖ ఋణాత్మక వాలుగా నున్నది. అంటే ఈ వాలు అనునది ఎడమ నుండి కుడికి క్రిందకి వాలి యున్నది. దీని ద్వారా ధర తగ్గిన డిమాండు పెరుగును, ధర పెరిగితే డిమాండు తగ్గును అని తెలుపుచున్నది.

వస్తువుల యొక్క మార్కెట్ డిమాండు (Market Demand for a Commodity)

అందరి వినియోగదారుల డిమాండును కలిపితే మార్కెట్టు డిమాండు అగును. 2.5 పటములో చూపినట్లు వ్యక్తిగత డిమాండు రేఖలు A, B మరియు C రేఖలను కూడిన మార్కెట్ డిమాండు రేఖ లభించును.



రేఖా పటము **2.5**

ధర రూ 3 గా ఉండునప్పుడు 2+2+4 = 8

ధర రూ 1 ఉండునప్పుడు మార్కెట్ డిమాండు 6+8+8 = 22

వ్యక్తిగత డిమాండు పట్టిక ఆధారముగా ధర, స్థలము మరియు కాలమును కలిపిన మార్కెట్ డిమాండు రేఖ లభించును.

2.8.4 డిమాండును నిర్ణయించు కారకములు (Determinants of Demand)

1. **రుచులు మరియు నాగరికతలో ఏర్పడు మార్పులు:** కొన్ని వస్తువులు మరియు సేవలు యొక్క డిమాండు, రుచులు మరియు నాగరికతలో ఏర్పడు మార్పుల వలన మార్పులకు అవకాశం వుంది.
2. **కాలము లేదా వాతావరణములో మార్పులు:** అసాధారణంగా వేసవి ఫలితంగా (కూల్ డ్రింక్స్) శీతల పానీయముల డిమాండ్ పెరుగుతుంది.
3. **పన్నులు మరియు ద్రవ్య సహాయము (సబ్సిడీ) (రాయితీ):** ఒక వేళ వస్తువులపై తాజా పన్నులు విధిస్తే లేదా ప్రస్తుతం ఉన్న పన్ను రేట్లును పెంచితే వాటి ధరలు పెరుగుతాయి. వస్తువులపై రాయితీలు ఇస్తే ధరలు తగ్గుతాయి. అందువల్ల పన్నులు డిమాండును తగ్గిస్తాయి మరియు రాయితీలు (సబ్సిడీలు) డిమాండును పెంచుతాయి.

11th_Economics_Telugu_Medium_Chapter-02.indd 34 06-02-2023 16:04:31

4. **అంచనాలలో మార్పులు:** అంచనాలు కూడా డిమాండ్లో మార్పును తెస్తాయి. భవిష్యత్తులో ధరల పెరుగుదల ఎక్కువగా ఉండునని ఆశించిన డిమాండ్ పెరుగుతుంది.

5. **పొదుపులో మార్పులు:** పొదుపు మరియు డిమాండ్ విలోమ సంబంధం కలిగి ఉంటాయి.

6. **వాణిజ్య కార్యకలాపాల స్థితి :** అభివృద్ధి చెందిన కాలంలో అన్ని వస్తువుల డిమాండ్ పెరుగుతుంది. దీనికి విరుద్ధంగా అభివృద్ధి చెందని సమయంలో డిమాండ్ సాధారణంగా తగ్గుతుంది.

7. **ప్రకటన :** ప్రకటన అనేది ఆధునిక పెట్టుబడిదారీ దేశాలలోని మార్కెట్లో డిమాండ్ను పెంచే శక్తివంతమైన పరికరము.

8. **ఆదాయంలో మార్పులు :** కుటుంబ ఆదాయములో పెరుగుదల వలన రిఫ్రిజి రేటర్లు మరియు వీడియో రికార్డర్లు వంటి మన్నికైన వాటికి డిమాండ్ పెరుగుతుంది. ఆదాయమును సమాన పంపిణి చేయుట వల్ల పేదలకు ఎక్కువ ఆదాయం లభిస్తుంది. ఫలితంగా వినియోగ స్థాయి పెరుగుతుంది.

9. **జనాభాలో మార్పు :** వస్తువుల డిమాండ్ జనాభా పరిమాణంపై ఆధారపడి ఉంటుంది. జనాభాలో పెరుగుదల వస్తువుల యొక్క డిమాండ్ పెంచుతాయి. జనాభాలో తగ్గుదల వస్తువుల డిమాండ్ తగ్గుతాయి. (ఇతర విషయాలు స్థిరంగా వుంటే)

2.8.5 డిమాండ్ సూత్రమునకు మినహాయింపులు (Exceptions to the law of demand)

సాధారణంగా డిమాండ్ రేఖ ఎడమ నుండి కుడికి క్రిందికి వాలుగా ఉంటుంది. కానీ కొన్ని అసాధారణమైన స్థితిలో డిమాండ్ రేఖలు సూత్రాన్ని పాటించకుండా వ్యతిరేఖ పద్ధతిలో సంభవిస్తాయి. ధర తగ్గడం డిమాండ్ యొక్క సంకోచం ధర పెరగడం డిమాండ్ విస్తరణకు దారితీస్తుంది. అందువల్ల డిమాండ్ రేఖ ఎడమ నుండి కుడికి పైకి వాలుగా ఉంటుంది. దీనిని అసాధారణమైన డిమాండ్ రేఖ అంటారు.



రేఖా పటము 2.6

రేఖా చిత్రం 2.6 లో DD అనేది డిమాండ్ రేఖ ఇది ఎడమ నుండి కుడికి పైకి వాలుగా ఉంటుంది. ఇది ధర OP_1, OQ_1 డిమాండ్ మరియు ధర OP_2, కి పెరిగినప్పుడు డిమాండ్ OQ_2 వరకు పెరుగుదల ఇది చూపిస్తుంది.

2.8.6 డిమాండు రేఖ మినహాయింపుకు గల కారణాలు (Reasons for Exceptional Demand Curve)

1. **గిఫెన్ పారడాక్స్ (Giffen Paradox) :** గిఫెన్ వస్తువులు లేదా నాసిరకం వస్తువులు అనునవి డిమాండ్ సూత్రానికి మినహాయింపు. కాని కొన్ని ప్రత్యేక సందర్భాలలో ధర ఎక్కువగా ఉన్నప్పుడు ప్రజలు వాటిని ఎక్కువగా కొంటారు మరియు తక్కువ ధర ఉన్నప్పుడు తక్కువగా కొంటారు. వీటినే గిఫెన్ వస్తువులని అంటాం. ఉదా: జొన్నలు, రాగులు వంటివి.

2. **వెబ్లెన్ లేదా ప్రదర్శన ప్రభావం (Veblen or Demonstration effect)** వెబ్లెన్ తన స్పష్టమైన వినియోగం యొక్క సిద్ధాంతం ద్వారా అసాధారణమైన డిమాండ్ రేఖ వివరించాడు. ధనవంతులు కొన్ని వస్తువులను కొనుగోలు చేస్తారు ఎందుకంటే ఇది సామాజిక వ్యత్యాసాన్ని లేదా ప్రతిష్టను ఇస్తుంది. ఉదాహరణకు: వజ్రాలు

11th_Economics_Telugu_Medium_Chapter-02.indd 35 06-02-2023 16:04:31

3. **అజ్ఞానం (Ignorance)** కొన్ని సార్లు వస్తువుల యొక్క నాణ్యత దాని ధర ద్వారా నిర్ణయించబడుతుంది. ధర ఎక్కువగా వుంటే ఉత్పత్తి ఉన్నతమైనదని వినియోగదారులు భావిస్తారు. అందుకని ఎక్కువ ధర కలిగినవి ఎక్కువ కొంటారు.

4. **అంచనా వ్యాపారం (Speculative effect)** వస్తువులు ధర పెరుగుతున్నట్లయితే అది ఇంకా పెరుగుతుందనే అంచనాతో వినియోదారులు దానిని ఎక్కువగా కొనుగోలు చేస్తారు. ఉదాహరణకు: బంగారం

5. **కొరత భయం (Fear of shortage)** అత్యవసర లేదా యుద్ద సమయాల్లో ప్రజలు ఒక వస్తువు యొక్క కొరతను ఆశించవచ్చు అందువల్ల ఎక్కువగా దానిని కొనడం జరుగుతుంది.

2.8.7 డిమాండ్ యొక్క వ్యాకోచము మరియు సంకోచం (Extension and Contraction of Demand)

ఒక వస్తువు యొక్క ధరలో మాత్రమే ఏర్పడు మార్పు కారణంగా డిమాండ్ పరిమాణంలో ఏర్పడు మార్పులను "డిమాండ్ యొక్క వ్యాకోచం మరియు సంకోచం" అంటారు. మరో మాటలో చెప్పాలంటే తక్కువ ధరకు ఎక్కువ వస్తువులు మరియు ఎక్కువ ధరకు తక్కువ వస్తువులు కొనడం "డిమాండ్ యొక్క వ్యాకోచం మరియు సంకోచం" అంటారు.

2.8.8 డిమాండ్ వక్ర రేఖ కదలిక (Movement along Demand Curve)

రేఖా చిత్రంలో 2.7 బిందువు A వద్ద ధర OP_2 మరియు డిమాండ్ పరిమాణం OQ_2 ధర OP_3 కి తగ్గినపుడు (డిమాండ్ వక్ర రేఖ A నుండి C వరకు కదలిక) డిమాండ్ పరిమాణం OQ_3 కి పెరుగుతుంది. OP_1 కి ధర పెరిగితే (A నుండి B కి కదలిక) డిమాండ్ పరిమాణం OQ_1 కి తగ్గుతుంది.



రేఖా పటము 2.7

2.8.9 డిమాండ్ రేఖ కదలికలు (Shift in the Demand Curve)

సాధారణ డిమాండ్ సూత్రము దాని ధరలో కాకుండా అస్థిరమైన విలువలోని మార్పుతో డిమాండ్ రేఖలో మార్పు జరుగుతుంది. ధర తప్ప వేరు కారణముల వలన ఏర్పడు డిమాండ్‌లో మార్పుల కారణంగా డిమాండ్ పెరుగుదల లేదా తగ్గుదలను డిమాండ్ రేఖలో కదలికల ద్వారా చూపబడుతుంది.

రేఖా చిత్రం 2.8 యొక్క ఎడమవైపున ఉన్న చిత్రములో డిమాండ్ dd అనునది నిజమైన డిమాండ్ రేఖ అగును. ఆ డిమాండ్ రేఖలో ధర OP_1 మరియు డిమాండ్ పరిమాణం OQ_1 గా ఉన్నది. డిమాండ్ పరిస్థితులలో మార్పు కారణంగా (ఆదాయంలో మార్పు, రుచి లేదా ప్రత్యామ్నాయాల ధరలలో మార్పు మరియు / లేదా పూరకాలు) డిమాండ్ పరిమాణం OQ_1 నుండి OQ_2 కి తగ్గుతుంది. ఇది డిమాండ్ రేఖ ఎడమవైపు చూపబడుతుంది. కొత్త డిమాండ్ రేఖ d_1d_1 దీనిని డిమాండ్ తగ్గుదల అంటారు.

రేఖా చిత్రం 2.8 యొక్క కుడివైపున అసలు ధర OP_1 డిమాండ్ పరిమాణ OQ_1 ఇతర పరిస్థితులలో మార్పుల కారణంగా కొనుగోలు పరిమాణం OQ_2 కి పెరిగింది అందువలన డిమాండ్ రేఖ కుడి వైపునకు మారుతుంది. d_1d_1 దీనిని డిమాండ్ పెరుగుదల అంటారు.

11th_Economics_Telugu_Medium_Chapter-02.indd 36 06-02-2023 16:04:32



రేఖా పటం 2.8

"డిమాండ్ యొక్క వ్యాకోచం మరియు సంకోచం" ధరలో ఏర్పడిన మార్పును అనుసరిస్తాయి. ధర కాకుండ డిమాండ్ పెరుగుదల మరియు తగ్గుదల ఇతర అంశాల వలన ఏర్పడిన మార్పు ధరలో మార్పులను తీసుకురాదు.

2.9 వ్యాకోచ డిమాండ్ (Elasticity of Demand)

ధరలో ఏర్పడు మార్పు కారణంగా డిమాండ్‌లో ఏర్పడు మార్పును డిమాండ్ సూత్రం వివరిస్తుంది. ఇవ్వబడిన ధరలో ఏర్పడు మార్పువలన, డిమాండులో ఏర్పడు మార్పురేటును వివరించుటలో ఇది విఫలమగును. ధరలో ఏర్పడు మార్పు పరిమాణమునకు తగ్గట్లు డిమాండ్‌లో ఏర్పడు రేటును వివరించడంను వ్యాకోచ డిమాండ్ అందురు.

"వ్యాకోచ డిమాండు అను సాంకేతిక వాక్యం అనునది నిర్ణయించిన ధరలోని మార్పునకు డిమాండ్ పరిమాణంలో ఏర్పడు ప్రతిస్పందన స్థాయి మార్పు నిష్పత్తిని వివరించబడుచున్నది" అని ఆర్థికవేత్తలైన స్టోనియర్ మరియు హేగ్ తెలిపిరి.

వ్యాకోచ డిమాండ్ లేదా సాపేక్ష వ్యాకోచ డిమాండు (Elastic demand or More Elastic demand)

ఒక వస్తువు యొక్క ధరలో చిన్న మార్పు ఏర్పడి, తక్కువగా ధర తగ్గినా ఆ వస్తువు యొక్క డిమాండ్ ఎక్కువగా అధికమగును. అదే విధముగా తక్కువ ధర పెరుగుదల వలన, ఎక్కువ కొలతలో డిమాండు తగ్గుటను వ్యాకోచ డిమాండ్ లేదా సాపేక్ష వ్యాకోచ డిమాండ్ అని అందురు.



2.9.1 వ్యాకోచ డిమాండ్‌లోని రకాలు (Types of Elasticity of Demand)



11th_Economics_Telugu_Medium_Chapter-02.indd 37 06-02-2023 16:04:32

ధర వ్యాకోచ డిమాండ్ (Price Elasticity of Demand)

ధర వ్యాకోచ డిమాండు సాధారణముగా వ్యాకోచ డిమాండ్ అనే పిలువబడుచున్నది. ఎందుకంటే డిమాండును ప్రభావితం చేసే అత్యంత ముఖ్యమైన కారకం ధర అగును. ధరలో ఏర్పడు మార్పులకు డిమాండులో ఏర్పడు ప్రతిస్పందనను ధర వ్యాకోచ డిమాండు లేదా వ్యాకోచ డిమాండు అందురు.

1. **ధర వ్యాకోచ డిమాండ్ (Price Elasticity of Demand):** ధర వ్యాకోచ డిమాండ్‌ను సాధారణముగా వ్యాకోచ డిమాండ్ అందురు. ఇది వస్తువు ధరలో ఏర్పడు మార్పునకు ఆ వస్తువు యొక్క డిమాండ్ ప్రతిస్పందనను మరియు సున్నితత్వాన్ని సూచించును మరోమాటలో చెప్పాలంటే ధర వ్యాకోచ డిమాండు అనునది.

$$E_p = \frac{\text{డిమాండు పరిమాణంలో మార్పు శాతం}}{\text{వస్తువు ధరలో మార్పు శాతం}}$$

సంఖ్యాత్మకంగా,

$$E_p = \frac{\Delta Q}{\Delta P} X \frac{P}{Q}$$

ΔQ = డిమాండులోని మార్పు

ΔP = ధరలోని మార్పు

P = వాస్తవ ధర

Q = వాస్తవ పరిమాణము

ఇక్కడ, $\Delta Q = Q_1 - Q_0$, $\Delta P = P_1 - P_0$, Q_1= క్రొత్త పరిమాణము

Q_0= వాస్తవ పరిమాణము P_1 = క్రొత్త ధర, P_0 = వాస్తవ ధర

2. **ఆదాయ వ్యాకోచ డిమాండ్ (Income Elasticity of Demand):** వస్తువు యొక్క డిమాండును నిర్ణయించడములో ఆదాయము ఒక కారకం అగును. ఆదాయంలో ఏర్పడు మార్పుల వలన డిమాండులో ఏర్పడు ప్రతిస్పందన నిష్పత్తినే ఆదాయ వ్యాకోచ డిమాండ్ అందురు. దీని సమీకరణ రూపం

$$E_Y = \frac{\text{వస్తువు యొక్క డిమాండు పరిమాణములో మార్పు శాతం}}{\text{ఆదాయంలో వచ్చిన మార్పు శాతం}}$$

చాలా వస్తువులకు ఆదాయ వ్యాకోచ డిమాండు అనునది ఒకటి కంటే ఎక్కువగా కనిపించును. మరియు డిమాండులో ఏర్పడు నిష్పత్తి మార్పు కంటే అధికముగా నుండును. ఆదాయము డిమాండు ఒకే సరియైన నిష్పత్తి మార్పు కనిపించును. ఆదాయము అధికమైనచో డిమాండు కూడ అధికమగును. ఆదాయము తగ్గినచో డిమాండు కూడ తగ్గును. నాసి రకపు వస్తువుల యొక్క డిమాండు, ధర అధికమైనపుడు తగ్గును.

3. **జాప్యాంతర డిమాండు (Cross Elasticity of Demand):** ఒక వస్తువు యొక్క ధరలో ఏర్పడు చిన్న మార్పు మరియొక వస్తువు యొక్క డిమాండులో మార్పు శాతాన్ని చూపించును. ఈ మార్పు యొక్క ఫలితమే జాప్యాంతర డిమాండు అగును. ఈ విధమైన ప్రత్యామ్నాయాలు మరియు పరిపూరకమైన (substitutes and complementary) వస్తువులు వంటి పరస్పర సంబంధం వున్న వస్తువుల విషయంలో ఈ రకమైన వ్యాకోచ డిమాండు సాధారణంగా ఏర్పడుతుంది. X మరియు Y వస్తువుల డిమాండు యొక్క జాప్యాంతర డిమాండు క్రిందివిధంగా వ్యక్తీకరించబడుతుంది.

$$E_c = \frac{\text{X వస్తువు యొక్క డిమాండులో మార్పు శాతం}}{\text{Y వస్తువు యొక్క ధరలో మార్పు శాతం}}$$

4. **ప్రకటన వ్యాకోచ డిమాండు (Advertising Elasticity of Demand):** ప్రకటనల మార్పు లేదా ఇతర ప్రచార ఖర్చుల కారణంగా డిమాండులో ఏర్పడు మార్పు యొక్క ప్రతిస్పందనను డిమాండు యొక్క ప్రకటన వ్యాకోచ డిమాండు అంటారు.

$$E_a = \frac{\text{డిమాండు పరిమాణములో ఏర్పడు నిష్పత్తి మార్పు}}{\text{ప్రకటన ఖర్చులో ఏర్పడు నిష్పత్తి మార్పు}}$$

11th_Economics_Telugu_Medium_Chapter-02.indd 38 06-02-2023 16:04:33

2.9.2 ధర వ్యాకోచ డిమాండ్ యొక్క స్థాయిలు (లేదా) డిగ్రీలు (Levels or Degrees of Price Elasticity of Demand)

నిర్వచనము: ధరలో ఏర్పడు మార్పు కారణముగా డిమాండ్‌లో ఏర్పడు మార్పు ధర వ్యాకోచ డిమాండు అగును.

1. పూర్తి వ్యాకోచ డిమాండు (Ep = ∞) (Perfectly Elastic Demand) :



డిమాండ్ పరిమాణము

రేఖా పటము **2.9**

వస్తువు ధరలో అతిస్వల్పమైన మార్పు కలిగినా వస్తువు డిమాండ్‌లో మార్పు అనంతంగా ఉంటుంది. దీనిని పూర్తి వ్యాకోచ డిమాండు అందురు. అలాంటి పరిస్థితిని పూర్తి వ్యాకోచ డిమాండ్‌గా పిలువబడును. అంటె ఒక వస్తువు యొక్క ధర స్వల్పంగా పెరిగిన డిమాండు బాగా తగ్గి కొన్ని సందర్భాలలో సున్న కూడా కావచ్చును. ధర స్వల్పంగా తగ్గిన డిమాండు అనంతంగా పెరగవచ్చును. దీని నందు X అక్షానికి సమాంతంగా (horizontal straight line) ఉండును.

2. పూర్తి అవ్యాకోచ డిమాండ్ (Ep =0) (Perfectly Inelastic Demand) :

ధరలో ఏర్పడు అధిక తక్కువ మార్పులకు తగినట్లు డిమాండ్ పరిమాణంలో ఎలాంటి మార్పురాకుండిన "డిమాండ్ పూర్తి అవ్యాకోచంగా" ఉండును. దీనినే పూర్తి అవ్యాకోచ డిమాండ్ అందురు. ఇక్కడ డిమాండ్ రేఖ ఒక నిలువ సరళ రేఖ ఉండును. **(vertical straight line)** ఇది ధరలో మార్పుతో సంబంధం లేకుండా డిమాండ్ మారదు పటము నందు P_1, P_2 మరియు P_3



డిమాండ్ పరిమాణము

రేఖా పటము **2.10**

గా మారిన డిమాండు పరిమాణము ఎటువంటి మార్పు లేకుండా OQ గానే ఉన్నది దీనినే పూర్తి అవ్యాకోచం అందురు.

3. సాపేక్ష వ్యాకోచ డిమాండ్ (E_p>1) (Relatively Elastic Demand) : ధరలో ఏర్పడు మార్పు నిష్పత్తి కంటే డిమాండ్ మార్పు నిష్పత్తి ఎక్కువగా వుంటే దానిని



డిమాండ్ పరిమాణము

రేఖా పటము **2.11**

సాపేక్ష డిమాండ్ వ్యాకోచం అందురు. X అక్షానికి సమాంతంగా ఉండును. ఇక్కడ వక్రరేఖ క్రమంగా వాలుగా ఉంటుంది **(gradually sloping curve)** ఇది 11 నుండి 10 వరకు ధర అనులోమానుపాత మార్పు కంటే 5 నుండి 10 వరకు పరిమాణంలో ఎక్కువ మార్పు చూపిస్తుంది. డిమాండ్‌లో మార్పు $(10 - 5)/5 \times 100 = 100\%$

మార్పు ధరలో = 10% అందువలన ఇది సాపేక్ష వ్యాకోచ డిమాండ్.

11th_Economics_Telugu_Medium_Chapter-02.indd 39 06-02-2023 16:04:34

4. సాపేక్ష అవ్యాకోచ డిమాండ్ (E_p<1) (Relatively Inelastic Demand):



రేఖా పటము 2.12

వస్తువు డిమాండ్ పరిమాణంలో వచ్చే అనుపాత మార్పు, వస్తువు ధరలో వచ్చే అనుపాత మార్పు కంటే తక్కువగా ఉన్నట్లయితే సాపేక్ష అవ్యాకోచ డిమాండ్ అంటారు. అలాంటప్పుడు వ్యాకోచ డిమాండ్ విలువ 1 కంటే తక్కువగా ఉంటుంది. ఇక్కడ డిమాండ్ రేఖ క్రిందికి వాలుతుంది (demand curve is steeply sloping) ధర OP_1 నుండి OP_2 కు ఎక్కువగా తగ్గినప్పుడు డిమాండ్ OQ_0 నుండి OQ_1 కు తక్కువ కొలతలోనే అధికమగును.

5. ఏకత్వ వ్యాకోచ డిమాండ్ (Ep =1) (Unitary Elastic Demand:



రేఖా పటము 2.13

వస్తువు డిమాండ్‌లో వచ్చే అనుపాతపు మార్పు, వస్తువు ధరలో వచ్చే అనుపాతపు మార్పుకు సమానంగా ఉన్నప్పుడు డిమాండ్ ఏకత్వ వ్యాకోచం చెందిందని అంటాం. ఇక్కడ డిమాండ్ రేఖ దీర్ఘచతురస్రాకార అతిపరావళయాకారం (rectangular hyperbola) ఆకారములో వుండును. ఈ రేఖ వ్యాకోచ డిమాండు విలువ 1 కి సమానముగా ఉంటుంది.

ఇక్కడ $OP_1 R_1Q_1 = OP_2 R_2Q_2$

(లేక) సూక్ష్మంగా

$P_1P_2 = Q_1 Q_2 = R_1P_2$.

పట్టిక 2.5 ధర వ్యాకోచ డిమాండు డిగ్రీలు

సంఖ్యా పరమైన విలువ	పరిభాష	వివరణ	డిమాండ్ రేఖ ఆకారము
$e_p = \infty$	పూర్తి వ్యాకోచము	ఒక అనంత ధరలో డిమాండు ముగింపు లేకుండును.	క్షితిజ సమాంతరము
$e_p = 0$	పూర్తి అవ్యాకోచము	ధరలో మార్పులు ఏర్పడినను, డిమాండ్‌లో ఎటువంటి మార్పు ఉండదు.	నిలువగా నుండును
$e_p = 1$	ఏకత్వ వ్యాకోచము	$\%\Delta Q = \%\Delta P$	దీర్ఘచతురస్రాకార హైపర్బోలు
$0 < e_p < 1$	సాపేక్ష అవ్యాకోచము	$\%\Delta Q < \%\Delta P$	నిటారుగు
$\infty > e_p > 1$	సాపేక్ష వ్యాకోచము	$\%\Delta Q > \%\Delta P$	ముఖసుత్తి

11th_Economics_Telugu_Medium_Chapter-02.indd 40 06-02-2023 16:04:35

2.9.3 వ్యాకోచ డిమాండు నిర్ణయించే అంశాలు (Determinants of Elasticity of Demand)

వ్యాకోచ డిమాండు పలు కారకములు నిర్ణయించును. వాటిలో కొన్ని క్రింద ఇవ్వబడియున్నవి.

అ) ప్రత్యామ్నాయ వస్తువుల లభ్యత (Availability of Substitutes): ఒక వస్తువుకు సమీప ప్రత్యామ్నాయ వస్తువులు ఎక్కువగా ఉన్నప్పుడు ధర డిమాండ్ వ్యాకోచం ఎక్కువగా ఉంటుంది. ఆ వస్తువు యొక్క ధర అధికమైనప్పుడు ప్రజలు వాటి యొక్క ప్రత్యామ్నాయ వస్తువులు తీసి ఉపయోగించెదరు. కావున ధర కొద్దిగా పెరిగినా కూడ ఆ వస్తువు యొక్క డిమాండ్ చాల తక్కువగానే వుండును. ఇక్కడ ధర వ్యాకోచ డిమాండు ఎక్కువ. ఉదా: కాయగూరలు.

ఉప్పుకు దగ్గరి సంబంధము గల ప్రత్యామ్నాయ వస్తువులు లేదు కావున ఉప్పు యొక్క ధర పెరిగినను డిమాండు అంత ఎక్కువగా తగ్గదు. ఉప్పు మాదిరి ప్రత్యామ్నాయ వస్తువులు లేని వస్తువులు యొక్క ధర డిమాండు వ్యాకోచత్వం చాల తక్కువగా నుండును.

ఆ) వినియోగదారుని ఆదాయంలో వస్తువులపై ఖర్చుచేయు అనుపాతం (Proportion of consumer's income spent) ఒక వినియోగదారుడు తన ఆదాయములో కొంత బాగాన్ని X వస్తువు మీద ఖర్చుచేసినట్లయితే, ఆ వస్తువు యొక్క X డిమాండు అవ్యాకోచంగా వుంటుంది. ఉదా: ఉప్పుకు చేయు ఖర్చు చాల తక్కువ కావున ఉప్పు యొక్క ధర వ్యాకోచ డిమాండు చాల తక్కువగా నుండును.

ఇ) వస్తువుకు ఉన్న ఉపయోగాలు (Number of uses of commodity): ఒక వేళ ఒక వస్తువుకు అనేక ఉపయోగములు ఉన్నప్పుడు దాని డిమాండ్ వ్యాకోచం ఎక్కువగా నుండును. ఉదా: పాలు, పాలు ధర కొద్దిగా తగ్గినచో పాలను ఉపయోగించి, మజ్జిగ, పెరుగు, నెయ్యి, పాయాసం వంటి వాటిని తయారు చేయవచ్చును అప్పుడు డిమాండు అధికముగా నుండును. కావున ధర వ్యాకోచ డిమాండు ఎక్కువగా వుండును.

ఈ) పూరక వస్తువులు (Complementarity between goods): కొన్ని వస్తువులను ఉమ్మడిగా ఉపయోగించడము వలన వాడుక తగ్గదు. ఉదా: కారును ఉపయోగించువారు పెట్రోల్, కందెన తైలము (lubricating oil) ఎక్కువగా ఉపయోగిస్తారు. కందెన తైలము యొక్క ధర మాత్రము అధికమైనచో దాని డిమాండ్ తగ్గదు. ఎందుకంటే దీని యొక్క ఉపయోగము పెట్రోలియంనకు సమానమైనది.

ఉ) కాలము (Time): స్వల్ప కాలంలో డిమాండ్ వ్యాకోచం తక్కువగాను, దీర్ఘకాలంలో వ్యాకోచం ఎక్కువగా వుంటుంది. దీర్ఘకాలంలో వ్యాకోచం ఎక్కువగా ఉండటానికి కారణం వినియోగదారులు ధరలలోని మార్పులను తెలుసుకొను అవకాశం గలదు. ఎక్కువ సర్దుబాట్లు చేసుకొనడానికి అవకాశం ఉంటుంది. కావున స్వల్ప కాలములో ప్రత్యామ్నాయ వస్తువులు తీసుకురావడము కఠినముగా నుండును.

2.9.4 వ్యాకోచ డిమాండు – కొలుచు పద్ధతులు (Measurement of Elasticity of Demand)

ఎప్పుడైతే డిమాండు తగ్గుతుందో డిమాండు రేఖ తిన్నగా ఏర్పడి అది సరళరేఖ అవుతుంది. బిందు పద్ధతిలో డిమాండు రేఖపై ధర వ్యాకోచ డిమాండుని మూడు పద్ధతులలో కొలువవచ్చును.

1. శాతముల పద్ధతి (The Percentage Method)

$$e_p = \frac{\Delta Q}{\Delta P} \times \frac{P}{Q}$$

ఈ పద్ధతిని నిష్పత్తి పద్ధతి అని కూడ అందురు నిష్పత్తి పద్ధతిలో

$$e_p = \frac{\%\Delta Q}{\%\Delta P}$$ దీనిలో,

$\%\Delta Q$= అనునది డిమాండులో ఏర్పడు శాతముల మార్పు

$\%\Delta P$ = ధరలో ఏర్పడు శాతముల మార్పు

2. మొత్త ఖర్చు పద్ధతి (Total Outlay Method)

ఆల్‌ఫ్రెడ్ మార్షల్ ధర వ్యాకోచ డిమాండుని కొలవడానికి మొత్తం ఖర్చు లేదా మొత్తం రాబడిపై వస్తువు ధరలోని మార్పులు ఏ విధమైన ప్రభావం చూపుతుందో, దానిని బట్టి డిమాండ్ వ్యాకోచమైందా లేదా అవ్యాకోచంగా ఉందా లేదా ఏకత్వ వ్యాకోచంగా ఉంటుందా అని నిర్ణయించవచ్చునని పేర్కొన్నారు.

మొత్త రాబడి = ధర × అమ్మకపు పరిమాణము

$TR = (P \times Q)$

11th_Economics_Telugu_Medium_Chapter-02.indd 41 06-02-2023 16:04:35

పట్టిక 2.6 మొత్తం ఖర్చు పద్ధతి

ధర	డిమాండ్ పరిమాణము	మొత్తం ఖర్చు	వ్యాకోచత్వము
150	3	450	e > 1
125	4	500	e = 1
100	5	500	e = 1
75	6	450	e <1

ధరకు, మొత్త ఖర్చుకు విలోమ సంబంధము ఉండినట్లు అయితే ఇక్కడ వ్యాకోచ డిమాండు ఉండును. ప్రత్యక్ష సంబంధం ఉండినట్లు అయితే వ్యాకోచత్వం ఉండదు. మొత్త ఖర్చు మార్పు లేకుండిన వ్యాకోచత్వం ఒకటి (1) కి సమానంగా నుండును.

3. బిందు లేక రేఖాగణిత వ్యాకోచత్వ పద్ధతి (Point or Geometrical Elasticity)

డిమాండు రేఖపై బిందువు క్రిందిభాగమును, డిమాండు బిందువు పై భాగంతో భాగించి వ్యాకోచత్వం కనుగొనాలి.

$$\text{బిందు పద్ధతిలో వ్యాకోచత్వం} = \frac{\text{డిమాండ్ రేఖ క్రింది భాగము}}{\text{డిమాండ్ రేఖ పై భాగము}}$$



రేఖా పటము 2.14

$$e_p = \frac{L}{U} = \frac{\text{క్రింది భాగము (Lower segment)}}{\text{పై భాగము (Upper segment)}}$$

ఇక్కడ 'e_p' అనునది బిందు పద్ధతిలో వ్యాకోచత్వం 'L' అనునది క్రింది భాగము, 'U' అనునది పై భాగము.

2.9.5 వ్యాకోచ డిమాండు ప్రాధాన్యత (Importance of Elasticity of Demand)

ధర వ్యాకోచ డిమాండు భావనకు ఆచరణలో ఎంతో ప్రాధాన్యత ఉంది.

1. **ధర నిర్ణయంలో (Price fixation):** పరిపూర్ణ పోటీలోను, గుత్తాధిపత్యంలోను, అమ్మకపుదారులు తమ యొక్క వస్తువులను వ్యాకోచ డిమాండు బట్టి ధర నిర్ణయం చేయడం జరుగుతుంది. వ్యాకోచత్వం ఎక్కువగా ఉన్న వస్తువులకు తక్కువ ధర, అవ్యాకోచ డిమాండ్ ఉన్న వస్తువులకు ఎక్కువ ధరను నిర్ణయించడం జరుగుతుంది.
2. **ఉత్పత్తి (Production):** ఒక వస్తువు యొక్క డిమాండ్ ఆధారంగా ఉత్పత్తిదారులు ఉత్పత్తి పరిమాణమును నిర్ణయించెదరు.
3. **పంపిణి (Distribution):** వ్యాకోచ డిమాండు ఆధారముగా ఉత్పత్తి కారకముల యొక్క ధరను నిర్ణయించడము జరుగును.
4. **అంతర్జాతీయ వాణిజ్యం (International trade):** రెండు దేశముల మధ్య వాణిజ్యంను నిర్ణయించుటకు వ్యాకోచ డిమాండు సహాయముగా నున్నది. రెండు దేశముల యొక్క వస్తువులు వ్యాకోచ డిమాండు అనుసరించే ఎగుమతులు, దిగుమతులు పరిమాణము నిర్ణయించబడుతుంది.
5. **ప్రభుత్వ విత్తము (Public finance):** ప్రభుత్వమునకు కోశ విధానాన్ని రూపొందించడానికి డిమాండ్ వ్యాకోచం ఎంతో ఉపయోగపడుతుంది. **ఉదా:** వస్తువులను ఎన్నుకొని పన్ను రేటు పెంచడం.
6. **జాతీయీకరణ (Nationalization):** పరిశ్రమలను జాతీయీకరణము చేయుటకు ప్రభుత్వమునకు వ్యాకోచ డిమాండ్ అను విషయము ఉపయోగపడును.

11th_Economics_Telugu_Medium_Chapter-02.indd 42 06-02-2023 16:04:36

2.10

సాధారణ విశ్లేషణ (లేదా) సాధారణ ప్రయోజన విధానము (లేదా) హిక్స్ మరియు అలెన్ విధానము (లేదా) ఉదాసీనత వక్రరేఖ విశ్లేషణ (Ordinal Analysis (or) Ordinal Utility Approach (or) Hicks and Allen Approach (or) Indifference Curve Analysis)



R.G.D అలెన్



J.R హిక్స్

పరిచయము (Introduction)

F.W.ఎడ్జ్‌వర్త్ (ఆంగ్ల ఆర్థికవేత్త) మరియు విల్ఫ్రెడ్ పరేటో (ఇటాలియన్ ఆర్థికవేత్త) కార్డినల్ ప్రయోజన విశ్లేషణ పద్ధతిలోని లోపములను విమర్శించారు. ప్రయోజనమును ఖచ్చితంగా కొలవలేమని వారు భావించారు. కాని I, II, మరియు III వంటి సాధారణ సంఖ్యల ద్వారా పోల్చవచ్చు లేదా ర్యాంక్ చేయవచ్చు అని తెలిపిరి. ఎడ్జ్‌వర్త్ మొదట వినియోగదారు ప్రవర్తనను అధ్యయనం చేయడానికి మరింత శాస్త్రీయ విధానాన్ని అభివృద్ధి చేశాడు. దీనిని 1881 లో "ఉదాసీనత వక్రరేఖ విధానము" అని పిలుస్తారు. 1906 లో విల్ఫ్రెడ్ పరేటో "ఎడ్జ్‌వర్త్ అప్రోచ్" యొక్క విశ్లేషణను సవరించాడు. మళ్ళీ J.R. హిక్స్ మరియు R.G.D. అలెన్ 1934 లో ఉదాసీనత వక్రరేఖ విధానాన్ని మెరుగుపరచారు. తరువాత 1939 లో J.R. హిక్స్ తన "విలువ మరియు మూలధనం" (value and capital) పుస్తకంలో ఈ "ఉదాసీనత వక్రరేఖ విశ్లేషణ" కు తుది ఆకృతిని ఇచ్చారు.

1934 లో R.G.D. అలెన్ మరియు J.R.హిక్స్ ఉదాసీనత వక్రరేఖ సిద్ధాంతమును విలువ సిద్ధాంతం పున:పరిశీలన అను గ్రంధములో వివరించిరి.

ప్రాధాన్యతస్థాయి (Scale of Preference)

ఈ సిద్ధాంతం కూడా ప్రాధాన్యత స్థాయిపై ఆధారపడి ఉంటుంది. హేతుబద్ధమైన వినియోగదారుడు సాధారణముగా వస్తువుల కలయికను ఇష్టపడుతాడు. అది అతనికి గరిష్టస్థాయి సంతృప్తిని ఇస్తుంది. అందువల్ల వినియోగదారుడు వారి సంతృప్తికి అనుగుణంగా వస్తువులను మరియు వాటి కలయికను ఏర్పాటు చేసుకోవచ్చు. సంతృప్తిస్థాయి అనుగుణంగా వస్తువుల యొక్క కలయిక అమరికను "ప్రాధాన్యత స్థాయి" ("Scale of Preference") అంటారు.

ప్రమేయములు (Assumptions)

1. వినియోగదారులు హేతుబద్ధమైన వారు మరియు వారి లక్ష్యం గరిష్ట సంతృప్తిని పొందడం.
2. ప్రయోజనమును కార్డినల్ సంఖ్యలతో కొలువలేము. కాని ర్యాంక్ ద్వారా కొలవవచ్చు లేదా పోల్చవచ్చును లేదా ఆర్డినల్ సంఖ్యతో కొలవవచ్చును అవి I, II, III... వంటివి.
3. ఉదాసీనత వక్రరేఖ విశ్లేషణ అనునది క్షిణోపాంత ప్రత్యామ్నాయ రేటు అను భావనపై ఆధారపడి ఉన్నది.
4. వినియోగదారుడు స్థిరంగా వుంటాడు అను ఊహాగలదు ఈ ఊహనే సకర్మకమైన (మార్పు చెందునది) ఊహ అందురు. ఒక వేళ వినియోగదారుడు A నుండి B, B నుండి C ని ఎంచుకోవడము వలన A>B, B>C అయితే తర్వాత A>C గా వుండును.

ఉదాసీనత పట్టిక (An Indifference Schedule)

ఒక ఉదాసీనత పట్టిక రెండు వస్తువుల యొక్క వివిధ కలయికల సమేళ్ళనమును తెలియజేస్తుంది. ఇవి ఒకే స్థాయి సంతృప్తిని ఇస్తాయి. మరోమాటలో చెప్పాలంటే ఉదాసీనత పట్టిక అనేది వినియోగదారునికి సమాన సంతృప్తినిచ్చే రెండు వస్తువుల యొక్క విభిన్న కలయికను చూపించే పట్టిక.

11th_Economics_Telugu_Medium_Chapter-02.indd 43 06-02-2023 16:04:37

పట్టిక 2.7 ఉదాసీనత పట్టిక

ఆపిల్	ఆరంజి	పాయింట్లు
1	20	R
2	15	S
3	12	T
4	10	U
5	9	V

పై పట్టికను 2.7 లో రెండు వస్తువులైనటువంటి ఆపిల్ మరియు ఆరంజి పండ్ల యొక్క ఐదు సముదాయములు ఉన్నది. వినియోగదారుడు ఒకదానికి బదులుగా మరియొక సముదాయమును ఎంచుకొనుట వలన తక్కువ సంతృప్తినో లేక ఎక్కువ పరిమాణంలో సంతృప్తినో పొందజాలడు. అన్ని సముదాయాలు ఒకే సంతృప్తిస్థాయిని పొందగలడు దీనిని పటము ద్వారా చూపబడియున్నది.

2.11 ఉదాసీనత వక్రరేఖ (An Indifference Curve)



రేఖా పటము 2.15

రెండు వస్తువుల కలయిక పటములో వివరించి ఉన్నారు. (పట్టికలో ఉన్నట్లు) వినియోగదారుడు వినియోగించిన పండ్లును ఆధారముగా రేఖా పటములో బిందువును పెట్టి ఆ బిందువులను కలపగా లభించే రేఖయే "ఉదాసీనతా వక్రరేఖ". ఈ ఉదాసీనత వక్రరేఖపై ఉన్న ప్రతి బిందువు ఒక్కో సముదాయాన్ని మరియు అన్ని సముదాయాలు ఒకే సంతృప్తి స్థాయిని తెలియచేస్తుంది. ఇది ఉదాసీనత వక్రరేఖ లేక సమప్రయోజన రేఖ అని కూడా పిలువవచ్చును. పటము 2.15 లో X అక్షములో ఆపిల్‌ను Y అక్షములో ఆరంజి పండ్లును గుర్తించియున్నారు. 'R' బిందువు 1 ఆపిల్, 20 ఆరంజిలు, 'S' వద్ద 2 ఆపిల్, 15 ఆరంజి, 'T' వద్ద 3 ఆపిల్ 12 ఆరంజిలు సముదాయములు గుర్తించివున్నారు. ఇదే విధముగా U,V బిందువుల వద్ద సముదాయములు కలుపబడి ఉన్నది. ఐదు సముదాయములు వినియోగదారుడికి సమాన సంతృప్తిని ఇవ్వగలదు. ఈ ఐదు బిందువుల వద్ద ఏ ఒక్క బిందువును తీసుకున్నా సంతృప్తి తక్కువ లేక ఎక్కువగా ఉండదు. ఈ ఐదు (R, S, T, U, V) బిందువులను కలిపితే సమప్రయోజన రేఖ లభించును.

2.12 ఉదాసీనత వక్రరేఖల పటము (An Indifference Map)

ఒక ఉదాసీనత వివరాల జాబితాల ఆధారముగా అనేక ఉదాసీనత వక్రరేఖలను గీయవచ్చును. దీనినే ఉదాసీనత పటము అందురు. దీనినే కుటుంబ లేదా సేకరణ లేదా వివిధ స్థాయిల సంతృప్తికి సంబంధించిన ఉదాసీనత వక్రరేఖల సమితి అని తెలుపవచ్చును. ఉదాసీనత రేఖా చిత్రం 2.16లో వివరించబడియున్నది.



రేఖా పటము 2.16

పటము 2 16లో IC_1 తో పోలిస్తే IC_2 రేఖ ఎక్కువ సంతృప్తి, IC_2 కంటే IC_3 ఎక్కువ సంతృప్తినిస్తుంది.

11th_Economics_Telugu_Medium_Chapter-02.indd 44 06-02-2023 16:04:37

ఉపాంత రేటు యొక్క ప్రత్యామ్నాయం (Marginal Rate of Substitution)

ఒక ఉదాసీనత వక్రరేఖ యొక్క ఆకారం ప్రాధాన్యతల గురించి ఆసక్తికరమైన సమాదానాన్ని అందిస్తుంది ఉదాసీనత ఉపాంత ప్రయోజనము అను భావనకు బదులుగా ఉపాంత ప్రత్యామ్నాయ రేటు అను భావనను భర్తిచేస్తుంది.

లెప్టిచ్ అనునతని ప్రకారము X మరియు Y ఉపాంత ప్రత్యామ్నాయ రేటు (MRS_{xy}) అనునది ఒకే ఉదాసీన రేఖలో నుండే అదనముగా X ను పొందడానికి వినియోగదారుడు వదులు కోవడానికి ఇష్టపడు Y యొక్క కొలత అగును.

2.13 క్షీణోపాంత రేటు యొక్క ప్రత్యామ్నాయం (Diminishing Marginal Rate of Substitution)

క్షీణోపాంత రేటు యొక్క ప్రత్యామ్నాయ అను భావనను వివరిస్తుంది.

X పెరిగే కొద్ది Y తగ్గుతుంది కాబట్టి Y లో మార్పు ప్రతికూలంగా వుంటుంది అంటే $-\Delta y$ సమీకరణం

$$MRS_{xy} = -\frac{\Delta Y}{\Delta X}$$ మరియు

అయితే ధర డిమాండు వ్యాకోచత్వములో సాంప్రదాయకంగా వస్తున్న గుర్తును విస్మరించినారు.

$$MRS_{xy} = \frac{\Delta Y}{\Delta X}$$

2.14 ఉదాసీనత వక్రరేఖ యొక్క లక్షణాలు (Properties of the Indifference Curves)

ఉదాసీనత వక్రరేఖలు ప్రతి వ్యక్తికీ ఆత్మాశ్రయి మరియు ప్రత్యేకమైనవి అయినప్పటికీ అవి ఈ క్రింది లక్షణాలు కలిగి ఉంటుంది.

1. ఉదాసీనత వక్రరేఖకు ఋణాత్మకమైన వాలు ఉంటుంది (Indifference curve must have negative slope)

ఒక ఉదాసీనత వక్రరేఖకు ఋణాత్మకముగా క్రిందికి వాలి ఉంటుంది. ఇది వినియోగదారుడు అదే కొలత ప్రయోజనమును కోరుకుంటే y వస్తువు యొక్క పరిమాణం తగ్గితే, x వస్తువు యొక్క పరిమాణం తప్పనిసరిగా పెరుగుతుందని సూచిస్తుంది.

రేఖా చిత్రం 2.17 లో చూపినట్లుగా ప్రతికూల వాలు లేని వక్రరేఖలు ఉదాసీన వక్రరేఖలు కావు.



రేఖా పటము **2.17**

11th_Economics_Telugu_Medium_Chapter-02.indd 45 06-02-2023 16:04:38

ఈ మూడు సందర్భాల్లో కలయిక A కంటే B ని ఎన్నుకునే విధముగా ఉన్నది.

2. ఉదాసీనత వక్రరేఖలు మూల బిందువు కుంభాకారముగా ఉంటాయి (Indifference Curves are convex to the origin)

ఉదాసీనత వక్రరేఖలు మూలబిందువునకు కుంభాకారం కలిగి ఉంటాయి. ఉదాసీనత వక్రరేఖ యొక్క కుంభాకారం రెండు వస్తువులు ఒకదానికొకటి ప్రత్యామ్నాయంగా ఉండడమే కాకుండా, వినియోగదారుడు ఉదాసీనత వక్రరేఖ వెంట కదులుతున్నప్పుడు వస్తువుల మధ్య ప్రత్యామ్నాయ రేటు (MRS) తగ్గుతుందనే వాస్తవాన్ని సూచిస్తుంది.

3. ఉదాసీనత వక్రరేఖలు పరస్పరం ఖండించుకొనవు (Indifference curve cannot intersect)



రేఖా పటము **2.18**

IC_1 తక్కువ సంతృప్తిని ఇచ్చు ఉదాసీన వక్రరేఖ దీనిలో C అను బిందువు B అను బిందువు ఉన్నది.

IC_2 అధిక సంతృప్తిని ఇవ్వగల ఉదాసీన వక్రరేఖ దీనిలో C అను బిందువు A అను బిందువు ఉన్నది.

ఈ రెండు ఉదాసీన వక్ర రేఖలు ఖండించుకొను చోట C=B మీద IC_1 మరియు C=A మీద IC_2 ఉన్నది. దీనివలన A=B అని అర్థం. కాని A అను బిందువు అధిక సంతృప్తిని ఇవ్వగల రేఖలోను B అను బిందువు తక్కువ ఉదాసీనత వక్రరేఖలో ఉంది. కావున, ఇది సాధ్యము కాదు. ఉదాసీనత వక్రరేఖలు పరస్పరం ఖండించకోవు.

4. ఉదాసీనత వక్రరేఖలు X అక్షాన్ని Y అక్షాన్ని తాకవు (Indifference curves do not touch the horizontal or vertical axis)

అక్షాన్ని తాకినట్లు అయితే వినియోగదారుడు రెండు వస్తువులను కలయికలో కొనుగోలు చేస్తాడనే ప్రాథమిక ఊహను ఇది ఉల్లంఘిస్తుంది. ఒక వస్తువును మాత్రమే కొనడం అంటే మోనోమానియా = ఒకే భావాన్ని గూర్చి ఆలోచించే మనసు కలిగియుండుట. అంటే ఇతర వస్తువులపై వినియోగదారులకు ఆసక్తి లేకపోవడము, అంటే కేవలం ఒక వస్తువును మాత్రమే కొనాలని పట్టుబట్టడం.



రేఖా పటము **2.19**

11th_Economics_Telugu_Medium_Chapter-02.indd 46 06-02-2023 16:04:38

2.15

ధర రేఖ లేదా బడ్జెట్ రేఖ (Price line or Budget line)

డిమాండ్ అనేది వస్తువు యొక్క (i) మంచి ప్రాధాన్యత (ii) కొనుగోలు శక్తిపై ఆధారపడి వుంటుంది. ప్రాధాన్యత సమాన ఉదాసీనత వక్రరేఖల సమితి ద్వారా సూచించబడుతుంది. కొనుగోలు శక్తి అతని డబ్బు, ఆదాయం మరియు ధర స్థాయిపై ఆధారపడి ఉంటుంది. డబ్బు ఆదాయము మరియు ధర స్థాయి బడ్జెట్ రేఖ ద్వారా సూచించబడుతుంది.



రేఖా పటము 2.20

బడ్జెట్ రేఖ X అక్షం మరియు Y అక్షాన్ని కలిపే విధముగా క్రిందికి వాలుగా ఉండే సరళరేఖ

BA అనేది ఇచ్చిన ఆదాయం యొక్క బడ్జెట్ రేఖ (C) అనేది C/OA వస్తువు యొక్క ధర (Y) మరియు C/OB అనేది X వస్తువు యొక్క ధర. బడ్జెట్ రేఖ అనేది ఆదాయము మరియు వస్తువు ధర స్థిరముగా ఉన్నప్పుడు మొత్త ఆదాయముతో వినియోగదారుడు కొనుగోలు చేయగల రెండు వస్తువుల యొక్క వివిధ కలయికలను తెలిపే రేఖ.

2.16

వినియోగదారుని సమతుల్యం (Consumer Equilibrium)

వినియోగదారుడు బడ్జెట్ రేఖ ఉదాసీనత వక్రరేఖపై స్పష్టంగా ఉన్నచోట సమతుల్యతను చేరుకుంటుంది.



రేఖాపటము 2.21

AB అనే బడ్జెట్ రేఖ IC_3 అనే ఉదాసీనత వక్రరేఖ T అనే బిందువు వద్ద ఖండించుకొనును. ఎగువ IC ఇది గరిష్ట స్థాయి సంతృప్తిని సూచిస్తుంది.

సమతౌల్య బిందువు వద్ద IC యొక్క వాలు MRS_{XY} ని సూచిస్తుంది. మరియు BL (బడ్జెట్ రేఖ) యొక్క వాలు X నుండి Y యొక్క ధర నిష్పత్తిని సూచించును. P_x/P_y. అందువల్ల $MRS_{x,y} = P_x/P_y$.

2.17

ముగింపు(Conclusion)

వినియోగదారుల ప్రవర్తనపై అవగాహన అనేది వ్యక్తుల ద్వారా వనరుల కేటాయింపును గ్రహించడంలో ముఖ్యమైన భాగం. వినియోగ నిర్ణయాలు, ప్రయోజనములు, ధర మరియు ఆదాయం ప్రత్యామ్నాయాలను విలువైన తార్కిక ప్రక్రియ ఆధారంగా తీసుకుంటారు. డిమాండ్ విశ్లేషణ నిర్మాతలకు వినియోగదారుల ప్రవర్తనను అర్థం చేసుకోవడానికి మరియు తదనుగుణంగా సరైన నిర్ణయాలు తీసుకోవడానికి వీలు కల్పిస్తుంది.

11th_Economics_Telugu_Medium_Chapter-02.indd 47 06-02-2023 16:04:38

పదకోశం: (Glossary)

- **వినియోగము** : ఒక వ్యక్తి కోరికలను తీర్చుకోవడానికి ప్రయోజనం ఉన్న వస్తుసేవలను వినియోగించడము.
- **డిమాండ్** : ఒక వినియోగదారుడు వస్తువును కొనాలనే కోరికతో పాటు, కొనుగోలు శక్తి కూడ ఉన్నట్లయితేనే ఆ వస్తువు లేదా సేవకు డిమాండు అని చెప్పవచ్చును.
- **అవసరములు** : ఇది అవసరమైన వస్తువులు లేదా సేవలుగా నిర్వచించబడింది. ఇది ఆహారం, దుస్తులు, ఆశ్రమం మరియు ఆరోగ్యం యొక్క అవసరాలను కలిగి ఉంటుంది.
- **ప్రయోజనము** : ప్రయోజనం, సంతృప్తికి భిన్నమైంది. వస్తువు లేదా సేవలకు ఉండే ఒక కోరికను తృప్తి పరచగలిగే శక్తిని ప్రయోజనం అంటారు.
- **ఉపాంత ప్రయోజనము** : అదనంగా ఒక యూనిట్‌ను వినియోగించడం ద్వారా మొత్తం ప్రయోజనంలో వచ్చే మార్పును ఉపాంత ప్రయోజనం అని అంటారు.
- **వ్యాకోచ డిమాండ్** : వస్తువు ధరలోని మార్పులు తత్ఫలితంగా డిమాండ్‌లో కలుగచేసే మార్పులు ఏ మేరకు ఉంటుందనే అంశాన్ని వ్యాకోచ డిమాండ్ అందురు.
- **వినియోగదారుని మిగులు** : ఇష్టపడిన ధరకు మరియు వాస్తవ ధరకు మధ్యగల సంబంధమును తెలుపును.
- **ఉదాసీన వక్రరేఖలు** : ICS అనగా రెండు వస్తువుల ధరలు, ఆదాయం, స్థిరంగా వుండి దాని ద్వారా వినియోగదారుడు పొందు సంతృప్తి సమానముగా నుండును.
- **ఉదాసీన వక్రరేఖ పటము** : ఔదాసీనత వక్ర రేఖలు దిగువన తక్కువ సంతృప్తి స్థాయి పైకి పోయొకొలది ఎక్కువ సంతృప్త స్థాయి కలిగి ఉంటాయి.
- **బడ్జెట్ రేఖ** : ఇచ్చిన ధరల మరియు ఆదాయంతో కొనుగోలు చేయగల రెండు వస్తువుల వివిధ కలయికతో చేరిన రేఖ.
- **వినియోగదారుని సమతౌల్య స్థితి** : వినియోగదారుడు తన యొక్క మొత్త ఆదాయాన్ని వస్తువుల కొనుగోలు కోసం ఖర్చు చేసే పరిస్థితిని సూచిస్తుంది. ఆ పరిస్థితి అతనికి గరిష్ట సంతృప్తిని పొందుదురు దీనినే వినియోగదారుని సమతౌల్య స్థితి అగును. ఆ స్థితి నుండి అతను వైదొలగరు.

11th_Economics_Telugu_Medium_Chapter-02.indd 48 06-02-2023 16:04:39



అంతర్జాల కృత్యము

ధరకు వినియోగదారుని మిగులుకు మధ్య విలోమ సంబంధము

విలోమ సంబంధము సహాయము చేస్తుంది. ధరకు, వినియోగదారుని మిగులుకు మధ్య గల సంబంధమును గూర్చి చదువుట కొరకు



మెట్లు (Steps):

- బ్రౌజర్‌ను తెరచిన URL ను టైప్ చేయండి (లేదా) QR కోడ్‌ను స్కాన్ చేయండి.
- XI తరగతి ఆర్థిక శాస్త్రము అని పిలువబడే జియోజిబ్రా (GeoGebra) వర్క్ పుస్తకం కనిపిస్తుంది. ఈ అనేక రచనలలో "ధర మరియు వినియోగదారుల మిగుల మధ్య విలోమ సంబంధం".
- ఈ వర్క్ షీట్ వినియోగదారుల మిగులు మరియు విలోమ సంబంధం, ఈ వర్క్ షీట్‌లో ఆకు పచ్చ రంగు త్రిభుజం వినియోగదారుల మిగులు, నిలువు ధర మరియు క్షితిజ సమాంతర రేఖ పరిమాణాన్ని చూపుతాయి.
- C పాయింట్‌ను తరలించండి, తద్వారా ధర తగ్గినప్పుడు త్రిభుజం ప్రాంతం పెరుగుతుంది మరియు ధర పెరిగినప్పుడు త్రిభుజం ప్రాంతం తగ్గుతుంది. దీనిని ధర మరియు వినియోగదారుల మిగులు మధ్య విలోమ సంబంధం అంటారు.



మెట్టు -1



మెట్టు -2



మెట్టు -3



మెట్టు -4

పటములు సూచన కొరకు మాత్రమే*

URL:

https://ggbm.at/ddY3wkjp

(లేదా) QR కోడ్‌ను స్కేన్ చేయండి

KGBNM

11th_Economics_Telugu_Medium_Chapter-02.indd 49 06-02-2023 16:04:41

నమూనా ప్రశ్నలు

భాగము - అ సరియైన సమాధానమును ఎన్నుకొనుము.

1. క్రింది వాటిలో సంబంధము లేనిది.

అ. ఆడంబరములు

ఆ. సౌకర్యములు

ఇ. అవసరాలు

ఈ. వ్యవసాయ వస్తువులు

2. ఎంపికలు ఎల్లప్పుడు నిర్భందించబడి లేక పరిమితం చేయుటకు కారణము వనరులు _____ ఉండుటయే అగును.

అ. కొరత

ఆ. సరఫరా

ఇ. డిమాండ్

ఈ. సమృద్ధి

3. కార్డినల్ ప్రయోజన విశ్లేషణను మొట్టమొదట పరిచయము చేసిరి.

అ. జె.ఆర్. హిక్స్

ఆ. ఆర్.జె.డి. ఆలెన్

ఇ. మార్షల్

ఈ. స్టిగ్‌లేర్

4. ఉపాంత ప్రయోజనమును కొలుచుటకు ఉపయోగపడు సూత్రం

అ. TU_n-TU_{n-1}

ఆ. TUn-TU_{n+1}

ఇ. TU_n+TU_{n+1}

ఈ. TU_n-TU_{n+1}

5. ఉపాంత ప్రయోజనము శూన్యంగా ఉండునపుడు మొత్త ప్రయోజనము

అ. కనిష్టం

ఆ. గరిష్టం

ఇ. సున్నా

ఈ. ఋణాత్మకము

6. గాసన్ మొదటి సిద్ధాంతము _____ అని పిలువబడుచున్నది.

అ. సమోపాంత ప్రయోజన సిద్ధాంతము

ఆ. క్షీణోపాంత ప్రయోజన సిద్ధాంతము

ఇ. డిమాండ్ సిద్ధాంతము

ఈ. క్షీణిస్తున్న ఆదాయాల సిద్ధాంతము

7. క్రింది ఇవ్వబడిన సిద్ధాంతము డిమాండ్ సిద్ధాంతముపై ఆధారపడి వున్నది.

అ. క్షీణోపాంత ప్రయోజన సూత్రము

ఆ. సరఫరా సిద్ధాంతము

ఇ. సమోపాంత ప్రయోజన సూత్రము

ఈ. గాసన్ సిద్ధాంతము

8. వినియోగదారుని మిగులు అను భావనకు సంబంధము గల వారు

అ. ఆడమ్ స్మిత్

ఆ. మార్షల్

ఇ. రాబిన్స్

ఈ. రికార్డో

9. ఇచ్చిన విషయంలో ఇష్టపడు ధర రూ 250 మరియు వాస్తవ ధర రూ 200 దీనిలో వినియోగదారుని మిగులను కనుగొనుము.

అ. 375 ఆ. 175

ఇ. 200 ఈ. 50

10. ఉదాసీనత వక్రరేఖ విశ్లేషణ దీనిపై ఆధారపడి ఉన్నది.

అ. ఆర్డినల్ విశ్లేషణ

ఆ. కార్డినల్ విశ్లేషణ

ఇ. ఆత్మాశ్రమ విధానము

ఈ. మనస్తత్వ విశ్లేషణము

11th_Economics_Telugu_Medium_Chapter-02.indd 50 06-02-2023 16:04:41

11. వ్యాకోచ డిమాండ్ అను భావనను పరిచయం చేసినవారు.

అ. పెర్‌గూసన్

ఆ. కీన్స్

ఇ. ఆడమ్ స్మిత్

ఈ. మార్షల్

12. క్రింద ఇవ్వబడిన వాటిలో డిమాండు పెరుగుదలకు కారకం కానివి.

అ. పన్నులు అధికమగుట

ఆ. రాయితీలు ఎక్కువగా ఇవ్వడము

ఇ. వడ్డీరేటును పెంచడము

ఈ. జనాభా రేటు తగ్గడము

13. ఇవ్వబడిన డిమాండ్ రేఖ యొక్క కదలికలను ఈ విధముగా పిలువబడుచున్నది._____

అ. డిమాండ్ వ్యాకోచం మరియు సంకోచం

ఆ. డిమాండ్‌లోని కదలికలు

ఇ. డిమాండ్ రేఖ యొక్క పెరుగుదల, తగ్గుదల

ఈ. పైన చెప్పిన వన్నీ

14. అధిక వ్యాకోచ డిమాండ్ ఉన్న డిమాండ్ రేఖ యొక్క ఆకారము

అ. స్థితిజ సమాంతరం

ఆ. నిలువుగా

ఇ. కోణీయ (Steeper)

ఈ. ముఖస్తుతి

15. వినియోగదారుడు సమతుల్యతలో ఉండునప్పుడు ఉపాంత ప్రయోజనము అనునది _____ గా ఉండును.

అ. కనిష్ట

ఆ. విలోమ

ఇ. సమానం

ఈ. పెరుగుతుంది

16. ఉదాసీనత వక్రరేఖను మొట్టమొదట పరిచయము చేసినవారు

అ. హిక్స్

ఆ. అలెన్

ఇ. కీన్స్

ఈ. ఎడ్‌వర్తు

17. వ్యాకోచ డిమాండ్ 1 కి సమానముగా నుండునపుడు అది

అ. ఏకత్వ వ్యాకోచ డిమాండ్

ఆ. పూర్తి వ్యాకోచ డిమాండ్

ఇ. పూర్తి అవ్యాకోచ డిమాండ్

ఈ. సాపేక్ష వ్యాకోచ డిమాండ్

18. సమాన సంతృప్తిని పొంద గల మూల బిందువును కలుపు రేఖ దీనితో సంబంధము గలదు.

అ. ఉదాసీనత వక్రరేఖలు

ఆ. కార్డినల్ విశ్లేషణము

ఇ. డిమాండ్ సూత్రము

ఈ. సరఫరా సిద్ధాంతము

19. ఆర్డినల్ ప్రయోజనము ఏ విధముగా కొలువవచ్చును.

అ. ర్యాంకింగ్

ఆ. సంఖ్యా రూపములో

ఇ. పదములతో

ఈ. ఇది ఏది కాదు

20. ఉదాసీన వక్రరేఖలు

అ. నిలువున

ఆ. క్షితిజ సమాంతరం

ఇ. ధనాత్మక వాలు

ఈ. ఋణాత్మక వాలు

సమాధానాలు (భాగం - అ)

1	2	3	4	5	6	7	8	9	10
ఈ	అ	ఇ	అ	ఆ	ఆ	అ	ఆ	ఈ	అ
11	**12**	**13**	**14**	**15**	**16**	**17**	**18**	**19**	**20**
ఈ	ఆ	అ	ఈ	ఇ	ఈ	అ	అ	అ	ఈ

భాగం-ఆ ఈ క్రింది ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యములలో సమాధానములు వ్రాయుము

21. ప్రయోజనమును నిర్వచింపుము ?

22. వస్తువులు వర్గీకరణము తెలుపుము ?

23. వినియోగదారుని ప్రవర్తనను అధ్యయనం చేయడానికి గల ప్రయోజన విశ్లేషణములను తెలుపుము ?

24. ధర వ్యాకోచ డిమాండ్ యొక్క ప్రమాణమును తెలుపుము ?

25. ఉదాసీనత వక్రరేఖలు అర్థమును తెలుపుము ?

26. వినియోగదారుని మిగులును తెలుపుటకు గల సూత్రమును తెలుపుము ?

27. గిఫ్టెన్ వస్తువులు అనగానేమి ? అవి ఆ విధముగా పిలువబడుటకు గల కారణము తెలుపుము?

భాగం-ఇ ఈ క్రింది ప్రశ్నలకు సమాధానమును ఒక పేరాలో వ్రాయుము?

28. మానవుని కోరికలకు గల లక్షణములను తెలుపుము ?

29. ఉపాంత ప్రయోజనమునకు మరియు మొత్త ప్రయోజనమునకు మధ్య గల సంబంధమును తెలుపుము ?

30. వినియోగదారుని సమతుల్యతను రేఖా పటము ద్వారా వివరింపుము ?

31. వినియోగదారుని మిగులును పటము సహాయముతో వివరించుము ?

32. డిమాండ్ యొక్కవ్యాకోచం మరియు అవ్యాకోచం మధ్య గల బేధములను తెలుపుము?

33. ఉదాసీనత వక్రరేఖ లక్షణములను తెలుపుము ?

34. వినియోగదారుని సమతుల్యతను వివరముగా వివరించుము ?

భాగం-ఈ ఈ క్రింది ప్రశ్నలకు ఒక పేజిలో సమాధానములు వ్రాయుము?

35. డిమాండ్ సూత్రం యొక్క మినహాయింపులను (exceptions) వివరింపుము ?

36. క్షీణోపాంత ప్రయోజన సూత్రాన్ని పటము ద్వారా వివరించుము ?

37. సమోపాంత ప్రయోజన సూత్రమును వివరించుము ?

38. ధర వ్యాకోచ డిమాండ్‌ను కొలుచు పద్ధతులను వివరించుము.

11th_Economics_Telugu_Medium_Chapter-02.indd 52 06-02-2023 16:04:42

కార్యాచరణ

1. నీ యొక్క కుటుంబ ఆదాయములో రెండు వస్తువులు కొనుటకు అగు బడ్జెట్ రేఖను తయారు చేయుము.
2. నీ యొక్క ప్రాంతములో నుండు కూరగాయల అంగడికి వెళ్ళి నిర్ణయించిన కాలములో ఒక నిర్దిష్ట వస్తువును ధర యొక్క పరిమాణమును డిమాండును లెక్క కట్టి వ్రాయుము.

సంప్రదింపు గ్రంథాలు

- *Shashi kumar – Micro Economics (2004) - Anmol Publication Pvt Ltd*
- *Ben S.Bernake – Principles of Micro Economics (2001) - MC Graw Hill Education*
- *M.L.Seth – Micro Economics (2012) - Lakshmi Narain Agarwal Publication*
- *M.L. Jhingan – Modern Micro Economics (Fourth Edition) (2012) - Virnda Publication Pvt Ltd*
- *Ryan C. Amacher – Principles of Micro Economics (1980) - South-Western Pub.Co*

www.managedstudy.com

http://slideplayer.com/slide/7656075/.

http://www.brainkart.com/subject/Economics_14/

http://www.yourarticlelibrary.com/consumers/measurement-of-utility-cardinal-utility-and-ordinal-utility/46782

11th_Economics_Telugu_Medium_Chapter-02.indd 53 06-02-2023 16:04:42

అధ్యాయము

3

ఉత్పత్తి విశ్లేషణ
(Production Analysis)

"మార్పిడి ద్వారా ఇతరుల కోరికలను సంతృప్తికి మళ్ళించే ఏ కార్యకలాపం అయినా ఉత్పత్తి" అందురు.

- జె.ఆర్.హిక్స్

అభ్యసన లక్ష్యాలు (LEARNING OBJECTIVES)

1. ఉత్పత్తి యొక్క వివిధ కారకాలు మరియు దాని లక్షణాలను అర్థం చేసుకోవడానికి.
2. స్వల్పకాల మరియు దీర్ఘకాల ఉత్పత్తి విధిని (ఫలం) అర్థం చేసుకోవడానికి.
3. సరఫరా భావనను అర్థం తెలుసుకొనుటకు.

F06ZH

3.1 పరిచయము (Introduction)

ఉత్పత్తి అనేది వినియోగం కోసం ఉత్పత్తిని అవుట్ పుట్ చేయడానికి వివిధ కారకాలు మరియు అపరిపక్వ ఉత్పత్తి కారకాలను ఉపయోగించే ప్రక్రియ. ఉత్పత్తి ప్రక్రియ ఆర్థిక శ్రేయస్సును సృష్టిస్తుంది. అవసరాల సంతృప్తి అవుట్‌పుట్ నుంచి పుడుతుంది. ఉత్పత్తి అనేది నాలుగు కారకాల (భూమి, శ్రమ, మూలధనం మరియు వ్యవస్థాపకుడు) యొక్క సహకార ఫలితంగా ఏర్పడుతుంది. అర్థశాస్త్రంలో ఉత్పత్తి అనేది విలువను సృష్టించడం లేదా జోడించడాన్ని తెలియజేస్తుంది. ఇది ఇన్‌పుట్‌లను అవుట్‌పుట్‌గా మారుస్తుంది.

ఉత్పత్తి వివిధ స్థాయిల్లో ఉండవచ్చు. ఉత్పత్తి స్థాయి ఉత్పత్తి వ్యయాన్ని ప్రభావితం చేస్తుంది. ఒక వస్తువు ఉత్పత్తి పెద్ద ఎత్తున జరిగితే, దాని ఉత్పత్తి సగటు వ్యయం తక్కువగా ఉంటుందని తయారీదారులు అందరికీ తెలుసు. ఈ కారణంగానే వ్యవస్థాపకులు తమ సరుకుల ఉత్పత్తి స్థాయిని విస్తృతం చేయడానికి ఆసక్తి చూపడానికి ఇవే కారణం. దీని ఫలితంగా వచ్చే ఆర్థిక వ్యవస్థల నుండి లబ్ధి పొందడానికి ఇవి నిలబడుతాయి. తక్కువ ధరలకే తమ ఉత్పత్తులను మార్కెట్లోకి అందుబాటులో తేవడానికి కూడా అవకాశం ఉంది.

11th_Economics_Telugu_Medium_Chapter-03.indd 54 06-02-2023 16:04:34

3.2

ఉత్పత్తి కారకాల యొక్క లక్షణాలు (Features of the Factors of Production)

ఉత్పత్తి కారకాలు అంటే వస్తువుల ఉత్పత్తి ప్రక్రియలో ఉపయోగించే వనరులు, భూమి, శ్రమ, మూలధనము సంస్థ లేదా వ్యవస్థాపన అదే నాలుగు కారకాలు ఉన్నాయి. ఇక్కడ భూమి సహజ వనరులకు ప్రాతినిధ్యం వహిస్తుంది. (నేల, ఖనిజ నిక్షేపాలు, సముద్రాలు, నదులు, సహజ అడవులు, మత్స్య సంపద మొదలైనవి) శ్రమ మానవ వనరులను సూచిస్తుంది. భూమి మరియు శ్రమ ఈ రెండు కారకాలను కలిపి ఉత్పత్తి యొక్క ప్రాథమిక కారకాలుగా పేర్కొంటారు.

ఈ రెండు కారకాలు వినియోగం కోసం కొన్ని యూనిట్ల వస్తువులను ఉత్పత్తి చేయుటకు ఉపయోగింపబడుచున్నది. ఈ వస్తువుల వినియోగం వల్ల ఈ వస్తువులలో కొన్ని మిగిలిపోయే అవకాశం ఉంది. అందువల్ల పొదుపు అనేది ఉత్పత్తిలో వినియోగించిన మిగులు అగును. ఈ పొదుపు మొత్తాన్ని మూలధనం అని అంటారు. ఇది ఉత్పత్తి ప్రక్రియలో పెట్టుబడిగా పనిచేస్తుంది. అదే విధంగా సంస్థ లేదా వ్యవస్థాపన అనేది ఒక ప్రత్యేక శ్రమరూపం. మూలధనం మరియు వ్యవస్థాపన కారకాలను ఉత్పత్తి యొక్క ద్వితీయ కారకాలు అంటారు.

ఈ నాలుగు అంశాలు ఒకదానిపై మరొకటి ఆధారపడి వుంటాయి. ఇది వస్తువులు మరియు సేవల ఉత్పత్తిపై సమన్వయ ప్రభావాన్ని కలిగి ఉన్నాయి.

3.2.1 భూమి (Land)

సాధారణ అర్థంలో 'భూమి అంటే నేల లేదా భూమి యొక్క ఉపరితలం లేదా భూమి యొక్క ఉపరితలాన్ని సూచిస్తుంది' కానీ అర్థశాస్త్రంలో భూమి అంటే ప్రకృతి ప్రసాదించిన వరాలన్నీ మనుషుల ఆధీనంలో మరియు నియంత్రలో వుంటాయి. ఇవి ఆదాయాన్ని ఇస్తాయి. అన్ని భౌతిక సంపదలకు భూమి అసలు మూలం. ఒక దేశ ఆర్థిక సౌభాగ్యం దాని సహజ వనరుల సంపదపై ఆధారపడి ఉంటుంది. వ్యవసాయ నాణ్యత మరియు పరిమాణం భూమి శీతోష్ణ స్థితి వర్షపాతం వంటి వాటి స్వభావాన్ని



భూమి

బట్టి సంపద నిర్ణయించబడుతుంది. వ్యవసాయ ఉత్పత్తులు వ్యాపారానికి, పరిశ్రమలకు ప్రాతిపదిక విద్యుత్ ఉత్పత్తి కొరకు బొగ్గు గనులు లేదా జలపాతం లభ్యతపై పరిశ్రమ మనుగడ సాగిస్తుంది. అందువల్ల వ్యవసాయం, వాణిజ్యం, పరిశ్రమ వంటి ఆర్థిక జీవనంలోని అన్ని అంశాలు సాధారణంగా సహజ వనరులపై ఆధారపడి ఉంటాయి. వీటిని అర్థ శాస్త్రంలో "భూమి" అని అంటారు.

భూమి యొక్క లక్షణాలు *(Characteristics of Land)*

- భూమి అనేది ఉత్పత్తిలో ప్రాథమిక కారకం.
- భూమి అనేది ఉత్పత్తి యొక్క నిష్క్రియ కారకం.
- భూమి ప్రకృతి ప్రసాదించిన వర ప్రసాదము.
- భూమికి ఉత్పత్తి వ్యయం లేదు.
- భూమి సరఫరా స్థిరంగా ఉంది. ఇది అవ్యాకోచమైనది.
- భూమి శాశ్వతమైనది, భూమి నశింపజాలదు.
- భూమి చలనం లేదు. స్థల మార్పిడి చేయుటకు వీలు లేదు.
- సారవంతమును బట్టి భూమి అనేక రకములుగా వర్గీకరించబడును.
- భూమికి బహుళ ఉపయోగాలు ఉన్నాయి.
- భూమి క్షణ ప్రతిఫల సిద్ధాంతముపై ఆధారపడి వుండును.

3.2.2 శ్రమ (Labour)

శ్రమ ఉత్పత్తిలో క్రియాశీల కారకం. సాధారణ పరి భాషలో శ్రమ అంటే శారీరక శ్రమ లేదా నైపుణ్యం లేని శ్రమ అని అర్థం. కానీ అర్థశాస్త్రంలో శ్రమ అనే పదానికి విస్తృతమైన అర్థం ఉంది.

11th_Economics_Telugu_Medium_Chapter-03.indd 55 06-02-2023 16:04:35



ఉదాహరణకు, వ్యవసాయ కార్మికుడు లేదా వంటవాడు లేదా రిక్షానడుపు వాడు లేదా మేస్త్రీ (తాపి పని చేయువాడు) చేసే పని శారీరకంగా ఉంటుంది. డాక్టర్ లేదా ఉపాధ్యాయుడు లేదా ఇంజనీర్ యొక్క పని మేధోపరమైనది. క్లుప్తంగా చెప్పాలంటే అర్థ శాస్త్రంలో శ్రమ అనేది ఒక కార్మికుడు ఆదాయం సంపాదించడం కొరకు చేసే ఏ విధమైన పనినైనా తెలియజేస్తుంది.

మార్షల్ ప్రకారం, శ్రమ అనునది శ్రామికుడు అందించే సేవలకు ప్రాతినిధ్యం వహిస్తుంది. ఇది శ్రమ శక్తి యజమానికి ఆదాయాన్ని ఇవ్వడానికి సహాయపడుతుంది.

శ్రమ యొక్క లక్షణాలు
(Characteristics of Labour)

- శ్రమ అనేది స్థానభ్రంశం చెందుతుంది.
- శ్రమ అనేది ఉత్పత్తికి ఒక క్రియాత్మక కారకం
- శ్రమ అనేది అనేక రకాలను సూచిస్తుంది. ఇది శారీరక శ్రమ (రైతు) లేదా మేధోపరమైన శ్రమ (ఉపాధ్యాయుడు, న్యాయవాది మొదలైనది).
- శ్రమ నశించి పోతుంది.
- శ్రమ కార్మికుని నుంచి విడదీయరానిది. (శ్రమ శ్రామికుడి నుండి వేరుచేయలేము)
- ఆర్థిక ఫలిఫలాన్ని ఆశించి శారీరకంగా కాని మానసికంగా కాని చేసే కృషిని శ్రమ అందురు.
- శ్రమ స్థలాల మధ్య వృత్తుల మధ్య మెల్లగా కదలడం సాధ్యమే.
- శ్రమ ఒక సాధనం, అలాగే ఒక ముగింపు ఉత్పత్తి వినియోగిత రెండూ కూడా ఉత్పత్తికి కారణం.
- శ్రామిక యూనిట్లు భిన్నమైనవి. శ్రమ సామర్థ్యంలో తేడా ఉంటుంది.
- శ్రమ సరఫరా దాని ప్రతిఫలాన్ని (వేతనం) నిర్ణయిస్తుంది.
- శ్రామికులకు భేరమాడేశక్తి తక్కువగా ఉంటుంది.

3.2.3 మూలధనం (Capital)




బోహ్మ్ బవర్క్

మార్షల్ మూలధనం ప్రకృతి యొక్క ఉచిత బహుమతులు కాకుండా అన్ని రకాల సంపదలను కలిగి ఉన్నది మూలధనం అగును. ఇది ఆదాయాన్ని ఇస్తుంది" బోహ్మ్ బవర్క్ దీనిని "ఉత్పత్తి చేయబడిన ఉత్పత్తి సాధనం" అని నిర్వచించెను. ఇంతకు ముందు చెప్పినట్లుగా మూలధనం అనేది ద్వితీయ ఉత్పత్తి కారకం అగును. ఉత్పత్తి యొక్క ఒక భాగాన్ని పొదుపు చేయబడుతుంది. ఇది తదుపరి ఉత్పత్తి ప్రక్రియలో పెట్టుబడిగా ఉపయోగించబడే పొదుపు మూలధనం అందురు. ఉదాహరణకు మొత్తం మామిడి తినబడదు. దానిలో కొంత భాగం మామిడి విత్తనం ఎక్కువ మామిడి కాయలు ఉత్పత్తి చేయడానికి ఉపయోగిస్తారు.

మూలధనం అనేది ఒక నగదు నిల్వ (స్టాక్ కాన్సెప్ట్). మూలధనం అంతా సంపద అగును. కానీ సంపద అంతా మూలధనం కాదు. ఉదాహరణకు ట్రాక్టర్ అనేది ఒక మూలధన ఆస్తి. దీనిని వ్యవసాయ సాగులో (ఉత్పత్తి) ఉపయోగించవచ్చు. అయితే కొన్ని కారణాల వల్ల దీనిని కొంత కాలం పాటు ఉపయోగించకుండా (ఖాళీగా) ఉంచుతారు. ఆ కాలానికి మూలధనంగా దీన్ని అభివర్ణించలేము. అది కేవలం సంపద మాత్రమే.

11th_Economics_Telugu_Medium_Chapter-03.indd 56 06-02-2023 16:04:36

మూలధనం లక్షణాలు
(Characteristics of Capital)

- మూలధనం అనేది మానవ నిర్మిత కారకం
- మూలధనం అనేది ప్రదేశాలకు వ్యక్తుల మధ్య మధ్యవర్తిగా ఉంటుంది.
- మూలధనం అనేది ఉత్పత్తి యొక్క నిష్క్రియ కారకం
- మూలధన సరఫరా స్థితిస్థాపకమైనది.
- మూలధన డిమాండ్ అనేది ఒక ఉత్పన్నమైన డిమాండు.
- మూలధనం మన్నికైనది.
- మూలధనం ద్వార ఆదాయమును పొందవచ్చును.
- మూలధన విలువ కాలక్రమేణ తగ్గుతుంది.

మూలధనం స్పష్టంగా లేదా అస్పష్టంగా ఉండవచ్చు

ఉదాహరణకు భవనాలు, మొక్కలు మరియు యంత్రాలు, కర్మాగారాలు ఇన్‌పుట్ల జాబితా, గిడ్డంగులు, రోడ్లు, రహదారులు మొదలైనవి. స్పష్టమైన మూలధనం కనిపించని మూలధనానికి ఉదాహరణలు ప్రకటనపై మూలధనం శిక్షణ కార్యక్రమంలో ఖర్చులు మొదలైనవి.

ఆర్థిక మూలధనం: ఒక సంస్థ వస్తువులు మరియు సేవలను ఉత్పత్తి చేయడానికి అవసరమైన సంపదను ఆర్థిక మూలధనం అందురు. దీనిని ద్రవ్యముతో కొలిచెదరు. ఇది డబ్బుతో విలువైనది. ఇది సాధారణంగా రుణాలు మరియు షేర్లు అమ్మకాల ద్వారా ఉత్పత్తి అవుతుంది. దీని ప్రాథమిక ఉద్దేశం లాభం కోసం సంపదను కూడ బెట్టడం.

3.2.4 వ్యవస్థాపన (*Organization*)

ఉత్పత్తి కార్యకలాపాలు నిర్వహించే వ్యక్తిని నిర్వాహకుడు లేదా వ్యవస్థాపకుడు అని అంటారు.



వ్యవస్థాపన



జోసఫ్ షుంపీటర్

ఒక నిర్వాహకునికి అత్యంత ముఖ్యమైన కారకం ఉత్పత్తి. అతను ఒక ప్రత్యేక రకమైన శ్రమకు ప్రాతినిధ్యం వహిస్తాడు. ఒక వ్యవస్థాపకుడు నవకల్పనలు ఉత్పత్తి యొక్క ఇతర కారకాలను సమన్వయం, ప్రణాళికలు మరియు ఒక వ్యాపారాన్ని నడుపుతున్నాడని జోసఫ్ షుంపీటర్ చెప్పారు. అతను వ్యాపారాన్ని నడపడమే కాకుండా వ్యాపారం యొక్క ప్రమాదాన్ని కూడా భరిస్తాడు. అతని ప్రతిఫలం శేషం. ఈ శేషం ధనాత్మకం (లాభం) లేదా ఋణాత్మకం (నష్టం) లేదా లాభ, నష్టములు లేని స్థితిని పొందవచ్చును.

వ్యవస్థాపకుడి యొక్క విధులు (ఆర్గనైజర్)
(Functions of an Organizer (Entrepreneur))

- **దీక్ష:** ఒక నిర్వాహకుడు పరిస్థితిని మరియు వనరుల లభ్యతను పరిగణలోకి తీసుకొని, వ్యాపారం లేదా ఉత్పత్తి యొక్క మొత్తం ప్రక్రియను ప్రణాళిక చేయడం ద్వారా ఒక నిర్వాహకుడు వ్యాపారానికి ఒక సంస్థకీ సంస్థ అగును.
- **నవకల్పన:** ఒక విజయవంతమైన వ్యవస్థాపకుడు ఎల్లప్పుడు ఉత్పత్తి ప్రక్రియలో కొత్త పద్ధతులను ఆవిష్కరణల ద్వారా ప్రవేశపెడుతాడు.
- **సమన్వయం:** ఒక నిర్వాహకుడు ఒక నిర్దిష్ట ఉత్పత్తి కారకాల మిశ్రమమును ఉపయోగించి ఉత్పత్తులును చేయును
- **నియంత్రణ దిశ మరియు పర్యవేక్షణ:** వ్యవస్థాపకుడు తన లక్ష్యాన్ని సాధించుటకు ఆటంకములు రాకుండ నిరోధిస్తాడు. ఒక వ్యవస్థాపకుడు అనేవాడు ఉత్పత్తి ప్రక్రియలో

భూమిని, శ్రమను మరియు మూలధనాన్ని కలిపి లాభాన్ని ఆర్జించే వ్యక్తి.

ఉత్పత్తి కారకములైన భూమి, శ్రమ మూలధనంలను ఉత్పత్తి యందు సమన్వయపరచి లాభమును ఆర్జించువాడే వ్యవస్థాపకుడు అగును.

- **ఉత్పత్తి ప్రక్రియలో ఇమిడి ఉన్న కారకాలు:** వ్యవస్థాపకుడు రిస్కు తీసుకోవడం, అనిశ్చతాలు భరించడము. రిస్క్ తీసుకునే మరియు అనిశ్చిత భరించే అవరోధములు ప్రమాదాలు ఉన్నాయి. వీటికి భీమా చేస్తారు. కానీ అనిశ్చితులు భీమా చేయబడదు. అవి లాభాలను తగ్గిస్తాయి.

3.3 ఉత్పత్తి విధి (ఫలం) (Production Function)

"ఉత్పత్తికి, ఉత్పత్తి కారకాల మధ్య గల సంబంధమును తెలియ చేయడాన్ని ఉత్పత్తి ఫలం" అందురు.

జార్జ్ J. స్టిగ్లర్ ప్రకారం ఉత్పత్తి విధి అనేది ప్రతి నిర్ణీత కాలము యొక్క ఉత్పత్తి సేవల ఇన్‌పుట్‌లు మరియు కాలము యొక్క ప్రతి యూనిట్ ఉత్పత్తి యొక్క అవుట్‌పుట్‌ల మధ్య ఉండే సంబంధం.


జార్జ్ J. స్టిగ్లర్

వ్యక్తీకరించబడింది $Q = f(N, L, K, T)$ ఇక్కడ Q = ఉత్పత్తి పరిమాణం N = భూమి L = శ్రమ K = మూలధనము మరియు T = సాంకేతిక పద్ధతులు మొదలగు వాటికి ఉత్పత్తి దారుని సామర్థ్యాన్ని బట్టి ఈ ఉత్పత్తి ఫలం మారుతుంది.

ఉత్పాదకతలో అవుట్‌పుట్ స్థాయి (Q) అనేది సంస్థకు లభ్యం అయ్యే విభిన్న ఇన్‌పుట్‌ల యొక్క పరిమాణాలపై (N, L, K, T) ఆధారపడి ఉంటుందని తెలియజేస్తుంది.

స్వల్ప కాలిక మరియు దీర్ఘకాలిక ఉత్పత్తి:

సూక్ష్మ అర్థ శాస్త్రములో స్వల్ప కాల మరియు దీర్ఘకాలముల మధ్య తేడాను ఉత్పత్తిని నిర్ణయించే స్థిర ఇన్‌పుట్ కారకములను బట్టి మారును.

ఆ సమయములో కొన్ని ఉత్పత్తి కారకాలు చర కారకములుగా మరికొన్ని స్థిర కారకాలుగా ఉండును. మరో విశేషం ఏమిటంటే సంస్థలు పరిశ్రమలోకి ప్రవేశించవు మరియు ఇప్పటికీ ఉన్న సంస్థలు పరిశ్రమను విడిచి పెట్టకుండ ఉండటం సహజ లక్షణం.

మరోవైపు దీర్ఘకాలంలో కొత్త సంస్థలు పరిశ్రమలోకి ప్రవేశించడం మరియు ఇప్పటికే వున్న సంస్థలు పరిశ్రమ నుండి నిష్క్రమించడం ద్వారా ప్రదర్శించబడిన కాలం.

సాధారణంగా ఉత్పత్తి ఫలం రెండు రకాలుగా వర్గీకరించచ్చు.

- స్వల్ప కాల ఉత్పత్తి విధి: చర అనుపాతాల సూత్రం ద్వారా ఉదాహరణంగా తెలుసుకొనవచ్చును.
- దీర్ఘకాల ఉత్పత్తి విధి తరహాను అనుసరించు ప్రతి ఫల సూత్రము ద్వారా తెలుసుకొనవచ్చును.

3.4 చర అనుపాతాల సిద్ధాంతము (Law of Variable Proportions)

మిగిలిన ఉత్పత్తి కారకాలన్ని స్థిరంగా ఉంది ఎదో ఒక ఉత్పత్తి కారకాన్ని పెంచుతూపోతే మొదట పెరుగుతున్న ప్రతిఫలాలు, తరువాత స్థిర ప్రతిఫలాలు ఆ తరువాత క్షీణ ప్రతిఫలాలు వస్తాయి.

జార్జ్ J. స్టిగ్లర్ ప్రకారం ఒక ఇన్‌పుట్ యొక్క సమాన పెరుగుదల జోడించబడినప్పుడు, ఇతర ఉత్పాదక సేవల యొక్క ఇన్‌పుట్‌లు ఒక నిర్దిష్ట బిందువును దాటి స్థిరంగా ఉంచబడతాయి. దీని ఫలితంగా ఉత్పత్తి యొక్క పెరుగుదల తగ్గుతాయి. అంటే ఉపాంత ఉత్పత్తి తగ్గుతుంది.

ఊహలు:

చర అనుపాతాల నియమం దిగువ ఊహలపై ఆధారపడి వుంటుంది.

11th_Economics_Telugu_Medium_Chapter-03.indd 58 06-02-2023 16:04:37

- ఒక కారకం మాత్రమే చరరాశులు కాగా మిగిలినవి స్థిరంగా ఉంటుంది.
- చర కారకం యొక్క అన్ని యూనిట్‌లు కూడా సజాతీయమైనవి.
- ఉత్పత్తి భౌతిక యూనిట్‌ల్లో లెక్కించబడుతుంది.
- సాంకేతిక స్థాయిలో ఎలాంటి మార్పు లేదు.
- ఉత్పత్తి ధరలో ఎలాంటి మార్పు లేదు.

మొత్తం ఉత్పత్తి (TP)

నిర్ణీత కాలంలో అన్ని ఇన్‌పుట్‌ల యొక్క కలయిక ద్వారా ఉత్పత్తి అయ్యే మొత్తం ఉత్పత్తి మొత్తాన్ని ఇది తెలియజేస్తుంది.

- ఉపాంత ఉత్పత్తుల యొక్క సంక్షిప్తీకరణ అంటే **TP = ΣMP**

ఇక్కడ TP= మొత్తం ఉత్పత్తి MP= ఉపాంత ఉత్పత్తి

సగటు ఉత్పత్తి (AP)

మొత్తం ఉత్పత్తిని మొత్తం ఉత్పత్తి సంఖ్యచే భాగిస్తే సగటు ఉత్పత్తి వస్తుంది..

గణిత పరంగా, $AP = TP/N$

ఇక్కడ,

AP = సగటు ఉత్పత్తి

TP = మొత్తం ఉత్పత్తి

N = మొత్తం యూనిట్‌లు సంఖ్య

ఉపాంత ఉత్పత్తి (MP)

స్టిగ్లర్ ప్రకారము ఉత్పత్తిలో ఉపయోగించు కొన్ని కారకాలు స్థిరంగా ఉన్నప్పుడు ఒక ఉత్పత్తి కారకం పెరిగినపుడు ఒక బిందువు తర్వాత మొత్తం ఉత్పత్తి పరిమాణం తగ్గును. అప్పుడు ఉపాంత ఉత్పత్తి శూన్యం కంటే తగ్గును. అదనముగా ఒక ఉత్పత్తి కారకమును పెంచినపుడు ఉత్పత్తిలో ఏర్పడు మార్పు లేదా పెరుగుదలను ఉపాంత ఉత్పత్తి అందురు.

$$MP = \Delta TP / \Delta N$$

ఇన్‌పుట్ యొక్క యూనిట్‌లో మార్పుకు దీనిని ఇలా వ్యక్తీకరించారు.

ఇక్కడ,

MP = ఉపాంత ఉత్పత్తి

ΔTP = ఒక కారకం యొక్క

ΔN = ఉత్పత్తి కారకముల యూనిట్లలో మార్పు

దీనిని ఈ విధంగా కూడా చెప్పవచ్చును.

$$MP = TP(n) - TP(n-1)$$

దీనిలో,

MP = ఉపాంత ఉత్పత్తి

TP (n) = యూనిట్ల ఉత్పత్తి కారకములతో లభించు మొత్త ఉత్పత్తి.

TP (n-1) = ఒక కారణాంకం యొక్క గత యూనిట్‌ను ఉపయోగించేటపుడు మొత్తం ఉత్పత్తి అంటే $(n-1)^{th}$ ఒక కారకం యొక్క యూనిట్.

తరహాను అనుసరించు నియమం దిగువ పట్టిక మరియు పటం సాయంతో వివరించబడింది.

పట్టిక 3.1 ప్రమాణాలు యొక్క చరకారకం (శ్రమ) ఇతర స్థిరకారకాలతో పాటుగా నియమించబడతాయి. ఈ సందర్భంగా పట్టిక ప్రకారము



రేఖాపటము 3.1

11th_Economics_Telugu_Medium_Chapter-03.indd 59 06-02-2023 16:04:40

పట్టిక 3.1 ఉత్పత్తి దశలు

చరకారకముల యూనిట్లు (L)	మొత్తం ఉత్పత్తి (TP_L)	ఉపాంత ఉత్పత్తి (MP_L)	సగటు ఉత్పత్తి (AP_L)	దశలు
1	2	2	2	I
2	6	4	3	
3	12	6	4	
4	16	4	4	II
5	18	2	3.6	
6	18	0	3	III
7	16	-2	2.28	

ఉత్పత్తి మూడు దశల్లో అవుతాయి. మొదటి దశ మొత్తం ఉత్పత్తి క్రమంగా పెరుగుతుంది. గరిష్ఠ బిందువు వద్ద స్థిరంగా ఉంటుంది. మొత్తం ఉత్పత్తి పెరిగినప్పుడు, ఉపాంత ఉత్పత్తి ఒక బిందువు వరకు పెరుగుతుంది. మరియు తరువాత తగ్గుతుంది. ఉపాంత ఉత్పత్తి సున్నాగా ఉన్న బిందువు వరకు మొత్తం ఉత్పత్తి పెరుగుతుంది. మొత్తం ఉత్పత్తి తగ్గినప్పుడు ఉపాంత ఉత్పత్తి ఋణాత్మకం అవుతుంది.

పటం 3.1 లో X అక్షంపై కార్మికుల సంఖ్యను లెక్కించేటప్పుడు TP_L, AP_L మరియు MP_L లు y అక్షంపై సూచించబడుతాయి. పై పట్టికలో ఇవ్వబడిన విధంగా రేఖా చిత్రం ఉత్పత్తి యొక్క మూడు దశలను వివరిస్తుంది.

దశ I

మొదటి దశలో MP_L మూడవ కార్మికుని వరకు పెరుగుతుంది. మరియు ఇది సగటు ఉత్పత్తి కంటే ఎక్కువగా ఉంటుంది. తద్వారా మొత్తం ఉత్పత్తి పెరుగుతున్న రేటులో పెరుగుతుంది. మొత్తం ఉత్పత్తి పెరుగుదల రేటు A బిందువు వద్ద ఆగిపోతుంది. మరియు అది తగ్గుతున్న రేటు వద్ద పెరగడం ప్రారంభిస్తుంది. ఆ బిందువును "పెరుగుతున్న ప్రతిఫలాల దశ" అంటారు.

దశ II

రెండవ దశలో MP_L శ్రమ యొక్క ఆరో యూనిట్ వరకు తగ్గుతుంది. ఇక్కడ MP_L వక్రం X-అక్షాన్ని ఖండిస్తుంది. నాలుగో యూనిట్ వద్ద శ్రమ $MP_L = AP_L$ దీని తరువాత MP_L వక్రం AP_L కంటే తక్కువగా ఉంటుంది. TP_L తగ్గుతున్న రేటు వద్ద పెరుగుతుంది.

దశ III

ఉత్పత్తి యొక్క మూడవ దశలో శ్రమ యొక్క ఏడవ యూనిట్ ప్రతికూల $MP_L = AP_L$ చేత గుర్తించబడిందని చూపిస్తుంది. ఇది తగ్గుతునే ఉంది. కానీ సానుకూలంగా ఉంది. ఆరవ యూనిట్ తరువాత TP_L చర కారకం శ్రమ యొక్క ఎక్కువ యూనిట్ల ఉపాధిలో క్షీణిస్తుంది.

11th_Economics_Telugu_Medium_Chapter-03.indd 60 06-02-2023 16:04:41

మొత్తం, సగటు మరియు ఉపాంత ఉత్పత్తుల మధ్య సంబంధం.

దశలు	మొత్తం ఉత్పత్తి	ఉపాంత ఉత్పత్తి	సగటు ఉత్పత్తి
దశ-I	ప్రారంభంలో ఇది ఒక రేటు వద్ద పెరుగుతుంది మరియు తరువాత తగ్గుతున్న ఒక రేటు వద్ద పెరుగుతుంది.	ప్రారంభంలో ఇది పెరుగుతుంది తరువాత గరిష్ఠానికి చేరుకుంటుంది మరియు తగ్గడం మొదలవుతుంది.	మొదటి క్షణంలో పెరుగుతుంది తరువాత గరిష్ఠ స్థాయికి చేరుకుంటుంది.
దశ-II	ఇది కనిష్ట స్థాయికి పెరుగుతూ గరిష్ట స్థాయికి చేరుకుంటుంది.	ఇది ఇంకా క్షీణిస్తూనే ఉంది. సున్నాకు సమానం అవుతుంది.	ఇది MP లో సమానం మరియు తరువాత తగ్గడం మొదలవుతుంది.
దశ-III	ఇది తగ్గిపోతుంది.	ఇది ప్రతికూలంగా మారుతుంది.	ఇది తగ్గుతూనే ఉంటుంది కాని సున్నా కంటే ఎక్కువగా ఉంటుంది (ప్రతికూల)

3.5 తరహాను అనుసరించు ప్రతి ఫలాలు (Laws of Returns to Scale)

దీర్ఘ కాలంలో స్థిరమైన కారకం ఏది లేదు. అన్ని కారకాలు మారును.అన్ని ఇన్‌పుట్‌లు ఒకే నిష్పత్తిలో పెరిగినప్పుడు దీర్ఘ కాలంలో అవుట్‌పుట్ మరియు ఇన్‌పుట్‌ల యొక్క నియమాల మధ్యగల సంబంధాన్ని కొలవడానికి రాబడి యొక్క నియమాలు వివరిస్తాయి.

ఊహలు:

తరహాను అనుసరించు నియమాలు దిగువ ఊహల ఆధారంగా ఉంటాయి.

- ఉత్పత్తి కారకాలన్నీ (భూమి, శ్రమ, మూలధనం వంటిది) అస్థిరమైనది. అయితే సంస్థ నిశ్చలంగా ఉంటుంది.
- సాంకేతిక పరిజ్ఞానం నందు ఎలాంటి మార్పులేదు.
- మార్కెట్‌లో సంపూర్ణ పోటీ ఉంటుంది.
- అవుట్‌పుట్‌లు లేదా రాబడిని భౌతిక పరిమాణాలలో లెక్కించబడతాయి.

తరహాను అనుసరించు నియమాలు మూడు దశలు:

(1) పెరిగే ప్రతిఫల దశ :

ఈ సందర్భంలో అన్ని ఇన్‌పుట్‌లను ఒక శాతం పెరిగినట్లయితే అవుట్‌పుట్ ఒక శాతం కంటే ఎక్కువ పెరుగుతుంది.

(2) స్థిర ప్రతిఫల దశ :

ఈ సందర్భంలో అన్ని ఇన్‌పుట్‌లను ఒక శాతం పెరిగినట్లయితే అవుట్‌పుట్ ఒక శాతం సమాన స్థాయిలో పెరుగుతుంది.

(3) తగ్గే ప్రతిఫల దశ :

ఈ సందర్భంలో అన్ని ఇన్‌పుట్‌లను ఒక శాతం పెరిగినట్లయితే అవుట్‌పుట్ ఒక శాతం కంటే తక్కువగా పెరుగుతుంది.

పట్టిక:

తరహాను అనుసరించు నియమాల యొక్క మూడు సూత్రాలను దిగువ పటం సాయంతో వివరించవచ్చు.

పటం 3.2 లో **a** బిందువు నుంచి బిందువు **b** కు ప్రాతినిధ్యం వహిస్తుంది.



రేఖాపటము 3.2

దశలు	ఇన్‌పుట్	అవుట్‌పుట్	తరహాను అనుసరించు ప్రతిఫలం
a to b	100% ↑	200% ↑	పెరుగుదల
b to c	100% ↑	100% ↑	స్థిరాంకం
c to d	100% ↑	33.33% ↑	తరుగుదల

తరహాను అనుసరించు నియమాలు పెంచడం ఎందుకంటే ఈ రెండు బిందువుల మధ్య ఇన్‌పుట్ రెట్టింపు అయింది. కానీ అవుట్‌పుట్ మూడు రెట్లు పెరిగింది.

స్థిర ప్రతిఫల నియమం ***b*** బిందువు నుండి ***c*** బిందువుకు చలనం ద్వారా స్థాయికి తిరిగి రావడం ఎందుకంటే ఈ రెండు పాయింట్ల మధ్య ఇన్‌పుట్‌లు రెట్టింపు కావడం మరియు అవుట్‌పుట్ కూడా రెట్టింపు అయింది.

తగ్గే ప్రతిఫల నియమాలు: స్కేలుకు రాబడి తగ్గడం ***c*** బిందువు నుండి ***d*** బిందువు వరకు కదలిక ద్వారా సూచించబడుతుంది. ఎందుకంటే 4 యూనిట్ల నుండి 8 యూనిట్ల వరకు కారకాలను రెట్టింపు చేయడం వలన ఇన్‌పుట్ల పెరుగుదల కంటే తక్కువ ఉత్పత్తి అవుతుంది. అంటే కేవలం 33.33 % మాత్రమే.

3.6 ఆర్థిక వ్యవస్థ యొక్క స్థాయి ఆదాలు (Economies of Scale)

ఉత్పత్తి ఆదాలు అనేది ఉత్పత్తి కారకాల నిష్పత్తిని తెలియజేస్తుంది. ఈ నిష్పత్తిలో మారువచ్చు. ఉత్పత్తి వ్యయంపై ప్రభావం చూపే ఒక ముఖ్యమైన కారకం ఉత్పత్తి స్థాయి. ప్రతి ఉత్పత్తిదారుడు ఉత్పత్తి ఖర్చులు



తగ్గించుకోవాలని కోరుకుంటారు. అందువల్ల అతడు (అతడు ఆమెతో సహా) ఆదాలు యొక్క ఆర్థిక ప్రయోజనాన్ని ఉపయోగిస్తాడు. ఈ స్థాయి ఆర్థిక వ్యవస్థ అనుకూల ఉత్పత్తి విశ్లేషణ రెండింటిపై ప్రభావం చూపుతుంది.

సంస్థ యొక్క అంతర్గత మరియు బాహ్య కారకాలు దీని ప్రకారం ఆర్థిక వ్యవస్థలను మార్షల్‌చే రెండు రకాలుగా విభజించబడ్డాయి.

1. అంతర్గత ఆదాలు మరియు
2. బాహ్య ఆదాలు

ఆర్థిక వ్యవస్థల యొక్క స్థాయి ఉత్పత్తి ఖర్చును తగ్గిస్తాయి. మరియు ఆర్థిక వ్యవస్థల యొక్క స్థాయి ఉత్పత్తి ఖర్చును పెంచుతాయి.

3.6.1 అంతర్గత ఆదాలు (Internal Economies of Scale)

అంతర్గత ఆదాలు అనునది ఉత్పత్తి వ్యయాలును తగ్గించు సంస్థ లాభపడటాన్ని తెలియచేస్తుంది. ఒక ఉత్పత్తి సంస్థ నూతన సాంకేతిక నైపుణ్యం నూతన మూలధనం పెంచడం వలన నిరూపణ సారార్ధనము పెంపొందించుట వలన ఉత్పత్తి వ్యయం తగ్గుతుంది.

- **సాంకేతిక ఆదాలు:** సంస్థ యొక్క పరిమాణం ఎక్కువగా ఉన్నప్పుడు పెద్ద మొత్తంలో మూలధనాన్ని ఉపయోగించవచ్చు. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిచయం చేసే అవకాశం ఉంది. ఇది సంస్థ యొక్క ఉత్పాదకతను మెరుగుపరుస్తుంది. ఇక్కడ

11th_Economics_Telugu_Medium_Chapter-03.indd 62 06-02-2023 16:04:42

పరిశోదన మరియు అభివృద్ధి వ్యూహాలను సులభంగా అన్వయించవచ్చు.

- **ఆర్థిక ఆదాలు:** పెద్ద సంస్థలు మూలధన విస్తరణ కోసం మార్కెట్లో వాటాలను అమ్మగలవు. చిన్న సంస్థలు సులభంగా మార్కెట్లో వాటాలను అమ్మలేవు.
- **నిర్వహణాత్మక ఆదాలు :** అధిక ఉత్పత్తి శ్రమ విభజనకు దారితీయును. శ్రామికుల సామర్థ్యాన్ని బట్టి వివిధ రంగాలలో నిర్మిస్తారు.
- **శ్రామిక ఆదాలు :** పెద్ద స్థాయి ఉత్పత్తి అంటే శ్రమ యొక్క అధిక మరియు సూక్ష్మ విభజన. ఇది ప్రత్యేకతకు దారితీస్తుంది. ఇది నాణ్యతను పెంపొందిస్తుంది. ఇది సంస్థ యొక్క ఉత్పాదకతను పెంచుతుంది.
- **మార్కెటింగ్ ఆదాలు:** భారీ స్థాయి ఉత్పత్తి సందర్భంలో ఉత్పత్తి దారులు ముడి పదార్థాలను తక్కువ ఖర్చులో పెద్ద మొత్తం కొనుగోలు చేయవచ్చు మరియు ఉత్పత్తిలను సుదూర మార్కెట్లకు తీసుకెళ్లవచ్చు. వీరు అధిక బేరసారాల శక్తిని పొందుతారు.
- **మనుగడ యొక్క ఆర్థిక వ్యవస్థల :** పెద్ద మొత్తంలో ఉత్పత్తి ఉన్నప్పుడు ఉత్పత్తి వైవిధ్యత సాధ్యం అవుతుంది. ఇది ఉత్పత్తిలో ప్రమాధాన్ని తగ్గిస్తుంది. ఒక ఉత్పత్తి యొక్క మార్కెట్ పతనమైన ఇతర సరుకులకు మార్కెట్ దాని లోపమును సరిచేస్తుంది.

3.6.2 బహిర్గత ఆదాలు: (External Economies of Scale)

బాహ్య ఆర్థిక వ్యవస్థల స్థాయి ఉత్పత్తి ప్రక్రియలో పెరుగుదలకు కారణమయ్యే సంస్థ వెలుపల ఏదైనా కారకంలో మార్పులను తెలియజేస్తుంది. ఇది పరిశ్రమ విషయంలో కూడా జరుగుతుంది. నిర్మాణపరమైన వృద్ధి కారణంగా పరిశ్రమలోని అన్ని సంస్థలు అనుభవిస్తున్న ప్రయోజనాలు ఇవే.

ముఖ్యమైన బహిర్గత ఆదాలు స్థాయి దిగువ ఇవ్వబడింది.

1. పెరిగిన రవాణా సౌకర్యాలు
2. బ్యాకింగ్ సదుపాయాలు
3. పట్టణ అభివృద్ధి
4. సమాచార మరియు సంభాషణ అభివృద్ధి

3.7 తరహాననుసరించే నష్టదాయకాలు (Diseconomies of Scale)

తరహాననుసరించే నష్టదాయకాలు, ఒక సంస్థ లేదా పరిశ్రమ లేదా ఒక సంస్థకు నష్టం కలిగించవచ్చు. ఇది ఒక వస్తువు లేదా సేవ యొక్క ఉత్పత్తి వ్యయాన్ని పెంచుతుంది. ఇది మార్కెట్‌కు ఉత్పత్తి యొక్క సరఫరా వేగాన్ని మరింత ఆలస్యం చేస్తుంది.

తరహాననుసరించే నష్టదాయకాలు రెండు రకాలు

అ) అంతర్గత తరహాననుసరించే నష్టదాయకాలు

ఆ) బాహ్యర్గత తరహాననుసరించే నష్టదాయకాలు

3.7.1 అంతర్గత తరహాననుసరించే నష్టదాయకాలు (Internal Diseconomies of Scale)

ఉత్పత్తి స్థాయి తగిన పరిమితికి మించి పెరిగినప్పుడు దాని సామర్థ్యం తగ్గవచ్చు.

3.7.2 బహిర్గత తరహాననుసరంచే నష్టదాయకాలు(External Diseconomies of Scale)

"బహిర్గత తరహాననుసరించే నష్టదాయకాలు" అనే పదం ఒక సంస్థ లేదా పరిశ్రమ వెలుపల ఉన్న కారకం నుండి ఒక పరిశ్రమకి ముప్పు లేదా అంతరాయం సూచిస్తుంది. ఉదాహరణకు, ఒక బస్సు సమ్మెవల్ల కార్మికులు ఒక సంస్థలోనికి తేలికగా మరియు సరిగ్గా ప్రవేశించడాన్ని నిరోధిస్తుంది. అదే విధంగా ఒక సంస్థలో క్రొత్త ఆర్థిక యూనిట్లు ఏర్పాటు చేస్తే అద్దె చాలా పెరుగుతుంది.

3.8 సమోత్పత్తి రేఖలు (Iso-quants)

ఉత్పత్తి విధిలో ఒక సమయంలో ఒకటి కంటే ఎక్కువ చర ఇన్‌పుట్‌లను ఉపయోగించవచ్చు. ఈ

11th_Economics_Telugu_Medium_Chapter-03.indd 63 06-02-2023 16:04:42

క్రింది విధంగా ఐసో క్వాంట్స్ వక్రాలు "ఐసో మరియు క్వాంట్స్" అనే రెండు పదాలు గ్రీకు భాష నుండి ఉద్భవించాయి. అవి వరసగా 'సమాన' మరియు 'పరిమాణం' అని అర్థం. ఇక్కడ కేవలం రెండు అంశాలు మాత్రమే శ్రమ మరియు మూలధనంని ఉపయోగిస్తున్నారు.

ఆర్థశాస్త్రములో ఒకే స్థాయి అవుట్‌పుట్ ఇచ్చే రెండు లేదా అంతకంటే ఎక్కువ ఇన్‌పుట్‌ల యొక్క పరిమాణాలను మార్చడం ద్వారా గీయబడ్డ ఒక వక్రం ఐసోక్వాంట్ ఐసోక్వాంట్‌లు ఉదాసీన వక్రాలవలె ఉంటాయి.

అర్థశాస్త్రంలో ఇన్‌పుట్ల మూలధనం మరియు శ్రమ యొక్క వివిధ కలయికలకు ప్రాతినిధ్యం వక్రాన్ని నిర్వచించవచ్చు. ఐసో క్వాంట్‌ను "సమాన ఉత్పత్తి వక్రము" లేదా ఉదాసీనత వక్రం అని కూడా అంటారు.

3.8.1 సమోత్పత్తి రేఖ యొక్క నిర్వచనం (Definition of Iso-quant)

సమోత్పత్తి రేఖలు అనువి సాధ్యమైనంత ఉత్పత్తి కారకములను ఉపయోగించి పొందు అత్యధిక ఉత్పత్తిని సూచించునని చెప్పెను.

ఐసో క్వాంట్లు ఈ క్రింది ఊహలపై ఆధారపడి ఉంటాయి:

1. ఒక వస్తువును ఉత్పత్తి చేయడానికి కేవలం రెండు కారకాలు మాత్రమే ఉపయోగించబడతాయని భావించబడుతుంది.
2. ఉత్పత్తి కారకాలను చిన్న భాగాలుగా విభజించవచ్చు.
3. ఉత్పత్తి పద్ధతి స్థిరంగా ఉంటుంది
4. రెండు కారకాల మధ్య ప్రతిక్షేపణ సాంకేతికంగా సాధ్యం. అంటే ఉత్పత్తి విధి అనేది స్థిర నిష్పత్తికి బదులుగా చర నిష్పత్తి రకమునకు చెందినది.
5. ఇవ్వబడ్డ క్రింది సాంకేతికము గరిష్ట సామర్థ్యంలో ఉత్పత్తి కారకాలను ఉపయోగించవచ్చు.

ఐసో క్వాంట్ పట్టిక:

శ్రమ, మూలధనం అనే రెండు అంశాలు ఉన్నాయని అనుకుందాం. ఒక ఐసోక్వాంట్ పట్టిక ఈ రెండు ఇన్‌పుట్‌ల యొక్క విభిన్న కలయికలను చూపుతుంది. ఇది ఒకే స్థాయి అవుట్‌పుట్‌ని ఇస్తుంది. ఇది క్రింద ఇవ్వబడింది.

పట్టిక 3.2 ఐసో క్వాంటం

కలయికలు	కార్మిక యూనిట్లు	మూలధన యూనిట్లు	వస్త్ర ఉత్పత్తి (మీటర్లు)
అ	2	30	400
ఆ	4	22	400
ఇ	6	16	400
ఈ	8	12	400
ఉ	10	10	400

3.2 లో చూస్తే కార్మిక యూనిట్లు మరియు మూలధన యూనిట్ల యొక్క ఐదు కలయికలు. ఒకే స్థాయిలో ఉత్పత్తిని ఇస్తాయని పట్టిక 3.2 నుండి చూడవచ్చు అంటే 400 మీటర్ల వస్త్రం.

3.8.2 ఐసో క్వాంట్ వక్రం (Iso-quant Curve)

సమాన ఉత్పత్తి వక్రం రెండు ఉత్పత్తి కారకాల యొక్క విభిన్న కలయికలలో ఒక ఉత్పత్తిని చూపుతుంది.

11th_Economics_Telugu_Medium_Chapter-03.indd 64 06-02-2023 16:04:42



రేఖాపటము 3.3

ఒక ఐసో ఉత్పత్తి వక్రమును ఐసో క్వాంట్ పట్టిక సహాయముతో గీయవచ్చును.

3.8.3 ఐసో క్వాంట్ పటం (Iso-quant Map)



రేఖాపటము 3.4

ఒక ఐసో క్వాంట్ పటంలో విభిన్న ఐసో క్వాంట్ వక్ర రేఖలను కలిగి ఉంటుంది. ఇది ఉత్పత్తి కారకాల యొక్క విభిన్న సమ్మేళనాలను ప్రాతినిధ్యం వహిస్తుంది. ఇది విభిన్న స్థాయిల అవుట్‌పుట్‌ను ఇస్తుంది. సాధారణ పదాల్లో ఐసో క్వాంట్ పటము అనేది ఐసో క్వాంట్లు యొక్క కుటుంబం మరో విధంగా చెప్పాలంటే పటంలో ఒకటి కంటే ఎక్కువ ఐసో క్వాంటం గీయబడినట్లయితే దానిని ఐసోక్వాంట్ పటము అని అందురు.

3.8.4 ఐసో క్వాంట్ రేఖ యొక్క ధర్మాలు (Properties of Iso-quant Curve)



రేఖాపటము 3.5

1. **ఐసో క్వాంట్ వక్రం ఋణాత్మక వాలును కలిగి ఉంటుంది:** ఇది ఎడమ నుండి కుడికి దిగువకు వాలుగా ఉంటుంది. ఇది కారకాలు ప్రత్యామ్నయంగా ఉన్నాయని సూచిస్తుంది. ఒక వేళ ఒక కారకం కంటే ఎక్కువ ఉపయోగించినట్లయితే అదే స్థాయి ఉత్పత్తిని ఉత్పత్తి చేయడం కొరకు మరో కారకం తక్కువగా అవసరం అవుతుంది.

   రేఖా పటములో A అనే కలయికలో K_3 పరిమాణం ఎక్కువ మూలధనమును L_2 తక్కువ శ్రమను ఉపయోగించి ఉత్పత్తి దారుడు ఉత్పత్తి చేయబడుతన్నాడు.

   ఉత్పత్తి దారుడు B, C, D లకు తరళి వెళ్ళే కొద్ది ఎక్కువ శ్రమ తక్కువ మూలధనం వినియోగించబడతాయి.

2. **మూల బిందువుకు కుంభాకారం**

   ఇది సాంకేతిక ప్రత్యామ్నాయ యొక్క ఉపాంత రేటును ($MRTS_{LK}$) ని తగ్గించడాన్ని వివరిస్తుంది. ఉదాహరణకు ఒక యూనిట్ శ్రమకు బదులుగా మూలధనంపై నుంచి క్రిందికి తరలించబడినప్పుడు తగ్గుతూ ఉంటుంది. అలా అయితే దానిని తగ్గిపోయే MRTS అని అంటారు. స్థిర MRTS (సరళ రేఖ) మరియు పెరుగుతున్న MRTS (పుటాకార) కూడా సాధ్యం. ఇది ఐసో క్వాంట్ వక్రం యొక్క స్వభావంపై ఆధారపడి ఉంటుంది.

11th_Economics_Telugu_Medium_Chapter-03.indd 65 06-02-2023 16:04:43

సాంకేతిక ప్రతిక్షేపణ యొక్క ఉపాంత రేటు
(MARGINAL RATE OF TECHNICAL SUBSTITUTION)



రేఖాపటము 3.6

అంటే ఉత్పత్తి కారకాలు ఒకదాని కొకటి ప్రతిక్షేపణగా ఉంటాయి. మూలధనం ప్రతిక్షేపించబడింది. ఐసోక్వాంటం మూలానికి ఒక విలోమముగా ఉన్నప్పుడు శ్రమ యొక్క ప్రమాదాలు తగ్గుతూ ఉంటాయి.



రేఖాపటము 3.7

3. ఐసో క్వాంట్ వక్రాలు ఒకదానినొకటి ఖండించవు:

A అనే బిందువు వద్ద ఐసో క్వాంట్ వక్ర రేఖలైన IQ_1 మరియు IQ_2 లు సాధారణముగా వున్నది. మరియు B బిందువు తక్కువ స్థాయి అవుట్‌పుట్ IQ_1 ని చూపిస్తుంది. అయితే C బిందువు ఎక్కువ ఉత్పత్తి స్థాయి IQ_2, ఒక వేళ C=A, B=A, ఇప్పుడు C=B, కానీ C>B అహేతుకమైనది.

4. అధిక ఐసో క్వాంట్ వక్రం అధిక స్థాయి అవుట్‌పుట్‌కు ప్రాతి నిధ్యం వహిస్తుంది



రేఖాపటము 3.8

అధిక IQ_2 అధిక అవుట్‌పుట్‌లు మరియు తక్కువ IQ_1 తక్కువ అవుట్‌పుట్‌లను చూపించును.

పటములోని బాణపు గుర్తు ఐసో క్వాంట్స్ రేఖ యొక్క ఉత్పత్తి కుడివైపుకు పైకి పెరుగుతొందని సూచిస్తుంది.

5. ఐసో క్వాంట్ వక్రం *X* అక్షం లేదా *Y* అక్షాన్ని తాకదు:

ఐసో క్వాంట్ వక్రం X అక్షం లేదా Y అక్షాన్ని తాకదు. ఎందుకంటే IQ_1 లో మూలధనం మాత్రమే ఉపయోగించబడుతుంది. మరియు IQ_2 లో శ్రమ మాత్రమే ఉపయోగించబడుతుంది.

11th_Economics_Telugu_Medium_Chapter-03.indd 66 06-02-2023 16:04:45



రేఖాపటము 3.9

3.9 సమోత్పాద వ్యయ రేఖ (The Iso-cost Line)

ఐసో వ్యయ రేఖ ఉత్పత్తి దారుని యొక్కప్రవర్తనను విశ్లేషించడంలో ఐసో వ్యయ రేఖ ఒక ముఖ్యమైన భాగం. ఇచ్చిన ఖర్చులలో మరియు ఇచ్చిన ఉత్పత్తి దారుని యొక్క బడ్జెట్ కోసం ఉపయోగించగల రెండు కారకాల యొక్క అన్ని కలయికలను ఐసో వ్యయ రేఖ వివరిస్తుంది. సరళంగా చెప్పాలంటే ఐసో వ్యయ రేఖ విభిన్న ఇన్పుట్లను సూచిస్తుంది. ఇది ఒకే మొత్తంలో ఖర్చును చూపుతుంది. సంస్థ యొక్క కారకాల ధరలు మరియు ఆర్థిక వనరులపై సమాచారాన్ని ఇస్తుంది. దీనిని "ఐసో ధర రేఖ" లేదా "ఐసో ఆదాయ రేఖ" లేదా " ఐసో వ్యయ రేఖ" లేదా " మొత్తం వ్యయ రేఖ" అని పిలుస్తారు.

ఒక ఉత్పత్తి దారునికి మొత్తం ₹120 బడ్జెట్ వుందని మరియు ఒక నిర్ధిష్ట స్థాయి ఉత్పత్తిని ఉత్పత్తి చేయడానికి అతను ఆ మొత్తం శ్రమ (L) మరియు మూలధనం (K) అనే రెండు అంశాలపై ఖర్చు చేయాలి. కారకాల ధరలు K ₹30 మరియు K అనేది ₹10 దిగువ పరికల్పన పట్టికను ఉపయోగించి సమోత్పాద వ్యయ రేఖ గీయవచ్చు.

పట్టికలో చూపినట్లు మూలధనం, శ్రమల కలయికలు యొక్క ఐదు కలయికలు ఉన్నాయి. A అనునది 4 ప్రమాణాలు యొక్క మూలధనం మరియు సున్నా ప్రమాణాలు యొక్క శ్రమను సూచిస్తుంది. మరియు ఈ కలయికకు ₹120 ఖర్చవుతుంది. ఇదే విధంగా ఇతర కలయికలు (B,C,D మరియు E) ఖర్చు కూడా అదే ఖర్చు యొక్క రూపాయలు ₹120 చే పట్టారు.



రేఖాపటము 3.10

ప్రతీకాత్మకంగా,

4K + 0L= ₹.120

3K + 3L= ₹.120

2K + 6L= ₹.120

1K + 9L= ₹.120, మరియు

0K + 12L= ₹.120.

పట్టిక 3.3 సమోత్పాద వ్యయం

సమ్మేళనాలు	మూలధన యూనిట్లు ధర = ₹30	కార్మిక యూనిట్లు ధర = ₹10	మొత్త వ్యయం (₹.)
అ	4	0	120
ఆ	3	3	120
ఇ	2	6	120
ఈ	1	9	120
ఉ	0	12	120

అందువల్ల A, B, C, D మరియు E కలయికలు అన్నీ కూడా ఒకే మొత్తం ఖర్చు అవుతుంది.

పటం 3.10 నుంచి మూలధనం, శ్రమకు అయ్యే ఖర్చులు త్రిభుజం OAE ద్వారా ప్రాతినిధ్యం వహిస్తాయి. AE అనే రేఖను ఐసో వ్యయ రేఖ అంటారు.

3.10 ఉత్పత్తి దారుల సమతాస్థితి (Producer's Equilibrium)

ఉత్పత్తిదారుల సమతాస్థితి అనేది ఉత్పత్తి దారుడు తన అవుట్‌పుట్‌ని గరిష్టం చేసే పరిస్థితిని తెలియజేస్తుంది. దీనిని ఉత్పత్తి కారకాల యొక్క సరయైన కలయిక అని కూడా అంటారు. క్లుప్తంగా చెప్పాలంటే ఉత్పత్తిదారుడు ఇవ్వబడ్డ బడ్జెట్‌తో "తక్కువ ఖర్చు" కలయికతో ఉత్పత్తిని నిర్వహిస్తారని సూచిస్తుంది.

వాంఛనీయ కలయిక కారకాలు సూచిస్తాయి:

- ఇవ్వబడ్డ ఇన్‌పుట్‌లతో గరిష్ఠస్థాయి ఉత్పత్తిని పొందుట లేదా
- తక్కువ ఖర్చుతో నిర్ధిష్ట ఉత్పత్తి పొందడం.

ఉత్పత్తి దారుని సమతాస్థితి పొందు షరతులు:

ఉత్పత్తిదారుని సమతాస్థితిని సాధించడం కొరకు రెండు షరతులు పరిగణించాలి.

- ఐసో క్వాంట్ వక్ర రేఖకు ఐసో వ్యయ రేఖకు స్పర్శరేఖగా (tangent) గా ఉండాలి.
- టాంజెంట్ బిందువు వద్ద క్వాంట్ వక్రం మూలానికి తప్పని సరిగా వక్రంగా ఉండాలి లేదా $MRTS_{Lk}$ తప్పనిసరిగా క్షీణిస్తూ పోతుంది.

శ్రమ మరియు మూలధనం అనే రెండు కారకాల వ్యయం మరియు ధరలు ఇచ్చినప్పుడు ఉత్పత్తిదారులు సమతుల్యాన్ని సాధిస్తారు. (లేదా కారకాల యొక్క కనీస వ్యయ కలయికను సంస్థ సాధిస్తుంది) ఇక్కడ ఐసో వ్యయ రేఖ ఒక ఐసో ఉత్పత్తి రేఖకు టాంజెంట్‌గా ఉంటుంది. ఇది క్రింది రేఖా చిత్రం 3.11 లో వివరించబడింది.



రేఖాపటము 3.11

పై పటంలో సంస్థ యొక్క లాభం లేదా ఉత్పత్తి దారుడు సమతాస్థితి E వద్ద స్థాయిని చేరుతుంది.

సమతాస్థితి వద్ద ఐసో ఖర్చు రేఖ యొక్క వాలు అనేది ఐసో ఉత్పత్తి వక్రరేఖ యొక్క వాలుకు సమానం (లేదా మూలధనం కోసం శ్రమ యొక్క MRTS అనేది రెండు కారకాల యొక్క ధర నిష్పత్తికి సమానం)

అందువల్ల దీనిని దిగువ పేర్కొన్న విధంగా పేర్కొనవచ్చు.

$$MRTS_{L,K} = \frac{P_L}{P_K} = 10/30 = 1/3 = 0.333$$

E బిందువు వద్ద సంస్థ OM యూనిట్‌ల శ్రమను మరియు ON యూనిట్ల మూలధనమును ఉపయోగిస్తుంది. మరో విధంగా చెప్పాలంటే, ఇది తక్కువ ఖర్చు కలయిక లేదా ఐసో క్వాంట్ IQ ద్వారా పేర్కొనబడ్డ అవుట్‌పుట్ స్థాయిని ఉత్పత్తి చేయడం కొరకు రెండు కారకాల యొక్క తక్కువ కలయిక లేదా వాంఛనీయ కలయికను పొందుతుంది.

H, K, R మరియు S వంటి ఇతర బిందువులు అధిక ఐసో ఖర్చు రేఖలపై ఉంటాయి. ఇది పెద్ద వ్యయం అవసరమని సూచిస్తుంది. ఇది సంస్థ యొక్క ఆర్థిక వనరులను మించిపోతుంది.

11th_Economics_Telugu_Medium_Chapter-03.indd 68 06-02-2023 16:04:47

3.11 కాబ్ – డగ్లస్ ఉత్పత్తి ఫలము (Cobb-Douglas Production Function)



W కాబ్ మరియు పాల్ H డగ్లస్

కాబ్ డగ్లస్ ఉత్పత్తి విధి అనేది మూలధనం మరియు శ్రమ ఇన్‌పుట్‌లతో ఎంత అవుట్‌పుట్ ఉపయోగించవచ్చో వివరించడానికి ఒక నిర్ధిష్ట ప్రామాణిక సమీకరణం. ఉత్పాదక పరిశ్రమల అనుభావిక అధ్యయనాల్లో మరియు అంతర పరిశ్రమ పోలికల్లో దీనిని ఉపయోగిస్తారు. మొత్తం ఉత్పత్తిలో శ్రమ మూలధనం యొక్క సాపేక్ష వాటాలు కూడా నిర్ణయించబడతాయి. ప్రపంచంలో ఆధునిక, అభివృద్ధి చెందిన స్థిరమైన దేశాల ఆర్థిక వ్యవస్థలను విశ్లేషించడంలో ఇప్పటికీ దీనిని ఉపయోగిస్తారు.

కాబ్ డగ్లస్ అనే అమెరికాకు చెందిన ఆర్థిక వేత్తల కాబ్ డగ్లస్ ఉత్పత్తి ఫలమును ప్రతిపాదించిరి. అమెరికాలోని ఒక పరిశ్రమలో పరిశోధనలు జరిపి ఈ సిద్ధాంతాన్ని రూపొందించారు.
సరళ సజాతీయ ఉత్పత్తి విధి ఉత్పత్తి కారకాలను ఒక దానితో ఒకటి కొంత మేరకు మాత్రమే భర్తీ చేయవచ్చు.

కాబ్ డగ్లస్ ఉత్పత్తి విధిని ఈ విధంగా వ్యక్తీకరించవచ్చు.

$$Q = AL^{\alpha} K^{\beta}$$

ఇక్కడ Q = ఉత్పత్తి A = ధనాత్మక స్థిరాంకం K = మూలధనం L = శ్రమ α మరియు β లు సానుకూల భిన్నాలు. ఇన్‌పుట్‌లకు శ్రమ మరియు మూలధనం ఉత్పాదకత యొక్క స్థితిస్థాపక గుణకాలు చూపించే ధనాత్మక భిన్నాలు.

$\beta = (1 - \alpha)$ నుండి $\alpha + \beta = 1$ స్థిర ప్రతిఫల స్థాయిలను కారక తీవ్రతను β / α నిష్పత్తి ద్వారా లెక్కించవచ్చు.

$\alpha + \beta$ యొక్క మొత్తం తరహా స్థాయిలను చూపిస్తుంది.

i) $(\alpha + \beta) = 1$, స్థిర ప్రతి ఫల సూత్రం
ii) $(\alpha + \beta) < 1$, క్షీణ ప్రతి ఫల సూత్రం
iii) $(\alpha + \beta) > 1$, పెరుగుతున్న ప్రతి ఫల సూత్రం

- ఉత్పత్తి విధి కారకాలను అనుపాత పెరుగుదలతో ఉత్పత్తి కూడా అదే నిష్పత్తిలో పెరుగుతుందని వివరిస్తుంది.
- కాబ్ డగ్లస్ ఉత్పత్తి విధి స్థిర ప్రతిఫల స్థాయిలను మాత్రమే సూచిస్తుంది.
- కాబ్ డగ్లస్ ఉత్పత్తి విధి రెండు కారకాలను మాత్రమే పరిగణలోకి తీసుకుంది.
- కాబ్ డగ్లస్ ఉత్పత్తి విధి అనేది మూలధనం మరియు శ్రమ ఇన్‌పుట్‌లతో ఎంత అవుట్‌పుట్ చేయవచ్చో వివరించడానికి ఒక నిర్ధిష్ట ప్రామాణిక సమీకరణం. తయారీ పరిశ్రమల నుండి అనుభవించబడిన అధ్యయనాలలోను అంతర పరిశ్రమ పోలికల్లో నుండి ఉపయోగించబడడంలో ఉపయోగిస్తారు. మొత్తం ఉత్పత్తిలో శ్రమ మూలధనం యొక్క సాపేక్ష వాటాలు కూడా నిర్ణయించబడతాయి. ప్రపంచంలో ఆధునిక అభివృద్ధి చెందిన స్థిరమైన దేశాల ఆర్థిక వ్యవస్థలను విశ్లేషించడంలో ఇప్పటికీ దీనిని ఉపయోగిస్తున్నారు.
- శ్రమ మరియు మూలధనం రెండు కారకాలను ఉపయోగించినప్పుడు మాత్రమే ఉత్పత్తి జరుగుతుంది.
- శ్రమ ఉత్పత్తిలో నాలుగింట మూడు వంతులు, మూలధనం ఉత్పత్తిలో నాలుగో వంతు వాటా.
- స్థితి స్థాపకత యొక్క ప్రతిక్షేపణ మధ్య కారకాలు అనేది ఒకటికి సమానము.

11th_Economics_Telugu_Medium_Chapter-03.indd 69 06-02-2023 16:04:48

3.12 సరఫరా సిద్ధాంతము (Law of Supply)

సరఫరా నియమం అనేది అనుబందించబడిన ఉత్పత్తి విశ్లేషణను ఇది వివరిస్తుంది. సరఫరా నియమం సరఫరాకు ధరకు మధ్య గల ధనాత్మక సంబంధంను గూర్చి తెలియజేయును. ఉదాహరణకు వస్త్రం యొక్క ధర పెరిగితే వస్త్రం సరఫరా పెరుగుతుంది. ధర పెరిగినపుడు ఉత్పత్తిని పెంచడం లాభదాయకంగా వుంటుంది. అందువల్ల సరఫరా పెరుగుతుంది.

సరఫరా నియమం ఒక మంచి ధరకూ ఆ సరకు సరఫరాకు మధ్య ప్రత్యక్ష సంబంధాన్ని వివరిస్తుంది.

నిర్వచనం (Definition)

సరఫరా నియమం ఇలా పేర్కొనవచ్చు. "మిగతా పరిస్థితులు స్థిరముగా ఉండునప్పుడు, ఒక వస్తువు ధర పెరిగినప్పుడు ఆ వస్తువు యొక్క సరఫరా పరిమాణం పెరుగును. ఒక వస్తువు ధర తగ్గినప్పుడు దాని సరఫరా పరిమాణం కూడా తగ్గుతుంది.

3.12.1 సరఫరా ఫలము (Supply Function)

ఒక వస్తువు యొక్క సరఫరా, ఒక వస్తువు యొక్క ధర, శ్రమ యొక్క ధర, మూలధన ధర, సాంకేతికత సంస్థల సంఖ్య, సంబంధిత వస్తువుల ధరలు, భవిష్యత్ ధర వంటి అంశాల మీద ఆధారపడి ఉంటుంది.

గణిత పరంగా సరఫరా ఫలం

$$Q_s = f(P_x, P_r, P_f, T, O, E)$$

ఇందులో Q_s = x సరఫరా యొక్క పరిమాణం

P_x = x వస్తువు ధర

P_r = సంబంధిత వస్తువుల ధర

P_f = ఉత్పత్తి కారకాల ధర

T = సాంకేతికత

O = ఉత్పత్తి దారుల లక్ష్యం

E = వస్తువు యొక్క భవిష్యత్తు ధర గురించి ఊహ.

ప్రమేయాలు:

సరఫరా నియమం ఈ క్రింది ఊహలపై ఆధారపడి ఉంటుంది.

- ఉత్పత్తి కారకాల ధరల్లో ఎలాంటి మార్పు లేదు.
- మూలధన వస్తువుల ధరలో ఎలాంటి మార్పు లేదు.
- సహజ వనరులు మరియు వాటి లభ్యతలో మార్పు ఉండదు.
- ప్రత్యామ్నాయాల ధరలు స్థిరంగా ఉంటాయి.
- సాంకేతికంలో ఎలాంటి మార్పు లేదు.
- వాతావరణం మారకుండా ఉంటుంది.
- రాజకీయ పరిస్థితులు మారకుండా ఉంటాయి.
- పన్ను విధానంలో ఎలాంటి మార్పు లేదు.

వివరణ (Explanation)

సరఫరా విధి ఈ విధంగా ఉంటే

$$Q_s = f(P) \text{ లేదా } Q = 20P$$

P అనేది స్వతంత్ర చర కారకం. దాని విలువ మారినప్పుడు Q_s యొక్క కొత్త విలువలను లెక్కించవచ్చు.

సరఫరా పట్టిక (Supply Schedule)

సరఫరా పట్టిక విభిన్న ధరల వద్ద సరఫరా యొక్క విభిన్న పరిమాణాలను చూపిస్తుంది. ఈ సమాచారం దిగువ సరఫరా పట్టికలో ఇవ్వబడింది.

పట్టిక 3.4 ధర మరియు సరఫరా

ధర (P)	సరఫరా (Q_s)	
1	20	
2	40	
3	60	$Q_s = 20P$
4	80	
5	100	

11th_Economics_Telugu_Medium_Chapter-03.indd 70 06-02-2023 16:04:48

3.12.2 సరఫరా వక్రం (రేఖ) (Supply Curve)

సరఫరా వక్రత అనగా సరఫరా పట్టికలో ఇచ్చిన గుణాంకాల ఆధారంగా సరఫరా రేఖను గీస్తారు. ఒక వస్తువు యొక్క ధర పెరిగినచో దాని పరిమాణం సరఫరా సరుకు కూడా పెరుగుతుంది. ఈ విధంగా సరఫరా వక్రం ధనాత్మకముగా ఎడమ వైపు నుండి కుడి వైపునకు పైకి వాలును (చూడండి పటము 3.12).



రేఖాపటము 3.12

పరిమాణము సరఫరా యొక్క వస్తువు X అక్షం మీద వస్తు సరఫరా Y అక్షము మీద ధరను సూచించబడినది. సరఫరా వక్రం SS పై a, b, c, d మరియు c వంటి బిందువులు విభిన్న ధరల వద్ద వివిధ పరిమాణాలకు ప్రాతినిధ్యం వహిస్తాయి.

3.12.3 సరఫరాను నిర్ణయించే కారకాలు (Factors determining supply)

1. వస్తువు యొక్క ధర (Price of the commodity)

వస్తువు ధర పెరిగితే సరఫరా కూడా పెరుగును. ఉత్పత్తి దారులు మరియు విక్రేతలకు మరింత సరఫరా చేయడానికి ధర ప్రోత్సాహకంగా ఉంటుంది.

2. ఇతర వస్తువుల ధర (Price of other commodities)

ఒక వస్తువు సరఫరా దాని ధరపై మాత్రమే కాక ఇతర వస్తువుల ధరపై కూడా ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు పత్తి వంటి వాణిజ్య పంటల ధర పెరిగితే వరి వంటి ఆహార పంటల సాగు తగ్గి దాని సరఫరా తగ్గిపోతుంది.

3. కారకాల ధరలు (Price of factors)

ఉత్పత్తి కారకముల ధరలు పెరిగినప్పుడు దీన ఫలితంగా ఉత్పత్తి ఖర్చు పెరుగుతుంది. మరియు తద్వారా సరఫరా ప్రభావితం అవుతుంది.

4. ధర అంచనాలు (Price expectations)

భవిష్యత్ ధరలపై అంచనా ప్రస్తుత సరఫరాను నిర్ణయిస్తుంది. ఒక వేళ భవిష్యత్తులో ధర పెరుగు ధర ఊహించబడినట్లయితే అమ్మకదారులు (విక్రేతలు) భవిష్యత్ అమ్మకం కొరకు తమ ఉత్పత్తులను నిలుపుకుంటారు. అందువల్ల ప్రస్తుత మార్కెట్‌లో సరఫరా తగ్గిపోతుంది.

5. సాంకేతిక (Technology)

సాంకేతిక పరిజ్ఞానంలో పురోగతిలో ఉత్పత్తి స్థాయి మెరుగుపడుతుంది. సగటు వ్యయం తగ్గుతుంది మరియు దీని ఫలితంగా సరఫరా స్థాయి పెరుగుతుంది.

6. సహజ కారకాలు (Natural factors)

వ్యవసాయంలో ఋతుపవనాలు, వాతావరణం మొదలైన సహజ కారకాలు ఎంతో కీలకమైనవి. ఉత్పత్తి స్థాయిని నిర్ణయించడంలో పాత్ర పోషిస్తుంది.

7. క్రొత్త ముడి పదార్థాల అవిష్కరణ (Discovery of new raw materials)

చౌకైన మరియు అధిక నాణ్యత కలిగిన క్రొత్త ముడి పదార్థాలను కనుగొనడం వల్ల ఉత్పత్తి యొక్క సరఫరా పెరుగుతుంది.

11th_Economics_Telugu_Medium_Chapter-03.indd 71 06-02-2023 16:04:48

8. పన్నులు మరియు రాయితీలు (Taxes and subsidies)

ప్రభుత్వం అందించే విద్యుత్ కోసం ఇన్పుట్లకు మరియు రాయితీలకు ఉత్పత్తి దారులను మరింత ఎక్కువగా ఉత్పత్తి చేయడానికి ప్రోత్సహిస్తుంది. అటువంటి ప్రోత్సహకాలను ఉపసంహరించుకోవడం వల్ల ఉత్పత్తికి ఆటంకం ఏర్పడుతుంది. ప్రత్యక్ష మరియు పరోక్ష పన్నులు మరింత ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని మరియు సుముఖతను తగ్గిస్థాయి.

9. సంస్థ యొక్క లక్ష్యం (Objective of the firm)

అమ్మకాలను గరిష్ఠం చేయడం లేదా మార్కెట్ వాటాను మెరుగు పరచడం అనేది సంస్థ యొక్క లక్ష్యం అయితే వస్తువు యొక్క సరఫరా మార్కెటుల్లో ఎక్కువగా ఉంటుంది.

3.12.4 సరఫరా వ్యాకోచత్వము (Elasticity of Supply)

సరఫరా వ్యాకోచత్వము అనేది అమ్మకదారుల యొక్క ధరలో మార్పుకు సరఫరాలో మార్పుకు మధ్య గల సంబందమును తెలియజేస్తుంది.

గణిత పరంగా వ్యక్తీకరించబడుతుంది.:

సరఫరా స్థాపకత = సరఫరాలో అనుపాత మార్పు / ధరలో అనుపాత మార్పు

$e_{s=}(\Delta Q_s/Q_s) / (\Delta P/P)$; $e_s = \Delta Q_s / \Delta P \times P/Q_s$

Q_s సరఫరాకు ప్రాతినిధ్యం వహించే చోట P ధరకు ప్రాతినిధ్యం వహిస్తుంది Δ ఒక మార్పును తెలియజేస్తుంది.

3.12.5 సరఫరా వ్యాకోచత్వములోని రకాలు (Types of Elasticity of Supply)

సరఫరా యొక్క వ్యాకోచత్వములో ఐదు రకాలు.

1. సాపేక్ష వ్యాకోచత సరఫరా (Relatively elastic supply) (చూడండి పటము 3.13)

ధరలో ఒక శాతం మార్పు వలన వస్తు సరఫరాలో 1 శాతం కంటే ఎక్కువగా ఉంటే దానిని సాపేక్ష వ్యాకోచ సరఫరా అందురు.

2. ఏకత వ్యాకోచ సరఫరా (Unitary elastic supply) (చూడండి పటము 3.13)

ధరలో ఒక శాతం మార్పు వలన సరఫరాలో మార్పు శాతము కూడా 1 శాతంగా ఉంటే దానిని ఏకత వ్యాకోచ సరఫరా అందురు.



రేఖాపటము 3.13

11th_Economics_Telugu_Medium_Chapter-03.indd 72 06-02-2023 16:04:49

3. **సాపేక్ష అవ్యాకోచ సరఫరా (Relatively inelastic supply) (చూడండి పటము 3.13)**

ధరలో ఒక శాతం మార్పు వలన సరఫరాలో మార్పు శాతం ఒకటి కంటే తక్కువగా ఉంటే దానిని సాపేక్ష అవ్యాకోచ అందురు.

4. **పూర్తి అవ్యాకోచ సరఫరా (Perfectly inelastic supply) (చూడండి పటము 3.13)**

ధరలో ఒక శాతం మార్పు వలన సరఫరాలో మార్పు శాతం శూన్యంగా ఉంటుంది. దీనిని పూర్తి అవ్యాకోచ సరఫరా అందురు.

5. **పూర్తి వ్యాకోచ సరఫరా (Perfectly elastic supply) (చూడండి పటము 3.13)**

ధరలో ఒక శాతం మార్పు వలన సరఫరాలో మార్పు శాతం అనంతగా ఉంటే దానిని పూర్తి వ్యాకోచ సరఫరా (Es = ∝) అందురు.

3.12.6 సరఫరా యొక్క వ్యాకోచత్వమును నియంత్రించే కారకాలు (Factors governing elasticity of supply)

1. **వస్తువు యొక్క స్వభావం (Nature of the commodity)**

మన్నికైన వస్తువులను ఎక్కువ కాలం నిల్వ ఉంచుకోవచ్చు. ఉత్పత్తిదారులు అధిక ధర పొందే వరకు వేచి ఉండగలరు. ఒక సారి ఎక్కువ ధర వస్తే అధిక సరఫరా సాధ్యమవుతుంది. మన్నికైన వస్తువుల సరఫరా యొక్క వ్యాకోచత్వం ఎక్కువగా ఉంటుంది. కానీ పాడైపోయే వస్తువులను వెంటనే విక్రయించాలి. అందువల్ల పాడైపోయే వస్తువులకు వ్యాకోచత్వ సరఫరా ఉంటుంది.

2. **ఉత్పత్తి వ్యయం (Cost of production)**

స్థిరమైన లేదా పెరుగుతున్న ప్రతి ఫలాలను కలిగి ఉన్నప్పుడు అదనపు ఉత్పత్తి మరియు అందువలన పెరిగిన సరఫరా సాధ్యమవుతుంది. కాబట్టి సరఫరా యొక్క వ్యాకోచత్వం ఎక్కువగా ఉంటుంది. తగ్గుతున్న రాబడి ఉత్పత్తి పెరుగుదల అధిక ఖర్చు అవుతుంది. కాబట్టి సరఫరా వ్యాకోచత్వం తక్కువగా ఉంటుంది.

3. **సాంకేతిక పరిస్థితి (Technical condition)**

అధిక మూలధన పెట్టుబడిలో భారీ స్థాయి ఉత్పత్తిలో సరఫరా సులభంగా సర్దు బాటు కాదు. కాబట్టి సరఫరా యొక్క వ్యాకోచత్వం తక్కువగా ఉంటుంది. మూలధన పరికరాలు తక్కువగా వుండి మరియు సాంకేతిక పరిజ్ఞానం సరళంగా ఉంటే సరఫరా మరింత వ్యాకోచము చెందే అవకాశమున్నది.

4. **కాల కారకం (Time factor)**

స్వల్ప కాల సంస్థలు సరఫరా సర్దుబాటు చేయబడదు. సరఫరా యొక్క వ్యాకోచత్వం చాలా తక్కువగా ఉంటుంది. స్వల్ప కాలంలో చర కారకములను జోడించవచ్చు. తద్వారా సరఫరాను కొంత మేరకు సర్దుబాటు చేయవచ్చు. కాబట్టి సరఫరా యొక్క వ్యాకోచత్వం ఎక్కువగా ఉంటుంది. దీర్ఘకాలంలో స్థిర కారకాలను కూడా జోడించవచ్చు. అందువల్ల సరఫరా అనేది అత్యంత వ్యాకోచత్వమైనది.

3.13 ముగింపు (Conclusion)

వినియోగదారుల డిమాండ్లను నెరవేర్చే ఉద్దేశంతో ఉత్పత్తి జరుగుతుంది. నేడు వినియోగం వివిధ రకాలుగా విస్తరిస్తుంది. అందువల్ల ఉత్పత్తి తప్పని సరిగా విస్తరించాల్సి ఉంటుంది. పరిమాణంలో మరియు నాణ్యతలో మెరుగుదల ఉత్పత్తి కారకాల ధరను నిర్ణయించడానికి కూడా సహాయ పడాలి. తద్వారా ఉత్పత్తి కారకాలపై ఉత్పత్తి అయ్యే ఆదాయం యొక్క మొత్తాన్ని తగిన విధంగా ఖర్చు చేయాలి.

11th_Economics_Telugu_Medium_Chapter-03.indd 73 06-02-2023 16:04:49

పదకోశం: (Glossary)

- **ఉత్పత్తి** : ఇన్‌పుట్‌ను, అవుట్‌పుట్‌గా మార్చే కార్యాచరణ.
- **ఉత్పత్తి కారకాలు** : భూమి, శ్రమ, మూలధనం మరియు వ్యవస్థాపకత అనే నాలుగు అంశాలు ఉత్పత్తి ప్రక్రియలో కారక సేవలు ఉపయోగించబడతాయి.
- **భూమి** : ప్రకృతి ప్రసాధించిన వర ప్రసాదము.
- **శ్రమ** : ఉత్పత్తి ప్రక్రియలో మానవుని శారీరక లేదా మానసిక ప్రయత్నం.
- **మూలధనం** : మానవ నిర్మిత వస్తు ఉత్పత్తి మూలం.
- **సంస్థ** : ఇది నిర్ణయాలు తీసుకుంటుంది మరియు భరిస్తుంది.
- **ఉత్పత్తి ఫలం** : ఇన్‌పుట్‌లు మరియు అవుట్‌పుట్ మధ్య సాంకేతిక సంబంధం.
- **సరఫరా** : వివిధ ధరల వద్ద ఉత్పత్తి దారులు మార్కెట్‌కు సరఫరా చేయగల ఉత్పత్తి పరిమాణం.
- **సరఫరా వ్యాకోచత్వం** : ఒక వస్తువు ధరలో ఏర్పడు మార్పుకు ఆ వస్తువు సరఫరా చేయబడిన పరిమాణం మధ్య గల సంబంధం.
- **సమోత్పత్తి** : ఒకే స్థాయి అవుట్‌పుట్‌ను ఉత్పత్తి చేసే సామర్థ్యం కలిగి రెండు ఇన్‌పుట్‌ల యొక్క అన్ని కలయికలు.
- **సమోత్పత్తి వ్యయం** : రెండు ఇన్‌పుట్‌ల యొక్క అన్ని కలయికలు ఒకే మొత్తం డబ్బులో ఒక సంస్థ కొనుగోలు చేయగలవని చూపిస్తుంది.
- **స్వల్ప స్థాయి ఉత్పత్తి ఫలం** : ఉత్పత్తి ప్రక్రియలో కనీసం ఒక స్థిర కారకం ఉన్నప్పుడు ఇన్‌పుట్‌లు మరియు అవుట్‌పుట్ మధ్య సంబంధం.
- **దీర్ఘకాలిక ఉత్పత్తి ఫలం** : అన్ని చర కారకాలుగా ఉన్నప్పుడు ఇన్‌పుట్‌లు మరియు అవుట్‌పుట్ మధ్య సంబంధం.
- **ఆర్థిక ఆదాలు** : పెరిగిన ఉత్పత్తి స్థాయి ద్వారా సగటు ఉత్పత్తి వ్యయం తగ్గుతుంది.

11th_Economics_Telugu_Medium_Chapter-03.indd 74 06-02-2023 16:04:49



అంతర్జాల కృత్యము

చర ప్రతిఫలాల సిద్ధాంతం

చర ప్రతిఫలాల కృత్యం అనునది MPL లలో ఏర్పడు మార్పులకు తగినట్లు TPL మరియు APL లలో ఏర్పడు పరిశీలించుటకు ఉపయోగపడును.



మెట్టు:

మెట్టు 1 బ్రౌజర్‌ను ఓపెన్ చేసి ఇవ్వబడిన URL ను టైపు చేయండి. లేదా QR సంకేతాన్ని స్కేన్ చేయండి.

మెట్టు 2 "XI STD ECONOMICS" అనే పుస్తకం జియాజిబ్రా అనే పని పుస్తకం కనబడుతుంది. అందులో "చర ప్రతిఫలాల సిద్ధాంతం" అనే పుస్తకం తెరవండి.

మెట్టు 3 ఈ పని కాగితం కుడి ప్రక్కన (Total Product, Marginal Product) వంటి పటములలో కూడిన పట్టికలు ఇవ్వబడియుండును. ఎడమ ప్రక్కన సంబంధిత గ్రాఫ్‌లు ఇవ్వబడియుండును. దానిలో ఉన్న పటములు, గ్రాఫ్‌లు, బిందువులను పరిశీలించుము.

మెట్టు 4 MPL నందు మార్పులు పరిశీలించి 3 స్థాయిలను వేర్వేరు రంగులతో వేరుపరచి చూపుటకు check box ఉపయోగించి స్థాయి I, స్థాయి II, స్థాయి III లను click చేయుము. తర్వాత TPL మరియు APL ను ఒక్కొక్క స్థాయి నందు పరిశీలించి పుస్తకములో ఉన్న దానితో పరిశీలించుము.



మెట్టు 1



మెట్టు 2



మెట్టు 3



మెట్టు 4

పటములు సూచన కొరకు మాత్రమే*

URL:

https://ggbm.at/ddY3wkjp

(లేదా) QR కోడ్‌ను స్కేన్ చేయండి

11th_Economics_Telugu_Medium_Chapter-03.indd 75 06-02-2023 16:04:51

నమూనా ప్రశ్నలు

■ **భాగం - అ సరియైన సమాధానమును ఎన్నుకొనుము.**

1. ఉత్పత్తి యొక్క ప్రాథమిక కారకాలు

అ. శ్రమ మరియు వ్యవస్థాపకుడు

ఆ. శ్రమ మరియు మూలధనం

ఇ. భూమి మరియు మూలధనం

ఈ. భూమి మరియు శ్రమ

2. ఇతర వస్తువులు మరియు సేవలను ఉత్పత్తి చేయడానికి ఉపయోగించే మానవ నిర్మిత భౌతిక వస్తువులను ఇలా సూచిస్తారు.

అ. భూమి ఆ. శ్రామిక

ఇ. మూలధనం ఈ సంస్థ.

3. సరాసరి ఉత్పత్తిని లెక్కించడం కొరకు సూత్రం AP

అ. TP/N

ఆ. ΔTP/ΔN

ఇ. TP/MP

ఈ. TP/N

4. సమాజంలో మార్పును సృష్టించే ఏజెంట్ కారకం ఏది.

అ. కార్మికుడు

ఆ. భూమి

ఇ. వ్యవస్థాపకుడు

ఈ. మూలధనం

5. వ్యవస్థాపకుడి యొక్క ప్రధాన "అనిశ్చితిని భరించడం" అని ఎవరు చెప్పారు.

అ. జె.బి క్లార్

ఆ. ఘంపీటర్

ఇ. నైట్

ఈ. ఆడమ్ స్మిత్

6. ఇన్‌పుట్‌ల మరియు అవుట్‌పుట్‌ల మధ్య ఉండే క్రియాత్మక సంబంధం దేనిని సూచిస్తుంది.

అ. వినియోగ ఫలం

ఆ. ఉత్పత్తి ఫలం

ఇ. పొదుపు ఫలం

ఈ. పెట్టుబడి ఫలం

7. ఒక సంస్థలో 5 యూనిట్‌ల కారకాలు 24 యూనిట్‌ల ఉత్పత్తిని ఉత్పత్తి చేస్తుంది. కారకం సంఖ్య ఒక మేరకు పెరిగినప్పుడు ఉత్పత్తి 30 యూనిట్‌లకు పెరుగుతుంది. సరాసరి ఉత్పత్తి లెక్కించండి.

అ. 30

ఆ. 6

ఇ. 5

ఈ. 24

8. స్వల్ప కాలిక ఉత్పత్తిని దేని ద్వారా అధ్యయనం చేయబడుతుంది.

అ. తరహాను అనుసరించు ప్రతి ఫలాలు

ఆ. చర అనుపాతాల సూత్రం

ఇ. ఐసో క్వాంటం

ఈ. డిమాండు నియమం (సూత్రం)

9. దీర్ఘకాలిక ఉత్పత్తి ఫలాలు క్రింది వాటిలో దేనిని తెలుసుకొనవచ్చును.

అ. డిమాండు ప్రతి ఫలాలు

ఆ. సరఫరా ప్రతి ఫలాలు

ఇ. తరహాను అనుసరించే ప్రతి ఫలాలు

ఈ. చర అనుపాతాల ప్రతిఫలాలు

11th_Economics_Telugu_Medium_Chapter-03.indd 76 06-02-2023 16:04:52

10. ఐసో క్వాంట్ వక్రాన్ని ఇలా కూడా అంటారు.

అ. అస్థిర సరఫరా వక్రత

ఆ. అస్థిర డిమాండ్ వక్రం

ఇ. సమో ఉపాంత ప్రయోజనము

ఈ. సమాన ఉత్పత్తి వక్ర రేఖ

11. సంస్థలో అంతర్గత ఆదాలు ఏవి

అ. ఆర్థిక

ఆ. సాంకేతిక

ఇ. నిర్వహణ

ఈ. పైన పేర్కొన్నవన్నీ

12. కాబ్ డగ్లస్ ఉత్పత్తి ఫలం

అ. పెరిగే ప్రతిఫల సూత్రం

ఆ. తగ్గే ప్రతిఫల సూత్రం

ఇ. స్థిర ప్రతి ఫల సూత్రం

ఈ. పైన పేర్కొన్నవన్నీ

13. అవుట్‌పుట్ 5% కంటే ఎక్కువగా పెరిగినప్పుడు ఇన్‌పుట్‌లో 5% పెరుగుదల కొరకు ఏ నిష్పత్తి ప్రభావ నియమము మీద ఆధారపడి వుంటుంది.

అ. పెరిగే ప్రతిఫల సూత్రం

ఆ. తగ్గే ప్రతిఫల సూత్రం

ఇ. స్థిర ప్రతిఫల సూత్రం

ఈ. పైన పేర్కొన్నవన్నీ

14. దిగువ పేర్కొన్న వాటిలో ఏది భూమి యొక్క లక్షణం కాదు?

అ. దీని పరిమిత సరఫరా

ఆ. ఇది చలించును

ఇ. విజాతీయ

ఈ. ప్రకృతి యొక్క వర ప్రసాదము

15. అదనపు ఉత్పత్తి కారకాల నుంచి పొందిన ఉత్పత్తిని ఇలా పేర్కొంటారు.

అ. ఉపాంత ఉత్పత్తి

ఆ. మొత్తం ఉత్పత్తి

ఇ. సగటు ఉత్పత్తి

ఈ. వార్షిక ఉత్పత్తి

16. ఆధునిక ఆర్థిక వేత్తలు ఈ సూత్రాన్ని ప్రతిపాదించారు

అ) పెరుగుతున్న ప్రతిఫలాలు

ఆ) తగ్గుతున్న ప్రతిఫలాలు

ఇ) స్థిర ప్రతిఫలాలు

ఈ) చరాను పాత పరిమాణం

17. ఉత్పత్తి దారులు సమతాస్థితికి చేరే బిందువు ఏది?

అ. సాంకేతిక ఉపాంత రేటు ప్రతిక్షేపణ (MRTS) ధర నిష్పత్తి కంటే ఎక్కువగా ఉంటుంది.

ఆ. MRTS ధర నిష్పత్తి కంటే తక్కువగా ఉంటుంది.

ఇ. MRTS మరియు ధరల నిష్పత్తి ఒక దానిలో మరొకటి సమానంగా ఉంటాయి.

ఈ. ఐసో క్వాంట్ మరియు ఐసో ఖర్చు రేఖల వాలులు విభిన్నంగా ఉంటాయి.

18. ఒక వస్తువు ధరకు మరియు ఒక వస్తువు సరఫరాకు మధ్య గల సంబంధం

అ. ప్రతికూల

ఆ. అనుకూల

ఇ. సున్నా

ఈ. పెరుగుదల

19. ఒక వేళ సగటు ఉత్పత్తి తగ్గుతున్నట్లయితే అప్పుడు ఉపాంత ఉత్పత్తి

అ. సగటు ఉత్పత్తి కంటే ఎక్కువగా ఉండాలి

ఆ. సగటు ఉత్పత్తి కంటే తక్కువగా ఉండాలి

ఇ. తప్పని సరిగా పెరగాలి

ఈ. రెండూ a మరియు c

20. ఉత్పత్తి ఫలం వీటి మధ్య గల సంబంధాన్ని సూచిస్తుంది.

అ. ఇన్‌పుట్ ధరలు మరియు అవుట్‌పుట్ ధరలు

ఆ. ఇన్‌పుట్ ధరలు మరియు అవుట్‌పుట్ యొక్క పరిమాణం

ఇ. ఇన్‌పుట్‌ల యొక్క పరిమాణం మరియు అవుట్ పుట్ యొక్క పరిమాణం

ఈ. ఇన్‌పుట్‌లు మరియు ఇన్‌పుట్ ధరల యొక్క పరిమాణం

సమాధానాలు (భాగం - అ)

1	2	3	4	5	6	7	8	9	10
ఈ	ఇ	ఈ	ఇ	ఇ	ఆ	ఇ	ఆ	ఇ	ఆ
11	12	13	14	15	16	17	18	19	20
ఈ	ఇ	అ	ఆ	అ	అ	ఇ	ఆ	ఆ	ఇ

భాగం - ఆ ఈ క్రింది ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యములలో సమాధానములు వ్రాయుము

21. ఉత్పత్తి కారకాలను వర్గీకరించండి.

22. శ్రమను నిర్వచించండి?

23. ఉత్పత్తి ఫలం పేర్కొనండి?

24. ఒక కారకం యొక్క ఉపాంత ఉత్పత్తిని నిర్వచించండి?

25. ఐసో వ్యయ వక్రత అంటే ఏమిటి?

26. ఉత్పత్తిదారుల సమతాస్థితి నిబంధనలు ఏమిటి?

27. పైకి వాలుగా ఉండే సపై వక్రం పైకి వాలడానికి కారణం ఏమిటి?

భాగం - ఇ ఈ క్రింది ప్రశ్నలుకు సమాధానమును ఒక పేరాలో వ్రాయుము?

28. భూమి యొక్క లక్షణాలు ఏమిటి?

29. సరఫరా వ్యాకోచత్వము నిర్ణయించు కారకాలు ఏవి?

30. వ్యవస్థాపకుడి యొక్క విధులు ఏమిటి?

31. సరఫరా యొక్క వ్యాకోచత్వము పేర్కొనండి మరియు వివరించండి?

32. మొత్తం, సగటు మరియు ఉపాంత ఉత్పత్తుల మధ్య సంబంధాన్ని వివరించడండి?

33. ఉత్పత్తిదారుని సమతౌల్య స్థితిని వివరించండి?

34. కాబ్ డగ్లస్ ఉత్పత్తి ఫలం పేర్కొనండి?

11th_Economics_Telugu_Medium_Chapter-03.indd 78 06-02-2023 16:04:52

భాగం – ఈ ఈ క్రింది ప్రశ్నలుకు ఒక పేజీలో సమాధానములు వ్రాయుము?

35. ఒక పటం సహాయంతో చర అనుపాతాల నియమాన్ని పరిశీలించండి?

36. సమోత్పద రేఖ యొక్క లక్షణాలను చిత్రాల సహాయంలో జాబితా చేయండి?

37. తరహాను అనుసరించు ఫలాలు సూత్రమును ఉదాహరణలో వివరించండి?

38. అంతర్గత మరియు బహిర్గత ఆదాలును వివరించండి?

కార్యాచరణ

1. మార్కెట్‌ను సందర్శించి మీ ప్రాంత సరుకు సరఫరా పరిమాణాన్ని ప్రభావితం చేసే కారకాలపై ఒక నివేదికను రాయండి.

2. ఒక కర్మాగారమును సందర్శించి. మీ ప్రాంతంలో ఉత్పత్తిని ఉత్పత్తి చేయడం కొరకు ఉత్పత్తి యొక్క నాలుగు కారకాలను ఏ విధంగా సమర్థవంతంగా ఉపయోగించాలో చూపండి.

సంప్రదింపు గ్రంథాలు

1. Irvin B. Tucker – Microeconomics for Today - 2004 Thomson/South-Western
2. A. Koutsoyiannis – Modern Microeconomics - (2008) Macmillan Press Ltd
3. Hal R. Varian – Microeconomic Analysis - (2010) W.W. Norton & Company
4. Shashi kumar – Micro Economics (2004) - Anmol Publication Pvt Ltd
5. *Ben S.Be*rnake – Principles of Micro Economics (2001) - MC Graw Hill Education
6. M.L.Seth – Micro Economics (2012) - Lakshmi Narain Agarwal Publication
7. M.L. Jhingan – Modern Micro Economics (Fourth Edition) (2012) - Virnda Publication Pvt Ltd
8. Ryan C. Amacher – Principles of Micro Economics (1980) - South-Western Pub. Co

http://careercart.blogspot.in/2012/11/managerial-economics-production.html

అధ్యాయము

4 వ్యయం మరియు రాబడి విశ్లేషణ (Cost and Revenue Analysis)

"భారీ అడ్డంకులను అధికమించి ఆదాయాన్ని పెంచవలెను"

– టైలర్ కోవన్

అభ్యసన లక్ష్యాలు (LEARNING OBJECTIVES)

1. ఏదైనా వస్తువు లేదా సేవలకయ్యే ఉత్పత్తి వ్యయాన్ని, వాటిని ఉపయోగించుకొను మార్గాన్ని, రాబడితో కలిపి సంస్థ లాభాన్ని లెక్కించుట గూర్చి తెలుసుకొనుట.
2. వివిధ రకాల మార్కెట్లలో వస్తువులు మరియు సేవల అమ్మకాల ద్వారా ఏ విధంగా రాబడి వస్తుందని తెలుసుకొనుట.

P2ZIT

4.1 పరిచయం (Introduction)

వ్యయం మరియు రాబడి విశ్లేషణ అనేది వివిధ పరిస్థితులలో ఒక సంస్థలో ఒక యూనిట్ ఉత్పత్తికయ్యే వ్యయం మరియు అమ్మకపు రాబడిని గురించిన విశ్లేషణయగును. ఒక సంస్థ ప్రధాన ధ్యేయం లాభార్జణ మరియు నష్టం రాకుండా చూడుట. అయినప్పటికీ ఒక సంస్థ యొక్క లాభం లేదా నష్టాన్ని ఆ సంస్థ ఖర్చు మరియు రాబడులు నిర్ణయిస్తాయి. లాభం లేదా నష్టం అనేది మొత్తం రాబడికి మొత్తం వ్యయానికి ఉన్న తేడా అగును.

లాభం (లేదా) నష్టం = మొత్తం రాబడి – మొత్తం వ్యయం

ఒక సంస్థ ఉత్పత్తి మరియు సప్లయ్ స్వభావాన్ని నిర్ణయించుటలో వ్యయం మరియు రాబడులు ప్రధానమైనవి. కాబట్టి వ్యయం మరియు రాబడి భావనలను అర్థంచేసుకొనుట అవసరం.

4.2 వ్యయం విశ్లేషణ (Cost Analysis)

వస్తుత్పత్తికయ్యే ఖర్చే ఉత్పత్తి వ్యయం. ఒక వస్తువును ఉత్పత్తి చేయడానికి అయ్యే అన్ని ఖర్చులను కలిపి ఉత్పత్తి వ్యయం అంటాం. ఉత్పత్తి వ్యయాన్ని అధ్యయనం చేయునప్పుడు దానితో సంబంధం కలిగిన అనేక కారకాలను తెలుసుకోవాలి. అవి ఉత్పత్తి పరిమాణం, ఉత్పత్తి స్థాయి, ఉత్పత్తి కారకాల ధరలు మరియు ఇతర ఆర్థిక చరరాశులు.

వ్యయం మరియు ఉత్పత్తికి మధ్యగల సంబంధాన్ని వ్యయ ఫలం అంటాం.

11th_Economics_Telugu_Medium_Chapter-04.indd 80 06-02-2023 16:04:41

వ్యయ ఫలంను క్రింది విధంగా వ్రాయవచ్చును.

$$C = f(Q)$$

ఇక్కడ C = వ్యయం మరియు Q = ఉత్పత్తి పరిమాణం వ్యయ ఫలాలు అనేవి ఉత్పన్నమైన ఫలాలు. ఎందుకనగా అవి ఉత్పత్తి ఫలం నుండి ఉత్పాదించబడ్డాయి. మనం ప్రాథమిక వ్యయం అంశాలు మరియు వాటి స్వభావాన్ని గూర్చి క్రింద చర్చిస్తాం.

4.3 వ్యయం భావనలు (Cost Concepts)

4.3.1 ద్రవ్య వ్యయం (Money Cost)

ఉత్పత్తి వ్యయాన్ని ద్రవ్యంలో సూచించుటను ద్రవ్య వ్యయం అంటాం. ఒక సంస్థ ఒక వస్తువును ఉత్పత్తి చేయుటకు నగదురూపంలో చేసే అన్ని ఖర్చులను ద్రవ్య వ్యయం అంటాం. ముడి సరుకులు, శ్రామిక కూలీలు మరియు వేతనాలకయ్యే వ్యయాలు, భవనాలకున్న అద్దె, మూలధనానికి చెల్లించే వడ్డీ, ఇంధనం మరియు విద్యుచ్ఛక్తికి అయ్యే వ్యయం, రవాణా మరియు ఇతర ఉత్పాదక చెల్లింపులు మొదలైనవి ద్రవ్య వ్యయాలు. ద్రవ్య వ్యయాన్ని సందర్భానికి అనుగుణంగా ప్రధాన వ్యయం, ప్రత్యక్ష వ్యయం, నామమాత్రపు వ్యయం, ఖాతా వ్యయం, ప్రకటిత వ్యయం మొదలగు పేర్లతో పిలుస్తారు.

4.3.2 వాస్తవిక వ్యయం (Real Cost)

అన్ని కారకాల యజమానులు చేసిన కృషి మరియు త్యాగాల కొరకు వారికిచ్చే పరిహార చెల్లింపే వాస్తవిక వ్యయం. భూమిని ఉపయోగించునప్పుడు భూస్వామి ఎదుర్కొను అనేక యత్నాలు మరియు త్యాగాలు (భూస్వామి భూమినిచ్చినప్పుడు తాను కోల్పోయిన పంటే అతని త్యాగం) పెట్టుబడి దారులు తాము పొదుపుచేసిన దానిని పెట్టుబడిపెట్టుట వలన వినియోగాన్ని కోల్పోవటం, శ్రామికులు పనిచేసే క్రమంలో కోల్పోయిన విశ్రాంతి మొదలైనవి వాస్తవిక వ్యయాలు. ఆడంస్మిత్ ప్రకారం శ్రామికుల బాధలు మరియు త్యాగాలే నిజమైన వాస్తవిక వ్యయం.

4.3.3 ప్రకటిత వ్యయం (చెల్లించిన వ్యయం) (Explicit Cost *(Paid out cost)*)



ఆడమ్ స్మిత్

ఉత్పత్తి కారకాల కొనుగోలుకు ఇతరులకు చెల్లించే ద్రవ్య వ్యయాలను ప్రకటిత వ్యయాలంటాం. ఒక సంస్థ తమ ఉత్పత్తికి కావలసిన కారకాలను కొనుగోలు చేసి లేదా అద్దెకు తీసుకొని ఉత్పత్తి చేయుటకు అయ్యే మొత్తం ద్రవ్య వ్యయమే ప్రకటిత వ్యయం. i) శ్రామికుల కూలీ, ii) ముడి సరుకుల చెల్లింపులు, iii) భవనాలకున్న అద్దె, iv) మూలధనానికి చెల్లించే వడ్డీ, v) రవాణా మరియు ప్రకటనల వ్యయాలు, vi) ఇతర వ్యయాలైన లైసెన్సు వ్యయం, తరుగుదల వ్యయం మరియు భీమా ప్రీమియం మొదలైనవన్నీ ప్రకటిత వ్యయాలే. ప్రకటిత వ్యయాన్ని ఖాతా వ్యయం లేదా బహిర్గత వ్యయం లేదా ద్రవ్య వ్యయం అని కూడా అంటాం.

4.3.4 అప్రకటిత వ్యయం (Implicit Cost)

సంస్థ తన సొంత ఉత్పత్తి వనరులను ఉపయోగిస్తే వాటికి చెల్లించే వేతనాలు అప్రకటిత వ్యయం అంటాం. సూక్ష్మంగా ఒక సంస్థకు సొంతమైన వనరులు మరియు స్వయం ఉపాధి వంటి వ్యయాలే అప్రకటిత వ్యయం. ఒక ఉత్పత్తిదారుడు తన సొంత భూమి, భవనం, యంత్రాలు, వాహనం మరియు ఇతర ఉత్పత్తి కారకాలను ఉత్పత్తి ప్రక్రియలో ఉపయోగిస్తే వాటి విలువను సాధారణంగా నమోదు చేయబడవు. ఈ వ్యయాలకు నగదు చెల్లింపు జరుగదు. అయితే ఒక సంస్థ లాభం, నష్టాన్ని లెక్కించేటప్పుడు ఉత్పత్తిదారుడు తన సొంత సేవల విలువను పరిగణించాలి. అప్రకటిత వ్యయాన్ని కాగిత వ్యయం లేదా దాగిన వ్యయం (Imputed Cost) అని కూడా అంటారు.

4.3.5 ఆర్థిక వ్యయం (Economic Cost)

ఒక సంస్థ ఉత్పత్తి ప్రక్రియలో క్రమమైన సప్లయ్ కొరకు సొంత వాహనాలు మరియు కొనుగోలు చేసిన లేదా అద్దెకు అమర్చిన ఉత్పత్తి కారకాలకు అయ్యే వ్యయమే ఆర్థిక వ్యయం ప్రకటిత మరియు అప్రకటిత వ్యయాల మొత్తం ఆర్థిక వ్యయం

11th_Economics_Telugu_Medium_Chapter-04.indd 81 06-02-2023 16:04:42

అవుతుంది. సాధారణ లాభం మరియు ఆర్థిక లాభాన్ని ఆర్థిక వ్యయంతో లెక్కించవచ్చు.

ఆర్థిక వ్యయం = ప్రకటిత వ్యయం + అప్రకటిత వ్యయం

4.3.6 సాంఘిక వ్యయం (Social Cost)

ఒక వస్తుత్పత్తి కారణంగా సమాజం భరించే వ్యయాన్ని సాంఘిక వ్యయం అంటాం. ఆల్ఫ్రెడ్ మార్షల్ నిర్వచనం ప్రకారం "ఒక వస్తువును ఉత్పత్తి చేయడం వలన సమాజంలోని వివిధ సభ్యులు చేసిన ప్రయత్నాలు మరియు త్యాగాలను సూచించేదే సాంఘిక వ్యయం". దీనిని ఉత్పాదక సంస్థ భరించదు. కానీ సమాజంలోని ఇతర సభ్యులు భరిస్తారు. ఉదాహరణకు భారీ వ్యాపార సంస్థలు కలిగించు వాయు కాలుష్యం, నీటి కాలుష్యం మరియు ఇతర నష్టాల వల్ల సమాజంలోని ఒక ప్రాంత ప్రజలు నష్టపోతారు. ఇది సమాజంలో ఒక వ్యయాన్ని కలిగిస్తుంది. ఈ వ్యయాలే సాంఘిక వ్యయాలు. సాంఘిక వ్యయాన్ని బహిర్గత వ్యయం అని కూడా అంటాం.

4.3.7 అవకాశ వ్యయం (Opportunity Cost)

అవకాశ వ్యయం అనేది తదుపరి ఉత్తమ ప్రత్యామ్నాయ ప్రయోజనాన్ని సూచిస్తుంది. ఒక వస్తువు అత్యుత్తమ ప్రయోజనాన్ని ఎన్నుకోవడం చేత దాని తదుపరి ఉత్తమ ప్రయోజనాన్ని వదులుకోవలసి ఉంటుంది. ఉదాహరణకు ఒక రైతు తన భూమిలో వరి లేదా చెఱకును పండించవచ్చు. ఆ రైతు వరిని పండిస్తే వరి యొక్క అవకాశ వ్యయం అనేది పండించని చెఱకు పంట విలువకు సమానం. అవకాశ వ్యయాన్ని ప్రత్యామ్నాయ వ్యయం లేదా బదిలీ (మార్పిడి) వ్యయం అని కూడా అంటాం.

4.3.8 సంకు వ్యయం (Sunk Cost)

భవిష్యత్తులో తిరిగి పొందలేని గతంలో చేసిన వ్యయాన్ని సంకు వ్యయం అంటాం. భవిష్యత్తులో వ్యాపారాన్ని నిర్ణయించుటకు ఇది చారిత్రకమే కానీ అసంబంధమైనది. మార్చుటకు వీలుకాని, తిరిగి పొందలేని మరియు ఒకసారి పెట్టిన పెట్టుబడి మునిగిపోయినదిగా పరిగణిస్తే వాటిని సంకు వ్యయం అంటాం. ఉదాహరణకు ఒక సంస్థ ఒక ప్రత్యేకమైన ప్లాంట్ కొరకు ప్రత్యేకంగా రూపొందించిన యంత్రాన్ని కొంటే ఆ ఖర్చుని సంకు వ్యయం అంటాం. ఎందుకనగా దీనికి ప్రత్యామ్నాయ ప్రయోజనం ఉండదు. మరియు దీని అవకాశ వ్యయం శూన్యం. సంకు వ్యయాన్ని గత వ్యయం అని కూడా అంటాం.

4.3.9 ఫ్లోటింగ్ వ్యయం (తేలెడి వ్యయం) (Floating Cost)

వ్యాపారకార్యకలాపాలతో ప్రత్యక్షంగా సంబంధం కలిగిన వ్యయాలన్నింటినీ ఫ్లోటింగ్ వ్యయం అంటాం. ఇది ఆస్తిని సృష్టించదు. ముడిసరుకుల కొనుగోలు వ్యయాన్ని ఫ్లోటింగ్ వ్యయంగా పరిగణించబడదు. ఎందుకనగా ఇది ప్రస్తుత ఆస్తిలో ఒక భాగం. కార్మికుల వేతనాలు, రవాణా వ్యయం, ఇంధన మరియు నిర్వహణ వ్యయాలన్నీ ఫ్లోటింగ్ వ్యయాలే. ఒక సంస్థ రోజువారీ వ్యాపారాన్ని నిర్వహించుటకు ఫ్లోటింగ్ వ్యయం అవసరం.

4.3.10 ప్రధాన వ్యయం (Prime Cost)

ఉత్పత్తిలోని మార్పులకి తగినట్లు మారే చర వ్యయంతో నిర్వహణ వ్యయాన్ని కలిపి ప్రధాన వ్యయం అంటాం. ఈ వ్యయాన్ని ప్రత్యక్ష వ్యయం అని కూడా అంటాం.

ప్రధాన వ్యయం = చర వ్యయాలు + నిర్వహణ వ్యయాలు

4.3.11 స్థిర వ్యయం (Fixed Cost)

స్థిర వ్యయాలు ఉత్పత్తిలోని మార్పునకు అనుగుణంగా మారదు. ఇంకో విధంగా స్థిరకారకాలకు చెల్లించే వ్యయం మారకుండా స్థిరంగా ఉంటుంది. ఉత్పత్తి పెరిగినా తగ్గినా లేదా శూన్యమైనా కూడా ఈ వ్యయాలు మారకుండా స్థిరంగా ఉంటుంది. ఉదాహరణకు సంస్థకున్న అద్దె, కాపలాదారు వేతనం, శాశ్వత కార్మికుల వేతనం, కనీస యంత్రాలకయ్యే వ్యయం మరియు భీమా ప్రీమియం, విద్యుత్ డిపాజిట్ మొదలైనవి స్థిర వ్యయాలు. స్థిర వ్యయాలను అనుబంధ వ్యయాలు లేదా వ్యవస్థాపకరమైన వ్యయాలు అని కూడా అంటాం.

11th_Economics_Telugu_Medium_Chapter-04.indd 82 06-02-2023 16:04:42



4.3.12 చర వ్యయం (Variable Cost)

ఉత్పత్తి స్థాయికి అనుగుణంగా ఈ వ్యయాలు మారుతాయి. ఉదాహరణకు తాత్కాలిక కార్మికుల వేతనం, ముడి సరుకుల వ్యయం, ఇందనం మరియు విద్యుచ్ఛక్తి వ్యయాలు. చర వ్యయాలను ప్రధాన వ్యయం, ప్రత్యేక వ్యయం మరియు ప్రత్యక్ష వ్యయం అని కూడా అంటాం.

4.4 స్వల్ప కాలిక వ్యయ రేఖలు (Short run Cost Curves)

4.4.1 మొత్తం స్థిర వ్యయం (Total Fixed Cost (TFC))

పట్టిక 4.1 మొత్తం స్థిర వ్యయం

ఉత్పత్తి యూనిట్లులో	మొత్తం స్థిర వ్యయం (₹ లలో)
0	1000
1	1000
2	1000
3	1000
4	1000
5	1000

స్థిర ఉత్పత్తి కారకాల కొరకు చేసే అన్ని వ్యయాల మొత్తాన్ని మొత్తం స్థిర వ్యయం అంటాం. ఊహాత్మక మొత్తం స్థిర వ్యయం పట్టిక 4.1 మరియు పటం 4.1 లో చూపబడింది.



పటం 4.1

$TC = Q^3 - 18Q^2 + 91Q + 12$ అయితే మొత్తం స్థిర వ్యయం 12 అవుతుంది. అనగా 12 శూన్యమైతే మొత్తం వ్యయం 12 అవుతుంది. కావున ఇది స్థిర వ్యయం.

రేఖాచిత్రం నుండి

1. ఉత్పత్తిలోని మార్పులకు తగినట్లు మొత్తం స్థిర వ్యయం (TFC) మారదు.
2. ఉత్పత్తి శూన్యమైనప్పుడు కూడా మొత్తం స్థిర వ్యయం (TFC) 1000 గా ఉంది.
3. TFC రేఖాచిత్రంలో X-అక్షానికి సమాంతరంగా గల ఒక క్షితిజరేఖ.

4.4.2 మొత్తం చర వ్యయం (Total Variable Cost (TVC))

చర ఉత్పత్తి కారకాల కొరకు చేసే అన్ని వ్యయాలు మొత్తాన్ని మొత్తం చర వ్యయం అంటాం. ఊహాత్మక మొత్తం చర వ్యయాన్ని (TVC) పట్టిక 4.2 మరియు పటం 4.2 లో చూపబడింది.

పట్టిక 4.2 మొత్తం చర వ్యయం

ఉత్పత్తి యూనిట్లులో	మొత్తం చర వ్యయం TVC (₹ లలో)
0	0
1	200
2	300
3	400
4	600
5	900

11th_Economics_Telugu_Medium_Chapter-04.indd 83 06-02-2023 16:04:44



పటం 4.2

పట్టిక మరియు రేఖాచిత్రం నుండి ఉత్పత్తి శూన్యమైనప్పుడు మొత్తం చర వ్యయం (TVC) కూడా శూన్యం. ఉత్పత్తి పెరుగుతుంటే TVC కూడా పెరుగుతుంది. కావున TVC రేఖ ఎడమ నుండి కుడికి పైకి వాలుతుంది. ఉదాహరణకు $TC = Q^3 - 18Q^2 + 91Q + 12$ అయితే చర వ్యయం $TVC = Q^3 - 18Q^2 + 91Q$

4.4.3 మొత్తం వ్యయం రేఖలు (Total Cost Curves)

ఒక ఉత్పత్తిలో చేసిన అన్ని చెల్లింపుల మొత్తాని మొత్తం వ్యయం అనబడుతుంది. దీనినే మొత్తం ఉత్పత్తి వ్యయం అని కూడా అంటాం. మొత్తం వ్యయం అనేది మొత్తం స్థిర వ్యయం (TFC) మరియు మొత్తం చర వ్యయం (TFC) ల కూడిక మొత్తం. దీనిని కింది విధంగా రాయవచ్చు.

$TC = TFC + TVC$

ఉదాహరణకు మొత్తం స్థిర వ్యయం ₹ 1000 మరియు

మొత్తం చర వ్యయం ₹ 200 అయితే మొత్తం వ్యయం ₹ 1200 అవుతుంది

(₹ 1000 + ₹ 200)

If TFC = 12 అయితే

$TVC = Q^3 - 18Q^2 + 91Q$

$TC = 12 + Q^3 - 18Q^2 + 91Q$ అవుతుంది

పట్టిక 4.3 మొత్తం వ్యయం రేఖలు

ఉత్పత్తి యూనిట్లలో	మొత్తం స్థిర వ్యయం (TFC) (₹ లలో)	మొత్తం చర వ్యయం (TVC) (₹ లలో)	మొత్తం వ్యయం (TC) TFC+TVC (₹ లలో)
0	1000	0	1000
1	1000	200	1200
2	1000	300	1300
3	1000	400	1400
4	1000	600	1600
5	1000	900	1900



పటం 4.3

పట్టిక మరియు పటముల నుండి

అ) TFC మరియు TVC రేఖలను నిలువుగా కూడుట ద్వారా మొత్తం వ్యయం (TC) లభించును.

ఆ) మొత్తం స్థిర వ్యయం రేఖ (TFC) అక్షానికి సమాంతరంగానున్న ఒక క్షితిజ సరళరేఖ అవుతుంది.

ఇ) మొత్తం చర వ్యయం రేఖ (TVC) వాలు ఆది బిందువు నుండి ప్రారంభమై పైకిపోతుంది.

ఈ) TFC మరియు TVC లను కూడినప్పుడు మొత్తం వ్యయం రేఖ (TC) మొత్తం స్థిర వ్యయం రేఖ (TFC) నుండి పైకిపోతుంది.

ఉ) TC రేఖ TFC రేఖకు పైన అమరి ఉంటుంది.

11th_Economics_Telugu_Medium_Chapter-04.indd 84 06-02-2023 16:04:45

ఈ) TC మరియు TVC రేఖల ఆకారాలు ఒక్కటే కానీ వాటి ప్రారంభ బిందువులు వేర్వేరుగా ఉంటాయి.

4.4.4 సగటు స్థిర వ్యయం (Average Fixed Cost (AFC))

ఒక యూనిట్ ఉత్పత్తికయ్యే స్థిర వ్యయాన్ని సగటు స్థిర వ్యయం అంటాం. మొత్తం స్థిర వ్యయాన్ని ఉత్పత్తి పరిమాణంతో భాగిస్తే సగటు స్థిర వ్యయం వస్తుంది. దీనిని కింది విధంగా రాయవచ్చు.

AFC = TFC / Q

ఇక్కడ AFC సగటు స్థిర వ్యయం TFC మొత్తం స్థిర వ్యయం

Q ఉత్పత్తి పరిమాణం

ఉదాహరణకు TFC = 1000 ఉత్పత్తి పరిమాణం Q= 10 అయితే

AFC = ₹ 100

AFC = TFC/ Q = 1000/10 = 100

AFC ని పట్టిక 4.4. మరియు పటం 4.4 లో పరిశీలించవచ్చు

పట్టిక 4.4 సగటు స్థిర వ్యయం

Q (యూనిట్లలో)	TFC (₹ లలో)	AFC = TFC/Q (₹ లలో)
0	1000	1000/0 = ∞
1	1000	1000/1 = 1000
2	1000	1000/2 = 500
3	1000	1000/3 = 333
4	1000	1000/4 = 250
5	1000	1000/5 = 200



పటం 4.4

పట్టిక మరియు పటముల నుండి

అ. స్థిర వ్యయం స్థిరంగా ఉన్నప్పుడు ఉత్పత్తి పెరిగితే సగటు స్థిర వ్యయం తగ్గుతుంది.

ఆ. AFC రేఖ X మరియు Y అక్షాలను తాకకుండా కింది వైపు క్షీణిస్తూ వాలుతుంది. ఇది రెండు అక్షాలకు అనంత స్పర్శరేఖగా ఉంటుంది.

ఇ. AFC రేఖ దీర్ఘచతురస్ర అతిపరావలయం ఆకారంలో ఉంటుంది.

4.4.5 సగటు చర వ్యయం (Average Variable Cost (AVC))

ఒక యూనిట్ ఉత్పత్తికయ్యే చర వ్యయాన్ని సగటు చర వ్యయం అంటాం. మొత్తం చర వ్యయాన్ని

పట్టిక 4.5 సగటు చర వ్యయం, పటం 4.5

Q (యూనిట్లలో)	TVC (₹ లలో)	AVC TVC/Q (₹ లలో)
0	0	0/0 = 0
1	200	200/1 = 200
2	300	300/2 = 150
3	400	400/3 = 133
4	600	600/4 = 150
5	900	900/5 = 180



పటం 4.5

ఉత్పత్తి పరిమాణంతో (Q) భాగిస్తే సగటు చర వ్యయం వస్తుంది.

11th_Economics_Telugu_Medium_Chapter-04.indd 85 06-02-2023 16:04:46

$AVC = TVC / Q$

ఇక్కడ AVC = సగటు చర వ్యయం, TVC = మొత్తం చర వ్యయం Q ఉత్పత్తి పరిమాణం

ఉదాహరణకు TVC = 300 మరియు Q 2 అయితే AVC = 150(AVC = 300/2 = 150) AVCని పట్టిక 4.5 మరియు పటం 4.5 లో పరిశీలించవచ్చు.

$TVC = Q^3 - 18Q^2 + 91Q$ అయితే

$AVC = Q^2 - 18Q + 91$

పట్టిక మరియు పటం నుండి

అ) AVC ప్రారంభంలో తగ్గి తరువాత ఉత్పత్తి పెరిగినపుడు AVC పెరుగుతుంది.

ఆ) ప్రతిఫలాలు సూత్రం కారణంగా AVC ఒక నిర్దేశిత బిందువు వరకు క్షీణించి తరువాత పైకి పోవును.

ఇ) AVC రేఖ U- ఆకారంలో ఉంటుంది.

4.4.6 సగటు మొత్తం వ్యయం (ATC) లేదా సగటు వ్యయం (AC) (Average Total Cost (ATC) or Average Cost (AC))

ఒక యూనిట్ ఉత్పత్తికయ్యే వ్యయమే సగటు వ్యయం. దీనిని రెండు మార్గాలలో లెక్కించవచ్చు.

1. మొత్తం వ్యయాన్ని (TC) ఉత్పత్తి పరిమాణంతో (Q) భాగిస్తే సగటు వ్యయం వస్తుంది. $ATC = TC / Q$



పటం 4.6

ఉదాహరణకు TC = ₹ 1600, Q=4 అయితే

సగటు మొత్తం వ్యయం ATC = 400. ATC = TC / Q = 1600/4 = 400

$ATC = Q^3 - 18Q^2 + 91Q + 12$ అయితే

AC = Q2 – 18Q +91 + 12/Q

2. ఉత్పత్తికయ్యే సగటు స్థిర వ్యయం (AFC) మరియు సగటు చర వ్యయం (Ave) లను కూడితే సగటు మొత్తం వ్యయం ***ATC*** వస్తుంది. $ATC = AFC + AVC$

ఉదాహరణకు Q= 2 అయితే

TFC = 1000, TVC=300; AFC=500; AVC=150; ATC=650

పట్టిక మరియు పటం నుండి

అ) ATC రేఖ కూడా 'U' ఆకారంలో ఉంటుంది.

ATC లేదా AC ని పట్టిక 4.6 మరియు పటం 4.6 లో పరిశీలించవచ్చు.

Q (యూనిట్లలో)	TFC (₹)	TVC (₹)	TC (₹) TFC +TVC	ATC (TC/Q) (₹)	AFC (₹)	AVC (₹)	ATC (AFC +AVC) (₹)
0	1000	0	1000	1000 /0= ∞	0	0	0 + 0 = 0
1	1000	200	1200	1200 /1= 1200	1000	200	1000+200 =1200
2	1000	300	1300	1300 /2= 650	500	150	500 + 150= 650
3	1000	400	1400	1400 /3= 466	333	133	333 + 133= 466
4	1000	600	1600	1600 /4= 400	250	150	250 + 150= 400
5	1000	900	1900	1900 /5= 380	200	180	200 + 180= 380

11th_Economics_Telugu_Medium_Chapter-04.indd 86 06-02-2023 16:04:47

ఆ) ప్రారంభంలో సగటు వ్యయం తగ్గి కనిష్ట బిందువును తాకినప్పుడు సంస్థ అభిలషణీయ ఉత్పత్తిని చేస్తుంది. తరువాత ఉత్పత్తి పెరుగుతుంటే సగటు వ్యయం కూడా పెరుగుతుంది.

ఇ) 'U' ఆకారంలో ఉన్న సగటు వ్యయ రేఖ చర అనుపాత సూత్రాన్ని ప్రతిబింబింపచేస్తుంది.

4.4.7 ఉపాంత వ్యయం (MC) (Marginal Cost (MC))

పట్టిక 4.7 ఉపాంత వ్యయం

Q యూనిట్లలో	TC (₹)	MC (₹)
0	1000	--
1	1200	1200 - 1000 = 200
2	1300	1300 - 1200 = 100
3	1400	1400 - 1300 = 100
4	1600	1600 - 1400 = 200
5	1900	1900- 1600 = 300

చివరి ఒక యూనిట్ ఉత్పత్తికయ్యే వ్యయమే ఉపాంత వ్యయం. ఇది ఒక యూనిట్ ఉత్పత్తిని అదనంగా చేసినప్పుడు మొత్తం వ్యయంలో కలిగే మార్పు. అనగా ఒక యూనిట్ ఉత్పత్తిని అదనంగా చేసినప్పుడు మొత్తము వ్యయంలో పెరిగిన పెరుగుదలే ఉపాంత వ్యయం. సంస్థలో అదనపు ఉత్పత్తి చేయాలా లేక వద్దా అని నిర్ణయించుటకు ఉపాంత వ్యయం ప్రధానమైంది.



పటం 4.7

$MC = \Delta TC / \Delta Q$

ఇక్కడ MC = ఉపాంత వ్యయం

ΔTC = మొత్తం వ్యయంలో మార్పు

ΔQ = మొత్తం పరిమాణము మార్పును సూచిస్తుంది.

ఉదాహరణకు: ఒక సంస్థ 4 యూనిట్లు ఉత్పత్తి చేయుటకు అయిన మొత్తం వ్యయం ₹ 1600 తరువాత ఆ సంస్థ అదనంగా ఒక యూనిట్‌ని (4 +1 = 5) ఉత్పత్తి చేయుటకు అయ్యే మొత్తం వ్యయం ₹ 1900 అయితే, ఉపాంత వ్యయం ₹ 300 అగును.

అనగా MC = ₹ 1900 – ₹ 1600 = ₹ 300

ఉపాంత వ్యయంను అంచనా వేయు మరొక పద్ధతి

$$MC_n = TC_n - TC_{n-1}$$

ఇక్కడ MC = ఉపాంత వ్యయం

TC_n = n వ పదము యొక్క మొత్తం వ్యయం

TC_{n-1} = n-1 వ పదము యొక్క మొత్తం వ్యయంను సూచిస్తుంది.

ఉదాహరణకు

ఇక్కడ TC_5 = ₹1900, $TC_{(n-1)}$=₹1600 అయితే

$MC = TC_5 - TC_{5-1}$

1900 - 1600 = 300

MC = 300 అగును

ఉపాంత వ్యయ రేఖ స్వభావాన్ని పట్టిక 4.7 మరియు పటం 4.7 లో పరిశీలించవచ్చును.

పట్టిక మరియు పటం నుండి

అ) ప్రారంభంలో చరకారకాల సమర్థవంతమైన ఉపయోగం వలన ఉపాంత వ్యయం తగ్గి కనిష్ట బిందువును చేరుతుంది.

ఆ) కనిష్ట బిందువు తరువాత ఉత్పత్తి పెరుగుతుంటే ఉపాంత వ్యయ రేఖ MC పెరిగి పైకి వాలుతుంది.

ఇ) ఉపాంత వ్యయ రేఖ (MC) 'U' ఆకారంలో ఉంటుంది.

ఈ) మొత్తం వ్యయం వాలు ఉపాంత వ్యయ వాలు అవుతుంది.

$TC = Q^3 - 18Q^2 + 91Q + 12$ అయిన

$MC = 3Q^2 - 36Q + 91$

11th_Economics_Telugu_Medium_Chapter-04.indd 87 06-02-2023 16:04:48

4.4.8 సగటు వ్యయం మరియు ఉపాంత వ్యయం రేఖల మధ్యగల సంబంధం (The relationship between Average Cost and Marginal cost)

సగటు వ్యయం మరియు ఉపాంత వ్యయం రేఖల మధ్యగల ప్రత్యేక సంబంధాన్ని పటం 4.8 లో చూడవచ్చును.



పటం 4.8

1. AC రేఖ తగ్గినపుడు MC రేఖ AC రేఖకు క్రింద ఉంటుంది.
2. AC స్థిరముగా ఉన్నప్పుడు MC కూడా దానికి సమానంగా ఉంటుంది.
3. AC పెరగడం ప్రారంభమైనప్పుడు, MC రేఖ AC రేఖకు పై భాగమున ఉంటుంది.
4. AC రేఖ ఎల్లప్పుడు MC ని దాని కనిష్ట బిందువు నుండి క్రింది భాగమున ఖండించును.

4.5 దీర్ఘకాలిక వ్యయ రేఖ (Long Run Cost Curve)

దీర్ఘకాలంలో అన్ని ఉత్పత్తి కారకాలు చరమవుతుంది. (చరరాశి) ధీర్ఘ కాలంలో సంస్థ తన పరిమాణాన్ని పెంచుకోవచ్చును. కావున, దీర్ఘ కాలంలో స్థిర కారకాలు మరియు స్థిర వ్యయాలు ఏమీ ఉండవు. దీర్ఘ కాలిక సగటు వ్యయ రేఖను (LAC) పటం 4.9 లో చూడవచ్చును.

పటం 4.9 ఉత్పత్తి, వ్యయం.



పటం 4.9

దీర్ఘకాలిక మొత్తం వ్యయాన్ని సంబంధిత మొత్తం ఉత్పత్తి పరిమాణంతో భాగిస్తే దీర్ఘకాలిక సగటు వ్యయం వస్తుంది.

$$LAC = LTC/Q$$

ఇక్కడ LAC దీర్ఘకాలిక సగటు వ్యయం

LTC దీర్ఘకాలిక మొత్తం వ్యయం

Q ఉత్పత్తి పరిమాణం

పలు స్వల్ప కాలిక సగటు వ్యయ రేఖ (SAC) ల నుండి దీర్ఘకాలిక సగటు వ్యయరేఖను పొందవచ్చును. అనగా, స్వల్పకాలిక సగటు వ్యయరేఖల కనిష్ఠ బిందువులను కలుపగా ఏర్పడు రేఖే దీర్ఘకాలిక సగటు వ్యయరేఖ అగును. కావున దీర్ఘకాలిక సగటు వ్యయరేఖను (LAC) "ప్లాంట్ రేఖ" లేదా "పడవ ఆకార రేఖ" లేదా "ప్రణాళిక రేఖ" లేదా "ఎన్వలప్ రేఖ" అని కూడా అందురు.

వ్యయ సిద్ధాంతంలో ప్రస్తుత ప్రధానమైన పరిణామం ఏమనగా దీర్ఘకాలిక వ్యయరేఖ U ఆకారంలో కాకుండా L ఆకారంలో ఉంటుంది. దీర్ఘకాలంలో యంత్ర విస్తరణ, ఉత్పత్తి పెరుగుదల మరియు ఆర్థిక వ్యవస్థల కారిన్యము కారణంగా ప్రతి యూనిట్ ఉత్పత్తికయ్యే వ్యయం వేగంగా తగ్గుతుంది. ఇందువల్ల సగటు వ్యయం రేఖ L ఆకారంలో ఉంటుంది.



11th_Economics_Telugu_Medium_Chapter-04.indd 88 06-02-2023 16:04:50

4.6 రాబడి విశ్లేషణ (Revenue Analysis)

ఒక ఉత్పత్తి దారుడు తన వస్తువులను అమ్మగా పొందిన ఆదాయమునే రాబడి అని అందురు. మరోలా చెప్పాలంటే రాబడి అంటే అమ్మకపు రాబడి అని అర్థం. ఒక ఉత్పాదక సంస్థ తమ వస్తురాశిని మార్కెట్‌లో ప్రబలముగా ఉన్న ధరకు అమ్మడం ద్వారా పొందే ఆదాయాన్ని ఆ సంస్థ రాబడి అని అందురు. ఉదాహరణకు, ఒక సంస్థ ఒక పుస్తకం ₹100 వంతున 10 పుస్తకాలను అమ్మితే ఆ సంస్థ మొత్తం రాబడి ₹1000.

4.6.1 రాబడి భావనలు (Revenue Concepts)

రాబడికి సంబంధించిన మూడు భావనలున్నాయి. అవి

1. మొత్తం రాబడి
2. సగటు రాబడి మరియు
3. ఉపాంత రాబడి

అ) మొత్తం రాబడి (Total Revenue)

ఒక సంస్థ తమ వస్తురాశిని అమ్మడం ద్వారా పొందే మొత్తం ఆదాయాన్ని మొత్తం రాబడి అని అందురు. అమ్మిన వస్తువుల పరిమాణాన్ని వస్తువు ధరతో గుణిస్తే మొత్తం రాబడి లభించును.



పటం 4.10

పట్టిక 4.8
స్థిర వ్యయంలో మొత్తం రాబడి

అమ్మిన వస్తువుల పరిమాణం (Q)	ధర (P)	మొత్తం రాబడి (TR)
1	5	5
2	5	10
3	5	15
4	5	20
5	5	25
6	5	30

$$TR = P \times Q$$

ఇక్కడ TR మొత్తం రాబడి P ధర

Q = అమ్మిన వస్తువుల పరిమాణం

ఉదాహరణకు ఒక సెల్‌ఫోన్ కంపెనీ 100 సెల్‌ఫోన్‌లను ఒక్కొక్కటి ₹ 500 వంతున అమ్మితే ఆ కంపెనీ మొత్తం రాబడి (TR) ₹ 50,000.

(TR= 500 × 100 = 50,000).

ధర స్థిరంగా ఉన్నప్పుడు మొత్తం రాబడి (TR) స్వభావాన్ని పట్టిక 4.8 మరియు పటం 4.10 లో పరిశీలించవచ్చును.

P=5 అనుకోండి

P=5 అయితే TR = PQ

ధర క్షీణించునపుడు, వస్తువుల అమ్మకం పెరుగుతుంది. (ఉదాహరణకు వస్తువుల మార్కెట్‌లో అసంపూర్ణ పోటీ నెలకొన్నప్పుడు)

మొత్తం రాబడి (TR) స్వభావాన్ని పట్టిక 4.9 మరియు పటం 4.11 లో వివరించబడింది.

డిమాండు ఫలం నుండి TR ను పొందవచ్చును.

ఇచ్చట Q = 11–P

11th_Economics_Telugu_Medium_Chapter-04.indd 89 06-02-2023 16:04:55

పట్టిక 4.9
ధరక్షీణించునపుడు మొత్తం రాబడి

అమ్మకపు పరిమాణము (Q)	ధర (P)	మొత్తం రాబడి (TR)
1	10	10
2	9	18
3	8	24
4	7	28
5	6	30
6	5	30
7	4	28
8	3	24
9	2	18
10	1	10



పటం 4.11

P = 1 అయిన Q = 10 అగును

TR = PQ = 1 × 10 = 10

P = 3, Q = 8 అయితే TR = 24

P = 10, Q = 1 అయితే TR = 10

ఆ) సగటు రాబడి (Average Revenue)

ఒక యూనిట్ వస్తువును అమ్మితే లభించే రాబడిని సగటు రాబడి అని అందురు. దీనిని మొత్తం రాబడిని అమ్మిన వస్తు యూనిట్లతో భాగిస్తే సగటు రాబడి లభించును.

AR = TR /Q;

(TR = PQ అయితే R = PQ/Q = P)

ఇక్కడ ***AR*** సగటు రాబడి

TR మొత్తం రాబడి

Q అమ్మిన వస్తువుల పరిమాణం

ఉదాహరణకు 5 యూనిట్లను అమ్మితే లభించిన మొత్తం రాబడి ₹30 అయితే ఒక యూనిట్‌కు లభించే సగటు రాబడి ₹6 (సగటు రాబడి **AR= 30/5 =6**) ఇది సగటు రాబడి ధరకు సమానంగా ఉండుటను సూచిస్తుంది.

AR = TR /Q = PQ/Q = P

ఇ) ఉపాంత రాబడి (Marginal Revenue)

ఒక యూనిట్ వస్తువును అదనంగా అమ్మడం వలన మొత్తం రాబడిలోని పెరుగుదలను ఉపాంత రాబడి అని అందురు. మొత్తం రాబడిలోని మార్పును అమ్మిన వస్తువుల పరిమాణం మార్పుతో భాగిస్తే ఉపాంత రాబడి (MR) లభించును.

$MR = \Delta TR / \Delta Q$

ఇక్కడ MR ఉపాంత రాబడి

ΔTR మొత్తం రాబడిలో మార్పు

ΔQ అమ్మిన వస్తు పరిమాణంలో మార్పు

ఇదే విధముగా మరొక పద్ధతిలో కూడా MR ను లెక్కించవచ్చును.

$$MR = TR_n - TR_{n-1} \text{ (or) } TR_{n+1} - TR_n$$

MR ఉపాంత వ్యయం

ఇక్కడ TR_n = మొత్తం రాబడి యొక్క n వ పదము

TR_{n+1} మొత్తం రాబడి యొక్క n-1 వ పదము

TR_{n+1} మొత్తం రాబడి యొక్క n+1 వ పదము

TR = PQ అయితే $MR = \Delta TR/\Delta Q = P$,

ఇది AR కి సమానం

4.6.2 AR మరియు MR రేఖల మధ్య గల సంబంధం (Relationship between AR and MR Curves)

ఒక సంస్థ అదనపు యూనిట్లను ఒకే ధరకు అమ్మితే ఆ సంస్థ AR మరియు MR లు స్థిరంగా మరియు సమానంగా ఉంటాయి. మారుగా ఒక సంస్థ అదనపు యూనిట్లను ధర తగ్గించి మాత్రమే అమ్మగలిగితే ఆ సంస్థ AR మరియు MR లు తగ్గి వేర్వేరుగా ఉంటాయి.

స్థిరమైన AR మరియు MR (స్థిరమైన ధర వద్ద)

ధర స్థిరంగా ఉంటే MR కూడా స్థిరంగా ఉండి AR తో కలిసిపోతుంది. సంపూర్ణ పోటీలో ధర స్థిరంగా ఉండటమే కాకుండా AR మరియు MR సమానంగా ఉంటాయి. కావున AR మరియు

11th_Economics_Telugu_Medium_Chapter-04.indd 90 06-02-2023 16:04:56

MR రేఖలు కలిసిపోయి ఒకే రేఖగా X- అక్షానికి క్షితిజ సమాంతరముగా ఉంటుంది. స్థిరమైన ధరలో AR మరియు MR రేఖలను పట్టిక 4.10 మరియు పటం 4.12 లో పరిశీలించవచ్చును.

పట్టిక 4.10
స్థిరమైన ధర వద్ద (TR, AR, MR) లు

అమ్మిన వస్తు పరిమాణం యూనిట్లలో (Q)	ధర (P) (₹)	మొత్తం రాబడి (TR) (₹)	సగటు రాబడి (AR) (₹)	ఉపాంత రాబడి (MR) (₹)
1	5	5	5	5
2	5	10	5	5
3	5	15	5	5
4	5	20	5	5
5	5	25	5	5
6	5	30	5	5



పటం 4.12

క్షీణిస్తున్న AR మరియు MR (క్షీణిస్తున ధర వద్ద)

అసంపూర్ణ పోటీలో సంస్థ అధిక మొత్తంలో అమ్మకాలను పెంచుకొనుటకు ధరను తగ్గిస్తుంది. అలా ధరను తగ్గించడం వలన AR మరియు MR క్రమంగా క్షీణిస్తుంది. MR రేఖ AR రేఖ కంటే అధికంగా క్షీణిస్తూ కిందకి వాలుతుంది.

పటం నుండి MR రేఖ AR రేఖకు క్రింద ఉంది. AR మరియు MR రేఖలు రెండూ ఎడమ నుండి కుడి వైపునకు క్రిందకి వాలి ఉన్నది. MR రేఖ AR రేఖ మరియు Y అక్షానికి మధ్యగల దూరాన్ని రెండు సమాన భాగాలుగా విభజిస్తుంది. అనగా AR ఒక భాగం క్షీణిస్తే రెండు భాగాలు క్షీణిస్తుంది.

క్షీణిస్తూ కిందకు వాలే రాబడి రేఖలు సరళరేఖలుగా ఉండనవసరం లేదు. కొన్ని సందర్భాలలో రాబడి రేఖలు కేంద్రం వైపుకి కుంభాకారం లేదా పుటాకారంగానో ఉంటుంది.



పటం 4.13

పట్టిక 4.11
ధర క్షీణిస్తున్నప్పుడు AR, TR, MR లు

వస్తు పరిమాణం (Q)	ధర (P) / సగటు రాబడి (AR) (₹)	మొత్తం రాబడి (TR) (₹)	ఉపాంత రాబడి (MR) (₹)
1	10	10	-
2	9	18	8
3	8	24	6
4	7	28	4
5	6	30	2
6	5	30	0
7	4	28	-2
8	3	24	-4
9	2	18	-6
10	1	10	-8

4.6.3 TR, AR మరియు MR రేఖల మధ్యగల సంబంధం (Relationship among TR, AR and MR Curves)

- MR ధనాత్మకమైనప్పుడు TR పెరుగుతుంది
- MR శూన్యమైనప్పుడు TR గరిష్టంగా ఉంటుంది
- MR ఋణాత్మకమైనప్పుడు TR క్షీణత ప్రారంభమవుతుంది
- AR మరియు MR క్షీణిస్తున్నప్పుడు MR కంటే వేగంగా క్షీణిస్తుంది. దీనిని పటం 4.14 వివరిస్తుంది.

11th_Economics_Telugu_Medium_Chapter-04.indd 91 06-02-2023 16:04:58

4.6.4 TR, AR, MR మరియు డిమాండ్ వ్యాకోచత్వం (TR, AR, MR and Elasticity of Demand)

AR, MR మరియు డిమాండ్ వ్యాకోచత్వం (e) మధ్య గల సంబంధాన్ని క్రింది విధంగా వ్రాయవచ్చును.

$$e = AR/AR - MR$$

AR రేఖ మరియు MR రేఖల మధ్య గల సంబంధం AR రేఖ వ్యాకోచత్వంపై ఆధారపడి ఉంటుంది (AR = DD = P) (P = ధర)

అ. డిమాండ్ ధర వ్యాకోచత్వం ఒకటి కంటే ఎక్కువైనప్పుడు MR ధనాత్మకంగా మరియు TR పెరుగుతూ ఉంటుంది.

ఆ. డిమాండ్ ధర, వ్యాకోచత్వం ఒకటి కంటే తక్కువైనప్పుడు MR ఋణాత్మకంగా మరియు TR క్షీణిస్తూ ఉంటుంది.

ఇ. డిమాండ్ ధర వ్యాకోచత్వం ఒకటికి సమానమైనప్పుడు MR శూన్యమవుతుంది మరియు TR గరిష్టంగాను మరియు స్థిరంగా ఉంటుంది.

పట్టిక నుండి మనం తెలుసుకొన్నది. మొత్తం వ్యయం పద్ధతి ప్రకారం వస్తు ఉత్పత్తి పరిమాణం 1 నుండి 5 యూనిట్ల వరకు ఉన్నా డిమాండ్ ధర వ్యాకోచత్వం ఒకటి కంటే ఎక్కువగా ఉండును. కావున TR పెరుగుతుంది మరియు MR ధనాత్మకముగా ఉండును.

పట్టిక 4.12 TR,AR మరియు MR వ్యాకోచత్వం

పరిమాణం (Q)	ధర (P)	TR	AR	MR	వ్యాకోచత్వం
1	10	10	10	10	
2	9	18	9	8	
3	8	24	8	6	e > 1
4	7	28	7	4	
5	6	30	6	2	
6	**5**	**30**	**5**	**0**	**e = 1**
7	4	28	4	-2	
8	3	24	3	-4	
9	2	18	2	-6	e < 1
10	1	10	1	-8	
11	0	0	0	-10	



పటం 4.14

ఉత్పత్తి స్థాయి 5 నుండి 6యూనిట్లుగా ఉన్న డిమాండ్ ధర వ్యాకోచత్వం ఒకటికి సమానమగును కావున TR గరిష్ఠంగాను మరియు MR శూన్యంనకు సమానముగాను ఉండును.

ఉత్పత్తి స్థాయి 6 నుండి 10 యూనిట్ల వరకు డిమాండ్ ధర వ్యాకోచత్వం ఒకటి కంటే తక్కువ. కావున TR క్షీణిస్తుంది మరియు MR ఋణాత్మకంగా ఉండును.

4.7 ముగింపు (Conclusion)

ఈ అధ్యాయం వ్యయం మరియు రాబడి రేఖల స్వభావాన్ని రెండు సందర్భాలలోను మరియు డిమాండ్ ధర వ్యాకోచత్వం TR, AR మరియు MRల మధ్య గల సంబంధాన్ని విశ్లేషిస్తుంది.

11th_Economics_Telugu_Medium_Chapter-04.indd 92 06-02-2023 16:04:59

పదకోశం :

- **వ్యయం** : ఉత్పత్తికయ్యే ఖర్చు
- **ఆదాయం** : అమ్మకం ద్వారా పొందే ఆదాయం
- **ప్రకటిత వ్యయం** : బహిర్గత ఖర్చులు లేదా ద్రవ్య వ్యయం లేదా ఖాతా వ్యయం. ఇతరులకు చెల్లించే (చేసే) వ్యయాలు
- **అప్రకటిత వ్యయం** : సంస్థ ఉత్పత్తి కొరకు ఉత్పత్తి దారుడు చెల్లించే స్వాంత ఖర్చులు
- **స్థిర వ్యయాలు** : అన్ని ఉత్పత్తి స్థాయిలలో స్థిరంగా ఉండే వ్యయాలు. ఉత్పత్తి పరిమాణంతో సంబంధంలేని వ్యయాలు.
- **చర వ్యయం** : ఉత్పత్తి స్థాయికి తగినట్లు మారే వ్యయాలు.
- **మొత్తం వ్యయం** : మొత్తం స్థిర వ్యయం మరియు మొత్తం చర వ్యయాల కూడిక మొత్తం
- **ఉపాంత వ్యయం** : అదనంగా ఒక యూనిట్ ఉత్పత్తి చేసినప్పుడు మొత్తం వ్యయంలో ఏర్పడే పెరుగుదల
- **సగటు వ్యయం** : ఒక యూనిట్‌ను ఉత్పత్తి చేయుటకు అగు వ్యయం. మొత్తం వ్యయాన్ని ఉత్పత్తి పరిమాణంతో భాగిస్తే లభించేది సగటు వ్యయం.
- **సగటు చర వ్యయం** : ఒక యూనిట్ ఉత్పత్తికయ్యే చర వ్యయం. మొత్తం చర వ్యయాన్ని ఉత్పత్తి పరిమాణంతో భాగిస్తే లభించేది సగటు చర వ్యయం.
- **సగటు స్థిర వ్యయం** : ఒక యూనిట్ ఉత్పత్తికయ్యే స్థిర వ్యయం. మొత్తం స్థిర వ్యయాన్ని ఉత్పత్తి పరిమాణంతో భాగిస్తే లభించేది.
- **సగటు రాబడి** : ఒక యూనిట్ వస్తువును అమ్మగా లభించే రాబడి. మొత్తం రాబడిని అమ్మిన వస్తు యూనిట్లతో భాగిస్తే లభించేది సగటు రాబడి
- **ఉపాంత రాబడి** : ఒక యూనిట్ వస్తువును అదనంగా అమ్మడం వల్ల మొత్తం రాబడిలోని పెరుగుదల

11th_Economics_Telugu_Medium_Chapter-04.indd 93 06-02-2023 16:04:59



అంతర్జాల కృత్యము

వ్యయం మరియు రాబడి విశ్లేషణ

ఈ రాబడి విశ్లేషణ కృత్యము వివిధ పరిస్థితులలో మొత్తం రాబడి విశ్లేషణకు సహాయపడుతుంది.



మెట్టు:

- బ్రౌజర్‌ను ఓపెన్ చేసి ఇవ్వబడిన URL ను టైపు చేయండి లేదా QR సంకేతాన్ని స్కాన్ చేయండి.
- XI STD ECONOMICS అనే పుస్తకం జియోజిబ్రా అనే పని పుస్తకం కనబడుతుంది. అందులో Revenue Analysis అనే పని కాగితాన్ని తెరవండి.
- పని కాగితంలో కుడి వైపు రెండు దత్తాంశాలు ఇవ్వబడింది. 1. ఉత్పత్తి పరిమాణం పెరిగినప్పుడు కూడా స్థిరమైన ధర వల్ల పొందిన మొత్తం రాబడి. 2. ఉత్పత్తి పరిమాణం పెరిగినప్పుడు ధరను తగ్గించడం వల్ల పొందిన మొత్తం రాబడి. ఎడమవైపు ఇవ్వబడిన స్థిరమైన ధర రేఖాచిత్రాన్ని పరిశీలించండి. ఇది ఒక సరళరేఖగా ఉంటుంది.
- "Show Total Revenue when price is declining with increase in quantity". ను క్లిక్ చేయండి. ఇప్పుడు దత్తాంశ విలువలను మరియు రేఖాచిత్రాలను పరిశీలించి మీ పాఠ్య పుస్తకంలోని పాఠంతో పోల్చండి. ఇదే విధంగా అంతర్జాలంలో దత్తాంశాలను చూసి వాటి విలువలను పట్టికలో పొందుపరిచి రేఖాచిత్రాలలో ఏర్పడే మార్పును పరిశీలించడండి.



మెట్టు-1



మెట్టు-2



మెట్టు-3



మెట్టు-4

పటములు సూచన కొరకు మాత్రమే

URL:

https://ggbm.at/ddY3wkjp

(లేదా) QR కోడ్‌ను స్కేన్ చేయండి

11th_Economics_Telugu_Medium_Chapter-04.indd 94 06-02-2023 16:05:02

నమూనా ప్రశ్నలు

భాగం - అ **సరియైన సమాధానమును ఎన్నుకొనుము.**

1. వ్యయం అనేది _____
   - అ. ధర
   - ఆ. విలువ
   - ఇ. స్థిర వ్యయం
   - ఈ. ఉత్పత్తి

2. వ్యయ ఫలాన్ని _____ఫలం అని కూడా అంటాం
   - అ. ఉత్పత్తి
   - ఆ. పెట్టుబడి
   - ఇ. డిమాండ్
   - ఈ. వినియోగం

3. ద్రవ్య వ్యయంను _____ వ్యయం అని కూడా అందురు.
   - అ. ప్రకటిత
   - ఆ. అప్రకటిత
   - ఇ. సాంఘిక
   - ఈ. వాస్తవిక

4. ప్రకటిత మరియు అప్రకటిత వ్యయాల మొత్తం _____ వ్యయం అవుతుంది
   - అ. సాంఘిక
   - ఆ. ఆర్థిక
   - ఇ. ద్రవ్య
   - ఈ. స్థిర

5. ప్రకటిత వ్యయాలు అనేది
   - అ. బహిర్గత వ్యయం
   - ఆ. వాస్తవిక వ్యయం
   - ఇ. సాంఘిక వ్యయం
   - ఈ. సంకు వ్యయం

6. తన సొంత వనరులను సంస్థకు చేయు వ్యయాన్ని _____ వ్యయం అంటాం
   - అ. వాస్తవిక
   - ఆ. ప్రకటిత
   - ఇ. ద్రవ్య
   - ఈ. అప్రకటిత

7. అన్ని ఉత్పత్తి స్థాయిలలో స్థిరంగా ఉండే వ్యయం _____ వ్యయం
   - అ. స్థిర
   - ఆ. చర
   - ఇ. వాస్తవిక
   - ఈ. సాంఘిక

8. సగటు చర వ్యయానికి సూత్రం
   - అ. TC/Q
   - ఆ. TVC/Q
   - ఇ. TFC/Q
   - ఈ. TAC/Q

9. ఒక అదనపు యూనిట్ ఉత్పత్తికయ్యే వ్యయాన్ని _____ వ్యయం అంటాం.
   - అ. చర
   - ఆ. స్థిర
   - ఇ. ఉపాంత
   - ఈ. మొత్తం

10. ఉత్పత్తి స్థాయికి తగినట్లు మారే వ్యయాన్ని _____ వ్యయం అంటాం.
    - అ. ద్రవ్య
    - ఆ. చర
    - ఇ. మొత్తం
    - ఈ. స్థిర

11. కూలీ _____ వ్యయానికి ఉదాహరణ

అ. స్థిర

ఆ. చర

ఇ. ఉపాంత

ఈ. అవకాశ

12. ఒక యూనిట్ ఉత్పత్తికయ్యే వ్యయం _____ వ్యయం

అ. సగటు

ఆ. ఉపాంత

ఇ. చర

ఈ. మొత్తం

13. సగటు వ్యయానికి సూత్రం

అ. AVC/Q

ఆ. TC/Q

ఇ. TVC/Q

ఈ. AFC/Q

14. TFC=I00 మరియు TVC = 125 అయితే మొత్తం వ్యయం _____

అ. 125

ఆ. 175

ఇ. 225

ఈ. 325

15. దీర్ఘకాలిక సగటు వ్యయం రేఖను_____రేఖ అని కూడా అంటాం

అ. డిమాండ్

ఆ. ప్రణాళిక

ఇ. ఉత్పత్తి

ఈ. అమ్మకం

16. వస్తువుల అమ్మకం ద్వారా పొందే ఆదాయాన్ని _____ రాబడి అంటాం.

అ. లాభం

ఆ. మొత్తం

ఇ. సగటు

ఈ. ఉపాంత

17. ఒక అదనపు యూనిట్ వస్తువు అమ్మగా పొందే రాబడిని_____రాబడి అంటాం.

అ. లాభం

ఆ. సగటు

ఇ. ఉపాంత

ఈ. మొత్తం

18. ఉపాంత రాబడి అనేది_____తో కూడినపుడు వస్తుంది.

అ. మొత్తం అమ్మకాలు

ఆ. మొత్తం రాబడి

ఇ. మొత్తం ఉత్పత్తి

ఈ. మొత్తం వ్యయం

19. స్థిరమైన ధర వద్ద AR, MR కు _____ గా ఉంటాయి.

అ. సమానం

ఆ. ఎక్కువ

ఇ. తక్కువ

ఈ. సంబంధం కానిది

20. ఒకడు ఒక పుస్తకం ₹10 వంతున 40 పుస్తకాలను అమ్మితే అతను పొందు మొత్తం రాబడి_____.

అ. 100

ఆ. 200

ఇ. 300

ఈ. 400

11th_Economics_Telugu_Medium_Chapter-04.indd 96 06-02-2023 16:05:03

సమాధానాలు (భాగం - అ)

1	2	3	4	5	6	7	8	9	10
ఈ	అ	అ	ఆ	అ	ఈ	అ	ఆ	ఇ	ఆ
11	12	13	14	15	16	17	18	19	20
ఆ	అ	ఆ	ఇ	ఆ	ఆ	ఇ	ఆ	అ	ఈ

భాగం - ఆ ఈ క్రింది ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యములలో సమాధానములు వ్రాయుము

21. "వ్యయం" నిర్వచింపుము?

22. "వ్యయ ఫలం" నిర్వచింపుము?

23. స్థిర వ్యయం అనగానేమి?

24. రాబడిని నిర్వచింపుము?

25. ప్రకటిత వ్యయంను నిర్వచించండి?

26. వాస్తవిక వ్యయంనకు నిర్వచనంను పేర్కొనండి?

27. సుంకు వ్యయం అనగానేమి?

భాగం - ఇ ఈ క్రింది ప్రశ్నలకు సమాధానమును ఒక పేరాలో వ్రాయుము

28. స్థిర వ్యయం మరియు చర వ్యయంలకు మధ్య భేదము లేవి?

29. ద్రవ్య వ్యయం మరియు వాస్తవిక వ్యయాలకు మధ్య గల భేదాలు రాయండి?

30. ప్రకటిత వ్యయం మరియు అపక్రటిత వ్యయంలకు మధ్య భేదాలను తెలపండి?

31. అవకాశ వ్యయాన్ని నిర్వచించి ఒక ఉదాహరణను రాయండి?

32. AC మరియు MC లకు మధ్య సంబంధాన్ని వివరించండి?

33. ఉపాంత రాబడిని గురించి సంక్షిప్తంగా వివరించుము?

34. దీర్ఘకాలిక వ్యయ రేఖలను సరైన పటం సహాయంతో వివరించండి?

భాగం - ఈ ఈ క్రింది ప్రశ్నలకు ఒక పేజిలో సమాధానములు వ్రాయుము

35. మొత్తం వ్యయం = $10+Q^{3,}$ Q=5 అయితే AC, AVC, TFC, AFC లను కనుగొనుము?

36. స్వల్పకాలిక వ్యయ రేఖలను సరైన పటం సహాయంతో వివరించండి?

37. వివిధ ధరలయందు AR మరియు MR రేఖల మధ్య సంబంధాన్ని తెలపండి?

కార్యాచరణ

ఒక చిన్న వ్యాపార సంస్థను సందర్శించి ఆ సంస్థ చేసే వివిధ వ్యయాలను గుర్తించండి. వాటిలో స్థిర మరియు చర వ్యయాలను వర్గీకరించండి. మొత్తం స్థిర వ్యయం, మొత్తం చర వ్యయం, మొత్తం వ్యయం, సగటు స్థిర వ్యయం, సగటు చర వ్యయం మరియు సగటు మొత్తం వ్యయాలను లెక్కించండి.

సంప్రదింపు గ్రంథాలు

1. Principles of Microeconomics, 7th Edition (Mankiw's Principles of Economics) by N. Gregory Mankiw
2. Microeconomics: Principles, Problems, & Policies (McGraw-Hill Series in Economics) by Campbell McConell, Stanley Brue, and Sean Flynn
3. M.L.Seth – Micro Economics (2012) - Lakshmi Narain Agarwal Publication
4. M.L. Jhingan – Modern Micro Economics (Fourth Edition) (2012) - Virnda Publication Pvt Ltd
5. Ryan C. Amacher – Principles of Micro Economics (1980) - South-Western Pub.Co

http://wikieducator.org/Introduction_to_Cost_Concepts

11th_Economics_Telugu_Medium_Chapter-04.indd 98 06-02-2023 16:05:03

అధ్యాయము

5

మార్కెట్ నిర్మాణం మరియు ధర నిర్ణయం
(Market Structure and Pricing)

M3G5C

మార్కెటింగ్ అనేది నీవు ఉత్పత్తి చేసిన దానిని విక్రయించడానికి తెలివైన మార్గాలను కనుగొనే కళ కాదు. ఇది నిజమైన వాడుకదారు విలువను సృష్టించే కళ

– ఫిలిప్ కోట్లర్

అభ్యసన లక్ష్యాలు

1. మార్కెట్ లక్షణాలను మరియు వివిధ రకాల మార్కెట్లలో ధర మరియు ఉత్పత్తి ఏ విధంగా నిర్ణయింపబడుతుందని అర్థం చేసుకోవడం.
2. వివిధ రకాల మార్కెట్లలో ఉండే సంస్థలు పొందిన లాభ స్వభావాన్ని అధ్యయనం చేయడం.

5.1 పరిచయము (Introduction)

ప్రతి వస్తువు లేదా సేవను వినిమయం చేయడానికి రెండు మార్గాలు ఉన్నవి. అవి ఒకటి సప్లై వైపు మరొకటి డిమాండు వైపు. సప్లై వైపు అమ్మకందార్ల సంఖ్య, ఉత్పత్తి చేసిన వస్తువు స్వభావం మరియు పరిమాణం మొదలైన సమాచారాలు ఉంటాయి. డిమాండ్ వైపు వస్తువును కొనుగోలు చేయడానికి మార్కెట్‌కి వచ్చే కొనుగోలుదార్ల సంఖ్యను తెలియజేసే సమాచారం ఉంటుంది. మార్కెట్ నిర్మాణం గురించి అధ్యయనం చేయుట సూక్ష్మ అర్థశాస్త్రం యొక్క ప్రధాన లక్ష్యంగా ఉంది.



5.2 మార్కెట్: అర్థం (Meaning of Market)

సాధారణంగా వస్తువులు మరియు సేవల అమ్మకాలు, కొనుగోళ్ళు జరిగే ప్రదేశాన్ని మార్కెట్‌గా పరిగణిస్తాం.

అర్థశాస్త్రంలో 'మార్కెట్' అనునది ఒక వస్తువు యొక్క కొనుగోలుదార్లు మరియు అమ్మకం దార్లు మధ్య మార్పిడి వ్యవస్థను సూచిస్తుంది. ఆధునిక కాలంలో వస్తు మార్పిడికి ప్రత్యక్షంగా మార్కెట్‌కు వెళ్ళవలసిన అవసరం లేదు. ప్రస్తుతం వస్తు మార్పిడికి సమాచార సౌకర్యాలైన టెలిఫోన్, ఆన్‌లైన్, ఈమెయిల్ సదుపాయాలను అమ్మకందార్లు, కొనుగోలుదార్లు ఉపయోగిస్తున్నారు. మార్కెట్ క్రింది లక్షణాలను కలిగి ఉంటుంది:

1. ఒక వస్తువు లేదా సేవకు కొనుగోలుదార్లు మరియు అమ్మకందార్లు ఉండాలి.
2. కొనడానికి లేదా అమ్మడానికి ఒక వస్తువు ఉండాలి.
3. కొనుగోలుదారు, అమ్మకందార్లు అంగీకరించే విధంగా ధర ఉండాలి.
4. ప్రత్యక్ష మరియు పరోక్ష మార్పిడి జరగాలి.

5.3 మార్కెట్ల వర్గీకరణ (Classification of Markets)

మారెట్లు వివిధ రకాలుగా వర్గీకరించబడినవి అవి:

5.3.1 ప్రాంతము ఆధారముగా (On the basis of Area)

మార్కెట్ వర్గీకరణ దాని స్థల విస్తీర్ణంపై మాత్రమే కాకుండా మార్పిడి చేసే వస్తువుల స్వభావంపై కూడా ఆధారపడి ఉంటుంది.

i. **స్థానిక మార్కెట్:** వస్తువులు లేదా సేవలు ఉత్పత్తియిన ప్రాంతంలోనే కొనుగోలు, అమ్మకాలు జరిగితే దానిని స్థానిక మార్కెట్ అని అందురు. స్థానిక మార్కెట్లలో నశ్వర మరియు తక్కువ మన్నిక గల వస్తువులు మార్పిడి చేయబడుచున్నది. ఉదాహరణ కూరగాయలు, పండ్లు మొదలైనవి.

ii. **ప్రాంతీయ మార్కెట్ :** కొన్ని వస్తువులు లేదా సేవలు పరిమిత ప్రాంతాలలో మాత్రమే కొనడం మరియు అమ్మడం జరుగుతుంది. ఉదాహరణకు ప్రాంతీయ వార్తాపత్రికలు.

iii. **జాతీయ మార్కెట్ :** దేశంలోని అన్ని ప్రాంతాలలో వస్తువులను మరియు సేవలను కొనడం, అమ్మడం జరిగితే దానిని జాతీయ మార్కెట్ అని అందురు. ఉదాహరణకు తేయాకు, కాఫీపొడి, సిమెంటు, విద్యుత్ సాధన వస్తువులు, ముద్రించిన పుస్తకాలు మొదలైనవి దేశవ్యాప్తంగా అమ్మబడుచున్నవి.

iv. **అంతర్జాతీయ మార్కెట్:** ప్రపంచంలోని వివిధ దేశాల మధ్య వస్తువులు మరియు సేవలను కొనడం, అమ్మడం జరిగితే దానిని అంతర్జాతీయ మార్కెట్ అని అందురు. ఉదాహరణకు పెట్రోలు, బంగారం మొదలైనవి.

5.3.2 కాలము ఆధారముగా (On the basis of Time)

ఆల్ఫ్రెడ్ మార్షల్ మార్కెట్‌ను కాలానుసారంగా వర్గీకరించారు. కాలం అనేది ఉత్పత్తి ప్రక్రియలో ఉపయోగించే స్థిర మరియు చర కారకాల స్వభావాన్ని సూచిస్తుంది. ఉత్పత్తుల ధరను నిర్ణయించడంలో వివిధ డిమాండ్ పరిస్థితులకు అనుగుణంగా వస్తువుల సరఫరాలో జరిగే సర్దుబాట్లను కాలానుసారం మార్కెట్ వివరిస్తుంది.

i. **అతి స్వల్పకాలిక మార్కెట్ లేదా మార్కెట్ కాలం :**

అతి స్వల్ప కాలంలో ఒక వస్తువు యొక్క సరఫరా పరిమాణాన్ని పెంచడానికి లేదా తగ్గించడానికి వీలుకాదు. ఇక్కడ సరఫరా రేఖ లంబంగాను, ఆ వ్యాకోచత్వముగాను ఉంటుంది. ఈ మార్కెట్‌లో ధరను నిర్ణయించడంలో సరఫరా శక్తి కంటే డిమాండ్ శక్తి ముఖ్య పాత్ర వహిస్తుంది. ఉదాహరణకు వరదలు సంభవించినప్పుడు ఆహారం సరఫరా ఆ వ్యాకోచత్వము ఉన్నప్పుడు ఆహారం డిమాండ్ పెరుగుతుంది. ఆహారం ధర కూడా పెరుగుతుంది.

11th_Economics_Telugu_Medium_Chapter-05.indd 100 06-02-2023 16:04:58

ii. స్వల్పకాలిక మార్కెట్:

ఒక వస్తువు యొక్క సరఫరాను కొంత మేరకు పెంచవచ్చును లేదా తగ్గించవచ్చును. ఇచ్చట సరఫరా రేఖ కొంత మేరకు వ్యాకోచత్వాన్ని కలిగి ఉంటుంది. ఈ మార్కెట్లో కొన్ని కారకాలు స్థిర కారకాలుగా ఉంటాయి. ఈ కారకాలను తీవ్రంగా ఉపయోగించి సరఫరాను పెంచడం ద్వారా పెరిగిన డిమాండ్‌ని తీర్చవచ్చును.

iii. దీర్ఘకాలిక మార్కెట్:

వస్తువుల సరఫరాను అధిక సంఖ్యలో పెంచవచ్చును లేదా తగ్గించవచ్చును. ఇక్కడ సరఫరా రేఖ చాలా అధిక వ్యాకోచత్వాన్ని కలిగి ఉంటుంది. అధిక డిమాండ్‌ను తీర్చడానికి అన్ని కారకాలు చర కారకాలుగా ఉంటాయి. ఇక్కడ స్థిరకారకాలు ఉండవు. కాబట్టి సరఫరాలో అధిక మార్పులను చేయుటకు వీలగును. వస్తువుల ధర స్వల్పకాలంలో ఉన్నట్లు ఎక్కువగా ఉండదు.

***iv.* అతి దీర్ఘకాలిక మార్కెట్ (లేదా సెక్యులర్ కాలమార్కెట్):**

ఒక దేశపు మొత్తం ఆర్థిక వ్యవస్థ తీవ్ర మార్పుకు గురవుతుంది. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టి ఆధునిక వస్తువులు ఉత్పత్తి చేయబడుచున్నవి. ఉత్పత్తి ప్రక్రియలో అనేక కొత్త పద్ధతులు మరియు సాంకేతిక పరిజ్ఞానాలు అవలంభించబడుతాయి. ఉదాహరణకు కాంపాక్ట్‌డిస్క్ (CD) ని ప్రవేశపెట్టినపుడు టేప్ క్యాసెట్ అంతరించింది. అదే విధంగా పెన్‌డ్రైవ్ రాక కాంపాక్ట్‌డిస్క్ (CD) ను తొలగించబడినది, ఒకప్పుడు టేప్ క్యాసెట్లను భర్తీ చేసే ప్లాపీలను (CD) భర్తీ చేసింది.

5.3.3 వస్తువు పరిమాణం ఆధారముగా *(On the Basis of Quantity of the Commodity)*

i. మొత్తం అమ్మకం మార్కెట్ (*Whole-sale market*): వస్తువులను పెద్ద మొత్తంలో కొనడం, అమ్మడం జరిగే ప్రాంతాన్ని మొత్తం అమ్మకం మార్కెట్ అని అందురు. (బట్టలు, కిరాణా సరుకులు మొదలైనవి) వస్తువు ధర చిల్లర వ్యాపార మార్కెట్ ధర కంటే తక్కువగా ఉంటుంది.

ii. చిల్లర వ్యాపార మార్కెట్ (రిటైల్ మార్కెట్): వస్తువులను తక్కువ మొత్తంలో కొనడం, అమ్మడం జరిగే ప్రాంతాన్ని చిల్లర వ్యాపార మార్కెట్ అని అందురు. (బట్టలు, కూరగాయలు మొదలైనవి).

5.3.4 పోటీ ఆధారముగా *(On the Basis of Competition)*

i. సంపూర్ణ పోటీ మార్కెట్

ii. అసంపూర్ణ పోటీ మార్కెట్. ఇందులో ఏకస్వామ్యం, ఏకస్వామ్య పోటీ, ద్విదాధిపత్యం, పరిమితస్వామ్యం మార్కెట్ మొదలైనవి ఉన్నాయి.

సంస్థ మరియు పరిశ్రమ (Firm and Industry)

సంస్థ: ఒక సంస్థ అంటే పరిశ్రమలో సజాతీయ వస్తువులను ఉత్పత్తి చేసే ఒక యూనిట్. ఒక సంస్థ అనునది చిన్న లేదా పెద్ద మొత్తంలో వస్తు సేవలను ఉత్పత్తి చేసి, దానికి ధరను నిర్ణయించి మార్కెట్లో విక్రయిస్తుంది. సంస్థ ప్రధాన లక్ష్యం లాభార్జన. సంస్థ యొక్క ఇతర లక్ష్యాలను నిర్వహణ మరియు ప్రవర్తనా సిద్ధాంతాలు వివరిస్తున్నవి.

పరిశ్రమ: ఆర్థిక వ్యవస్థలో సజాతీయ వస్తువులు మరియు సేవలను ఉత్పత్తి చేసే సంస్థల సముదాయమే పరిశ్రమ అగును. ఉదాహరణకు సిమెంటు ఉత్పత్తి చేసే సంస్థల సముదాయమే సిమెంటు పరిశ్రమ అగును.

5.4 సంస్థ యొక్క సమతౌల్య నిబంధనలు (Equilibrium Conditions for a Firm)

సంస్థ సమతౌల్యంలో ఉందంటే ఆ సంస్థ గరిష్ట లాభాన్ని పొందిందని అర్థం. గరిష్ట లాభాన్ని లెక్కించడానికి రెండు విధానాలు (TC = TR) ఉన్నాయి.

i. మొత్తం వ్యయ రేఖ విధానం

ii. ఉపాంత వ్యయ రేఖ విధానం **(MC = MR)**

11th_Economics_Telugu_Medium_Chapter-05.indd 101 06-02-2023 16:04:58

5.4.1 మొత్తం వ్యయరేఖ విధానం (Total curve approach)



పటము 5.1

TC-TR విధానంలో TC మరియు TR లకు మధ్య గల వ్యత్యాసం ద్వారా ఒక సంస్థ పొందే లాభం లెక్కించబడుతుంది. TC మరియు TR మధ్య గల వ్యత్యాసం గరిష్టంగా ఉన్న బిందువు దగ్గర సమతౌల్యం సంభవిస్తుంది. సాధారణంగా గరిష్ట లాభాన్ని లెక్కించడానికి TC-TR విధానాన్ని అవలంభించరు. కావున లాభనష్టాలును లెక్కించడానికి ఆర్థిక వీత్తలు MC=MR విదానాన్ని పాటిస్తారు. రేఖాచిత్రము 5.4.1 లో చాయా ప్రదేశాన్ని లాభంగా సూచిస్తుంది. Q=5 అయినప్పుడు లాభం అధికమగును.

5.4.2 ఉపాంత వ్యయరేఖ విధానం (Marginal curve Approach)



పటము 5.2

ఈ విధానంలో ఒక సంస్థ సమతౌల్యాన్ని పొందడానికి క్రింది రెండు నింబంధనలను ధృవీకరించాలి.

1. MC = MR

క్రింది ఇవ్వబడిన ఊహాత్మక పరిస్థితిని వరిశీలించుము. హేతుబద్ధమైన అమ్మకందారుడు ఉత్పత్తిస్థాయి వద్ద సమతౌల్యం పొందడు. ఈ బిందువు వద్ద MC = MR గా ఉన్నప్పటికీ అతడు ఉత్పత్తిని కొనసాగించడం వలన అతనికి లాభం పెరుగుతుంది. 1 యూనిట్ కంటే ఎక్కువ ఉత్పత్తి చేసినప్పుడు యూనిట్లు 5 వరకు MC < MR గా ఉండడం వల్ల ఉత్పత్తి దారుడు ఉత్పత్తిని కొనసాగిస్తాడు.

ఉత్పత్తి 5 యూనిట్ల కంటే ఎక్కువైనప్పుడు MC > MR అవుతుంది. అందువలన ఉత్పత్తి దారుడు సమతౌల్యాన్ని పొందలేడు, నష్టం ఏర్పడుతుంది. కావున అతడు గరిష్ట ఆదాయము పొందే బిందువు దగ్గర సమతౌల్యతను పొందిన యెడల MC=MRగా ఉండును. కాబట్టి MC = MR అనునది సమతౌల్యానికి మొదటి నిబంధన అగును. (సూచన: ఈ నిబంధన అవసరమే కానీ తగిన నిబంధన కాదు)

2. *MC* రేఖ *MR* రేఖను క్రింది నుండి ఖండిస్తుంది (తగిన నిబంధన):

సంపూర్ణ పోటీలో ఉన్న ఒక సంస్థ ధర రేఖ క్షితిజ సమాంతరంగా ఉంటుంది. (ఇది సగటు రాబడి రేఖ AR మరియు ఉపాంత రాబడి రేఖ MR అగును. అసంపూర్ణ పోటీలో ఉండే ఒక సంస్థ ధర రేఖ క్షీణిస్తుంది. MC రేఖ U ఆకారంలో ఉంటుంది. ఇది MR రేఖను రెండు బిందువుల వద్ద ఖండిస్తుంది. బిందువు A ను పైనుండి కిందకు, బిందువు B ను కింద నుండి పైకి ఖండించడాన్ని రేఖాచిత్రంలో చూడవచ్చును.

బిందువు B వద్ద సమతౌల్య నిబంధన సంపూర్ణంగా నెరవేర్చబడుతుంది. కాబట్టి, అన్ని మార్కెట్లు సమతౌల్యం పొందడానికి ఈ రెండు నిబంధనలు పాటించాలి. అవి MC = MR మరియు MC రేఖ MR రేఖను క్రింద నుండి పైకి ఖండించాలి.

11th_Economics_Telugu_Medium_Chapter-05.indd 102 06-02-2023 16:04:59

మార్కెట్ నిర్మాణం (Market Structure)



5.5 సంపూర్ణ పోటీ (Perfect Competition)



ఇది ఒక ఆదర్శవంతమైన ఊహాత్మక మార్కెట్. 100% సంపూర్ణ పోటీని చూడలేము. సంపూర్ణ పోటీ మార్కెట్‌లో అధిక సంఖ్యలో కొనుగోలుదార్లు మరియు అమ్మకందార్లు ఉంటారు. ఇక్కడ ఎలాంటి కృత్రిమ పరిమితులు లేకుండా ఒకే ధరకు అమ్మడం, కొనడం జరుగుతుంది. అదే సమయములో మార్కెట్ గురించి సంపూర్ణ పరిజ్ఞానం కొనుగోలుదార్లకు, అమ్మకం దార్లకు ఉంటుంది.

జోన్ రాబిన్‌సన్ ప్రకారం "ప్రతి ఉత్పత్తిదారుని ఉత్పత్తి సంపూర్ణ డిమాండ్ వ్యాకోచత్వాన్ని కలిగి ఉండటమే సంపూర్ణపోటీ".

5.5.1 సంపూర్ణ పోటీ లక్షణాలు (Features of the Perfect Competition)

అ. అత్యధిక సంఖ్యలో కొనుగోలుదార్లు మరియు అమ్మకందార్లు:

అత్యధిక సంఖ్యలో కొనుగోలుదార్లు అనునది మార్కెట్లో ఉండే మొత్తం ఉత్పత్తి వస్తువులతో పోల్చితే ప్రతి కొనుగోలుదారుడు వ్యక్తిగతంగా చాలా చాలా తక్కువ పరిమాణంలో ఉత్పత్తిని కొనుగోలు చేయడాన్ని సూచిస్తుంది. దీనికి అర్థం ఏ ఒక్క కొనుగోలు దారునికి వస్తువు ధరను నిర్ణయించే శక్తి లేదు. అతడు / ఆమె ధరను అంగీకరించేవాడు మాత్రమేకాని ధరను నిర్ణయించేవాడు కాదు. అత్యధిక సంఖ్యలో కొనుగోలుదార్లు అనే పదము మొత్తం ఉత్పత్తిలో ప్రతి అమ్మకందారుని వాటా చాలా చాలా తక్కువ పరమాణంలో ఉండడాన్ని సూచిస్తుంది. దీనికి అర్థం ఏ ఒక్క అమ్మకందారునికి వస్తువు ధరను నిర్ణయించే శక్తి ఉండదు. కొనుగోలుదారునివలెమాదిరిగాఅమ్మకందారుడు కూడా ధరను అంగీకరించేవాడు మాత్రమే కాని ధరను నిర్ణయించేవాడు కాదు.

ఆ. సజాతీయ వస్తువులు మరియు ఒకే ధర:

అమ్మకం మరియు కొనుగోలు చేసే వస్తువులు సజాతీయంగా ఉంటాయి. ఇవి సంపూర్ణ ప్రత్యామ్నాయాలు. అన్ని ఉత్పత్తి వస్తువులు పరిమాణం, ఆకారం, రంగు, నాణ్యత మొదలైన వాటితో ఒకే విధంగా ఉంటాయి. అందువలన మార్కెట్ అంతటా ఒకే విధమైన ధర ఉంటుంది.

ఇ. స్వేచ్ఛా ప్రవేశం మరియు నిష్క్రమణ:

స్వల్ప కాలంలో ఒక సమర్థవంతమైన ఉత్పత్తి దారుడు తక్కువ వ్యయంతో ఉత్పత్తి చేసి అధిక లాభాలను పొందుతాడు. ఇటువంటి లాభాలకు ఆకర్షితులైన కొత్త సంస్థలు పరిశ్రమలలోకి ప్రవేశిస్తాయి. అందువలన సరఫరా పెరిగి ధర తగ్గుతుంది. అసమర్థ ఉత్పత్తి దారుడు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోలేక నష్టాన్ని పొందుతాడు.

11th_Economics_Telugu_Medium_Chapter-05.indd 103 06-02-2023 16:05:02

ఈ విధంగా నష్టాలను పొందే సంస్థలు మార్కెట్ నుండి నిష్క్రమిస్తాయి. ఇది జరిగినప్పుడు మార్కెట్‌లో సరఫరా తగ్గి ధర పెరుగుతుంది. అందువలన మార్కెట్లో ఉన్న సంస్థలు ఎక్కువ లాభాన్ని పొందుతాయి.

ఈ. రవాణా ఖర్చులు ఉండవు

రవాణా ఖర్చులు లేనందువలన మార్కెట్ అంతటా ఒకే విధమైన ధర ఉంటుంది.

ఉ. ఉత్పత్తి కారకాల సంపూర్ణ గమనశీలత:

ఉత్పత్తి కారకాల యొక్క సంపూర్ణ చలనశీలత కారణం వలన ఒకే ధర ప్రాబల్యంలో ఉన్నది. ఉత్పత్తి కారకాలు ఒకే సంస్థ నుండి మరొక సంస్థకు వెళ్ళడానికి పూర్తి స్వేచ్ఛను కలిగి ఉన్నందు వలన ధర సర్దుబాటు చేయబడుతుంది.

ఊ. మార్కెట్ యొక్క సంపూర్ణ పరిజ్ఞానం:

వస్తువు నాణ్యత, ప్రస్తుత ధర మొదలైన వాటిని గురించి కొనుగోలుదార్లకు, అమ్మకందార్లకు సంపూర్ణ పరిజ్ఞానం ఉంటుంది.

ఎ. ప్రభుత్వ జోక్యం ఉండదు:

ముడి సరుకుల సరఫరా మరియు ధరను నిర్ణయించడంలో ప్రభుత్వ జోక్యం ఉండదు.

5.5.2 సంపూర్ణపోటీ స్వల్పకాలంలో సంస్థ సమతౌల్యం (Perfect Competition: Firm's Equilibrium in the Short Run)

స్వల్ప కాలంలో కనీసం కొన్ని ఉత్పత్తి కారకాలు స్థిరమైనవి. సంపూర్ణ పోటీలో సంస్థలు పరిశ్రమలో నిర్ణయించిన ధరను (ఉదా ₹10) అంగీకరించి తమ ఉత్పత్తిని ధరకు తగినట్లు సర్దుబాటు చేస్తారు.

ఉదాహరణకు: $Q_d = 100 - 5P$ మరియు $Q_s = 5P$. సమతౌల్యంలో $Q_d = Q_s$. $\therefore 100-5P=5P$

$100 = 10P$; $100/10 = P$ — Q_d = డిమాండ్

$P = 10$ — P = ధర

$Q_d = 100-5(10)$ — Q_s = సరఫరా

$100-50 = 50$

$Q_s = 5(10)=50$

$\therefore 50 = 50$

స్వల్పకాలంలో సంపూర్ణ పోటీ నందు ఉత్పత్తి మరియు ధర నిర్ణయం



పటం 5.3

SS – మార్కెట్ సరఫరా — DD – మార్కెట్ డిమాండ్

AR – సగటు రాబడి — AC – సగటు వ్యయం

MR – ఉపాంత రాబడి — MC – ఉపాంత వ్యయం

F3JH4

11th_Economics_Telugu_Medium_Chapter-05.indd 104 06-02-2023 16:05:03

రేఖాచిత్రం మూడు పటాలుగా చూపబడింది. ఒక పరిశ్రమ సమతౌల్యాన్ని మొదటి పటం వివరిస్తుంది. మొదటి పటంలో అన్ని సంస్థల డిమాండ్ మరియు సరఫరా శక్తులు కలుసుకొంటాయి. ఇక్కడ స్థిర ధర ₹10 గా నిర్ణయించబడుతుంది. 50 యూనిట్ల ఉత్పత్తి వద్ద పరిశ్రమ సమతౌల్యం పొందుతుంది.

రేఖాచిత్రంలోని రెండవ పటంలో AC రేఖ ధరరేఖ కంటే క్రింది భాగమున ఉన్నది. MC = MR. వద్ద సమతౌల్యం చెందుతుంది. సమతౌల్యంలో ఉత్పత్తి యూనిట్లు 50, ధర ₹10 సగటు వ్యయం AC = ₹8 సగటు రాబడి AR = ₹10 లుగా ఉన్నాయి. ఉత్పత్తి వస్తువుకు నిర్ణయించిన ధర ₹10 వద్ద సంస్థ అధిక లాభాన్ని పొందుతుంది.

మొత్తం రాబడి 50X10=500
మొత్తం వ్యయం 50X8=400
∴ మొత్తం లాభం = రాబడి – వ్యయం
= 500-400=100.

రేఖా చిత్రంలోని మూడవ పటంలో సంస్థ వ్యయరేఖ ధర రేఖకు పైన ఉన్నది. MR=MC వద్ద సంస్థ సమతౌల్యం చెందుతుంది. ప్రస్తుత ధర ₹10 వద్ద 50 యూనిట్లను అమ్మితే సంస్థ నష్టాన్ని పొందుతుంది. (AC>AR) మొత్తం రాబడి 50X10=500. మొత్తం వ్యయం 50X12=600. ∴ మొత్తం నష్టం = 600-500=100.

పరిశ్రమ మార్కెట్లో లాభాన్ని పొందునప్పుడు క్రొత్త సంస్థలు పరిశ్రమలోకి ప్రవేశిస్తాయి. అందువలన వస్తు సరఫరా పెరుగుతుంది. దీని వలన వస్తువు ధర తగ్గుతుంది మరియు ఉత్పత్తి వ్యయం పెరుగుతుంది. దీని ఫలితంగా అసాధారణ లాభం కోల్పోయి నష్టాన్ని పొందుతుంది.

మార్కెట్లో నష్టం ఏర్పడినప్పుడు కొన్ని సంస్థలు పరిశ్రమ నుండి నిష్క్రమిస్తాయి. అందువలన వస్తు సరఫరా తగ్గుతుంది. దీని ఫలితంగా వస్తువు ధర పెరిగి ఉత్పత్తి వ్యయం తగ్గుతుంది. కాబట్టి నష్టం అదృశ్యమై లాభం పొందుతుంది. పరిశ్రమలోకి క్రొత్త సంస్థల ప్రవేశం మరియు నిష్క్రమణ వలన పటంలో చూపినట్లు దీర్ఘకాలంలో సంస్థలు ఎల్లప్పుడూ సాధారణ లాభం పొందుతాయి.



పటం 5.4

5.5.3 సంపూర్ణ పోటీ : దీర్ఘకాలంలో సంస్థ సమతౌల్యం (సాధారణ లాభం) (Perfect Competition: Firm's Equilibrium in the Long Run (Normal Profit))

దీర్ఘకాలంలో అన్ని ఉత్పత్తి కారకాలు చరమైనవి.



పటము 5.5

LAC రేఖ పడవ ఆకారంలో ఉంటుంది. ఇది కొన్ని సగటు వ్యయ రేఖలను కలిగి ఉంటుంది. ఇది చదునైన U ఆకారంలో ఉండే రేఖ. దీనిని ప్రణాళిక రేఖ అని కూడా అందురు. మొదటి అన్ని సంస్థలు సాధారణ లాభాన్ని మాత్రమే పొందుతాయి.

ద్వితీయంగా మార్కెట్లో ఉండే అన్ని సంస్థలు సమతౌల్యంలో ఉన్నవి. దీని వలన నూతన సంస్థలు

11th_Economics_Telugu_Medium_Chapter-05.indd 105 06-02-2023 16:05:03

పరిశ్రమలోకి ప్రవేశించడానికి లేదా ఉన్న సంస్థలు నిష్క్రమించడానికి వీలు లేదు.

డిమాండ్ పెరిగిన తరువాత దీర్ఘకాలిక సరఫరా రేఖ దీర్ఘకాలిక ధరను నిర్ణయించడాన్ని వివరిస్తుంది. స్వల్ప కాలంలో డిమాండ్ పెరగడాన్ని బిందువు 'A' నుండి బిందువు 'B'. కి గల చలనాన్ని బట్టి తెలుసుకోవచ్చును. ధర ₹8 నుండి ₹13, కు పెరిగినప్పుడు సరఫరా 600 నుండి 800 యూనిట్లుకు పెరుగుతుంది. అప్పుడు సంస్థ ఆర్థిక లాభం ధనాత్మకంగా ఉంటుంది. అందువలన నూతన సంస్థలు మార్కెట్‌లోకి ప్రవేశిస్తాయి. దీర్ఘకాలంలో ధర ₹11 కి పడిపోయే వరకు నూతన సంస్థలు ప్రవేశిస్తాయి. అప్పుడు సరఫరా పరిమాణం 1200 యూనిట్లుగా ఉండును. సంస్థ నూతన డిమాండ్ రేఖ, సరఫరా రేఖల ఖండన బిందువు C వద్ద సంస్థ నూతన దీర్ఘకాలిక సమతౌల్యాన్ని చేరుకుంటుంది. క్షీణోప్రాంత ఫలితం ప్రకారం స్వల్పకాలంలో సరఫరా పెంచడం కష్టం. కాబట్టి, పెరిగిన ఉత్పత్తి వ్యయాన్ని పూరించడానికి ధర పెరుగుతుంది. నూతన సంస్థల ప్రవేశం వలన ధర మెల్లగా ₹11 కు తగ్గుతుంది. అప్పుడు ప్రతి సంస్థ ఆర్థిక లాభం శూన్యం అగును.

దీర్ఘకాలంలో సంపూర్ణ పోటీలో సంస్థ ధరను అంగీకరించేదే కాని ధర నిర్ణీత కాదు. ఇది వస్తువు ధరను పరిశ్రమ నుండి తీసుకుంటుంది, మరియు వ్యయరేఖలను రాబడి రేఖలో ఒకదానిపై మరొక్కటి కలిసిపోయి ఉండునట్లు చేస్తుంది.

సంస్థ దీర్ఘకాలిక సమతౌల్యాన్ని పటం 5.4 వివరిస్తుంది. సంపూర్ణ పోటీలో దీర్ఘకాల సమతౌల్యం LAC పై కనిష్ట బిందువు E వద్ద ఉంటుంది. LMC = MR = AR = LAC.

పటం 5.4 లో సగటు వ్యయం సగటు రాబడికి సమానం. చివరికి బిందువు E వద్ద సంస్థ సమతౌల్యాన్ని పొందుతుంది. అప్పుడు ధర ₹8 గాను, ఉత్పత్తి 500 యూనిట్లుగాను ఉంటుంది. (సంఖ్యలు ఊహాత్మకమైనవి) ఈ బిందువు వద్ద సంస్థ సాధారణ లాభాన్ని పొందుతుంది. కావున సంస్థ దీర్ఘకాల సమతౌల్య నిబంధన

ధర = AR=MR = కనిష్ఠ AC

సమతౌల్య బిందువు వద్ద SAC>LAC. అందువలన స్వల్ప కాలిక సమతౌల్యం ధర కంటే దీర్ఘకాలిక సమతౌల్యం ధర తక్కువగా ఉంటుంది. సమకాల సమతౌల్యం ఉత్పత్తి కంటే దీర్ఘకాల సమతౌల్యం ఉత్పత్తి ఎక్కువగా ఉంటుంది.

5.6 అసంపూర్ణ పోటీ (Imperfect Competition)



శ్రీమతి జోన్ రాబిన్సన్
1903 - 1983



ఎడ్వర్డ్ చాంబర్లిన్
1899 - 1967

అసంపూర్ణ పోటీ భావనను 1933 లో ఇంగ్లాండ్‌కు చెందిన శ్రీమతి జోన్ రాబిన్సన్ (1903–1983) మరియు అమెరికాకు చెందిన E.H. చాంబర్లిన్‌లు పరిచయం చేశారు.

ఈ మార్కెట్లో ఒక వ్యక్తిగత సంస్థ ధరను పెంచుటకు లేదా తగ్గించుటకు వీలగును.

నిర్వచనం: అసంపూర్ణ పోటీలో చాలా మంది అమ్మకందార్లు భిన్నమైన వస్తువులను విక్రయిస్తారు. ఇది సంపూర్ణ పోటీ మార్కెట్‌కు ప్రతికూలమైంది. దాని పేరుకు తగినట్లు మార్కెట్‌లో పోటీ ఉంటుంది. అయినప్పటికీ అసంపూర్ణ పోటీగా ఉంటుంది.

వివరణ: అసంపూర్ణపోటీ అనునది వాస్తవ ప్రపంచ పోటీ. ఈ రోజులలో కొన్ని పరిశ్రమలు మరియు అమ్మకం దార్లు మిగులు లాభాన్ని పొందుటకు దీనిని అనుసరిస్తున్నారు. అసంపూర్ణ పోటీ మార్కెట్‌లో

11th_Economics_Telugu_Medium_Chapter-05.indd 106 06-02-2023 16:05:05

అమ్మకందారుడు తన ఇష్టానుసారం ధరను నిర్ణయించి గరిష్ట లాభాన్ని పొందుతాడు.

ఒక అమ్మకందారుడు మార్కెట్‌లో సమీప ప్రత్యామ్నాయములేని వస్తువులను విక్రయించడం వలన వస్తువు ధరను పెంచి గరిష్ట లాభాన్ని పొందుతాడు. అధిక లాభాలు నూతన అమ్మకందార్లను మార్కెట్‌లో ప్రవేశానికి ఆకర్షిస్తాయి, మరియు నష్టాన్ని ఎదుర్కొంటున్న అమ్మకందార్లు మార్కెట్ నుండి చాలా సులభంగా నిష్క్రమిస్తారు.

5.7 ఏకస్వామ్యం (Monopoly)



భారత రైల్వేలు

అర్థం:

ఏకస్వామ్యం Monopoly. అను పదం రెండు గ్రీకు పదాలైన 'Mono' మరియు 'Poly'. అనే పదముల కలయిక నుండి గ్రహింపబడినది. 'Mono'. అంటే 'ఏక' మరియు 'Poly'. అంటే అమ్మకందారుడు అని అర్థం.

దీని ప్రకారం ఏకస్వామ్యం అనునది ఒక వస్తువును మార్కెట్లో ఒక అమ్మకందారుడు మాత్రమే విక్రయిస్తాడు. అందువలన పోటీకి అవకాశం లేదు. (కానీ కొంత మంది ఆర్థిక వేత్తలు ఏకస్వామ్య దారులకు ఎల్లప్పుడూ అవ్యక్త బెదిరింపులు ఉంటాయి అని సూచించారు).

నిర్వచనం:

ఏకస్వామ్యంలో ఒక అమ్మకందారుడు ఒకే రకమైన వస్తువులను అమ్మడం వలన నూతన సంస్థలు మార్కెట్‌లోనికి ప్రవేశించడానికి వీలుకాని నిబంధనలుంటాయి. సమీప ప్రత్యామ్నాయములేని వస్తువులను అమ్మే ఒక అమ్మకందారుడు ప్రాతినిధ్యం వహించే మార్కెట్‌ను ఏకస్వామ్యం అంటారు.

5.7.1 ఏకస్వామ్యం లక్షణాలు (Features of Monopoly)

1. ఒక ఉత్పత్తి దారుడు / అమ్మకందారుడు మాత్రమే ఉంటాడు.
2. ఏకస్వామ్యంలో తయారయ్యే వస్తువుకు సమీప ప్రత్యామ్నాయ వస్తువు లేదు.
3. మార్కెట్‌లోనికి నూతన సంస్థలు ప్రవేశించడానికి వీలులేని నిబంధనలుంటాయి.
4. ఏకస్వామ్యదారుడే ధరను నిర్ణయిస్తాడు.
5. ఏకస్వామ్యదారుడు గరిష్ట లాభం పొందుతాడు.

5.7.2 ఏకస్వామ్యానికి అనుకూల వనరులు (Sources of Monopoly Power)

1. **సహజ ఏకస్వామ్యం:**
   సహజ ముడిసరుకుల యాజమాన్యం వలన లభించే ఏకస్వామ్యం. (ఉదా: బంగారం గనులు (ఆఫ్రికా), బొగ్గు గనులు, నికెల్ (కెనడా) మొదలైనవి).
2. **రాష్ట్ర ప్రభుత్వ ఏకస్వామ్యం:**
   కొన్ని ప్రత్యేకమైన సేవలను ప్రభుత్వమే ఏక పక్షంగా నడిపిస్తుంది. (ఉదా: భారత రైల్వే)
3. **చట్టపరమైన ఏకస్వామ్యం:**
   ఒక ఏకస్వామ్య సంస్థ కొన్ని వస్తువుల రూపకల్పనకు ప్రభుత్వం నుండి రూపకల్పన హక్కులను మరియు వ్యాపార చిహ్నాన్ని పొందవచ్చును. ఇతర సంస్థలు ఆ వస్తువులను అదే విధంగా అమ్మడం చట్టపరంగా నేరం.

5.7.3 ఏకస్వామ్యంలో ధర మరియు ఉత్పత్తి నిర్ణయం (Price & Output Determination Under Monopoly)

ఏకస్వామ్యంలో సంస్థే పరిశ్రమ అగును. కాబట్టి ఏకస్వామ్య సంస్థలో డిమాండ్ రేఖ (లేదా AR రేఖ) క్రిందికి ఏటవాలుగా ఉంటుంది. ఎందుకనగా ధరను తగ్గించినపుడు మాత్రమే ఉత్పత్తి ఎక్కువగా

11th_Economics_Telugu_Medium_Chapter-05.indd 107 06-02-2023 16:05:06



పటం 5.6

అమ్మబడుతుంది. AR రేఖకు క్రింద ఉపాంత రాబడి రేఖ MR అమరి ఉంటుంది (MR<AR)

ఉపాంత వ్యయం కంటే ఉపాంత రాబడి ఎక్కువగా ఉన్నంత కాలం MR>MC. ఏకస్వామ్య దారుడు వస్తు యూనిట్లను తయారు చేసి అమ్ముతాడు.

ఉపాంత రాబడి = ఉపాంత వ్యయమైనపుడు వస్తూత్పత్తి స్థాయిలో సమతౌల్యం ఏర్పడుతుంది. ఈ బిందువుకు పై ఉత్పత్తిదారుడు తనకు నష్టము జరుగునని తెలుసుకొని అమ్మకాన్ని నిలిపివేస్తాడు.

పై రేఖా పటములో 3 యూనిట్ల ఉత్పత్తి అమ్మేవరకు ఉపాంత వ్యయం కంటే ఉపాంతరాబడి ఎక్కువుగా ఉంటుంది. ఏకస్వామ్యములోని సంస్థ ఉపాంతవ్యయం MC ఉపాంత రాబడి MRని సమానమైనపుడు సమతౌల్యం పొందుతుంది. అపుడు ధర 23గా ఉంటుంది.

సమతౌల్యం ఉత్పత్తిలో ఒక ఏకస్వామ్య సంస్థ ఎంత లాభాన్ని పొందినదని తెలుసుకొనుటకు సగటు రాబడి రేఖ మరియు సగటు వ్యయ రేఖలను ఉపయోగించవచ్చును.

సమతౌల్యం వద్ద వస్తూత్పత్తి యూనిట్లు మొత్తం 3 అయిన సగటు రాబడి 23 మరియు సగటు వ్యయం 12.67 లుగా ఉంటుంది.

∴ఒక యూనిట్‌కు లాభం (23-12.67 = 10.33)

మొత్తం లాభం = (సగటు రాబడి – సగటు వ్యయం) × మొత్తం ఉత్పత్తి

= (23 – 12.67) × 3

= 10.33 × 3 = 30.99

5.7.4 ఏకస్వామ్యంలో ధర విచక్షణ (Price Discrimination under monopoly)

సజాతీయ వస్తువును వివిధ వినియోగదారులకు వివిధ ధరలకు అమ్మడాన్ని ఏకస్వామ్య ధర విచక్షణ అందురు. ధరపై సంపూర్ణ పరిజ్ఞానంలేని వినియోగదారులకు ఎక్కువ ధరను, ధరపై సంపూర్ణ పరిజ్ఞానం ఉన్న వినియోగదారులకు తక్కువ ధరను నిర్ణయిస్తారు.

ధర విచక్షణ రకాలు (Types of Price Discrimination)

ధర విచక్షణలో మూడు రకాలు ఉన్నవి. అవి

(i) వ్యక్తిగత విచక్షణ: వివిధ వ్యక్తులకు వివిధ ధరలను నిర్ణయిస్తారు. (ఉదాహరణకు రైల్వేలు ఒకే ప్రయాణానికి వయోవృద్ధులకు టికెట్ల రేటులో రాయితీ ఇవ్వడం)

(ii) ప్రాంత విచక్షణ (మార్కెట్ విచక్షణ): ఒకే వస్తువుకు వివిధ ప్రాంతాలలో వేరు వేరు ధరల నిర్ణయిస్తారు. (ఉదాహరణకు, ఒక పుస్తకాన్ని భారతదేశములో ఒక ధరకు అమ్మితే దానిని విదేశాలలో తక్కువ ధరకు అమ్ముతారు). దీని ప్రకారం చైనా తన వస్తువులను భారత మార్కెట్లలో తక్కువ ధరకు అమ్ముతుంది. దీని ఫలితంగా గడియారం మరియు బొమ్మల పరిశ్రమలు తమ వ్యాపారాన్ని కోల్పోయి మూతబడ్డాయి.

(iii) ఉపయోగాన్ని బట్టి విచక్షణ: ఒక వస్తువు ఉపయోగానికి ఆధారంగా వేరు వేరు ధరలను నిర్ణయిస్తారు. (ఉదాహరణకు తమిళనాడు విద్యుచ్ఛక్తి బోర్డు, గృహ రంగానికి ఉపయోగించే విద్యుచ్ఛక్తికి తక్కువ ధర రేటును మరియు వాణిజ్య మరియు పారిశ్రామిక రంగానికి ఉపయోగించే విద్యుచ్ఛక్తికి ఎక్కువ ధర రేటును నిర్ణయించినది.)

5.7.5 ధర విచక్షణ స్థాయిలు (Degrees of Price Discrimination)

ధర విచక్షణ దాదాపు అన్ని ఏకస్వామ్య మార్కెట్‌లలో వ్యాపించియున్నది. A.C. పిగౌ (Pigou) ప్రకారం ధర విచక్షణలో మూడు స్థాయిలు కలదు.

11th_Economics_Telugu_Medium_Chapter-05.indd 108 06-02-2023 16:05:06

(i) మొదటి స్థాయి ధర విచక్షణ:

కొనుగోలుదారుడు చెల్లించడానికి సిద్ధంగా ఉన్న గరిష్ట ధరను ఏకస్వామ్య దారుడు అధికముగా నిర్ణయిస్తాడు. దీనినే సంపూర్ణ ధర విచక్షణ అని అందురు. ఈ ధర వినియోగదారుని మిగులును పూర్తిగా తుడిచివేస్తుంది. ఇది వినియోగదారుని వద్ద గరిష్ట దోపిడి అవుతుంది. దీనికి జోన్ రాబిన్‌సన్ సంపూర్ణ విచక్షణ ఏకస్వామ్యం అని పేరు పెట్టాడు.

(ii) రెండవ స్థాయి ధర విచక్షణ:

అమ్మకందారుడు తమ వినియోగదారుల మిగులులో కొంత భాగాన్ని మాత్రమే తీసుకొనే విధంగా ధరలను నిర్ణయిస్తాడు. దీనినే అసంపూర్ణ ధర విచక్షణ అని అందురు. జోన్ రాబిన్‌సన్ దీనికి "అసంపూర్ణ విచక్షణ ఏకస్వామ్యం" అని పేరు పెట్టాడు

ఈ స్థాయిలో వినియోగదారులను వివిధ సమూహాలుగా విభజించి ప్రతి సమూహానికి వేరు వేరు ధరలను నిర్ణయిస్తారు. ఉదాహరణకు, సినిమా థియేటర్లలో ఒక సినిమా ప్రదర్శనకు ప్రేక్షకుల వద్ద వివిధ తరగతులకు వేరు వేరు ధరలను వసూలు చేస్తారు. సినిమా థియేటర్లలో మొదటి తరగతిలో మొదటి వరుసకు, రెండవ తరగతిలోని చివరి వరుసకు పెద్ద తేడా ఏమి ఉండదు. కానీ మొదటి మరియు రెండవ తరగతులు ధరలలో వ్యత్యాసం ఉంటుంది.

(iii) మూడవ స్థాయి ధర విచక్షణ:

ఏకస్వామ్యదారుడు మార్కెట్ నంతటిని కొన్ని ఉపమార్కెట్లుగా విభజించి, ప్రతి ఉప మార్కెట్లలో వేరు వేరు ధరలను వసూలు చేస్తాడు. వయస్సు, లింగం మరియు ప్రాంతం ఆధారంగా గ్రూపులు విభజింపబడుతాయి. ఉదాహరణకు రైల్వేలు వయోవృద్ధులకు తక్కువ చార్జీలు వసూలు చేస్తుంది. విద్యార్థులకు మ్యూజియం మరియు ఎగ్జిబిషన్ ప్రవేశ రుసుంలో తగ్గింపు ఇవ్వబడుతుంది.

5.7.6 డంపింగ్ (కుమ్మరించడం) (Dumping)

ఏకస్వామ్యదారుడు తన వస్తూత్పత్తికి స్థానిక మార్కెట్‌లో ఎక్కువ ధరను, విదేశీ మార్కెట్‌లో తక్కువ ధరను వసూలు చేయడాన్ని డంపింగ్ అని అందురు. డంపింగ్ ద్వారా ఒక దేశం తన ఉత్పత్తిని ఇతర దేశాలకు విస్తరిస్తుంది. దీనినే "అంతర్జాతీయ ధర విచక్షణ" అని కూడా అందురు. ఉదాహరణకు భారత ఎలక్ట్రానిక్ మార్కెట్ చైనా ఎలక్ట్రానిక్ వస్తువులతో నింపబడినది.

5.8 ఏకస్వామ్య పోటీ (Monopolistic Competition)

ఏకస్వామ్య పోటీలో అనేక సంస్థలు వేరు వేరు వస్తువులను తయారు చేసి అమ్ముతారు. ఒకే ఉపయోగానికి వాడే వైవిధ్యమైన వస్తువులను తయారు చేసే సంస్థల మధ్య పోటీ ఉంటుంది. కానీ, పోటీ సంపూర్ణంగా ఉంటుంది. ఇతర అమ్మకందార్ల ధర మరియు ఉత్పాదక విధానాలపై ఏ సంస్థ ఎటువంటి ప్రభావాన్ని చూపదు. కాబట్టి ఏకస్వామ్య పోటీ అనునది అధిక సంఖ్యలో సంస్థలు ఒకే రకమునకు చెందిన దగ్గర సంబంధము గల వస్తువులను తయారుచేసి (సజాతీయ వస్తువులు కాదు) అమ్మడాన్ని సూచిస్తుంది.

5.8.1 ఏకస్వామ్య పోటీ లక్షణాలు (Features of monopolistic competition)

ఏకస్వామ్య పోటీ ముఖ్య లక్షణాలు

1. అధిక సంఖ్యలో కొనుగోలుదార్లు మరియు అమ్మకందార్లు ఉంటారు.
2. ఏకస్వామ్య పోటీలో సంస్థనే ధర నిర్ణేతలు. కాబట్టి వారే తమ వస్తువులకు ధరను నిర్ణయిస్తారు.
3. సంస్థలు వైవిధ్యమైన వస్తువులను ఉత్పత్తి చేస్తాయి. ఇది ఏకస్వామ్య పోటీలో ముఖ్యాంశం.
4. పరిశ్రమలోనికి సంస్థలు ప్రవేశించడానికి మరియు నిష్క్రమించడానికి స్వేచ్ఛ ఉంటుంది.

11th_Economics_Telugu_Medium_Chapter-05.indd 109 06-02-2023 16:05:06



5. సంస్థలు తమ ఉత్పత్తి వస్తువుల అమ్మకాలను పెంచుకోవడానికి అమ్మకం వ్యయాన్ని లేదా ఖర్చులను భరించడం ద్వారా ఒకదానితో ఒకటి పోటీపడతాయి.

6. ధరలేని పోటీ (Non – price competition) అనునది ఏకస్వామ్య పోటీలో ఒక ముఖ్య భాగం.

7. ఒక సంస్థ స్వేచ్ఛా విధానాన్ని అనుసరిస్తుంది.

5.8.2 ఏకస్వామ్య పోటీలో ధర మరియు ఉత్పత్తి నిర్ణయం (Price and Output Determination under Monopolistic Competition)

ఏకస్వామ్య పోటీలో ఉన్న సంస్థ MC = MR, అయినప్పుడు మరియు MC రేఖ క్రింద నుండి MR రేఖను ఖండించినప్పుడు సమతౌల్యాన్ని సాధిస్తుంది. MR కంటే MC. తక్కువైనప్పుడు అమ్మకందారుడు తమ ఉత్పత్తిని విస్తరించుట వలన లాభదాయకంగా ఉంటుంది.

ఏకస్వామ్య పోటీ మార్కెట్‌లో

(1) డిమాండ్ రేఖ క్రిందకు ఏటవాలుగా ఉంటుంది.

(2) సమీప ప్రత్యామ్నాయాలు ఉంటాయి.

(3) డిమాండ్ రేఖ (సగటు రాబడి రేఖ) వ్యాకోచత్వాన్ని కలిగి ఉంటుంది.

ఏకస్వామ్య పోటీలో వివిధ సంస్థలు వైవిధ్యమైన వస్తువులను ఉత్పత్తి చేసి వేరు వేరు ధరలకు విక్రయిస్తాయి. ఏకస్వామ్య పోటీలో ఉండే ప్రతి సంస్థ క్రింది చర్యల ద్వారా సమతౌల్యాన్ని సాధిస్తుంది.

1. ధర మరియు ఉత్పత్తి 2. ఉత్పత్తి సర్దుబాటు 3. అమ్మకం వ్యయాన్ని సర్దుబాటు చేయడం.

స్వల్ప కాలిక సమతౌల్యం (Short-run equilibrium):

ఏకస్వామ్య పోటీలో ఉన్న ఒక సంస్థ ధర – ఉత్పత్తి స్థాయి సమతౌల్యాన్ని ఏ విధంగా సాధిస్తుంది? ఇచ్చట MC=MR. అయినప్పుడు సంస్థ గరిష్ట లాభాన్ని పొందుతుంది.

పటం 5.7 నుండి 'OM' సమతౌల్యం ఉత్పత్తి 'OP' సమతౌల్యం ధర 'OMQP'. మొత్తం రాబడి 'OMRS'. మరియు ∴ మొత్తం వ్యయం అగును. కాబట్టి మొత్తం లాభం 'PQRS'. ఇది స్వల్ప కాలంలో అత్యంత సాధారణ లాభం అగును.

కానీ భిన్నమైన రాబడి మరియు వ్యయ పరిస్థితులలో ఏకస్వామ్య పోటీలో ఉన్న సంస్థలు నష్టాన్ని పొందవచ్చును.
పటంలో చూపిన విధంగా AR మరియు MR రేఖలు ఎక్కువ వ్యాకోచత్వాన్ని కలిగి ఉంటాయి.



పటం 5.7

MC = MR అయినప్పుడు మరియు MC. క్రింద నుండి MR ను ఖండించినప్పుడు 'E', బిందువు వద్ద సమతౌల్యం ఏర్పడుతుంది.

సమతౌల్యం ఉత్పత్తి OM మరియు సమతౌల్యం ధర OP క్రింది పటము 5.8 లో సంస్థ

11th_Economics_Telugu_Medium_Chapter-05.indd 110 06-02-2023 16:05:08

యొక్క మొత్తం రాబడి OMQP సంస్థ యొక్క మొత్తం వ్యయం OMLK మరియు సంస్థ నష్టము PQLK ఈ సంస్థ స్వల్పకాలంలో నష్టాన్ని పొందుతుంది.



పటం 5.8

సంస్థ మరియు సమూహాల సమతౌల్యం యొక్క దీర్ఘకాలిక సమతౌల్యం (Long-Run Equilibrium of the Firm and the Group Equilibrium)

స్వల్ప కాలంలో ఏకస్వామ్య పోటీలో ఉన్న సంస్థ అత్యంత సాధారణ లాభం లేదా నష్టాన్ని పొందుతుంది. కానీ దీర్ఘకాలంలో పరిశ్రమలోనికి నూతన సంస్థల ప్రవేశం వలన ముందు నుండి పరిశ్రమలో ఉన్న సంస్థల అత్యంత సాధారణ లాభాలు తుడిచిపెట్టుకుపోతాయి. నూతన సంస్థల ప్రవేశం మరియు నష్టపోయిన సంస్థల నిష్క్రమణ ఫలితంగా పరిశ్రమలో ఉండే సంస్థలు సాధారణ లాభం పొందుతాయి.

దీర్ఘకాలంలో ప్రత్యామ్నాయాలు అందుబాటులో ఉండడం వలన AR రేఖ మరింత వ్యాకోచత్వాన్ని కలిగి ఉంటుంది. కాబట్టి సంస్థలు సాధారణ లాభాన్ని మాత్రమే పొందుతాయి.

పటంలో బిందువు 'E'. వద్ద సమతౌల్యం ఏర్పడింది.సమతౌల్యం ఉత్పత్తి 'OM' మరియు సమతౌల్యం ధర 'OP'. సమతౌల్యం ఉత్పత్తి వద్ద సగటు రాబడి 'MQ' మరియు సగటు వ్యయం



పటం 5.9

కూడా 'MQ'. లు అగును. అందువల్ల దీర్ఘకాలిక ఏకస్వామ్య పోటీలో AR=AC మరియు MC=MR. అయినప్పుడు సమతౌల్యం ఏర్పడుతుంది. ఇది సంస్థ సాధారణ లాభం పొందడాన్ని సూచిస్తుంది. AR రేఖ దీర్ఘకాలిక సగటు వ్యయరేఖ (LAC) కి 'Q'. బిందువు వద్ద స్పర్శరేఖ అగును.

స్వల్ప కాలిక సమతౌల్యానికి గల ఏకైక నిబంధన	: $MC = MR$.
దీర్ఘకాలిక సమతౌల్యానికి గల రెండు నిబంధనలు	: $MC = MR$ మరియు $AC = AR$.

5.8.3 ఏకస్వామ్య పోటీలో వ్యర్థ వ్యయాలు (Wastes of Monopolistic Competition)

సాధారణంగా ఏకస్వామ్య పోటీలో ఐదు రకాలు వ్యర్థాలున్నాయి.

1. **వృధా చేయబడిన సామర్థ్యం:** ఉపయోగించని సామర్థ్యం అనునది అభిలషణీయ ఉత్పత్తికి, వాస్తవ ఉత్పత్తికి మధ్యగల వ్యత్యాసమే అగును. దీర్ఘ కాలంలో ఏకస్వామ్య సంస్థ ఉద్దేశ పూర్వకంగానే కనిష్ఠ సగటు వ్యయానికి అనుగుణంగా అభిలషణీయ ఉత్పత్తి కంటే తక్కువ ఉత్పత్తిని చేస్తుంది. ఈ చర్య కృత్రిమ

11th_Economics_Telugu_Medium_Chapter-05.indd 111 06-02-2023 16:05:08

కరువును సృష్టించి ధరను పెంచుతుంది. ఏకస్వామ్య పోటీలో ఇది అధిక సామర్థ్యానికి దారితీసి వృధాచేయబడుతుంది. పటం 5.9 లో MF పరిమాణం ఉత్పత్తి ఉపయోగించని సామర్థ్యాన్ని సూచిస్తుంది. OF పరిమాణం ఉత్పత్తి చేయబడితే సమాజానికి తక్కువ ధరలో ఎక్కువ ఉత్పత్తి వస్తువులు లభిస్తాయి.

2. **నిరుద్యోగం:** ఏకస్వామ్య పోటీలో సంస్థలు అభిలషణీయ ఉత్పత్తి కంటే తక్కువ ఉత్పత్తి చేస్తాయి. దాని ఫలితంగా ఉత్పాదక సామర్థ్యం పూర్తి స్థాయిలో ఉపయోగించబడదు. ఇది మానవ వనరుల నిరుద్యోగితకు దారితీస్తుంది.

3. **ప్రకటన:** ఏకస్వామ్య పోటీలో పోటీ కారణముగా ప్రకటనల కొరకు ఎక్కువ ఖర్చు చేయబడుతుంది. వ్యర్థ మరియు పోటీ ప్రకటనల వలన వినియోగదారులు అధిక ధరను చెల్లించాల్సి ఉంటుంది. ప్రకటనలలో ఉత్పత్తి గురించి ఇవ్వబడే తప్పుడు సమాచారం వలన వినియోగదారులు మోసపోవడం కూడా జరుగుతుంది.

4. **అనేక రకాల వైవిధ్య వస్తువులు:** ఏకస్వామ్య పోటీలో అనేక రకముల వస్తువులను పరిచయం చేయడం మరొక వ్యర్థం. వస్తువులు పరిమాణం, ఆకారం, శైలి మరియు రంగులలో తేడాలుంటాయి. సబబైన వైవిధ్య వస్తువులు సరిపోతాయి. ఎక్కువ రకాల వస్తువులను తక్కువ పరిమాణంలో ఉత్పత్తి చేయడానికి బదులుగా తక్కువ రకాల వస్తువులను అధిక పరిమాణంలో ఉత్పత్తి చేయడం ద్వారా యూనిట్ ఉత్పత్తికయ్యే వ్యయం తగ్గుతుంది.

5. **అసమర్థవంతమైన సంస్థలు:** ఏకస్వామ్య పోటీలో అసమర్థవంతమైన సంస్థలు ఉపాంత వ్యయం కంటే అధిక ధరను వసూలు చేస్తారు. ఇటువంటి అసమర్థవంతమైన సంస్థలను పరిశ్రమ నుండి బయటకు వెలివేయాలి. కానీ బావోద్వేగం కారణంగా కొనుగోలుదార్లు ఇటువంటి వస్తువులను కొనడం వలన అసమర్థ సంస్థలు పరిశ్రమలో కొనసాగుతున్నాయి. సమర్థవంతమైన సంస్థలు వినియోగదారులను ఆకర్షించడానికి ఆకర్షణీయమైన ప్రకటనలకు తగినంత ఖర్చు చేయుటలేదు. అందువలన సమర్థవంతమైన సంస్థలు అసమర్థవంతమైన సంస్థలను పరిశ్రమ నుండి తరిమికొట్టలేవు. 2017 వ సం॥లో నోబెల్ బహుమతి పొందిన రిచర్డ్ థైలర్ చెప్పినట్లు, వాస్తవంగా వినియోగదారులు హేతుబద్ధంగా (తెలివిగా) ఆలోచించకుండా ఎక్కువగా భావోద్వేగానికి గురవుతారు. హేతుబద్ధమైన నిర్ణయాలు మనస్సు ద్వారా తీసుకొనబడుతాయి. భావోద్వేగమైన నిర్ణయాలు హృదయము ద్వారా తీసుకొనబడుతాయి.

కొనుగోలుదారు ఏకస్వామ్యం *(Monopsony)*

వస్తువు లేదా సేవను కొనుగోలు చేయడానికి ఏకైక కొనుగోలుదారుడు మాత్రమే ఉండే మార్కెట్ నిర్మాణాన్ని కొనుగోలుదారు ఏకస్వామ్యం అని అందురు. ఇక్కడ కొన్ని వస్తువులకు ఒకే ఒక వాడుకదారుడు మాత్రమే ఉండటం వలన మార్కెట్‌లో కొనుగోలుదారుడు ఆ వస్తువుపై ఏకస్వామ్య శక్తిని కలిగి ఉంటాడు.

ఏకస్వామ్యం మరియు కొనుగోలుదారు ఏకస్వామ్యం సారూప్యతను కలిగి ఉన్నప్పటికి కొనుగోలుదారు ఏకస్వామ్యం సరఫరా వైపు కాకుండా డిమాండ్ వైపు మార్కెట్ శక్తిని కలిగి ఉంటాడు.

ద్వైపాక్షిక ఏకస్వామ్యం *(Bilateral Monopoly)*

ద్వైపాక్షిక ఏకస్వామ్యం అనేది మార్కెట్‌లో ఒక ఉత్పత్తిదారుడు (ఏకస్వామ్యదారుడు) ఉత్పత్తి చేసిన వస్తువుకు ఒక కొనుగోలుదారుడు (ఏకస్వామ్య కొనుగోలుదారుడు) మాత్రమే ఉంటాడు.

11th_Economics_Telugu_Medium_Chapter-05.indd 112 06-02-2023 16:05:09

5.9 ద్విదాధిపత్యం (Duopoly)

పరిమిత స్వామ్యంలోని ప్రత్యేక విభాగమే ద్విదాధిపత్యం, ఇక్కడ ఇద్దరు అమ్మకందార్లు మాత్రమే ఉంటారు. ఇద్దరు అమ్మకందార్లు పూర్తిగా స్వతంత్రులు మరియు వారి మధ్య ఎటువంటి ఒప్పందం ఉండదు. ఇద్దరూ స్వతంత్రులుగా ఉన్నప్పటికీ ఒకరి ధర మరియు ఉత్పత్తిలో మార్పు మరొకరిని ప్రభావితం చేస్తుంది. ఒక అమ్మకందారుడు తన కార్యకలాపాల ద్వారా మరొక అమ్మకందారుడు ప్రభావితం కాడని ఊహించుకొని తన సొంత ధరను నిర్ణయిస్తాడు.

5.9.1 ద్విదాధిపత్యం లక్షణాలు (Characteristics of Duopoly)

1. ప్రతి అమ్మకందారుడు తన పోటీదారుని ఉద్దేశం మరియు చర్యల గురించి సంపూర్ణ అవగాహన కలిగి ఉంటాడు.
2. అమ్మకందారులు ఇద్దరూ కలిసి ఒక ఒప్పందానికి రావచ్చును. (వారు వస్తువుల అమ్మకానికి సంబంధించిన అన్ని విషయాలపై ఒప్పందం చేసుకోవచ్చును).
3. వారు ఆధిపత్యం యొక్క అభివృద్ధి భావం అతి తీవ్రమైన పోటీలోకి ప్రవేశించవచ్చును.
4. ఉత్పత్తి వస్తువులలో వైవిధ్యం ఉండదు.
5. అధిక లాభాలను అర్జించాలనే ఉద్దేశంతో వారి ఉత్పత్తికి వారే ధరను నిర్ణయిస్తారు.

5.10 పరిమితస్వామ్యం (Oligopoly)

పరిమితస్వామ్యం మార్కెట్‌లో కొన్ని సంస్థలు సజాతీయ లేదా విజాతీయ వస్తువులను ఉత్పత్తిచేస్తాయి. ఉదాహరణకు చమురు మరియు వాయువు. పరిమితస్వామ్యం పోటీలో ఎన్ని సంస్థలు ఉన్నాయో చెప్పడం చాలా కష్టం. మార్కెట్‌లో కొన్ని



సంస్థలు మాత్రమే ఉన్నందు వలన ఒక సంస్థ యొక్క చర్య ఇతర సంస్థలపై ప్రభావము చూపే అవకాశం ఉన్నది.

5.10.1 పరిమితస్వామ్యం లక్షణాలు (Features of Oligopoly)

1. **కొన్ని పెద్ద సంస్థలు:**
   చాలా కొన్ని పెద్ద సంస్థలు మార్కెట్ డిమాండ్‌లో అధిక భాగాన్ని ఉత్పత్తి చేయడం ద్వారా మొత్తం మార్కెట్‌ని నియంత్రిస్తుంది.
2. **సంస్థలు పరస్పరం ఆధారపడుట:**
   ఒక సంస్థ ధర మరియు నాణ్యత నిర్ణయాలు పోటీ సంస్థ ధర మరియు నాణ్యతలపై ఆధారపడి ఉంటాయి.
3. **సమూహ ప్రవర్తన:**
   పరిమితస్వామ్యం పోటీలో ఉండే సంస్థలు పరస్పర సహకార ప్రాముఖ్యతను గ్రహిస్తాయి.
4. **ప్రకటన వ్యయం:**
   పరిమితస్వామ్యదారుడు ప్రకటనలు ఇవ్వడం లేదా వస్తువు నాణ్యతను మెరుగుపరచడం ద్వారా అమ్మకాలను అధికరిస్తాడు.
5. **ఉత్పత్తి స్వభావం:**
   సంపూర్ణ పరిమితస్వామ్యం అనునది సజాతీయ వస్తువు ఉత్పత్తిని, అసంపూర్ణ పరిమితస్వామ్యం అనునది విభిన్న వస్తువుల ఉత్పత్తిని సూచిస్తుంది.
6. **ధర దృఢత్వం:**
   ఈ మార్కెట్‌లో ధరలను మార్చడం కష్టం. పరిమితస్వామ్యంలోని సంస్థలు పోటీ సంస్థలు ప్రతి చర్యల భయం వలన ధరలను మార్చవు.

11th_Economics_Telugu_Medium_Chapter-05.indd 113 06-02-2023 16:05:10

5.11

వివిధ మార్కెట్‌ల యొక్క లక్షణాలను పోల్చుట

వ. సం	లక్షణాలు	సంపూర్ణ పోట	ఏకస్వామ్యం	ఏకస్వామ్య పోటీ
1	**ఉత్పత్తి దారులు / అమ్మకందారుల సంఖ్య**	అసంఖ్యాకం	ఒక్కరు మాత్రమే	అధికం
2	**ఉత్పత్తి స్వభావం**	సజాతీయమైనవి. సంపూర్ణ ప్రత్యామ్నాయాలు	ఏకైకం (సమీప ప్రత్యామ్నాయాలు లేవు)	వైవిధ్యమైన ఉత్పత్తి (సమీప ప్రత్యామ్నాయ వస్తువు)
3	**ధరపై నియంత్రణ**	ధరను అంగీకరించే వాడు	ధరను నిర్ణయించువాడు	బ్రాండ్ విశ్వాసానికి అనుగుణంగా కొంత నియంత్రణ
4	**ప్రవేశం / నిష్క్రమణ**	స్వేచ్ఛా	ప్రవేశానికి అడ్డంకులు	స్వేచ్ఛా
5	**లాభం**	స్వల్ప కాలంలో అసాధారణ లాభం / నష్టం దీర్ఘకాలంలో అసాధారణ లాభం.	ఏకస్వామ్య లాభం	స్వల్ప కాలంలో అసాధారణ లాభం, దీర్ఘకాలంలో సాధారణ లాభం
6	**మార్కెట్ పరిజ్ఞానం**	లాభం.	సంపూర్ణం	పాక్షికం
7	**AR రేఖలు**	X అక్షానికి సమాంతరంగా ఉంటుంది సంపూర్ణ వ్యాకోచత్వం	క్రిందకు వాలుతుంది ఎక్కువ వ్యాకోచత్వం	ఏటవాలు (అత్యధిక అవ్యాకోచత్వం)
8	**పరిమాణం**	చాలా ఎక్కువ	సంపూర్ణ పోటీతో పోలిస్తే తక్కువ	గణనీయమైనది
9	**ధర**	ఒకే ధర మరియు తక్కువ	అధిక	మితమైన మరియు విభిన్న ధరలు
10	**మార్కెట్ శక్తి**	లేదు	సంపూర్ణమైనది	పరిమితం

11th_Economics_Telugu_Medium_Chapter-05.indd 114 06-02-2023 16:05:10

5.12 ముగింపు (Conclusion)

ఈ అధ్యాయంలో మార్కెట్ నిర్మాణం విభిన్న మార్కెట్‌ల లక్షణాలు మరియు వివిధ రూపాలను గురించి వివరించబడింది. సాధారణంగా మార్కెట్‌ను సంపూర్ణ మార్కెట్ మరియు అసంపూర్ణ మార్కెట్ అని విభజింపబడింది. అసంపూర్ణ మార్కెట్‌లో ఏకస్వామ్యం, ఏకస్వామ పోటీ, ద్విదాధిపత్యం, కొనుగోలుదారు ఏకస్వామ్యం మొదలైనవి ఉన్నాయి. దీర్ఘకాలంలో సంస్థలు సాధారణ లాభాన్ని పొందుతాయి. అసంపూర్ణ మార్కెట్‌లో అమ్మకందారులు ఏకస్వామ్యం శక్తి స్థాయికి అనుగుణంగా అధిక లాభాలను పొందుతారు.

పదకోశం (Glossary)

- **సమతౌల్యం** : ఒక సంస్థ ఆర్థికపరమైన విరామస్థితిని తెలియజేస్తుంది.
- **సమతౌల్య ధర** : ఏ ధర వద్దయితే వస్తువు సరఫరా డిమాండ్ సమానంగా ఉంటాయో ఆ ధరను సమతౌల్య ధర అని అందురు.
- **సంస్థ** : ఉత్పత్తి కారకాలను ఉపయోగించి ఉత్పత్తి మరియు అమ్మకాలు చేసే ఒక సంస్థ.
- **దీర్ఘకాలం** : దీర్ఘకాలంలో ఉత్పత్తికి ఉపయోగించే అన్ని కారకాలు చర కారకాలే.
- **ఉపాంత వ్యయం** : అదనంగా ఒక వస్తు యూనిట్‌ని ఉత్పత్తి చేస్తే మొత్తం వ్యయంలో వచ్చే మార్పు.
- **ఉపాంత రాబడి** : అదనంగా ఒక యూనిట్‌ను అమ్మితే వచ్చే ఆదాయమే ఉపాంత రాబడి.
- **ఏకస్వామ్యదారుడు** : మొత్తం ఉత్పత్తిని నియంత్రించే ఒకే అమ్మకందారుడు అతనమ్మే వస్తువుకు సమీప ప్రత్యామ్నాయాలు ఉండవు.
- **ధరను నిర్ణయించేవాడు** : మార్కెట్‌లో తన వస్తువుకి ధరను నిర్ణయించే శక్తి గల సంస్థ.
- **ధరను అంగీకరించేవాడు** : పరిశ్రమలో నిర్ణయించిన ధరను అంగీకరించే సంస్థ.

నమూనా ప్రశ్నలు

భాగం-అ సరియైన సమాధానమును ఎన్నుకొనుము.

1. ఈ క్రింది మార్కెట్లలలో ఏ మార్కెట్టు నిర్మాణములో ధర తక్కువుగా ఉండునని ఊహించబడినది?
   - అ. సంపూర్ణ పోటీ
   - ఆ. ఏకస్వామ్యం
   - ఇ. ద్విదాధిపత్యం
   - ఈ. పరిమితస్వామ్యం

2. ఒక సంస్థ సమతౌల్య స్థితి అనునది .....
   - అ. MC = MR
   - ఆ. MC > MR
   - ఇ. MC < MR
   - ఈ. MR = ధర

3. క్రింది వాటిలో ఏకస్వామ్య పోటీ లక్షణము ఏది?
   - అ. ఒక అమ్మకందారుడు
   - ఆ. కొంత మంది అమ్మకందారు
   - ఇ. వస్తు వైవిధ్యం
   - ఈ. ప్రవేశం లేదు

4. ఏకస్వామ్య సంస్థ స్వల్పకాలంలో ..... ను పొందుతుంది.
   - అ. సాధారణ లాభం
   - ఆ. నష్టం
   - ఇ. అధిక లాభం
   - ఈ. అధిక నష్టం

5. క్రింది వాటిలో అదనపు సామర్థ్యం లేనిది .....
   - అ. ఏకస్వామ్యం
   - ఆ. ఏకస్వామ్య పోటీ
   - ఇ. పరిమితస్వామ్యం
   - ఈ. సంపూర్ణ పోటీ

6. సంస్థ ఎప్పుడు లాభాన్ని పొందుతుంది .....
   - అ. TR < TC
   - ఆ. TR - MC
   - ఇ. TR > TC
   - ఈ. TR = TC



7. ధరకు మరియొక్క పేరు .....
   - అ. సగటు రాబడి
   - ఆ. ఉపాంత రాబడి
   - ఇ. మొత్తం రాబడి
   - ఈ. సగటు వ్యయం

8. ఏ రకమైన మార్కెట్‌లో, AR మరియు MR సమానం .....
   - అ. ద్విదాధిపత్యం
   - ఆ. సంపూర్ణ పోటీ
   - ఇ. ఏకస్వామ్య పోటీ
   - ఈ. పరిమితస్వామ్యం

9. ఏకస్వామ్యంలో, MR రేఖ రేఖకు క్రింద ఉంటుంది .....
   - అ. TR
   - ఆ. MC
   - ఇ. AR
   - ఈ. AC

10. సంపూర్ణ పోటీలో ఊహాత్మకమైంది .....
    - అ. విలాస వస్తువులు
    - ఆ. ఉత్పత్తిదారుని వస్తువులు
    - ఇ. వైవిధ్యమైన వస్తువులు
    - ఈ. సజాతీయ వస్తువులు

11th_Economics_Telugu_Medium_Chapter-05.indd 116 06-02-2023 16:05:11

11. గ్రూపు సమతౌల్యం అధ్యయించునది .....

అ. ఏకస్వామ్య పోటీ

ఆ. ఏకస్వామ్యం

ఇ. ద్విదాధిపత్యం

ఈ. స్వచ్ఛమైన పోటీ

12. ఏకస్వామ్య పోటీ ముఖ్య లక్షణం .....

అ. ఒకే విధమైన వస్తువు ఉత్పత్తి

ఆ. అమ్మకం ధర

ఇ. ఒకే అమ్మకందారుడు

ఈ. ఒకే కొనుగోలు దారుడు

13. ఏకస్వామ్య పోటీ అనునది .....

అ. పరిమితస్వామ్యం

ఆ. ద్విదాధిపత్యం

ఇ. అసంపూర్ణ పోటీ

ఈ. ఏకస్వామ్యం

14. క్రింది వాటిలో ధర నాయకత్వం వహించునది .....

అ. సంపూర్ణ పోటీ

ఆ. ఏకస్వామ్యం

ఇ. ద్విదాధిపత్యం

ఈ. ఏకస్వామ్య పోటీ

15. ధర విచక్షణ ఎల్లప్పుడూ ..... కు దారితీస్తుంది.

అ. ఉత్పత్తి పెరుగుదల

ఆ. అధిక లాభం

ఇ. వేరువేరు ధరలు

ఈ. ఆ మరియు ఇ

16. ఏకస్వామ్య పోటీలో సగటు రాబడి రేఖ .....

అ. సంపూర్ణ అవ్యాకోచం

ఆ. సంపూర్ణ వ్యాకోచం

ఇ. సాపేక్ష వ్యాకోచం

ఈ. ఏకత్వ వ్యాకోచం

17. సంపూర్ణ పోటీలో సంస్థ డిమాండ్ రేఖ యొక్క ఆకారం .....

అ. నిటారుగా

ఆ. క్షితిజ సమాంతరం

ఇ. ఋణాత్మక వాలు

ఈ. ధనాత్మక వాలు

18. ఏ రకమైన మార్కెట్‌లో పోటీ ఉండదు

అ. సంపూర్ణ పోటీ

ఆ. ఏకస్వామ్యం

ఇ. ద్విదాధిపత్యం

ఈ. పరిమితస్వామ్యం

19. క్రింది వాటిలో ఏ మార్కెట్‌లో వినియోగదారులు ఎక్కువ దోపిడీకి గురవుతున్నారు.

అ. సంపూర్ణ పోటీ

ఆ. ఏకస్వామ్యం

ఇ. ఏకస్వామ్య పోటీ

ఈ. పరిమితస్వామ్యం

20. అమ్మకం వ్యయానికి ఉదాహరణ .....

అ. ముడిసరుకుల వ్యయం

ఆ. రవాణా వ్యయం

ఇ. ప్రకటన వ్యయం

ఈ. కొనుగోలు వ్యయం

సమాధానాలు (భాగం - అ)

1	2	3	4	5	6	7	8	9	10
అ	అ	ఇ	ఇ	ఈ	ఇ	అ	ఆ	ఇ	ఈ
11	12	13	14	15	16	17	18	19	20
అ	ఆ	ఇ	ఇ	ఈ	ఇ	ఆ	ఆ	ఆ	ఇ

భాగం - ఆ ఈ క్రింది ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యములలో సమాధానములు వ్రాయుము

21. "మార్కెట్" ను నిర్వచింపుము.

22. ధరను అంగీకరించువాడు ఎవరు?

23. స్వచ్ఛమైన పోటీ ముఖ్య లక్షణాలను తెలుపుము.

24. అమ్మకం వ్యయం అనగానేమి?

25. క్రింది వాటికి సంస్థ యొక్క డిమాండ్ రేఖ గీయుము

అ) సంపూర్ణ పోటీ ఆ) ఏకస్వామ్యం

26. ఏవైనా రెండు రకముల ధర విచక్షణలను పేర్కొనుము.

27. "అదనపు సామర్థ్యం"ను నిర్వచింపుము

భాగం - ఇ ఈ క్రింది ప్రశ్నలకు సమాధానమును ఒక పేరాలో వ్రాయుము?

28. మార్కెట్ లక్షణాలు ఏవి?

29. సంపూర్ణ పోటీ మరియు ఏకస్వామ్యంలో పోటీదారుల ప్రవేశ స్వభావాన్ని వివరించుము.

30. ధర విచక్షణలోని స్థాయిలను వివరించుము.

31. అమ్మకం వ్యయం యొక్క అర్థాన్ని తగిన ఉదాహరణతో వివరించుము.

32. సంపూర్ణ పోటీ మరియు ఏకస్వామ్య పోటీ మధ్య గల సారూప్యతలను పేర్కొనుము.

33. సంస్థ మరియు పరిశ్రమ మధ్యగల తేడాలను వ్రాయుము.

34. ద్విదాధిపత్యం యొక్క లక్షణాలను పేర్కొనుము.

భాగం - ఈ ఈ క్రింది ప్రశ్నలకు ఒక పేజిలో సమాధానములు వ్రాయుము?

35. సంపూర్ణ పోటీ లక్షణాలను వివరించుము.

36. సంపూర్ణ పోటీలో ధర మరియు ఉత్పత్తిని ఏ విధంగా నిర్ణయించబడుతుంది.

37. పరిమితస్వామ్యం లక్షణాలను వివరించుము.

38. ఏకస్వామ్యంలో ధర మరియు ఉత్పత్తిని నిర్ణయించడాన్ని వివరించుము.

11th_Economics_Telugu_Medium_Chapter-05.indd 118 06-02-2023 16:05:11

కార్యాచరణ - 1

తరగతిని ఐదు గ్రూపులుగా విభజించుము. ప్రతి గ్రూపుకి ఒక్కొక్క మార్కెట్ నిర్మాణాన్ని కేటాయించుము,మొదటి గ్రూపు - సంపూర్ణ పోటీ, రెండవ గ్రూపు - ఏకస్వామ్యం, మూడవ గ్రూపు - పరిమిత స్వామ్యం, నాల్గవ గ్రూపు - ద్విదాధిపత్యం మరియు ఐదవ గ్రూపు - ఏకస్వామ్య పోటీ, ఇప్పుడు ప్రతి విద్యార్థి మార్కెట్ నిర్మాణంలో ఉన్నటువంటి వ్యాపారం లేదా సంస్థ లేదా విక్రయదారుడిని గుర్తించాలి, ప్రతి విద్యార్థి క్రింది అంశాలను పూర్తి వివరాలను ఇవ్వాలి

1. మార్కెట్ నిర్మాణము యొక్క పేరు
2. వ్యాపారం పేరు
3. పరిశ్రమ
4. మార్కెట్ నిర్మాణ పరిస్థితులను గుర్తించుట
5. ఒక నిర్ధిష్ట వస్తువు యొక్క ధర ఎంత? ధర ఒకే విధంగా ఉన్నదా లేక వేర్వేరుగా ఉన్నదా?
6. ధర లేని పోటీ ఉన్నదా?

కార్యాచరణ - 2

తమిళనాడు లేదా భారతదేశంలో టీవి మరియు మొబైల్ పోన్‌లను ఉత్పత్తి / అమ్మకము చేయు సంస్థల సంఖ్యను కనుగొనుము.

సంప్రదింపు గ్రంథాలు

1. Roger Leroy Miller " Economics today The Micro view " , Addition Wesley , 15th edition, 2010 .
2. Irvin B. Tucker, " Economics for Today ", South Western Cengage learning, 6th edition, 2010.
3. K.K. Dewett, M.H. Navalur, " Modern Economic Theory " , S. Chand, 23rd edition, 2010.
4. H.L. Ahuja, " Principles of Micro Economics ", Publisher S. Chand , 22nd edition, 2016.
5. Sankaran, " Micro Economics ",
6. Micro Economics (Principles, Applications and tools) by-Arthur O' Sullivan, Steven Sheffrin, Stephen Perez, Pearson

Websites

1. www.economicsconcepts.com
2. www.microeconomicsnotes.com
3. www.economicsdiscussion.net

11th_Economics_Telugu_Medium_Chapter-05.indd 119 06-02-2023 16:05:11



అంతర్జాల కృత్యము

మార్కెట్ సమతౌల్యం

ఈ కృత్యం ద్వారా డిమాండ్ పరిమాణం మరియు సరఫరా పరిమాణముల సమతౌల్యాన్ని గురించి నేర్చుకొంటాం.



మెట్టు:

- బ్రౌజర్‌ను తెరచి ఇవ్వబడిన URL ను టైపు చేయండి (లేదా) QR కోడ్‌ని స్కాన్ చేయండి
- "XI STD ECONOMICS" అనే జియోజిబ్రా పని పుస్తకం కనిపిస్తుంది. అక్కడ అనేక పని కాగితాలు ఆర్థిక శాస్త్రం గురించి ఇవ్వబడి ఉంటాయి. వాటిలో "Market Equilibrium" ని తెరవండి
- అక్కడ రెండు సమీకరణాలు ఉంటాయి. అవి 1) డిమాండ్ పరిమాణం QD 2) సరఫరా పరిమాణం QS రెండు సమీకరణాలను రేఖా చిత్రంలో సరళరేఖలుగా ఉన్నాయి. రెండు రేఖల ఖండన బిందువు E ని పరిశీలించుము.
- ఖండన బిందువుని "మార్కెట్ సమతౌల్యం" అని అందురు. ఆ బిందువు వద్ద QD మరియు QS రెండూ సమానంగా ఉంటాయి. కాబట్టి డిమాండ్ మరియు సరఫరాలు సమానమైనప్పుడు మార్కెట్ సమతాస్థితిని పొందుతుంది. ఇప్పుడు స్లైడర్ "b" ను జరిపి సరఫరా మార్పులకు అనుగుణంగా సమతౌల్యంలో ఏర్పడే మార్పులను పరిశీలించవచ్చును. ఇప్పుడు అవసరమైన మార్కెట్ నిర్మాణాన్ని విశ్లేషించవచ్చును.



మెట్టు 1



మెట్టు 2



మెట్టు 3



మెట్టు 4

పటములు సూచన కొరకు మాత్రమే*

URL:

https://ggbm.at/ddY3wkjp

(లేదా) QR కోడ్‌ను స్కేన్ చేయండి



11th_Economics_Telugu_Medium_Chapter-05.indd 120 06-02-2023 16:05:13

అధ్యాయము

6

పంపిణి విశ్లేషణ

(Distribution Analysis)

DMO8U

" ఉత్పత్తి చేసిన సంపదను పంచుకోవడానికి పంపిణి ఖాతాలైన ఉత్పత్తి కారకాల ఏజెంట్లు మీద యజమానుల సంఘము దాని ఉత్పత్తిలో చురుకుగా ఉంది"

– చాప్మన్

అభ్యసన లక్ష్యాలు (LEARNING OBJECTIVES)

1. ఉత్పత్తి కారకాల మధ్య ఆదాయ పంపిణికి సంబంధించిన జ్ఞానాన్ని కలిగి ఉండటం.
2. భాటకము, వేతనాలు, వడ్డీ మరియు లాభము యొక్క సిద్ధాంతాలను విద్యార్థులు అర్థం చేసుకోవడం.

6.1 పరిచయం (Introduction)

ఉత్పత్తి కారకాలు అంటే భూమి, శ్రామికుడు, మూలధనము మరియు ఉద్యమదారుడు లేదా వ్యవస్థాపకుడు ఉత్పత్తిలో పాల్గొంటారు. ఈ పంపిణి సిద్ధాంతములో ఉత్పత్తి కారకాల ధరలు ఏ విధంగా నిర్ణయిస్తారో తెలుస్తుంది. ఉత్పత్తి కారకాల ధరలు పంపిణి సిద్ధాంతంగా ప్రజాదరణ పొందినది. అర్థశాస్త్రాన్ని అభివృద్ధి చేయడానికి అనేక మంది ఆర్థిక వేత్తలు ఆసక్తి కరమైన కారకాలు, అభిప్రాయాలు ఉద్భవించినాయి మరియు వివిధ రకాల కారకాలును గుర్తించడము జరిగింది.

6.2 పంపిణి – అర్థము (Meaning of Distribution)

పంపిణి అనగా ఆదాయాన్ని నాలుగు ఉత్పత్తి కారకాలకు పంపిణి చేయడం అంటే భూమికి భాటకము, శ్రామికునికి వేతనాలు, మూలధనానికి వడ్డీ మరియు వ్యవస్థాపకునికి లాభాలు అగును.



11th_Economics_Telugu_Medium_Chapter-06.indd 121 06-02-2023 16:04:58

6.3

ఆదాయ పంపిణిలో రకాలు (Kinds of Distribution of Income)

వ్యక్తిగత పంపిణి (Personal Distribution)

జాతీయ ఆదాయము నుంచి వారి సామర్థ్యాన్ని బట్టి వేతనాన్ని పంపిణి చేయడాన్ని వ్యక్తిగత పంపిణి అందురు.



విధులననుసరించి పంపిణి (Functional Distribution)

పంపిణి అనగా ఉత్పత్తి ద్వారా వచ్చిన ఆదాయములో నాలుగు ఉత్పత్తి కారకాలైన భూమి, శ్రామికుడు, మూలధనము మరియు వ్యవస్థాపకుని సేవలకు సామర్థ్యాన్ని బట్టి పంపిణి చేయడం.

6.4

ఉపాంత ఉత్పాదక పంపిణి సిద్ధాంతము (Marginal Productivity Theory of Distribution)

పరిచయం (Introduction)

ఉపాంత ఉత్పాదక పంపిణి సిద్ధాంతాన్ని జె.బి. క్లార్క్, విక్స్టిడ్, వాల్రాస్ మొదలగు ఆర్థిక వేత్తలు అభివృద్ధి చేసినారు. వివిధ ఉత్పత్తి కారకాల ధరలు ఏ విధంగా నిర్ణయిస్తారో ఈ సిద్ధాంతము వివరిస్తుంది. ఈ సిద్ధాంతము భాటకము, వేతనాలు, వడ్డీ మరియు లాభాలు ఏ విధంగా నిర్ణయిస్తారో వివరిస్తుంది. ఈ సిద్ధాంతాన్ని "సాధారణ పంపిణి సిద్ధాంతము" లేదా "జాతీయ పంపిణి సిద్ధాంతము" అందురు.

V2C0YE

ప్రమేయాలు (Assumptions)

ఈ సిద్ధాంతము క్రింది ప్రమేయాలపై ఆధారపడి వుంటుంది:

1. అన్ని ఉత్పత్తి కారకాలు సజాతీయంగా ఉండాలి.
2. ప్రతి ఉత్పత్తి కారకానికి ప్రత్యామ్నాయం ఉత్పత్తి కారకం ఉండాలి.
3. ఉత్పాదక మార్కెట్టు మరియు కారక మార్కెట్టు రెండింటిలో కూడ సంపూర్ణ పోటి పరిస్థితులుంటాయి.
4. ఉత్పత్తి కారకాలకు గమనశీలత ఉండాలి.
5. ఉత్పత్తి కారకాలకు సంపూర్ణ ఉద్యోగిత ఉండాలి.
6. ఇది దీర్ఘకాలానికి మాత్రమే వర్తిస్తుంది.
7. ఉత్పత్తిదారుని ప్రధాన ఉద్దేశము గరిష్ట లాభార్జన.
8. ఉత్పత్తి కారకాల ధర నిర్ణయములో ప్రభుత్వ జోక్యముండదు.
9. సాంకేతిక పరిజ్ఞానములో మార్పు ఉండదు.

సిద్ధాంత వివరణ (Explanation of the Theory)

ఉపాంత ఉత్పాదన సిద్ధాంతము ప్రకారము ధర లేదా ప్రతిఫలము ఏ ఉత్పత్తి కారకానికైన అది పొందే ఉపాంత ఉత్పాదకతకు సమానంగా ఉంటుంది. సూక్ష్మంగా ధరలే బహుమతి ఒక ఉత్పత్తి కారకం పొందే ప్రతిఫలము దాని ఉపాంత ఉత్పాదకతకు సమానం.

ఉపాంత ఉత్పత్తి (Marginal Product)

ఉత్పత్తి కారకాల ఉపాంత ఉత్పాదకత అనగా అదనపు ఉత్పత్తి కారకాలతో అదనపు ఉత్పత్తి చేయడం. ఉపాంత ఉత్పత్తిని ఈ విధంగా వ్యక్తపరుస్తారు. అది MPP, VMP మరియు MRP అని చెప్పవచ్చును.

11th_Economics_Telugu_Medium_Chapter-06.indd 122 06-02-2023 16:04:59

1. **ఉపాంత భౌతిక ఉత్పత్తి (Marginal Physical Product - MPP)**

ఉపాంత భౌతిక ఉత్పత్తి అనగా అదనంగా ఉత్పత్తి చేసిన దానికి అదనంగా తీసుకొనే ప్రతి ఫలము.

2. **విలువ యొక్క ఉపాంత ఉత్పత్తి (Value of Marginal Product - VMP)**

ఉపాంత భౌతిక ఉత్పత్తిని ఆ ఉత్పత్తి ధర చేత గుణించినట్లయితే వచ్చే దానిని ఉపాంత ఉత్పత్తి విలువ అందురు.

VMP = MPP x ధర

3. **ఉపాంత ఉత్పత్తి రాబడి (Marginal Revenue Product - MRP)**

అదనపు యూనిట్‌ను అదనంగా ఉత్పత్తి చేసిన దానిని అమ్మగా వచ్చే రాబడిని ఉపాంత రాబడి అందురు.

MRP = MPP x MR

సిద్ధాంత వివరణ (Statement of the Theory)

ఉత్పత్తిదారుడు ఉత్పాదకత కోసము ఒక ఉత్పత్తి కారకమును ఉపయోగిస్తాడు. ఉత్పత్తిదారుడు ఉత్పత్తి కారకానికి చెల్లించాలనుకున్న ధర దాని ఉపాంత ఉత్పాదకతపై ఆధారపడి ఉంటుంది. ఒక ఉత్పత్తి కారకము ఉత్పాదకత ఎక్కువగా ఉంటే దాని ప్రతిఫలం లేదా బహుమతి ఎక్కువగా ఉంటుంది. ఒక ఉత్పత్తి కారకము యొక్క ధర దాని ఉపాంత రాబడి కంటే తక్కువగా ఉంటే ఉత్పత్తి దారుడు తన లాభాలను పెంచుకోవడానికి ఆ ఉత్పత్తి కారకాన్ని ఎక్కువగా ఉపయోగిస్తారు.

ఎప్పుడైతే ఎక్కువ ఉత్పత్తి కారకాలు ఉపయోగిస్తారో దాని ఉపాంత రాబడి తగ్గుతుంది. అయితే ఉత్పత్తి దారుడు ఎక్కువ శ్రామికులను ఉపయోగించి అధికంగా లాభపడుతాడు ఎందుకంటే ఉపాంత రాబడి దాని ధరకు సమానంగా ఉంటుంది. ఈ పరిస్థితుల్లో ఉత్పత్తి దారుని లాభం గరిష్టంగా ఉంటుంది. బిందువు తరువాత ఉపాంత ఉత్పాదకత రాబడి దాని ధర కంటే తక్కువగా ఉంటుంది. అప్పుడు ఉత్పత్తిదారుడు ఎక్కువ ఉత్పత్తి కారకాలను ఉపయోగిస్తే నష్టపోతాడు. అందువలన ఉత్పత్తి దారుడు ధరను సర్దుబాటు చేసి, దాని ఉపాంత రాబడికి ధర సమానంగా ఉండేటట్లు చేస్తాడు.

సంక్షిప్తంగా ఉపాంత పంపిణి సిద్ధాంతము ఏమి చెప్పిందంటే

అ) ఉత్పత్తి కారకము యొక్క ధర దాని ఉత్పాదకతపై ఆధారపడి ఉంటుంది.

ఆ) ఒక ఉత్పత్తి కారకము ధరను నిర్ణయించేది మరియు ఆ ఉత్పత్తి కారకం యొక్క ఉపాంత రాబడికి సమానంగా ఉంటుంది.

ఇ) కొన్ని పరిస్థితులలో ఉత్పత్తి కారకం ధర దాని సగటు ఉపాంత ఉత్పాదకత మరియు ఉపాంత ఉత్పాదకత రెండింటికి సమానము.

ఉపాంత ఉత్పాదక పంపిణి సిద్ధాంతమును ఈ క్రింది రేఖాపటం ద్వారా వివరిస్తారు.

సంపూర్ణ పోటి మార్కెట్టు ద్వారా ఉపాంత ఉత్పాదకత (Marginal Productivity under Perfect Competition)



పటం 6.1

పై రేఖా పటములో X అక్షము మీద ఉత్పత్తి కారకాల యూనిట్స్ Y అక్షము మీద ధర / రాబడిని తీసుకొంటిమి. సంపూర్ణ పోటీలో ఉత్పత్తి కారకము యొక్క ధరను సూచిస్తుంది. ఉపాంత రాబడి ఉత్పత్తి MRP మరియు సగటు రాబడి ఉత్పత్తి ARP సగటు

11th_Economics_Telugu_Medium_Chapter-06.indd 123 06-02-2023 16:05:00

ఉత్పాదక వ్యయ రేఖ (AFC) ఉపాంత కారక వ్యయ రేఖ (MFC) సంపూర్ణ పోటీలో సగటు కారక వ్యయ రేఖ (AFC) అక్షానికి సమాంతరంగా ఉంటుంది. సగటు కారక వ్యయ రేఖ ఉపాంత కారక వ్యయ రేఖ ఏదో ఒక బిందువు వద్ద సమానంగా ఉంటుంది.

సంపూర్ణ పోటీ పరిస్థితులున్నప్పుడు MFC = MRP సమానమైనప్పుడు కారక మార్కెట్టు సమతౌల్యం (గరిష్ట లాభాలు సంపాదించడం) ఉంటుంది. అందువల్ల పై రేఖా పటములో ON ఉత్పత్తి కారకాలు, OP ధర వద్ద Q బిందువు వద్ద సమతౌల్య స్థితిని కలిగి ఉంది. ఎక్కడైతే MFC = MRP సమానమైనపుడు Q బిందువు వద్ద MRP = ARP సమానము. ఉత్పత్తి కారకానికి చెల్లించే ధర NQ ఉపాంత రాబడి ఉత్పత్తి సగటు రాబటి ఉత్పత్తికి సమానము. దాని అర్థము సంపూర్ణ పోటీలో ఉత్పత్తి కారకాలు దోపిడికి గురి కాలేదు. Q బిందువు దాటి ఏ ఉత్పత్తి దారుడు ఉత్పత్తి కారకాలను ఉపయోగించడు, కారణం Q బిందువు తరువాత ఉత్పత్తి కారకాల ఉపయోగిస్తే ఉత్పత్తి కారకానికి చెల్లించవలసిన ధర దాని ఉపాంత రాబడి ఉత్పత్తి కంటే సగటు రాబడి ఉత్పత్తి ఎక్కువ అందువల్ల నష్టాన్ని పొందుతాడు.

అసంపూర్ణ పోటీలో ఉపాంత ఉత్పాదక సిద్ధాంతము (Marginal Productivity Theory under Imperfect Competition)

పై రేఖా పటం 6.2 లో అసంపూర్ణ పోటీలో ధర నిర్ణయం వివరించడం జరిగింది. సగటు కారకం వ్యయ రేఖ AFC ఇది ఉత్పత్తి కారకానికి చెల్లించిన ధరను సూచిస్తుంది. ఉత్పత్తి కారకాల డిమాండు పెరిగితే సగటు ఉద్యోగుల డిమాండు కూడ పెరుగుతుంది. వ్యయ రేఖ పెరిగే కొద్ది MFC, AFC పైన ఉంది. ఇది ఉత్పత్తి కారకాలకు చెల్లించిన ఉపాంత వ్యయంను సూచిస్తుంది. Q బిందువు వద్ద MFC = MRP సమానం ఉత్పత్తిదారునికి ఇక్కడ గరిష్ట లాభం వస్తుంది. అందువలన ఆ బిందువు వద్ద ఉపాధి అవకాశాలను నిలిపివేస్తాడు. కాని చెల్లించిన సగటు వ్యయం NRSO మరియు పొందిన సగటు ఆదాయం NQ లేదా OP పొందిన



పటం 6.2

మొత్తం ఆదాయం NQPO అందువలన, కారకం యొక్క యూనిట్‌కు ఉపయోగం RQ కాని మొత్తం ఉత్పత్తి కారకాల సంఖ్య ON. అందువలన మొత్తం యజమానికి లాభం RQ X SR = "PQRS" ఛాయ ప్రాంతం. అసంపూర్ణ పోటీలో కారకం సమతౌల్యం వద్ద ప్రయోజనం పొందినది. అప్పుడు శ్రమ దోపిడికి గురి అయినది.

విమర్శలు (Criticism)

ఈ సిద్ధాంతము కొన్ని విమర్శలకు లోబడి ఉంది.

1. వాస్తవానికి ఉత్పత్తి యొక్క కారకాలు సజాతీయమైనవి కావు.
2. ఆచరణలో కారకాలు ప్రత్యామ్నాయం ఒకదాని కొకటి ఉండదు.
3. ఇది దీర్ఘ కాలానికి మాత్రమే వర్తిస్తుంది. స్వల్ప కాలానికి వర్తించదు.

6.5 భూటకం (Rent)

6.5.1 అర్థము (Meaning)

భూమి లేదా ఇల్లు లేదా యంత్రాన్ని ఉపయోగించి నందుకు భూస్వామికి చెల్లించే ప్రతిఫలాన్ని ధర లేదా భాటకం అందురు. అయితే అర్థశాస్త్రములో "భాటకము" లేదా "ఆర్థిక భాటకము" ఏమి తెలియచేస్తుంది అంటే కౌలుదారుడు భూమిని ఉపయోగించినందుకు భూస్వామికి చెల్లించే ప్రతిఫలం.

11th_Economics_Telugu_Medium_Chapter-06.indd 124 06-02-2023 16:05:00



భూటకము

6.5.2 రికార్డు భూటక సిద్ధాంతము (Ricardian Theory of Rent)



డేవిడ్ రికార్డో

సాంప్రదాయక భూటక సిద్ధాంతాన్ని రికార్డో భూటక సిద్ధాంతము అందురు. డేవిడ్ రికార్డో భూటక సిద్ధాంతాన్ని వివరించినాడు.

ప్రమేయాలు (Assumptions)

రికార్డో బాటక సిద్ధాంతం ప్రమేయములు క్రింద ఇవ్వబడియున్నది.

1. భూసారాలలో తేడాలుంటాయి.
2. వ్యవసాయంలో క్షీణోపాంత ప్రయోజన పరిస్థితులుంటాయి.
3. భూటకము భూసారములోని తేడాలు మరియు భూమి యొక్క స్థానము నిర్ణయించును.
4. సంపూర్ణ పోటి పరిస్థితులుంటాయి.
5. ఇది దీర్ఘ కాలానికి మాత్రమే వర్తిస్తుంది.
6. ఉపాంత భూమి ఉంటుంది, దానికి భూటకం ఉండదు.
7. భూమికి కొన్ని "అసలైన మరియు నశింపులేని సహజ శక్తులున్నాయి".
8. భూమిని వ్యవసాయ సాగుకు మాత్రమే ఉపయోగిస్తారు.
9. ఎక్కువ సారవంతమైన భూములును మొదటసాగు చేస్తారు.

> భూమికి గల నశింపులేని సహజశక్తులు ఉపయోగించుకొన్నందులకు కౌలుదారుడు భూస్వామికి చెల్లించే ప్రతిఫలాన్ని "భూటకం" అందురు.
>
> డేవిడ్ రికార్డో

సిద్ధాంత వివరణ (Statement of the Theory with Illustration)

ఒక నిర్మానుషమైన దీవి ఉందనుకోండి అక్కడికి కొంత మంది ప్రజలు పోయి స్థిర పడ్డారు. ఆ దీవిలో A, B, C అనే మూడు రకాల గ్రేడుల భూములు కలిగి ఉంది. A గ్రేడు భూమి ఎక్కువ సారవంతమైన భూమి B గ్రేడు భూమి తక్కువ సారవంతమైన భూమి C గ్రేడు భూమి అతి తక్కువ సారవంతం కలిగి ఉంటుంది. మొదటి అతిసారవంతమైన A గ్రేడు భూమిని సాగు చేస్తారు. A గ్రేడు భూమి విస్తారంగా లభించుట వలన ఆ భూమికి భూటకం చెల్లించాల్సిన పనిలేదు. ఒక నిర్ధిష్ట మొత్తములో శ్రామికులు మరియు మూలధనాన్ని ఉపయోగించి వ్యవసాయం చేయగా ఒక ఏకరా A గ్రేడు భూమిలో 40 బస్తాల ధాన్యాన్ని పండించినారు.

కొంత కాలము తరువాత మరికొంత మంది ప్రజలు ఆ దీవికి వలస వచ్చారు. అందువలన వ్యవసాయ భూమికి డిమాండు పెరిగి, వ్యవసాయ ఉత్పత్తులు పెంచవలిసి వస్తుంది. అతి సారవంతమైన A గ్రేడు భూమి ఒక్కటే కావలిసిన ధాన్యాన్ని ఉత్పత్తి చేయలేవు. క్షీణ ప్రతిఫలాల ఆధారంగా భూమిని సాగులోకి తీసుకురావాలి. కాబట్టి తక్కువ సారవంతమైన B గ్రేడు భూమిని కూడ ప్రజల పెరుగుదలకు అనుగుణంగా వ్యవసాయాన్ని

11th_Economics_Telugu_Medium_Chapter-06.indd 125 06-02-2023 16:05:03

పెంచాలి. A గ్రేడు భూమి లాగానే B గ్రేడు భూమిలో కూడ వ్యవసాయం చేయగా 30 బస్తాలు ధాన్యాన్ని పండించినారు. మిగిలిన 10 బస్తాలు (40–30) A గ్రేడు భూమి మిగులు. ఇది A గ్రేడు భూమికి భాటకము అగును.

మరికొంత కాలము తరువాత మరొక సమూహం (గుంపు) ఆ దీవికి వలస వచ్చి స్థిర పడ్డారు అనుకొందాము. కాబట్టి అతి తక్కువ సారవంతమైన C గ్రేడు భూమిని కూడ సాగుచేయాలి. అదే విధంగా మూలధనం, శ్రామికులను ఉపయోగించి 1 ఎకరా C గ్రేడు భూమిని సాగు చేయగా 20 బస్తాల వరి, ధాన్యం పండించిరి. A గ్రేడు భూమి యొక్క మిగులు పెరిగింది (40–20) 20 బస్తాలు A గ్రేడు భూమి యొక్క ఆర్థిక భాటకం 20 బస్తాలు. B గ్రేడు భూమి మిగులు 10 బస్తాలు (30–20) B గ్రేడు భూమి ఆర్థిక భాటంక 10 బస్తాలు.

పై వివరణ ప్రకారము C గ్రేడు భూమిలో ఉపాంత వ్యయం, ఉపాంత రాబడికి సమానము. అందువలన C గ్రేడు భూమికి ఏ విధమైన భాటకం చెల్లించవలిసిన అవసరం లేదు. (20–20). అందువలన C గ్రేడు భూమిని భాటకం లేని భూమి లేదా ఉపాంత భూమి అని అందురు. అందువల్ల భాటకం లేని భూమి లేదా ఉపాంత భూమి దాని ఉపాంత ఉత్పాదకత ధరకు సమానం. అందువలన సారవంతమైన భూములకు, ఉపాంత భూములకు భాటక ప్రయోజనంలో భేదము ఉంటుంది.

6.1 రికార్డో భాటక సిద్ధాంత పట్టిక (Ricardian Theory of Rent)

భూమిలోని రకాలు	ఉత్పత్తి బస్తాలలో	మిగులు భాటకం బస్తాలు
A	40	40-20= 20
B	30	30-20= 10
C	20	20-20= 0



పటం 6.3

రేఖా పట వివరణ (Diagrammatic Explanation)

పై రేఖా పటములో X అక్షము మీద భూమిలోని రకాలు, Y అక్షము మీద ఒక ఎకరాకు పంట దిగుబడి బస్తాలు OA, AB మరియు BC లు వరుసగా A గ్రేడు B గ్రేడు C గ్రేడు భూములు అగును. ప్రతి భూమిలో సమానంగా శ్రమ, మూలధనం, ఎకరాలో వ్యవసాయం చేస్తే వచ్చే దిగుబడిని పై పటము భాటకంను ఛాయగా చూపిస్తాము. C గ్రేడు భూమి ఉపాంత భూమి A మరియు B గ్రేడు భూములు, ఉపాంత భూములు, A, B గ్రేడు భూములు పొందిన భాటకంను ఛాయగా చూపిస్తాము.

విమర్శలు (Criticisms)

రికార్డో భాటక సిద్ధాంత లోపాలు క్రింద ఇవ్వబడియున్నది.

1. వ్యవసాయాన్ని ఎక్కువ సారవంతమైన భూములు నుంచి తక్కువ సారవంతమైన భూములు సాగుచేయడం చారిత్రాత్మకంగా తప్పు.
2. ఈ సిద్ధాంతము యొక్క ప్రమేయం ఏమిటంటే భాటకం ధరలోకి ప్రవేశించదు. అయితే వాస్తవంగా భాటకం ధరలో కలిసి ఉంటుంది.

11th_Economics_Telugu_Medium_Chapter-06.indd 126 06-02-2023 16:05:04

6.5.3 కృత్రిమ భాటకం (Quasi-Rent)



కృత్రిమ భాటకం అను భావనను మార్షల్ పరిచయం చేసారు. స్వల్ప కాలములో భూమి కాకుండ మిగిలిన ఉత్పత్తి కారకాలైన సంస్థ మరియు యంత్రాలు స్థిరంగా ఉంటాయి. వారు డిమాండు పెరిగినపుడు మిగులు ఆదాయాన్ని సంపాదిస్తారు. ఇది పూర్తిగా తాత్కాలికంగా మాత్రమే ఉంటుంది. దీర్ఘ కాలములో సప్లయి పెరుగుతుంది కృత్రిమ భాటకంలో స్వల్ప కాలములో ఉత్పత్తి దారునికి మిగులు వస్తుంది, ఉత్పత్తిలోని చర కారకాలు అమ్మకం వలన మిగులు వస్తుంది.

భాటకానికి కృత్రిమ భాటకానికి మధ్యగల భేదాలు (Distinction between "Rent" and "Quasi-Rent")

క్రమ సంఖ్య	భాటకం	కృత్రిమ భాటకం
1.	భూమికి భాటకం లభించును.	మానవునిచే తయారు చేసిన ఉపకరణాలుకు కృత్రిమ భాటకం లభించును.
2.	ఎప్పటికి భూమి సప్లయి స్థిరంగా ఉంటుంది.	స్వల్ప కాలములో మాత్రమే మానవులుచే తయారు చేసిన ఉపకరణాలు స్థిరంగా ఉంటాయి.
3.	భాటకం ధరలోకి ప్రవేశిస్తుంది.	కృత్రిమ భాటకము ధరలోకి ప్రవేశించదు.

"మనిషి చేత తయారు చేయబడిన యంత్రాలు మరియు ఉపకరణాలు వలన ఆదాయం వస్తే దానిని కృత్రిమ భాటకం" అందురు.

- ఆల్ఫ్రెడ్ మార్షల్

కృత్రిమ భాటకము = మొత్తం రాబడి – మొత్తం చర వ్యయం.

6.5.4 ఆధునిక భాటక సిద్ధాంతము / డిమాండు మరియు సప్లయి భాటక సిద్ధాంతము (The Modern Theory of Rent / Demand & Supply Theory of Rent)

సాంప్రదాయక ఆర్థిక వేత్తల ప్రకారము భూమి అనే ఉత్పత్తి కారకం, మిగిలిన ఉత్పత్తి కారకాలకు భిన్నంగా ఉంటుంది. అయితే ఆధునిక ఆర్థికవేత్తల ప్రకారము ఉత్పత్తి కారకాల మధ్య ఎటువంటి ప్రాథమిక వ్యత్యాసము ఉండదు. అందువల్ల రికార్డో అభివృద్ధి చేసిన భాటక సిద్ధాంతము అవసరం లేదు. అందువల్ల ఆర్థిక వేత్తలు జోన్ రాబిన్‌సన్ మరియు బౌల్డింగ్ ఇద్దరు కలిసి భాటక సిద్ధాంతాన్ని రూపొందించారు. దానిని ఆధునిక భాటక సిద్ధాంతమందురు.

"'భాటకం భావన అనునది ఒక ఉత్పత్తి కారకమును తరుచూ ఉపయోగించుట వలన దాని కనిష్ట సంపాదనకు అధికముగా ఇవ్వబడిన గరిష్ట ఆదాయం అగును"

- శ్రీమతి జోన్ రాబిన్‌సన్

ఉత్పత్తి కారకాల వాస్తవ సంపాదనకు బదలీ సంపాదనకు మధ్య ఉన్న వ్యత్యాసము.

భాటకము = వాస్తవ సంపాదన – బదిలి సంపాదన.

11th_Economics_Telugu_Medium_Chapter-06.indd 127 06-02-2023 16:05:04

ఒక నిర్ధిష్ట ఉత్పత్తి కారకం తయారు చేయడానికి కనీస చెల్లింపు ఉండాలి. కాని ప్రస్తుత ఉపయోగములో దానిని నిలుపుకోవటానికి బదిలీ ఆర్జన అందురు.

6.6 వేతనాలు (Wages)



శ్రామికుల యొక్క భౌతిక లేదా మానసిక సేవలకు ఇచ్చే ప్రతి ఫలమును వేతనాలు అందురు. వేతనాలు రోజు వారి, వారాంతము, నెలకు ఒకసారి లేదా సంవత్సరానికి లేదా సంవత్సరం చివరలో బోనస్‌గా చెల్లించవచ్చును.

6.6.1 అర్థము (Meaning)

"శ్రామికుల సేవలకు ప్రతిఫలంగా ఇచ్చే ధరను వేతనం" అందురు.

> "ఒక శ్రామికునికి తన సేవలకు ఒప్పందం ప్రకారము యజమాని ద్వారా చెల్లించిన మొత్తంను వేతనమందురు.
>
> -బెన్‌హమ్

6.6.2 వేతనములోని రకాలు (Kinds of Wages)

వేతనాలును 4 రకాలుగా విభజించినారు.

1. **నామమాత్రపు వేతనాలు (లేక) ద్రవ్య వేతనాలు (Nominal Wages or Money Wages).**
   "వేతనాలను ద్రవ్య రూపములో శ్రామికులకు చెల్లించినట్లయితే వాటిని నామినల్ వేతనాలు లేద ద్రవ్య వేతనాలు" అందురు.
2. **నిజ వేతనాలు (Real Wages)**
   వస్తువులు మరియు సేవలకు చెల్లించే వేతనాలను నిజ వేతనాలు అందురు. అందువల్ల ద్రవ్య వేతనానికి ఉండే కొనుగోలు శక్తిని నిజ వేతనం లేద వాస్తవిక వేతనమందురు.
3. **ముక్క (పనిని బట్టి) వేతనాలు (Piece Wages)**
   జరిగిన పనిని బట్టి వేతనాలు చెల్లించడాన్ని ముక్క (పీస్) వేతనాలు అందురు.
4. **కాల వేతనాలు (Time Wages)**
   శ్రామికుడు పనిచేసిన కాలానికి వేతనాన్ని చెల్లిస్తే దానిని కాల వేతనాలు అందురు.

6.7 వేతనాల యొక్క సిద్ధాంతాలు (Theories of Wages)

6.7.1 జీవనాధార వేతన సిద్ధాంతము (Subsistence Theory of Wages)

వేతన సిద్ధాంతాలలో జీవనాధార వేతన సిద్ధాంతము పూరాతనమైనది. ఈ సిద్ధాంతాన్ని ఫ్రెంచి ఆర్థికవేత్తల బృందము ఫిజియోక్రాట్స్ మొదట వివరించారు మరియు రికార్డో చేత ఈ సిద్ధాంతము పునరుద్ధరించబడింది.

ఈ సిద్ధాంతము ప్రకారము శ్రామికుడు మరియు వారి కుటుంబము జీవనాధార స్థాయికి సమానంగా వేతనం ఉండాలి. జీవనాధారము అంటే కనీస అవసరాలైన ఆహారం, బట్టలు మరియు ఇల్లు ఇది శ్రామికులు మరియు వారి కుటుంబము ఉనికి కోసం అవసరం.

శ్రామికులకు అధిక వేతనాలు చెల్లించినట్లయితే వారి జీవన ప్రమాణ స్థాయి పెరిగితే శ్రామికులకు మంచిది మరియు వారికి పెద్ద కుటుంబాలు ఉంటాయి. అందువలన జనాభా పెరుగుతుంది. ఎప్పుడైతే జనాభా పెరుగుతుందో శ్రామికుల సప్లయి కూడ పెరుగుతుంది మరియు అందువల్ల వేతనాలు తగ్గుతాయి.

మరోవైపు శ్రామికుల వేతనాలు జీవనాధార స్థాయికి తక్కువగా ఉంటే తద్వారా శ్రామికుల జనాభా తగ్గుతుంది. తద్వారా శ్రామిక సప్లయి తగ్గి, శ్రామికుల వేతనాలు జీవనాధార స్థాయికి అనుగుణంగా పెరుగుతాయి. ఈ సిద్ధాంతము మాల్థస్ జనాభా

11th_Economics_Telugu_Medium_Chapter-06.indd 128 06-02-2023 16:05:04

సిద్ధాంతానికి దగ్గర సన్నిహిత సంబంధము కలిగి ఉంది. ఈ సిద్ధాంతము శ్రామికుల వేతనాలు మరి ఎక్కువగా కాకుండ మరి తక్కువ కాకుండ శ్రామికులు మరియు వారి కుటుంబాల జీవన ప్రమాణ స్థాయికి అనుగుణంగా ఉంటాయి.

విమర్శలు (Criticism)

1. కార్మిక సంఘాలన్ని సమిష్టిగా బేర సారాలు ఆడలేదు.
2. ఇది వివిధ వృత్తులలోని వేతనాల తేడాను వివరించదు.
3. జనాభా పెరిగే వేతనాలు పెరుగుతాయి అనే ప్రమేయం వాస్తవం కాదు. పేద కుటుంబాలు (దేశాలు) ఎక్కువ పిల్లలు కలిగి ఉంటారు. ధనిక కుటుంబాలు (దేశాలు) కంటే వేతన రేటు వాస్తవంగా జనన రేటు మీద ఆధారపడదు వాస్తవంగా జనాభా పెరుగుదలకు భయపడి వారి కుటుంబ పరిమాణాన్ని తగ్గించుకొంటారు. ధనిక కుటుంబాలు ఖరీదైన కుటుంబ నియంత్రణా విధానాలు అనుసరిస్తారు. పేద ప్రజలు అలా చేయలేరు.

6.7.2 జీవన ప్రమాణం యొక్క వేతన సిద్ధాంతము (Standard of Living Theory of Wages)

జీవన ప్రమాణ వేతన సిద్ధాంతమును టోరెన్స్ అభివృద్ధి చేసినారు. జీవనాధార వేతన సిద్ధాంతములోని లోపాలను సవరించి ఈ సిద్ధాంతమును రూపొందించినారు. ఈ సిద్ధాంతము ప్రకారము శ్రామికుల వేతనాలు ప్రజల జీవన ప్రమాణానికి సమానం. జీవన ప్రమాణాలు ఎక్కువగా ఉంటే వేతనాలు ఎక్కువగా ఉంటాయి మరియు దీనికి విరుద్ధంగా ఉంటుంది.

జీవన ప్రమాణ వేతనం అంటే శ్రామికులు అలవాటు పడిన నిర్వహణకు అవసరమైన మొత్తం.

విమర్శలు (Criticism)

1. ఈ సిద్ధాంతము ప్రకారము జీవన ప్రమాణం వేతనాలును నిర్ణయిస్తుంది. కాని వాస్తవానికి వేతనాలు జీవన ప్రమాణాన్ని నిర్ణయిస్తాయి.

6.7.3 వేతన నిధుల సిద్ధాంతము యొక్క వేతనాలు (or) వేతన నిధి సిద్ధాంతం (Wage Fund Theory of Wages)



ఈ సిద్ధాంతమును మొదట ఆడంస్మిత్ ప్రతిపాదించారు. ఈ సిద్ధాంతానికి J.S. మిల్ ప్రాధాన్యత ఇచ్చాడు కాబట్టి ఆ ఘనత J.S. మిల్‌కు దక్కుతుంది.

మిల్ ప్రకారము ప్రతి యజమాని శ్రామికులకు వేతనాలు ఇవ్వడానికి తమ దగ్గర కొంత మూలధనాన్ని ఉంచుకొంటారు. దీనిని వేతన నిధి సిద్ధాంతము అందురు. ఇది స్థిరంగా మరియు నిలకడగా ఉంటుంది. వేతనాలు ప్రత్యక్షంగా వేతన నిధిపై ఆధారపడి ఉంటుంది మరియు కార్మికుల సంఖ్యతో విలోమంగా ఉంటుంది. కార్మికుల సగటు వేతనాన్ని లెక్కించడానికి ఈ క్రింది సూత్రాన్ని ఉపయోగిస్తారు.

$$\text{శ్రామికుని సగటు వేతనం} = \frac{\text{మొత్తం వేతన నిధి}}{\text{శ్రామికుల సంఖ్య}}$$

శ్రామికుల సంఖ్య పెరిగితే వేతనం తగ్గుతుంది మరియు దీనికి విరుద్ధంగా ఉంటుంది.

విమర్శలు (Criticism)

1. ఇది వివిధ వృత్తులలోని వేతనాల తేడాను వివరించలేదు.
2. ఈ సిద్ధాంతము కార్మిక సంఘాల పాత్రను విస్మరిస్తుంది.
3. పెట్టుబడిదారులు వేతనాలు చెల్లించే ముందు పెద్ద మొత్తంలో పెట్టుబడులను సమకూర్చుకుంటారు.
4. వేతన నిధని తెలుపడములో ఈ సిద్ధాంతం 4వ విమర్శగావలయును.

6.7.4 వేతనా వశిష్ట యోగ్యతా సిద్ధాంతము (Residual Claimant Theory of Wage)

వేతనా వశిష్ట యోగ్యతా సిద్ధాంతమును అమెరికాకు చెందిన ఆర్థిక వేత్త F.A. వాకర్ 1875

11th_Economics_Telugu_Medium_Chapter-06.indd 129 06-02-2023 16:05:05

సంవత్సరములో రాజకీయ అర్థశాస్త్రము అను గ్రంధములో ప్రతిపాదించారు. ఈ సిద్ధాంతము ప్రకారము మూడు ఉత్పత్తి కారకాలైన భూమి, మూలధనం, వ్యవస్థాపకుడు ఈ కారకాలకు ప్రతిఫలాలు పోను మిగిలిన మొత్తం భాగము శ్రామికుల వేతనాలుగా ఉన్నాయి.

విమర్శలు (Criticisms)

1. ఈ సిద్ధాంతములో కార్మిక సంఘాలు శ్రామికుల వేతనాలు అధికంగా ఎలా పెంచగలుగుతారో వివరించలేదు.
2. శ్రమ యొక్క డిమాండు వైపు వేతనాల నిర్ణయం ఉండాలి అని పరిగణించబడుతుంది.

6.7.5 ఉపాంత ఉత్పాదక వేతన సిద్ధాంతము (Marginal Productivity Theory of Wage)

ఉపాంత ఉత్పాదక పంపిణి సిద్ధాంతము ద్వారా సాధారణ పంపిణి సిద్ధాంతానికి వేతనాన్ని నిర్ణయిస్తారు.

ఈ సిద్ధాంతము ప్రకారము శ్రామిక వేతనాలు ఉపాంత ఉత్పాదకత మీద ఆధారపడి ఉంటుంది మరియు సమతౌల్య స్థితికి సమానంగా వేతనాలు నిర్ణయించబడుతుంది.

సంపూర్ణ పోటీలోని శ్రామిక మార్కెట్టులో శ్రామికుల వేతనాలు ఉపాంత ఉత్పాదకతకు సమానంగా ఉంటాయి. (వేతనం = MP_L) (వేతనాలు = శ్రామికుల యొక్క ఉపాంత ఉత్పాదకత). కాని వాస్తవంగా అక్కడ అసంపూర్ణ పోటి ఉంది. అక్కడ శ్రమ మరియు వేతన దోపిడి MP_L కంటే తక్కువ.

6.8 వడ్డీ (Interest)

"సాధారణంగా వడ్డీ అనేది ఋణదాత నుంచి ఋణగ్రహీత తీసుకొన్న అప్పుకు ఇచ్చే ప్రతిఫలము".



6.8.1 అర్థము (Meaning)

"వడ్డీ అనగా ఋణదాత నుంచి తీసుకొన్న అప్పుకు ఋణగ్రహీత చెల్లించే ప్రతిఫలము".

"ఏదైన మార్కెట్టులో మూలధనం ఉపయోగించుటకు చెల్లించే ధరను వడ్డీ అందురు.

– ఆల్ఫ్రెడ్ మార్షల్

6.8.2 వడ్డీలోని రకాలు (Kinds of Interest)

స్థూల వడ్డీ (Gross Interest)

"ఋణ గ్రహీతలు ఋణధాతలకు చెల్లించే మొత్తం వడ్డీని స్థూల వడ్డీ" అందురు.

స్థూల వడ్డీ = నికర వడ్డీ + అసౌకర్యానికి ప్రతిఫలం + భీమా వ్యతిరేకంగా తిరిగి చెల్లించిన ప్రమాదం + చెల్లింపు ఋణ నిర్వహణ సేవ

నికర వడ్డీ (Net Interest)

"స్థూల వడ్డీలో నికర వడ్డీ ఒక భాగము మాత్రమే. ఇది మూలధనం ఉపయోగించిన దానికి చెల్లించే ప్రతిఫలం మాత్రమే నికర వడ్డీకి మంచి ఉదాహరణ ప్రభుత్వ సెక్యూరిటీలకు చెల్లించే వడ్డీ.

11th_Economics_Telugu_Medium_Chapter-06.indd 130 06-02-2023 16:05:05

6.9 వడ్డీ యొక్క సిద్ధాంతాలు (Theories of Interest)



6.9.1 పరిత్యాగ సిద్ధాంతము లేదా నిరీక్షణ వడ్డీ సిద్ధాంతము (Abstinence Theory or Waiting Theory)

ఈ సిద్ధాంతాన్ని N.W. సీనియర్ ప్రతిపాదించారు. సంపదను తక్షణం వినియోగము వలన పొందే ప్రతిఫలం వడ్డీని పరిత్యాగం అందురు. సీనియర్ ప్రకారము పొదపు ప్రతిఫలమే మూలధనం. కాని పొదుపులో త్యాగం లేద పరిత్యాగం ఉంది. ప్రస్తుత వినియోగానికి దూరంగా ఉంటేనే పొదుపు చేయడం సాధ్యమవుతుంది. ప్రస్తుత వినియోగము నుండి ఇటువంటి పరిత్యాగానికి కొంత భాద ఉంటుంది. అందువల్ల పొదుపు దారులు (పెట్టుబడిదారి) తన వర్తమాన వినియోగానికి చేసిన త్యాగానికి ఇచ్చే బహుమతి. అందువల్ల పొదుపు (పెట్టుబడిదారి) తనకు ఆసక్తి రివార్డు లేదా పరిహారం చెలించబడుతుంది. అదే పరిత్యాగం లేద త్యాగం.

మార్షల్ పరిత్యాగ వడ్డీ సిద్ధాంతమును అంగీకరించాడు. అయితే మార్షల్ పరిత్యాగానికి బదులు నిరీక్షణ అనే పదాన్ని ఉపయోగించారు. పొదుపు వేచి ఉండడాన్ని సూచిస్తుంది. మార్షల్ ప్రకారము వడ్డీ అనేది నిరీక్షణకు ఇచ్చే ప్రతిఫలము. పొదుపు వేచి ఉంటుంది. కాని ప్రజలు వేచి ఉండడానికి ఇష్టపడరు. కాబట్టి వాటిని వేచి ఉండడానికి క్రమంగా పొదుపు చేయడానికి మేము వారికి కొంత బహుమతి చెల్లించాలి. అందువల్ల తన "నిరీక్షణ" కోసం పొదుపు (పెట్టుబడిదారి) అంటే చెల్లించే వడ్డీ బహుమతి.

విమర్శ (Criticism)

ఈ సిద్ధాంతము ప్రకారము పొదుపులో భాద ఉంటుంది. కాని పొదుపు ఎల్లప్పుడు ఉండకపోవచ్చును. కొంత మంది ధనవంతులకు భాద ఉంటుంది. ధన వంతులకు డబ్బు ఉంటుంది దాని కొరకు వారు ఆసక్తి చూపరు. ద్రవ్యత్వ దాహాన్ని తీర్చడం కోసం డబ్బును నిల్వ చేయండి.

6.9.2 ఏజియో వడ్డీ యొక్క సిద్ధాంతము / మానసిక వడ్డీ సిద్ధాంతము / సమయ ప్రాముఖ్యతా సిద్ధాంతము (Agio Theory of Interest/The Psychological Theory of Interest/Time Preference Theory)

ఈ సిద్ధాంతాన్ని 1834 వ సంవత్సరముల జాన్‌రే ప్రతిపాదించాడు. అయితే ఆస్ట్రియన్ స్కూలుకు చెందిన ఆర్థిక వేత్తకు ఈ సిద్ధాంతాన్ని తుది రూపు దిద్దిన ఘనత దక్కుతుంది. అమెరికాకు చెందిన ఇర్వింగ్ ఫిషర్ ఈ సిద్ధాంతాన్ని ఆధునీకరించి మరియు కాల ప్రాముఖ్యత సిద్ధాంతానికి నూతన సిద్ధాంతాన్ని రూపొందించారు.

ఈ సిద్ధాంతము ప్రకారము ప్రజలు భవిష్యత్తు వస్తువుల కంటే ప్రస్తుత వస్తువులకు ప్రాధాన్యతను ఇస్తారు. ఎందుకంటే ప్రస్తుత వస్తువులు భవిష్యత్తు వస్తువుల కంటే నిర్దిష్టంగా ఉంటాయి. "పొదలోఉన్న రెండు పక్షులు కంటె చేతిలో ఉన్న ఒక పక్షి విలువైనది". ప్రపంచంలో ఎన్నో దేశాలు ఉన్నాయి మరుసటి రోజు ఏమి జరుగుతుందో ఎవరికి తెలియదు. 1996 సం॥లో ఆసియన్ సంక్షోభము మరియు 2007-08 అమెరికా ఆర్థిక సంక్షోభమును ఆర్థిక వేత్తలతో పాటు నోబుల్ గ్రహీతలు కూడ ఏమి జరుగుతుందని ఊహించలేదు. కాబట్టి ప్రజలు పొదుపు చేయడం వాయిదా వేస్తే వారి ప్రస్తుత ఆనందము లేక సంతృప్తిని కూడ వాయిదా వేయాలి. ఒకరు సంతృప్తిని వాయిదా వేస్తే, ఒకరికి "ఏజియో" లేదా "ప్రీమియం" చెల్లించాలి. ఈ ప్రీమియం వడ్డీ ప్రజలు భవిష్యత్తు వినియోగము కంటే ప్రస్తుత వినియోగాన్ని ఇష్టపడుతారు. ప్రస్తుత ప్రపంచములో ప్రమాదం మరియు అనిశ్చిత పరిస్థితులు దీనికి కారణము.

11th_Economics_Telugu_Medium_Chapter-06.indd 131 06-02-2023 16:05:05

6.9.3 ఋణాత్మక నిధుల సిద్ధాంతము/ నియోక్లాసికల్ సిద్ధాంతము (Loanable Funds Theory/ The Neo Classical Theory)

ఋణాత్మక నిధుల సిద్ధాంతమును నియోక్లాసికల్ సిద్ధాంతము అని కూడా అందురు. ఈ సిద్ధాంతాన్ని స్వీడిస్ ఆర్థిక వేత్తలైన విక్సెల్, బెర్టిల్ ఓహ్లిన్, వైనర్, గున్నార్ మిర్డాల్ మరియు మొదలగు వారు అభివృద్ధి చేసారు.

ఈ సిద్ధాంతము ప్రకారము ఋణాత్మక నిధులును ఉపయోగించినందుకు చెల్లించే ప్రతిఫలం వడ్డీ అందురు. వడ్డీ రేటు నిర్ణయించడానికి క్రెడిట్ మార్కెట్టులో ఋణాత్మక నిధుల సప్లయి డిమాండుల మధ్య సమతౌల్యం ఏర్పడుతుంది.

ఋణాత్మక నిధుల డిమాండు (Demand for Loanable Funds)

ఋణాత్మక నిధుల డిమాండు కోసం ఈ క్రింది వాటి మీద ఆధారపడుతుంది.

1. **పెట్టుబడి డిమాండు (Demand for Investment (I))**

   ఋణాత్మక నిధుల పెట్టుబడి కోసం డిమాండు అతి ముఖ్యమైన భాద్యత వహించే అంశము. ఋణాత్మక నిధుల కోసం డిమాండు ఎక్కువగా వ్యాపార సంస్థలు నుండి వస్తుంది. ఇది మూలధన వస్తువులు కొనుగోలు చేయడానికి అవసరం అగుచున్నది.

2. **వినియోగం డిమాండు (Demand for Consumption (C))**

   ప్రత్యేక వ్యక్తులకు వినియోగ అవసరాల కోసం ఋణాత్మక నిధులు అవసరమగుచున్నది.

3. **నిల్వదారుల డిమాండు (Demand for Hoarding (H))**

   ఋణాత్మక నిధుల కోసము డిమాండు నిల్వదారుల నుంచి వస్తుంది. ప్రజలు నిధులను నిల్వ చేయడానికి కారణం ద్రవ్యతాభిరుచి అగును. ఇది డిమాండు పెరుగుటకు కారణమగును. ప్రజలు డబ్బును ఉపయోగించక పలు కారణములు కోసం ద్రవ్యంగా నిల్వ చేసుకొందురు. కాబట్టి డిమాండు C, I మరియు H లకు విలోమంగా వడ్డీ రేటు మారుతూ ఉంటుంది.

ఋణాత్మక నిధుల సరఫరా (Supply of Loanable Funds)

ఋణాత్మక నిధుల సరఫరా ఈ క్రింది నాలుగు మూలాలు మీద ఆధారపడి ఉంది.

1. **పొదుపు (Savings (S))**

   ఋణాత్మక నిధులు పొదుపు నుండి వస్తాయి. ఈ సిద్ధాంతము ప్రకారము పొదుపు రెండు రకాలు. అవి

   1. వ్యక్తిగతంగా ప్రణాళిక ప్రకారము ముందు చేసిన పొదుపులు వాటిని పూర్వపు పొదుపులు అంటారు. ఉదా: జీవిత బీమా సంస్థ LIC ప్రీమియంలు EMI చెల్లింపులు మొదలగునవి.
   2. ప్రణాళికలు లేని పొదుపును మాజి పోస్టు పొదుపులు అందురు. ఖర్చు చేసి మిగిలిన దానిని పొదుపు చేస్తే దానిని మాజిపోస్టు పొదుపు అందురు.

2. **బ్యాంకు పరిపతి (క్రెడిట్) (Bank Credit (BC))**

   ఋణాత్మక నిధులు పొందడానికి బ్యాంకు అప్పు మరొక మార్గము. పెట్టుబడు దారులుకు నిధులు అందించడానికి వాణిజ్య బ్యాంకులు పరపతి సృష్టిస్తాయి.

3. **నిల్వ పరచకపోవడం (Dishoarding (DH))**

   నిల్వ పరచకపోవడం అంటే నిల్వ చేసిన డబ్బును వాడుకలోకి తీసుకొని రావడం అందువల్ల రుణాలు పొందగల నిధులకు ఇది వనరుగా ఉంటుంది. భారతదేశంలో 1991వ సం॥లో ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు విక్రయించి నిధులును సమీకరించుకొంటారు. దీనిని పెట్టుబడుల ఉపసంహరణ అందురు.

4. **పెట్టుబడుల ఉప సంహరణ (Disinvestment (DI))**

   పెట్టుబడికి వ్యతిరేఖం పెట్టుబడుల ఉప సంహరణ మరొక మాటలో చెప్పాలంటే పెట్టుబడుల ఉప సంహరణ అంటే యంత్రాల తరుగుదలకు కావలసిన నిధులును సమకూర్చకపోవడం తద్వారా ఋణాత్మక నిధుల సప్లయి అధికమగును. (పెరుగుదలకు ఉపయోగపడును).

11th_Economics_Telugu_Medium_Chapter-06.indd 132 06-02-2023 16:05:05

పైన చెప్పబడిన నాలుగు మూలములు 'ఋణాత్మక నిధుల సరఫరా, వడ్డీ రేటుకు ప్రత్యక్ష సంబంధం కలిగి ఉంటుంది'.

సాంప్రదాయక వడ్డీ యొక్క సిద్ధాంతం

సాంప్రదాయక ఆర్థిక వేత్తల ప్రకారము డిమాండు మరియు సప్లయి ఖండించుకొన్న బిందువు వద్ద వడ్డీ రేటును నిర్ణయిస్తుంది. పెట్టుబడికి ద్రవ్య డిమాండు సూచిస్తుంది ద్రవ్యము యొక్క సరఫరా పొదుపు S=I ను సూచిస్తుంది.

సమతౌల్యం (Equilibrium)

"ఋణాత్మక నిధుల సమిష్టి డిమాండు మరియు సమిష్టి సప్లయిల సమతౌల్యము నందు వడ్డీ రేటును తీర్మానించబడుచున్నది".

ఋణాత్మక నిధుల సరఫరా మరియు డిమాండు (Supply of and Demand for Loanable Funds)

ఋణాత్మక నిధుల సప్లయి = పొదుపు + బ్యాంకు పరపతి + డిష్ వోర్డింగ్ + పెట్టుబడుల ఉపసంహరణ

= S + BC + DH + DI

ఋణాత్మక నిధుల డిమాండు = పెట్టుబడి + వినియోగము + వోర్డింగ్

= I + C + H



పటం6.4

పై రేఖా పటము 6.4 లో X అక్షము మీద ఋణాత్మక నిధుల సప్లయి, డిమాండు Y అక్షము మీద వడ్డీ రేటు తీసుకున్నారు. LS రేఖ ఋణాత్మక నిధుల మొత్తం సప్లయిని తెలుపుతుంది. దీనిని పొదుపు రేఖ (S) బ్యాంకు పరపతి రేఖ (BC) నిల్వ పరచకపోవడం (DH) మరియు పెట్టుబడుల ఉపసంహరణ (DI) LD రేఖ ఋణాత్మక నిధుల మొత్తం డిమాండును తెలుపుతుంది. దీనిని పొందవచ్చు పెట్టుబడి రేఖ I డిమాండు కొరకు డిమాండు వినియోగ డిమాండు లేదా విడదీసే రేఖ వోర్డింగ్ కోసం డిమాండు కోసం వక్రత మరియు వక్రత రేఖ H. LD రేఖ మరియు LS రేఖ రెండు ఒకదాని కొకటి "E" బిందువు వద్ద ఖండించుకొని సమతౌల్యం ఏర్పడుతుంది. ఈ బిందువు వద్ద OR వడ్డీ రేటు OM ఋణాత్మక నిధులను సూచిస్తుంది.

విమర్శలు (Criticism)

1. ఈ సిద్ధాంతములో అనేక అంశాలు చేర్చబడినాయి. ఇంకా అనేక కారకాలున్నాయి. అలాంటి రెండు కారకాలు 1. అసమాన సమాచారము, మరియు 2. నైతిక విపత్తు వాస్తవంగా పెద్ద సంస్థలు వారి రాజకీయ పలుకుబడితో బ్యాంకుల నుండి తక్కువ వడ్డీ రేటుతో ఎక్కువ డబ్బులు తీసుకుంటారు. అయితే NPAలు (నిరర్థక ఆస్తులు). చిన్న సంస్థలు మరియు డిపాజిట్ దారులు వారి వడ్డీ ఆదాయం కోల్పోతారు. రుణం ఇవ్వగల నిధుల సిద్ధాంతము "అనిశ్చిత" తప్ప ఆదాయ స్థాయి ఇప్పటికే తెలుసు (దీనిని 12 వ తరగతిలో అర్థశాస్త్రములో అధ్యయనం చేయవచ్చు)
2. ద్రవ్య కారకాలైన బ్యాంకు అప్పు (పరపతి) మరియు ద్రవ్యత్వాభిరుచి ప్రాధాన్యత వంటి అంశాలతో పొదుపు మరియు పెట్టుబడిని కలపడం చాలా కష్టము.

6.9.4 కీన్స్ ద్రవ్యత్వాభిరుచి వడ్డీ రేటు సిద్ధాంతము లేదా ద్రవ్య వడ్డీ రేటు సిద్ధాంతము (Keynes' Liquidity Preference Theory of Interest or The Monetary Theory of Interest)

1936 వ సంవత్సరములో కీన్స్ రచించిన తన గ్రంధమైన ఉత్పత్తి, ఉద్యోగిత, ఆదాయ, వడ్డీ సిద్ధాంతములో కీన్స్ ద్రవ్యత్వాభిరుచి వడ్డీ రేటు

11th_Economics_Telugu_Medium_Chapter-06.indd 133 06-02-2023 16:05:05

సిద్ధాంతాన్ని వివరించెను. కీన్స్ ప్రకారము పూర్తిగా వడ్డీ అనేది ద్రవ్య దృగ్విషయం కారణము వడ్డీ రేటు ద్రవ్యలో చెపుతారు. ఒక నిర్ణీత కాలములో ద్రవ్యత్వాభిరుచిని విడనాడినందుకు ఇచ్చే ప్రతిఫలము వడ్డీ.


J.M. కీన్స్

ద్రవ్యత్వాభిరుచి అర్థం (Meaning of Liquidity Preference)

ద్రవ్యత్వాభిరుచి అంటే ప్రజలు తమ దగ్గర నగదు నిల్వగా ఉంచుకోవడం, ద్రవ్యేతర రూపములో బాండ్లు, సెక్యూరిటీలు, బిల్లులు మార్పిడి మారకము, భూమి, భవనాలు, బంగారు మొదలగునవి ప్రాధాన్యత రూపములో కలిగి ఉండడం.

"ద్రవ్యత్వ ప్రాధాన్యత నగదు మొత్తాన్ని కలిగి ఉండాలి అనే దానికి వ్యతిరేఖ వాదనలు" ఉన్నాయి.

– మేయర్

ద్రవ్య డిమాండు ఉద్దేశాలు (Motives of Demand for Money)

కీన్స్ ప్రకారము మూడు ద్రవ్యత్వాభిరుచి ఉద్దేశాలు ఉన్నాయి. అవి



1. వ్యాపార వ్యవహారాల కోసం (The Transaction Motive)

ప్రజలు దైనందిన వ్యవహారాల కోసము తమకొచ్చే ఆదాయములో కొంత భాగాన్ని నగదు నిల్వగా ఉంచుకుంటారు. దీనిని ద్రవ్యత్వాభిరుచి (రోజువారి ఖర్చులు) పొదుపు చేసే ఉద్దేశ్యము ఆదాయ స్థాయి మీద ఆధారపడి ఉంటుంది. M_t మరియు Y సానుకూల సంబంధము కలిగి ఉంటాయి. ($M_t = 0.125Y$; అంటే ఆదాయం 1000 కంటే లావాదేవికి డిమాండు ఉద్దేశ్యం –125)

$$M_t = f(y)$$

2. ముందు జాగ్రత్తల కోసము (The Precautionary Motive)

అనుకోకుండ జరిగే పరిణామాలను ఎదుర్కొవడానికి ప్రజలు తమ దగ్గర కొంచెము నగదు నిల్వగా ఉంచుకోవడానికి ఇష్టపడతారు, అనారోగ్యం, ప్రమాదాలు, అగ్ని ప్రమాదాలు మరియు దొంగతనము. ఇలాంటి వాటిని ఎదుర్కోవడానికి చేసే పొదుపు ఆదాయ స్థాయి మీద ఆధారపడి ఉంటుంది. ($M_p = 0.125Y$ అంటే ఆదాయం 1000 అయితే M_p కోసం డిమాండు 125)

$$M_p = f(y)$$

3. లాభోద్దేశ్యము కోసము (The Speculative Motive)

లాభోద్దేశ్యము కోసము ప్రజలు ఎందుకు నగదుగా ఉంచుకోవాలనే కోరిక కలుగుతుంది. అంటే భవిష్యత్తులో బాండ్లు, షేర్లు, సెక్యూరిటీలు తక్కువ ధరకు కొనుగోలు చేసి మూలధన మార్కెట్టులో ఎక్కువ ధరకు అమ్మతారు. తద్వార లాభపడుతారు. దీని కోసం పొదుపు చేసే ఉద్దేశ్యం వడ్డీ రేటు మీద ఆధారపడి ఉంటుంది. $Ms = f(i)$. ద్రవ్యత్వాభిరుచికి వడ్డీరేటుకు విలోమ సంబందమును కలిగి ఉంటుంది. (M_s ie $(125 + 125 = 450\text{-}100i)$.

వడ్డీరేటు నిర్ణయము (Determination of Rate of Interest)

కీన్స్ ప్రకారము వడ్డీరేటు ద్రవ్య సప్లయి, ద్రవ్య డిమాండు మీద ఆధారపడి ఉంటుంది. ద్రవ్య డిమాండు కోసము ద్రవ్యత్వాభిరుచి. లాభోద్దేశ్యము కోసము వడ్డీరేటు మీద ద్రవ్యత్వాభిరుచి ఆధారపడి ఉంది. ద్రవ్య సప్లయి విధానాలును నిర్ణయించేది కేంద్ర ప్రభుత్వము మరియు కేంద్ర బ్యాంకు విధానాలు. మొత్తము ద్రవ్య సరఫరా నాణెములు, కరెన్సీ నోట్లు మరియు బ్యాంకు డిసాజిట్లను కలిగి ఉంటుంది. (M = 200 అని చెప్పండి).

11th_Economics_Telugu_Medium_Chapter-06.indd 134 06-02-2023 16:05:06

ద్రవ్య సప్లయి, ద్రవ్య డిమాండు మధ్య సమతౌల్యము (Equilibrium between Demand and Supply of Money)

సమతౌల్య స్థితి ద్రవ్యత్వాభిరుచి మరియు ద్రవ్య డిమాండు మీద వడ్డీరేటు ఆధారపడి ఉంటుంది. స్వల్ప కాలంలో ద్రవ్య సప్లయి స్థిరంగా ఉంటుందని ఊహించడమైనది (200).

క్రింది రేఖాపటము 6.5లో LP ద్రవ్య ఆశ్వాభిరుచి రేఖ (డిమాండు రేఖ) M_2 M_2 ద్రవ్య సప్లయిని సూచిస్తూ లాభోద్దేశ్యం కోసం సంతృప్తపరుస్తుంది. ఈ రెండు రేఖలు E బిందువు వద్ద ఖండించుకుంటాయి. అది సమతౌల్యమవుతుంది. అపుడు వడ్డీరేటు I అవుతుంది. ద్రవ్య అభిరుచి LP నుండి L_1P_1 కు పెరిగితే ద్రవ్య సప్లయి స్థిరంగా ఉంది వడ్డీరేటు OI నుండి OI_1 కు పెరుగుతుంది. పైన ఇచ్చిన సంఖ్యాపరమైన ఉదాహరణ అవగాహన కోసము ఉపయోగిస్తారు. ద్రవ్యము మొత్తం డిమాండు $M_1+M_p+M_s$ $=0.125Y+0.125Y+(450-100i)$ మొత్తము ద్రవ్య సరఫరా 200

M_t మరియు M_p చేత Y ప్రజావిత్తమవుతుంది. అందువల్ల సులభంగా అర్థము చేసుకోవచ్చు, ద్రవ్య సరఫరా మాత్రమే ఉంటుంది. డిమాండుగా పరిగణించబడుతుంది డిమాండు = సరఫరా సమతౌల్యం బిందువు వద్ద ద్రవ్యము



పటం 6.5



పటం 6.6

450-100i=200;450-200=100i;250=100i; i=250/100=2.5 సమతౌల్య వడ్డీ రేటు వాస్తవంగా వడ్డీ రేటు జాతీయ ఆదాయం మరియు వస్తువుల రంగము చేత ప్రభావితమవుతుంది. సులభంగా అవగాహన చేసుకోవడానికి వారు ఇక్కడ చేర్చబడలేదు.

పై రేఖాపటం 6.6 లో LP స్థిరంగా ఉందను కొందాము. ద్రవ్య సరఫరా OM_2, వడ్డీ రేటు OI_2 మరియు ద్రవ్య సరఫరా OM_2 నుండి OM_3, తగ్గినపుడు వడ్డీరేటు OI_2 నుంచి OI_3 కి పెరిగింది. ద్రవ్య సప్లయి OM_2 నుండి OM_4 కు పెరిగింది వడ్డీ రేటు OI_2 నుండి OI_4 కు తగ్గినది.

విమర్శలు (Criticism)

1. ఈ సిద్ధాంతము వివిధ వడ్డీ రేట్లను వివరించదు, ఆ సమయములో మార్కెట్టు ప్రబలంగా ఉంది.
2. ఇది స్వల్ప కాలిక వడ్డీ రేట్లను మాత్రమే వివరిస్తుంది.

6.10 లాభం (Profit)

వ్యవస్థాపకుడు (ఉత్పత్తి దారుడు) ఇతర మూడు ఉత్పత్తి కారకాలతో (భూమి, శ్రామికుడు మరియు మూలధనం) సమన్వయముతో ఉత్పత్తిని కొనసాగిస్తాడు. వ్యవస్థాపకుని సేవలకు ప్రతిఫలంగా వచ్చేది లాభం.

11th_Economics_Telugu_Medium_Chapter-06.indd 135 06-02-2023 16:05:06

6.10.1 లాభం – అర్థము (Meaning of Profit)

వ్యవస్థాపకుడు తన సామర్థ్యాన్ని ఉపయోగించినందుకు తిరిగి తీసుకొనే ప్రతిఫలాన్ని లాభం అందురు. ఇది వ్యవస్థాపకుని నిఖర ఆదాయం. వేరే అర్థంలో చెప్పాలంటే లాభం అంటే వ్యవస్థాపకుడు ఉపయోగించే మిగత ఉత్పత్తి కారకాలకు చెల్లింపులు చేసిన తరువాత (భూమి, శ్రమ మరియు మూలధనం) వ్యవస్థాపకుని వద్ద మిగిలి ఉన్న మొత్తం అయితే అక్కడ ఇతర సంస్కరణలు కూడ ఉన్నాయి.

6.10.2 లాభం – రకాలు (Kinds of Profit)

I. ఏక స్వామ్య లాభం (Monopoly Profit) : ఏకస్వామ్య సంస్థని నియంత్రణ కారణంగా సంపాదించిన దానిని ఏకస్వామ్య లాభం అందురు.

II. విండ్ఫాల్ లాభం (అనూహ్య లాభాలు) (Windfall Profit) : కొన్ని సమయములలో ధరలలో మార్పుల వలన లాభం పుడుతుంది. అనూహ్య కారణాల వల్ల లాభం వస్తుంది.

III. క్రియాత్మక ప్రతిఫలంగా లాభం (Profit as functional reward) : వ్యవస్థాపకుడు, తన వ్యవస్థాపక విధులు నిర్వహించిన దానికి తీసుకొనే ఫలం లాభం, కేవలం అద్దె, వేతనం మరియు వడ్డీ వంటివి.

6.10.3 లాభం యొక్క భావనలు (Concepts of Profit)

అ. స్థూల లాభం (Gross Profit)

స్థూల లాభం ఎలా వస్తుంది అంటే సంస్థ మొత్తం రాబడి నుండి ఆ సంస్థ మొత్తం వ్యయం (ఖర్చు) తీసివేయాలి.

స్థూల లాభము = మొత్తం రాబడి – మొత్తం వ్యయం

TP = TR-TC

ఇక్కడ ఖర్చు స్పష్టమైన ఖర్చులను మాత్రమే సూచిస్తుంది. (భారత దేశ అకౌంట్లలో సాధారణ ఆర్థిక వ్యయం, సామాజిక వ్యయం మరియు పర్యావరణ వ్యయం పరిగణించబడదు)

ఆ. నికర లాభం (లేదా) స్వచ్ఛమైన లాభము (లేదా) ఆర్థిక లాభం (లేదా) నిజమైన లాభం (Net Profit or Pure Profit or Economic profit or True profit)

నికర లేదా స్వచ్ఛమైన లేదా ఆర్థిక లేదా నిజమైన లాభం వ్యవస్థాపకుడితో మిగిలి ఉన్నది. స్థూల లాభం నుండి సొంత ఉత్పత్తి కారకాలకు చెల్లించిన తరువాత మిగిలినది వేతనాలను వీటిని అప్రకటిత వ్యయం అందురు.

నికర లాభం = మొత్తం లాభాలు – అప్రకటిత వ్యయాలు

ఇ. సాధారణ లాభాలు (Normal Profit)

వ్యాపారంలో కనీస రాబడిని సూచిస్తుంది. ఇది సాధారణ లాభం.

ఈ. సూపర్ సాధారణ లాభము (Super Normal Profit)

సాధారణ లాభాలే కంటే ఎక్కువ లాభాలు వస్తే దానిని సూపర్ సాధారణ లాభం అంటారు.

అతి సాధారణ లాభాలు = వాస్తవ లాభం – సాధారణ లాభం

6.11 లాభము యొక్క సిద్ధాంతాలు (Theories of Profit)



11th_Economics_Telugu_Medium_Chapter-06.indd 136 06-02-2023 16:05:07

6.11.1 లాభ చలన సిద్ధాంతము (Dynamic Theory of Profit)


J.B. క్లార్క్

అమెరికాకు చెందిన J.B. క్లార్క్ 1900 సం॥ లో లాభ చలన సిద్ధాంతమును ప్రతిపాదించెను. తనకి ఒక వస్తువు యొక్క ఉత్పత్తి వ్యయాన్నికి ధరకు మధ్య ఉన్న తేడా లాభం. అయితే సమాజంలో జరిగే మార్పులు వలన వచ్చే ప్రతి ఫలం లాభం. తరువాత క్లార్క్ చెప్పాడు స్థిరమైన ఆర్థిక వ్యవస్థలో లాభాలు రావు. స్థిరమైన ప్రతి ఒక్కటి సమాజములో స్థిరంగా లేదా స్థబ్దత వుంది మరియు ఏ విధమైన మార్పులుండవు. అందువల్ల స్థిరమైన సమాజములో వ్యవస్థాపకుని పాత్ర ఏమి ఉండదు. స్థిరమైన సమాజములో వస్తువుల ధర దాని ఉత్పత్తి వ్యయానికి సమానంగా ఉంటుంది. అందువల్ల వ్యవస్థాపకునికి ఏ విధమైన లాభం ఉండదు. వ్యవస్థాపకుడు తన నిర్వహణకు వేతనాలు మరియు తన పెట్టుబడికి వడ్డీ మాత్రమే పొందుతాడు.

ప్రస్తుతము లాభచలన సిద్ధాంతములో అనేక మార్పలు చోటు చేసుకున్నాయి. మార్పులు శాశ్వతమైనవి. క్లార్క్ ప్రకారము లాభచలన సిద్ధాంతములో ఈ క్రింది ఐదు మార్పులు చోటు చేసుకున్నది.

1. జనాభా పెరుగుదల
2. మూలధన పరిమాణం పెరుగుదల
3. ఉత్పత్తి పద్ధతులు మెరుగుపడుతున్నాయి.
4. పారిశ్రామిక సంస్థ యొక్క రూపాలు మారుతోంది.
5. వినియోగదారుని కోరికలు పెరుగుతాయి.

6.11.2 నవ కల్పన లాభ సిద్ధాంతము (Innovation Theory of Profit)

నవ కల్పన లాభ సిద్ధాంతమును ప్రతిపాదించినది జోషప్ A షుంపీటర్. షుంపీటర్ ఒక వ్యవస్థాపకుడు మాత్రమే కాదు వ్యాపారము కూడ చేసేవాడు, అయితే అతను ఉత్పత్తి విధానములో ఆవిష్కరణలు కనుగొన్నాడు. అతనికి లాభం ఆవిష్కరణకు ప్రతిఫలం. నవ కల్పనలు అనగా వాణిజ్య ఆవిష్కరణలు ఆచరలో పెట్టబడింది.

షుంపీటర్ ప్రకారము నవకల్పన కింది వాటివి కలిగి ఉండవచ్చు.

1. కొత్త ఉత్పత్తి పరిచయం
2. ఉత్పత్తి కొత్త పద్ధతులను పరిచయం చేయడం.
3. కొత్త మార్కెట్టు స్థాపించడం.
4. కొత్త ముడి పదార్థాల ఆవిష్కరణ
5. పరిశ్రమ / సంస్థ పునర వ్యవస్తీకరణ

ఈ ఆవిష్కరణలలో వ్యవస్థాపకుడు ఏదో ఒకటి ప్రవేశ పెట్టినట్లయితే ఉత్పత్తి వ్యయం తగ్గింపుకు దారి తీస్తుంది తద్వారా వ్యవస్థాపకునికి లాభం వస్తుంది. లాభాలు నిరంతరము పొందాలంటే వ్యవస్థాపకుడు నిరంతరము నవకల్పనలు ప్రవేశపెట్టాలి. నిజమైన నవకల్పన దారులు చేస్తారు కాబట్టి అనుకరణ వ్యవస్థాపకులు కొత్త ధనం సాధించలేదు.

6.11.3 నష్ట భయ లాభ సిద్ధాంతము (Risk Bearing Theory of Profit)

అమెరికాకు చెందిన F.B. హలే అనే ఆర్థిక వేత్త నష్ట భయ లాభ సిద్ధాంతాన్ని 1907 సం॥లో ప్రతి పాదించాడు. హలే ప్రకారము వ్యాపారములో నష్టభయాన్ని భరించినందుకు తీసుకొనే ప్రతిఫలమే లాభం. ఉద్యమ దారుడు నష్టభయాన్ని భరించడము తప్పని సరి విధి కారణం లాభాలు సంపాదించాలంటే అదే ఆధారము అవుతుంది. ఇది అందరికి తెలిసిన వాస్తవం ప్రతి వ్యాపారంలో కొన్ని నష్టభయాలుంటాయి.

వ్యవస్థాపకుడు నష్టభయాన్ని భరించినప్పటి నుండి లాభాలును స్వీకరిస్తాడు. వ్యవస్థాపకుడు ప్రతిఫలాలు పొందకపోతే, అతడు నష్టభయాన్ని భరించేందుకు సిద్ధంగా ఉండడు. అయితే ఎక్కువ నష్టాన్ని భయాన్ని భరిస్తే, ఎక్కువ లాభాలు పొందుతాడు.

11th_Economics_Telugu_Medium_Chapter-06.indd 137 06-02-2023 16:05:07

ప్రతి వ్యవస్థాపకుడు డిమాండు ముందుగానే తెలుసుకొని ఉత్పత్తి చేస్తాడు. అతడు ముందుగా ఊహించిన డిమాండు సరియైనది అయితే లాభాలు పొందుతాడు లేదంటే నష్టపోతాడు. వ్యవస్థాపకున్ని నష్టభయాన్ని ఎదుర్కొనడానికి లాభాలు ప్రేరేపిస్తాయి.

6.11.4 నైట్ అనిశ్చిత లాభాల సిద్ధాంతం (Uncertainty Bearing Theory of Profit)

అనిశ్చిత లాభ చలన సిద్ధాంతమును అమెరికాకు చెందిన ఆర్థికవేత్త ఫ్రాంక్ H నైట్ అనే ఆర్థిక వేత్త ప్రతిపాదించారు. నైట్ ప్రకారము అనిశ్చితత్వాన్ని భరించినందులకు వచ్చే ప్రతిఫలము లాభం. అతను భీమా చేయుటకు వీలున్న అనిశ్చితాలు (నష్ట భయం) భీమా చేయడానికి వీలులేని అనిశ్చితాలు అని మధ్య తేడాలును తెలిపెను.

భీమ చేయుటకు వీలున్న అనిశ్చితాలు (Insurable Risks)

కొన్ని అనిశ్చితాలు (నష్ట భయాలు) కొలువ దగినవి లేదా లెక్కించదగినవి. వీటికి కొన్ని ఉదాహరణాలు అగ్ని ప్రమాదం, దొంగతనము మరియు సాధారణ విపత్తులు. అందువలన అవి భీమా చేయవచ్చు. అలాంటి నష్టాలుకు భీమా కంపెనీలు నష్టాన్ని భర్తీ చేయబడుతాయి.

భీమా చేయలేని అనిశ్చిత్తాలు (Non-Insurable Risks)

కొన్ని నష్టాలున్నాయి కొలువలేనివి లేదా లెక్కించలేనివి. అనిశ్చిత పరిస్థితులు కారణంగా ముందుగా జరిగే ప్రమాదాలను అంచనా వేయలేక పోవడం. ఈ నష్టాలుకు వాటిలో కొన్ని ఉదాహరణలు పోటి మార్కెట్టు పరిస్థితులు, సాంకేతిక పరిజ్ఞానం మార్పు మరియు ప్రభుత్వ విధానము ఇలాంటి అనిశ్చిత్తాలను ఏ భీమా కంపెని బీమా చేయదు. అందువలన అవి భీమా చేయుటకు వీలులేనివి. అనిశ్చితం (నష్టాలు) అనే పదము మొదటి రకం సంఘటనలు (కొలువ గలిగినవి – భీమా) మరియు అనిశ్చితాలు అనే పదం రెండవ రకం సంఘటనలు (ఊహించలేనిది లేదా లెక్కించలేనిది లేదా కొలువలేనిది లేదా భీమా చేయలేనిది) అగును.

నైట్ ప్రకారము రిస్కు భరించడం వలన లాభాలు రావు, ఎందుకంటే కాపాలాదారుడుగా వ్యవస్థాపకుడు ఉంటు ప్రమాదాలకు భీమా చేయిస్తాడు. అయితే అనిశ్చిత సంఘటనలు ఆ విధంగా వ్యతిరేఖంగా కాపలా కాకూడదు. వ్యవస్థాపకుడు తాను అనిశ్చిత్తాలు భరించడానికి సిద్ధపడతాడు, దానికి ప్రతిఫలం పొందుతాడు. ఆ ప్రతి ఫలమును లాభం అని అందురు.

6.12 ముగింపు (Conclusion)

ఈ అధ్యాయములో వివిధ ఉత్పత్తి కారకాల ధరలు (భూమి, శ్రామికుడు, మూలధనము మరియు వ్యవస్థాపకుడు) ఏ విధంగా నిర్ణయించబడుతాయో వివరించడం జరిగింది. సూక్ష్మంగా చెప్పాలంటే అన్ని ఉత్పత్తి కారకాల ధరలు అన్ని సిద్ధాంతాలతో సంబంధము కలిగి ఉంటాయి. అయితే దానిని అర్థం చేసుకోవాలి ఏ సిద్ధాంతము పూర్తిగా గ్రహించదు. వాస్తవానికి చాలా సిద్ధాంతాలు ఎల్లప్పుడు చాలా కష్టంగా ఉంటుందని గ్రహించవచ్చు లేదా గ్రహించగలడు. సిద్ధాంతాలు సూచనలు మాత్రమే చేస్తాయి. 100% పరిపూర్ణత సాధించలేదు. అయితే శాస్త్రీయ అధ్యయనాలు సంపూర్ణత సాధించడానికి కొలమానాలు పెంచడానికి ప్రయత్నిస్తారు.

పదకోశము (GLOSSARY)

- **పంపిణి** : సంపదను ఏజెంట్ల మధ్య పంపిణి చేయడమే లేదా ఉత్పత్తి కారకాల యజమానులకు పంపిణి చేయడం.
- **భాటకం** : భూమిని ఉపయోగించి నందులకు భూ స్వామికి చెల్లించే ప్రతిఫలం భాటకం.

11th_Economics_Telugu_Medium_Chapter-06.indd 138 06-02-2023 16:05:07

- **వేతనాలు** : శ్రామికుల శారీరక లేక మానసిక శ్రమకు ఇచ్చే ప్రతిఫలం వేతనాలు అందురు.
- **వడ్డీ** : మూలధనం ఉపయోగించి నందులుకు ఇచ్చే ప్రతిఫలం వడ్డీ అందురు.
- **లాభము** : వ్యవస్థాపకుని కష్టానికి ఇచ్చే ప్రతిఫలం లాభం అందురు.
- **కృత్రిమ భాటకం** : కృత్రిమ భాటకము అనగా మానవుడు తయారు చేసే వస్తువుల ద్వారా వచ్చే మిగులు మరియు స్వల్ప కాలములో ఉత్పత్తి సాధనాలు.
- **బదిలీ సంపాదన** : బదిలీ సంపాదన (ఆర్జన) అనగా ప్రస్తుత ఉపయోగములో దానిని నిలుపుకోవాలంటే ఉత్పత్తి కారకానికి కనీస చెల్లింపులు చెల్లించాలి.
- **ద్రవ్య వేతనాలు** : శ్రామికులు తమ కష్టానికి ప్రతిఫలాన్ని ద్రవ్య రూపములో తీసుకుంటే దానిని ద్రవ్య వేతనం అందురు.
- **నిజ వేతనాలు వాస్తవ వేతనాలు** : నిజ వేతనాలు లేదా వాస్తవ వేతనాలు ద్రవ్య వేతనం కొనుగోలు శక్తి మీద ఆధారపడి ఉంటుంది దాని అర్థం వస్తువులు మరియు సేవలు.
- **ఋణాత్మక నిధులు** : పెట్టుబడి పెట్టడానికి ఋణాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న నిధి.
- **నవకల్పనలు** : వ్యాపార (వాణిజ్యం) లో నవకల్పనలు (క్రొత్తదనం) ప్రవేశపెట్టడం.

[నమూనా ప్రశ్నలు]

SN2A6

భాగం-అ **సరియైన సమాధానమును ఎన్నుకొనుము.**

1. అర్థశాస్త్రములో ఆదాయ పంపిణి దేని మధ్య చేస్తారు.
   - అ. ఉత్పత్తి కారకాలు
   - ఆ. వ్యక్తిగతంగా
   - ఇ. సంస్థలు
   - ఈ. వ్యాపారులు

2. పంపిణి యొక్క సిద్ధాంతము దేని ద్వారా ప్రజాదరణ పొందినది?
   - అ. ఉత్పత్తి ధర సిద్ధాంతము
   - ఆ. కారకం ఒక సిద్ధాంతము
   - ఇ. వేతనం యొక్క సిద్ధాంతము
   - ఈ. వడ్డీ యొక్క సిద్ధాంతము

3. భాటకము అనేది ఈ క్రింది వానిలో ఏది ప్రతిఫలంగా ఇస్తారు.
   - అ. మూలధనము
   - ఆ. శ్రామికుడు
   - ఇ. భూమి
   - ఈ. వ్యవస్థాపకుడు

4. కృత్రిమ భాటకము అను భావన సంబంధము కలిగినది ఎవరు
   - అ. రికార్డో
   - ఆ. కీన్స్
   - ఇ. వాకర్
   - ఈ. మార్షల్

5. సాంప్రదాయక భాటక సిద్ధాంతమును ప్రతిపాదించినది.

అ. రికార్డో

ఆ. కీన్స్

ఇ. మార్షల్

ఈ. వాకర్

6. భూమికి నశింపులేని సహజ శక్తులున్నాయని ఉపయోగించినది ఎవరు

అ. J.S.మిల్

ఆ. వాకర్

ఇ. క్లార్క్

ఈ. రికార్డో

7. శ్రమకు ప్రతి ఫలము

అ. భాటకము

ఆ. వేతనాలు

ఇ. లాభం

ఈ. వడ్డీ

8. ద్రవ్య వేతనాలును – అని కూడా అందురు.

అ. వాస్తవ వేతనాలు

ఆ. నామమాత్రపు వేతనాలు

ఇ. నిజ వేతనాలు

ఈ. బదిలీ వేతనాలు

9. వేతన వశిష్ట యోగ్యతా సిద్ధాంతమును ప్రతిపాదించినది

అ. కీన్స్ ఆ. వాకర్

ఇ. హలే ఈ. నైట్

10. మూలధనం ఉపయోగించి నందుకు ఇచ్చే ప్రతిఫలం

అ. భాటకం ఆ. వేతనం

ఇ. వడ్డీ ఈ. లాభం

11. కీన్స్ వడ్డీ రేటు సిద్ధాంతము ఎలా ప్రజాధరణ పొందినది?

అ. పరిత్యాగ సిద్ధాంతము

ఆ. ద్రవ్యత్వాభిరుచి వడ్డీ సిద్ధాంతము

ఇ. ఋణాత్మక నిధుల సిద్ధాంతము

ఈ. ఏజియో సిద్ధాంతము

12. ఋణాత్మక నిధుల సిద్ధాంతము ప్రకారము సప్లయి ఋణాత్మక నిధులు – కు సమానం

అ. S + BC + DH + DI

ఆ. I + DS + DH + BM

ఇ. S + DS + BM + DI

ఈ. S + BM + DH + DS

13. కీన్స్ ప్రకారము ఊహించని అనూహ్య వ్యయం భావన అనగా

అ. వ్యాపార వ్యవహారాల కోసం

ఆ. ముందు జాగ్రత్తల కోసం

ఇ. లాభోద్దేశ్యం కోసం

ఈ. వ్యక్తిగత ఉద్దేశ్యం కోసం

14. దేశ ఆదాయాన్ని లేదా సంపదను వ్యక్తుల మధ్య పంపిణి చేయడాన్ని

అ. క్రియాత్మక పంపిణి

ఆ. వ్యక్తిగత పంపిణి

ఇ. వస్తువుల పంపిణి

ఈ. సేవల పంపిణి

15. లాభం అనేది దేనికి ప్రతిఫలం

అ. భూమి ఆ. వ్యవస్థాపన

ఇ. మూలధనం ఈ. శ్రామికుడు

16. నవ కల్పన లాభ సిద్ధాంతాన్ని ప్రతిపాదించినది

అ. హలే ఆ. షుంపీటర్

ఇ. కీన్స్ ఈ. నైట్

11th_Economics_Telugu_Medium_Chapter-06.indd 140 06-02-2023 16:05:07

17. కృత్రిమ భాటకం అనగా

అ. మానవ నిర్మిత ఉపకరణాలు

ఆ. ఇంటిలో తయారు చేసిన వస్తువులు

ఇ. ఎగుమతి చేసిన వస్తువులు

ఈ. ఏదీ కాదు

18. ఒక కార్మికుడికి యజమాని ఒప్పంద సేవలు చేసినందుకు చెల్లించిన మొత్తం వేతనాల కూలి అని చెప్పిన వారు

అ. బెన్లామి ఆ. మార్షల్

ఇ. వాకర్ ఈ. J.S.మిల్

19. పరిత్యాగ వడ్డీ సిద్ధాంతమును ప్రతిపాదించినది.

అ. ఆల్ఫ్రెడ్ మార్షల్

ఆ. N.W సీనియర్

ఇ. బోమో – బావీర్క్

ఈ. నటో విక్సెల్

20. ఋణాత్మక నిధుల వడ్డీని సిద్ధాంతము అని దేనిని పిలుస్తారు

అ. క్లాసికల్ సిద్ధాంతము

ఆ. ఆధునిక సిద్ధాంతము

ఇ. సాంప్రదాయ సిద్ధాంతము

ఈ. నవీన శాస్త్రీయ సిద్ధాంతము

సమాధానాలు (భాగం - అ)

1	2	3	4	5	6	7	8	9	10
అ	ఆ	ఇ	ఈ	అ	ఈ	ఆ	ఆ	ఆ	ఇ
11	12	13	14	15	16	17	18	19	20
ఆ	అ	ఆ	ఆ	ఆ	ఆ	అ	అ	ఆ	ఈ

భాగం - ఆ ఈ క్రింది ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యములలో సమాధానములు వ్రాయుము

21. పంపిణి అనగానేమి?

22. పంపిణి రకాలును తెలుపండి?

23. భాటకం అనగానేమి?

24. నిజ వేతనాలు, ద్రవ్య వేతనాలు మధ్యగల భేదాలు ?

25. వడ్డీ అనగానేమి?

26. లాభము అంటే ఏమిటి ?

27. ద్రవ్యత్వాభిరుచి అనగానేమి?

భాగం - ఇ ఈ క్రింది ప్రశ్నలకు సమాధానమును ఒక పేరాలో వ్రాయుము?

28. ద్రవ్యము యొక్క డిమాండు ఉద్దేశాలు ఏమి?

29. వేతనాలలోని రకాలును తెలుపండి?

30. భాటకము మరియు కృత్రిమ భాటకం మధ్య గల భేదాలు?

31. జీవనాధార వేతన సిద్ధాంతాన్ని క్లుప్తంగా వివరించండి?

32. నిరీక్షణ వడ్డీ సిద్ధాంతమును తెలపండి?

33. నవకల్పన సిద్ధాంతాన్ని క్లుప్తంగా వివరించండి?

34. నష్ట భయ లాభ సిద్ధాంతమును గూర్చి జ్ఞప్తిక వ్రాయుము?

భాగం – ఈ ఈ క్రింది ప్రశ్నలుకు ఒక పేజీలో సమాధానములు వ్రాయుము?

35. ఉపాంత ఉత్పాదక పంపిణి సిద్ధాంతమును వివరించండి?

36. రికార్డో భాటక సిద్ధాంతాన్ని వివరించండి?

37. ఋణాత్మక నిధుల వడ్డీ సిద్ధాంతమును వివరించండి?

38. కీన్స్ వడ్డీ రేటు సిద్ధాంతమును వివరించండి?

కార్యాచరణ

విద్యార్థులు ఏదైన వస్తువులను తయారు చేసే సంస్థను సందర్శించి మరియు ఉత్పత్తి కారకాల (భూమి, శ్రామికుడు, మూలధనము మరియు వ్యవస్థాపకుడు) ప్రతిఫలాలును పోల్చిచూడమని చెప్పాలి.

విద్యార్థులను సంస్థ వాటా దారులను కలువమని చెప్పవచ్చును.

- వ్యవస్థాపకుడు.
- మేనేజర్ లేదా మేనేజింగ్ డైరక్టర్
- ఉద్యోగులు

సంప్రదింపు గ్రంథాలు

1. Dewett, K.M. and Navalur, M.H. (2016), "Modern Economic Theory", S. Chand and Company Pvt. Ltd., New Delhi.
2. Jhingan, M.L. ( ), Micro Economic Theory,
3. Ahuja, H.L. (2016), "Principle of Microeconomics", S.Chand and Company Pvt. Ltd., New Delhi.
4. Karl, E. Case, Raw C. Fair and Sharon Oster (2014), "Principle of Economics", Pearson, Darling Kindersley (India), Pvt. Ltd., New Delhi, Douglas C.
5. Alfred W. Stonier and Hague (2008), "A Text Book of Economic Theory", Pearson, Dorling Kindersley (India), Pvt Ltd., New Delhi.

11th_Economics_Telugu_Medium_Chapter-06.indd 142 06-02-2023 16:05:07

అధ్యాయము

7

భారతదేశ ఆర్థిక వ్యవస్థ
(Indian Economy)

"డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో భారత దేశం ప్రపంచములో ప్రముఖ పాత్ర వహిస్తుంది
– సుందర్ పిచ్చయ్, గూగుల్ (*CEO Google*)

అభ్యసన లక్ష్యాలు (LEARNING OBJECTIVES)

1. భారతీయ ఆర్థిక వ్యవస్థ యొక్క ప్రస్తుత పరిస్థితిని లక్షణాలు, సహజ వనరులు, మౌలిక సదుపాయాలు మొదలగు వాటిని గూర్చి తెలుసుకొనుట
2. భారతీయ ఆర్థిక నిపుణుల సహకారాన్ని అర్థం చేసుకోవడం.

7.1 వృద్ధి మరియు అభివృద్ధి యొక్క అర్థము (Meaning of Growth and Development)

ఒక దేశము యొక్క వృద్ధి రేటును జాతీయ ఆదాయం ఆధారంగా లెక్కించిననూ దానిని స్థూల దేశీయోత్పత్తిగా సూచిస్తారు. ఒక దేశములో ఒక నిర్ధిష్ట వ్యవధిలో సాధారణంగా ఒక సంవత్సర కాలములో ఉత్పత్తి చేయబడిన వస్తువులు మరియు సేవల మొత్తం విలువను స్థూల దేశీయోత్పత్తి **(GDP)** అందురు.

ఒక దేశ ఆర్థికాభివృద్ధి స్థాయిని స్థూల దేశీయోత్పత్తి GDP మాత్రమే సూచించుటయే గాక, ప్రజల జీవన ప్రమాణ స్థాయి పెరుగుదల (లేదా) శ్రేయస్సు కూడా సూచించబడుతుంది. మానవ అభివృద్ధి సూచిక (HDI) భౌతిక నాణ్యత జీవిత సూచిక (PQLI) మరియు స్థూల వంటి అనేక సూచికలచే జీవన నాణ్యత అంచనా వేయబడింది.

స్థూల జాతీయ ఆనంద సూచిక (Gross National Happiness Index (GNHI))

" స్థూల జాతీయ ఆనంద సూచిక అనే పదము 1972 సంవత్సరములో భూటాన్ నాల్గవ రాజు జిగ్మెసింగే వాంగ్ చుక్ చే సృష్టించబడింది. ఇది స్థిరమైన అభివృద్ధి పర్యావరణ పరిరక్షణ, సంస్కృతి మరియు మంచి పాలన అభివృద్ధిలను కొలిచెడి సూచిక.

ఆర్థిక అభివృద్ధి ఆధారంగా దేశాలు అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలుగా వర్గీకరించబడినాయి. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలు గల దేశాలు పారిశ్రామికీకరణ, చెంది

11th_Economics_Telugu_Medium_Chapter-07.indd 143 06-02-2023 15:58:24

అవివాటి వనరుల సమర్థ వినియోగం వలన ఎక్కువ తలసరి ఆదాయం కలిగి ఉంటాయి. అమెరికా, కెనడా, యు.కె, ఫ్రాన్స్ మరియు జపాన్ వంటి కొన్ని దేశాలు అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలు. అభివృద్ధి చెందిన దేశాలను ఆధునిక దేశాలు అని కూడ అందురు. మరొక వైపు భూమి, గనులు, శ్రామికులును తక్కువగా ఉపయోగించడం తక్కువ తలసరి ఆదాయం గల దేశాలను అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలు అందురు. అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఉదాహరణ సబ్‌సహారాఆఫ్రికా, బంగ్లాదేశ్, మయన్మార్, పాకిస్థాన్, ఇండోనేషియా మొదలగునవి. ఈ దేశాలను అభివృద్ధి చెందని దేశాలు, వెనుకబడిన దేశాలు, లేదా మూడవ ప్రపంచ దేశాలు అందురు.

7.2 భారతీయ ఆర్థిక వ్యవస్థ (Indian Economy)

GDP వృద్ధి రేటు



పటము 7.1

ప్రపంచ దేశాలలో 7 వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ గల భారత దేశము. అగ్రగామి దేశాల జాబితాలో స్థానాన్ని పొందిఉన్నది. పారిశ్రామికీకరణ మరియు ఆర్థిక వృద్ధి రేటు నందు భారతదేశము ఒక బలమైన స్థానాన్ని పొంది సగటు వృద్ధి రేటు 7% (సుమారుగా) కలిగి ఉన్నది.

వృద్ధి రేటు స్థిరంగాను మరియు తులనాత్మకంగా ఉన్నప్పటికి, వెనుకబాటు సంకేతాలు ఇప్పటికి ఉన్నాయి

అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థ యొక్క లక్షణాలు (Features of a Developed Economy)

1) అధిక జాతీయ ఆదాయం కలిగి ఉండటం.
2) అధిక తలసరి ఆదాయం కలిగి ఉండటం.
3) అధిక జీవన ప్రమాణ స్థాయి.
4) సంపూర్ణ వనరుల సద్వినియోగము.
5) పారిశ్రామిక రంగము యొక్క ఆధిపత్యము.
6) సాంకేతిక పరిజ్ఞాన వృద్ధి.
7) పారిశ్రామికీకరణ అభివృద్ధి.
8) అధిక వినియోగ స్థాయి.
9) పట్టణీకరణ వృద్ధి.
10) క్రమమైన ఆర్థికాభివృద్ధి.
11) సామాజిక సమానత్వం, లింగ సమానత్వం మరియు తక్కువ పేదరికం కలిగి ఉండటం.
12) రాజకీయ స్థిరత్వము మరియు మంచి పరిపాలన కలిగి ఉండడం.

భారతీయ ఆర్థిక వ్యవస్థ యొక్క ప్రతికూల లక్షణాలు క్రింది వివరంగా చర్చించబడ్డాయి.

7.3 భారత ఆర్థిక వ్యవస్థ యొక్క లక్షణాలు (Features of Indian Economy)

7.3.1 భారత ఆర్థిక వ్యవస్థ యొక్క బలాలు (Strengths of Indian Economy)

1. భారతదేశములో మిశ్రమ ఆర్థిక వ్యవస్థ అమలులో ఉంది: (India has a mixed economy)

భారతీయ ఆర్థిక వ్యవస్థ మిశ్రమ ఆర్థిక వ్యవస్థకు ఒక ఉదాహరణ. దీని అర్థము ప్రభుత్వం మరియు ప్రైవేటు రంగాలు కలిసి సజావుగా పనిచేస్తాయి.

11th_Economics_Telugu_Medium_Chapter-07.indd 144 06-02-2023 15:58:24

ఒక వైపు ప్రాథమిక మరియు భారీ పరిశ్రమలు ప్రభుత్వ ఆధ్వర్యములో నడపబడుతున్నాయి. అయితే సరళీకృత ఆర్థిక విధానాల వలన ప్రైవేటు రంగము లాభపడి ప్రాముఖ్యత వహించింది. ప్రభుత్వ – ప్రైవేటు భాగస్వామ్యం ఆర్థిక వ్యవస్థ విధానాలకు సంపూర్ణ మాదిరి అవుతుంది.

2. వ్యవసాయ రంగము కీలక పాత్ర వహిస్తుంది (Agriculture plays the key role)

భారతదేశము వ్యవసాయ వృత్తిపై ఎక్కువగా ఆధారపడి ఉంది. ఇది ఆర్థిక వ్యవస్థలో ప్రముఖ పాత్ర వహిస్తుంది. భారతదేశములో 60% ప్రజల జీవనోపాధి కోసం వ్యవసాయ రంగం మీద ఆధారపడి ఉన్నారు. వాస్తవానికి మన GDP లో 17% వ్యవసాయ రంగము నుంచి వస్తుంది. హరిత విప్లవం మరియు సతత హరిత విప్లవము మరియు జీవ సాంకేతికతలో నూతన ఆవిష్కరణలు ఫలితంగా వ్యవసాయ రంగములో మనకు కావలసిన ఉత్పత్తులే కాకుండా అదనంగా కూడా ఉత్పత్తి చేస్తున్నారు. పండ్లు, కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు, కూరగాయల నూనెలు, పొగాకు, జంతువుల చర్మం మొదలైన వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల వలన అంతర్జాతీయ వ్యాపారం ద్వారా విదేశీ మూలధనం సమకూరుతుంది.

3. అభివృద్ధి చెందుతున్న మార్కెట్టు (An emerging market)

భారతదేశం శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థగా ఉద్భవించినది. స్థిరమైన GDP వృద్ధి రేటును కూడ కొనసాగిస్తోంది. ప్రపంచము తిరోగమనములో ఉన్నప్పుడు భారతదేశం FDI మరియు FII ద్వారా గణనీయమైన విదేశీయుల ధనాన్ని ఆకర్షించింది. భారతదేశములో భావి అభివృద్ధికి అవకాశం అధికంగా ఉంది. మన దేశం వేగంగా అభివృద్ధి చెంది ప్రపంచ మార్కెట్టులో స్థానాన్ని పొంది యున్నది.

4. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ (Emerging Economy)



ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అగ్రగామి ఆర్థిక దిగ్గజంగా ఎదుగుతున్న భారతదేశము, నామమాత్రపరంగా స్థూల జాతీయోత్పత్తిలో (*GDP*) 7 వ స్థానం మరియు కొనుగోలు శక్తి సమానత్వము (*PPP*) లో 3 వ స్థానములో ఉంది. వేగవంతమైన వృద్ధి ఫలితంగా అభివృద్ధి చెందిన G–20 దేశాల సరసన భారతదేశం చేరియున్నది.

5. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ (Fast Growing Economy)

భారతదేశపు ఆర్థిక వ్యవస్థ వేగవంతంగా మరియు స్థిరంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ. ఇది ప్రపంచములో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ 2016–17 సంవత్సరములో భారతదేశపు వృద్ధి రేటు 7.1% పీపుల్స్ రిపబ్లిక్ చైనాకు తరువాతి స్థానంలో ఉన్నది.

6. వేగంగా అభివృద్ధి చెందుతున్న సేవారంగం (Fast growing Service Sector)

2017 సం॥లో మొదటి 20 అంతర్జాల (Internet) దేశాలు.
అత్యధికంగా అంతర్జాలం ఉపయోగిస్తున్న దేశాలు.



అంతర్జాల వినియోగదారుల సంఖ్య మిలియన్లలో

పటము 7.2

11th_Economics_Telugu_Medium_Chapter-07.indd 145 06-02-2023 15:58:25

భారతదేశ GDP లో సింహ భాగము సేవారంగం నుంచి వస్తుంది. సాంకేతిక రంగాలలో అధిక వృద్ధి రేటు పెరుగుదల వలన సమాచార సాంకేతికత BPO మొదలైన రంగాలు ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందడానికి దోహదపడినాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలుకు విస్తరించడానికి మరియు దాని శాఖలను ప్రపంచములో విస్తరించడములో సేవారంగం సహాయపడుతుంది.

7. అధిక దేశీయ వినియోగము (Large Domestic consumption)

భారతీయ ఆర్థిక వ్యవస్థలో వేగమైన వృద్ధి రేటుతో జీవన ప్రమాణాలు మెరుగుపడినాయి. దేశీయ వినియోగం వేగంగా పెరగడానికి దారితీసింది. జీవన ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడ్డాయి మరియు జీవన విధానం మారిపోయినది.

8. పట్టణ ప్రాంతాల వేగమైన వృద్ధి (Rapid growth of Urban areas)

ఆర్థిక వ్యవస్థ వృద్ధికి పట్టణీకరణ ఒక ముఖ్య అంశము. స్వాతంత్ర్యము తరువాత భారతదేశములో పట్టణ ప్రాంతాలు వేగంగా వృద్ధి చెందాయి. రవాణా మరియు కమ్యునికేషన్, విద్య మరియు ఆరోగ్య రంగాల్లో మెరుగైన సంబంధమును ఉండుట వలన అవి పట్టణీకరణ వేగవంతము చేసింది.

9. స్థిరమైన స్థూల ఆర్థిక వ్యవస్థ (Stable macro economy)

భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచములోని అత్యంత స్థిరమైన ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా అంచనావేయబడింది. ప్రస్తుత సంవత్సరపు ఆర్థిక సర్వే భారత ఆర్థిక వ్యవస్థను "ఆర్థిక, స్థిరత్వము, స్థితిస్థాపకత, ఆశావాదము అనునది స్థూల ఆర్థికము యొక్క స్వర్గంగా" సూచించెను. 2014–15వ సంవత్సరానికి ఆర్థిక సర్వే ప్రకారము, 8% ప్లస్ GDP వృద్ధి రేటు అంచనావేయబడింది. కాని వాస్తవ వృద్ధి రేటు కొద్దిగా తగ్గి ఉండి 7.6% ను సాధించింది. ఇది స్థిరమైన స్థూల ఆర్థిక వృద్ధిని స్పష్టంగా సూచించబడినది.

10. జనాభా అంశము (Demographic dividend)



భారతదేశము యొక్క మానవ రాజధాని, యువత (youth) అంటే భారతదేశములో యువత గరిష్టంగా ఉండటం గర్వించదగిన విషయం. యువ జనాభాను ప్రేరేపించడము కాదు, నైపుణ్యం మరియు వృద్ధిని పెంచడానికి తగిన శిక్షణ ఇవ్వాలి. అదే విధంగా దేశములో వృద్ధి అవకాశాలును పెంచడంలో మానవ మూలధనం కీలక పాత్ర పోషిస్తుంది. అలాగే ఇది దేశానికి విదేశీ పెట్టుబడులను ఆహ్వానించాలి మరియు అవుట్ సోర్సింగ్ అవకాశాలను కూడా కల్పించాలి.

7.3.2 భారత ఆర్థిక వ్యవస్థ యొక్క బలహీనతలు (Weakness of Indian Economy)

1. అధిక జనాభా (Large Population)

చైనా తరువాత భారత దేశము జనాభా రెండవ స్థానములో ఉన్నది మరియు సమీప భవిష్యత్తులో చైనాను అధిగమించే అవకాశం ఉన్నది. భారతదేశ జనాభా వృద్ధి రేటు చాలా ఎక్కువగా ఉన్నది. ఇది ఎల్లప్పుడు దేశాభివృద్ధి రేటుకు ఆటంకము. భారత దేశములో జనాభా పెరుగుదల రేటు ప్రతి 1000 మందికి 1.7 గా ఉన్నది. ఒక సంవత్సర కాలంలో అధికమయ్యే భారత జనాభా ఆస్ట్రేలియా దేశం మొత్త జనాభాకు సమానమగును.

2. అసమానత మరియు పేదరికం (Inequality and poverty)

భారత ఆర్థిక వ్యవస్థలో భారీ అసమానత ఉంది. తొలి 10% స్థానాల్లోని భారతీయుల ఆదాయం

11th_Economics_Telugu_Medium_Chapter-07.indd 146 06-02-2023 15:58:25

మరియు ఆస్తుల నిష్పత్తి పెరుగుతూనే ఉంది. ఇది సమాజంలో పేదరికం స్థాయి పెరుగుదలకు దారితీసింది మరియు ఇంకా ఎక్కువ శాతం వ్యక్తులు దారిద్ర్యరేఖ (Below Poverty Line) క్రింద నివసిస్తున్నారు. అసమానతలు ఫలితంగా ధనవంతులు మరింత ధనవంతులుగాను, పేదవారు మరింత పేదవారుగా అవుతున్నారు.

3. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు (Increasing Prices of Essential Goods)

GDP వృద్ధిలో స్థిరత్వం ఉన్నప్పటికి, భారత ఆర్థిక వ్యవస్థలో స్థిరమైన అవకాశాల్లో పెరుగుదల ఉంది. నిత్యావసర వస్తువుల ధరలు కూడా నిరంతరము పెరుగుతున్నాయి. ధరల నిరంతర పెరుగుదల కొనుగోలు శక్తిని తగ్గిస్తుంది మరియు పేద ప్రజలను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది ఇది పేద ప్రజలను భాధింపచేస్తుంది.

4. బలహీనమైన మౌలిక సదుపాయాలు (Weak Infrastructure)

మౌలిక సదుపాయాల పెరుగుదల కొన్ని దశాబ్దాలుగా క్రమంగా ఉన్నప్పటికి, ఇప్పటికి ప్రాథమిక మౌలిక సదుపాయాలైన విద్యుచ్ఛక్తి, రవాణా, నిల్వ మొదలైనవి కొరతగా ఉన్నాయి.

5. ఉపాధి కల్పన తగ్గుదల (Inadequate Employment generation)

పెరుగుతున్న యువ జనాభాకు అనుగుణంగా భారి ఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉంది. ఉత్పత్తి పెరుగుదల ఉద్యోగ కల్పన కల్పించడం లేదు. భారత ఆర్థిక వ్యవస్థ యొక్క లక్షణము ఉద్యోగ కల్పన అగును.

6. పురాతన సాంకేతిక పరిజ్ఞానము (Outdated technology)

వ్యవసాయము మరియు చిన్న తరహా పరిశ్రమలు ఇప్పటికి పురాతన సాంకేతిక పద్ధతులు అవలంబిస్తున్నారు మరియు సాంకేతికత వాడుకలో లేదు.

7.3.3 భారతదేశములో జనాభా పోకడలు (Demographic trends in India)

జనాభా యొక్క లక్షణాలును అధ్యయనం చేయు శాస్త్రమును జనాభా అధ్యయన శాస్త్రం (Demography) అని పిలుస్తారు. భారత దేశములోని వివిధ రకాలైన జనాభా పోకడలు.

- జనాభా పరిమాణం
- వృద్ధి రేటు
- జనన మరియు మరణ రేట్లు
- జన సాంద్రత
- లింగ నిష్పత్తి
- జీవన ఆయుర్దాయం
- అక్షరాస్యత నిష్పత్తి

అ) జనాభా పరిమాణము (Size of Population)

పట్టిక 7.1 జనాభా పెరుగుదల

జనాభా లెక్కల సంవత్సరం	జనాభా (కోట్లు)	వార్షిక సరాసరి వృద్ధి రేటు
1901	23.84	-
1911	25.21	0.56
1921	25.13	-0.03
1931	27.90	1.04
1941	31.87	1.33
1951	36.11	1.25
1961	43.92	1.96
1971	54.81	2.20
1981	68.33	2.22
1991	84.33	2.16
2001	102.70	1.97
2011	121.02	1.66

ఆధారం: రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా

భారతదేశములో 100 సంవత్సరాల కాలములో జనాభా పరిమాణం నాలుగు రెట్లు పెరిగింది. ప్రపంచములో చైనా తరువాత జనాభా

11th_Economics_Telugu_Medium_Chapter-07.indd 147 06-02-2023 15:58:25

పరిమాణంలో భారతదేశం రెండవ స్థానములో ఉంది ప్రపంచములోని భౌగోళిక విస్తీర్ణంలో భారతదేశం 2.4% విస్తీర్ణం కలిగియుండిననూ ప్రపంచ ఆదాయంలో 1.2 శాతం కంటే తక్కువ నమోదు చేస్తున్నది. అయితే ప్రపంచ జనాభాలో 17.5% మందికి వసతి కల్పిస్తున్నారు. ఇతర మాటల్లో చెప్పాలంటే ప్రతి 6 మంది ప్రపంచ జనాభాలో ఒకరు భారతీయుడు. నిజానికి ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర రెండు రాష్ట్రాల యొక్క జనాభా అమెరికా జనాభా కంటే ఎక్కువ యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా ప్రపంచ జనాభాలో మూడవ స్థానం కలిగిన దేశము. భారతదేశములోని కొన్ని రాష్ట్రాలు ప్రపంచములోని చాలా దేశాల కంటే ఎక్కువ జనాభా కలిగి ఉన్నాయి. 1911-12 సంవత్సరములో వ్యతిరేక వృద్ధి రేటు ఏర్పడడానికి కారణం కలరా, ప్లేగు వంటి అంటు వ్యాధులు సంభవించడము దానికి తోడు ఇన్ఫ్లుయింజ (జలుబు) మరియు కరువులు కూడా సంభవించినది. 1921 సంవత్సరాన్ని "గొప్ప విభజన సంవత్సరం" (***Year of Great Divide***) అందురు. అప్పటి నుండి భారతదేశపు జనాభా పెరుగుతూనే ఉంది.

1951 సం॥ములో జనాభా పెరుగుదల రేటు 1.33% నుండి 1.25 % కి తగ్గింది. అందువలన దీనిని చిన్న విభజన సంవత్సరం (***Year of Small divide***) అందురు.

1961 సంవత్సరములో భారతదేశ జనాభా వృద్ధి రేటు 1.96% లేదా 2% వరకు పెరగడం ప్రారంభించింది. అందువలన 1961 సంవత్సరాన్ని జనాభా విస్ఫోటన సంవత్సరం (***Year of Population Explosion***) అందురు. 2001 వ సం॥ భారతదేశ జనాభా ఒక బిలియను (100 కోట్లు) దాటింది.

2011 సం॥ జనగణన లెక్కలు యువ జనాభా వృద్ధిని వెల్లడించినది ఇది జనాభా పరివర్తనగా (***demographic transition***) వర్ణించబడింది.

ఆ. జనన రేటు మరియు మరణ రేటు
(Birth rate and death rate)

జననరేటు: ఇది ప్రతి 1000 మంది జనాభాకు ఎంత మంది శిశువులకు జన్మనిచ్చారో తెలియజేస్తుంది.

మరణాల రేటు: ఇది ప్రతి 1000 మందిలో ఎంత మంది మరణించారో సూచిస్తుంది.

వివిధ సంవత్సరములో భారతదేశంలోని జనన మరణ రేట్లను క్రింది పట్టికలో సూచించబడియున్నాయి.

పట్టిక 7.2 జనన, మరణ రేట్లు

సంవత్సరం	జనన రేటు	మరణ రేటు
1951	39.9	27.4
2001	25.4	8.4
2011	21.8	7.11

ఆధారం: భారత దేశం యొక్క రిజిష్టరు జనరల్

1951 సంవత్సరములో జనన రేటు 39.9% ఉండగా అది 2011 సంవత్సరము నాటికి 21.8% తగ్గినది. మరణ రేటు కూడా 1951 సం॥లో 27.4% నుండి 2011 సంవత్సరం నాటికి 7.1% గా తగ్గినది.

ఈ దత్తాంశం ద్వారా జననాల రేటు కంటే మరణాల రేటు గణనీయంగా తగ్గిందనుట స్పష్టంగా తెలియుచున్నది. కేరళలో అత్యల్ప జనన రేటు (14.7%) ఉండగా అత్యధిక జనన రేటు ఉత్తర ప్రదేశ్‌లో (29.5%) ఉంది. పశ్చిమ బెంగాల్‌లు అత్యల్ప మరణ రేటు (6.3%) ఉండగా ఒరిస్సాలో అత్యధిక మరణ రేటు (9.2%) ఉంది. 2001-11 దశాబ్దములో బీహారు అత్యధిక జనాభా వృద్ధి రేటును కలిగి ఉంటే, కేరళలో అత్యల్ప వృద్ధి రేటును కలిగి ఉంది. బీహారు, మధ్య ప్రదేశ్, రాజస్థాన్ మరియు ఉత్తర ప్రదేశ్ మొదలగు నాలుగు రాష్ట్రాలు (***BIMARU***) అత్యధిక జనాభాను కల్గి ఉన్నాయి.

ఇ) జనసాంద్రత
(Density of population)

జనసాంద్రత అనునది ఒక చదరపు కి.మీ వైశ్యాలము గల భూమి నందు నివశించు సగటు జనాభాను తెలియజేస్తుంది. ఇది మానవ భూమి నిష్పత్తిని తెలియజేస్తుంది. మొత్త భూవైశ్యాము స్థిరంగా ఉండి జనాభా పెరిగే కారణంగా జనసాంద్రత పెరుగుతుంది.

11th_Economics_Telugu_Medium_Chapter-07.indd 148 06-02-2023 15:58:26

$$\text{జన సాంద్రత} = \frac{\text{మొత్తం జనాభా}}{\text{ఆ ప్రదేశ మొత్తం వైశాల్యం}}$$

పట్టిక 7.3 జన సాంద్రత

సంవత్సరం	జనసాందత్ర (ఒక చ.కిమీ కు)
1951	117
2001	325
2011	382

ఆధారం: భారతదేశము యొక్క రిజిష్టరు జనరల్

స్వాతంత్ర్యానికి ముందు జనసాంద్రత 100 కంటే తక్కువ. కానీ స్వాతంత్ర్యము తరువాత వేగంగా పెరిగింది. 1951 సం॥లో 117 నుండి 2001 సంవత్సరం నాటికి 325 కు చేరుకుంది. 2011 సంవత్సరపు జనాభా లెక్కల ప్రకారము జన సాంద్రత 382 గా ఉంది. అందువలన భూమి మీద జనాభా ఒత్తిడి పెరుగుతోంది. కేరళ, పశ్చిమబెంగాల్, బీహార్ మరియు ఉత్తర ప్రదేశ్ లాంటి రాష్ట్రాలలో భారతదేశ సగటు జనసాంద్రత కంటే ఎక్కువ జనాభా ఉంది. బీహారు జన సాంద్రత చదరపు కి.మీటరులో 1102 మంది. దీనికి తరువాత పశ్చిమ బెంగాల్‌లో 880 మంది నివసిస్తున్నారు. అరుణాచల్ ప్రదేశ్‌లో అతి తక్కువ జన సాంద్రత 17 మంది.

ఈ) లింగ నిష్పత్తి (Sex ratio)

ప్రతి 1000 మంది పురుషులకు స్త్రీల సంఖ్యను లింగ నిష్పత్తి సూచిస్తుంది. ఇది ముఖ్యమైన సూచిక. ప్రస్తుత సమయములో దీనిని ఆడ మరియు మగవారి నిష్పత్తిని కొలవడానికి ఉపయోగిస్తారు.

పట్టిక 7.4 లింగ నిష్పత్తి

జనాభా లెక్కలు సంవత్సరం	లింగ నిష్పత్తి (1000 మంది పురుషులకు గల స్త్రీల నిష్పత్తి
1951	946
2001	933
2011	940

ఆధారం: భారతదేశం యొక్క రిజిష్టరు జనరల్

భారతదేశములో స్త్రీల కంటే పురుషుల సంఖ్య ఎక్కువగా ఉంది. కేరళ 2011 జనాభా లెక్కల ప్రకారము వయోజనుల లింగ నిష్పత్తి 1084 గా ఉంది. ప్రస్తుత (2011) జనాభా లెక్కల ప్రకారము లింగ నిష్పత్తిలో స్వల్ప పెరుగుదల ఉంది. 2011 జనాభా లెక్కల ప్రకారము ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే హర్యానాలో స్త్రీ, పురుష నిష్పత్తి 877 గా ఉంది. అయితే మితగా రాష్ట్రాలతో పోల్చుకుంటే కేరళ రాష్ట్రంలో ప్రతి 1084 మంది స్త్రీలకు 1000 పురుషులు వంతున అక్కడ స్త్రీల నిష్పత్తి ఎక్కువగా ఉంది.

ఉ) జీవన ఆయుర్ధాయం (Life expectancy at birth)

ఇది ఒక మనిషి సగటున జీవించే ఆయుర్ధాయంను సూచిస్తుంది. మరణాల రేటు ఎక్కువగా ఉన్నప్పుడు ఆయుర్ధాయం తక్కువగా ఉంటుంది లేదా శీఘ్ర మరణాలు ఎక్కువ అయినపుడు ఆయుర్ధాయం తక్కువగును. మరణాల రేటు తక్కువగా ఉన్నప్పుడు ఆయుర్ధాయం రేటు ఎక్కువగా ఉంటుంది.

పట్టిక 7.5 జీవన ఆయుర్ధాయం

సంవత్సరం	పురుషులు	స్త్రీలు	మొత్తం
1951	32.5	31.7	32.1
1991	58.6	59.0	58.7
2001	61.6	63.3	62.5
2011	*62.6*	*64.2*	*63.5*

ఆధారం: రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా

1901-11 సంవత్సరాల మధ్య ఆయుర్ధాయం కేవలం 23 సంవత్సరాలు మాత్రమే. ఇది 2011 సంవత్సరం నాటికి 63.5 కు పెరిగింది. ఆయుర్ధాయం పెరగడానికి ప్రధాన కారణం మరణాల రేటు తగ్గడము. అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే భారతదేశంలో జీవన ఆయుర్ధాయం రేటు చాలా తక్కువగా ఉంది.

ఈ) అక్షరాస్యత నిష్పత్తి (Literacy ratio)

ఇది మొత్త జనాభాలో అక్షరాస్యత పొందిన జనాభా శాతాన్ని సూచిస్తుంది. 1951 సంవత్సరములో మగవారు ఒకటింట నాల్గవ వంతు ఆడవారు ఒకటింట పన్నెండవ వంతు మాత్రమే అక్షరాస్యులుగా ఉండిరి. అందువలన దేశంలో సగటున ఒకటింట ఆరవ వంతు మాత్రమే అక్షరాస్యులున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారము భారతదేశంలో మొత్తం అక్షరాస్యత శాతం (నిష్పత్తి) 74.04% అందులో పురుషులు 85%, స్త్రీలు 65.5% అక్షరాస్యతను కలిగి ఉన్నారు. అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చినపుడు, శ్రీలంక కంటే ఈ రేటు చాలా తక్కువ.

పట్టిక 7.6 అక్షరాస్యత శాతం

జనాభా లెక్కల సంవత్సరం	అక్షరాస్యులు	పురుషులు	స్త్రీలు
1951	18.3	27.2	8.9
2001	64.8	75.3	53.7
2011	74.04	82.1	65.5

(ఆధారం: రిజిస్టర్ జనరల్ ఆఫ్ ఇండియా)

2011 సంవత్సరపు జనాభా లెక్కల ప్రకారము కేరళ అత్యధిక అక్షరాస్యత శాతం (92%) కలిగి ఉండగా దీని తర్వాతి స్థానాల్లో వరుసుగా గోవా (82%) హిమాచల్ ప్రదేశ్ (76%) మహారాష్ట్ర (75%) సిక్కిం (81.46%) మరియు తమిళనాడు (74%) శాతం ఉన్నాయి. బీహారు రాష్ట్రములో అతి తక్కువ అక్షరాస్యత శాతం (53%) గా ఉంది.

7.4 సహజ వనరులు (Natural Resources)

ఒక దేశములో ప్రకృతి నుండి లభించు అన్ని రకముల వనరులను సహజ వనరులు అందురు. ప్రకృతి నుండి లభ్యమయ్యే సహజ వనరులు భూమి, అడవులు, నీరు, ఖనిజాల మరియు శక్తి మొదలగునవి. భారతదేశములో సహజ వనరులు ఎక్కువగా ఉన్నప్పటికీ చాలా మంది ప్రజలు పేదవారుగానే ఉన్నారు. ప్రకృతి సిద్ధంగా భారతదేశం విభిన్న వాతావరణం, అనేక నదులు, నీటి పారుదల మరియు విద్యుత్ శక్తి తయారు, చాలా ఖనిజాలు, అధిక అటవీ భాగం, విభిన్న మన్ను రకములు కలిగి ఉన్నాయి.

సహజ వనరులలోని రకాలు
(Types of Natural resources)

అ) పునరుత్పాదక వనరులు (Renewable Resources): పునరుత్పాదక వనరులు నిర్ణీత సమయములో పునరుత్పత్తి చేయవచ్చును. ఉదాహరణకు అడవులు, వన్య ప్రాణులు, గాలి మరలు, బయోమాస్, టైడల్, జల విద్యుచ్ఛక్తి మొదలైనవి.

ఆ) పునరుత్పాదన కాని వనరులు (Non-Renewable Resources): ఇవి పునరుత్పత్తి చేయలేని వనరులు ఉదా: శిలాజ ఇంధనాలు, పెట్రోలియం, ఖనిజాలు మొదలైనవి.

7.4.1 భూ వనరులు (Land Resources)

భారతదేశం 32.8 లక్షల చ.కి.మీ భూవైశాల్యము కలిగి ప్రపంచమున ఏడవ స్థానము పొందియున్నది. ఇది మొత్తం ప్రపంచ వైశాల్యములో 2.42% కలిగి ఉంది. వాస్తవంగా చెప్పాలంటే భారతదేశం అతి పెద్ద దేశము. అధిక జనాభా పెరుగుదల కారణంగా భూవైశాల్యము మరియు మనుషుల నిష్పత్తి అనుకూలంగా లేదు.

వ్యవసాయ దత్తాంశ ప్రకారము పెద్ద కమతాల నిర్వహణ (10 హెక్టార్లు మరియు అంతకంటే ఎక్కువ) తగ్గిపోయి చిన్న కమతాల నిర్వహణ (ఒక హెక్టారు కంటే తక్కువ) పెరిగింది. వ్యవసాయ భూములు చిన్న చిన్న ఖండితాలుగా విభజింపబడుటచే వ్యవసాయం చేసే సాధ్యం లేక అప్రయోజనముగా యున్నది.

11th_Economics_Telugu_Medium_Chapter-07.indd 150 06-02-2023 15:58:29

7.4.2 అటవీ వనరులు (Forest Resources)

భారతదేశములో 2007 సంవత్సరములో మొత్తం అటవీ విస్తీర్ణం 69.09 మిలియన్ హెక్టార్లు. ఇది మొత్తం భౌగోళిక ప్రాంతములో 21.02 శాతము. ఇందులో 8.35 మిలియన్ హెక్టార్లు దట్టమైన అడవులు 31.90 మిలియన్ హెక్టార్లు సాధారణ అడవులు 28.84 మిలియన్ హెక్టార్ల బహిరంగ అడవులుగా ఉన్నాయి.

7.4.3 ముఖ్యమైన ఖనిజ వనరులు (Important Mineral Resources)

అ) ఇనుప ధాతువు (ఉక్కు) (Iron-Ore)

భారతదేశములో అత్యధిక నాణ్యత గల ఇనుము ధాతువు నిల్వలు సమృద్ధిగా ఉన్నాయి. మన దేశములో 14.630 మిలియన్ టన్నుల హెమటైట్ మరియు 10619 మిలియన్ టన్నుల మాగ్నెటైట్ ఇనుప ధాతువు నిల్వలు కలిగి ఉంది. హెమటైట్ ఇనుప ఖనిజము ఎక్కువగా చత్తీష్‌ఘర్, జార్ఖండ్, ఒడిస్సా, గోవా మరియు కర్ణాటకలలో విస్తరించి ఉన్నాయి. ఇనుప ధాతు నిల్వలు కేరళ, తమిళనాడు మరియు ఆంధ్రప్రదేశ్‌లో కూడా విస్తరించి ఉన్నాయి

ఆ) నేలబొగ్గు మరియు లిగ్నైట్ (Coal and Lignite)

అందుబాటులో ఉన్న అతిపెద్ద ఖనిజ వనరు బొగ్గు. చైనా, అమెరికాల తర్వాత భారతదేశం నేల బొగ్గు ఉత్పత్తిలో మూడవ స్థానంలో ఉంది. భారతదేశములో నేల బొగ్గు యొక్క ప్రధాన కేంద్రాలు పశ్చిమ బెంగాల్, బీహార్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిస్సా మరియు ఆంధ్రప్రదేశ్. నేలబొగ్గు ఉత్పత్తిలో ఎక్కువ భాగం బెంగాల్, జార్ఖండ్ బొగ్గు క్షేత్రాలు నుండి లభిస్తుంది.

ఇ) బాక్సైట్ (Bauxite)

అల్యూమినియం తయారు చేయుటకు బాక్సైట్ ముఖ్యమైన ధాతువగును. ఆంధ్రప్రదేశ్, ఒరిస్సాలోని తూర్పు తీరంలో ప్రధాన బాక్సైట్ నిల్వలు ఉన్నాయి.

ఈ) మైకా (Mica)

మైకా అనేది ఉష్ణ నిరోధక ఖనిజం. ఇది ఒక ఉత్తమ విద్యుత్ నిరోధక శక్తి. ఇది ఎలక్ట్రికల్ పరికరాలలో విద్యుద్భందకంగా ఉపయోగించబడుతుంది. భారతదేశము మైకా షీట్ ఉత్పత్తిలో మొదటి స్థానములో ఉంది. ప్రపంచములో 60% మైకా ఉత్పత్తి మరియు వ్యాపారం భారతదేశం నుంచి జరుగుతుంది. మైకా యొక్క ముఖ్య ధాతువగు పెగ్మాటైట్ నిల్వలు ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్, బీహార్ మరియు రాజస్థాన్‌లలో ఉన్నాయి.

ఉ) ముడి చమురు (Crude Oil)

భారతదేశంలో చాలా చోట్ల ముఖ్యంగా అస్సాం మరియు గుజరాత్‌లలో చమురు నిల్వలు కనుగొనబడ్డాయి. డిగ్‌బాయ్, బదర్‌పూర్, నహర్కటియా, కాసింపూర్, పల్లిరియా, రుద్రపూర్, శివసాగర్, అంకలేశ్వర్, మరియు కలోల్ (గుజరాత్‌లోని ప్రాంతాలు) భారతదేశములోని ముఖ్యమైన చమురు నిల్వలు గల ప్రదేశములగును.

ఊ) బంగారము (Gold)

భారతదేశంలో పరిమితంగా మాత్రమే బంగారు నిల్వలు ఉన్నాయి. మూడు ప్రధాన బంగారు గనులు మాత్రమే ఉన్నాయి. అవి 1.కోలార్ గోల్డ్ ఫీల్డ్ – కోలార్ జిల్లా 2. హుట్టి గోల్డ్ ఫీల్డ్ – రాయచూర్ జిల్లా (రెండు కర్ణాటక రాష్ట్రంలోనివి) రామగిరి గోల్డ్ ఫీల్డ్ – అనంతపురం జిల్లా (ఆంధ్రప్రదేశ్).

ఎ) వజ్రం (Diamond)

(యునైటెడ్ నేషన్స్ ఎకనమిక్ కమిషన్ ఆఫ్ యూరప్) ప్రకారం, మొత్తం వజ్రాల నిల్వలు 4582 క్యారెట్లుగా అంచనా వేయబడింది. ఎక్కువగా పన్నా (మధ్యప్రదేశ్), రామల్ల కోట (కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్) మరియు కృష్ణ బేసిన్లో వెయ్యి క్యారెట్లు లభ్యమవుతున్నాయి. కింబర్లీ ప్రాంతములో డైమండ్ నిల్వలను కొత్తగా కనుగొన్నారు. అవి రాయపూర్ మరియు పాస్టర్ జిల్లాలు (చత్తీస్‌ఘర్ రాష్ట్రం), నూవాపాడ మరియు బార్గార్ జిల్లాలు (ఒరిస్సా),

11th_Economics_Telugu_Medium_Chapter-07.indd 151 06-02-2023 15:58:29

నారాయణ పేట, మద్దూర్ (కృష్ణా ప్రాంతాలు, ఆంధ్రప్రదేశ్) మరియు రాయచూర్, గుల్బర్గా జిల్లాలు (కర్ణాటక రాష్ట్రం) ప్రాంతాలలో వజ్రాల గనులు కనుగొనబడెను.

7.5 మౌలిక సదుపాయాలు (Infrastructure)

మౌలిక సదుపాయాల అభివృద్ధి అనునది అనేక సహాయక సౌకర్యాల అభివృద్ధికి ఉపయోగపడును. ఈ సౌకర్యాలను రెండు విధాలుగా విభజింపబడవచ్చు అవి: అ) ఆర్థిక మౌలిక సదుపాయాలు ఆ) సామాజిక సదుపాయాలు. ఆర్థిక సదుపాయాలలో రవాణా, కమ్యునికేషన్, విద్యుచ్ఛక్తి, నీటి పారుదల, ద్రవ్య మరియు ఆర్థిక సంస్థలు ఉంటాయి. సామాజిక సదుపాయాలలో విద్య, శిక్షణ, పరిశోధన, ఆరోగ్యం, గృహ మరియు పౌర సౌకర్యాలు ఉన్నాయి.

7.6 ఆర్థిక సదుపాయాలు (Economic Infrastructure)

ఆర్థిక సదుపాయాలు ఉత్పత్తి మరియు పంపిణి వ్యవస్థను సులభతరం చేయడానికి సహాయపడుతుంది. ఉదాహరణకి రైల్వేలు, ట్రక్కులు, పోస్టల్, టెలిగ్రాఫ్, కార్యాలయాలు, ఓడరేవులు, కాలువలు, విద్యుత్ ప్లాంట్లు, బ్యాంకులు, భీమా సంస్థలు మొదలైనవి. ఆర్థిక వ్యవస్థ యొక్క మౌలిక సదుపాయాలు. వస్తువులు మరియు సేవలు ఉత్పత్తి చేయడానికి అవి సహాయపడుతాయి.

7.6.1 రవాణా (Transport)

ఒక దేశ సుస్థిర ఆర్థికాభివృద్ధికి చక్కగా అనుసంధానించబడిన మరియు సమర్థవంతమైన రవాణా వ్యవస్థ అవసరం. భారతదేశం రైలు, రోడ్డు రవాణా, తీర ప్రాంత షిప్పింగ్ మరియు వాయు రవాణాల్లో మంచి నెట్‌వర్క్ కలిగి ఉంది. భారతదేశంలో రహదారుల పొడవు 30 లక్షల కిలో మీటర్లు, ప్రపంచములో పెద్ద రహదారి నెట్‌వర్క్ కలిగిన దేశాలలో భారతదేశం ఒకటి. భారతదేశంలో రైల్ రోడ్లు పరంగా విస్తృత నెట్‌వర్క్ కలిగి ఉంది. రైలు మార్గాలు ఆసియాలో అతి పెద్దవి మరియు ప్రపంచములో నాల్గవ అతి పెద్దది. రైలు మార్గము మొత్తం పొడవు 63,000 కి.మీ దీనిలో 13,000 కి.మీ విద్యుదీకరించబడినది. భారతదేశంలో అతి ప్రధానమైన కలకత్తా, ముంబై, చెన్నై, విశాఖపట్నం సముద్రమార్గ మరియు గోవా ఓడరేవుల ద్వారా 90% వాణిజ్యం జరుగుతున్నది. ఇది ప్రపంచములో పలు ప్రాంతముల నుండి సరుకుల ఓడలు ప్రయాణికుల ఓడలు ద్వారా రవాణా చేయు స్థలాలుగాను పర్యాటక స్థలాలుగాను యున్నది. వాయు మార్గాల సమగ్ర నెట్‌వర్క్ భారతదేశంలోని అన్ని ప్రధాన నగరాలు మరియు పట్టణాలును కలుపుతుంది. దేశీయ వాయు సేవలను ఇండియన్ ఎయిర్‌లైన్స్, ప్రైవేటు విమానయాన సంస్థలు నిర్వహిస్తాయి. అంతర్జాతీయ విమానాశ్రయం సేవను ఎయిర్ ఇండియా సంస్థలు నిర్వహిస్తాయి.

భారతీయ రైల్వేలో మొట్టమొదటిగా Wi-Fi సౌకర్యాన్ని బెంగళూరు రైల్వే స్టేషన్‌లో కల్పించారు.

భారతదేశ జాతీయ విమానయాన లిమిటెడ్ సంస్థ ఆగస్టు 27, 2007వ సంవత్సరం ఎయిర్ ఇండియా మరియు ఇండియన్ ఎయిర్ లైన్స్ రెండింటిని విలీనం చేసింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఓడరేవులు నిర్వహణ మరియు అభివృద్ధికి, ముఖ్యంగా చిన్న ఓడరేవుల అభివృద్ధికి జాతీయ నౌకాశ్రయ బోర్డును 1950 సం॥లో స్థాపించినారు.

11th_Economics_Telugu_Medium_Chapter-07.indd 152 06-02-2023 15:58:30

7.6.2 విద్యుచ్ఛక్తి (Energy)

విద్యుచ్ఛక్తి మన నిత్య జీవిత అవసరాలలో ముఖ్యమైది. నేటి సాంకేతిక ప్రపంచంలో విద్యుత్ లేకుండా మనుగడ సాగించలేము. శక్తి వనరుల ఆధారంగా రెండుగా వర్గీకరించబడినది.

1. పునరుత్పాదకం కాని విద్యుత్ వనరులు
2. పునరుత్పాదక శక్తి విద్యుత్ వనరులు.

1. పునరుత్పాదకం కాని శక్తి వనరులు (Non-renewable energy sources)

వీటిపేర్లకు తగినట్లుగా ఇలాంటి వనరులను మనము మరలా మరలా ఉపయోగించలేము. ఇలాంటి శక్తివనరులను పునరుత్పాదకం కాని శక్తివనరులు అందురు. ఇలాంటి వనరులను మనము క్రమేణా ఉపయోగించుట వలన కొంతకాలానికి తరిగిపోతాయి. ఉదా: నేలబొగ్గు, చమురు, వాయువు మొ॥నవి.

2. పునరుత్పాదక శక్తి వనరులు (Renewable energy sources)

ఈ శక్తి వనరుల పునద్దరించబడి లేదా మరలా మరలా ఉపయోగపడుతుంది. ఈ విధమైన ముడి పదార్థాలు తరిగిపోయినా ఇవి సమృద్ధిగా లభిస్తాయి లేదా అనంతమైన పరిమాణం కలిగి ఉంటాయి. ఉదాహరణ:

1. *సౌరశక్తి*
2. *పవన శక్తి*
3. *తరంగ శక్తి*
4. *ధర్మల్ విద్యుత్ శక్తి*
5. *జీవ ఇంధన శక్తి*

కొన్ని సార్లు పునరుత్పాదక వనరులును సాంప్రదాయేతర శక్తి వనరులు అని పిలుస్తారు. ఈ రకమైన ముడి పదార్థాలు లేదా ఇలాంటి శక్తి ఉత్పత్తి మార్గాలు ముందెన్నడూ/సాంప్రదాయ జీవన విధానంలో ఉపయోగించబడలేదు.

7.7 సామాజిక సదుపాయాలు (Social Infrastructure)

మానవ వనరుల అభివృద్ధికి పరోక్షంగా ఆర్థికాభివృద్ధికి దోహదపడే వసతులను సామాజిక సదుపాయాలు అని అంటారు. ఇవి ఉత్పత్తి మరియు పంపిణీలకు బాహ్యంగా ఉంటుంది. ఈ సమాజ నిర్మాణ అభివృద్ధి, మానవ వనరుల సామర్థ్యమును, ఉత్పత్తి సామర్థ్యమును పెంపొందించును. ఉదాహరణకు పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, ప్రాథమిక సౌకర్యాలు మరియు పౌర సౌకర్యాలు మొదలగునవి. లోపించుట వలన సామాజిక మౌలిక సదుపాయ నిర్మాణం భారత ఉత్పాదకుల ఉత్పత్తి సామర్థ్యం తక్కువగా ఉండుటకు కారణములుగా ఉన్నది. ఈ సామాజిక మౌలిక సదుపాయాల స్థాయి మరియు పరిణామాలు క్రింది విధంగా చర్చించబడ్డాయి.

7.7.1 విద్య (Education)

అ) భారతదేశంలో విద్య (Education in India)

భారతదేశంలో గురుకుల విద్య ప్రాతిపదికన విద్య వ్యవస్థీకరించబడినది. అప్పటి నుండి పెరుగుతున్న ఆర్థిక అవసరాలననుసరించి విద్యా వ్యవస్థలు మెరుగ్గా అభివృద్ధి చెందుతున్నది. భారతదేశంలోని మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ (MHRD) మన దేశ విద్యా విధానాలను, పథకములు ఏర్పరచి సమర్థవంతంగా నిర్వహించుచున్నది.

ఆ) భారతదేశ విద్యా విధానం (Education system in India)

1976 వరకు రాష్ట్ర ప్రభుత్వ ఆధీనములో ఉన్న విద్యా విధానం ఆ తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వము ఉమ్మడి నిర్వహణలోకి తీసుకురాబడింది. కేంద్ర ప్రభుత్వ మానవ వనరుల అభివృద్ధి శాఖ విద్యా శాఖకు కావలసిన బడ్జెట్‌ను నిర్ణయిస్తుంది.

11th_Economics_Telugu_Medium_Chapter-07.indd 153 06-02-2023 15:58:30

భారతదేశ విద్యా విధాన ప్రధానంగా ఆరు స్థాయిలను కలిగి ఉంటుంది.

- నర్సరీ తరగతులు
- ప్రాథమిక తరగతులు
- మాధ్యమిక స్థాయి
- మహోన్నత స్థాయి
- పట్టభద్ర విద్య
- ఉన్నత పట్టభద్ర విద్య

ఇ) భారతదేశంలో విద్యా సంస్థలు (Education Institutions in India):

భారతదేశం విద్యా విధానం 10+2 పద్ధతిని అనుసరించుచున్నది. ఉన్నత విద్య సంబంధించినంత వరకు ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యా సంస్థలు మరియు విశ్వవిద్యాలయాలలో పలు విధములైన కోర్సులను మరియు సబ్జెక్టులను కల్పించియున్నది. విశ్వవిద్యాలయ గ్రాంట్ కమిషన్ (UGC) చట్టం ద్వారా విశ్వవిద్యాలయాల స్థాయిల గుర్తింపులను నిర్ణయించును. విద్యా శాఖ అనునది వివిధ పాఠశాలలు, కళాశాలలు మరియు విశ్వవిద్యాలయములను కలిగియుండును. ఇది సమాజంలో అన్నీ వర్గాల ప్రజలకు సరసమైన నాణ్యమైన విద్య నొసగును. బడ్జెట్ నందు 3% (GDP) నిధిని విద్యా శాఖకు ప్రతి సంవత్సరం కేటాయించబడుచున్నది. ఇందులో అధిక భాగం పాఠశాల విద్యకే వ్యయము చేయబడుచున్నది. కానీ, ఒక్కో విద్యార్థికి చేయు విద్యా వ్యయాలు చాలా తక్కువగానే ఉన్నాయి.

7.7.2 ఆరోగ్యము (Health)

అ) భారతదేశములోని ఆరోగ్యము (Health in India)

భారతదేశమున ఆరోగ్య సంరక్షణ భాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించును. కేంద్ర ఆరోగ్య మరియు సంక్షేమ సంస్థ (Central Council of Health and Welfare) పలు విధములైన సంక్షేమ విధానములను, పథకములను సూత్రీకరించి, సంస్కరించుచున్నది. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆరోగ్య రంగం నిర్వహించి దాని సాంకేతిక అవసరములకు బాధ్యత వహించును.

భారతదేశమున ఆరోగ్య సంరక్షణ అనేక (పద్ధతులలో) రూపాలలో ఉన్నాయి అది సిద్ధ వైద్యం ,ఆయుర్వేద వైద్యం యునాని లేదా మూలికా వైద్యం, హోమియోపతి, అల్లోపతి,యోగా వంటి పద్ధతులలో జరుగుతుంది. ఒక్కొక్క పద్ధతి యందు ప్రత్యేక చికిత్స పద్ధతులు మరియు ప్రసిద్ధియైన లక్షణాలు కలిగియుండును. భారతదేశమున వైద్య చికిత్స చేయుటకు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ మంత్రిత్వ శాఖ నుండి క్రమమైన అనుమతి, లైసెన్సులు, పొందియుండవలయును. ప్రస్తుతము వైద్య పద్ధతులన్ని ఒకే మంత్రిత్వ శాఖ (ఆయుష్ Ayush) క్రిందికి తీసుకురాబడెను.

ఆ) భారతదేశంలో ఆరోగ్య సంరక్షణ సేవలు (Health Care Services in India):

భారతదేశమున ఆరోగ్య సంక్షేమ సేవలును కేంద్ర సంక్షేమ మంత్రిత్వ శాఖ భాద్యత వహించుచున్నది. రాష్ట్రాల వ్యాప్తంగా కేరళ రాష్ట్రం అన్ని రాష్ట్రాల కంటే చాలా ప్రసిద్ధియైన సేవలను అందించుచున్నది. అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చినట్లయిన భారతదేశ ఆరోగ్య సంరక్ష సేవలు తృప్తికరంగా లేదు. శ్రీలంకతో పోల్చిన భారతదేశమున ఆరోగ్య సంరక్షణ సేవలు పేలవంగా ఉన్నది.

7.8 భారత ఆర్థిక భావనావేత్తల భాగస్వామ్యం (Contributions of Indian Economic Thinkers)

7.8.1 తిరువళ్ళువర్ (Thiruvalluvar)



తిరువళ్ళువర్ ఆర్థిక భావనలు ఆయన రచించిన అమర రచనలైన తిరుక్కురళ్ అనే నైతిక గ్రంధమున తెలియజేయబడి ఉన్నది. తిరువళ్ళువర్ కాలమును గురించి పలు అంచనాలు పండితుల మధ్య విస్తృతంగా విభేదిస్తున్నప్పటికీ సాధారణంగా ఆయన మూడవ శతాబ్దము (A.D) సంగ యుగానికి చెందిన వాడుగా నమ్ముతారు. ఆయన భావనలు ఆదర్శ, ఆచరణాత్మకంగా గుర్తించబడింది.

తిరువళ్ళువర్ యొక్క ఆర్థిక భావనలు ఎక్కువగా తిరుక్కురల్ యొక్క రెండవ భాగములో "పొరుట్పాల్" నందు కనుగొనబడినది. ఇది సంపదను

11th_Economics_Telugu_Medium_Chapter-07.indd 154 06-02-2023 15:58:30

గూర్చి తెలియజేస్తుంది. ఈయన మానవ జీవితాన్ని ప్రాథమిక భావనగా గుర్తించారు. ఈయన జీవితానికి వర్షమే ప్రాథమిక ఆధారమని అభిప్రాయపడ్డారు. వర్షమే ఆహారాన్ని అందిస్తుంది. వర్షమే ఆర్థిక జీవితానికి ప్రాథమిక మైనదని ఆయన భావించెను. అత్యంత ప్రాథమిక ఆర్థిక కార్యకలాపమైన వ్యవసాయం వర్షము మీద ఆధారపడి ఉంటుంది. వర్షం మానవుని క్షీణస్థితికి తీసుకువెళుతుంది. మరల అదే వర్షం మంచి స్థితికి తీసుకువస్తుందని తెలిపారు

అ) ఉత్పత్తి కారకములు (Factors of Production)

తిరువళ్ళువర్ ఉత్పత్తి కారకములైన భూమి, శ్రమ, మూలధనం, సంస్థ, సమూహం, సాంకేతిక పరిజ్ఞానం గురించి అనేక నిష్క్రియాత్మిక సూచనలు చేశాడు.

"పెరుమవట్రుల్ యామరివదు ఇల్లై అరివరింద
మక్కలేపేఱు అల్ల పిఱ" (కురళ్ 61)

పుష్కలమైన పంటలు, సమర్థవంతులైన పురుషులు, కార్మిక సమూహం, తరగని సంపద మొదలగునవి ఆర్థిక వ్యవస్థలోని అంశాలు" అని తిరువళ్ళువర్ అభిప్రాయ పడ్డారు.

ఆ) వ్యవసాయము (Agriculture)

వ్యవసాయము ప్రాథమికమైన ఆర్థిక కార్యకలాపమని తిరువళ్ళువర్ తెలిపెను. ఇది ప్రపంచ అక్ష బిందువుగా తెలిపెను. ఆర్థిక వ్యవస్థ పరంగా ఇతర రంగాలలో శ్రేయస్సు, వ్యవసాయ రంగ శ్రేయస్సే ఆధారముగా నున్నది. వ్యవసాయ వృత్తి చేయు రైతులే ఉత్తమ పురుషులని తిరువళ్ళువర్ అభిప్రాయపడిరి.

"ఉళుదుండు వాళ్వోరే వాళ్వార్; మట్రెల్లాం
తొళుదుండు పిన్ సెల్వర్" (కురళ్ 1032)

జీవితంబు దున్ని జీవించు వారిదే బానిస బ్రతుకులు మిగతా కొలువులన్నీయు వ్యవసాయ వృత్తి అన్ని వృత్తుల కంటే ఉన్నతమైనదిగా వళ్ళువర్ భావన.

ఇ) పబ్లిక్ ఫైనాన్స్ (ప్రజా విత్తము) (Public Finance)

తిరువళ్ళువర్ పబ్లిక్ ఫైనాన్స్ గురించి ప్రభుత్వ ఆదాయం, ప్రభుత్వ వ్యయం మరియు ద్రవ్య నిర్వహణ అనే శీర్షికలతో వివరించారు. వీటిని (1) ఆదాయ సృష్టి (2) ఆదాయ సేకరణ (3) ఆదాయ నిర్వహణ (4) ప్రభుత్వ వ్యయం అని తెలిపియున్నారు.

ఈ) ప్రభుత్వ వ్యయం (Public Expenditure)

తిరువళ్ళువర్ సమతుల్య బడ్జెట్‌ను సిఫార్సు చేశారు. "ఒక దేశం పరిమితమైన ఆదాయం పొందునపుడు ఆ దేశ వ్యయాన్ని కట్టుబాటులో ఉంచుట దురదృష్టం కాదు" అని తిరువళ్ళువర్ తెలిపిరి. ఆయన బడ్జెట్ విధానాన్ని అమలు చేయునపుడు కొన్ని మార్గదర్శకాలను సూచించారు. ఎల్లప్పుడూ మిగులు బడ్జెట్, కొన్ని సమయాల్లో సమతుల్య బడ్జెట్ ఉండవచ్చునే కాని, లోటు బడ్జెట్ ఎప్పుడూ ఉండకూడదని తెల్పిరి. (1) రక్షణ (2) ప్రజాపనులు (3) సమాజ సేవా కార్యకలాపాల కొరకు ప్రభుత్వ వ్యయం కేటాయించాలని సూచించిరి.

ఉ) విదేశీ సహాయం (బాహ్య) (External Assistance)

వళ్ళువర్ విదేశీ సహాయం పొందుటను ఆదరించలేదు. (కురళ్ 739) ప్రకారం ఇతర దేశాల సహాయం తీసుకొనే దేశాలు అసలు దేశాలే కాదని పేర్కొనెను. వేరే విధంగా చెప్పాలంటే ఆయన స్వయం సమృద్ధి సాధించిన ఆర్థిక వ్యవ్థను సమర్థించారు.

ఊ) పేదరికం మరియు భిక్షాటన (Poverty and Begging)

ఒక్కొక్క మానవుడు ఆకలి నుండి పొందు స్వేచ్ఛయే ప్రాథమిక స్వేచ్ఛయని దీనిని ప్రతి పౌరుడు ఖచ్చితంగా అనుభవించాలని తిరువళ్ళువర్ అభిప్రాయపడ్డారు. పేదరికమే అన్ని విపరీతాలకు కారణమని, శాశ్వత బాధలు కలిగించునని తెలియజేసిరి. అయితే భారతదేశమున దారిద్ర్యరేఖ క్రింద జీవించు వారిలో యాచించువారు, రోడ్డు ప్రక్కన నిద్రించువారు మరియు చెత్తకుప్పలు ఏరుకొను వారు అధికమగుచున్నారు.

ఎ) సంపద (Wealth)

సంపద అనునది జీవించుటకు కావలసినదియే కాని సంపదయే జీవిత లక్ష్యం కాదని తిరువళ్ళువర్ భావించెను. సంపదను గొప్పగా గౌరవప్రదమైన మార్గాలలో సంపాదించాలని చెప్పారు. నిల్వ చేసిన సంపద లాభ రహితమైనదిగా అభివర్ణించారు. ఆయన వృత్తులే నిజమైన సంపదగాను, శ్రమయే గొప్ప వనరుగాను భావించెను.

11th_Economics_Telugu_Medium_Chapter-07.indd 155 06-02-2023 15:58:30

ఏ) సంక్షేమ ప్రభుత్వం (Welfare State)

తిరువళ్ళువర్ సంక్షేమ ప్రభుత్వము నందు పేదరికం, నిరక్షరాస్యత మరియు వ్యాధులు వంటివి ఉండవని వివరించెను. సంక్షేమ ప్రభుత్వం యొక్క ముఖ్య లక్షణాలను క్రింది విధంగా తెల్పిరి. 1. సంపూర్ణ ఆరోగ్యం కలిగిన ప్రజలు 2. సమృద్ధిగా ఉన్న సంపద 3. మంచి పంట దిగుబడులు 4. శ్రేయస్సు మరియు ఆనందం 5. ప్రజలకు పూర్తి భద్రత.

7.8.2 మహాత్మ గాంధీ (Mahatma Gandhi)



గాంధీ ఆర్థిక శాస్త్రం నైతిక (విలువల) పునాదులపై ఆధారపడింది. 1921 లో గాంధీజీ ఇలా రాశాడు "ఒక వ్యక్తి లేదా దేశం యొక్క నైతిక శ్రేయస్సును దెబ్బతినే ఆర్థిక శాస్త్రం అనైతికమైనది, పాపాత్మకమైనది". 1924 లో అతను అదే నమ్మకాన్ని పునరావృతం చేశాడు. "నైతిక విలువలు విస్మరించెడి ఆర్థిక వ్యవస్థ వాస్తవమైంది కానేకాదు అన్నారు".

గాంధేయి ఆర్థిక భావన యొక్క ముఖ్య లక్షణాలు (Salient Features of Gandhian Economic Thought)

1. **గ్రామ గణతంత్రాలు:** గాంధీజీ "భారతదేశం గ్రామాల్లో నివసిస్తుంది" అన్నారు. గ్రామాలను స్వయం సమృద్ధిగా చేసుకోవడానికి ఆయన ఆశక్తి చూపాడు. యంత్రాలు, పట్టణీకరణ మరియు పారిశ్రామికీకరణను విస్తృతముగా ఉపయోగించుటను ఆయన వ్యతిరేకించాడు.
2. **యంత్రీకరణం:** గాంధీజీ యంత్రాలను "గొప్ప పాపం" అని అభివర్ణించాడు. యంత్రాల వలన కార్మికులకు కలుగు కష్టనష్టాలను గూర్చి పుస్తకాలు రాయవచ్చు. యంత్రాల వినియోగం మంచిది కాదనే విషయాన్ని ప్రజలకు అవగాహన చేయవలయును. యంత్రాలు మనకు వరాలు కాదు శాపాలని గ్రహించవలయును. వీటికి ముగింపు పలకాలి అన్నారు".
3. **పారిశ్రామికీకరణ:** పారిశ్రామిక వాదం మానవ జాతికి శాపంగా గాంధీజీ భావించారు. ఒక దేశం యొక్క దోపిడీ సామర్థ్యంపై పారిశ్రామికీకరణ ఆధారపడియుండునని గాంధీజీ పేర్కొనెను.
4. **వికేంద్రీకరణ:** ఆయన వికేంద్రీకరణ ఆర్థిక వ్యవస్థను సమర్థించాడు. ఉత్పత్తులు తక్కువ స్థాయిలో అనేక చోట్లలో లేదా ప్రజల ఇండ్లలోను భారీగా ఉత్పత్తి జరగాలని ఆశించారు.
5. **గ్రామ సర్వోదయ:** గాంధీజీ చెప్పిన ప్రకారము "నిజమైన భారతదేశం (Real India) గ్రామాలలో ఉంటుంది. కానీ పట్టణాలు లేదా నగరాల్లో సాధ్యం కాదు" కాబట్టి స్వయం సమృద్ధి, స్వయం ఆధారిత గ్రామాల అభివృద్ధిని ఆయన ప్రోత్సహించారు.
6. **ఉత్పాదన శ్రామికులు:** శ్రమ గొప్పతనాన్ని గ్రహించిన గాంధీజీ, దేవుడు మానవుని సృష్టించినది తనకు కావలసిన ఆహారాన్ని తానే కష్టపడి చెమటోడ్చి సంపాదించుట కొరకేయని గాంధీజీ నమ్మెను. మానవుని శ్రమ అనునదే శారీరక శ్రమ అని గాంధీజీగారు తెలిపారు.
7. **ధర్మకర్తృత్వం యొక్క సిద్ధాంతం:** ప్రస్తుత పెట్టుబడిదారి విధానాన్ని మార్చి సమ సమాజ నిర్మాణం చేయడమే ధర్మకర్తృత్వ సిద్ధాంతమగును. దీనిలో పెట్టుబడిదారీ విధానానికి చోటులేదు అయితే నేడు భారతదేశం వినోద పెట్టుబడిదారీ విధానము మరియు ఆశ్రిత పెట్టుబడి విధానములను ఆహ్వానించియున్నది.
8. **ఆరోగ్య సమస్య:** ఆహార వస్తువులపై గల అన్ని కట్టుబాట్లను గాంధీజీ వ్యతిరేకించిరి. అటువంటి కట్టుబాట్లు కృత్రిమ కొరతకు దారితీయుననెను. భారతదేశం ఒక కాలంలో ఆహారానికి లోటు పరిస్థితిని ఎదుర్కొనెను. కానీ ప్రస్తుతం ఆహార ధాన్యాలు, పండ్లు, కాయగూరలు, పాలు, గ్రుడ్లు, మాంసం వంటివి అత్యధికముగా ఉత్పత్తి చేసి ప్రపంచస్థాయిలో అగ్రస్థానమును పొందియున్నది.
9. **జనాభా:** గాంధీజీ గారు కృత్రిమ కుటుంబ నియంత్రణ పద్ధతులను వ్యతిరేకించిరి. కానీ,

11th_Economics_Telugu_Medium_Chapter-07.indd 156 06-02-2023 15:58:30

జనాభాను నియంత్రణ చేయుటకు స్వయ నియంత్రణ మరియు బ్రహ్మచారి విధానాన్ని పాటించమని చెప్పారు. స్వయ నియంత్రణ కుటుంబ నియంత్రణకు మంచి మార్గమని నమ్మిరి.

10. **మద్యపాన నిషేధము:** సంపూర్ణ మద్యపాన నిషేధమునకు పోరాడిరి. మద్యం మనకు ఏ విధంగాను ఆరోగ్యం కాదు, కానీ కొన్ని జబ్బులకు కారణమగును" అని గాంధీజీ తెల్పిరి. "భారతదేశం త్రాగుబోతుల దేశంగా ఉండుట కంటే పేదరిక దేశంగానే ఉండుట మంచిది" అనెను. కానీ నేడు కొన్ని రాష్ట్రాల ప్రధాన ఆదాయం మద్యపాన విక్రయము మీద ఆధారపడియున్నది.

7.8.3 జవహర్‌లాల్ నెహ్రూ (Jawaharlal Nehru)



నవ భారత శిల్పులలో పండిత జవహర్‌లాల్ నెహ్రూ ముఖ్యులు. స్వాతంత్ర్య భారత మొదటి ప్రధానమంత్రిగా పదవిని పొందినప్పటి నుండి 1964 సంవత్సరమున మరణించునంత వరకు నెహ్రూ ప్రధాన మంత్రిగా పదవి వహించెను. ఒక గొప్ప దేశభక్తుడు తత్వజ్ఞాని, రాజకీయ వేత్త ఆయన ఆర్థిక భావనలు, ఆయన చేసిన అసంఖ్యాక ప్రసంగాలు, రచించిన గ్రంధములు (పుస్తకములు) ద్వారా తెలుసుకొనవచ్చును.

అ) ప్రజాస్వామ్యం మరియు లౌకిక వాదం (Democracy and Secularism)

ప్రజాస్వామ్యమును పటిష్టంగా నమ్మినవారు నెహ్రూ గారు. వాక్ స్వాతంత్ర్యం, పౌర స్వాతంత్ర్యం, ఓటు హక్కు స్వాతంత్ర్యం వాటి ద్వారా పరిపాలన మరియు పార్లమెంటు ప్రజాస్వామ్యం మీద నమ్మకము కలిగియుండెను. భారతదేశంలో లౌకికత్వం సాధించుటలో నెహ్రూ గొప్ప పాత్ర వహించెను. మన దేశంలో హిందూ మతం, ఇస్లాం మతం, క్రైస్తవ మతం, బౌద్ధ మతం, జైన మతం, జూరాష్ట్రియన్ మతం, సిక్కు మతం మొదలగు మతాలు కలవు. అయితే మత ఆధిపత్యం వలన ఎటువంటి ఆధిక్యతలు ఉండవు. లౌకికత్వం అనునది అన్ని మతములకు సమమైన గౌరవాన్ని ఇచ్చుట అగును.

ఆ) ప్రణాళికలు (Planning)

భారతదేశంలో ప్రణాళికలను పరిచయం చేసిన గొప్పతనం నెహ్రూ గారికి చెందును. ఒక దేశ సమగ్రి అభివృద్ధికి సమైఖ్య విధాన ప్రణాళికలు అవసరమని తలంచెను. 1956 వ సంవత్సరం మే నెల రెండవ పంచవర్ష ప్రణాళికల ముఖ్యత్వం మీద ఏర్పడిన చర్చలను పార్లమెంటు నందు ప్రారంభించి ప్రసంగించిరి. "ప్రణాళికల ఆవశ్యకత అనునది మానవ శక్తి వనరులను, ద్రవ్యాన్ని సరైన పద్ధతులలో ఉపయోగించుటయే " అనెను. ప్రణాళికలు అనునది పారిశ్రామికీకరణకు సంబంధము గలది. దీని ద్వారా సమృద్ధి పొందుచున్నది. కాబట్టే దేశాభివృద్ధికి నెహ్రూగారు ఈ యుక్తిని ప్రయోగించిరి. విజ్ఞానము, పరిశోధనలు, సాంకేతికాభివృద్ధి మరియు పరిశ్రమల మొదలగువాటిని అభివృద్ధి వంటి వాటి యందు నెహ్రూ గారి సేవ మరవరానిది. ఆయన ప్రధానిగా ఉన్న కాలంలోనే దేశాల్లో పలు IIT లు మరియు పరిశోధనా సంస్థలు నెలకొల్పబడ్డాయి. ఆయన ఎల్లప్పుడూ శ్రాస్తీయ వైఖరులను కల్గియుండెను.

ఇ) ప్రజాస్వామ్య సమధర్మ సామ్యవాదం (Democratic Socialism)

భారతదేశంలో సమధర్మ సామ్యవాదం నందు నెహ్రూ గొప్ప పాత్ర వహించియున్నారు. అయన మన దేశంలో సమ సమాజ నిర్మాణాన్ని ఏర్పాటు చేయుటకు కృషి చేసెను. కాని నెహ్రూగారి సమధర్మం అనునది ప్రజాస్వామ్య సమధర్మం అగును.

7.8.4 Dr. B.R. అంబేద్కర్ (B.R. Ambedkar)



అంబేద్కర్ (1891–1956) బహుముఖ ప్రజ్ఞాశాలి ఈయన భారత రాజ్యాంగ చట్ట నిర్మాణ శిల్పి, సమధర్మ రక్షకుడు, సమాజ నైతిక పరిరక్షకుడు మరియు ప్రభుత్వ పథకాలను రూపొందించిన

11th_Economics_Telugu_Medium_Chapter-07.indd 157 06-02-2023 15:58:31

మహామనీషి "ప్రాచీన భారతీయ వాణిజ్యం" (1915 వ సం॥ కొలంబియా విశ్వవిద్యాలయ నందు M. A. పట్టా పొందుటకు సమర్పించిన పరిశోధనా వ్యాస పుస్తకం (Theory) నేషనల్ డివిడెండ్ ఆఫ్ ఇండియా చారిత్రాత్మక మరియు పరిశీలన నివేదిక (డాక్టరేటు పట్టా పొందుటకు సమర్పించిన పరిశోధనా వ్యాస పుస్తకం) (Theory) అనే రెండు పుస్తకముల యందు ఇతని ఆర్థిక భావనలు స్పష్టపరచుచున్నది. ఇది "బ్రిటిష్ ఇండియాలో మాగాణ నిధుల మధింపు మాగాణ ఏకాధిపత్య సామ్రాజ్య నిధుల వికేంద్రీకరణ అధ్యయనం పరిణామం గూర్చిన పరిశోధన వ్యాస పుస్తకముగా ప్రచురించబడినది

1921 వ సంవత్సరం అంబేద్కర్ రచించిన బ్రిటీష్ ఇండియా మాగాణ ఏకాధిపత్య సామాజ్య నిధుల వికేంద్రీకరణ పరిణామం గూర్చిన పరిశోధన అనే వ్యాస పుస్తకము M.Sc డిగ్రీ కొరకు అంగీకరించబడినది. 1923 నందు (The problem of rupee) రూపాయి సమస్య అనే పరిశోధనా నివేదకను (The London School of Economics) లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ సంస్థ అంగీకరించి D.sc పట్టమును ఇచ్చి గౌరవించెను. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే భారతీయ రిజర్వు బ్యాంక్ RBI అంబేద్కర్ రచించిన రూపాయి సమస్యలు దాని పుట్టుక మరియు పరిష్కారాలు అనే గ్రంధం ద్వారా ఇవ్వబడిన కొన్ని అంశాలను మార్గదర్శకములుగా తీసుకొనెను. అతని అధిక భావనలు క్రింద ఇవ్వబడియున్నది:

1. **నిధి ఆర్థిక వ్యవస్థ (Financial Economics)**
   అంబేద్కర్ యొక్క చాలా గ్రంధములు విదేశాలలో ఉన్నప్పుడు (1913-1923) రచించినవి. ఆయన నిధి ఆర్థికము గూర్చి చాలా రచించియున్నారు. మాగాణ నిధుల అభివృద్ధి పరిణామమును మూడు స్థాయిలుగా విభజించెను. (i) కేటాయింపు ద్వారా బడ్జెట్ (1871-72 నుండి 1876-77 వరకు) (ii) రాబడి నుద్వారా కేటాయించిన బడ్జెట్ (1877-78 నుండి 1881-82 వరకు) (iii) భూస్వామ్య ఆదాయం ద్వారా బడ్జెట్ (1882-83 నుండి 1920-21 వరకు).

2. **వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ (Agricultural Economics):**
   అంబేద్కర్ "భారతదేశములో తక్కువ వ్యవసాయ భూములు దాని నివారణలు" అనే పత్రికను వ్రాసి 1918 లో ప్రచురించెను. ఆడంస్మిత్ వారి "దేశముల సంపద" వలె అతను 'వ్యవసాయ భూముల ఏకీకరణ' మరియు విస్తరణల మధ్య వ్యత్యాసాన్ని గూర్చి తెలిపిరి.

3. **కుల ఆర్థిక వ్యవస్థ (Economics of Caste)**
   సామాజిక అభివృద్ధికి కులం ఒక పెద్ద అవరోధముగా ఉన్నదని అంబేద్కర్ నమ్మెను. కులం సమాజ విభజనకు దారితీయును. వ్యక్తులు తమకు ఇష్టమైన వృత్తులను చేపట్టడానికి స్వేచ్ఛ వుండాలని ఆయన దృఢమైన అభిప్రాయం కలిగి ఉన్నారు. అంతేగాక కుల వ్యవస్థ సామాజిక ఉద్రిక్తతలకు కారణమౌతుంది. కుల వ్యవస్థ భారతదేశంలో రాజకీయ ప్రజాస్వామ్యానికి భిన్నంగా సామాజిక ప్రజాస్వామ్యం లేకపోవడానికి కారణమౌతుందని అన్నారు .

4. **సామ్యవాద (సమధర్మ) ఆర్థిక వ్యవస్థ (Economics of Socialism)**
   అంబేద్కర్ ఒక సామ్యవాది (Socialist) అతను దేశ సామ్యవాదులలో విజేతగా నిలిచారు. దేశంలో అన్ని కీలక పరిశ్రమలను జాతీయం చేయాలని ఆయన సూచించారు మరియు భూమిని, సామూహిక వ్యవసాయం, రాష్ట్ర యజమాన్యాని క్రిందకు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వమే భీమా సౌకర్యాల వాణిజ్యం చేయాలని సూచించారు.

   అన్నీ వర్గాల ప్రజలకు జీవిత భీమా వసతులు కల్పించాలని సూచించారు. అంబేద్కర్ మిక్కిలి ఖ్యాతికెక్కిన ఆర్థిక వేత్త అనుటలో ఆశ్చర్యం లేదు. కానీ ఆయన చట్టం మరియు రాజకీయ రంగాలలో చేసిన కృషి మరుగుపడింది. అన్నింటి కంటే ఆయన గొప్ప సాంఘీక సంస్కర్తగా వన్నెకెక్కారు.

11th_Economics_Telugu_Medium_Chapter-07.indd 158 06-02-2023 15:58:31

7.8.5 J.C. కుమారప్ప (J.C. Kumarappa)



జోసఫ్ చెల్లదురై కుమారప్ప 1892 జనవరి 4న తమిళనాడులోని తంజావూరులో జన్మించారు. గ్రామీణ ఆర్థిక అభివృద్ధి సిద్ధాంతాల యొక్క మార్గదర్శకుడు కుమారప్ప అతని ఆర్థిక భావనాలన్ని గాంధీజీ యొక్క ప్రాతిపదికనే అమర్చుకొన్నాడు. కాబట్టి "గాంధేయ ఆర్థిక వ్యవస్థ" అనే భావనను సృష్టించెను.

గాంధేయ ఆర్థిక వ్యవస్థ (Gandhian Economics)

జె.సి. కుమారప్ప గ్రామీణ పరిశ్రమల గురించి గాంధీజీ భావనలు దృఢంగా విశ్వసించారు. మరియు గ్రామ పరిశ్రమల సంఘాలను ప్రోత్సహించారు. కుమారప్ప తన ఆర్థిక సిద్ధాంతాలను ప్రాతిపదికగా ధర్మకర్తృత్వం, సంరక్షణ, అహింస మరియు భౌతికవాదం స్థానంలో మానవ గౌరవం, అభివృద్ధికి పాటుపడ్డారు. క్రైస్తవ మరియు గాంధేయ విలువలను సమ్మేళపరచడానికి పనిచేశారు. సాంఘీక వాద వర్గ పోరాటం యొక్క ముఖ్యత్వమును తిరస్కరించిరి. అదే సమయంలో స్వేచ్ఛ మార్కెట్టు నందున్న భౌతికాభివృద్ధి, పోటీ మరియు సామర్థ్యములు మొదలగువాటి ముఖ్యత్వమును కూడా తిరస్కరించిరి. సామాజక, ఆర్థిక సంఘర్షణ, నిరుద్యోగం, పేదరికం నిర్మూలన, మానవ అవసరాలు, సవాళ్ళను సంతృప్త పరచడం వంటి దానిపై గాంధీజీ మరియు కుమారప్ప దృష్టి సారించిరి.

ఉప్పు సత్యాగ్రహ సమయమున 'యంగ్ ఇండియా' పత్రికకు ఎడిటర్‌గా ఉండిన కుమారప్ప అలహాబాదులోని గుజరాతు విద్యా పీఠము నందు ఆర్థిక శాస్త్ర ఆచార్యులుగా పనిచేసిరి. 1935 లో అఖిల భారత గ్రామీణ పరిశ్రమల సంఘం (All India Village Industries Association) స్థాపించారు. క్విట్ ఇండియా ఉద్యమంలో ఒక సం॥ పైగా జైలు శిక్ష అనుభవించారు. జైలు శిక్ష అనుభవించు సమయంలో అతను 'శాశ్వత ఆర్థిక వ్యవస్థ' (Economy of Permanence) యేసు యొక్క మార్గదర్శకాలు (1945) మరియు క్రైస్తవ మతం ఆర్థిక వ్యవస్థ జీవన విధానం (1945) అను పుస్తకములు వ్రాసిరి.

గాంధీజీ అనుచరులు చాలా మంది పర్యావరణ వాదం సిద్ధాంతాన్ని అభివృద్ధి చేశారు. దీనిని సంబంధించి కుమారప్ప 1930 మరియు 1940 లో అనేక పుస్తకాలు వ్రాసి ముందంజ వేశారు. చరిత్రకారుడు రామచంద్ర గహ కుమరప్పను "ఆకు పచ్చ గాంధేయుడు" (The Green Gandhian) అని పిలిచి గౌరవించారు. భారతదేశపు ఆధునిక పర్యావరణ వాద స్థాపకుడిగా చిత్రీకరించారు.

కుమారప్ప వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధికి జాతీయ విధానాలను రూపొందించడానికి భారత ప్రణాళిక సంఘంలోను, భారత నేషనల్ కాంగ్రెస్ పార్టీ నందును పనిచేశారు. దౌత్యపరమైన పనులపై చైనా, తూర్పు ఐరోపా మరియు జపాన్ దేశాలకు వెళ్ళి వారి గ్రామీణ అభివృద్ధి పథకమును అధ్యయనం చేసి మన దేశంలో దీనిని అమలు పరచుటకు ప్రయత్నించిరి.

7.8.6 V.K.R.V. రావు (V.K.R.V. Rao)



పి.ఆర్. బ్రహ్మానంద ప్రకారం "స్వాతంత్ర్యానికి ముందు మరియు తర్వాత భారత ఆర్థిక వేత్తలైన D.R గాడ్గీల్, C.M వాకిల్ మరియు V.K.R.V. రావు లను గొప్ప ఆర్థిక త్రిమూర్తులుగా " పేర్కొనిరి. ఈ నిపుణులు ఆర్థిక సమస్యలను విశ్లేషించి, కొన్ని విధానములను పథకములను భారతదేశ అభివృద్ధికి ఒసంగిరి. V.K.R.V. రావు గారు గొప్ప రచయిత.

V.K.R.V. రావు మూడు భావనాలపై తీవ్ర ఆసక్తి కలిగి యుండిరి. అవి:

i. జాతీయ ఆదాయం,

ii. నాణ్యమైన ఆహారం, పోషణ మరియు పంపిణీ

iii. ఉపాధి మరియు వృత్తిపరమైన పంపిణీలు.

11th_Economics_Telugu_Medium_Chapter-07.indd 159 06-02-2023 15:58:31

1. జాతీయ ఆదాయ పద్ధతి (National Income Methodology)

అనువర్థిత ఆర్థిక వేత్తగా భారతదేశం యొక్క జాతీయ ఆదాయాన్ని లెక్కించడంలో చేసిన మార్గదర్శక సేవకు రావు గారి పేరు చిరస్మరణీయంగా నిలిచిపోయింది. రావు J.M కీన్స్ యొక్క విద్యార్థియే గాక కోలన్ క్లార్క్ యొక్క సహ ఉద్యోగి యగును. H.W సింగర్, J.M కీన్స్ శిష్యులలో V.K.R.V. రావుగారిని ప్రథముడిగా భావించారు. అతని ప్రయత్నాలు (i) సాధారణముగా భారతదేశానికి తగిన విధంగా అభివృద్ధి చెందుతున్న దేశాలకు కావలసిన జాతీయ భావనలను పెంపొందించడానికి ప్రయత్నించాడు. (ii) అభివృద్ధి చెందని ఆర్థిక వ్యవస్థ, పెట్టుబడి, పొదుపు మరియు గుణకము (Multipliers) భావనాలను విశ్లేషించడానికి ప్రయత్నించాడు. (iii) పారిశ్రామికంగా అభివృద్ధి చెందని దేశాల జాతీయ ఆదాయం అనుకూలతను అధ్యయనం చేశారు. "పూర్తి ఉపాధి మరియు ఆర్థికాభివృద్ధిపై రావు వ్రాసిన పరిశోధనా వ్యాసం ఉద్యోగ ఉపాధి రంగంలో మిక్కిలి ప్రసిద్ధమైనదిగా కొనియాడబడినది.

2. అంతర్జాతీయ ఆహార సహాయం (International Food Aid)

రావుగారు ప్రపంచ పేదరిక నిర్మూలన యందు ఆలోచనలను సృష్టించుట యందు, విధానాలను రూపొందించుట యందు మిక్కిలి ప్రభావితమైన వారు. అంతర్జాతీయ సహాయం మరియు బాహ్య వనరుల మెరుగైన ప్రవాహాల ద్వారా ఆహారం కోసం నిధుల అవకాశాలను సృష్టింపజేశారు.

3. సామ్యవాదమునకు మద్ధతు (Support for Socialism)

భారతదేశ ప్రణాళిక ప్రారంభ దశలోనే రావు గారు సామ్యవాద భారతదేశంకు పాటుపడిరి. ప్రభుత్వమే ఆర్థిక కార్యకలాపాలను నియంత్రించును మరియు నిర్వహించుననియు, ప్రభుత్వ రంగం గరిష్ట ఆర్థికాభివృద్ధిని తన ఆధీనంలో ఉంచుకొని ఆర్థికాభివృద్ధికి అధిక భాగస్వామ్యం వహించవలెనని రావుగారు తన భావనలను తెలియచేసిరి.

4. పారిశ్రామికీకరణపై రావుగారి వీక్షణ (Rao's Views on Industrialization)

రావుగారు 1938 లో "భారతీయ ఆర్థిక జీవితం తప్పేంటి"? అనే కరదీపికను వ్రాసారు. అందులో భారతదేశంలోని తక్కువ తలసరి ఆదాయం, తక్కువ స్థాయి తలసరి పోషణకు గల కారణములు గురించి క్రింద తెలిపియున్నారు.

i. ఉపవిభాగాలు మరియు ఖండీకరణ (Fragmentation) కల్గిన ఆర్థిక రహిత వ్యవసాయ భూముల నిల్వలు (Holdings).

ii. పంటలకు నీటి లభ్యత కొరత.

iii. భారీ పరిశ్రమలు లేనందువలన వ్యవసాయ రంగంపై అధిక జనాభా ఒత్తిడి.

iv. మూలధనం కొరత.

v. కరెన్సీ విధానంలో స్వయం ప్రతి పత్తి లేనందున ద్రవ్య విషయాలలో బంగారంపై పెట్టుబడులు ప్రోత్సహించుట.

5. గ్రామీణ సమూహాలు (Village Clusters)

గ్రామీణ వర్గాలకు ఆచరణీయమైన స్థావరాలు కల్పించాలని రావుగారు అభిప్రాయపడ్డారు. అందువలన గ్రామాల మధ్య సాంఘిక, ఆర్థిక చర్యలు పరస్పరం అభివృద్ధి చెందడానికి వీలుగా గ్రామాల సమూహాలుకు ఒక యూనిట్ ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ప్రజలు మరింత అర్థవంతమైన భాగస్వామ్యంలో వారి స్వంత అభివృద్ధిని రూపొందించాలని ఆయన తెలియజేసారు.

6. పెట్టుబడి ఆదాయం, మరియు గుణకం (Investment, Income and Multiplier)

అభివృద్ధి చెందుతున్న దేశాల పెట్టుబడులు, ఆదాయం మరియు గుణకం మధ్యగల సంబంధం అనే గ్రంధాన్ని 1952 లో రావుగారు రచించారు. ఇది స్థూల ఆర్థిక వ్యవస్థ యందు ప్రథమ భాగస్వామ్యమును పొందినది.

భావనా కర్తగా ఉపాధ్యాయుడిగా, ఆర్థిక సలహాదారుడిగా ప్రత్యక్ష విధాన రూపకర్తగా V.K.R.V. రావుగారు తన గురువైన J.M కీన్స్ అడుగుజాడలను అనుసరించారు.

11th_Economics_Telugu_Medium_Chapter-07.indd 160 06-02-2023 15:58:31

7. విద్యాసంస్థల రూపశిల్పి (Institution Builder)

రావుగారు జాతీయ స్థాయిలో మూడు పరిశోధనా సంస్థలను నిర్మించెను. అవి: డిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ గ్రోత్ (రెండునూ డిల్లీలో ఉన్నాయి) మరియు ఇన్స్టిట్యూట్ ఫర్ సోషియల్ అండ్ ఎకనమిక్ చేంజ్ (బెంగుళూరు).

జస్టీస్‌పార్టీ : కామరాజ్, పెరియార్‌ల, గ్రామ ఆర్థిక ప్రణాళికలు

7.8.7 శ్రీఅమర్త్యకుమార్ సేన్ (Amartya Kumar Sen)



సామాజిక ఎంపిక సిద్ధాంతము, అభివృద్ధి ఆర్థిక శాస్త్రం, పేదరికం మరియు కరువులపై అధ్యయనం మరియు హక్కులు, సామర్థ్యాల అభివృద్ధి (1998) కి చేసిన సేవలను నోబుల్ బహుమతి గ్రహీత శ్రీ అమర్త్యకుమార్ సేన్ ప్రస్థావన వివరిస్తుంది.

1. పేదరికం మరియు కరువు (Poverty and Famines)

సేన్ యొక్క పేదరికం మరియు కరువు, హక్కులు మరియు హక్కులు కోల్పోవడం గూర్చి ఒక ప్రసిద్ధి చెందిన గ్రంధాన్ని 1981 లో రచించెను. దీనిలో కరువులకు గూర్చిన పరిశోధనలు చేసి వాస్తవ కారణములను తెలియజేసిరి. పేదరికం గూర్చిన పలు విమర్శనలు పరిశీలించి సంపూర్ణ పేదరికం మరియు సంబంధిత పేదరికం గూర్చిన కారణములపై దృష్టిని ఆకర్షింపజేసారు.

2. పేదరికం మరియు అసమానతలు (Poverty and Inequality)

భారతదేశంలో పేదరికం మరియు అసమానతల అధ్యయనంపై సేన్ గారు అధిక కృషి చేశారు. దారిద్ర్య రేఖకు దిగువ ఉన్న వారిలో ఆదాయం, వినియోగం, పంపిణీని పరిగణనలోనికి తీసుకురావాలి అనునది సేన్‌గారి యొక్క ముఖ్యోద్దేశం.

3. సామర్థ్యం యొక్క భావన (The Concept of Capability)

సేన్ గారు అభివృద్ధి చేసిన సామర్థ్యాల భావనా వస్తువులు లేదా వినియోగం కంటే శ్రేయస్సు మంచి సూచికగా పేర్కొన్నారు. సేన్ గారి భావన ప్రకారం సామర్థ్యం అనునది ప్రాథమిక వస్తువులను ప్రజల శ్రేయస్సు సాధించడానికి మార్చగల సాధనం అని నిర్వచించారు.

4. హక్కుల అర్హత (Entitlement)

సేన్ గారు పోషకాహారం, ఆహారం, వైద్య, ఆరోగ్య సంరక్షణ ఉపాధి, కరువు సమయాలలో ఆహార సరఫరా వసతులు వంటి హక్కుల భావననకు మార్చవలెనని అభిప్రాయపడిరి. హక్కుల వ్యవస్థను స్థాపించడంలో వైఫల్యం వలన కరువు తలెత్తింది అని ఆయన భావించారు.

5. సాంకేతిక ఎంపిక (Choice of Technique)

సేన్ తన యొక్క సాంకేతిక ఎంపిక (Choice of Technique) అనే పుస్తకంలో సాంకేతిక ఎంపిక అనేది ఒక పరిశోధనకు సంబంధించినవి అనెను. మూలధన అనుసరణ సాంకేతిక పద్ధతి ద్వారా కార్మిక మిగులు, ఆర్థిక వ్యవస్థ ప్రారంభ దశలో ఉపాధి పెంచడం సాధ్యంకాదని ఆయన వాదించారు. అమర్త్య సేన్ కేవలం ఆర్థిక వేత్తయే కాకుండా గొప్ప నైతిక తత్వవేత్త. ఆయన స్వేచ్ఛ ప్రేమికుడు, మానవతావాది. అతడు పేదలపై దృష్టి పెట్టాడు. కాని బలహీనమైన జానపద ప్రజలకు అవసరమైన విద్య, ఆరోగ్యం, పోషణ, లింగ సమానత్వం, కష్టసమయాల్లో భద్రతా వలయం ఇవన్నీ ప్రజలను శక్తివంతం చేయడం అవసరమని భావించారు.

7.9 ముగింపు (Conclusion)

ఈ పాఠం ప్రధానంగా భారత ఆర్థిక వ్యవస్థ యొక్క అంశాలు మరియు దాని వనరులు, మౌలిక సదుపాయాలు మరియు శక్తిపై దృష్టి పెట్టింది. గొప్ప ఆర్థిక వేత్తలు రాసిన మంచి పుస్తకాలను చదవడానికి విద్యార్థులను ప్రోత్సహించడానికి భారతీయ ఆర్థిక భావనా వేత్తల సూత్రాలను కూడా ఇది చర్చించింది.

పదకోశం: (Glossary)

- **ఆర్థికవృద్ధి** : ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చెందని స్థితి నుండి అభివృద్ధి స్థితికి మార్చడం ఆర్థిక వృద్ధి. ఇది స్థూల దేశీయోత్పత్తి (GDP) తో కొలువబడును.
- **ఆర్థికాభివృద్ధి** : తలసరి ఆదాయం ద్వారా ఒక దేశ ప్రజల జీవన ప్రమాణం మరియు దేశీయ శ్రేయస్సు అధికరించడం.
- **స్థూల దేశీయ ఉత్పత్తి** : ఒక దేశం ఒక సంవత్సరం కాలంతో ఉత్పత్తి చేసే వస్తువులు మరియు సేవల మొత్తం ద్రవ్య విలువను స్థూల దేశీయ ఉత్పత్తి అందురు.
- **తలసరి ఆదాయం** : జాతీయ ఆదాయాన్ని ఆదేశ జనాభాతో భాగించుట ద్వారా ఇవి పొందబడుతుంది.
- **సహజ వనరులు** : ప్రకృతి ప్రసాదించే వస్తువులు మరియు సేవలు ప్రకృతి నుండి పొందబడు వనరులు లేదా నిల్వలు.
- **ఉత్పాదక వనరులు** : నిర్ణయించిన కాల వ్యవధిలో పునరుత్పత్తి చేయగల వనరులు.
- **పునరుత్పాదకం చేయలేని వస్తువులు** : ఒకసారి వినియోగించినచో ఈ వనరులు తరిగిపోతాయి. వీటిని మరలా పునరుత్పత్తి చేయలేము.
- **అటవీ నిర్మూలన** : అడవులు, చెట్లు మరియు అటవీ భూములను నిర్మూలన చేయడం. అటవీ రహిత వినియోగానికి మార్చబడుతుంది.
- **శక్తి సంక్షోభ పరిస్థితి** : ఇంధన వనరులు డిమాండ్ కంటే తక్కువగా ఉన్న పరిస్థితి శక్తి కొరతను తెలియజేస్తుంది.
- **ధర్మకర్తృత్వ సిద్ధాంతం** : దాతలు ఇచ్చే విరాళాలు ఆస్తులు మరియు వ్యాపారానికి ధర్మకర్తలుగా పనిచేయడం.

నమూనా ప్రశ్నలు

భాగం - అ సరియైన సమాధానమును ఎన్నుకొనుము.

1. కర్ణాటకలోని ప్రధాన బంగారు గనులు గల ప్రాంతం .....
   అ. కోలారు ఆ. రామగిరి
   ఇ. అనంతపూర్ ఈ. కొచ్చిన్
2. ఒక దేశం యొక్క ఆర్థికాభివృద్ధిని సూచించునది .....
   అ. GNP ఆ. GDP
   ఇ. NNP ఈ. తలసరి ఆదాయం
3. క్రింది వానిలో అభివృద్ధి చెందిన దేశం ఏది?
   అ. మెక్సికో ఆ. ఘానా
   ఇ. ఫ్రాన్స్ ఈ. శ్రీలంక
4. పరిష్టమైన ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశాలలో భారతదేశ స్థానం.
   అ. నాలుగు ఆ. ఏడు
   ఇ. ఐదు ఈ. పది
5. మిశ్రమ ఆర్థిక వ్యవస్థ అనునది .....
   అ. ప్రైవేటు రంగం మరియు బ్యాంకులు
   ఆ. ప్రభుత్వ రంగం మరియు ప్రైవేటు రంగాల ఉమ్మడి నిర్వహణ
   ఇ. ప్రభుత్వ రంగం మరియు బ్యాంకులు
   ఈ. ప్రభుత్వ రంగం మాత్రం

11th_Economics_Telugu_Medium_Chapter-07.indd 162 06-02-2023 15:58:31

6. భారతీయ ఆర్థిక వ్యవస్థ యొక్క బలహీనత .....

అ. ఆర్థిక అసమానతలు

ఆ. మిశ్రమ ఆర్థిక వ్యవస్థ

ఇ. పట్టణీకరణ

ఈ. తగినంత ఉపాధి ఉండడం

7. జనాభా లక్షణాల యొక్క శాస్త్రీయ అధ్యయనం చేయునది .....

అ. స్థూలకృతి శాస్త్రం

ఆ. జనాభా శాస్త్రం

ఇ. భూగోళ శాస్త్రం

ఈ. తత్వశాస్త్రం

8. 1961 వ సంవత్సరాన్ని ..... సంవత్సరంగా పిలుతురు

అ. చిన్న విభజన సంవత్సరం

ఆ. జనాభా విస్ఫోటన సంవత్సరం

ఇ. పట్టణీకరణ సంవత్సరం

ఈ. గొప్ప విభజన సంవత్సరం

9. ఏ సంవత్సరంలో భారత జనాభా ఒక బిలియన్ (100 కోట్లు) దాటింది?

అ. 2000 ఆ. 2001

ఇ. 2005 ఈ. 1991

10. వెయ్యి మందికి మరణించు వారి సంఖ్య అనునది.....

అ. మరణ శాతం

ఆ. జనన శాతం

ఇ. శిశు మరణ శాతం

ఈ. ప్రసూతి మరణ శాతం

11. వెయ్యి మందికి జననాల సంఖ్య అనునది .....

అ. మరణ రేటు

ఆ. ప్రసూతి మరణ రేటు

ఇ. అనారోగ్య స్థితి రేటు

ఈ. జనన రేటు

12. జనాభా సాంద్రత =

అ. భూ వైశాల్యం / మొత్తం జనాభా

ఆ. భూ వైశాల్యం / ఉపాధి

ఇ. మొత్తం జనాభా / భూ వైశాల్యం

ఈ. మొత్త జనాభా / ఉపాధి

13. భారతదేశంలో జాతీయ అభివృద్ధి మండలని ఎవరు ప్రవేశ పెట్టారు?

అ. అంబేద్కర్

ఆ. జవహర్‌లాల్ నెహ్రూ

ఇ. రాధాకృష్ణన్

ఈ. V.K.R.V. రావు

14. క్రింది వారిలో ఎవరు గాంధేయ ఆర్థిక భావనలను ప్రచారం చేసారు

అ. జవహర్ లాల్ నెహ్రూ

ఆ. VKRV రావు

ఇ. JC కుమారప్ప

ఈ. A.K. సేన్

15. ప్రజాస్వామ్య సామ్యవాదంను ప్రవేశపెట్టిన వారు

అ. జవహర్ లాల్ నెహ్రూ

ఆ. P.C. మహలనోబిస్

ఇ. డా॥ రాజేంద్ర ప్రసాద్

ఈ. ఇందిరా గాంధీ

16. అంబేద్కర్ భారత ఆర్థిక సమస్యలను దేని ప్రాతిపదికగా పరిశోధించిరి?

అ. చిన్న వ్యవసాయ భూములు మరియు వాటి నివారణలు

ఆ. భారత కరెన్సీ సమస్య

ఇ. సోషలిజం (సామ్యవాద) అర్థశాస్త్రం

ఈ. ఇవన్నియు

17. ఏ సిద్ధాంతం ఆధారంగా గాంధేయ ఆర్థిక వ్యవస్థ ఉంటుంది.

అ. సామ్యవాద భావన

ఆ. నైతిక పునాది

ఇ. గోపాలకృష్ణ గోఖలే

ఈ. దాదాబాయ్ నౌరోజి

18. V.K.R.V రావు గారు ఎవరి విద్యార్థి

అ. J.M. కీన్స్ ఆ. కోలిన్ క్లార్క్

ఇ. ఆడంస్మిత్ ఈ. ఆల్ఫ్రెడ్ మార్షల్

19. అమర్త్య కుమార్ సేన్ అర్థశాస్త్రమందు నోబుల్ బహుమతి పొందిన సంవత్సరం

అ. 1998 ఇ. 2008

ఆ. 2000 ఈ. 2010

20. తిరువళ్ళువర్ ఆర్థిక భావనలలో ప్రధానంగా వ్యవహరించబడునది.

అ. సంపద

ఆ. పేదరికం సమాజ శాపం

ఇ. వ్యవసాయం

ఈ. పైవన్నియు

సమాధానాలు (భాగం - అ)

1	2	3	4	5	6	7	8	9	10
అ	ఆ	ఇ	ఆ	ఆ	అ	ఆ	ఆ	ఆ	అ
11	12	13	14	15	16	17	18	19	20
ఈ	ఇ	ఆ	ఇ	అ	ఆ	ఆ	అ	అ	ఈ

భాగం - ఆ ఈ క్రింది ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యములలో సమాధానములు రాయండి.

21. ఆర్థిక వృద్ధి అర్థం రాయండి.

22. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థ యొక్క రెండు లక్షణాలు రాయండి.

23. సహజ వనరులు గూర్చి జ్ఞాపిక రాయండి.

24. భారతీయ ఆర్థిక వ్యవస్థ యొక్క రెండు లక్షణాలు రాయండి.

25. పునరుత్పాదక చేయలేని శక్తులు అనగానేమి?

26. సేన్ యొక్క సాంకేతిక ఎంపిక (Choice of Technique) పై ఒక జ్ఞాపిక రాయండి.

27. V.K.R.V. రావు గారి భావనల ప్రకారం తక్కువ తలసరి ఆదాయానికి గల కారణములను రాయండి.

భాగం - ఇ ఈ క్రింది ప్రశ్నలకు సమాధానమును ఒక పేరాలో రాయండి.

28. ఆర్థికాభివృద్ధిని నిర్వచించండి

29. వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ గూర్చి అంబేద్కర్ ఆర్థిక భావనలేవి?

11th_Economics_Telugu_Medium_Chapter-07.indd 164 06-02-2023 15:58:32

30. గ్రామ సర్వోదయ జ్ఞాపిక రాయండి

31. భారతదేశ ప్రణాళికల యందు జవహర్‌లాల్ నెహ్రూ కనబరచిన వ్యూహాలేవి?

32. గుణక భావనను గూర్చి V.K.R.V. రావు గారి భాగస్వామ్యం రాయండి.

33. సంక్షేమ ఆర్థిక వ్యవస్థను గూర్చి అమర్త్యసేన్ భావనలపై జ్ఞాపిక రాయండి.

34. సామాజిక మౌలిక సదుపాయాలను వివరించండి.

భాగం – ఈ ఈ క్రింది ప్రశ్నలుకు ఒక పేజీలో సమాధానములు రాయండి.

35. భారత ఆర్థిక వ్యవస్థ యొక్క పరిష్టమైన లక్షణాలు వివరించండి.

36. భారత దేశము నందు ఖనిజ వనరులు ముఖ్యత్వమును వివరించండి.

37. ఆర్థికాభివృద్ధి భావనల యందు జవహర్‌లాల్ నెహ్రూ గారి భాగస్వామ్యాన్ని రాయండి.

38. గాంధేయ ఆర్థిక భావనలపై సంక్షిప్త జ్ఞాపిక రాయండి.

కార్యాచరణ

1. *మీకు సమీపంలో ఉన్న ఒక గ్రామాన్ని సందర్శించండి. మరియు ప్రాథమిక సౌకర్యాలు లేకుండా నివసిస్తున్న గృహాల సంఖ్యను తెలుసుకొనండి.*

సంప్రదింపు గ్రంథాలు

1. *Ramesh Singh - Indian Economy 5th edition - McGraw Hill Publication*
2. *Gaurav datt & Aswani Mahajan - Datt & Sundharam Indian Economy 72nd edition - S.Chand Publication*
3. Jagdish Bhagwati; Arvind Panagariya - India's Reforms: How They Produced *Inclusive Growth*
4. *Jagdish Bhagwati; Arvind Panagariya - Reforms and Economic Transformation in India*
5. *Arvind Panagariya - India: The Emerging Giant*

http://www.economicsdiscussion.net/indian-economy/top-11-features-of-a-developing-economy/18987

అధ్యాయము

8

స్వాతంత్ర్యానికి ముందు మరియు తరువాత భారత ఆర్థిక వ్యవస్థ

(Indian Economy Before and After Independence)

"స్వేచ్ఛ అనునది చౌక ధరకు లభించేది కాదు. ఇది జీవన శ్వాస లాంటిది. మానవుడు తాను జీవించడానికి ఏమి చెల్లించుచున్నాడు?

–టైలర్ కోవెన్

అభ్యసన లక్ష్యాలు (LEARNING OBJECTIVES)

1 బ్రిటిష్ కాలము నందు భారతదేశ పరిస్థితిని అర్థం చేసుకొనుట.

2 స్వాతంత్ర్యం తరువాత భారత ప్రభుత్వం తీసుకొన్న ప్రయత్నాలు విశ్లేషించుట.

0LIS2

8.1 పరిచయం (Introduction)

ఈ అధ్యాయం స్వాతంత్ర్యానికి పూర్వము మరియు తరువాత భారతదేశంలో జరిగిన ప్రధాన సంఘటనలను చర్చిస్తుంది. భారతదేశం చాలా కాలంగా ఒక వలస దేశం. వలసవాదం రెండు దేశాల మధ్య రాజకీయ మరియు సామాజిక సంబంధాల వ్యవస్థను సూచిస్తుంది. వీటిలో ఒకటి పాలకుడు మరియు మరొకటి దాని వలస దేశం రాజకీయ నియంత్రణ ఉండటమే కాకుండా, అణచివేసిన దేశం యొక్క ఆర్థిక విధానాలను కూడా నిర్ణయిస్తుంది.

అందువలన ఒక వలస దేశంలో నివసించే ప్రజలు దేశ వనరుల వినియోగానికి సంబంధించి ముఖ్యమైన ఆర్థిక కార్యకలాపాల స్వతంత్ర నిర్ణయాలు తీసుకోలేరు. భారతదేశానికి వలస వాదం యొక్క చేదు అనుభవం ఉంది.

8.2 బ్రిటిష్ కాలంలో భారతీయ ఆర్థిక వ్యవస్థ (Indian Economy during the British Period)

మే 20, 1498 న భారతదేశంలోని కాలికట్‌లో వాస్కోడాగామా వచ్చిన తరువాతే యూరప్‌కు భారతీయ సముద్ర మార్గ వ్యాపారం ప్రారంభమైంది. పోర్చు గీసు వారు 1510 లోనే గోవాలో వ్యాపారం చేశారు. 1601 లో ఈస్ట్ ఇండియా కంపెనీ ప్రారంభించబడింది మరియు ఆంగ్లేయులు మొదటిసారి హిందూ మహాసముద్రం ద్వారా ప్రవేశించడానికి ప్రారంభించారు. 1614 లో సర్ థామస్ రో కర్మాగారాల ఏర్పాటుకు జహంగీర్

11th_Economics_Telugu_Medium_Chapter-08.indd 166 06-02-2023 15:58:35

నుండి అనుమతి పొందడంలో విజయవంతమయ్యాడు మరియు నెమ్మదిగా భారతదేశంలోని అన్ని ప్రాంతాలను ఆక్రమించారు.

బ్రిటిష్ కాలములో బ్రిటీష్ కాల చరిత్ర

* బ్రిటిష్ వారు రాకముందు, భారతీయుడు ఆచరణాత్మకంగా గ్రామాలలో నివసించాడు. అందువల్ల గ్రామం యొక్క ఆర్థిక వ్యవస్థ స్వయం సమృద్ధిగా ఉండేది, కానీ బ్రిటిష్ పాలనలో పరిశ్రమలు మాత్రమే అభివృద్ధి చెందడానికి అనుమతించబడ్డాయి.
* ఈ ఆర్థిక మార్పులు భారతీయుల ఆర్థిక పరిస్థితులను తగ్గించాయి. అన్ని సమస్యలు ప్రధానంగా ఆరోగ్యం, గృహాలు, శిశు మరియు మహిళల సంక్షేమం మరియు కార్మిక వినోదం, నేరం మరియు సామాజిక అస్తవ్యస్తతలతో సంబంధం కలిగి ఉండెను. ఈ సమస్యల కారణంగా, వ్యవస్థీకృత సామాజిక పనులకు ఆవశ్యకత గ్రహించబడింది.

ప్లాస్సీ యుద్ధం జరిగిన వంద సంవత్సరాల తరువాత, ఈస్ట్ ఇండియా కంపెనీ పాలన చివరకు ముగిసింది. 1858 లో, బ్రిటిషు పార్లమెంట్ ఒక చట్టాన్ని ఆమోదించింది. దీని ద్వారా భారత పాలన కోసం అధికారాన్ని ఈస్ట్ ఇండియా కంపెనీ (ఇఐసి) నుండి బ్రిటిష్ అధికారానికి బదిలీ చేశారు. ఈస్ట్ ఇండియా కంపెనీ నుండి బ్రిటిషుకు అధికారాన్ని బదిలీ చేయడం వలన కూడా భౌతికంగా పరిస్థితులలో మార్పు చేయ వీలులేదు.

బ్రిటన్ తన వలస రాజ్యాల పాలనలో రెండు శతాబ్దాల కాలంలో భారతదేశాన్ని దోపిడీ చేసింది. వలస రాజ్యాల దోపిడీ రూపం ఆధారంగా, ఆర్థిక చరిత్రకారులు మొత్తం కాలాన్ని మూడు దశలుగా విభజించారు. అవి వ్యాపార మూలధన కాలం, పారిశ్రామిక మూలధన కాలం, ఆర్థిక మూలధన కాలం.

8.2.1 వ్యాపార మూలధనం కాలం (Period of Merchant Capital)

- 1757 నుండి 1813 వరకు వ్యాపార మూలధనం కాలం.
- ఈస్ట్ ఇండియా కంపెనీ యొక్క ఏకైక లక్ష్యం భారతదేశం మరియు తూర్పు భారతదేశాలతో వస్తువులలో గుత్తాధిపత్య వాణిజ్యాన్ని స్థాపించడం ద్వారా లాభాలను సంపాదించడం.
- ఈ కాలంలో పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానాన్ని అభివృద్ధి చేయడానికి తూర్పు భారతీయ సంస్థ భారతదేశాన్ని మూలధనం కోసం ఉత్తమ వేటాక్షేత్రంగా పరిగణించింది.
- 1750 మరియు 1760 లలో బెంగాల్ మరియు దక్షిణ భారతదేశం ఈస్ట్ ఇండియా సంస్థ యొక్క రాజకీయ ఆందోళనకు వచ్చినప్పుడు, గుత్తాధిపత్య వాణిజ్యం యొక్క లక్ష్యం నెరవేరింది.
- కంపెనీ పరిపాలన భారీ మిగులును ఇంగ్లాండ్‌కు తిరిగి పంపించడంలో విజయవంతమైంది. భారత నాయకులు ఈ భూ ఆదాయ సమస్యను దోపిడితో ముడిపెట్టారు.
- అన్నింటి కంటే మించి కంపెనీ అధికారులు నిష్కపటంగా అవినీతి పరులు.

8.2.2 పారిశ్రామిక మూలధనం కాలం (Period of Industrial Capital)

- 1813 నుండి 1858 వరకు పారిశ్రామిక మూలధనం కాలం.
- ఈ కాలంలో భారతదేశం బ్రిటిష్ వస్త్రాలకు మార్కెట్‌గా మారింది.
- భారతదేశం యొక్క ముడి పదార్థాలు తక్కువ ధరకు ఇంగ్లాండుకు ఎగుమతి చేయబడ్డాయి మరియు అధిక ధరలకు భారతదేశానికి పూర్తి వస్త్ర వస్తువులను దిగుమతి చేసుకున్నాయి. ఈ విధంగా భారతీయులు దోపిడీకి గురయ్యారు.
- భారతదేశం యొక్క సాంప్రదాయ హస్తకళలు క్షీణించింది.

8.2.3 ఆర్థిక మూలధనం కాలం (Period of Finance Capital)

- మూడవ దశ ఆర్థిక మూలధనం 19వ శతాబ్దం ముగింపు సంవత్సరాల నుండి ప్రారంభమై స్వాతంత్ర్యం వరకు కొనసాగింది. ఈ కాలంలో కోశ (ఫైనాన్స్) సామ్రాజ్య వాదం మేనేజింగ్

11th_Economics_Telugu_Medium_Chapter-08.indd 167 06-02-2023 15:58:35

ఏజెన్సీ సంస్థలు, ఎగుమతి దిగుమతి సంస్థలు, ఎక్స్చేంజ్ బ్యాంకులు మరియు కొంత మూలధన ఎగుమతి ద్వారా ప్రవేశించడం ప్రారంభించింది.

- భారత మూలధనంను దోచుకోవడం ద్వారా భారతదేశంలో వివిధ రంగాలలో (రైలు, రహదారి, పోస్టల్ వ్యవస్థ నీటి పారుదల యూరోపియన్ బ్యాంకింగ్ వ్యవస్థ మరియు పరిమిత విద్యారంగంకు) భారీ పెట్టుబడులు పెట్టాలని బ్రిటన్ నిర్ణయించింది.
- బ్రిటిష్ వారి రైల్వే నిర్మాణ విధానం అనూహ్యమైన మరియు ఆర్థిక వ్యవస్థకు దారితీసింది. కనీస భారతీయ పన్ను చెల్లింపుదారులు రైల్వేల నిర్మాణానికి ఆర్థిక సహాయం చేయవలసి వచ్చింది. రాజకీయ అధికారాన్ని 1858 లో ఈస్ట్ ఇండియా కంపెనీ బ్రిటిష్ ప్రభుత్వానికి అప్పగించింది.



8.2.4 భారతీయ హస్తకళల క్షీణత (Decline of Indian Handicrafts)

- భారతీయ హస్తకళల ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా మార్కెట్ ఉంది. భారతీయ ఎగుమతులో ప్రధానంగా చేతితో నేసిన పత్తి మరియు పట్టు బట్టలు, కాలికోలు దుస్తులు, కళాత్మక వస్తువులు, చెక్కబొమ్మలు ఉన్నాయి.
- వివక్షత లేని సుంకం విధానం ద్వారా బ్రిటిష్ ప్రభుత్వం హస్తకళలను ఉద్దేశపూర్వకంగా నాశనం చేసింది
- నవాబులు మరియు రాజులు అదృశ్యమవడంతో భారతీయ హస్తకళలను రక్షించడానికి ఎవరూ లేకపోయారు
- భారతీయ హస్తకళ ఉత్పత్తులు యంత్రాలతో తయారు చేసిన ఉత్పత్తులతో పోటీపడలేకపోయెను.
- భారతదేశంలో రైల్వేల పరిచయం బ్రిటిష్ వస్తువుల దేశీయ మార్కెట్‌ను పెంచింది.

8.3 భారతదేశంలో భూస్వామ్య వ్యవస్థలు (The Land Tenure Systems in India)

భూ సంస్కరణలు భూమి యాజమాన్యం మరియు నిర్వహణ వ్యవస్థను సూచిస్తుంది. భూస్వామ్య పద్ధతులు వ్యవస్థను ఇతరుల నుండి వేరేచేసే లక్షణాలు ఈ క్రింది వాటికి సంబంధించినవి:

(అ) భూమిని ఎవరు కలిగి ఉన్నారు.

(ఆ) భూమిని ఎవరు పండిస్తారు.

(ఇ) భూమి ఆదాయాన్ని ప్రభుత్వానికి చెల్లించడానికి ఎవరు బాధ్యత వహిస్తారు.

ఈ ప్రశ్నల ఆధారంగా స్వాతంత్ర్యానికి ముందు భారతదేశంలో మూడు రకాల భూస్వామ్య పద్ధతులు. అవి జమీందారీ వ్యవస్థ మహల్వారి వ్యవస్థ, రైత్వారి వ్యవస్థ.

8.3.1 జమీందారీ వ్యవస్థ లేదా భూస్వామ్య–కౌలుదారు వ్యవస్థ (Zamindari System or the Land lord-Tenant System)

ఈ వ్యవస్థను బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ సృష్టించింది, 1793 లో లార్డ్ కార్న్‌వాలిస్ శాశ్వత పరిష్కార చట్టం ప్రవేశపెట్టారు. ఈ వ్యవస్థలో భూస్వాములు లేదా జమీందార్లను భూమి యజమానులుగా ప్రకటించారు మరియు భూమి ఆదాయాన్ని ప్రభుత్వానికి చెల్లించాల్సిన బాధ్యత వారిపై పడింది. వసూలు చేసిన మొత్తం అద్దెలో ప్రభుత్వ

11th_Economics_Telugu_Medium_Chapter-08.indd 168 06-02-2023 15:58:36

వాటా 10/11 గా నిర్ణయించబడింది, మిగిలిన మొత్తం జమీందార్లకు వేతనంగా వెళుతుంది.

8.3.2 మహల్వారీ వ్యవస్థ లేదా మత వ్యవస్థ వ్యవసాయం (Mahalwari System or Communal System of Farming)

ఈ వ్యవస్థను ప్రవేశపెట్టిన తరువాత దీనిని మధ్యప్రదేశ్ మరియు పంజాబ్ వరకు విస్తరించారు. భూమి యొక్క యాజమాన్యాన్ని సాధారణంగా గ్రామస్తులు ఉమ్మడిగా వ్యవసాయం నిర్వహించేవారు. వారు రైతుల మధ్య భూమిని పంపిణీ చేసే వారి నుండి ఆదాయాన్ని సేకరించి ప్రభుత్వానికి చెల్లించారు.

8.3.3 రైత్వారి వ్యవస్థ లేదా యజమాని సాగు వ్యవస్థ (Ryotwari System or the Owner-Cultivator System)

ఈ వ్యవస్థను మొదట తమిళనాడులో ప్రవేశపెట్టారు మరియు తరువాత మహారాష్ట్ర, గుజరాత్, అస్సాం, కూర్గ్ తూర్పు పంజాబ్ మరియు మధ్యప్రదేశ్ వరకు విస్తరించారు. ఈ వ్యవస్థలో భూమి యొక్క యాజమాన్య హక్కులు మరియు నియంత్రణను రైతులే స్వయంగా నిర్వహించేవారు. ప్రభుత్వానికి, రైతులకు మధ్య ప్రత్యక్ష సంబంధం ఉండేది, ఈ వ్యవస్థ స్వాతంత్ర్యానికి ముందు అతి తక్కువ అణచివేత వ్యవస్థగా పరిగణించబడింది.

8.4 పారిశ్రామిక పరివర్తన మరియు వలస పెట్టుబడిదారీ విధానం (Process of Industrial Transition and Colonial Capitalism)

బ్రిటిష్ కాలంలో భారతదేశంలో పారిశ్రామిక పరివర్తన యొక్క ఈ ప్రక్రియను విస్తృతంగా రెండుగా వర్గీకరించవచ్చును.

(అ) 19 వ శతాబ్దంలో పారిశ్రామిక వృద్ధి

19 వ శతాబ్దంలో బ్రిటిష్ పెట్టుబడిదారులు భారతదేశంలో పారిశ్రామిక సంస్థలకు మార్గదర్శకత్వం ఇవ్వడం ప్రారంభించారు. ఎందుకంటే వారికి ఇంట్లో పరిశ్రమలు నడుపుతున్న అనుభవాలు ఉన్నాయి. బ్రిటిష్ సంస్థలకు కూడా గరిష్ట రాష్ట్ర మదత్తు లభించింది. 19 వ శతాబ్దంలో బ్రిటిష్ వారు పారిశ్రామికీకరణ ప్రక్రియను ప్రారంభించి, వారు లాభాలు సంపాదించడానికి ప్రధానంగా ఆసక్తి చూపారు మరియు భారతదేశంలో ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడమే కాకుండా 19 వ శతాబ్దం చివరిలో సుమారు 36 జనపనార మిల్లులు, 194 కాటన్ మిల్లులు మరియు అధిక సంఖ్యలో తోటల పరిశ్రమలు అభివృద్ధి చెందింది. బొగ్గు ఉత్పత్తి సంవత్సరానికి 6 మిలియన్ టన్నులకు పెరిగింది.

(ఆ) 20 వ శతాబ్దంలో పారిశ్రామిక పురోగతి

20 వ శతాబ్దం మొదటి భాగంలో స్వదేశీ ఉద్యమం భారతదేశంలో పారిశ్రామికీకరణ ప్రక్రియను ఉత్తేజపరిచింది. ప్రస్తుత పరిశ్రమలు మరియు కొత్త పరిశ్రమలు 1914 లో మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభమయ్యే వరకు నెమ్మదిగా మరియు స్థిరమైన వృద్ధిని కొనసాగించాయి. ఈ సమయానికి 70 కి పైగా కాటన్ మిల్లులు మరియు 30 జనపనార మిల్లులు ఏర్పాటు చేయబడ్డాయి. బొగ్గు ఉత్పత్తి రెట్టింపు అయ్యింది. ఇనుము, ఉక్కు పరిశ్రమలకు పునాది వేసింది, రైల్వే నెట్‌వర్క్ విస్తరించింది.

1924–39 కాలంలో, ఇనుము, ఉక్కు, పత్తి వస్త్రాలు, జనపనార, అగ్గిపెట్టెలు, చక్కెర, కాగితం మరియు గుజ్జు పరిశ్రమ వంటి వివిధ ప్రధాన పరిశ్రమలకు రక్షణ పథకం క్రిందకు తీసుకువచ్చారు. ఇది భారతదేశంలో రక్షిత పరిశ్రమలను వేగంగా విస్తరించడానికి దారితీసింది. ఈ రక్షిత పరిశ్రమలు మొత్తం భారతీయ మార్కెట్‌ను స్వాధీనం చేసుకున్నాయి మరియు విదేశీ పోటీని పూర్తిగా తొలగించాయి. ఆరంభంలో బ్రిటిష్ పాలన భారత ఆర్థిక వ్యవస్థను పారిశ్రామిక ముడి పదార్థాల ఉత్పత్తిదారుగా మార్చడానికి ప్రయత్నించింది మరియు వారి పారిశ్రామిక తుది వస్తువుల కోసం భారత మార్కెట్‌ను హస్తగతం చేసుకోడానికి

11th_Economics_Telugu_Medium_Chapter-08.indd 169 06-02-2023 15:58:36

ప్రయత్నించింది మరియు తద్వారా భారత ఆర్థిక వ్యవస్థను వేరే విధంగా దోపిడీ చేయడం ప్రారంభించింది. తరువాత, బ్రిటిషు పెట్టుబడిదారులు క్రమంగా భారతదేశంలో జనపనార, టీ, కాఫీ, పత్తి మరియు వస్త్రాలు, కాగితం మరియు కాగితపు గుజ్జు, చక్కెర మొదలైన వివిధ పరిశ్రమలను అభివృద్ధి చేశారు మరియు స్థానిక ప్రయోజనాల కోసం భారత కార్మికులను తీవ్రంగా దోపిడీకి గురిచేశారు.

8.5 బ్రిటిష్ పాలన వలన సమస్యలు (Problems of British Rule)

1. బ్రిటిష్ పాలన భారతీయ సంస్థల వృద్ధిని కృంగదీసింది.
2. బ్రిటిష్ ఆర్థిక విధానాలు భారతదేశంలో మూలధన నిర్మాణాన్ని వెనకబడేటట్లు చేసాయి.
3. భారతదేశంలో దోపిడికి గురియైన సంపదతో బ్రిటన్లో మూలధన అభివృద్ధికి దోహదం చేసింది.
4. భారతీయ జనాభాలో ఎక్కువ భాగం జీవనోపాధి కోసం వ్యవసాయంపై ఆధారపడినప్పుడు కూడా భారత వ్యవసాయ రంగం స్తంభించి, క్షీణించింది.
5. భారతదేశంలో బ్రిటీష్ పాలన ఏ ఆధునిక పారిశ్రామిక రంగం అభివృద్ధికి గణనీయమైన కృషి చేయలేదు. వీరి విధానాల ద్వారా హస్తకళ పరిశ్రమల పతనానికి దారితీసింది.
6. తోటలు, గనులు, జనపనార మిల్లులు, బ్యాంకింగ్ మరియు షిప్పింగ్‌ను అభివృద్ధి చేయడంలో వలస రాజ్యాల బ్రిటిష్ పాలన చేసిన కొన్ని ప్రయత్నాలు ప్రధానంగా విదేశీయులచే నిర్వహించబడుతున్న పెట్టుబడిదారీ సంస్థల వ్యవస్థను ప్రోత్సహించాయి. ఈ లాభాల ఉద్దేశ్యాలు భారతదేశంలోని వనరులను మరింత హరించడానికి దారితీశాయి.

8.6 1991 ముందు ముఖ్యమైన పారిశ్రామిక విధానాలు (Important Industrial Policies Prior to 1991)

భారతదేశం ఆసియా యొక్క మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ. స్వాతంత్ర్యం పొందిన 70 సంవత్సరాలలో సామాజిక ఆర్థిక దృశ్యాలలో గణనీయమైన మార్పులు తెచ్చాయి.

భారత పారిశ్రామిక విధానం

1948, 1956, 1977, 1980, 1990 & 1991

ఒక దేశం యొక్క ఆర్థిక అభివృద్ధి ముఖ్యంగా పారిశ్రామికీకరణ విధానంపై ఆధారపడి ఉంటుంది. స్వాతంత్ర్య సమయంలో భారతదేశం బలహీనమైన మరియు నిస్సారమైన పారిశ్రామిక విధానాన్ని పొందింది. అందువల్ల స్వాతంత్ర్యానంతర కాలంలో, భారత ప్రభుత్వం ధృడమైన పారిశ్రామిక స్థావరం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టింది. 1948 మరియు 1956 నాటి పారిశ్రామిక విధాన తీర్మానాలు చిన్న తరహా పరిశ్రమలు మరియు భారీ పరిశ్రమలను అభివృద్ధి చేయవలసిన అవసరాన్ని స్పష్టంగా పేర్కొన్నాయి.

8.6.1 1948 సం॥ పారిశ్రామిక విధాన తీర్మానాలు (Industrial Policy Resolutions 1948)

పారిశ్రామికీకరణ యొక్క గణనీయమైన సహకారాన్ని భారత ప్రభుత్వం గుర్తించింది. అందువలన బారత ప్రభుత్వం తన మొదటి పారిశ్రామిక విధానాన్ని 1948 సం॥ ఏప్రిల్ 6 న ప్రకటించింది. ఈ విధానం యొక్క ప్రాముఖ్యత ఏమిటంటే ఇది భారతదేశంలో మిశ్రమ ఆర్థిక వ్యవస్థను ప్రవేశపెట్టేందుకు దారితీసింది.

11th_Economics_Telugu_Medium_Chapter-08.indd 170 06-02-2023 15:58:36

పారిశ్రామిక విధానాలు

పారిశ్రామిక విధానం 1948

కేంద్రం గుత్తాధిపత్యం: భారత ప్రభుత్వ గుత్తాధిపత్యంలో రైల్వేలు, ఆయుధాలు మరియు మందుగుండు సామాగ్రి, అణుశక్తి, పోస్టల్ విభాగం ఉంటాయి.

రాష్ట్ర గుత్తాధిపత్యం: రాష్ట్ర గుత్తాధిపత్యంలో బొగ్గు, ఉక్కు, విమానాల తయారీ, సిమెంట్, రబ్బరు, ఆటోమొబైల్, వైర్‌లెస్ సామగ్రి (రేడియో రిసీవింగ్ సెట్స్) మరియు మినరల్ ఆయిల్ వంటి సహజ వనరులు ఉంటాయి.

నియంత్రణ లేని ప్రైవేట్ సంస్థలు: ఇది వ్యక్తిగతమైన మరియు సహకార సంఘాలు. ప్రైవేట్ సంస్థలు ఇందులో ఉంటాయి.

1. పరిశ్రమలను ప్రభుత్వ రంగం (వ్యూహాత్మక పరిశ్రమలు) పబ్లిక్ – కమ్– ప్రైవేట్ రంగం (కీలక పరిశ్రమలు), నియంత్రిత ప్రైవేట్ రంగం, ప్రైవేట్ మరియు సహకార రంగాలు అని నాలుగు విభాగాలుగా వర్గీకరించారు.
2. ఈ విధానం కుటీర మరియు చిన్న తరహా పరిశ్రమలను రక్షించడానికి ప్రయత్నించింది.
3. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రైలు రహదారులలో నికర గుత్తాధిపత్యం మరియు ఖనిజాలు, ఇనుప ఖనిజం మొదలైన వాటిని అభివృద్ధి చేయడానికి ప్రత్యేక హక్కులు కలిగివున్నాయి.
4. పారిశ్రామికీకరణకు విదేశీ మూలధనం యొక్క ప్రాముఖ్యతను ప్రభుత్వం ప్రోత్సహించింది, కాని నియంత్రణ భారత ఆధీనంలో ఉండాలని ప్రభుత్వం నిర్ణయించింది.

8.6.2 పారిశ్రామిక విధాన తీర్మానం, 1956 (Industrial Policy Resolution, 1956)

1. 1956 నాటి పారిశ్రామిక విధానం ప్రభుత్వ రంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడానికి ప్రయత్నించింది. అదే సమయంలో ఇది ప్రైవేటు రంగానికి న్యాయమైన ప్రోత్సాహాన్ని ఇస్తుంది.
2. భేదాత్మక పన్నుల ద్వారా లేదా ప్రత్యక్ష రాయితీల ద్వారా పెద్ద ఎత్తున రంగంలో ఉత్పత్తి పరిమాణాన్ని పరిమితం చేయడం ద్వారా ప్రభుత్వం కుటీర మరియు చిన్న తరహా సంస్థలకు మద్దతు ఇస్తుంది మరియు ప్రోత్సహిస్తుంది.

పారిశ్రామిక తీర్మాన విధానం – 1956

మహలనోబిస్ మోడల్ యొక్క వృద్ధి ఆధారంగా ఇది భారీ పరిశ్రమలకు ప్రాధాన్యత ఇవ్వడం దీర్ఘకాలిక ఆర్థిక అభివృద్ధిని సూచిస్తుంది.

పారిశ్రామిక విధాన తీర్మానం – 1956 లో పరిశ్రమలను మూడు వర్గాలుగా వర్గీకరించబడెను.

17 పరిశ్రమలు:

ప్రత్యేకంగా ప్రభుత్వ డొమైన్ క్రింద రైల్వేలు, వాయు రవాణా, ఆయుధాలు, మందుగుండు సామగ్రి, ఇనుము, ఉక్కు మరియు అణుశక్తి ఉన్నాయి.

12 పరిశ్రమలు:

రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమలకు ప్రైవేట్ రంగం సహాయపడుతుంది అని తెలుపుతుంది

మూడవ వర్గంలో పైన చెప్పబడిన పరిశ్రమలు మినహాయించి మిగిలిన పరిశ్రమలకు ప్రభుత్వ రంగం ద్వారా గాని ప్రైవేట్ రంగం ద్వారా దాని అభివృద్ధి ఉద్దేశాలకు ఆటంకం ఉండదని చెప్పబడుచున్నది.

3. ఈ పారిశ్రామిక విధానం అభివృద్ధి స్థాయిలలో ప్రాంతీయ అసమానతలను తగ్గించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పింది.
4. విదేశీ ఆందోళనలను ప్రగతిశీల భారతీకరణకు విదేశీ మూలధనం యొక్క అవసరాన్ని ప్రభుత్వం గుర్తించింది.

8.7 హరిత విప్లవం (Green Revolution)

హరిత విప్లవం అనే పదం వ్యవసాయ పద్ధతుల యొక్క సాంకేతిక పురోగతిని సూచిస్తుంది. 1960 లలో సాంప్రదాయ వ్యవసాయ పద్ధతులు క్రమంగా భారతదేశంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం మరియు వ్యవసాయ పద్ధతుల ద్వారా భర్తీ



M.S. స్వామినాథన్

11th_Economics_Telugu_Medium_Chapter-08.indd 171 06-02-2023 15:58:36

చేయబడ్డాయి. ప్రారంభంలో కొత్త సాంకేతికతను 1960-61లో ఏడు జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టుగా ప్రయత్నించారు. దీనిని అధిక దిగుబడి రకాలు ప్రోగ్రామ్ (HYVP) అని పిలిచేవారు.

హరిత విప్లవ సాధనలు

(i) గోధుమ మరియు బియ్యం లాంటి ధాన్యాల ప్రధాన ఉత్పత్తిని పెంచడం కొత్త వ్యూహం యొక్క పెంచడమే సాధన. భారతదేశం ఆహార ధాన్యం కోసం అమెరికాపై ఆధారపడి ఉంది. పబ్లిక్ చట్టంను ఉపయోగించి పిఎల్480 (PL480) భారతదేశానికి గోధుమలను ఎగుమతి చేసింది. భారతీయులు భారతీయ ఓడలో వచ్చే ఆహారం కోసం వేచియుండిరి. మరోవైపు భారతదేశం చాలా ఖనిజాలను కోల్పోయింది. క్షిపణులు మరియు ఆయుధాల తయారీకి తక్కువ ధర వద్ద భారతీయ ఖనిజ వనరులను యుఎస్ వ్యూహాత్మకంగా ఉపయోగించుకోగలదు, ఇది ఎక్కువగా యుఎస్ యువతకు ఉద్యోగ అవకాశాన్ని ఇచ్చింది మరియు ఎక్కువగా యుఎస్ జిడిపికి (US GDP) పెంచడానికి దోహదపడింది. అయితే ప్రస్తుతం భారతదేశం ఆహార మిగులు, వలన యూరోపియన్ దేశాలకు ఆహార ధాన్యాలను ఎగుమతి చేస్తుంది.

(ii) హరిత విప్లవం అధిక దిగుబడి రకాలు (HYV) తృణ ధాన్యాలు, ప్రధానంగా బియ్యం, గోధుమలు మరియు మొక్కజొన్న మాత్రమే పరిమితం చేయబడింది.

(iii) వాణిజ్య పంటలు లేదా చెరకు, పత్తి, జనపనార, నూనె గింజలు మరియు బంగాళాదుంపల వంటి నగదు పంటల ఉత్పత్తిని పెంచడానికి ఈ వ్యూహం ప్రధానంగా సూచించబడింది.

(iv) నాణ్యమైన విత్తనాల వల్ల హెక్టారుకు అన్ని పంటల ఉత్పాదకత పెరిగింది.

(v) హరిత విప్లవం పరిశ్రమల అభివృద్ధిపై సానుకూల ప్రభావాన్ని చూపింది, ఇది ట్రాక్టర్లు, యంత్రాలు, కోత యంత్రాలు మరియు పంపింగ్ సెట్ల వంటి వ్యవసాయ సాధనాలను తయారు చేసింది.

(vi) హరిత విప్లవం గ్రామీణ ప్రజలకు శ్రేయస్సు తెచ్చి పెట్టింది. పెరిగిన ఉత్పత్తి గ్రామీణ ప్రజలకు ఉపాధి అవకాశాలను కల్పించింది. ఈ కారణంగా వారి జీవన ప్రమాణాలు పెరిగాయి.

(vii) బహుళ పంటలు మరియు రసాయన ఎరువుల వాడకం కారణంగా, శ్రమకు డిమాండ్ పెరిగింది.

(viii) బ్యాంకులు మరియు సహకార సంఘాలు ఆర్థిక వనరులను అందించాయి. ఈ బ్యాంకులు రైతుకు సులువుగా రుణాలు అందించాయి.

> క్రొత్త వ్యవసాయ వ్యూహం కూడా వివిధ పేర్లతో పిలువబడనది. ఆధునిక వ్యవసాయ సాంకేతికత, విత్తనం-ఎరువులు, నీటి సాంకేతికత లేదా హరిత విప్లవం

హరిత విప్లవం యొక్క బలహీనతలు

(i) భారతీయ వ్యవసాయం ఇప్పటికీ రుతుపవనాల మీద ఆధారపడింది.

(ii) ఈ వ్యూహానికి విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు మరియు నీటికి భారీ పెట్టుబడి అవసరం.

(iii) పెద్ద, ఉపాంత మరియు చిన్న రైతుల మధ్య ఆదాయ అంతరం పెరిగింది. నీటి పారుదల మరియు వర్షపు ప్రాంతాల మధ్య అంతరం విస్తరించింది.

(iv) పంజాబ్‌లో తప్ప, మరియు కొంత వరకు హర్యానాలో, వ్యవసాయ యాంత్రీకరణ గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ కార్మికులలో విస్తృతంగా నిరుద్యోగాన్ని సృష్టించింది.

11th_Economics_Telugu_Medium_Chapter-08.indd 172 06-02-2023 15:58:36



(v) ఎక్కువగా రసాయన వాడకం మరియు అకర్బన పదార్థాలు నేల సారవంతాన్ని తగ్గించి మానవ ఆరోగ్యాన్ని పాడుచేస్తాయి. ఇప్పుడు సేంద్రీయ వ్యవసాయం ప్రోత్సహించబడింది.

రెండవ హరిత విప్లవం

అధిక వ్యవసాయ వృద్ధిని సాధించడానికి భారత ప్రభుత్వం 'రెండవ హరిత విప్లవం' అమలు చేసింది. రెండవ హరిత విప్లవం లక్ష్యం 2006-07 లో సుమారు 214 మిలియన్ టన్నుల నుండి 400 మిలియన్ టన్నుల ఆహార ధాన్యం ఉత్పత్తిని పెంచడం. 2020 నాటికి ఇది సాధించవలసి ఉంది. వ్యవసాయ రంగంలో వచ్చే 15 సంవత్సరాలలో 5% నుండి 6% వృద్ధి రేటును కొనసాగించాలి (ఈ గణాంకాలలో మార్పులు ఉండవచ్చు).

రెండవ హరిత విప్లవం యొక్క ప్రాముఖ్యత

- ఎకరా ఉత్పత్తికి రెట్టింపు చేసే జన్యుపరంగా మార్పు చెందిన (GM) (జిఎం) విత్తనాల పరిచయం.
- జన్యుపరంగా మార్పు చెందిన (జిఎం) విత్తనాల వినియోగాన్ని మార్కెట్ చేయడానికి ప్రైవేట్ రంగం యొక్క భాగస్వామ్యం.
- నీటి పారుదల పథకాలను వేగవంతం చేయడంలో మరియు నీటి వనరులను నిర్వహించడంలో ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తుంది.
- మిగులు నీటిని లోటు ప్రాంతాలకు బదిలీ చేయడానికి నదుల అనుసంధానం.

8.8 భారీ పరిశ్రమలు (Large Scale Industries)

"భారీ పరిశ్రమలు" అనే పదం భారీ మౌలిక సదుపాయాలు, మానవ శక్తి మరియు మూలధన ఆస్తుల ప్రవాహాన్ని కోరుకునే పరిశ్రమలను సూచిస్తుంది. 'భారీ పరిశ్రమలు' అనేది దాని పరిధిలో వివిధ రకాల పరిశ్రమలతో కూడినది. ఇనుము మరియు ఉక్కు పరిశ్రమ, వస్త్ర పరిశ్రమ, ఆటోమొబైల్ తయారీ పరిశ్రమ వంటి భారతదేశంలోని అన్ని భారీ పరిశ్రమలు భారీ పారిశ్రామిక రంగంలోకి వస్తాయి. ఏదేమైనా, ఇటీవలి సంవత్సరాలలో ఐ.టి (IT) విజృంభణ మరియు పెద్ద మొత్తంలో వచ్చే ఆదాయం కారణంగా భారీ పారిశ్రామిక రంగం యొక్క అధికార పరిధిలో ఐటి పరిశ్రమను కూడా చేర్చవచ్చు. భారత

11th_Economics_Telugu_Medium_Chapter-08.indd 173 06-02-2023 15:58:37

ఆర్థిక వ్యవస్థ దాని ఆర్థిక వృద్ధి, విదేశీ కరెన్సీ ఉత్పత్తి మరియు మిలియన్ల మంది భారతీయులకు ఉద్యోగ అవకాశాలను కల్పించడం కోసం ఈ పెద్ద పరిశ్రమలపై ఎక్కువగా ఆధారపడి ఉంది. భారతదేశంలో పెద్ద పరిశ్రమలు ఈ క్రింద వివరించబడింది.



1. ఇనుము మరియు ఉక్కు పరిశ్రమ

- మొదటి ఇనుము ఉక్కు పరిశ్రమ బెంగాల్ ఐరన్ వర్క్స్ సంస్థ అనే పేరుతో పశ్చిమ బెంగాల్లోని ఝూరియా సమీపములోని కులతి సమీపములో 1870 వ సంవత్సరమున స్థాపించబడినది.
- 1907 లో జంషెడ్పూర్లో మొదటి భారీ ఉక్కు పరిశ్రమ టిస్కో (TISCO) తరువాత 1919 లో బర్న్పూర్లో ఐస్కో (IISCO) స్థాపించబడినది. రెండూ ప్రైవేట్ రంగానికి చెందినవి.
- మొదటి ప్రభుత్వ రంగ యూనిట్ భద్రావతిలో "విశ్వేశ్వరయ్య ఐరన్ స్టీల్ వర్క్స్" సంస్థ అగును.

ప్రభుత్వ రంగ ఉక్కు కర్మాగారాలు

స్థలము	సహాయము
రూర్కేలా (ఒడిసా)	జర్మనీ
భిలాయ్ (మ.ప్ర)	రష్యా
దుర్గాపూర్	యూ.కే
బోకారో (జార్ఖాండ్)	రష్యా
బర్న్పూర్ (ప.బెంగాల్)	1976లో ప్రైవేటు రంగం నుండి సేకరించబడింది.
విశాఖపట్నం (ఆం.ప్ర)	రష్యా
సేలం (తమిళనాడు)	భారత ప్రభుత్వం (బాహ్య సహాయం లేదు)
విజయనగర్ (కర్ణాటక)	భారత ప్రభుత్వం
భద్రావతి (కర్ణాటక)	విశ్వేశ్వరయ్య ఇనుము మరియు ఉక్కు కర్మాగారము జాతీయాకరణ (కేంద్రం. మరియు రాష్ట్ర ప్రభుత్వం యాజమాన్యంలో ఉంది.)

- ఇవన్నీ సెయిల్ (SAIL), చేత నిర్వహించబడుతున్నాయి (ప్రస్తుతం టిస్కో మినహా అన్ని ముఖ్యమైన ఉక్కు కర్మాగారాలు ప్రభుత్వ రంగంలో ఉన్నాయి).
- స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సెయిల్) 1974 లో స్థాపించబడింది మరియు ఉక్కు పరిశ్రమ అభివృద్ధికి బాధ్యత వహించింది.
- ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలో ఎనిమిదవ అతి పెద్ద ఉక్కు ఉత్పత్తి చేసే దేశం.

2. జనపనార పరిశ్రమ

- భారతదేశం వంటి దేశానికి జనపనార పరిశ్రమ ఒక ముఖ్యమైన పరిశ్రమ, ఎందుకంటే ఇది విదేశీ మారక ద్రవ్యాలను సంపాదించడమే కాక వ్యవసాయం మరియు పారిశ్రామిక రంగాలలో గణనీయమైన ఉపాధి అవకాశాలను అందిస్తుంది.
- దాని మొదటి ఆధునికీకరించిన పారిశ్రామిక యూనిట్ 1855 లో పశ్చిమ బెంగాల్లోని రేప్రా అను ప్రాంతంలో స్థాపించబడింది.
- దేశంలో జనపనార పరిశ్రమ సాంప్రదాయకంగా ఎగుమతి ఆధారితమైనది. ముడి జనపనార మరియు జనపనార వస్తువుల ఉత్పత్తిలో

11th_Economics_Telugu_Medium_Chapter-08.indd 174 06-02-2023 15:58:37

భారతదేశం మొదటి స్థానంలో ఉంది మరియు ప్రపంచంలో జనపనార వస్తువుల ఎగుమతిలో రెండవ స్థానంలో ఉంది.

3. పత్తి మరియు వస్త్ర పరిశ్రమ

- భారతదేశపు పురాతన పరిశ్రమ, మరియు అత్యధిక సంఖ్యలో కార్మికులకు జీవనాధారం కల్పించిన పరిశ్రమ అగును.
- ఇది అతిపెద్ద వ్యవస్థీకృత మరియు విస్తృత ఆధారిత పరిశ్రమ, ఇది జిడిపి (GDP) లో 4% ఉత్పాదక విలువ ఆధారిత 20% మరియు మొత్తం ఎగుమతి ఆదాయంలో మూడవ వంతు లభిస్తుంది.
- మొదట భారతీయ ఆధునికీకరించిన కాటన్ క్లాత్ మిల్లు 1818 లో కలకత్తా సమీపంలోని ఫోర్ట్‌గ్లోస్టర్ వద్ద స్థాపించబడింది. కానీ ఈ మిల్లు విజయవంతం కాలేదు. రెండవ మిల్లు "ముంబై స్పిన్నింగ్ అండ్ వీవింగ్ కో" 1854 లో బొంబాయిలో కెజిఎన్ డాబెర్ చేత స్థాపించబడింది.

4. చక్కెర పరిశ్రమ

- భారతదేశంలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలలో చక్కెర పరిశ్రమ రెండవ అతి పెద్ద పరిశ్రమ.
- భారతదేశం ఇప్పుడు ప్రపంచంలోనే ఎక్కువగా చక్కెరను ఉత్పత్తి చేస్తున్నారు మరియు వినియోగం కూడా చేస్తున్నారు. భారతదేశ చక్కెర ఉత్పత్తిలో మూడింట ఒక వంతు మహారాష్ట్రలో ఉత్పత్తి అగును. తరువాత ఉత్తర ప్రదేశ్ రెండవ స్థానంలో కలదు.

5. ఎరువుల పరిశ్రమ

- ప్రపంచంలో నత్రజని ఎరువుల ఉత్పత్తిలో భారతదేశం మూడవ స్థానంలో ఉంది.

6. కాగిత పరిశ్రమ

- మొదటి యాంత్రిక కాగితపు మిల్లును 1812 లో పశ్చిమ బెంగాల్‌లోని సెరాంపూర్‌లో ఏర్పాటు చేశారు.
- ప్రపంచంలో భారతదేశం కాగిత పరిశ్రమలో 15 వ స్థానం వహించింది.

7. పట్టు పరిశ్రమ

- సహజ పట్టు ఉత్పత్తిలో భారతదేశం ప్రపంచంలో రెండవ అతిపెద్ద (మొదటి చైనా) దేశం. ప్రస్తుతం, భారతదేశం ప్రపంచంలో 16% పట్టు ఉత్పత్తి చేస్తుంది.
- మల్బరీ, ట్రాపికల్ టుస్సార్, ఓక్ టుస్సార్, ఎరి మరియు ముగా అనే ఐదు వాణిజ్య రకాల పట్టు ఉత్పత్తి చేసే ఏకైక దేశం అనే ఘనతను భారతదేశం కలిగి ఉంది.

8. పెట్రోల్ మరియు సహజవాయువు

- భారతదేశంలో మొదటి పెట్రోలియం బావులు అస్సాంలోని డిగ్‌బాయ్‌లో 1889 లో తవ్వారు.
- ప్రస్తుతం పెట్రోల్ నిల్వలు ఉన్న అనేక ప్రాంతాలు గుర్తించబడ్డాయి మరియు ఈ ప్రాంతాలలో పెట్రోల్ తీయబడుతోంది.
- అన్వేషణ ప్రయోజనం కోసం పెట్రోల్ మరియు సహజ వాయువు కమిషన్ (ఒఎన్‌జిసి) 1956 లో ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో స్థాపించబడింది.

8.9 చిన్న తరహా పరిశ్రమలు (Small Scale Industries)

భారతీయ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి చిన్న తరహా పరిశ్రమలు అనేక విధాలుగా ముఖ్య పాత్ర పోషిస్తాయి. సుమారు 60% నుండి 70% భారతదేశ ఆవిష్కరణలలో ఎస్ఎస్ఐ (SSI)ల నుండి వచ్చాయి. నేడు చాలా పెద్ద వ్యాపారాలు అన్నీ చిన్నవిగా ప్రారంభించబడ్డాయి తరువాత పెద్ద వ్యాపారాలుగా పెరిగాయి. దేశ ఆర్థికాభివృద్ధిలో ఎస్ఎస్ఐ (SSI)ల పాత్ర రాబోయే పేరాల్లో క్లుప్తంగా వివరించబడింది.

11th_Economics_Telugu_Medium_Chapter-08.indd 175 06-02-2023 15:58:37



ఆర్థిక అభివృద్ధిలో SSI పాత్ర

1. ఉపాధి కల్పించడం

- SSIలు శ్రమతో కూడిన పద్ధతులను ఉపయోగించుట వలన వారు పెద్ద సంఖ్యలో ప్రజలకు ఉపాధి అవకాశాలను కల్పిస్తారు. అందువలన, వారు నిరుద్యోగ సమస్యను చాలా వరకు తగ్గిస్తారు.
- ఎస్ఎస్ఐ SSI లు చేతివృత్తుల వారు సాంకేతికంగా అర్హత కలిగిన వ్యక్తులు మరియు నిపుణులు, సాంప్రదాయ కళలలో నిమగ్నమైన వ్యక్తులు, గ్రామాల్లోని ప్రజలు మరియు అసంఘటిత రంగాలకు ఉపాధి కల్పిస్తారు.
- ఎస్ఎస్ఐ లకు ఉపాధి మూలధన నిష్పత్తి ఎక్కువగా ఉంటుంది.

2. సమతుల్య ప్రాంతీయ అభివృద్ధిని తీసుకురావడం

- SSI లు పరిశ్రమల వికేంద్రీకృత అభివృద్ధిని ప్రోత్సహిస్తాయి, ఎందుకంటే చాలా SSI లు వెనుకబడిన మరియు గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేయబడతాయి.
- గ్రామీణ మరియు వెనుకబడిన ప్రాంతాలను పారిశ్రామికీకరించడం ద్వారా ప్రాంతీయ అసమానతలను తొలగిస్తారు మరియు సమతుల్య ప్రాంతీయ అభివృద్ధిని తీసుకువస్తారు.
- నగరాల్లో రద్దీ, మురికివాడలు, పారిశుధ్యం మరియు కాలుష్యం యొక్క సమస్యలను తగ్గించడానికి ఇవి సహాయపడతాయి. ఇవి ఎక్కువగా నగర బాహ్య పరిధిలో కనిపిస్తాయి.
- భారతదేశంలోని సబర్బన్ మరియు గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఇవి సహాయపడతాయి.
- వ్యవస్థాపక ప్రతిభను వివిధ ప్రాంతాలలో కొంత మంది వ్యక్తులు లేదా వ్యాపార కుటుంబాల చేతుల్లో కేంద్రీకృతమై కాకుండా ఆదాయాన్ని కూడా పంపిణీ చేస్తారు.

3. స్థానిక వనరులను సమీకరించడంలో సహాయం

- వ్యవస్థాపకుల యొక్క చిన్న పొదుపులు ప్రతిభ మొదలైన స్థానిక వనరులను సమీకరించటానికి మరియు ఉపయోగించుకోవటానికి SSI లు సహాయపడతాయి, అవి పనిలేకుండా మరియు ఉపయోగించబడవు.
- సాంప్రదాయ కుటుంబ నైపుణ్యాలు, మరియు హస్తకళలను ప్రోత్సహించడానికి అవి మార్గం సుగమం చేస్తాయి. అభివృద్ధి చెందిన దేశాలలో హస్తకళా వస్తువులకు అధిక డిమాండ్ ఉంది.
- భారతదేశంలోని చిన్న పట్టణాలు మరియు గ్రామాలలో స్థానిక పారిశ్రామిక వేత్తలు మరియు స్వయం ఉపాధి నిపుణుల వృద్ధిని మెరుగుపరచడానికి ఇవి సహాయపడతాయి.

4. మూలధనం ఉపయోగం కోసం దారిచూపుతుంది

- SSI లకు యూనిట్ ఉత్పత్తికి తక్కువ మూలధనం అవసరం. తక్కువ కాలం కారణంగా అవి పెట్టుబడికి త్వరగా రాబడిని ఇస్తాయి. SSI లలో తిరిగి చెల్లించే కాలం చాలా తక్కువ.
- అధిక ఉత్పత్తి మూలధన నిష్పత్తితో పాటు అధిక ఉపాధి మూలధన నిష్పత్తిని అందించడం ద్వారా SSI లు స్థిరీకరణ శక్తిగా పనిచేస్తాయి.
- గ్రామీణ ప్రాంతాలలో మరియు చిన్న పట్టణాల్లో నివసిస్తున్న ప్రజలను పొదుపులను సమీకరించటానికి మరియు పారిశ్రామిక కార్యకలాపాలకు ప్రోత్సహించడానికి ప్రోత్సహిస్తారు.

11th_Economics_Telugu_Medium_Chapter-08.indd 176 06-02-2023 15:58:38

5. ఎగుమతులను ప్రోత్సహించడం

- ఎస్ఎస్ఐ లకు అధునాతన యంత్రాలు అవసరం లేదు. అందువల్ల విదేశాల నుండి యంత్రాలను దిగుమతి చేసుకోవడం అవసరం లేదు. మరోవైపు ఎస్ఎస్ఐ లు ఉత్పత్తి చేసే వస్తువులకు అధిక డిమాండ్ ఉంది. అందువల్ల అవి దేశ చెల్లింపుల బ్యాలెన్స్‌పై ఒత్తిడిని తగ్గిస్తాయి. ఏదేమైనా, ఇటీవలి పెద్ద తరహా పరిశ్రమలు తక్కువ వడ్డీ రేటుతో పెద్ద మొత్తంలో రుణాలు తీసుకోగలవు మరియు ప్రకటనల కోసం పెద్ద మొత్తాలను ఖర్చు చేయగలవు. అందువల్ల ఎస్ఎస్ఐ లు క్రమంగా కనుమరుగవుతున్నాయి.
- భారతదేశం నుండి ఎగుమతుల ద్వారా ఎస్ఎస్ఐ లు విలువైన విదేశీ మారక ద్రవ్యాలను సంపాదిస్తారు.

6. భారీ పరిశ్రమలను అభినందించడం

- భారీ పరిశ్రమల రంగానికి ఎస్ఎస్ఐ లు పరిపూరకరమైన పాత్ర పోషిస్తాయి మరియు పెద్ద ఎత్తున పరిశ్రమలకు మద్దతు ఇస్తాయి.
- ఎస్ఎస్ఐ లు పెద్ద ఎత్తున పరిశ్రమలకు ఉపకరణాలను అందిస్తాయి మరియు పెద్ద ఎత్తున SSI యూనిట్ల దగ్గర యూనిట్లను ఏర్పాటు చేయడం ద్వారా పరిశ్రమల అవసరాలను తీరుస్తాయి.
- SSI లు పెద్ద ఎత్తున యూనిట్లకు సహాయంగా పనిచేస్తాయి.

7. వినియోగదారుల డిమాండ్లను తీర్చడం

- SSI లు భారతదేశంలో వినియోగదారులకు అవసరమైన విస్తృత ఉత్పత్తులను ఉత్పత్తి చేస్తాయి.
- అందువల్ల, వారు రోజువారీ ఉపయోగం యొక్క వస్తువులను అందించడం ద్వారా ద్రవ్యోల్బణ నిరోధక శక్తిగా పనిచేస్తారు.

8. వ్యవస్థాపకులను అభివృద్ధి చేయడం

- సమాజంలో వ్యవస్థాపకుల తరగతి అభివృద్ధికి ఎస్ఎస్ఐ లు సహాయపడతాయి. వారు ఉద్యోగార్థులుగా మారడానికి ఉద్యోగార్థులకు సహాయం చేస్తారు.
- వారు సమాజంలో స్వయం ఉపాధి మరియు స్వావలంబన స్ఫూర్తిని ప్రోత్సహిస్తారు.
- భారతదేశ తలసరి ఆదాయాన్ని వివిధ మార్గాల్లో పెంచడానికి ఎస్ఎస్ఐ లు సహాయపడతాయి.
- వారు వెనుకబడిన ప్రాంతాలు మరియు సమాజంలోని బలహీన వర్గాల అభివృద్ధిని సులభతరం చేస్తారు.
- సమాజంలోని వివిధ మార్గాలలో జాతీయ ఆదాయాన్ని మరింత సమర్థవంతంగా మరియు సమానంగా పంపిణీ చేయడంలో SSI లు సామర్థ్యం కలిగి ఉంటుంది.

8.10 సూక్ష్మ, చిన్న మరియు మాధ్యమిక సంస్థలు: MSMEs (Micro, Small and MediumEnterprises - MSMEs)

ప్రస్తుతానికి వివిధ రకాల పారిశ్రామిక సేవా విభాగాలను నిర్వచించడానికి క్రింది ద్రవ్య పరిమితులు ఉపయోగించబడ్డాయి. అయితే, ఈ పరిమితులు కాలక్రమేణా మార్పులకు లోబడి ఉంటాయి.

ఉత్పాదక సంస్థలు

అ. **సూక్ష్మ ఉత్పాదక సంస్థలు:** సంస్థలలో పెట్టుబడులు రూ. 25 లక్షలకు మించకుండా వుంటుంది.

ఆ. **చిన్న ఉత్పాదక సంస్థలు:** ప్లాంట్, యంత్రాలలో పెట్టుబడులు ఇరవై ఐదు లక్షల రూపాయలకు పైగా ఉన్నప్పటికీ రూ. 5 కోట్లకు మించకుండా వుంటుంది.

ఇ. **మాధ్యమిక ఉత్పాదక సంస్థలు:** ప్లాంట్, మెషినరీలలో పెట్టుబడులు రూ. 5 కోట్లకు పైగా అయితే రూ. 10 కోట్లకు మించకుండా వుంటుంది.

సేవా సంస్థలు

అ. **సూక్ష్మ సేవా సంస్థలు:** పరికరాల పెట్టుబడి రూ. 10 లక్షలకు మించకుండా వుంటుంది.

ఆ. **చిన్న సేవా సంస్థలు:** పరికరాలలో పెట్టుబడి 10 లక్షల కంటే ఎక్కువగాను 2 కోట్లు కంటే మించుకుండా వుంటుంది.

ఇ. **మాధ్యమిక సేవా సంస్థలు:** పరికరాలలో పెట్టుబడి 2 కోట్లు కంటే ఎక్కువగాను 5 కోట్లు కంటే మించకుండా వుంటుంది.

8.11 ప్రభుత్వ రంగ మరియు ప్రైవేట్ రంగ బ్యాంకులు (Public Sector and Private sector banks)

ప్రభుత్వ రంగ బ్యాంకులు

ప్రభుత్వ రంగ బ్యాంకు, దీనిలో ప్రభుత్వం వాటాల్లో ప్రధాన భాగాన్ని కలిగి ఉంది. ఉదాహరణకు SBI ప్రభుత్వ రంగ బ్యాంకు, ఈ బ్యాకుంలో ప్రభుత్వం 58.60% అదేవిధంగా PNB ప్రభుత్వ రంగ బ్యాంకు ప్రభుత్వం 58.87% వాటాను కలిగి ఉంది. సాధారణంగా ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ప్రభుత్వ నిల్వలు 50 శాతానికి పైగా ఉంటాయి. ప్రభుత్వ రంగ బ్యాంకులను రెండు వర్గాలుగా వర్గీకరించారు. 1. జాతీయం చేసిన బ్యాంకలు, 2. రాష్ట్ర బ్యాంకులు మరియు అనుబంధ బ్యాంకులు.

జాతీయ బ్యాంకుల విషయంలో ప్రభుత్వం బ్యాంకింగ్ సంస్థ యొక్క పనితీరును క్రమపరుస్తుంది మరియు నియంత్రిస్తుంది. కొన్ని ఉదాహరణలు SBI, PNB, BOB, OBC, అలహాబాద్ బ్యాంక్ మొదలైనవి. ఏదేమైనా PSU బ్యాంకుల్లో వాటాను అమ్మినప్పుడు, వాటాను ప్రభుత్వం తగ్గిస్తుంది. కాబట్టి, ఆ మేరకు వారు ఈ బ్యాంకుల్లో మైనారిటీ వాటాదారులుగా కూడా మారవచ్చు. ఇది ప్రైవేటీకరణ విధానానికి అనుగుణంగా ఉంటుంది.

ప్రైవేట్ సెక్టార్ బ్యాంకులు

ఈ బ్యాంకులలో ఈక్విటిలో ఎక్కువ భాగం ప్రభుత్వానికి కాకుండా ప్రైవేట్ సంస్థలు, కార్పొరేషన్లు సంస్థలు లేదా వ్యక్తుల వ్యక్తుల హస్తగతంగా ఉన్నాయి. ఈ బ్యాంకులు ప్రైవేట్ రంగ నిర్వాహకులచే నిర్వహించబడతాయి.

భారతదేశంలోని మొత్తం బ్యాంకింగ్ పరిశ్రమలో, ప్రభుత్వ రంగ బ్యాంకులు 72.9% వాటాను కలిగి ఉన్నాయి. మిగిలినవి ప్రైవేట్ నిర్వాహకుల ఆధీనములో ఉన్నాయి. బ్యాంకుల సంఖ్య పరంగా, 27 ప్రభుత్వ రంగ బ్యాంకులు మరియు 22 ప్రైవేటు రంగ బ్యాంకులు ఉన్నాయి. దాని విభిన్న బ్యాంకింగ్ పాలనలో భాగంగా, సుప్రీం బ్యాంకింగ్ సంస్థ అయిన RBI, పేమెంట్స్ బ్యాంక్ మరియు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల (SFBs) లకు లైసెన్స్ ఇచ్చింది. ఇది ప్రభుత్వ ఆర్థిక అభివృద్ధిని పెంచే ప్రయత్నం. (కానీ ఇతర సమస్యలు ఉండవచ్చు).

ఫలితంగా ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్ మరియు పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్ వచ్చాయి. ఈ బ్యాంకులు పేద ప్రజలకు ఎంత వరకు సహాయం చేస్తాయో తెలియదు.

భారతదేశంలోని టాప్ 10 ప్రైవేట్‌రంగ బ్యాంకులు



11th_Economics_Telugu_Medium_Chapter-08.indd 178 06-02-2023 15:58:38

8.12 బ్యాంకులు జాతీయీకరణము (Nationalisation of Banks)

స్వాతంత్ర్యానంతరం భారతదేశం ప్రణాళికా బద్ధమైన ఆర్థికాభివృద్ధి విధానమును పాటించెను. దీని కోసం 1951 వ సంవత్సరం నుండి పంచవర్ష ప్రణాళికలు ఏర్పడినవి. దీనికి ముఖ్య కారణం సాంఘీక సంక్షేమమగును. స్వాతంత్ర్యానికి ముందు బ్యాంకులు ప్రైవేటు రంగాల ఆధీనంలో ఉండెను. ఇవి సాంఘీక సంక్షేమ అభివృద్ధికి సాయపడలేదు. అందువలన ప్రభుత్వం 14 వాణిజ్య బ్యాంకులను జూలై 19, 1969 వ సంవత్సరం జాతీయం చేయుటకు నిశ్చయించుకొనెను. 1980వ సంవత్సరం ప్రభుత్వం 6 వాణిజ్య బ్యాంకులను కూడా జాతీయం చేసెను.

జాతీయీకరణము యొక్క లక్ష్యాలు

కింది లక్ష్యాలను సాధించడానికి భారత ప్రభుత్వం వాణిజ్య బ్యాంకులను జాతీయం చేసింది.

1. జాతీయం యొక్క ప్రధాన లక్ష్యం సాంఘిక సంక్షేమం సాధించడం. వ్యవసాయం, చిన్న కుటీర పరిశ్రమలు వంటి రంగాలకు వాటి విస్తరణకు మరింత ఆర్థికాభివృద్ధికి నిధులు అవసరం.
2. సామాజికంగా కావాల్సిన వర్గాలకు రుణాలు సజావుగా లభించేలా చూడటానికి ప్రైవేటు గుత్తాధిపత్యాలను ఆరికట్టడానికి బ్యాంకుల జాతీయం సహాయపడింది.
3. భారతదేశ జనాభాలో దాదాపు 70% గ్రామీణ ప్రాంతాల్లో నివసించారు. అందువల్ల గ్రామీణ జనాభాలో బ్యాంకింగ్ అలవాటును ప్రోత్సహించడం అవసరం.

జాతీయీకరణము

1969 ₹. 50 కోట్లకు పైగా డిపాజిట్లు కల్గిన 14 బ్యాంకులు జాతీయీకరణ చేయబడినవి.

1980 ₹. 200 కోట్లకు పైగా డిపాజిట్లు కల్గిన 6 బ్యాంకులు జాతీయీకరణ చేయబడినవి.

19 జూలై 1969

1. అలహాబాద్ బ్యాంక్
2. బ్యాంక్ ఆఫ్ బరోడా
3. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర
4. కెనరా బ్యాంక్
5. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
6. దీన బ్యాంక్
7. ఇండియన్ బ్యాంక్
8. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
9. పంజాబ్ నేషనల్ బ్యాంక్
10. సిండికేట్ బ్యాంక్
11. యూనియన్ బ్యాంక్
12. యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
13. UCO బ్యాంక్
14. బ్యాంక్ ఆఫ్ ఇండియా

15 ఏప్రిల్ 1980

1. ఆంధ్రా బ్యాంక్
2. కార్పొరేషన్ బ్యాంక్
3. న్యూ బ్యాంక్ ఆఫ్ ఇండియా
4. ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్
5. పంజాబ్ & సింధ్ బ్యాంక్
6. విజయా బ్యాంక్



విలీనం చేయబడిన బ్యాంకులు

1) వాణిజ్య ఓరియంటల్ బ్యాంక్ మరియు యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులు పంజాబ్ నేషనల్ బ్యాంకుతో విలినము చేయబడెను.

2) సిండికేట్ బ్యాంకు కెనరాబ్యాంకుతో విలినము చేయబడెను.

3)ఆంధ్రా బ్యాంకు మరియు కార్పొరేషన్ బ్యాంకు యూనియన్ బ్యాంకుతో విలీనము చేయబడెను.

4) అలహాబాద్ బ్యాంకు ఇండియన్ బ్యాంకుతో విలినము చేయబడెను.

11th_Economics_Telugu_Medium_Chapter-08.indd 179 06-02-2023 15:58:38

4. బ్యాంకింగ్ సౌకర్యాలు అందుబాటులో లేని ప్రాంతీయ అసమతుల్యతను తగ్గించడానికి బ్యాంకుల జాతీయం అవసరం.
5. స్వాతంత్ర్యం ముందు బ్యాంకుల సంఖ్య సరిపడినంతగా లేదు. జాతీయం తరువాత, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో కొత్త బ్యాంకు శాఖలు ప్రారంభించబడ్డాయి.
6. బ్యాంకులు ప్రధానంగా వ్యవసాయ రంగానికి మరియు జాతీయం తరువాత దాని అనుబంధ కార్యకలాపాలకు రుణ సదుపాయాలను సృష్టించాయి.

న్యూ ఎకనామిక్ పాలసి కొత్త ఆర్థిక విధానం (New Economic policy) 1991 తరువాత భారతీయ బ్యాంకింగ్ పరిశ్రమ పోటీలు, సామర్థ్యం మరియు ఉత్పాదకత యొక్క కొత్త పరిధులను ఎదుర్కొంటోంది. ఈ పరిణామాలన్నిటితో గ్రామాలు మరియు మురికివాడల్లోని ప్రజలు తమ రుణ అవసరాల కోసం ఎక్కువగా స్థానిక రుణదాతలపై ఆధారపడతారు. ఇది దురదృష్టకర సంఘటన.

8.13 భారతదేశ పంచవర్ష ప్రణాళికల పనితీరు (Performance of India's Five Year Plans)

ఆర్థిక ప్రణాళిక అనేది పరిమిత సహజ వనరులను కావలసిన లక్ష్యాలను సాధించడానికి నైపుణ్యంగా ఉపయోగించే ప్రక్రియ. భారతదేశంలో ఆర్థిక ప్రణాళిక లేదా పంచవర్ష ప్రణాళిక అనే భావన రష్యా (అప్పటి యుఎస్ఎస్ఆర్) నుండి తీసుకోబడింది. భారత్ ఇప్పటి వరకు 12 పంచవర్ష ప్రణాళికలను ప్రారంభించింది. పన్నెండవ పంచవర్ష ప్రణాళిక చివరిది. ఐదేళ్ల ప్రణాళికలను ప్రారంభించడాన్ని ఆపాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది మరియు దాని స్థానంలో నీతి ఆయోగ్ (NITI - Aayog) వచ్చింది.

మొదటి పంచవర్ష ప్రణాళిక (1951-1956)

- ఇది హారోడ్ డోమర్ మోడల్‌పై ఆధారపడింది
- దీని ప్రధాన దృష్టి దేశ వ్యవసాయ అభివృద్ధి చేయడం.
- ఈ ప్రణాళిక విజయవంతమైంది మరియు జిడిపి వృద్ధి రేటును 3.6% సాధించింది (దాని లక్ష్యం కంటే ఎక్కువ)

రెండవ పంచవర్ష ప్రణాళిక (1956-1961)

- ఇది పి.సి. మహాలనోబిస్ మోడల్
- దీని ప్రధాన ఉద్దేశ్యం దేశ పారిశ్రామిక అభివృద్ధి.
- ఈ ప్రణాళిక విజయవంతమైంది మరియు 4.1% వృద్ధి రేటును సాధించింది

మూడవ పంచవర్ష ప్రణాళిక (1961-1966)

- ఈ ప్రణాళికను గాడ్గిల్ యోజన అని కూడా పిలిచారు.
- ఈ ప్రణాళిక యొక్క ప్రధాన లక్ష్యం ఆర్థిక వ్యవస్థను స్వతంత్రంగా మార్చడం మరియు స్వయం ప్రతిపత్తి గల స్థానానికి చేరుకోవడం
- ఇండో – చైనా యుద్ధం కారణంగా ఈ ప్రణాళిక దాని వృద్ధి లక్ష్యాన్ని 5.6% సాధించలేకపోయింది.

ప్రణాళిక సెలవు కాలం (1966-1969)

- ప్రణాళిక సెలవు కాలం వెనుక ప్రధాన కారణం ఇండో–పాకిస్తాన్ యుద్ధం మరియు మూడవ ప్రణాళిక వైఫల్యం.
- ఈ ప్రణాళిక సమయంలో వార్షిక ప్రణాళికలు తయారు చేయబడ్డాయి మరియు వ్యవసాయం, దాని అనుబంధ రంగాలు మరియు పరిశ్రమ రంగానికి సమాన ప్రాధాన్యత ఇవ్వబడింది.

నాల్గవ పంచవర్ష ప్రణాళిక (1969-1974)

- ఈ ప్రణాళిక యొక్క రెండు ప్రధాన లక్ష్యాలు ఉన్నాయి. అనగా స్థిరత్వం మరియు స్వావలంబన యొక్క ప్రగతిశీల సాధనతో వృద్ధి.

11th_Economics_Telugu_Medium_Chapter-08.indd 180 06-02-2023 15:58:39

- ఈ ప్రణాళిక విఫలమైంది మరియు 5.7% లక్ష్యానికి బదులుగా 3.3% వృద్ధి రేటును సాధించింది.

ఐదవ పంచవర్ష ప్రణాళిక (1974-1979)

- ఈ ప్రణాళికలో వ్యవసాయం, తదుపరి గనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వబడింది.
- మొత్తం మీద ఈ ప్రణాళిక విజయవంతమైంది. ఇది 4.4.% లక్ష్యానికి బదులుగా 4.8% వృద్ధి రేటును సాధించింది.
- ఈ ప్రణాళిక యొక్క ముసాయిదాను డి.పి.ధార్. ఈ ప్రణాళిక 1978 లో ముగిసింది.

రోలింగ్ ప్రణాళిక

ఈ ప్రణాళిక 1978-79 వార్షిక ప్రణాళికతో ప్రారంభించబడింది మరియు ఐదవ పంచ వర్ష ప్రణాళికతో కొనసాగించి ముగించబడెను.

ఆరవ పంచవర్ష ప్రణాళిక (1980-1985)

- ఈ ప్రణాళిక యొక్క ప్రాథమిక లక్ష్యం పేదరిక నిర్మూలన మరియు సాంకేతిక స్వావలంబన గారిబి హటావో నినాదం.
- ఇది పెట్టుబడి యోజనపై ఆధారపడింది.
- దీని వృద్ధి లక్ష్యం 5.2% కానీ అది 5.7% సాధించింది.

ఏడవ పంచవర్ష ప్రణాళిక (1985-1990)

- ఈ ప్రణాళిక యొక్క లక్ష్యాలలో స్వయం సమృద్ధి ఆర్థిక వ్యవస్థ స్థాపన మరియు ఉత్పాదక ఉపాధికి అవకాశాలు ఉన్నాయి.
- మొదటిసారి, ప్రైవేటు రంగం ఒత్తిడి కారణంగా ప్రైవేటు రంగానికి ప్రభుత్వ రంగం కంటే ప్రాధాన్యత లభించింది.
- దీని వృద్ధి లక్ష్యం 5.0% కానీ అది 6.0% సాధించింది.

వార్షిక ప్రణాళికలు

కేంద్రంలో అస్థిర రాజకీయ పరిస్థితుల కారణంగా ఎనిమిదవ పంచవర్ష ప్రణాళిక జరగలేదు. కాబట్టి 1990-91 & 1991-92 లో రెండు వార్షిక కార్యక్రమాలు ఏర్పడ్డాయి.

ఎనిమిదవ పంచవర్ష ప్రణాళిక (1992-1997)

- ఈ ప్రణాళికలో మానవ వనరుల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వబడింది. అనగా ఉపాధి విద్య మరియు ప్రజారోగ్యం అగును.
- ఈ ప్రణాళిక సమయంలో భారతదేశం యొక్క నూతన ఆర్థిక విధానం ప్రవేశపెట్టబడింది.
- ఈ ప్రణాళిక విజయవంతమైంది మరియు 5.6 లక్ష్యానికి వ్యతిరేకంగా వార్షిక వృద్ధి రేటు 6.8% సాధించినది.

తొమ్మిదవ పంచవర్ష ప్రణాళిక (1997-2002)

- ఈ ప్రణాళిక యొక్క ప్రధాన దృష్టి 'న్యాయం మరియు ఈక్విటీతో వృద్ధి'
- ఈ ప్రణాళిక 7% వృద్ధి లక్ష్యాన్ని సాధించడంలో

పదవ పంచవర్ష ప్రణాళిక (2002-2007)

- ఈ ప్రణాళిక రాబోయే 10 సంవత్సరాలలో భారతదేశ తలసరి ఆదాయాన్ని రెట్టింపు చేయడమే.
- ఇది 2012 సంవత్సరానికి పేదరిక నిష్పత్తిని 15% కు తగ్గించాలని లక్ష్యంగా నిర్ణయించింది.
- దీని వృద్ధి లక్ష్యం 8.0% కానీ అది కేవలం 7.2% మాత్రమే సాధించింది.

11th_Economics_Telugu_Medium_Chapter-08.indd 181 06-02-2023 15:58:39

పదకొండవ పంచవర్ష ప్రణాళిక (2007-2012)

- దీని ప్రధాన ఇతి వృత్తం "వేగంగా మరియు అధిక వృద్ధి.
- దీని వృద్ధి రేటు లక్ష్యం 8.1% కానీ అది కేవలం 7.9% మాత్రమే సాధించింది.

పన్నెండవ పంచవర్ష ప్రణాళిక (2012-2017)

- దీని ప్రధాన ఇతివృత్తం వేగంగా అధిక మరియు స్థిరమైన వృద్ధి
- దీని వృద్ధి రేటు లక్ష్యం 8%

భారత స్వాతంత్ర్యం నుండి భారతదేశ ఐదేళ్ల ప్రణాళికలు దేశ ఆర్థికాభివృద్ధిలో చాలా ప్రముఖ పాత్ర పోషించాయని ఇక్కడ చెప్పవచ్చును. ఈ ప్రణాళికలు అరుదైన వనరులను ఎలా ఉపయోగించుకోవాలో ప్రభుత్వానికి మార్గనిర్దేశం చేశాయి, తద్వారా గరిష్ట ప్రయోజనాలు పొందవచ్చును. రష్యా నుండి పంచవర్ష ప్రణాళికల భావనను భారత ప్రభుత్వం అవలంబించిందని ఇక్కడ పేర్కొనడం విశేషం.

నీతి ఆయోగ్ (NITI Aayog)

ప్రణాళిక సంఘం స్థానంలో జనవరి 1, 2015న (NITI - Aayog) నీతి ఆయోగ్ భర్తీ చేయబడింది. ఎన్ఐటిఐ (నేషనల్ ఇన్స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్ఫార్మింగ్ ఇండియా) ఆయోగ్ అంగీకరించిన స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల పర్యవేక్షణ, సమన్వయం మరియు అమలును నిర్ధారిస్తుంది. నీతి ఆయోగ్ నాలెడ్జ్ హబ్‌గా పనిచేస్తుంది మరియు భారత ప్రభుత్వం యొక్క విధానాలు మరియు కార్యక్రమాల అమలులో పురోగతిని పర్యవేక్షిస్తుంది. ఇది ఆర్థిక రంగంలో జాతీయ మరియు అంతర్జాతీయ ప్రాముఖ్యత, దేశంలోని మరియు ఇతర దేశాల నుండి ఉత్తమ పద్ధతుల వ్యాప్తి, కొత్త విధాన ఆలోచనల యొక్క అంతరంగ మరియు నిర్దిష్ట సమస్య ఆధారిత మద్దతు వంటి అంశాలను కలిగి ఉంటుంది. నీతి ఆయోగ్ సాధించిన విజయాలను అర్థం చేసుకోవడానికి పరిశోధనలు చేయాల్సిన అవసరం ఉంది.

8.14 అభివృద్ధి సూచికలు (Development Indicators)

8.14.1 మానవ అభివృద్ధి సూచిక (Human Development Index (HDI))

ఐకరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం 1990 నుండి ఏటా మానవ అభివృద్ధి నివేదికను ప్రచురిస్తోంది. ప్రజల జీవన ప్రమాణాల యొక్క నిజమైన అభ్యున్నతికి హెచ్‌డిఐ ప్రభుత్వానికి సహాయపడింది.

మానవ అభివృద్ధి సూచిక

HDI ని 1990 లో పాకిస్తాన్ ఆర్థికవేత్త మహబూబ్ ఉల్ హక్ మరియు భారత ఆర్థికవేత్త అమర్త్య కుమార్ సేన్ అభివృద్ధి చేశారు మరియు దీనిని ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం (UNDP) ప్రచురించింది. ఇది మానవ జీవన ప్రమాణ సూచిక, విద్యసూచిక మరియు తలసరి జిడిపి ఆధారంగా నిర్మించబడింది.

HDI క్రింది మూడు సూచికలపై ఆధారపడి ఉంటుంది.

1. పుట్టుకతో ఆయుర్దాయం ద్వారా దీర్ఘాయువు కొలుస్తారు.

11th_Economics_Telugu_Medium_Chapter-08.indd 182 06-02-2023 15:58:39

2. విద్యా సాధనలు

3. జీవన ప్రమాణం, తలసరి నిజమైన జిడిపి (PPP$) చేత కొలుస్తారు.

HDI ను లెక్కించడానికి ముందు ప్రతి సూచిక యొక్క స్థిర కనీస మరియు గరిష్ట విలువలు ఎంపిక చేయబడతాయి.

ప్రతి కోణంలో పనితీరు క్రింది సూత్రాన్ని వర్తింపజేయడం ద్వారా 0 మరియు 1 మధ్య విలువగా వ్యక్తీకరించబడుతుంది.

పరిమాణ సూచిక = (వాస్తవ విలువ – కనిష్ఠ విలువ) / (గరిష్ఠ విలువ – కనిష్ఠ విలువ) ప్లానింగ్ కమిషన్ యొక్క జాతీయ మానవ అభివృద్ధి నివేదిక 2011 ప్రకారం, 1980 మరియు 2011 మధ్య HDI గణనీయంగా మెరుగుపడింది. అంటే HDI 1981 లో 0.302 నుండి 2011లో 0.472కు పెరిగింది.

ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం (United Nations Development Programme - UNDP), తాజా మానవ అభివృద్ధి నివేదిక (2016) ప్రకారం, 188 దేశాలలో భారతదేశం 131 వ స్థానంలో ఉంది. 188 దేశాలలో భారతదేశం మధ్యస్థ మానవ అభివృద్ధి వలయంలో ఉంది. ఇతర దేశాలు బంగ్లాదేశ్, భూటాన్, పాకిస్తాన్, కెన్యా, మయన్మార్ మరియు నేపాల్ మధ్యస్థ మానవ అభివృద్ధిని సాధించాయి. భారతదేశంలో విద్య, ఆరోగ్యం మరియు జీవన ప్రమాణాలలో ప్రాంతీయ అసమానతలు HDI స్కోర్‌పై భారతదేశం 27% కి పడిపోయాయని హెచ్‌డిఆర్ 2016 పేర్కొంది. 2015 లో భారతదేశం యొక్క HDI ర్యాంక్ విలువ 0.624 వద్ద ఉంది ఇది 2010 లో 0.580 నుండి పెరిగింది. 2014 లో భారతదేశం యొక్క ర్యాంక్ 131 అగును.

HDI యొక్క మొదటి మూడు దేశాలు

నార్వే (0.949)
ఆస్ట్రేలియా (0.939)
స్విట్జర్లాండ్ (0.939)

HDI లెక్కింపు మానవ అభివృద్ధికి సంబంధించిన అనేక ముఖ్యమైన అంశాలను నిర్లక్ష్యం చేసిందని బిస్వాజీత్ గుహా పేర్కొన్నారు. అతను HDI యొక్క నాలుగు సూచికలను HDI_1, HDI_2, HDI_3 మరియు HDI_4 గా సృష్టించాడు. HDI, UNDP పద్ధతిపై ఆధారపడింది.

జీవన నాణ్యత పేదరిక నిర్మూలన పట్టణీకరణ వంటి మరో మూడు కోణాలను జోడించి హెచ్‌డిఐ పరిధిని విస్తరించాడు.



11th_Economics_Telugu_Medium_Chapter-08.indd 183 06-02-2023 15:58:39

భారతదేశంతో సహా వివిధ దేశాలు అందుబాటులో ఉన్న గణాంక సమాచారం యొక్క పరిధిని మెరుగుపరచడానికి మరియు విస్తరించడానికి నిరంతరం ప్రయత్నాలు చేస్తున్నాయి.

8.14.2 భౌతిక నాణ్యత యొక్క జీవన సూచిక (Physical Quality of Life Index (PQLI))

మోరిస్ డి మోరిస్ ఫిజికల్ క్వాలిటీ ఆఫ్ లైఫ్ ఇండెక్స్ (PQLI) ను అభివృద్ధి చేశారు. PQLI అనేది జీవన నాణ్యతను (ఒక దేశములో ప్రజల శ్రేయస్సు) లెక్కించే కాల ప్రమాణము. ఇందుకోసం ఆయన ఆయుర్దాయం, శిశు మరణాల రేటు, అక్షరాస్యత రేటు వంటి మూడు సూచికలను చేర్చారు. ప్రతి సూచిక యొక్క స్కేల్ సంఖ్య 1 నుండి 100 వరకు ఉంటుంది.

సంఖ్య 1 దేశం యొక్క దారుణమైన పనితీరును సూచిస్తుంది. 100 ఉత్తమ ప్రదర్శన ఉదాహరణకు, ఆయుర్దాయం విషయంలో 100 యొక్క ఎగువ పరిమితి. ఇది 77 సంవత్సరాలకు కేటాయించబడింది, ఇది 1973 లో స్వీడన్ సాధించింది. 1 యొక్క తక్కువ పరిమితిని 28 సంవత్సరాలకు కేటాయించారు. దీనిని 1960 లో గినియా బిస్సా సాధించింది.

రెండింటి మధ్య ప్రధాన వ్యత్యాసం హెచ్‌డిఐలో ఆదాయాన్ని చేర్చడం మరియు పిక్యూఎల్ఐ నుండి ఆదాయాన్ని మినహాయించడం. HDI అభివృద్ధి యొక్క భౌతిక మరియు ఆర్థిక లక్షణాలను సూచిస్తుంది మరియు PQLI జీవితంలోని భౌతిక అంశాలను మాత్రమే కలిగి ఉంటుంది.

ముగింపు (Conclusion)

8.15

బ్రిటిష్ వారు మంచి పాలన కంటే భారతీయుల నుండి వచ్చిన డబ్బుపై ఎక్కువ దృష్టి పెట్టారు. కొన్ని సానుకూల విషయాలు బ్రిటిష్ పాలనలో జరిగింది. వారు 'సతి' వంటి వ్యవస్థలను నిర్మూలించారు. రైల్వే సేవలు, ఆంగ్ల భాష మరియు విద్య, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ యొక్క ప్రాథమిక సూత్రాన్ని ప్రవేశపెట్టారు. స్వాతంత్ర్యం తరువాత, భారత ప్రభుత్వం వివిధ రంగాలలో వృద్ధి లక్ష్యాన్ని సాధించడానికి పంచవర్ష ప్రణాళికల సహాయంతో అనేక విధానాలను రూపొందించింది. ఇతర విషయాలతో పాటు ఇప్పటికీ కొనసాగుతున్న ప్రధాన సవాళ్లు: పేలవమైన ఆరోగ్య ప్రమాణం, ఆడ శిశువు హత్య, క్షీణిస్తున్న పిల్లల లింగ నిష్పత్తి, బహిరంగ మలవిసర్జన, సామాజిక మరియు ఆర్థిక అసమానతలు, పెరగుతున్న మురికివాడ, పట్టణ రద్దీ ప్రాథమిక సమస్యలుగా వున్నవి మరియు గాని,నేల,నీరు వంటి ప్రాధమిక పర్యావరణ వనరుల నాణ్యత క్షీణించుచున్నది.

పదకోశం (Glossary)

- **జమీందారీ** : భూమి ఆదాయాన్ని ప్రభుత్వానికి చెల్లించే భూమి యజమాని.
- **మహల్వారీ** : సామూహిక సంస్థ సాధారణంగా గ్రామస్తులు నిర్వహణ యూనిట్‌గా పనిచేస్తారు.
- **రైత్వారి పద్ధతి** : భూమి యొక్క ఉపయోగం మరియు నియంత్రణ యొక్క యాజమాన్య హక్కులను సాగుచేసే వారు స్వయంగా కలిగి ఉన్నారు.
- **హరిత విప్లవం** : ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా వ్యవసాయ పద్ధతుల పునరుద్ధరణ
- **ప్రభుత్వ రంగ బ్యాంకులు** : ప్రభుత్వం వాటాల్లో ప్రధాన భాగాన్ని కలిగి ఉన్న బ్యాంకు.
- **ప్రైవేట్ సెక్టార్ బ్యాంకులు** : ఈక్విటీలో ఎక్కువ భాగం ప్రైవేట్ సంస్థలు, కార్పొరేషన్లు సంస్థల సొంత వ్యక్తులు ప్రభుత్వం కంటే ఎక్కువగా నిర్వహిస్తున్నారు.
- **జాతీయం** : ప్రైవేట్ ఆస్తుల యజమాన్యాన్ని ప్రభుత్వ యాజమాన్యంగా మార్చే ప్రక్రియ.

11th_Economics_Telugu_Medium_Chapter-08.indd 184 06-02-2023 15:58:39

- **మానవ అభివృద్ధి సూచిక** : (HDI) ఇది ఆయుర్దాయం యొక్క మిశ్రమ గణాంకం, విద్య మరియు తలసరి ఆదాయ సూచికలు.
- **భౌతిక నాణ్యత జీవన సూచిక** : (PQLI) (well being of a country) ఇది జీవన నాణ్యతను లెక్కించడానికి ఒక కొలత (ఒక దేశంలోని ప్రజల శ్రేయస్సు).

నమూనా ప్రశ్నలు

భాగం - అ **సరియైన సమాధానమును ఎన్నుకొనుము.**

1. భారతదేశంలోని కాలికట్‌కు వాస్కోడాగామా రాక

   అ. 1498 ఆ. 1948

   ఇ. 1689 ఈ. 1849

2. 1614 లో సర్‌థామస్‌రో కు సంస్థలను ఏర్పరచుకొనుటకు అనుమతి ఇచ్చిన రాజు

   అ. అక్బర్

   ఆ. షాజహాన్

   ఇ. జహంగీర్

   ఈ. నూర్జాహాన్

3. భారతదేశాన్ని పాలించే హక్కు తూర్పు ఇండియా వర్తక సంఘం నుండి బ్రిటిష్ ప్రభుత్వానికి మార్చబడిన సంవత్సరం

   అ. 1855

   ఆ. 1858

   ఇ. 1868

   ఈ. 1878

4. రైత్వారీ వ్యవస్థను మొదట ఎక్కడ ప్రవేశపెట్టారు.

   అ. కేరళ

   ఆ. బెంగాల్

   ఇ. తమిళనాడు

   ఈ. మహారాష్ట్ర

5. మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభమైన సంవత్సరం

   అ. 1914

   ఆ. 1814

   ఇ. 1941

   ఈ. 1841

6. భారత ప్రభుత్వం తన మొదటి పారిశ్రామిక విధానాన్ని ఎప్పుడు ప్రకటించింది?

   అ. 1956 ఆ. 1991

   ఇ. 1948 ఈ. 2000

7. పారిశ్రామిక విధానం 1956 యొక్క లక్ష్యం

   అ. భారీ పరిశ్రమలను అభివృద్ధి చేయడం

   ఆ. వ్యవసాయ రంగాన్ని మాత్రమే అభివృద్ధి చేయడం

   ఇ. ప్రైవేటు రంగాన్ని మాత్రమే అభివృద్ధి చేయడం

   ఈ. కుటీర పరిశ్రమలను మాత్రమే అభివృద్ధి చేయడం

8. 1993 లో తొలగించిన పరిశ్రమ?

   అ. రైల్వేలు

   ఆ. రాగి మరియు జింక్ యొక్క మైనింగ్

   ఇ. పరమాణు శక్తి

   ఈ. అణు ఖనిజాలు

9. భారతదేశంలో హరిత విప్లవం యొక్క పితామహుడు .....

అ. M.S. స్వామినాథన్

ఆ. నెహ్రూ

ఇ. విశ్వేశ్వరయ్య

ఈ. ఎన్.ఆర్. విశ్వనాథన్

10. 1969 లో ఎన్ని వాణిజ్య బ్యాంకులు జాతీయం చేయబడ్డాయి.

అ. 10 ఆ. 12

ఇ. 14 ఈ. 16

11. బ్యాంకుల జాతీయం యొక్క ప్రధాన లక్ష్యం .....

అ. ప్రైవేట్ సాంఘిక సంక్షేమం

ఆ. సామాజిక సంక్షేమం

ఇ. సంపాదించుట కొరకు

ఈ. పరిశ్రమల గుత్తాధిపత్యం

12. ప్రణాళికా సంఘం ఏర్పాటు చేయబడిన సంవత్సరం .....

అ. 1950 ఆ. 1955

ఇ. 1960 ఈ. 1952

13. మొదటి పంచవర్ష ప్రణాళికలో ప్రాధాన్యత ఇవ్వబడిన రంగం.

అ. సేవ ఆ. పారిశ్రామిక

ఇ. వ్యవసాయం ఈ. బ్యాంక్

14. పదవ పంచవర్ష ప్రణాళిక కాలం.....

అ. 1992-1997

ఆ. 2002-2007

ఇ. 2007-2012

ఈ. 1997-2002

15. 188 దేశాలలో భారతదేశం యొక్క HDR (2016) ర్యాంక్

అ. 130 ఆ. 131

ఇ. 135 ఈ. 145

16. క్రింది వానిలో ఏర్పడిన వార్షిక ప్రణాళికలు ఏవి?

అ. 1989-1991

ఆ. 1990-1992

ఇ. 2000-2001

ఈ. 1981-1983

17. భారతదేశంలో పురాతన భారీ పరిశ్రమ

అ. ప్రత్తి ఆ. జనపనార

ఇ. ఉక్కు ఈ. సిమెంట్

18. మానవ అభివృద్ధి సూచికను అభివృద్ధి పరిచినవారు

అ. జవహర్‌లాల్ నెహ్రూ

ఆ. M.K. గాంధీ

ఇ. మహబుబ్ ఉల్ హక్ మరియు శ్రీఅమర్త్యకుమార్ సేన్

ఈ. ఠాగూర్

19. పన్నెండవ పంచవర్ష ప్రణాళిక యొక్క ప్రధాన ఉద్దేశం

అ. వేగంగా మరియు అధిక వృద్ధి

ఆ. సామాజిక న్యాయంతో వృద్ధి

ఇ. సమాజం యొక్క సోషలిస్టిక్ నమూనా

ఈ. వేగము, అత్యధిక మరియు స్థిరమైన వృద్ధి

20. PQLI ని పరిచయం చేసిన వారు .....

అ. ప్రణాళికా సంఘం

ఆ. నెహ్రూ

ఇ. మోరిస్

ఈ. బిస్వాజీత్

11th_Economics_Telugu_Medium_Chapter-08.indd 186 06-02-2023 15:58:39

సమాధానాలు (భాగం - అ)

1	2	3	4	5	6	7	8	9	10
అ	ఇ	ఆ	ఇ	అ	ఇ	అ	ఆ	అ	ఇ
11	12	13	14	15	16	17	18	19	20
ఆ	అ	ఇ	ఆ	ఆ	ఆ	అ	ఇ	ఈ	ఇ

భాగం - ఆ ఈ క్రింది ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యములలో సమాధానములు వ్రాయుము

21. భారతదేశం యొక్క వలస రాజ్యాల దోపిడీ యొక్క దశలు ఏవి?

22. స్వాతంత్ర్యానికి ముందు భారతదేశంలో ఉన్న వివిధ రకాల భూస్వామ్య పద్ధతులు ఏవి?

23. భూస్వామ్య వ్యవస్థకు ఇతర వ్యవస్థకు బేధాలు ఏవి?

24. హరిత విప్లవంపై బలహీనతలను జాబితా చేయండి.

25. పదవ పంచవర్ష ప్రణాళిక యొక్క లక్ష్యాలు ఏమిటి?

26. HDI మరియు PQLI మధ్య తేడా ఏమిటి?

27. హెచ్‌డిఐ ని లెక్కించడానికి ఉపయోగించే సూచికలను పేర్కొనండి?

భాగం - ఇ ఈ క్రింది ప్రశ్నలకు సమాధానమును ఒక పేరాలో వ్రాయుము

28. వ్యాపారి మూలధనం కాలం గురించి వివరించండి?

29. బ్రిటిష్ కాలంలో భారతదేశంలో హస్తకళలు క్షీణించడానికి కారణాలేవి?

30. భారతదేశంలో వివిధ రకాల భూస్వామ్య పద్ధతులను వివరించండి?

31. వాణిజ్య బ్యాంకుల జాతీయం యొక్క కారణాలను పేర్కొనండి?

32. పారిశ్రామిక విధానం 1991 యొక్క ఏదైనా మూడు లక్ష్యాలను వ్రాయండి?

33. పన్నెండవ పంచవర్ష ప్రణాళికపై ఒక గమనిక ఇవ్వండి?

34. PQLI అంటే ఏమిటి?

భాగం - ఈ ఈ క్రింది ప్రశ్నలకు ఒక పేజీలో సమాధానములు వ్రాయుము

35. బ్రిటిష్ కాలంలో భారత ఆర్థిక వ్యవస్థను చిర్చించండి?

36. భారత ఆర్థిక అభివృద్ధికి SSIs యొక్క పాత్రను వివరించండి?

37. వాణిజ్య బ్యాంకులను జాతీయం చేయటంలో ఉద్దేశాలు ఏవి?

38. భారత పంచ వర్ష ప్రణాళిక పనితీరును వివరించుము?

11th_Economics_Telugu_Medium_Chapter-08.indd 187 06-02-2023 15:58:40

కార్యాచరణ

1. విద్యార్థులు స్వాతంత్ర్యం యొక్క విలువలను తెలుసుకొనుటకు జలియాన్ వాల్‌బాగ్ మారణ కాండ, మీరట్ దండి ఫోటోలను సేకరించుట మరియు దేశ నాయకుల ఫోటోలను సేకరించుట
2. స్వదేశీ ప్రాధాన్యత తెలుపడానికి సంస్కృతి, వస్త్ర అలంకరణ మరియు జీవన శైలిలో ప్రస్తుత భారతీయుల ప్రదర్శన ప్రభావాన్ని ప్రదర్శించండి.

సంప్రదింపు గ్రంథాలు

1. Gaurav Datt and Ashwani Mahajan, 'Datt&Sundharam Indian Economy' S. Chand & Company Pvt. Ltd. 68th Revised Edition, 2013.
2. JagdishBhagwati; Arvind Panagariya - Reforms and Economic Transformation in India

Websites

www.gatewayforindia.com/history/eastindiacompanybefore1857

www.threecolonialportcitiesinindia/geographicalreviewvol.78.issue.1 pg:32-47.-M.Kosambi, 1978.

www.planningcommission.nic.in

https://www.scribd.com/doc/18643336/characteristics-of-indian-economy-pre-colonial-and-colonial

https://en.wikipedia.org/wiki/Economy_of_India

11th_Economics_Telugu_Medium_Chapter-08.indd 188 06-02-2023 15:58:40

అధ్యాయము

9 భారతదేశంలో అభివృద్ధి అనుభవాలు (Development Experiences in India)

"సంస్కరణ, ప్రదర్శన, రూపాంతరం"

7SW49

అభ్యసన లక్ష్యాలు (Learning Objectives)

1 భారతదేశంలో ఇటీవలి సంవత్సరాలలో ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలను అర్థం చేసుకొనుట.

9.1 పరిచయము (Introduction)

1947 లో స్వాతంత్ర్యం పొందినపుడు భారతదేశం ఆర్థిక వ్యవస్థ చాలా వెనుకబడిన స్థితిలో ఉండెను. పేలవమైన సాంకేతిక విజ్ఞానం మరియు వైజ్ఞానిక సామర్థ్యాలను కలిగియున్నందున పారిశ్రామికీకరణ పరిమితం మరియు అసమగ్రంగా ఉండెను. వ్యవసాయ రంగం భూస్వామ్య లక్షణాలను ప్రదర్శించింది. ఫలితంగా ఉత్పాదకత తగ్గింది. రవాణా మరియు సమాచార వ్యవస్థ అభివృద్ధి చెందలేదు. విద్య మరియు ఆరోగ్య సౌకర్యాలు సరిపడినంత లేవు. సామాజిక భద్రతా ప్రమాణాలు ఆశించినంతగా లేవు. క్లుప్తంగా, ప్రబలిన పేదరికం మరియు విస్తృత నిరుద్యోగిత దేశపు రెండు ప్రధాన సమస్యలుగా ఉన్నందున ప్రజల జీవన ప్రమాణస్థాయి చాలా తక్కువగా ఉంది.

స్వాతంత్ర్యానంతర భారతదేశ ఆర్థిక వ్యవస్థ చరిత్రలో 1991 వ సంవత్సరం ఒక ముఖ్యమైన మైలురాయి. వ్యాపార చెల్లింపుల శేషములో ప్రతికూలత కారణంగా దేశం పెద్ద ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొన్నది. భారత ఆర్థిక వ్యవస్థ నిర్మాణాత్మక సంస్కరణలు అనే నూతన ఆర్థిక విధానాలను ప్రవేశపెట్టడం ద్వారా ఆర్థిక సంక్షోభాన్ని దీటుగా ఎదుర్కొన్నది. ఈ విధానాల ధ్యేయం ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలైన పరిశ్రమ, వాణిజ్యం, ద్రవ్యం మరియు వ్యవసాయముల బలహీనతలను మరియు లోపాలను సరిదిద్దుట.

11th_Economics_Telugu_Medium_Chapter-09.indd 189 06-02-2023 15:58:43

9.2

సరళీకరణ ప్రైవేటీకరణ మరియు ప్రపంచీకరణల అర్థం (Meaning of Liberalization, Privatization and Globalization - LPG)



నూతన ఆర్థిక విధానం యొక్క మూడు స్తంభాలు సరళీకరణ, ప్రైవేటీకరణ మరియు ప్రపంచీకరణ (LPG)

సరళీకరణ (Liberalization): పారిశ్రామిక రంగంపై అన్ని స్థాయిలలో గల ప్రభుత్వ నియంత్రణలను సడలించడం లేదా తొలగించడాన్ని సరళీకరణ అందురు. లైసెన్సులను రద్దు చేయడం, నియంత్రణలను తొలగించడం, సబ్సిడీలను ఇవ్వడం, ఆర్థిక సంస్థలకు అధిక భాగస్వామ్యం మొదలైనవి సరళీకరణ అంశాలు.

ప్రైవేటీకరణ (Privatization): ప్రభుత్వ రంగంలోని ఉత్పాదక వ్యవస్థను యాజమాన్య హక్కును మరియు నిర్వహణను ప్రైవేటు రంగానికి బదిలీ చేయడాన్నే ప్రైవేటీకరణ అంటాం. ప్రభుత్వ రంగం నిర్వహణలో ప్రైవేటు రంగాన్ని ఆహ్వానించడం, పెట్టుబడి ఉపసంహరణ మరియు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు రంగానికి బదిలీచేయడం ప్రైవేటీకరణ అంశాలు.

ప్రపంచీకరణ (Globalization): ప్రపంచీకరణ అనేది దేశీయ (భారత) ఆర్థిక వ్యవస్థను ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానం చేయడమే. సుంకాన్ని తగ్గించడం మరియు సుంకేతర అడ్డంకులను



తొలగించడం ద్వారా దిగుమతులను సరళం చేయుట, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (FDI) మరియు విదేశీ పెట్టుబడి (FPI) కొరకు తలుపులు తెరవడం వంటివి ప్రపంచీకరణ లక్ష్యాలు.

9.3

LPG కి అనుకూలాంశాలు (Arguments infavour of LPG)

అ. వివిధ లైసెన్సు విధానాలు భారత ఆర్థిక వృద్ధిని నిరోధిస్తున్నాయి. కావున సరళీకరణ అవసరం.

ఆ. ఆర్థిక వృద్ధిలో ప్రైవేటు రంగానికి తగినంత అవకాశాలు ఇవ్వడం లేదని విశ్వసించడం వల్ల ప్రైవేటీకరణ అవసరమైంది.

ఇ. అభివృద్ధి చెందని దేశాల సహాయం లేనిదే అభివృద్ధి చెందిన దేశాలు మరింత అభివృద్ధి చెందలేవు. కావున ప్రపంచీకరణ అవసరం. అభివృద్ధి చెందుతున్న దేశాల సహజ మరియు మానవ వనరులను అభివృద్ధి చెందిన దేశాలు దోచుకుంటున్నాయి. అభివృద్ధి చెందిన దేశాలు తమ ఉత్పత్తి వస్తువులను విక్రయించే మార్కెట్‌గా అభివృద్ధి చెందుతున్న దేశాలను ఉపయోగించుకుంటున్నాయి. అభివృద్ధి చెందిన దేశాలు తమ మిగులు మూలధనాన్ని వెనుకబడిన దేశాలలో పెట్టుబడి పెడతాయి. అభివృద్ధి చెందిన దేశాలు తమ పురాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చెందుతున్న పేద దేశాలకు సులభంగా విక్రయిస్తారు. చివరికి ధనిక దేశాలు అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థిక వ్యయంతో మరింత వృద్ధి చెందుతుంది.

11th_Economics_Telugu_Medium_Chapter-09.indd 190 06-02-2023 15:58:43

9.4

LPG కి ప్రతికూలాంశాలు (Arguments against LPG)

అ. సరళీకరణ విదేశీ వ్యాపార సంస్థలకు అనుకూలమైనది. విదేశీ వ్యాపార సంస్థలు దేశీయ సంస్థలోకి సులభంగా ప్రవేశిస్తుంది. ఇది స్థానిక తయారీ దారుల అభివృద్ధిని నిరోదిస్తుంది.

ఆ. ప్రైవేటీకరణ పెద్ద సంస్థల గుత్తాధిపత్య శక్తిని పెంచుతుందనే భావన కలదు. ఆదిపత్య సంస్థలు మాత్రమే వ్యాపారాన్ని కొనసాగిస్తాయి. ఇందులో సాంఘిక న్యాయాన్ని ఆశించలేము మరియు కాపాడలేము. ఫలితంగా ప్రజలు మరియు ప్రాంతాల మధ్య అసమానతలు విస్తరిస్తాయి.

ఇ. ప్రపంచీకరణ ప్రపంచంలోని అన్ని ఆర్థిక వ్యవస్థలను సమైక్యపరిచి ఒకే గొడుకు కిందకు తీసుకొచ్చింది. ప్రపంచీకరణ ప్రపంచ స్థాయిలో ఆర్థిక శక్తిని పునఃపంపిణీ చేయు మార్గాన్ని సుగమం చేస్తుంది. ఈ ప్రక్రియలో ఇప్పటికే బాగా అభివృద్ధి చెందిన దేశాలు మరింత వృద్ధి చెందింది. అభివృద్ధి చెందుతున్న దేశాలు నిర్లక్ష్యం చేయబడ్డాయి. అభివృద్ధి చెందిన దేశాల ఆర్థిక మాంద్యం వాణిజ్యం ద్వారా అభివృద్ధి చెందుతున్న దేశాలకు సులభంగా వ్యాపిస్తుంది.

1991 తరువాత భారతదేశంలో ఏర్పడిన మార్పులు:

1. విదేశీ మారక నిల్వలు పెరగడం ప్రారంభమైంది.
2. పారిశ్రామికీకరణ వేగంగా జరిగింది.
3. వినియోగ విధానం మెరుగవడం ప్రారంభమైంది.
4. ఎక్స్‌ప్రెస్ రహదారులు, మెట్రోరైలు, ఫ్లైఓవర్‌లు (వంతెనలు), విమానాశ్రయాలు వంటి అవస్థాపన సదుపాయాలు విస్తరించడం ప్రారంభమైంది. (కానీ ఈ సౌకర్యాలు స్థానిక ప్రజలకు అందుబాటులో లేదు).

కొన్ని రంగాలలో వృద్ధి పెరుగుదల ప్రయోజనాలు సమాజంలోని బడుగు వర్గాల ప్రజలకు చేరలేదు. అంతేకాకుండా ఈ అభివృద్ధి ప్రక్రియ తీవ్రమైన ఆర్థిక, రాజకీయ, జనాభా మరియు పర్యావరణ సంబంధ సమస్యలు మరియు సవాళ్ళను సృష్టించింది. అభివృద్ధి ప్రయోజనాలను తెస్తుంది. కానీ ఆ ప్రయోజనం ఏ విభాగానికి లభిస్తుంది అనేది సమాజంలోని సామాజిక ఆర్థిక నిర్మాణంపై ఆధారపడి ఉంటుంది.

భారత ఆర్థిక వ్యవస్థలో ఇటువంటి ప్రయత్నాలు చేసినప్పటికీ పేదరికం, నిరుద్యోగం, వివక్ష, సాంఘిక బహిష్కరణ, వనరులు లేని స్థితి, వెనుకబడిన ఆరోగ్య సంరక్షణ, ద్రవ్యోల్బణం పెరుగుట, వ్యవసాయంలో స్తబ్దత, ఆహార భద్రత మరియు కూలీల వలస మొదలైన సమస్యలను భారతదేశ ప్రజలు ఎదుర్కొంటున్నారు. దీనికి ప్రభుత్వ విధానాలను మాత్రమే ఆరోపించకూడదు. వ్యక్తిగత విలువలు, నమ్మకాలు, నియమాలు మొదలైనవి కూడా నూతన సంస్థాగత కారణాలు అని ఆర్థిక వేత్తలు భావించారు.

పెట్టుబడి ఉపసంహరణ (Disinvestment)

పెట్టుబడి ఉపసంహరణ అనేది ప్రభుత్వ రంగ సంస్థలలో కొంత వాటాలను ఇతర ప్రైవేటు రంగం లేదా బ్యాంకులకు విక్రయించడం. పెట్టుబడి ఉపసంహరణ ప్రక్రియ పూర్తిగా అమలు కాలేదు.

9.5

భారత ఆర్థిక వ్యవస్థ సాపేక్ష స్థితి (Relative Position of on Indian Economy)

(ఇక్కడ నిర్దిష్ట కాలంలో భారత ఆర్థిక వ్యవస్థ స్థితిని క్లుప్తంగా సూచించబడింది. తరువాత కాలంలో మార్పులు ఉండవచ్చు)

11th_Economics_Telugu_Medium_Chapter-09.indd 191 06-02-2023 15:58:43



- అంతర్జాతీయ ద్రవ్యనిధి IMF ప్రకారం 2016 లో భారతదేశ స్థూల దేశీయోత్పత్తి (GDP) (నామమాత్రంగా) ప్రస్తుత ధరల ప్రకారం $2,251 బిలియన్ డాలర్లు. మారకపు రేటు ప్రకారం మొత్తం ప్రపంచ GDP లో భారతదేశం వాటా 2.99% గా ఉన్నది. భారతదేశం ప్రపంచ జనాభాలో 17.5 శాతం ప్రపంచ ఉపరితల వైశాల్యంలో 2.4 శాతం కలిగి ఉంది.
- ఆసియా దేశాలలో మొత్తం ఉత్పత్తి GDP లో చైనా, జపాన్ తరువాత భారతదేశం 3 వ స్థానంలో ఉంది. 2016 లో మొత్తం ఆసియా GDP (నామమాత్రం) లో భారతదేశం 8.5 శాతం వాటాను పంచుకుంది.

9.6 పారిశ్రామిక రంగం సంస్కరణలు (Industrial Sector Reforms)

భారత ప్రధాన మంత్రి జూలై 24, 1991 న నూతన పారిశ్రామిక విధానాన్ని ప్రకటించారు. నూతన విధానం పారిశ్రామిక రంగంలో నియంత్రణలను గణనీయంగా సడలించింది. పారిశ్రామిక విధానం ప్రధాన లక్ష్యాలు అధికారం చేతిలో గల ప్రధాన పరిశ్రమలను ప్రోత్సహించుట, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులలో ఉన్న నిబంధనలను రద్దు చేయుట, MRTP చట్టం నుండి స్వదేశీ పరిశ్రమలకు విముక్తి కల్పించుట, ఉత్పాదక శక్తి మరియు ఉపాధి అవకాశాలను పెంచడం మరియు అంతర్జాతీయ పోటీలను ఎదుర్కొనుట మొదలైనవి.

పారిశ్రామిక విధానంపై ప్రభుత్వ తీర్మాన ప్రధాన అంశాలు (Important Initiatives by the Government towards Industrial Policy)

పారిశ్రామిక విధానం పరిశ్రమల నియంత్రణకు క్రింది అంశాలలో మార్పులను తీసుకొచ్చింది.

1. పారిశ్రామిక డిలైసెన్సింగ్
2. పారిశ్రామిక రంగంలో రిజర్వేషన్‌ను తొలగించుట
3. ప్రభుత్వ రంగ విధానము (PSEs యొక్క డిరిజర్వేషన్ మరియు సంస్కరణలు)
4. MRTP చట్టాన్ని రద్దు చేయడం
5. విదేశీ పెట్టుబడి విధానము మరియు విదేశీ సాంకేతిక విధానమును తీసుకురావడం



1. **పారిశ్రామిక డిలైసెన్సింగ్ విధానము (Industrial delicensing policy):** 1991 నూతన పారిశ్రామిక విధానములోని ప్రధాన అంశం ఏమనగా పరిశ్రమల స్థాపనకు లైసెన్సు పొందవలసిన అవసరం లేదు. అలాగే రోస్ లేదా ఎరుపు నాడా పద్ధతులను రద్దు చేయబడింది. పారిశ్రామిక లైసెన్సు ప్రకారం ప్రైవేటు రంగ పరిశ్రమల స్థాపనకు లైసెన్సు తప్పనిసరిగా పొందాలి.
2. **పారిశ్రామిక రంగంలో డిరిజర్వేషన్ (Dereservation of the industrial sector):** ముందుగా మూలధన వస్తువులు మరియు ముఖ్య పరిశ్రమలను ప్రభుత్వ

11th_Economics_Telugu_Medium_Chapter-09.indd 192 06-02-2023 15:58:51

రంగాలనికి కేటాయించబడ్డాయి. పారిశ్రామిక రిజర్వేషన్ ప్రకారం చాలా పరిశ్రమలు ప్రైవేటు రంగానికి ఇవ్వబడ్డాయి. నూతన పారిశ్రామిక విధానం ప్రకారం అణుశక్తి, మైనింగ్ (గనుల త్రవ్వకం) మరియు రైల్వే మొదలైన మూడు రంగాలను మాత్రం ప్రభుత్వ రంగానికి రిజర్వు చేయబడింది. ఈ మూడు రంగాలు తప్ప మిగిలిన రంగాలను ప్రైవేటు రంగానికి ఇవ్వబడినది.

3. **ప్రభుత్వ రంగానికి సంబంధించిన సంస్కరణలు(Reforms related to the Public sector enterprises):** ప్రభుత్వ రంగ సంస్కరణల లక్ష్యం ఈ రంగం యొక్క సామర్థ్యాన్ని మరియు పోటీతత్వాన్ని పెంచడం. ప్రభుత్వ రంగంపై దృష్టి పెట్టి వాటి వ్యూహాత్మక మరియు ప్రాధాన్యత గల ప్రాంతాలను ప్రభుత్వం గుర్తిస్తుంది. మూలధనాన్ని తగ్గించుకోవడం మరియు నష్టపోయిన ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటు రంగానికి విక్రయించడం.

4. **MRTP చట్టాన్ని రద్దు చేయుట (Abolition of MRTP Act):** 1991 నూతన పారిశ్రామిక విధానము ప్రకారం గుత్తాధిపత్యం మరియు వాణిజ్య నియంత్రణ చట్టం 1969 లను రద్దు చేసింది. 2010 లో పోటీ కమీషన్ ఏర్పడింది.

   ఇది ఆర్థిక వ్యవస్థలో పోటీ పద్ధతులను పర్యవేక్షిస్తుంది. ఈ విధానము ప్రైవేటు రంగంలో గట్టి పోటీని ఏర్పరిచి గణనీయ సంఖ్యలో విదేశీ సంస్థలను ఆకర్షించింది.

5. **విదేశీ పెట్టుబడి విధానం (Foreign investment policy):** ఆర్థిక సంస్కరణ యొక్క మరో ప్రధాన అంశం విదేశీ పెట్టుబడి మరియు విదేశీ సాంకేతిక పరిజ్ఞానానికి ఎర్రతివాచి పరిచి స్వాగతం పలకడం. ఇది దేశంలో పారిశ్రామిక పోటీని ఏర్పరిచి వ్యాపార వాతావరణాన్ని మెరుగుపరిచింది. FDI మరియు FPI వంటి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను అనుమతించింది. 1991 లో ప్రభుత్వం అధిక సాంకేతిక పరిజ్ఞానం మరియు అధిక పెట్టుబడి అవసరమయ్యే ముఖ్య పరిశ్రమలకు అనుమతి ఇచ్చింది. ఇందులో విదేశీ పెట్టుబడులను 51 శాతం వరకు అనుమతించింది. దీనిని కొన్ని పరిశ్రమలకు 74 శాతం వరకు తరువాత 100 శాతంగా పెంచింది. ఇందువలన అనేక కొత్త పరిశ్రమలు ఈ జాబితాలో చేరాయి.

   అంతర్జాతీయ సంస్థలతో చర్చలు జరపడానికి మరియు ఎంపిక చేసిన ప్రాంతాలలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆమోదించడానికి విదేశీ పెట్టుబడి ప్రోత్సాహక బోర్డు (FIPB) ఏర్పాటు చేయబడింది.

9.7 వ్యవసాయ రంగ సంస్కరణలపై LPG ప్రభావం (Impact of LPG on Agricultural Sector Reforms)

ఆర్థిక సంస్కరణలు ప్రారంభమైనప్పటి నుండి భారతదేశ ఆర్థిక వ్యవస్థ పారిశ్రామిక మరియు సేవా రంగాలలో గణనీయమైన వృద్ధి రేటును సాధించింది. అయినప్పటికీ ఈ వృద్ధి వ్యవసాయ రంగ వృద్ధిని అడ్డుకొన్నది. (1984 – 85) లో 3.62 శాతంగా నున్న వృద్ధి 1995 – 96 నుండి 2004 – 05 వరకు 1.97 శాతంగా క్షీణించింది) వ్యవసాయ రంగంలో దిగుబడి మరియు ఉత్పాదకత శక్తిలో ఎక్కువ తేడాను నమోదు చేసింది. అందువలన రైతులు వాణిజ్య పంటలను పండించుటకు ఆసక్తి చూపారు. అంతేకాకుండా రుణగ్రస్తత అనేక రైతు కుటుంబాలను పేదరికంలోకి నెట్టివేసింది మరియు కొందరు రైతులు ఆత్మహత్యలు వంటి తీవ్రమైన చర్యలకు ఉపక్రమించారు.

9.7.1 పంటల భీమా (Crop Insurance)

భారతదేశంలో వ్యవసాయం కరువు మరియు వరదలు వంటి ప్రకృతి విపత్తులకు ఎక్కువగా గురవుతుంది. ప్రకృతి విపత్తుల నుండి రైతులను

11th_Economics_Telugu_Medium_Chapter-09.indd 193 06-02-2023 15:58:52

రక్షించి తరువాత పంట కాలానికి (ఋతువుకు) వారి రుణ అర్హతను నిర్ధారించడానికి కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా అనేక వ్యవసాయ పథకాలను ప్రవేశపెట్టింది.



ప్రధానమంత్రి ఫాసల్ బీమా యోజన ప్రధాన మంత్రి పంటల బీమా పథకం) 18 ఫిబ్రవరి 2016 న ప్రారంభించబడింది.

ఈ పథకం ప్రకారం రైతులు ఖరీఫ్ పంటలకు 2 శాతం మరియు రబీ పంటలకు 1.5 శాతం ఏకరీతి ప్రీమియం చెల్లించాలి. ఉద్యానవన పంటలు మరియు వాణిజ్య పంటలకు వార్షిక ప్రీమియం 5% చెల్లించాలి.

9.7.2 శీతలీకరణ గిడ్డంగి (Cold Storage)

ప్రపంచంలో భారతదేశం పండ్ల ఉత్పత్తిలో అతి పెద్ద ఉత్పత్తి దారుగాను, కూరగాయల ఉత్పత్తిలో రెండవ అతి పెద్ద ఉత్పత్తిదారునిగాను ఉంది. అయినప్పటికీ పంటకోత నష్టాలు 25% నుండి 30% ఉండుట పంటలు మరియు కూరగాయల తలసరి లభ్యత చాలా తక్కువగా ఉంది. అంతేకాకుండా వినియోగదారునికి చేరే సమయంలో ఉత్పత్తి నాణ్యత గణనీయంగా తగ్గుతుంది. త్వరగా కుళ్ళిపోయే పండ్లు మరియు కూరగాయలను మార్కెటింగ్ చేయడంలో చాలా సమస్యలు ఏర్పడుతుంది. ఇది అధిక వ్యాపార వ్యయం, మార్కెట్‌లో నిల్వ, ధరలో హెచ్చుతగ్గులు మరియు అనేక సమస్యలకు కారణమవుతుంది. దీనిని అధికమించడానికి భారత ప్రభుత్వం మరియు వ్యవసాయ మంత్రిత్వ శాఖ 1995 వ సంవత్సరం అత్యవసర వస్తువుల చట్టం 3 వ సెక్షన్ ప్రకారం "శీతలీకరణ గిడ్డంగి ఉత్తరవు 1964" అనే ఉత్తర్వును జారీచేసింది. అయినప్పటికీ శీతలీకరణ గిడ్డంగి సౌకర్యం చాలా తక్కువగా సరిపోని స్థితిలో ఉంది.

9.7.3 పంటకోత తరువాత తీసుకొను చర్యలు (Post Harvest measures)

భారత వ్యవసాయ పరిశోధన మండలి (Indian Council of Agricultural Research (ICAR)) 2012 – 13 సంవత్సరపు ఉత్పత్తి వివరాలతో 2014 వ సంవత్సరం టోకు ధరల లెక్క ప్రకారం జాతీయ స్థాయిలో ప్రధాన వ్యవసాయ ఉత్పత్తుల పంట మరియు పంటకోత నష్టాల వార్షిక విలువ ₹92,651 కోట్లు అని అంచనా వేసింది.

పట్టిక 9.1 ఆహార పదార్థాల వ్యర్థం (%)

పంటల	సంచితవ్యర్థాలు (%)
తృణ ధాన్యాలు	5-6
పప్పు ధాన్యాలు	6 – 8
నూనె విత్తనాలు	3-10
పండ్లు మరియు కూరగాయలు	5-16
పాలు	1
చేపలు (నేలపైన)	5
చేపలు (సముద్రంలో)	10
మాంసం	3
కోళ్ళు	7

ఆధారం: ఆహార పదార్థాల ఉద్గ్రహణ పరిశ్రమల మంత్రిత్వశాఖ భారత ప్రభుత్వం 2016



11th_Economics_Telugu_Medium_Chapter-09.indd 194 06-02-2023 15:58:53

రైతుల పరపతి కార్డు పథకం (Kisan Credit Card Scheme)

కిసాన్ క్రెడిట్ పథకం (KCC) అనేది రైతులకు వ్యవసాయ ఖర్చులకి సరిపడినంత రుణాన్ని సులభంగా సకాలంలో అందించే పథకం. ఈ పథకాన్ని భారత రిజర్వు బ్యాంకు మరియు జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంకు (NABARD) లు 1998 లో ప్రవేశపెట్టింది. రైతులు రుణం కోసం అనధికారిక బ్యాంకులపై ఆధారపడటాన్ని తగ్గించడమే దీని లక్ష్యం. అనధికారిక బ్యాంకులలో రుణం పొందడం సులభం కాని వడ్డీ ఎక్కువగా ఉంటుంది. ఈ పరపతి కార్డును సహకార, ప్రాంతీయ, గ్రామీణ మరియు ప్రభుత్వ రంగ బ్యాంకులు అందిస్తాయి. ప్రభుత్వం KCC కార్డును స్మార్ట్‌కార్డ్ లేదా డెబిట్ కార్డుగా మార్చి ఇవ్వాలని సూచించింది.

వ్యవసాయ ఉత్పత్తుల వ్యర్థాలను తగ్గించడానికి మరియు పంటకోత నష్టాలను తగ్గించడానికి ఆహార ఉద్ర్గహణ పరిశ్రమల మంత్రిత్వ శాఖ (MOFPI) కేంద్ర ప్రభుత్వ పథకాలలో వివిధ భాగాలను అమలు చేసింది, అవి:

చిన్న పెద్ద ఆహార పార్కులు, ఏకీకృత శీతలీకరణ గొలుసు (పంటకోత స్థలం నుండి గిడ్డంగి వరకు శీతలీకరణ సదుపాయం), విలువ ఆధారిత సంరక్షణ అవస్థాపనా సౌకర్యాలు, ఆధునిక కబేళాలు, నాణ్యత హామీ పథకం, రాతప్రతి ప్రమాణాలు (నాణ్యత సంకేతం) పరిశోధన మరియు అభివృద్ధి మరియు ఇతర ప్రచార కార్యకలాపాలు.

అంతేకాకుండా తోట మరియు తోటేతర పంటకోత నష్టాలను నివారించడానికి పంట భూముల నుండి వినియోగదారుని వద్దకు లేదా ఉత్పత్తి ప్రదేశం నుండి మార్కెట్ వరకు ఏకీకృత శీతలీకరణ సదుపాయం మరియు సంరక్షణ అవస్థాపనా సౌకర్యాలను భారత ప్రభుత్వం 2008-09 నుండి కల్పించినది. అయినప్పటికీ తగినంత అభివృద్ధి కనిపించలేదు.

9.7.4 వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ కమిటి (Agricultural Produce Market Committee)

వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ కమిటి అనేది వ్యవసాయం లేదా ఉద్యాన పంటలు లేదా పశుగణ ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఒక శాసనం.

APMC విధులు (Functions of APMC)

APMC యొక్క విధులు:

1. వ్యవసాయ మార్కెట్లలో పబ్లిక్ మరియు ప్రైవేట్‌ల మధ్య సహకారాన్ని ప్రోత్సహించడం
2. మార్కెట్ విస్తరణ సేవలను రైతులకు అందించడం
3. ధర నిర్ణయం మరియు మార్కెట్ లావాదేవీలలో పారదర్శకత తీసుకురావడం.
4. వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించిన రోజే రైతులకు చెల్లింపులు జరిగేలా చూడటం.
5. వ్యవసాయ కార్యకలాపాలను ప్రోత్సహించుట
6. వ్యవసాయ ఉత్పత్తుల రాక మరియు ధరల సంబంధమైన వివరాలను నోటీసు బోర్డులో ఉంచడం.

9.7.5 సంస్కరణల తరువాత వ్యవసాయ సంక్షోభం (Agrarian Crisis after Reforms)

అ) **ఎక్కువ ఉత్పాదక వ్యయం (High input Costs):** రైతులకు అతి పెద్ద ఉత్పాదకం విత్తనాలు, సరళీకరణకు ముందు దేశమంతా రైతులు రాష్ట్ర ప్రభుత్వ సంస్థల నుండి విత్తనాలను పొందెదరు. ఈ సంస్థలు విత్తనాలను స్వయంగా ఉత్పత్తి చేసి నాణ్యత మరియు ధర నిర్ణయానికి తామే బాధ్యత వహించిరి. సరళీకరణతో భారత విత్తనాల మార్కెట్ ప్రపంచవ్యాప్త వ్యవసాయ

11th_Economics_Telugu_Medium_Chapter-09.indd 195 06-02-2023 15:58:53

వ్యాపారానికి తలుపులు తెరవబడింది. అదే విధంగా నియంత్రణల సడలింపు వలన 2003 లో అనేక రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు మూసి వేయబడ్డాయి. ఇది రైతులను రెట్టింపుగా దెబ్బతీశాయి. విత్తనాల ధరలు పెరగడం మరియు నకిలీ విత్తనాల తయారీ వంటి సమస్యలు పెద్ద ఎత్తున కనిపించాయి.

ఆ) **వ్యవసాయ రాయితీలలో కోత(Cutback in agricultural subsidies):** ఎగుమతి ఉద్దేశంతో మిరప, పత్తి మరియు పొగాకు వంటి వాణిజ్య పంటలను సంప్రదాయ పంటలతో కలిపి అంతర పంటగా పండించమని రైతులను ప్రోత్సహించారు. సరళీకరణ విధానాలు క్రిమి సంహారక మందులు, ఎరువులు మరియు విద్యుత్ సబ్సిడీలను తగ్గించాయి. ఫలితంగా ఎరువుల ధరలు, విద్యుత్ రుసుము 300% పెరిగింది. కానీ వ్యవసాయ ఉత్పత్తుల ధరలు అంత మేరకు పెరగలేదు.

ఇ) **దిగుమతి సుంకాలు తగ్గింపు(Reduction of import duties):** ప్రపంచ వ్యాప్తంగా భారత మార్కెట్లను ప్రారంభించే ఉద్దేశంతో సరళీకరణ సంస్కరణలు దిగుమతిపై గల సుంకాలు మరియు టారిఫ్‌లను ఉపసంహరించుకున్నాయి. దీనితో పాటు భారతదేశం 2001 లో ఆహారంతో బాటు దాదాపు 1500 వస్తువుల దిగుమతిపై నియంత్రణలను పూర్తిగా తొలగించింది. దీని ఫలితంగా చౌక దిగుమతులు మార్కెట్‌లో వెల్లువెత్తాయి. దీని వల్ల ప్రత్తి మరియు మిరియాలు వంటి పంటల ధరలు క్షీణించింది.

ఈ) **రుణ సౌకర్యాల కొరత (Paucity of credit facilities):** 1991 తరువాత జాతీయం చేసిన బ్యాంక్యుతో సహా వాణిజ్య బ్యాంక్యులలో రుణాలు మంజూరు చేసే విధానంలో ఏర్పడిన మార్పుల వల్ల రైతులకు సులభంగా రుణం లభించలేదు. ఇది రైతులను ఎక్కువ వడ్డీ వసూలు చేసే వడ్డీ వ్యాపారులపై ఆధారపడునట్లు బలవంతం చేసింది.

9.8 వాణిజ్య సంస్కరణలు (Trade Reforms)

- **వాణిజ్య సంస్కరణలు:** 1991 నుండి అమలులోనున్న నూతన వాణిజ్య విధానం యొక్క ముఖ్య అంశాలు
- **స్వతంత్రమైన దిగుమతి మరియు ఎగుమతి:** 1991 కి ముందు భారతదేశంలో దిగుమతులను క్రమబద్ధం చేయబడింది. 1992 నుండి దిగుమతులు పరిమిత ప్రతికూల జాబితా ద్వారా క్రమబద్ధం చేయబడింది. ఉదాహరణకు 1 ఏప్రిల్ 1992 న ప్రవేశపెట్టబడిన వాణిజ్య వస్తువుల దిగుమతులకు స్వేచ్ఛనిచ్చింది. 71 వస్తువులు మాత్రమే పరిమిత జాబితాలో ఉన్నాయి. ఇది దేశీయ పరిశ్రమలపైన ప్రభావం చూపుతుంది.
- **సుంక నిర్మాణం హేతుబద్ధీకరణ మరియు పరిమాణాత్మక నియంత్రణలు తొలగింపు:** చెల్లయ్యా కమిటి నివేదిక దిగుమతి సుంకాలను తీవ్రంగా తగ్గించాలని సూచించింది. గరిష్టంగా 50 శాతం తగ్గించాలని సూచించింది. టారిఫ్‌లను క్రమంగా తగ్గించే ప్రయత్నంలో 1991-92 వ సంవత్సరం బడ్జెట్‌లో దిగుమతి సుంకాలను 300 శాతం నుండి 150 శాతానికి తగ్గించింది. క్రమానుగత బడ్జెట్‌లలో కస్టమ్ సుంకాలను క్రమంగా తగ్గించేందుకు ప్రయత్నించింది.

9.8.1 ఎగుమతి మరియు దిగుమతి విధానము (Export and Import Policy)

భారత ప్రభుత్వ వాణిజ్య మరియు పారిశ్రామిక మంత్రిత్వశాఖ 2015-2020 కాలానికి 2015 ఏప్రిల్ 1 వ తేదీన నూతన వాణిజ్య విధానాన్ని ప్రకటించింది.

ఎగుమతి, దిగుమతుల విధాన ముఖ్య లక్షణాలు (2015 - 2020) (Salient Features of "EXIM POLICY (2015-2020)")

ఎగుమతులను మెరుగుపరచడం, ఉత్పత్తిని పెంచడం మరియు "మేక్ ఇన్ ఇండియా" (భారత్‌లో

11th_Economics_Telugu_Medium_Chapter-09.indd 196 06-02-2023 15:58:53

తయారీ) డిజిటల్ ఇండియా వంటి భావనలకు మద్దత్తు ఇవ్వడమే ఈ విధానము యొక్క ప్రధాన ఉద్దేశం.

- ఎగుమతి బాధ్యతలను 25% తగ్గించి "మేక్ ఇన్ ఇండియా" భావనకు మద్దతిచ్చే విధంగా దేశీయంగా వస్తువుల తయారీని ప్రోత్సహించుట.
- డిజిటల్ ఇండియా భావన ప్రకారం పన్ను దాఖలు, స్టాంపు పన్ను (ముద్రాశుల్కం) చెల్లించుట మొదలగు వాటిని ఆన్‌లైన్‌లో మొబైల్ అనువర్తనం ద్వారా మరియు CA/CS/Cost గణాధికారి డిజిటల్ రూప సంతకం (విద్యుత్కణ సంతకం) చేసిన పత్రాలు తయారు చేయబడతాయి.
- ఎగుమతి దారు దిగుమతి దారు స్వీయ వివర పత్రాల ఒరిజినల్ (అసలు) పత్రాలను మరలా మరలా సమర్పించవలసిన అవసరం లేదు.
- రక్షణ, సైన్యం, గిడ్డంగి, అంతరిక్ష మరియు అణుశక్తికి సంబంధించిన ఎగుమతులకు నిర్ణీత కాల గడువు 24 నెలలు అగును.
- EXIM విధానము (2015–2020) ఇప్పుడు ప్రపంచ వాణిజ్యంలో 3% గా నున్న భారతదేశం వాటాను 2020 నాటికి రెట్టింపు చేస్తుందని భావిస్తున్నారు.

9.8.2 ప్రత్యేక ఆర్థిక మండలి (Special Economic Zones)

అనుమతుల మంజూరుకు పెరిగిన నియంత్రణలు, ప్రపంచ స్థాయి అవస్థాపనా సౌకర్యాల కొరత ద్రవ్య నిధి కొరత వంటి లోపాలను అధికమించి పెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షించు ఉద్దేశంతో భారత ప్రభుత్వం ఏప్రిల్ 2000 సంవత్సరమున ప్రత్యేక ఆర్థిక మండలాలను ప్రకటించింది.

ఆర్థిక సంస్కరణలో భాగంగా వాణిజ్య మరియు పారిశ్రామిక ప్రయోజనాల కొరకు ప్రభుత్వం భూములను స్వాధీనం చేసుకొనే విధానాన్ని ప్రారంభించింది. ప్రత్యేక ఆర్థిక మండలాలు చట్టం 2005 ప్రకారం దేశంలో ఇప్పటి వరకు 400 ప్రత్యేక ఆర్థిక మండలాలను ప్రకటించింది. SEZ విధానం వలన రైతులు తమ పంట భూములను మరియు జీవనోపాధిని కోల్పోతారు కాబట్టి ఇది వ్యవసాయానికి హానికరం. ప్రపంచీకరణకు అనుగుణంగా ఎగుమతి మరియు పారిశ్రామిక వృద్ధిని ప్రోత్సహించడానికి అనేక దేశాలలో SEZ లను ప్రవేశపెట్టబడింది.



ఆసియా యొక్క మొదటి EPZ 1965 లో కాండ్లాలో స్థాపించబడింది. ప్రత్యేక ఆర్థిక మండలాలలో అనేక మండలాలు అంతర్భాగమైంది. అవి స్వేచ్ఛా వాణిజ్య మండలాలు, ఎగుమతి ప్రాసెసింగ్ మండలాలు, పారిశ్రామిక మండలాలు, ఆర్థిక మరియు సాంకేతిక అభివృద్ధి మండలాలు, హైటెక్ మండలాలు (ఉన్నత సాంకేతిక మండలాలు) విజ్ఞాన మరియు నవీకరణ పార్కులు, ఉచిత నౌకాశ్రయాలు, వ్యవస్థాపనా మండలాలు మొదలైనవి.

SEZs ప్రధాన లక్ష్యాలు (Major Objectives of SEZs)

1. విదేశీ పెట్టుబడిని పెంచుటకు ముఖ్యంగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిని FDI ఆకర్షించి దేశీయంగా స్థూల దేశీయోత్పత్తిని GDP పెంచుట.
2. అంతర్జాతీయ వ్యాపారంలో / ప్రపంచ ఎగుమతులలో మన వాటాను పెంచుట
3. అదనపు ఆర్థిక కార్యకలాపాలను రూపొందించడం

11th_Economics_Telugu_Medium_Chapter-09.indd 197 06-02-2023 15:58:53

4. ఉపాధి అవకాశాలను సృష్టించుట
5. అవస్థాపనా సౌకర్యాలను అభివృద్ధి చేయుట.
6. ప్రపంచ మార్కెట్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని పరస్పరం మార్చుకొనుట.

SEZ ప్రధాన లక్షణాలు (Main Characteristics of SEZ)

అ. భద్రతతో కూడిన భౌగోళిక ప్రాంతాలు.

ఆ. వ్యక్తిగత లేదా సంస్థ ద్వారా నిర్వహింపబడుతుంది

ఇ. క్రమబద్ధీకరించిన విధానాలు.

ఈ. ప్రత్యేక అనుకూల ప్రాంతం కలిగి ఉంటుంది.

ఉ. మరింత సరళమైన ఆర్థిక చట్టాలచే నిర్వహింపబడుతుంది.

ఊ. SEZ లో ఉన్న సంస్థలకు ఎక్కువ స్వేచ్ఛ ఇవ్వబడుతుంది. ఫలితంగా వారు ప్రభుత్వ నియమ నిబంధనలను గౌరవించాల్సిన అవసరం లేదు. దీని వల్ల సామాజిక మరియు పర్యావరణ పరిస్థితులు ప్రభావితమవుతాయి.

9.9 కోశ సంస్కరణలు (Fiscal Reforms)

కోశ క్రమ శిక్షణను పునరుద్ధరించడం అనేది స్థిరీకరణ ప్రయత్నంలో ఒక ముఖ్య అంశం. ద్రవ్య లోటు మొత్తం స్థూల దేశీయోత్పత్తిలో GDP 3 శాతానికి మించి ఉండకూడదని ద్రవ్య నిధి బ్యాంక్యు విధానాలు సూచించింది. ఈ విధంగా ప్రభుత్వం బడ్జెట్‌లో వ్యయాన్ని లక్ష్యంగా తీసుకొని ఆదాయాన్ని పెంచుతుంది. ప్రత్యక్ష పన్ను రేటును మార్చడం వల్ల విలాసమైన వినియోగం తగ్గుతుంది. కాబట్టి ప్రభుత్వ నిధుల సేకరణ మరియు ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఖర్చు తగ్గింపు నేపథ్యంలో ఎరువులు మరియు చక్కెరపై సబ్సిడీలు తగ్గించబడ్డాయి. ఆదాయాన్ని పెంచడానికి ప్రభుత్వ ఆస్తులను విక్రయించింది. ప్రభుత్వ సంక్షేమ పథకాల నిధులను క్రమంగా తగ్గించింది. కార్పొరేట్ సంస్థలపై ప్రభావాన్ని తగ్గించింది. ఫలితంగా పేద ప్రజలపై ప్రభావం పెరిగింది.

9.9.1 వస్తువులు మరియు సేవల పన్ను (Goods and Services Tax)

వస్తువులు మరియు సేవల పన్ను (GST) అనేది వినియోగదారుడు ఒక వస్తువు లేదా సేవను కొనుగోలు చేసినప్పుడు విధించే పన్ను. సమగ్ర పరోక్ష పన్నుగా వస్తువుల తయారీ, విక్రయం మరియు వస్తువు మరియు సేవల వినియోగంపై విధించాలని ప్రతిపాదించబడింది. కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు వస్తు మరియు సేవలపై విధించే పరోక్ష పన్నులన్నింటినీ భర్తీ చేయడమే GST లక్ష్యం. వస్తువు మరియు సేవల ఉత్పత్తి మరియు పంపిణీపై పన్నుల పర్యవసాన ప్రభావాన్ని GST తొలగిస్తుంది. ఇది ఒక బిందువు పన్ను (one-point tax) విలువ ఆధారిత పన్ను VAT అనేది బహువిధ బిందువు పన్ను (multipoint tax).

వస్తువులు మరియు సేవల పన్ను చట్టం 29 మార్చి 2017 న పార్లమెంటులో ఆమోదించబడింది. ఈ చట్టం 1 జూలై 2017 నుండి అమలులోకి వచ్చింది. నినాదం: ఒకే దేశం, ఒకే మార్కెట్, ఒకే పన్ను

భారతదేశంలో GST రేట్లు



వస్తువులు మరియు సేవల పన్నురేట్లు

GST ప్రయోజనాలు

- పర్యవసాన పన్ను ప్రభావాన్ని తొలగించడం.
- ఒకే రీతిగా పన్ను చెల్లించడం.
- నమోదుకు ఉన్నత ప్రవేశ మార్గంగా ఉంది.

11th_Economics_Telugu_Medium_Chapter-09.indd 198 06-02-2023 15:58:53

- చిన్న వ్యాపార సంస్థల కొరకు మిశ్రమ పథకాలు ఉన్నాయి.
- GST ఆన్‌లైన్ సౌకర్యం ద్వారా సరళమైన విధానం.
- e-వాణిజ్యం (విద్యుత్కణ వాణిజ్యం) నిర్వచింపబడింది.
- సైనిక సామర్థ్యం పెరిగింది.
- అసంఘటిత రంగాన్ని క్రమపరుస్తుంది.

9.10 ద్రవ్య మరియు విత్త (కోశ) రంగ సంస్కరణలు (Monetary and Financial Sector Reforms)

కోశ సంస్కరణలు వడ్డీ రేట్లలో ఉన్న వ్యత్యాసాలును తొలగించి రుణ నిర్మాణాన్ని హేతుబద్ధీకరణ చేసింది.

నూతన విధానం బ్యాంకింగ్ వ్యవస్థను మరింత సమర్థవంతం చేయడానికి అనేక విధాలుగా ప్రయత్నించింది. వాటిలో కొన్ని చర్యలు.

అ. **నగదు నిల్వ అవసరాలు:** (నిలవ అవసరాలు (లేదా) మూలనిధి అవసరాలు) నరసింహం కమిటి రిపోర్టు 1991 ప్రకారం చట్టబద్ధమైన ద్రవ్యత్వ నిష్పత్తి (SLR) మరియు నగదు నిల్వ నిష్పత్తి (CRR) తగ్గించబడింది. మూడేళ్ళ వ్యవధిలో SLR ను 38.5 శాతం నుండి 25 శాతానికి తగ్గించాలని ప్రతిపాదించింది. అదే విధంగా CRR ను నాలుగేళ్ళ వ్యవధిలో 3 నుండి 5 శాతం వరకు తగ్గించాలని ప్రతిపాదించింది.

ఆ. **వడ్డీ రేటు సరళీకరణ:** ఇంతకు ముందు 1) డిపాజిట్‌లకు చెల్లించే వడ్డీ, 2) బ్యాంక్యు రుణాలకు వసూలు చేసే వడ్డీలను భారత రిజర్వు బ్యాంక్యు RBI నియంత్రించేది. ఇప్పుడు సడలించబడింది.

ఇ. ప్రభుత్వ రంగం, ప్రైవేటు రంగం మరియు విదేశీ బ్యాంక్యుల మధ్య పోటీని తట్టుకోవడానికి నిర్వాహణలోని అడ్డంకులను తొలగించబడింది.

ఈ. ఇప్పటికీ ఆచరణలో ఉన్న శాఖ (బ్రాంచి) యంత్రాంగాన్ని హేతు బద్ధీకరించడానికి బ్యాంక్యు శాఖ లైసెన్సు విధానాన్ని సడలించారు.

ఉ. బ్యాంక్యు శాఖలను ఒక చోటు నుండి మరో చోటుకు తరలించడానికి మరియు ప్రత్యేక శాఖలను ప్రారంభించడానికి బ్యాంక్యులకు స్వేచ్ఛ ఇవ్వబడింది.

ఊ. కొత్త ప్రైవేటు రంగ బాంకులను ప్రారంభించడానికి మార్గదర్శకాలు ఇవ్వబడింది.

ఎ. నరసింహం కమిటీ నివేదిక ప్రకారం రాని ఋణం (పాలీ అప్పు) మరియు ఆస్తుల విలువను లెక్కించడానికి కొత్త నిబంధనలు ప్రవేశపెట్టింది.

9.11 ముగింపు (Conclusion)

నూతన ఆర్థిక విధానం అమలు తరువాత భారత ఆర్థిక వ్యవస్థ కొన్ని రంగాలలో తగినంత ప్రగతిని నమోదు చేసిందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఒక దేశం ఆర్థిక వ్యవస్థ యొక్క పరిమాణం ఆ దేశం రాజకీయ మరియు ఆర్థిక బలాన్ని నిర్ణయిస్తుందంటే భారతదేశం 1991 నుండి వాస్తవంగా అభివృద్ధి చెందింది. భారతదేశ GDP 2015-16 సంవత్సరంలో 2 ట్రిలియన్ డాలర్లను దాటింది. నామమాత్రం GDP పరంగా ప్రస్తుతం మన దేశం ప్రపంచంలో తొమ్మిదవ స్థానంలో ఉంది. ఒకసారి GDP రాజ్ కృష్ణా ఉపయోగించిన పదం "హిందూ వృద్ధి రేటు" భారతదేశపు తక్కువ ఆర్థిక వృద్ధి రేటుని సూచిస్తుంది. కానీ ఇప్పుడు భారతదేశం ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశం. ఈ అభివృద్ధి అకౌంటింగ్ విధానంలో మార్పుల వల్ల ఏర్పడింది. అందువల్ల పెరిగిన GDP వృద్ధి రేటును సామాన్య ప్రజల కష్టాలను తగ్గించడంలో మరియు సాంఘిక, ఆర్థిక మరియు పర్యావరణ అసమానతలను తగ్గించడంలో సమతుల్యతను సాధించలేదు. నిరుద్యోగిత, పేదరికం, అనారోగ్యం వంటి ప్రాథమిక సమస్యలు ఇప్పటికి కూడ పరిష్కరించబడలేదు.

11th_Economics_Telugu_Medium_Chapter-09.indd 199 06-02-2023 15:58:53

పదకోశం (Glossary)

- **సరళీకరణ** : సాంఘిక మరియు ఆర్థిక విధానాల్లో ఉన్న ప్రభుత్వ నియంత్రణలను సడలించడం.
- **ప్రైవేటీకరణ** : వ్యాపారాలు మరియు సేవలలో ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యం మరియు ప్రభుత్వ రంగ సంస్థల యాజమాన్య హక్కును ప్రైవేటు రంగానికి బదిలీ చేయడం
- **ప్రపంచీకరణ** : ప్రపంచంలోని వివిధ ఆర్థిక వ్యవస్థలను సమైక్యపరచడం మరియు వాణిజ్యంపై పన్నును తగ్గించడం
- **పెట్టుబడి ఉపసంహరణ** : ప్రభుత్వం తన ఆస్తులను విక్రయించడం
- **పారిశ్రామిక డీలైసెన్సింగ్** : ప్రభుత్వ నియంత్రణలు తొలగించడం మరియు లైసెన్సు పొందుటను రద్దుచేయడం
- **విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి** : విదేశీ పెట్టుబడి దారులు పెట్టే పెట్టుబడి
- **విదేశీ ప్రైవేటు పెట్టుబడి** : విదేశీ ప్రైవేటు సంయుక్త పెట్టుబడి
- **శీతలీకరణ గిడ్డంగి** : వ్యవసాయ ఉత్పత్తులను చెడిపోకుండా భద్రపరచు శీతలీకరణ సదుపాయం గల గిడ్డంగి.
- **ప్రత్యేక ఆర్థిక మండలాలు** : దేశంలో ప్రత్యేకమైన వ్యాపార మరియు వాణిజ్య నియమాలు గల ప్రాంతాలు. వాణిజ్యం, పెట్టుబడి మరియు ఉపాది అవకాశాలను కల్పించడం దీని లక్షణం.
- **చట్టబద్ధమైన ద్రవ్యత్వ నిష్పత్తి** : ఖాతాదార్లకు రుణాల మంజూరుకు ముందు వాణిజ్య బ్యాంక్యులు నగదు లేదా బంగారం లేదా ప్రభుత్వ ప్రమాణ పత్రాల రూపంలో నిర్వహించవలసిన నిల్వ

11th_Economics_Telugu_Medium_Chapter-09.indd 200 06-02-2023 15:58:53

నమూనా ప్రశ్నలు

భాగం – అ సరియైన సమాధానమును ఎన్నుకొనుము.

1. కింది వాటిలో ఏది ప్రైవేటీకరణను సూచిస్తుంది
   - అ. పెట్టుబడి ఉపసంహరణ
   - ఆ. జాతీయకరణ రద్దు
   - ఇ. ఫ్రాంచైజింగ్
   - ఈ. పై వన్నియూ



2. ఈ రోజులలో వృద్ధి కొరకు ప్రతి దేశం _____ గా ఉండాలి.
   - అ. ఆధారితం
   - ఆ. పరస్పరం ఆదారితం
   - ఇ. స్వేచ్ఛా వాణిజ్యం
   - ఈ. పెట్టుబడిదారు

3. LPG కి ప్రతికూలాంశ ఒప్పందం _____
   - అ. ఆర్థిక వృద్ధి
   - ఆ. ఎక్కువ పెట్టుబడి
   - ఇ. ప్రజలు మరియు ప్రాంతాల మధ్య అసమానతలు
   - ఈ. ఆధునికీకరణ

4. FDI యొక్క విస్తరణ _____
   - అ. విదేశీ ప్రైవేటు పెట్టుబడి
   - ఆ. విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడి
   - ఇ. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి
   - ఈ. పారెక్స్ ప్రైవేటు పెట్టుబడి

5. ప్రపంచంలో _____ ఉత్పత్తిలో భారతదేశం అతిపెద్ద ఉత్పత్తిదారుగా ఉంది
   - అ. పండ్లు
   - ఆ. బంగారం
   - ఇ. పెట్రోలు
   - ఈ. డీజల్

6. విదేశీ పెట్టుబడి అనేది _____ ల కలయిక
   - అ. FDI మాత్రం
   - ఆ. FPI మరియు FFI
   - ఇ. FDI మరియు FPI
   - ఈ. FDI మరియు FFI

7. ప్రత్యేక ఆర్థిక మండలాలను ప్రకటించిన సంవత్సరము _____
   - అ. ఏప్రిల్ 2000
   - ఆ. జూలై 1990
   - ఇ. ఏప్రిల్ 1980
   - ఈ. జూలై 1970

8. వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్ కమిటి అనేది _____
   - అ. ఆలోచనా సంస్థ
   - ఆ. చట్టబద్ధమైన సంస్థ
   - ఇ. అ మరియు ఆ
   - ఈ. ఏదీకాదు

9. వస్తువులు మరియు సేవల పన్ను అనేది _____
   - అ. ఒకేరీతి పన్ను
   - ఆ. పర్యవసాన ప్రభావం కలిగియుండి
   - ఇ. విలువ ఆధారిత పున్ను
   - ఈ. బహుముఖ పన్ను

10. నూతన విదేశీ వాణిజ్య విధానాన్ని ప్రకటించిన సంవత్సరం _____
    - అ. 2000
    - ఆ. 2002
    - ఇ. 2010
    - ఈ. 2015

11th_Economics_Telugu_Medium_Chapter-09.indd 201 06-02-2023 15:58:53

11. విత్త సంస్కరణలు (కోశ సంస్కరణలు) _____ కు సంబంధించింది

అ. భీమా రంగం

ఆ. బ్యాంకింగ్ రంగం

ఇ. అ మరియు ఆ

ఈ. రవాణా రంగం

12. వస్తువులు మరియు సేవల పన్ను చట్టం _____ నుండి అమలు చేయబడింది

అ. జూలై 1, 2017

ఆ. జూలై 1, 2016

ఇ. జనవరి 1, 2017

ఈ. జనవరి 1, 2016

13. నూతన ఆర్థిక విధానం కింది వాటిలో దేనికి సంబంధించింది?

అ. విదేశీ పెట్టుబడి

ఆ. విదేశీ సాంకేతికత

ఇ. విదేశీ వాణిజ్యం

ఈ. పైవన్నియూ

14. నరసింహం కమిటి నివేదికను సమర్పించిన సంవత్సరం _____

అ. 1990

ఆ. 1991

ఇ. 1995

ఈ. 2000

15. కిసాన్ పరపతి కార్డును ఉపయోగించి రైతులు ఏ బ్యాంకు నుండి రుణం పొందవచ్చు

అ. సహకార బ్యాంకు

ఆ. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు

ఇ. ప్రభుత్వ రంగ బ్యాంకులు

ఈ. పై వన్నియూ

16. వాణిజ్య విధాన సంస్కరణల సంబంధంగా ఏర్పడిన రాజా చెల్లయ్యా కమిటి సిఫారసు ప్రకారం గరిష్ట దిగుమతి సుంకం _____ అవుతుంది

అ. 25%

ఆ. 50%

ఇ. 60%

ఈ. 100%

17. భారతదేశంలో మొదటి ప్రత్యేక ఆర్థిక మండలి _____ లో ఏర్పాటు చేయబడింది.

అ. ముంబయి

ఆ. చెన్నై

ఇ. కాండ్లా

ఈ. కొచ్చిన్

18. రాజా కృష్ణచే చెప్పబడిన "హిందూ వృద్ధి రేటు" అనేది _____ ను సూచిస్తుంది.

అ. తక్కువ ఆర్థిక వృద్ధి రేటు

ఆ. హిందూ జనాభాలో ఎక్కువ నిష్పత్తి

ఇ. స్థిరమైన GDP

ఈ. ఏవీకావు

19. GST లో గరిష్ట పన్ను రేటు _____ (1 జూలై 2017 ప్రకారం)

అ. 18%

ఆ. 24%

ఇ. 28%

ఈ. 32%

20. ప్రభుత్వ రంగ సంస్థలపై యాజమాన్య హక్కును ప్రైవేటు రంగానికి బదిలీ చేయడాన్ని _____ అంటారు.

అ. ప్రపంచీకరణ

ఆ. సరళీకరణ

ఇ. ప్రైవేటీకరణ

ఈ. జాతీయకరణ

11th_Economics_Telugu_Medium_Chapter-09.indd 202 06-02-2023 15:58:53

సమాధానాలు (భాగం - అ)

1	2	3	4	5	6	7	8	9	10
ఈ	ఆ	ఇ	ఇ	అ	ఇ	అ	ఆ	ఈ	ఈ
11	12	13	14	15	16	17	18	19	20
ఇ	అ	ఈ	ఆ	ఈ	ఆ	ఇ	అ	ఇ	ఇ

భాగం - ఆ ఈ క్రింది ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యములలో సమాధానములు వ్రాయుము

21. భారత ఆర్థిక వ్యవస్థలో నిర్మాణాత్మక సంస్కరణలు ఎందుకు అమలు చేయబడింది?

22. LPG ని అమలు చేయుటకు గల కారణాలేవి?

23. ప్రైవేటీకరణ అనగానేమి?

24. పెట్టుబడి ఉపసంహరణను నిర్వచించండి

25. ద్రవ్య అసమానతలను సరిచేయడానికి 1991 - 92 లో ప్రవేశపెట్టిన మూడు విధానములను రాయండి?

26. ప్రత్యేక ఆర్థిక మండలాలు అనగానేమి?

27. కేంద్ర ప్రభుత్వం పంటకోత తరువాత తీసుకొను చర్యలను తెలపండి.

భాగం - ఇ ఈ క్రింది ప్రశ్నలుకు సమాధానమును ఒక పేరాలో వ్రాయుము

28. ప్రవేటీకరణ ప్రయోజనాలను న్యాయపరచండి.

29. ప్రపంచీకరణకు తీసుకొన్న చర్యలు ఏవి?

30. విదేశీ పెట్టుబడి విధానము గూర్చి రాయండి.

31. శీతలీకరణ గిడ్డంగి గూర్చి రాయండి?

32. APMC విధులను తెలపండి.

33. నూతన వాణిజ్య విధానం లక్షణాలను తెలపండి.

34. GST అనగానేమి? దాని ఉపయోగాలను రాయండి.

భాగం - ఈ ఈ క్రింది ప్రశ్నలుకు ఒక పేజిలో సమాధానములు వ్రాయుము

35. పారిశ్రామిక విధానమునకు సంబంధించి భారత ప్రభుత్వం తీసుకొన్న చర్యలను వివరించండి.

36. SEZs లక్ష్యాలు మరియు లక్షణాలను వివరించండి.

37. EXIM విధానం (2015 - 2020) యొక్క ముఖ్య లక్షణాలను వివరించండి.

11th_Economics_Telugu_Medium_Chapter-09.indd 203 06-02-2023 15:58:53

కార్యాచరణ

1. మీ పొరుగు దుకాణాల నుండి బిల్లులను సేకరించి, అమ్మబడిన వస్తువుల రకం మరియు దాని GST రేటుని పట్టీకరించండి.

సంప్రదింపు గ్రంథాలు

1. Ramesh Singh - Indian Economy 5th edition - McGraw Hill Publication
2. Gaurav datt & Aswani Mahajan - Datt & Sundharam Indian Economy 72nd *edition - S.Chand Publication*
3. Jagdish *Bhagwati; Arvind Panagariya - India's Reforms: How They Produced Inclusive Growth*
4. Jagdish Bhagwati; Arvind Panagariya - Reforms and Economic Transformation *in India*
5. *Arvind Panagariya - India: The Emerging Giant*

https://www.jagranjosh.com/general-knowledge/new-economic-policy-of-1991-objectives-features-and-impacts-1448348633-1

11th_Economics_Telugu_Medium_Chapter-09.indd 204 06-02-2023 15:58:53

అధ్యాయము

10

గ్రామీణ అర్థశాస్త్రం

(Rural Economy)

"భారతదేశం గ్రామాల్లో నివసిస్తుంది" – మహాత్మ గాంధీ

అభ్యసన లక్ష్యాలు

1. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ యొక్క లక్షణాలను అర్థం చేసుకోవడం మరియు గ్రామాల అభివృద్ధి అవసరాన్ని తెలుసుకోవడం.
2. గ్రామీణ సమస్యలను వెలుగులోనికి తీసుకురావడం మరియు చేపట్టిన కార్యక్రమాలు పరిచయం చేసుకోవడం.

10.1 పరిచయం (Introduction)

గ్రామీణ అర్థశాస్త్రం ఆర్థిక సూత్రాలను అర్థం చేసుకొనడంలోను గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి చేయుటను సంబంధం కలిగి వ్యవహరిస్తుంది. సాధారణంగా గ్రామీణ ప్రాంతాలు భౌతికంగా పట్టణ మరియు నగరాల వెలుపల ఉంటుంది. భారత జనాభా లెక్కల ప్రకారం ప్రాథమికంగా గ్రామీణ ప్రాంతాలు రెవిన్యూ గ్రామాలుగా సూచించబడుతాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ గ్రామీణ మరియు గ్రామీణ సమాజాన్ని, గ్రామాల్లో నివసించే ప్రజలను సూచిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో వెనుకబడిన తనం వంటి సమస్యలు ఉన్నాయి. వ్యవసాయం, తక్కువ ఆదాయం, తక్కువ ఉపాధి అవకాశాలు పేదరికం, తక్కువ మౌలిక సదుపాయాలు, తక్కువ అక్షరాస్యత తక్కువ ఉద్యోగిత,



వ్యవసాయ వస్తువుల ఉత్పాదకత తక్కువ, అధిక శ్రమ శక్తి, అధిక జనాభా, అధిక వలసలు మరియు అధికంగా ప్రకృతి సహజ వనరులపై ఆధారపడటం. 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో 6,40,867 గ్రామాలు ఉన్నాయి. 121 కోట్ల జనాభాలో 68.84% శాతం గ్రామాల్లో నివసిస్తున్నారు.

11th_Economics_Telugu_Medium_Chapter-10.indd 205 06-02-2023 15:58:56

10.2

గ్రామీణ ఆర్థిక వ్యవస్థ యొక్క లక్షణాలు (Features of Rural Economy)

గ్రామీణ ఆర్థిక వ్యవస్థ యొక్క లక్షణాలు క్రింద వివరించబడియున్నది.

1. **గ్రామం ఒక సంస్థ:** గ్రామం ఒక ప్రాథమిక సంస్థ. ఇది దాదాపు గ్రామీణ, సహజ అవసరాలు అన్నీ సంతృప్తి పరుస్తుంది. గ్రామీణ ప్రజలు సొంత భావన కలిగి ఒకరిపై ఒకరు ఐక్యత కలిగియుంటారు.

2. **వ్యవసాయంపై ఆధారపడి ఉంటుంది:** గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ప్రకృతి మరియు వ్యవసాయ కార్యకలాపాలపై ఆధారపడి ఉంటుంది. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, వ్యవసాయ సంబంధమైనవి ముఖ్య వృత్తులుగా ఉంటుంది.

3. **గ్రామీణ ప్రజల జీవితం:** గ్రామాల్లో జీవన శైలి చాలా సులభంగా ఉంటుంది. ప్రజా సేవలు అయిన విద్య, గృహ నిర్మాణం, పరిశుభ్రత, రవాణా, బ్యాంకింగ్, రోడ్లు మరియు మార్కెట్లు వంటివి పరిమితంగాను లేదా తక్కువ అందుబాటులోను ఉంటుంది. గ్రామీణ ప్రజలు చాలా విశ్వాసంగా ఉంటారు. సాంప్రదాయ, సాంస్కృతి అభ్యాసాలపై ఎక్కువ మక్కువ కలిగి ఉంటారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ మంది ప్రజలు పేదలు మరియు దయనీయమైన జీవన ప్రమాణాలు కలిగి ఉంటారు. వీరి ఉత్పత్తి పద్ధతులు. సామాజిక వ్యవస్థ మరియు రాజకీయ సమీకరణలో వెనుకబడి బలహీన పరిస్థితులలో ఉన్నారు. ఇటీవలి కాలంలో మద్యం త్రాగే వారి సంఖ్య చాలా వరకు పెరిగింది.

4. **జనాభా సాంద్రత:** జనాభా సాంద్రత చదురపు కిలో మీటరు వైశాల్యములో నివసించే వ్యక్తుల సంఖ్యతో కొలుస్తారు. ఇక్కడ చాలా తక్కువ ఇండ్లు కలిగి, ఇండ్లు చెల్లా చెదురుగా ఉంటాయి.

5. **ఉపాధి:** నిరుద్యోగం, రుణ సంబంధ నిరుద్యోగం, దాచిన నిరుద్యోగం, గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ పరిస్థితిని సూచిస్తుంది. కొన్ని సమయాల్లో సముఖత మరియు సామర్థ్యం ఉన్న వ్యక్తులకు కూడా ఉద్యోగిత లభించదు. దీనిని మారువేష, లేదా దాచిన నిరుద్యోగం అని కూడా పిలుస్తారు. అవసరములకు మించిన శ్రామికులు ఉద్యోగమునకు ఉండుట వలన నిరుద్యోగిత సంభవించుచున్నది. ఇటువంటి నిరుద్యోగం వలన ప్రజలు పనిచేసే పరిస్థితి లేక ఉత్పత్తులు పెరగడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి పరిస్థితులు సర్వసాధారణంగా ఉన్నాయి.

6. **పేదరికం:** పేదరికం అనునది ప్రజలకు ప్రాథమిక అవసరాలైన, ఆహారం, దుస్తులు మరియు గృహాలు లేని పరిస్థితిని తెలియచేస్తుంది. 2011-12 అంచనాల ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో 22 కోట్ల నుండి పేద ప్రజలు దారిద్రయ రేఖ క్రింద నివసిస్తునట్లుగా చెప్పబడింది.

7. **రుణగ్రస్థులుగా ఉండడం:** గ్రామీణ ప్రాంతాల ప్రజలు రుణగ్రస్థులుగా ఉన్నారు. పేదరికం, నిరుద్యోగం, వ్యవసాయంపై ఆధారపడటం వ్యవసాయేతర ఉపాధి లేకపోవడం, తక్కువ వేతన ఉపాధి, ఉత్పత్తులలో కాలానుగుణత, పేలవమైన వాతావరణ పరిస్థితులు, మార్కెటింగ్ నెట్‌వర్క్ మొదలగు వాటి వలన ఉపాధి తక్కువై ఆదాయం లేక రుణగ్రస్తులవుతున్నారు. ప్రసిద్ధి బ్రిటిష్ రచయిత సర్ మాల్కం డార్లింగ్ (1925) ప్రకారం ఒక భారతీయ రైతు అధిక రుణాలు (అప్పులు) కారణంగా "అప్పులో పుట్టి, అప్పులో నివసించి, అప్పులో మరణిస్తాడని" అప్పులే తన సంతతికి వదలి వెలుతాడని తెలిపియున్నారు. ఇప్పటికి వారికి ప్రభుత్వ రుణ సౌకర్యాలు అందుబాటులో లేవు. వారు స్థానిక ఋణదాతలుపై ఆధారపడి ఉన్నారు. డబ్బులు ఇచ్చేవారు పరాన్న జీవులై అసలు, వడ్డీల క్రింద వారిని పిండి పిప్పి చేస్తున్నారు. అందువలన గ్రామీణ ప్రజలు తరచూ ఆత్మహత్యలకు గురి అవుతూ ఉంటారు.

8. **గ్రామీణ ఆదాయం:** గ్రామీణ ప్రాంతాలలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కావలినంత కల్పించక పోవడం వలన వారి ఆదాయం తక్కువ స్థాయిలో ఉంది. ఎక్కువ మంది శ్రామికులు మరియు సామర్థ్యం కలిగినవారు తక్కువ ఉద్యోగిత వలన ఆదాయ స్థాయిని పెంచుకోలేకపోయారు.

11th_Economics_Telugu_Medium_Chapter-10.indd 206 06-02-2023 15:58:56

9. **ఆధార పడటం:** గ్రామీణ గృహాలు ఎక్కువగా సామాజిక నిధులు మరియు చెల్లింపులపై ఆధారపడి ఉంటుంది. కుటుంబ సభ్యులు ఎక్కువగా పట్టణ ప్రాంతాల్లో మరియు నగరాలలో నివసిస్తుంటారు.

10. **ద్వంద వాదం:** ద్వంద వాదం అంటే రెండు విభిన్న లక్షణాల సహ ఉనికి కలిగి ఉండటం. అభివృద్ధి, అభివృద్ధి చెందని, వ్యవస్థీకృత మరియు అసంఘటిత, సాంప్రదాయ మరియు ఆధునీకత, నియంత్రిత మరియు క్రమబద్ధీకరించని, పేద మరియు ధనిక, నైపుణ్యం మరియు నైపుణ్యం లేని ఇటువంటి విరుద్ధమైన పరిస్థితులు ఒక ప్రాంతంలో ఉంటాయి. కాని ఇటువంటి లక్షణాలు గ్రామ ప్రాంతాల్లో చాలా సాధారణంగా ఉంటుంది.

11. **అసమానత:** ఆదాయం, సంపద మరియు ఆస్తుల యొక్క పంపిణీలలో గ్రామీణ ప్రజలు ఎక్కువగా అసమానతలు కలిగి యున్నారు. సాంఘీక, ఆర్థిక, రాజకీయంగా అసమానతలు కలిగియున్నారు. భూస్వాములు మరియు భూ యజమానులు గ్రామీణ ప్రాంతాలను ఆధిపత్యం వహిస్తారు. భూములు, పశు సంపద, ఇతర ఆస్తులు కొంత మంది వ్యక్తుల ఆధీనంలోనే ఉన్నాయి.

12. **వలస:** గ్రామీణ ప్రజలు వీరి జీవనాధారం కోసం ఉపాధి పొందడానికి గ్రామాల నుండి పట్టణ ప్రాంతాలకు వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడుచున్నది. ఇందువలన నగరములు పెరుగుటకు అవకాశము కల్గుచున్నది. శతృత్వం మరియు ప్రాథమిక సౌకర్యాల కొరత వలన నగర ప్రాంతాలకు వలస వెళ్ళుటకు నెట్టబడి దారితీయుచున్నది. ఒక వైపు గ్రామీణ ప్రాంతాలు ఖాళీ, మరొక వైపు నగరాల వృద్ధి వలన రద్దీగా ఉన్నాయి. దీనిని డబుల్ పాయిజనింగ్ (double poisoning) అని షుమాచర్ చేత చెప్పబడింది. ఆయనచే వ్రాయబడిన "చిన్నదైన అందమైనది" అనే పుస్తకం ప్రస్తుత జరుగుతున్న అభివృద్ధి ప్రమాదాలను సూచిస్తుంది.

10.3 గ్రామీణాభివృద్ధి అర్థం (Meaning of Rural Development)

గ్రామీణ అభివృద్ధి అనునది ఆర్థిక వ్యవస్థలు, సమాజ అభివృద్ధి, గ్రామస్తులు, సంస్థల శ్రేయస్సు మరియు భౌతిక వాతావరణం గూర్చి విపులంగా వివరించును. ప్రపంచ బ్యాంకు నిర్వచనం ప్రకారం గ్రామీణ అభివృద్ధి అనునది ప్రత్యేక గ్రామీణ ప్రజల ఆర్థిక మరియు సాంఘీక పద్ధతులను మెరుగుపరచే ఒక వ్యూహం అగును అని చెప్పబడింది. సూక్ష్మంగా చెప్పాలంటే గ్రామీణ అభివృద్ధి అనునది గ్రామీణ ప్రజలు గ్రామీణ ప్రాంతాలలో గ్రామీణ జీవనమును అభివృద్ధి చేసే ప్రక్రియ అగును.

10.4 గ్రామీణాభివృద్ధి ఆవశ్యకత (Need for Rural Development)

సమగ్ర భారత ఆర్థికాభివృద్ధికి గ్రామీణ అభివృద్ధి చాలా ముఖ్యము. దీనికి గల కారణములు క్రింద వివరించబడినది.

1. భారతదేశంలో ఎక్కువ భాగం ప్రజలు గ్రామాలలో నివసిస్తున్నారు. వారి అభివృద్ధి మరియు భాగస్వామ్యం దేశ నిర్మాణ కార్యక్రమాలకు సహాయపడుతుంది. గ్రామీణాభివృద్ధి లేనిదే దేశాభివృద్ధి జరగదు.

2. నగర ప్రాంతాలకు కావలసిన త్రాగునీరు, పాలు, ఆహారం మరియు ముడి సరుకులు గ్రామీణ ప్రాంతాల నుండి లభ్యమగుచున్నది. కాబట్టి గ్రామాల వెనుకబడిన పరిస్థితి సమగ్ర భారతీయ ఆర్థికాభివృద్ధికి ఆటంకముగా ఉన్నది.

3. గ్రామీణ ప్రజలకు క్రమమైన విద్య మరియు ఆరోగ్య సౌకర్యాలు కల్పించుట వలన నగర ప్రాంతాలలో బిక్షం ఎత్తువారి, చెత్త ఏరువారి, రహదారు ప్రక్కన గల గుడిసెల నివాసుల సమస్యలను తీర్చవచ్చును.

11th_Economics_Telugu_Medium_Chapter-10.indd 207 06-02-2023 15:58:56

4. వ్యవసాయం మరియు దాని ఆధారిత వృత్తులను అభివృద్ధి చేయుట వలన గ్రామ ప్రాంతాలలో లాభకరమైన ఉద్యోగ అవకాశాలు, సమగ్ర ఆహార ఉత్పత్తి పెంచుటకు వీలగును.
5. గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయుట వలన ఉద్యోగ అవకాశాల కోసం వలస వెళ్ళే సామర్థ్యవంతం గల వారిని, మరియు గ్రామాల నుండి పట్టణాలకు వలస వెళ్ళేవారిని అడ్డుకొని ఆపుటకు వీలగును.
6. గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయుట వలన ఉపయోగించని కొద్దిగా ఉపయోగించే ప్రకృతి వనరులను పూర్తిగా ఉపయోగించుటకు వీలగును.
7. గ్రామీణ ప్రాంత మరియు నగర ప్రాంతములకు మధ్య గల తేడాలను తగ్గించవచ్చును. గ్రామీణ ప్రాంతాలలో కావలసిన భవన నిర్మాణములను ఏర్పరచవలయును. దీని కొరకు మన మాజీ రాష్ట్రపతి శ్రీ అబ్దుల్ కలాం గారు PURA అనే పథకమును ప్రవేశపెట్టారు.
8. గ్రామీణ అభివృద్ధికి ఆశక్తి చూపుట వలన మానవ అభివృద్ధి సూచిక (HDI) స్త్రీల సామర్థ్య సూచిక (WEI) లింగ భేద సూచిక (GDI) భౌతిక నాణ్యత యొక్క జీవన సూచిక (PQLI) మొత్త జాతీయ సంతోష సూచిక (GNHI) ల ఆర్థిక సూచికలను అభివృద్ధిపరచి ప్రపంచ వ్యాప్తంగా భారతదేశ స్థానాన్ని అభివృద్ధి చేయవచ్చును.

10.5 గ్రామీణ ఆర్థిక వ్యవస్థలోని సమస్యలు (Problems of Rural & Economy)

గ్రామీణ ప్రజలు ఎదుర్కొను సమస్యలు 1. ప్రజలకు సంబంధించిన సమస్యలు, 2. వ్యవసాయ సంబంధిత సమస్యలు, 3. మౌలిక సదుపాయాల సమస్యలు 4. ఆర్థిక సంబంధిత సమస్యలు, 5. సామాజిక మరియు సాంప్రదాయ సమస్యలు 6. నాయకత్వ సంబంధిత సమస్యలు 7. నిర్వహణ సంబంధిత సమస్యలు.

గ్రామీణ ఆర్థిక వ్యవస్థలోని సమస్యలు క్రింద చర్చించబడినవి.

1. **ప్రజలకు సంబంధించిన సమస్యలు:** అక్షరాస్యత, సాంకేతిక జ్ఞానము కొరతగా ఉన్నది. మానసిక భావన మరియు నమ్మకములు వాటికి సంబంధించిన జీవన ప్రమాణం సాధించుట వంటివి గ్రామీణ ప్రజల సమస్యలుగా ఉన్నవి.
2. **వ్యవసాయ సంబంధించిన సమస్యలు:** వ్యవసాయ సంబంధిత సమస్యలు క్రింది విధముగానున్నది. 1. వ్యవసాయ పద్ధతుల యందు కావలసిన అవగాహన లేక పోవడం, సామర్థ్యం, వైఖరి లేకపోవడం సమస్యలుగా ఉన్నది. 2. ఉత్పత్తి కారకముల కొరత మరియు లభ్యమవకపోవుట 3. సంతలు (మార్కెట్లు) కావలసినంత లేకపోవడం 4. శ్రామికులు మరియు సేవలు కొరతగా ఉండుట 5. బహుముఖ ప్రజ్ఞాశాలులైన శ్రామికులు కొరతగా ఉండుట 6. ఉమ్మడి కుటుంబాలు విడిపోవుట వలన వారి పంటపొలాలు కూడా చిన్న చిన్న కమతాలుగా విభజించుట. 7. ఉపవిభజన మరియు అతి తక్కువ పరిమాణ కమతాలు కలిగి ఉండటం. 8. గ్రామీణ ప్రాంతములో నివసించి పనిచేయుటకు కావలసిన సౌకర్యాల కొరత. 9. ప్రాచీన వ్యవసాయ పద్ధతులు మరియు సాంకేతిక నైపుణ్యం తక్కువగా ఉపయోగించుట. 10. ప్రభుత్వ మూలధనం తక్కువగా ఉండుట వ్యవసాయదారులు వారు పండించిన పంటలకు ధరను నిర్ణయించలేకపోవుట.
3. **మౌలిక సదుపాయాల సమస్యలు:** గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక, మౌలిక సదుపాయాలైన నీరు, విద్యుత్, రవాణా, విద్యా సంస్థలు, సమాచార, వైద్య, ఉద్యోగవకాశాలు, వస్తువుల నిల్వల వసతులు, బ్యాంకు మరియు జీవిత భీమా వసతులు చాలా తక్కువగా ఉన్నది.
4. **ఆర్థిక సంబంధిత సమస్యలు:** అత్యధిక వ్యయములతో కూడిన వ్యవసాయ సాంకేతిక నైపుణ్యత మరియు ఉత్పత్తి కారకములను ఉపయోగించలేకపోవుట, నశించిన గ్రామీణ పరిశ్రమలు, తక్కువ ఆదాయం అప్పుల బాధలు



11th_Economics_Telugu_Medium_Chapter-10.indd 208 06-02-2023 15:58:56

భూములు మరియు సొత్తుల మధ్యగల తారతమ్యత మొదలగునవి, గ్రామీణ ప్రాంతములో కనబడు ఆర్థిక సమస్యలుగా ఉన్నవి.

5. **సామాజిక మరియు సాంప్రదాయ సమస్యలు:** ప్రస్తుత కాలంలో గ్రామీణ ప్రాంతాలలో సమస్యలు కలవు. అగ్రజాతులవారు భూస్వాములుగా యుండుట వలన ఇతరుల కంటె సంపన్నులుగా ఉన్నారు. కుల మరియు జాతులకు సంబంధించిన సమస్యలు గ్రామీణ ప్రాంతాలలో అత్యధికముగా యున్నది. పేదరికం, సరియైన పౌష్టికాహారం పొందలేక పోవడం, నిరక్షరాశ్యత, బాల్యవివాహాలు వంటి సమస్యలు భారత గ్రామీణ ప్రాంతాలలో కలవు. భారతదేశ ప్రాంతాలలో కులాంతర వివాహాలు జరుగుట వలన గౌరవ హత్యలు జరుగుచున్నది. బాల్యవివాహాలు మరియు శిశుహత్య లాంటి మిక్కిలి దారుణమైన సంఘటనలకు దారితీయుచున్నది.

6. **న్యాయకత్వ సంబంధిత సమస్యలు:**గ్రామీణ ప్రాంతములలో నాయకత్వ సంబంధిత సమస్యలున్నవి. ఇది అర్హతలేని కార్యాచరణ ఆచరించని వ్యక్తులు నాయకత్వం వహించుట వలన ఈ సమస్యలు ఉద్భవించుచున్నది. స్వీయ ఆశక్తి కలిగిన నాయకులు, మధ్యస్థ భావనలేని నాయకులు, సమస్యలను తీర్చుటలో ఆర్థిక బేరము చేయుట, సామర్థ్యమును అంగీకరింపకుండుట మరియు రాజకీయ వేత్తల ప్రవేశము సమస్యలుగా ఉన్నవి.

7. **నిర్వహణ సంబంధిత సమస్యలు:** రాజకీయ వేత్తల ప్రవేశము, ఆశక్తి లేకుండుట ఉత్తేజ పరచకుండుట, తక్కువ వేతనం ఆదాయ వ్యయాలు సరిగా నిర్వహించకుండుట, నిర్వహణ సామర్థ్యం లేకుండుట, గ్రామీణ అభివృద్ధి పథకములను నిర్వహించుటలో అవగాహన లేకపోవుట అనునవి గ్రామీణ ప్రాంతములో కనబడు నిర్వహణ సమస్యలుగా ఉన్నవి.

గ్రామీణ పేదరికం, గ్రామీణ నిరుద్యోగం, గ్రామీణ పరిశ్రమలు, సూక్ష్మ ఆర్థిక సంస్థలు, గ్రామీణ సంక్షేమం, ఆరోగ్య వసతులు మరియు మౌలిక సదుపాయ సమస్యలు వివరంగా వివాదించబడుచున్నది.

10.6 గ్రామీణ పేదరికం (Rural Poverty)

గ్రామాల్లో కనబడు పేదరికమును గ్రామీణ పేదరికం అందురు. భారతదేశములో పేదరికం అనునది ప్రాథమిక అవసరాలను తీర్చుకొనుటకు కావలసిన ఆదాయం పొందలేని పరిస్థితిని సూచించును. దారిద్రయ రేఖ అనునది ప్రజల ఆదాయం లేక వినియోగం అనుసరించి రేఖపైన లేక దారిద్ర రేఖ క్రింద ఉన్న వారుగా ఊహించబడు రేఖ అగును. సిఫారుసు చేయబడ్డ పౌష్టికాహార కొలతను ఆధారముగా తీసుకొని ఒక మనిషి ఒక రోజుకు 2400 కేలరీల శక్తిగల ఆహారాన్ని వినియోగించవలయును. అట్లు దీనికి తక్కువ కొలతలో వినియోగించు వారిని దారిద్రయ రేఖ క్రింద ఉన్న వారుగా పరిగణించెదరు. ప్రణాళికా సంఘం ప్రకారం 54.10% శాతముగా ఉన్న పేదరికం 2009–10 సంవత్సరం నాటికి 33.8% శాతమునకు తగ్గినది.

గ్రామీణ ప్రాంతాలలో షెడ్యూల్ కేస్టు (schedule caste) మరియు షెడ్యూల్ ట్రైబ్స్ (schedule tribes) ప్రజలు చాలా పేదరికంలో ఉన్నారు. 2005 వ సంవత్సరమున ఈ వర్గమునకు చెందిన వారు 80% శాతం గ్రామీణ పేదరికంలో ఉండిరి. 2015 వ సంవత్సరం 80 కోట్ల ప్రజలు గ్రామాలలో నివసిస్తున్నారు. వీరిలో 1/4 వ వంతు (22 కోట్ల ప్రజలు) దారిద్రయ రేఖ క్రింద నివసిస్తున్నారు. ప్రపంచ పేద ప్రజలలో 22% శాతం భారతదేశమున గలరు. జనాభా వృద్ధి రేటు కంటే పేదరిక శాతమును తగ్గించుటలో భారతదేశం విజయం సాధించియున్నది.

10.6.1 గ్రామీణ పేదరికమునకు కారణములు (Causes for Rural Poverty)

గ్రామీణ పేదరికమును నిర్ణయించు కారణములు:

1. **సామర్థ్యాన్ని గుర్తించక పోవడం:**గ్రామీణ పంట భూములు కొందరి భూస్వాముల ఆధీనంలో

11th_Economics_Telugu_Medium_Chapter-10.indd 209 06-02-2023 15:58:56

ఉన్నాయి. గ్రామాలలో చాలా ప్రజలు తమ కుటుంబ అవసరములకు ఆ భూముల యందు కౌలుదారులుగాను మరియు కూలికి పనిచేయుచున్నారు.

2. **వ్యవసాయేతర ఉపాధి లేకపోవడం (Lack of Non-farm Employment):** అధికమగు శ్రామికులకు తగినట్లు వ్యవసాయేతర వృత్తులు పెరగలేదు. గ్రామీణ ప్రాంతాలలో చాలా మంది శ్రామికులు చాలా తక్కువ కూలీలకు పనిచేయుచున్నారు. ఇది పేదరికమునకు దారితీయుచున్నది.

3. **ప్రభుత్వ రంగము నందు పెట్టుబడులు చేయలేకపోవడం:** మానవ వనరుల అభివృద్ధి చేయుటకు మన దేశమున మూలధనం పొదుపు చాలా తక్కువ. ఇది పేదరికమునకు ఒక కారణమగుచున్నది.

4. **ద్రవ్యోల్బణము:** వస్తువుల ధరలు పెరుగుట వలన గ్రామీణ ప్రజల వినియోగ శక్తి తగ్గి గ్రామీణ పేదరికమునకు దారి తీయుచున్నది.

5. **స్వల్ప ఉత్పాదక సామర్థ్యం:** గ్రామీణ శ్రామికుల తక్కువ ఉత్పత్తి సామర్థ్యం పేదరికమునకు కారణమగుచున్నది.

6. **పెరుగుదలలో అసమానత్వం:** ఆర్థిక అభివృద్ధి నందు ఏర్పడు ప్రయోజనములను నగర ప్రాంత ధనవంతులు అనుభవించుట వలన విలువైన సంపదలు వారి దగ్గరే అధికముగా నున్నది. ఆర్థిక విధానంలోని లోపం మరియు సిద్ధాంతాల ద్వారా అభివృద్ధి ప్రయోజనాలు పేద ప్రజలకు అందుట లేదు. ఈ విధంగా పేద ప్రజల భాగస్వామ్యం సరిగా లెక్కించబడుట లేదు.

7. **తక్కువ ఆర్థిక వృద్ధి రేటు:** భారతదేశ ఆర్థిక పెరుగుదల ధనవంతులకు సానుకూలంగా ఉన్నది. దేశం సాధించిన పెరుగుదల మరియు అభివృద్ధి ప్రయోజనములు పేద ప్రజలకు లభించుట లేదు.

8. **పెద్ద (భారీ) పరిశ్రమలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం:** భారతదేశమున భారీ పరిశ్రమల యందు పెట్టు అధిక పెట్టుబడులు నగర ప్రాంత మధ్యస్త మరియు అధిక ఆదాయం విభాగముల అవసరములను నెరవేర్చబడుచున్నది. ఈ పరిశ్రమలు యంత్రములనే అధికముగా ఉపయోగించుట వలన ఉద్యోగిత చాలా తక్కువగా ఉన్నది. అందువలన గ్రామీణ ప్రజలు ఉద్యోగితను పొందుటకు వీలుకాని స్థితిలో ఉన్నారు. పేదరికం నుండి విముక్తి పొందలేని స్థితిలో ఉన్నారు.

9. **సామాజిక సమస్యలు:** సమాజంలోని ఆచార అలవాట్లు, నమ్మకాలు వంటివి ఉత్పత్తి వ్యయములను పెంచుచున్నవి.

10.6.2 గ్రామీణ పేదరికానికి పరిష్కార చర్యలు (Remedial Measures to Rural Poverty)

గ్రామీణ నిరుద్యోగం, గ్రామీణ పేదరికం ఒకదానికొకటి సంబంధం ఉండుట వలన ఉద్యోగ అవకాశాలను ఏర్పరచుట ద్వారా పేదరికమును నిర్మూలించవచ్చును. పేదరిక నిర్మూలన పథకములు మరియు కాలమునకు తగినట్లు కార్యాచరణ చేయుట, సవరించుట జరుగును. కాని నిరుద్యోగము, బిక్షమెత్తుట, చెత్తలు ఏరుట మరియు గుడిసెలలో జీవించు వారి స్థితి కొనసాగుతూ ఉన్నది. ఉద్యోగ అవకాశములు లేనిదే పేదరికమును నిర్మూలించుటకు వీలుకాదు. "పిల్లికి గంట కట్టువారెవరు"?

పేదరిక నిర్మూలన పథకములు

పథకములు	ప్రారంభించిన సం॥
20 సూత్రాల పథకము	1975
సమగ్ర గ్రామీణ అభివృద్ధి పథకము (IRDP)	1978
గ్రామీణ యువ స్వయం ఉపాధి శిక్షణా పథకం (TRYSEM)	1979
ఆహారం మరియు ఉపాధి పథకం (FWP)	1977
జాతీయ గ్రామీణ ఉపాధి పథకం (NREP)	1980
భూమిలేని వారి ఉపాధి గ్యారెంటీ పథకం (RLEGP)	1983
జవహర్ రోజ్‌గార్ యోజనా పథకం (JRY)	1989
మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (MGNREGS)	2006

11th_Economics_Telugu_Medium_Chapter-10.indd 210 06-02-2023 15:58:56

అభివృద్ధి పథకములు	
ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ సడక్ యోజన (PMAGSY)	2010
భారత్ నిర్మాణ్ యోజన	2005
ఇందిరా ఆవాస్ యోజన	1985
జవహర్‌లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ రినీవల్ మిషన్ (JNNURM)	2005
రాజీవ్ ఆవాస్ యోజన (RAY)	2009
నేషనల్ రూరల్ హెల్త్ మిషన్	2005
నేషనల్ రూరల్ లైవ్‌హుడ్ మిషన్	2011
జాతీయ ఆహార భద్రతా పథకం	2013

10.7 గ్రామీణ నిరుద్యోగము (Rural Unemployment)

నిరుద్యోగము అనునది ప్రస్తుత వేతనములను అనుసరించి ఒక మానవునికి పనిచేయుటకు సుముఖత కలిగియున్నప్పటికి పని లభించని స్థితిని తెలుపును. దీనివలన మానవ శక్తి చాలా వరకు వ్యర్థమగుచున్నది. కొంత భాగము మాత్రము ఉపయోగపడుచున్నది. నిరుద్యోగిత ఉన్నంత వరకు సాంఘీక సమస్యలను నిర్మూలించుటకు వీలుకాదు. ఆర్థిక అభివృద్ధిని సాధించుటకు వీలుకాదు.



ఉద్యోగితకు విద్య (job study) అనే అంశం మీద పరిశోధనలు చేసి పీటర్ డయమెండ్ డేల్ మార్టిన్‌సన్ మరియు క్రిస్టపక్ పిసాండ్స్ అను ఆర్థిక శాస్త్రవేత్తలు 2010 సంవత్సరము నందు అర్థశాస్త్రములో నోబుల్ బహుమతిని పొందిరి. వీరి పరిశోధనల పద్ధతికి లేదా సిద్ధాంతములకు DMP పద్ధతి అని అందురు. ఆర్థిక సిద్ధాంతాలు మరియు నియంత్రణలు ఎట్లు నిరుద్యోగిత, ఉద్యోగంలో ఖాళీలు మరియు కూలీలు మొదలగువాటిని బాధించుచున్నదని DMP పద్ధతి ద్వారా తెలుసుకొనవచ్చును.

2016 అక్టోబర్ 4 వ తేది నాటి అంచనాల ప్రకారం గ్రామీణ నిరుద్యోగిత 7.8% గా ఉంది. ఇది నగర ప్రాంత నిరుద్యోగిత 10.1% కంటే తక్కువ. భారతదేశ మొత్త నిరుద్యోగిత 8.5 శాతమగును. గ్రామీణ నిరుద్యోగిత మూడు విధములుగా వర్గీకరించబడినవి. 1. బహిరంగ నిరుద్యోగం, 2. దాచిన నిరుద్యోగం, 3. కాలానుగుణ నిరుద్యోగం.

1. బహిరంగ నిరుద్యోగం (Open Unemployment):

ఉద్యోగము (పని) చేయుటకు సిద్ధముగా ఉన్నప్పటికిని ఏ పని లభించక పనిలేని స్థితిని తెలుపును. వ్యవసాయ కూలీలు, గ్రామీణ చేతి పనివారు మరియు విద్యావంతులు ఈ విభాగానికి చెందిన వారగుదురు.

2. దాచిన నిరుద్యోగం (Concealed Unemployment):

అర్హతకు తగిన (**Under employment**) క్రింది స్థాయి ఉద్యోగులను కనుగొనుట చాలా కష్టము. అవసరములకు మించి అధిక ఉద్యోగులను నియమించుట వలన దాచిన నిరుద్యోగమునకు దారితీయుచున్నది. ఉద్యోగము నుండి కొందరిని తొలగించినను ఉత్పత్తి స్థాయిలో మార్పు ఉండదు. ఎందుకంటే వీరి ఉపాంత ఉత్పత్తి సామర్థ్యము శూన్యం. దీనిని మారువేష నిరుద్యోగం లేక Under employment అని కూడా అందురు. చిన్న చిన్న రైతులు పశువులు పెంచువారు మరియు గ్రామీణ చేతిపని వారి మధ్య తక్కువ ఉద్యోగిత కనబడుచున్నది. ఇటువంటి నిరుద్యోగిత నగర ప్రాంతముల కంటే గ్రామీణ ప్రాంతములలో అధికముగా నున్నది. గ్రామీణ ప్రాంతములలో దాచిన నిరుద్యోగము 25% నుండి 30% వరకు కనబడుచున్నది.

3. ఋతు సంబంధిత నిరుద్యోగము (Seasonal Unemployment):

ప్రకృతి పరిస్థితులను గురించి ఒక నిర్ణయించిన ఋతు కాలములందు గ్రామీణ ప్రజల ఉద్యోగితను పొందుటను మినహాయించిన కాలములందు ఉద్యోగిత లేక పాక్షిక ఉద్యోగిత కొనసాగించెదరు. పొలాలను దున్నినపుడు, విత్తనములు వేయునపుడు, కలుపులు తీయునప్పుడు మరియు కోతలు కోయునపుడు వంటి సమయాలలో శ్రామికుల కొరత ఏర్పడుచున్నది. ఈ కాలములు మినహాయించి మిగిలిన కాలములందు పని లభించుట లేదు. ఒక రైతు సంవత్సర కాలంలో ఒక పంటనే పండిస్తే మిగిలిన 5 లేక 7 మాసములు పనులు లేక దీన పరిస్థితికి దారితీయుచున్నది.

వ్యవసాయ కూలీల విచారణ సంఘ నివేదిక (**Agricultural Labour Enquiry**

11th_Economics_Telugu_Medium_Chapter-10.indd 211 06-02-2023 15:58:56

Committee Report) ప్రకారం 84% శాతం వ్యవసాయ కూలీల తక్కువ ఉద్యోగితలో ఉన్నారు. వారు సంవత్సర కాలంలో సగటుగా 82 దినములు మాత్రమే పనిచేయుచున్నారు.

10.7.1 గ్రామీణ నిరుద్యోగ కారణములు (Causes for Rural Unemployment)

గ్రామీణ నిరుద్యోగమునకు కారణములు క్రింద చర్చించబడినది.

1. **నైపుణ్య అభివృద్ధి యందు శిక్షణ లేకపోవడం మరియు ఉపాధి లేకపోవడం:** గ్రామీణ ప్రాంతమున ఉద్యోగావకాశములు లేకుండా ఉండుటకు ప్రభుత్వం కావలసిన శిక్షణలు, ఉద్యోగ అవకాశములను సృష్టించకుండుటయే దీనికి ముఖ్య కారణమగుచున్నది.

2. **వ్యవసాయం యొక్క కాలానుగుణ స్వభావం:** వ్యవసాయ కార్యకలాపాలు కాలానుగుణ మార్పులైన (ఋతువుల మార్పులు) ప్రకృతి మరియు వర్షాలపై ఆధారపడియున్నది. కాలానుగుణం సహకరించని సమయాల్లో (off-season) శ్రమకు డిమాండు చాలా తక్కువగా ఉంటుంది. కాబట్టి వ్యవసాయేతర ఉద్యోగావకాశాలు కల్పించవలెను

3. **అనుబంధ వృత్తులు లేకపోవడం:** అవసరమునకు తగినంత పెట్టుబడులు, మార్కెట్టు వసతులు లేనందు వలన గ్రామీణ ప్రజలు కోళ్ళ పెంపకం, తాళ్ళు తయారీ మరియు పందుల పెంపకం వంటి అనుబంధ వృత్తులు కొనసాగించలేకపోతున్నారు. ఈ పరిస్థితులు వలన గ్రామీణ ఉద్యోగావకాశాలు మరియు కుటుంబ ఆదాయం తక్కువగుచున్నది. గ్రామీణ ప్రజలకు ప్రభుత్వం కావలసిన నిధి (fund) కేటాయించవలయును. అధికార సంస్థల ద్వారా డబ్బును క్రమంగా రుణాలు పొందలేని కారణంగా అధిక వడ్డీలతో స్థానిక రుణ దాతల ద్వారా డబ్బును పొందుచున్నారు.

4. **వ్యవసాయ యంత్రీకీకరణ:** వ్యవసాయ కూలీలు పనుల కోసం భూస్వాములను పూర్తిగా నమ్మియున్నారు. భూములను దున్నుట, నీటి పారుదల చేయుట, కోతలు కోయుట, మార్పిడి చేయుట వంటి మొదలగు పనులలో యంత్రాలను ఉపయోగించుట వలన గ్రామీణ కూలీలకు ఉద్యోగ అవకాశాలు తగ్గుచున్నది.

5. **మూలధన తీవ్రత సాంకేతిక పరిజ్ఞానము:** నగర ప్రాంతాలలో విస్తరించు ప్రైవేటు పారిశ్రామిక రంగం మూలధన తీవ్రత సాంకేతికమును ఉపయోగించుట వలన అధిక ఉద్యోగవకాశాలు కల్పించుటకు వీలులేక పోవుచున్నది. ప్రభుత్వం పరిశ్రమలను స్థాపించుట వలన అధిక శ్రామికలకు ఉద్యోగావకాశాలు కల్పించవచ్చును.

6. **విద్యా వ్యవస్థలో లోపాలు:** ప్రస్తుత విద్యా పద్ధతులు గ్రామీణ నిరుద్యోగ సమస్యను మరింత తీవ్రత చేయుచున్నది. సమీప కాలములందు పట్టభద్రులను తయారు చేసే విద్యా సంస్థలు అధికమైనవి. విద్యార్థులు డిగ్రీలను పొందుటకే ఇష్టపడుచున్నారు. వారి నైపుణ్యమును పెంపొందించుకొనుటకు ఇష్టపడకున్నారు. సామర్థ్యం, నైపుణ్యం పెంపొందించుకొను విధంగా పట్టాలు (degrees) ఇవ్వవలయును. ఉద్యోగం లేని యువకులకు వారి సామర్థ్యము, నైపుణ్యాలను పెంపొందించుకొను విధంగా అవకాశాలు కల్పించవలెను.

10.7.2 గ్రామీణ నిరుద్యోగ నివారణ చర్యలు (Remedies for Rural Unemployment)

గ్రామీణ నిరుద్యోగాన్ని తగ్గించడానికి వివిధ స్థాయిల యందు దేశంలో సమగ్ర మరియు సమన్వయ ప్రయత్నాలు తీసుకోవలసిన అవసరం ఉంది. కొన్ని పరిష్కార చర్యలు క్రింద ఇవ్వబడ్డాయి.

1. **అనుబంధ వృత్తి :** కాలానుగుణ నిరుద్యోగమును తగ్గించుటకు గ్రామీణ ప్రజలు అనుబంధ వృత్తులు అవలింబింప ప్రోత్సహింప చేయవలయును. రుణములు పొందు సౌకర్యములు ఏర్పాటు చేయవలయును. వారి ఉత్పత్తులకు తగిన మార్కెటింగ్ ఏర్పాట్లు చేయాలి.

2. **గ్రామీణ పనుల కార్యక్రమం :** రోడ్ల నిర్మాణము, మురికి కాలువలు త్రవ్వడం, నీటి కాలువలు ఏర్పరచడం వంటి పనులు వ్యవసాయ పనులులేని సమయంలో ప్రణాళికలు చేయాలి. ఇట్లు చేయుట వలన నిరుద్యోగులకు ఆశక్తి కలిగించు ఉద్యోగ అవకాశాలు కల్పించవచ్చును.

11th_Economics_Telugu_Medium_Chapter-10.indd 212 06-02-2023 15:58:56

3. **నీటి పారుదల సౌకర్యాలు :** కావలసినంత వర్షపాతము లేనందువలన రైతులను నీటి పారుదల సౌకర్యములను ఉపయోగించి బహుళ పంటలను పైరు చేయు పద్ధతులను అవలంభింప చేయవలయును. ఎక్కువగా పైరు సాగుబడి పద్ధతులు అవలంభించుట వలన శ్రామికులకు అధిక డిమాండు ఏర్పడును.

4. **గ్రామీణ పారిశ్రామికరణ :** గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పించడానికి క్రొత్త పరిశ్రమలు స్థాపించవలయును. ఇందువలన క్రొత్త రంగాలలో ఉద్యోగవకాశాలలోను మరియు గ్రామీణ ప్రజల వైఖరిలోను మార్పులు జరుగును. ఇందు కోసం ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొనవలయును. ప్రైవేటు రంగానికి ఇటువంటి బాధ్యతలు ఉండవు.

5. **సాంకేతిక విద్య :** పాఠశాలల యందును, కళాశాలల యందును ఉపాధి ఆధారిత విద్య ప్రవేశపెట్ట వలయును. దీని ద్వారా విద్యావంతులైన యువకులను స్వయం వృత్తులు చేసుకొనుటకు దారి చూపవలయును.

10.8 గ్రామీణ పరిశ్రమలు (Rural Industries)

గ్రామీణ ప్రాంతాలలో గ్రామీణ ప్రజలచే నడపబడు పరిశ్రమలన్నియు గ్రామీణ పరిశ్రమలగును. స్థానికంగా లభించే ముడి పదార్థాలు, శ్రమ సామర్థ్యం, చిన్న మొత్తాల మూలధనం ఆధారముగా తీసుకొని ఈ పరిశ్రమలు ఏర్పాటు చేయబడుచున్నది. గ్రామీణ పరిశ్రమలను విస్తృతంగా క్రింది విధముగా వర్గీకరించవచ్చును. అ) కుటీర పరిశ్రమలు, ఆ) గ్రామ పరిశ్రమలు, ఇ) చిన్న తరహా పరిశ్రమలు, ఈ) సూక్ష్మ పరిశ్రమలు మరియు ఉ) వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు.

కుటీర పరిశ్రమలు (Cottage Industries): కుటీర పరిశ్రమలు సాధారణంగా వ్యవసాయంతో ముడిపడి ఉంటాయి. గ్రామీణ ప్రాంతాల్లో పాక్షిక మరియు పూర్తి ఉద్యోగిత రెండూ లభిస్తుంది. ఈ రకమైన పరిశ్రమల ముఖ్య లక్షణాలు క్రింది విధంగా ఉన్నాయి.

1. చేతి పనులు చేసే వారు వారి సొంత ప్రయోజనాల కోసం వారి సొంత ఇండ్లలో కష్టపడి వస్తువులు తయారు చేయుదురు. ఏదేని ఒక నిరంతర ఉద్యోగం చేసుకొంటూ కుటీర పరిశ్రమలు చేయు వారు కూడా ఉన్నారు.
2. కుటీర పరిశ్రమలయందు శ్రామికుల ఇతరులపై ఆధారపడటం లేదా సాధారణంగా కుటుంబ సభ్యులే పరిశ్రమకు కావలసినంతగా శ్రమించుచున్నారు.
3. కుటీర పరిశ్రమకు సాంప్రదాయంగాను మరియు వంశపారంపర్య లక్షణములను కలిగియుండును.
4. విద్యుత్ ఉపయోగము లేకనే కొన్ని పరిశ్రమలు, కొద్దిపాటి విద్యుత్‌తో కొన్ని పరిశ్రమలు నడపబడుచున్నది.
5. సాధారణముగా స్థానిక మార్కెట్లయందు వస్తువులు అమ్మబడుచున్నది. ఇది ఇతర పరిశ్రమలు ఇచ్చిన ఆర్డర్లును (ఉత్తరవు) తీసుకొని కూడా పనిచేస్తుంది.

చాపలు, తాళ్ళు, బుట్టలు తయారీ పరిశ్రమలు, కుటీర పరిశ్రమలకు ఉదా॥ భారతదేశం యొక్క ప్రధాన కుటీర పరిశ్రమలు చేతి మగ్గం నేయడం, (ప్రత్తి, పట్టు, జనుపనార మొదలైనవి) కుండలు, వాషింగ్ సబ్బులు తయారీ, గవ్వలు, శంఖులతో వస్తువులు తయారీ, చేతితో కాగితం తయారీచేయు పరిశ్రమ, జంతువుల కొమ్ములతో బట్టన్లు (button) ముత్యపు చిప్పల బట్టన్లు, కత్తిపీటలు, కత్తులు, తాళం చెవులు తయారు చేసే పరిశ్రమలు అగును.

గ్రామీణ పరిశ్రమలు (Village Industries): గ్రామీణ పరిశ్రమలు ప్రకృతి సంప్రదాయమైనది. ఇది స్థానిక ముడి సరుకులపై ఆధారపడి ఉంటుంది. ఇది స్థానిక ప్రజల అవసరములను సంతృప్తి పరుచునదిగా ఉండును. గ్రామీణ పరిశ్రమలకు బెల్లం తయారు చేయుట, నాటు చక్కెర తయారు చేయుట, వెదురుతో బుట్టలు తయారు చేయుట, మట్టి కుండలు, తోలు చర్మాల శుద్ధి, చెప్పుల తయారీ పరిశ్రమలు ఉదాహరణలగును. ఇది ఇంచుమించు కుటీర పరిశ్రమలకు సమానంగా ఉంటుంది.

చిన్నతరహా పరిశ్రమలు (Small Scale Industries (SSIs): చిన్నతరహా పరిశ్రమలు పట్టణ సమీప ప్రాంతాలలో అమరి ఉన్నవి. ఇవి స్థానిక మరియు

11th_Economics_Telugu_Medium_Chapter-10.indd 213 06-02-2023 15:58:56

విదేశ మార్కెట్లుకు వస్తువులు ఉత్పత్తి చేయుచున్నది. క్రీడా వస్తువులు, సబ్బులు, విద్యుత్ ఫంకాలు తయారు చేయుట, చెప్పులు కుట్టు యంత్రములు మరియు చేనేత ఉత్పత్తులు మొదలగునవి చిన్న తరహా పరిశ్రమలకు ఉదాహరణలగును.

SSI లను సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా (సంస్థలు) ఎంటర్‌ప్రైజస్ (MSME) అని కూడా పిలుస్తారు. సూక్ష్మ, చిన్న మరియు మీడియం సంస్థల అభివృద్ధి చట్టం 2006 ప్రకారం నిర్వచించి వర్గీకరించబడినది. ఈ చట్టం ప్రకారం ఉత్పత్తి పరిశ్రమలు పెట్టుబడులు ఆధారంగాను, సేవల సంబంధించిన పరిశ్రమలను పరికరముల మీద పెట్టుబడుల ఆధారంగా విభజింపబడెను.



వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు **(Agro-based Industries)**: ఈ పరిశ్రమలు వ్యవసాయ పరికరాలను వినియోగం ఆధారంగా ఉత్పత్తులు చేస్తాయి. వ్యవసాయ ఆధాయ పరిశ్రమలు, చిన్నస్థాయి, పెద్ద స్థాయి కుటీర పరిశ్రమల స్థాయిలో నిర్వహించబడుతుంది. ఎక్కువగా శ్రామికులు నిరంతరంగా (regular basis) పరిశ్రమలలో పనిచేయుట వలన దాని సమీపంలో గృహ స్థావరములను అభివృద్ధి చేయడానికి మొగ్గు చూపుతారు. వస్త్ర, చక్కెర, కాగితం, నూనె, టీ మరియు కాఫీ పరిశ్రమలు దీనికి ఉదాహరణలగును.

10.9 గ్రామీణ రుణాలు (అప్పులు) (Rural Indebtedness)

గ్రామీణ రుణం అనునది గ్రామ ప్రజలు నిర్ణయించిన కాల వ్యవధిలో తీసుకొన్న అప్పును తిరిగి చెల్లించలేని పరిస్థితులలో రుణభారం పెరుగుతూ పోయే స్థితిని సూచించును. మన దేశము యొక్క ఆర్థిక మౌలిక సదుపాయాలు బలహీనముగా ఉన్నందువలన నిరుపేద రైతులు, భూమిలేని ప్రజలు, వ్యవసాయ కూలీల రుణాలు అధికమగుచున్నది.



ఇటీవల కాలంలో వ్యవసాయం చేయుటకు, వ్యవసాయంలేని కాలము (Lean season) లందు కుటుంబ నిర్వహణకు పరికరాల కొనుగోలుకు, మద్యం వినియోగమునకు మరియు వైద్య వ్యయాలు వంటి కారణాలకు పరిమితి లేకుండా వ్యవసాయదారులు రుణం పొందుతున్నారు. ఆదాయం తక్కువగా ఉన్నందువలన వారు పొందు రుణాల అసలు, వడ్డీలు తిరిగి చెల్లించలేని పరిస్థితిలో రుణగ్రహీతలుగా ఉన్నారు.

భారతదేశమున 2015 వ సంవత్సరం సాంఘీక, ఆర్థిక మరియు జాతుల వారీ లెక్కల ప్రకారం 73% శాతము ప్రజలు గ్రామీణ ప్రాంతములో నివసించుచున్నారు. దానిలో 18.5% శాతము షెడ్యూల్ కులాలు (SCHEDULED CASTE) 11% శాతము షెడ్యూల్ తెగలు (SCHEDULE TRIBE) లకు చెందిన వారగుదురు.

జాతీయ నమూనా సేర్వే సంస్థ (National Sample Survey Organisation (NSSO, 2002-03)) గణాంక నివేదిక ప్రకారం 30% శాతము మాత్రమే పేద ప్రజలు ప్రభుత్వ బ్యాంకులందు రుణాలు పొందుచున్నారు. అఖిల భారత రుణం మరియు

11th_Economics_Telugu_Medium_Chapter-10.indd 214 06-02-2023 15:58:57

పెట్టుబడి సర్వే (AIDIS) 2002 ప్రకారం 1991 వ సంవత్సరంలో 66.3% శాతం సంస్థాగత రుణాలు 2002 సంవత్సరం నాటికి 57.1% శాతమునకు తగ్గినది. ఇది అవధికాళిక అప్పు పెరుగుదలను సూచించును (RBI, 2006)

10.9.1 గ్రామీణ ప్రజల రుణ లక్షణాలు (Features of Rural Indebtedness)

మన దేశంలో గ్రామీణ కుటుంబాలు నాలిగింట మూడు భాగాలు ఋణాలలో మునిగి ఉన్నారు. ఈ రుణం మొత్తం చిన్న రైతుల విషయంలో భారీగా ఉంటుంది. సాగుచేయని వారి కంటే సాగుబడిదారులు అధికంగా రుణపడియున్నారు. తీసుకొన్న చాలా రుణాలు స్వల్పకాలికమైనవి మరియు ఉద్వాదకత లేని స్వభావం కలది. అధిక వడ్డీలకు రుణాలు తీసుకొన్న వారి శాతమే ఎక్కువగా ఉన్నది. అత్యధిక గ్రామస్థులు ప్రైవేటు సంస్థలకు ముఖ్యంగా రుణదాతలకు రుణపడియున్నారు.

10.9.2 గ్రామీణ ప్రజలు రుణపడి ఉండుటకు కారణములు (Causes for Rural Indebtedness)

గ్రామీణ రుణాలకు గల కారణములు క్రింద ఇవ్వబడి ఉన్నది:

1. **రైతుల పేదరికం (Poverty of Farmers):** పేదరికంలో వినియోగం కోసం, సాగుకోసం మరియు కుటుంబ వేడుకల కోసం రైతులు అప్పులు చేయుటకు అవకాశం కల్పిస్తుంది. కాబట్టి పేద పరిస్థితి రుణాలు దాని అధిక వడ్డీ రేట్లు కలిగి ఉన్న రైతులు రుణదాతల చేతిలో కీలుబొమ్మలుగా ఉన్నారు.
2. **ఋతుపవనాల వైఫల్యం (Failure of Monsoon):** ఋతుపవనాల వైఫల్యం రైతుకు ఒక శాపం. తరచుగా ప్రకృతి వైపరీత్యానికి గురైన రైతులు బాధపడుతున్నారు. అయితే తీసుకొన్న రుణం తిరిగి చెల్లించడానికి దారిలేక బాధపడుతున్నారు. ఎప్పుడు మంచి కాలం వస్తుంది. ఎప్పుడు సాగుబడులు బాగా వస్తుంది. ఎప్పుడు రుణాలు చెల్లించగలం అని రైతులు నిర్ణయించలేకపోతున్నారు.
3. **వ్యాజ్యాలు (Litigation):** భూములకు సంబంధించిన వివాదాలు న్యాయస్థానంలో నిలువలో ఉన్నందువలన దాని ఖర్చులు కోసం అధిక అప్పులు చేయుచున్నారు. వారి నిరక్షరాస్యత అజ్ఞానం వలన వ్యాజ్యం ప్రక్రియలు పొడిగించుట వలన వారి పొదుపులు మరియు వనరులు నాశనమగుచున్నది.
4. **రుణదాతల అధిక వడ్డీరేటు (Money Lenders and High Rate of Interest):** స్థానిక రుణదాతలు ఇచ్చే రుణాలకు అధిక వడ్డీ రేటు వసూలు చేయుట మరియు అసలు, వడ్డీలు అధికమగుట వలన (compounding of interest) రైతులు శాశ్వత రుణగ్రస్థలవుతున్నారు.

10.9.3 గ్రామీణ రుణాల పరిష్కార చర్యలు (Measures to Remove Rural Indebtedness)

గ్రామీణ రుణాన్ని తగ్గించడానికి అనేక పరిష్కార చర్యలు ప్రవేశపెట్టబడింది. ఇందులో రుణదాతల నియంత్రణ ఉంటుంది. గ్రామీణ బ్యాంకుల అభివృద్ధి, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు (RRBs) మైక్రోఫైనాన్స్ – జీవితభీమా, స్వయం సహాయక సంఘాలు (SHGs) ఏర్పాటు, ప్రాథమిక సహకార బ్యాంకులు మరియు భూమి అభివృద్ధి బ్యాంకులు పంట రుణ పథకాలు, మైక్రో యూనిట్ల అభివృద్ధి ఫైనాన్స్ ఏజెన్సీ (MUDRA) బ్యాంకు, అనుబంధ వృత్తులను ప్రోత్సహించడం. వ్యవసాయంలేని కాలంలో ఉపాధి అవకాశాలు, నైపుణ్యం, అభివృద్ధి కార్యక్రమాలు మొదలైనవి ఉంటుంది. అయితే పేద ప్రజల స్వయం సహాయ సంఘాల వడ్డీ రేటు ధనవంతులకు లభించే వడ్డీరేట్ల కంటే అధికముగా ఉన్నది. ఉదాహరణకు కారులోను వడ్డీ రేటు కంటే ఎడ్యుకేషన్‌లోను వడ్డీ రేటు ఎక్కువగా ఉన్నది.

11th_Economics_Telugu_Medium_Chapter-10.indd 215 06-02-2023 15:58:57

ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు *(Regional Rural Banks (RRBs))*

భారత ప్రభుత్వం 1975 వ సంవత్సరం గ్రామీణ బ్యాంకులను ఆచరణలోకి తీసుకువచ్చాయి. భారత ప్రభుత్వం గ్రామీణ బ్యాంకుల ఉద్యోగస్తుల ద్వారా ఏర్పరచబడ్డ బృందం సిఫారసు ప్రకారం ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు అభివృద్ధి చేసే దృష్టితో చిన్న మరియు ఉపాంత రైతులకు వ్యవసాయ కూలీలకు, హస్తకళా నిపుణులకు, చిన్న సంస్థలకు రుణాలివ్వబడినవి. గ్రామీణ ఆర్థిక అభివృద్ధి సాధించుటకు ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు సిఫార్సు చేయబడినది. కేంద్ర, రాష్ట్ర మరియు వాణిజ్య బ్యాంకుల ఉమ్మడి ప్రయత్నం ద్వారా ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు ఏర్పడినది. ప్రస్తుతం భారతదేశంలో 64 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు ఉన్నాయి. ప్రస్తుతం RRB లు బడుగు, బలహీన వర్గాల వారికి మాత్రమే రుణాలు పరిమితం చేయబడినది. వడ్డీ రేట్లు సహకార సంఘాల వడ్డీ రేట్లకు సమానంగా ఉంటుంది.

మైక్రో ఫైనాన్స్ *(Micro Finance)*

మైక్రో ఫైనాన్స్ అనుదానిని మైక్రోక్రెడిట్ అని కూడా అంటారు. ఈ మైక్రో ఆర్థిక సేవా సంస్థలు రుణాలు, పొదుపులు, వ్యవస్థాపకుల జీవిత బీమా వసతులు, సాంప్రదాయ మూలధన వనరులు లేని చిన్న కారు వ్యవస్థాపకులకు, బ్యాంకులు లేదా పెట్టుబడిదారుల వలె ఉపయోగపడుతుంది. చిన్న వృత్తులు చేయు వారికి కావలసిన నిధులను కేటాయించి వారిని వృత్తులు, వాణిజ్యములో పెట్టుబడులు చేయించుటయే దీని ముఖ్యోద్దేశమగును. ఈ నిధులు మైక్రోఫైనాన్స్ సంస్థల ద్వారా ఇవ్వబడుచున్నది. ఇందులో చిన్న, లాభ ఉద్దేశములులేని సంస్థల నుండి పెద్ద బ్యాంకులు వరకు కీలక పాత్ర వహిస్తాయి. ప్రభుత్వేత్తర సంస్థలు (NGOs) ఇలాంటి రుణాలు ఇచ్చుటకు ముందుకు వచ్చుచున్నది. భారతదేశమున ఇలాంటి మైక్రోఫైనాన్స్ విధానాలు గత రెండు దశాబ్దములుగా అభివృద్ధి చెందియున్నది. భారతదేశమున 2009 వ సంవత్సరమున 150 మైక్రోఫైనాన్స్ సంస్థలు ఉండెను. (Tripathi, 2014).

స్వయం సహాయ సంఘాలు *(Self-Help Groups (SHGs))*



స్వయం సహాయ సంఘం అనునది ఒకే విధమైన సామాజిక ఆర్థిక నేపద్యం గల 20 మంది మహిళలు (సగటు పరిమాణం 14 తో) కూడిన సంఘాన్ని స్వయం సహాయక సంఘాలు అంటారు. ఇందులోని సభ్యులు స్వయం సహాయ లేదా పరస్పర సహాయం ద్వారా సాధారణ సమస్యలు పరిష్కరించుటకు ప్రయత్నించెదరు. SHG ద్వారా సభ్యుల చిన్న పొదుపులు అధికమగును. వారు ఒక నెలలో రూ. 10 నుండి రూ. 50 వరకు చిన్న మొత్తాలను ఆదా చేసి బ్యాంకుల యందు పొదుపు చేయుదురు. ఈ విధంగా 6 నెలలు పొదుపు చేసిన చిన్న మొత్తాన్ని సంఘాలలో అవసరమున్న సభ్యులకు వడ్డీకి రుణాలుగా ఇచ్చెదరు. వారి పని తీరును అనుసరించి స్వయం సహాయక సంఘాల సభ్యులు బ్యాంక్ ప్రోగామ్‌లలో చేర్చబడుదురు. ఇది (SBLP) 1992 లో ప్రారంభమైనది. SBLP వీటి ద్వారా స్వయం ఉపాధి ఏర్పరచుటకు గ్రామీణ ప్రజలను సంఘానం చేయుటకు ప్రణాళికలు రూపొందించుటకు, మౌలిక సదుపాయాలు ఏర్పరుచుటకు, సాంకేతిక వసతులు రుణాలు మరియు మార్కెట్లు ఏర్పాటు చేయుట వంటి అన్ని అవసరములను తేల్చేందుకు ఏర్పడిన ఒక కార్యాచరణ సమూహాల ప్రణాళిక అగును.

2009 – 10 సంవత్సరం ప్రకారం 1.59 మిలియన్ కొత్త స్వయం సహాయ సంఘాలు రుణాల పొందు వసతులతో సంధానం లింక్ చేయబడింది మరియు బ్యాంకుల ద్వారా స్వయం సహాయ సంఘాలకు రూ. 14.453 కోట్ల రుణాలు కేటాయించబడినది. 2010 మార్చి నాటికి 6.95 మిలియన్ స్వయం సహాయ సంఘాలు బ్యాంకుల యందు పొదుపు ఖాతాను (SB) కలిగియున్నారు.

11th_Economics_Telugu_Medium_Chapter-10.indd 216 06-02-2023 15:58:57

ఈ ప్రోగామ్ యొక్క ముఖ్యోద్దేశము ఏమనగా బ్యాంకు రుణాలు కల్పించి, ప్రభుత్వ మాన్యాలు కల్పించి ఆదాయ ఆధారాలను వృద్ధి చేసి పేద ప్రజలను దారిద్రయ రేఖపైన ఉన్న వారిగా అభివృద్ధి చేయుటయే అగును. NABARD బ్యాంకు లెక్కల ప్రకారం 2.2 మిలియన్ స్వయం సహాయ సంఘాలు భారతదేశమున కలవు. వీటిలో 33 మిలియన్ సభ్యులు బ్యాంక్ లింక్డ్ పథకము ద్వారా బ్యాంకు రుణాలు పొందియున్నారు. SHGs బ్యాంక్ లింక్డ్ పథకము ప్రారంభ కాలము నందే కొన్ని రాష్ట్రాల్లో ఆచరణలో ఉన్నది. దక్షణ రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ మరియు కర్ణాటక రాష్ట్రాలకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించి యున్నారు. ఈ స్వయం సహాయ సంఘానికి బ్యాంకులు నిధులు కూడబెట్టడానికి సహాయం చేస్తాయి. వాస్తవంగా చెప్పాలంటే కారు వడ్డీరేటు కంటే SHG బ్యాంకు వడ్డీ రేటు ఎక్కువగా ఉంటుంది.

స్వయం సహాయ సంఘాల ప్రధాన లక్షణాలు

1. స్వయం సహాయ సంఘాల సభ్యులు సాధారణంగా ఒకే విధమైన ఆర్థిక స్థితిలో ఉందురు. స్వయం ఎంపిక ప్రక్రియ ఆధారంగా సభ్యులను స్వయంగా ఎన్నుకొందురు.
2. అనేక SHG నందు 10 నుండి 20 మంది మహిళా సభ్యులుందురు.
3. SHG నిర్వచించిన నియమాలను కలిగి ఉన్నాయి. చట్టాలు, విధులు కలిగియున్నాయి. క్రమంగా సమావేశాలు నిర్వహించడం, రికార్డులు, పొదుపులు, క్రెడిట్లను నిర్వహించబడుతాయి.
4. SHGలు స్వయం నిర్వహణ సంస్థలో పాల్గొని సామాజిక నిర్ణయాలు తీసుకొని స్వయంగా నిర్వహించబడతాయి.

NABARD SHG లింకేజ్ ప్రోగామ్ క్రింద స్వయం సహాయ సంఘాల రుణాన్ని పొందవచ్చును. రుణగ్రస్థులు వారి క్రమంగా చెల్లించిన చెల్లింపులకు రికార్డు చేసుకొనవలయును. 2005 – 06 నందు తమిళనాడు, ఆంధ్ర, కేరళ మరియు కర్ణాటక వంటి రాష్ట్రాలలో విజయవంతమైనది. ఈ రాష్ట్రాలు దాదాపు 60% శాతం SHG లింకేజ్ రుణాలు సాధించినది (Taruna and Yadav, 2016).

మైక్రో యూనిట్ల అభివృద్ధి మరియు రీఫైనాన్స్ ఏజెన్సీ బ్యాంకు (ముద్ర బ్యాంకు)

ఇది ప్రభుత్వ రంగ ఆర్థిక సంస్థ. ఇది మైక్రో ఫైనాన్స్ తక్కువ వడ్డీ రేటుకు రుణాలను అందిస్తుంది. ఇది మైక్రో, చిన్న సంస్థలకు, నాన్ బ్యాంకింగ్ సంస్థలకు మధ్యస్థ సంస్థలకు (MSMEs) రుణాలు అందించుచున్నది. ఇది 2015 వ సంవత్సరం ఏప్రిల్ 8 వ తేది స్థాపించబడినది.



* సూక్ష్మ సంస్థల అభివృద్ధి మరియు పునఃఆర్థిక సంస్థ
* క్రమబద్ధీకరణ పునఃఆధిక సంస్థ మరియు సూక్ష్మ ఆర్థిక సంస్థలు

ముద్ర బ్యాంకు ప్రధాన లక్ష్యాలు: ముద్ర బ్యాంకు క్రింది వాటిని అనుసరిస్తుంది

1. మైక్రో ఫైనాన్స్ రుణదాతలను, రుణగ్రహీతలను నియంత్రించును మరియు ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వాన్ని ఏర్పరస్తుంది.
2. చిన్న వ్యాపారస్థులకు, చిల్లర వ్యాపారస్థులకు, స్వయం సహాయ సంఘాలకు మరియు చిన్న ఆర్థిక సంస్థలకు నిధులు మరియు రుణాలను కల్పించును.
3. అన్ని MFI లను నమోదు చేయుట వాటి పనిలేదు స్థాయిని నిర్ణయించుట మరియు క్రమమైన అంగీకారం ఏర్పరచుట.
4. చిన్న వ్యాపారాలు నిర్వహించుటకు ఇవ్వబడిన రుణాలకు గ్యారెంటీలు పొందుట కోసం క్రెడిట్ గ్యారెంటీ స్కీములు (Credit Guarantee scheme) ప్రారంభించుట.

11th_Economics_Telugu_Medium_Chapter-10.indd 217 06-02-2023 15:58:57

5. రుణాలిచ్చుట రుణాలు తిరిగి పొందుట మరియు పంపిణీ చేయబడ్డ మూలధనమును నిర్వహించుటకు తగిన సాంకేతికమును పరిచయం చేయుట వంటివి MUDRA బ్యాంకు ప్రధాన లక్ష్యాలు.

10.10 గ్రామీణ ఆరోగ్యం, పోషణ, పారిశుధ్యం (Rural Health, Nutrition and Sanitation)

మంచి జీవిత నాణ్యతలను నిర్ధారించడానికి ఆరోగ్యం ముఖ్యమైనది. భారతదేశంలో గల అధిక సంఖ్యాకుల పేదవారు జీవనాధారం కోసం, శారీరక ఆరోగ్యం కొరకు నమ్మకంతో పోరాడి ఓడిపోవుచున్నారు. భారతదేశ గ్రామ ప్రజలు హానికర అంటు వ్యాధులైన మశూచి, కలరా, మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, చికెన్ గునియా మొదలైన వ్యాధులచే భాదించబడుచున్నారు. వైద్య సౌకర్యాల కొరత, అజ్ఞానం మరియు పేదరికం దీనికి కారణమగును. ప్రజలకు కావలసిన పోషణ కల్పించుట, జీవన ప్రమాణాన్ని పెంపొందించుటకు మరియు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుటయే ప్రభుత్వం యొక్క కర్తవ్యమని భారత రాజ్యాంగం స్పష్టపరచుచున్నది. ఈ రాజ్యాంగ ఆదేశాలను నెరవేర్చడానికి పోషణ కోసం అనేక కార్యక్రమాలు అమలు చేయబడింది. అనుబంధ దాణా కార్యక్రమాలు, మధ్యాహ్న ఆహార ఫథకం, పత్రికలు మరియు TVల ద్వారా పోషణ విద్య, ఆహారంలో అయోడిన్ ఉప్పును చేర్చుట అనునది ముఖ్యమైన కార్యక్రమములగును. భారతదేశం కంటే ఆరోగ్యము నందు శ్రీలంక ముందంజలో ఉన్నది. భారతదేశంలో తమిళనాడు కంటే కేరళ ముందంజలో ఉన్నది.

జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ *(National Rural Health Mission)*

జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ (NRHM) 2005 ఏప్రిల్ 12 న ప్రారంభించబడింది. బడుగు, బలహీన వర్గాలకు తక్కువ ధరలో, సులభంగా, నాణ్యమైన, ఆరోగ్య వసతులు ఏర్పరచుటయే దీని ఉద్దేశమగును. ఆరోగ్యమును తీర్మానించు కారకములైన త్రాగునీరు, పారిశుభ్రత, విద్య, పోషణ మరియు లింగ సమానత్వం మొదలగునవి గ్రామీణ ప్రజలకు అందించుటయే దీని ముఖ్యోద్దేశము.

NRHM ప్రత్యుత్పత్తి (Reproductive) విధానాలపై దృష్టి పెడుతుంది. గర్భిణీ స్త్రీలు, నవజాత శిశువులు ఆరోగ్యం మరియు కౌమార (RMNCH+A) దశ సంక్షేమం కోసం ఇక్కడ నొక్కి చెప్పబడింది. తల్లి మరియు పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. దీని ద్వారా సంరక్షణ నిరంతర జీవిత చక్ర విధానం కొనసాగిస్తూ ఉంటుంది.



11th_Economics_Telugu_Medium_Chapter-10.indd 218 06-02-2023 15:58:57

10.11

గ్రామీణ మౌలిక సదుపాయాలు (Rural Infrastructure)

గ్రామీణ హౌసింగ్ (Rural Housing)

ఒక్కొక్క కుటుంబమునకు ఇల్లు (గృహం) అనునది ప్రాథమిక అవసరాలలో ముఖ్యమైనది. మెరుగైన గృహ సదుపాయాలు కల్పించడం శ్రమ ఉత్పాదకతను పెంచుతుంది. ప్రస్తుతం అందరూ ప్రత్యేక చిన్న కుటుంబంలో నివసించుటకు ఇష్టపడుట వలన గృహ సమస్యలు అధికమగుచున్నది. గృహములను ఏర్పరచుటయే గాక త్రాగు నీటి సరఫరా, మంచి పారిశుధ్యం, మురికి కాలువల సౌకర్యాలు మొదలగునవి ఏర్పరచవలసియున్నది. తక్కువ ఖర్చు సాంకేతికముతో ఇండ్లు నిర్మించుట వాటికి రుణాలు ఏర్పరచుట మరియు గ్రామీణ ప్రాంతాలలో భూమిలేని శ్రామికులకు (కూలీలు) ఇండ్ల స్థలాలు ఏర్పాటు చేయుట ద్వారా గృహ సమస్యలను తొలగించవచ్చును.

NSSO సర్వే డేటాల ప్రకారం 38% కుటుంబాలు ఒకే గది కలిగిన ఇండ్లలో 36% కుటుంబాలు రెండు గదులు కలిగిన ఇండ్లలో నివసిస్తున్నారని తెలిపింది.

భారతదేశమున గ్రామీణ రహదారులు 26.50 లక్షల కి.మీ అందులో 13.5% శాతం మాత్రమే గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు నిర్మించియున్నారు.

ప్రపంచంలో అతి పెద్ద రోడ్ నెట్ వర్క్‌లో భారతదేశం ఒకటి. 1950 – 51 లో సుమారు 4 లక్షల కి.మీ పొడవు రహదారులు ప్రస్తుతం 34 లక్షల కి.మీ పెరిగింది.

గ్రామీణ మార్కెట్ (Rural Market)

గ్రామీణ ప్రాంతాలలో ఉత్పత్తి చేయబడ్డ వస్తువులను కొనుగోలు చేయుటకో లేదా అమ్ముటకో మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయబడ్డ ప్రాంతమును గ్రామీణ మార్కెట్ అందురు. నగర మరియు ఇతర ప్రాంతాలలో తయారగు ఉత్పత్తులకు కావలసిన వస్తువులు కొనుగోలు చేయుటకు గ్రామీణ (సంతలు) మార్కెట్లు ఉపయోగపడుచున్నది. రైతులు వద్ద బేరమాడే శక్తి తక్కువగా ఉండును. మధ్యవర్తులు, మార్కెట్ అమరికలో గల లోపాలు, వస్తువుల నిల్వల గిడ్డంగుల కొరత, రవాణా సౌకర్యాల కొరత, వస్తువుల గ్రేడీకరణ లేకపోవుట, వ్యవసాయ సంబంధిత విషయాల యందు అవగాహన లేకపోవడం పేలవమైన మార్కెట్టు అమరిక పద్ధతులు మొదలగునవి గ్రామీణ మార్కెట్టు నందు గల కనబడు లోపాలగును.

గ్రామీణ రోడ్లు (రహదారులు) (Rural Roads)

రవాణా వ్యవస్థ నందు రహదారి రవాణా ఒక ముఖ్యమైన పాత్రవహించుచున్నది. గ్రామీణ ఆర్థికమునకు గ్రామీణ రహదారులు చాలా ప్రాముఖ్యత వహించుచున్నది. గ్రామీణ ప్రాంతాలలో నిర్మించిన రోడ్ నెట్‌వర్క్, మారు మూల గ్రామాల రహదారులను పట్టణాల రహదారులతో అనుసంధానించడం, వ్యవసాయ కారకాలు (Inputs) రవాణా ఖర్చు తగ్గింపు గ్రామీణ ఉత్పత్తి వస్తువులను మార్కెటింగ్ చేయుటకు ఇది సహాయపడుతుంది. గ్రామీణ రైతుల ఉత్పత్తులు నగర ప్రాంతాలలో మార్కెటింగ్ చేయుటకు దూర ప్రాంతాల మార్కెట్లకు పోవుటకు పలురకములైన సేవలు అందించుటకు ఈ రహదారులు ఉపయోగపడుచున్నది.

గ్రామీణ విద్యుత్తీకరణ (Rural Electrification)

గ్రామీణ విద్యుత్తీకరణ అనునది గ్రామీణ ప్రాంతాలలో విద్యుత్ సౌకర్యాలు కల్పించుట అగును. గ్రామీణ విద్యుత్తీకరణకు ముఖ్యమైన ఉద్దేశము ఏమనగా వ్యవసాయ కార్యకలాపాలకు విద్యుత్ వసతులు కల్పించుట ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల సామర్థ్యము పెంచవచ్చును. గ్రామీణ పరిశ్రమలు అభివృద్ధి యగును మరియు గ్రామీణ ప్రాంతములకు విద్యుత్ సౌకర్యము లభించును. వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుదల కొరకు పలు

11th_Economics_Telugu_Medium_Chapter-10.indd 219 06-02-2023 15:58:57

రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ సౌకర్యములు ఉచితంగా కల్పిస్తున్నారు మరియు గ్రామీణ ప్రాంతాలలో విద్యుత్ చార్జీలు చాలా తక్కువగా ఉన్నది. భారతదేశమున 99.25% గ్రామాల్లో విద్యుత్తీకరణ చేసినప్పటికి 31.03.2017 నాటికి 20 రాష్ట్రాలలో కేంద్ర పాలిత ప్రాంతాల్లో 100% విద్యుత్తీకరణ సాధించబడినది. అవి చండీఘర్, డిల్లీ, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, పంజాబు, రాజస్థాన్, డయ్యూడామన్, దాద్రా మరియు నాగర్ హవేలి, గోవా, గుజరాత్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, కేరళ, లక్షదీవులు, పాండిచ్చేరి, తమిళనాడు, తెలంగాణ, అండమాన్ నికోబార్ దీవులు, సిక్కిం మరియు త్రిపుర మొదలగునవి.

భారతదేశమున గ్రామీణ ప్రాంతాలలో విద్యుత్తీకరణను బాధించు కారకము:

1. **నిధుల కొరత (Lack of Funds):** విద్యుత్ ఉత్పత్తులకు దానిని వినియోగించుటకు అధిక వ్యయాలు అగుచున్నది. కాని దాని కొరకు కేటాయించు నిధులు చాలా తక్కువగా ఉన్నది.
2. **ఇంటర్ స్టేట్ (అంతరాష్ట్ర) వివాదాలు (Inter-state Disputes):** విద్యుత్ పథకములను నిర్వహించుటలో రాష్ట్రాల మధ్య సమస్యలు ఏర్పడుచున్నది. విద్యుత్ పథక ప్రాజెక్టులు, విద్యుత్ పంపిణీల యందు సమస్యలుగా ఉన్నది.
3. **అసమాన భూస్థలాకృతులు (Uneven Terrain):** గ్రామీణ ప్రాంతాల స్థలాకృతులు (కొండలు, గుట్టలు) సమతలముగా లేనందు వలన విద్యుత్ అనుసంధానము చేయుటకు కష్టతరముగాను, అధిక వ్యయముతో కూడినదిగాను ఉన్నది.
4. **అధిక ప్రసార నష్టం (High Transmission Loss):** గ్రామీణ ప్రాంతములందు విద్యుత్ ప్రసార సరఫరా వలన 25% శాతము నష్టము కలుగుచున్నది.
5. **విద్యుత్ దొంగతనం (Power Theft):** సంపన్న ప్రజలు చెడు పద్ధతుల ద్వారా విద్యుత్‌ను ఉపయోగించుట మరియు ఇతర ఉపయోగములకు అనధికార చర్యల వలన గ్రామీణ ప్రాంతమున విద్యుత్తీకరణకు ఆటంకముగా నున్నది.

10.12 గ్రామీణ అభివృద్ధికి కావలసిన అవసరాలు (Requirements for Rural Development)

గిల్బర్ట్ నెట్లర్ అనునతడు మద్రాసు విశ్వవిద్యాలయమున మొదటి అర్థశాస్త్ర ప్రొఫెసర్. ఈయన తన విద్యార్థులతో కలసి వడైమలైపురం (రామనాధపురం) గంగై కొండాన్ (తిరునల్వేలి) పాలకురిచ్చి (తంజావూరు) మరియు దుసి (ఉత్తర ఆర్కాడు) మొదలగు గ్రామీణ ప్రాంతాలను సర్వే చేసిన తరువాత 1918 వ సంవత్సరం కొన్ని దక్షిణ భారత గ్రామాలు అనే పుస్తకాన్ని ప్రచురించారు. దీని తర్వాత ఇతర పరిశోధనా బృందాలు 1930, 1950 మరియు 1960 సంవత్సరము నందు పరిశోధనలు చేసిరి. దీనిలో రెండు గ్రామాలు మాత్రం 21 వ శతాబ్దమునకు సమీప కాలమున పరిశోధింపబడెను. ఈ మరు పరిశోధనలో ముఖ్యమైన చారిత్రిక నమూనాలు కనబడుచున్నది. ఈ పరిశోధనలు ఇతర పరిశోధకులకు మార్గదర్శిమయ్యెను మరియు రాబోవు పరిశోధకులకును మార్గదర్శకముగా ఉండును. దీని ద్వారా గ్రామీణ ప్రాంతమున ఏర్పడు మార్పులు గూర్చి మనము తెలుసుకోవచ్చును.

1. గ్రామీణ వాస్తవిక ఆదాయాలు పెంచడానికి వ్యవసాయ మరియు వ్యవసాయేతర ప్రయత్నాలు చేయవలసిన అవసరం ఉంది.
2. మౌలిక సదుపాయాలకు మరియు సామాజిక సేవలు అవసరాలకు పెట్టుబడులు పెంచాలి.
3. ప్రస్తుత సమస్యలు తీర్చుటకు సమన్వయ మరియు ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్స్‌ను రూపొందించి దాని ద్వారా స్థిరమైన అభివృద్ధిని సాధించవచ్చును.

11th_Economics_Telugu_Medium_Chapter-10.indd 220 06-02-2023 15:58:57

4. అభివృద్ధి ప్రోగ్రామ్స్ రూపొందించునపుడు గ్రామీణ ప్రాంతంలో సమస్యలు తెలిసియున్న వ్యక్తులను, లేదా నాయకులను మరియు దూరదృష్టి గల వారిని సంప్రదించవలయును.

10.13 ముగింపు (Conclusion)

గ్రామీణ ప్రాంతాలను బలోపేతం చేయడానికి ఆర్థిక వ్యవస్థలో కీలకమైన చర్యలు తీసుకోబడింది. ఈ దశలో వివిధ విధానాలు ఉన్నాయి. ఆరోగ్యం, సమాచార, సాంకేతిక విద్య, మౌలిక సదుపాయాలు మరియు చిన్న వ్యాపారులు మొదలగు వాటిలో పెట్టుబడులు చేయుటకు చర్యలు తీసుకొనబడుచున్నది. భవిష్యత్ కాలంలో ముందెన్నడూలేని విధంగా చర్యలును సమర్థవంతంగా నిర్వహించబడుచున్నది. గ్రామీణ ప్రాంతాలలో నగర వసతులు ఏర్పాటు చేయుటకు PURA (Provision of Urban facilities for Rural Areas) ప్రాముఖ్యత వహించుచున్నది. దీని ద్వారా భారతదేశంలోని గ్రామీణ ప్రాంతములను ప్రకాశింప చేయుటకు వీలగును.

పదకోశం (Glossary)

- **గ్రామీణ అర్థశాస్త్రం** : ఆర్థిక సూత్రాలను గ్రామీణ ప్రాంతమున అనుసరింపచేయుట
- **జన సాంద్రత** : 1 చ.కిమీ లేదా మైలు భూవైశాల్యంలో నివసించు ప్రజల సంఖ్య
- **నిరుద్యోగిత** : పని చేయుటకు సముఖత మరియు సామర్థ్యం ఉన్నప్పటికి ఉద్యోగం పొందలేని పరిస్థితి
- **బహిరంగ నిరుద్యోగిత** : బహిరంగ నిరుద్యోగం అనగా పనులే లేకుండా ఉండే వారిని గుర్తించడం
- **ఋతు సంబంధ నిరుద్యోగిత** : ఒక సంవత్సర కాలంలో ప్రత్యేకించిన కాలంలో మాత్రమే ఉద్యోగిత లభించడం. మినహాయించిన కాలంలో ఉద్యోగిత పొందలేని పరిస్థితి.
- **దాచిన నిరుద్యోగం** : అర్హత కలిగి ఉద్యోగం దొరకని పరిస్థితి.
- **పేదరికం** : ప్రాథమిక అవసరాలైన ఆహారం, దుస్తులు మరియు ఆశ్రయం లేని పేదరిక పరిస్థితి.
- **ద్వంద వాదం** : రెండు విభిన్న లక్షణాల సహ ఉనికి గలది.
- **గ్రామీణ అభివృద్ధి** : గ్రామీణ ప్రాంతం, గ్రామీణ ప్రజలు మరియు గ్రామీణ జీవనమును అభివృద్ధి చేసే ప్రక్రియ.
- **గ్రామీణ విద్యుత్తీకరణ** : విద్యుత్ సరఫరాను గ్రామీణ ప్రాంతాలకు విస్తరింపజేయుట.

11th_Economics_Telugu_Medium_Chapter-10.indd 221 06-02-2023 15:58:57

నమూనా ప్రశ్నలు

భాగం - అ సరైన సమాధానమును ఎన్నుకొనుము.

1. గ్రామీణ ప్రాంతాలో ఏది ప్రాథమిక యూనిట్‌గా పరిగణింపబడుతుంది
   అ. పంచాయతీ
   ఆ. గ్రామం
   ఇ. పట్టణం
   ఈ. మున్సిపాలిటి

2. ఈ క్రింది వానిలో గ్రామీణ లక్షణం కలిగినది ఏది?
   అ. తక్కువ జనసాంద్రత
   ఆ. అధిక జనసాంద్రత
   ఇ. తక్కువ సహజ వనరులు
   ఈ. తక్కువ మానవ వనరులు

3. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ లక్షణాన్ని గుర్తించండి?
   అ. వ్యవసాయం మీద ఆధారపడటం
   ఆ. అధిక సాంద్రత
   ఇ. తక్కువ జనాభ స్థాయి
   ఈ. తక్కువ అసమానతలు

4. 2011 జనాభా లెక్కల ప్రకారం గ్రామీణ ప్రాంతాలలో జీవించు ప్రజల మొత్త శాతమెంత?
   అ. 40
   ఆ. 50
   ఇ. 60
   ఈ. 70

5. అవసరాలకు మించి అదనంగా శ్రామికులు ఉద్యోగం చేసే ప్రక్రియను ఏమందురు.
   అ. నిరుద్యోగం
   ఆ. దాచిన నిరుద్యోగం (లేక) మారువేష నిరుద్యోగం
   ఇ. పూర్తి ఉపాధి
   ఈ. స్వయం ఉపాధి

6. ఆర్థిక వ్యవస్థలో రెండు విభిన్న లక్షణాల సహ ఉనికిని సూచించడానికి ఉపయోగించే పదం
   అ. సాంకేతికం
   ఆ. డిపెండెన్సీ
   ఇ. ద్వంద వాదం
   ఈ. అసమానత

7. గ్రామీణ ప్రాంతం, గ్రామీణ ప్రజలు, గ్రామీణ జీవనమును అభివృద్ధి ప్రక్రియను ఈ విధంగా నిర్వచించబడినది.
   అ. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ
   ఆ. గ్రామీణ ఆర్థిక శాస్త్రం
   ఇ. గ్రామీణ ఉపాధి
   ఈ. గ్రామీణాభివృద్ధి

8. గ్రామీణ ఆర్థికము నందు వ్యవసాయ సంబంధిత సమస్యను గుర్తించండి.
   అ. పేలవమైన సమాచారం
   ఆ. కమతాల పరిమాణం చిన్నదిగా ఉండటం
   ఇ. గ్రామీణ పేదరికం
   ఈ. పేలవమైన బ్యాంకింగ్ నెట్‌వర్క్

9. గ్రామీణ ప్రాంతాలలో ఒక మనిషి వినియోగించవలసిన కేలరీల పరిమాణం
   అ. 2100 కేలరీలు
   ఆ. 2200 కేలరీలు
   ఇ. 2300 కేలరీలు
   ఈ. 2400 కేలరీలు

10. గ్రామీణ పేదరికానికి కారణాన్ని సూచించండి.
    అ. వ్యవసాయేతర ఉపాధి లేకపోవడం
    ఆ. అధిక ఉపాధి
    ఇ. తక్కువ ద్రవ్యోల్బణ రేటు
    ఈ. అధిక పెట్టుబడి

11. దాచిన నిరుద్యోగానికి మరొక పేరు
    అ. బహిరంగ
    ఆ. మారువేష
    ఇ. సీజనల్ (కాలానుగుణ)
    ఈ. గ్రామీణ

12. ఒక నిర్ధిష్ట కాలమున మాత్రమే ఉపాధి పొందు దానిని ఏమందురు?
    అ. బహిరంగ నిరుద్యోగం
    ఆ. మారువేష నిరుద్యోగం
    ఇ. కాలానుగుణ నిరుద్యోగం (ఋతు సంబంధ నిరుద్యోగం)
    ఈ. గ్రామీణ నిరుద్యోగం

11th_Economics_Telugu_Medium_Chapter-10.indd 222 06-02-2023 15:58:57

13. గ్రామీణ పరిశ్రమకు ఒక ఉదాహరణ
అ. చక్కెర పరిశ్రమ
ఆ. చాపల తయారీ పరిశ్రమ
ఇ. సిమెంటు పరిశ్రమ
ఈ. కాగితపు పరిశ్రమ

14. భారతదేశమున గ్రామీణ కుటుంబాలు ఎంత భాగం అప్పులో ఉన్నారు.
అ. సగం
ఆ. నాలుగో వంతు
ఇ. మూడింట రెండో భాగం
ఈ. నాల్గింట మూడవ భాగం

15. భారతదేశమున గ్రామీణ రుణాలకు కారణం
అ. పేదరికం
ఆ. అధిక జనాభా
ఇ. అధిక ఉత్పాదకత
ఈ. పూర్తి ఉద్యోగిత

16. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు (RRB) అమలులోనికి వచ్చిన సంవత్సరం
అ. 1965 ఆ. 1970
ఇ. 1975 ఈ. 1980

17. MUDRA బ్యాంకు అమలులోనికి వచ్చిన సంవత్సరం
అ. 1995 ఆ. 2000
ఇ. 2010 ఈ. 2015

18. జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ ఎప్పుడు స్థాపించబడినది.
అ. 2000 ఆ. 2005
ఇ. 2010 ఈ. 2015

19. క్రింది వానిలో దేనికి గ్రామీణ రహదారులు ఉపయోగము నున్నది.
అ. గ్రామీణ మార్కెటు వసతులు
ఆ. గ్రామీణ ఉద్యోగితలు
ఇ. గ్రామీణ అభివృద్ధి
ఈ. పైన చెప్పబడిన వన్నియును

20. భారతరైతులు అప్పులో పుట్టి, అప్పులో నివసించి, అప్పులలో మరణించి, అప్పులే తన సంతతికి ఇచ్చిపోతారని చెప్పిన వారు
అ. ఆడంస్మిత్
ఆ. గాంధీ
ఇ. అమర్త్యసేన్
ఈ. సర్‌మాల్కండార్లింగ్

జవాబులు భాగం - అ

1	2	3	4	5	6	7	8	9	10
ఆ	అ	అ	ఇ	ఆ	ఇ	ఈ	ఆ	ఈ	అ
11	**12**	**13**	**14**	**15**	**16**	**17**	**18**	**19**	**20**
ఆ	ఇ	ఆ	ఈ	అ	ఇ	ఈ	ఆ	ఈ	ఈ

భాగం - ఆ క్రింది ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాలలో సమాధానములిమ్ము

21. గ్రామీణ ఆర్థికమును నిర్వచింపుము

22. గ్రామీణాభివృద్ధి అనగానేమి?

23. గ్రామీణ పేదరికం నిర్వచింపుము

24. బహిరంగ నిరుద్యోగం నిర్వచింపుము

25. మారువేష నిరుద్యోగం అనగానేమి

26. కుటీర పరిశ్రమలు నిర్వచింపుము

27. మైక్రో ఫైనాన్స్ (Micro Finance) అనగానేమి?

28. గ్రామీణ గృహ సమస్యలు ఏదేని రెండింటిని తెల్పుము.

29. గ్రామీణ విద్యుత్తీకరణ అనగానేమి?

30. భారతదేశమున విద్యుత్ సరఫరా కల్పించుటకు బాధించు రెండు కారకములు తెల్పుము.

11th_Economics_Telugu_Medium_Chapter-10.indd 223 06-02-2023 15:58:57

భాగం - ఇ క్రింది ప్రశ్నలకు ఒక పేరాలో సమాధానములిమ్ము

31. గ్రామీణ అభివృద్ధి యొక్క ప్రాముఖ్యత వ్రాయుము

32. గ్రామీణ అభివృద్ధి వెనుకబడుటకు కారణమేమి?

33. గ్రామీణ పేదరికంను నిర్మూలించుటకు పరిష్కార చర్యలేవి?

34. గ్రామీణ నిరుద్యోగ నివారణ చర్యలేవి?

35. గ్రామీణ ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు గూర్చి జ్ఞాపిక వ్రాయుము

36. SHGs యొక్క లక్షణాలు వ్రాయుము

37. MUDRA బ్యాంకు యొక్క ఉద్దేశములు వ్రాయుము

భాగం - ఈ క్రింది వాటికి ఒక పేజీలో జవాబులు వ్రాయుము

38. గ్రామీణ ఆర్థిక ప్రత్యేక లక్షణములు వివాదించుము

39. గ్రామీణ ఆర్థికము యొక్క సమస్యలు వివరించండి

40. గ్రామీణ ఋణాలకు కారణములు వివరించండి

కార్యాచరణ

1. నీవు నివసించు ప్రాంతము లేక సమీపము నందు గల గ్రామము యొక్క అమరిక, ఆ గ్రామ ఎల్లలు, జనాభా, ఇండ్ల సంఖ్య, వ్యవసాయ భూముల వైశాల్యము, ఎక్కువగా పండించు పంట రకాలు మరియు మౌలిక సదుపాయాల ప్రాథమిక విషయాలు సేకరించి, ఆ గ్రామము గురించి ఒక నివేదికను తయారు చేయుము.

సంప్రదింపు గ్రంథాలు

1. **Annual Report**, Ministry of Rural Development, GOI.
2. **Rural Economics** by Patel KV, A C Shah and LD'Mello, Himalaya Publishing House, Bombay.
3. **Rural Economics** by Grewal PS, Kalyani Publishers, New Delhi.
4. **Rural Economics** by Dhingara IC, Sultan Chand & sons, New Delhi.
5. **Agricultural Economics and Rural Development** by Tyagi BP, Jai Prakash Nath & Co., Meerut.
6. **Integrated Rural Development** by Ramasamy AS, Oxford & IBH Publishing Co Pvt Ltd, New Delhi.

11th_Economics_Telugu_Medium_Chapter-10.indd 224 06-02-2023 15:58:58

అధ్యాయము

11

తమిళనాడు ఆర్థిక వ్యవస్థ
(Tamil Nadu Economy)

"పని యొక్క స్వభావాన్ని సరిగ్గా అభినందించి, వర్తింప జేస్తే అది భౌతిక శరీరంలో ఆహారం ఉన్నట్లుగా ఉన్న అధ్యాపకులతో సమానంగా ఉంటుంది."

– జె.సి. కుమారప్ప

అభ్యసన లక్ష్యాలు (LEARNING OBJECTIVES)

1. తమిళనాడు ఆర్థిక వ్యవస్థల వనరులను అర్థం చేసుకోవడం.
2. తమిళనాడు ఆర్థిక వ్యవస్థల పనితీరును ఇతర రాష్ట్రాలతో పోల్చి విశ్లేషించడం.

Q7CH4

11.1 పరిచయం (Introduction)

భారతదేశంలోని ఆర్థిక సామాజిక అభివృద్ధి ఒకే రీతిగా లేవు. విస్తృత ప్రాంతీయ అసమానతలు ఉన్నాయి. పశ్చిమ ప్రాంతాలు మరియు దక్షిణ ప్రాంతాలు ఇతర ప్రాంతాల కంటే మెరుగైనవిగా ఉన్నాయి. భౌగోళికంగా తమిళనాడు పదకొండవ అతి పెద్ద రాష్ట్రంగాను, జనాభా ఆధారంగా మూడవ అతిపెద్ద రాష్ట్రంగాను తమిళనాడు పలు విజయాలు సాధించియున్నది. తమిళనాడు మొత్త జాతీయ ఉత్పత్తి (GDP) సహకారంలో రెండవ స్థానంలోను, తలసరి ఆదాయం, పెట్టుబడులు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (FDI) మరియు పారిశ్రామిక రంగ ఉత్పత్తులు మొదలగు వాటిలో మూడవ స్థానంలో ఉన్నది. ఇది ఆర్థిక స్వేచ్ఛ ద్వారా అత్యంత ఆర్థికంగా స్వేచ్ఛా రాష్ట్రంగా గుర్తించబడినది.

సామాజిక, ఆరోగ్య రంగంలో కూడా తమిళనాడు యొక్క పనితీరు ఇతర రాష్ట్రాల కంటే చాలా మెరుగ్గా ఉన్నది. ఆరోగ్యం, ఉన్నత విద్య, శిశు మరణాల రేటు (IMR), ప్రసూతి మరణాల రేటు (MMR) మొదలగు వాటి యందు తమిళనాడు పనితీరు జాతీయ సగటు కంటే మెరుగ్గా ఉన్నది.

11th_Economics_Telugu_Medium_Chapter-11.indd 225 17-03-2023 12:52:08



11th_Economics_Telugu_Medium_Chapter-11.indd 226 17-03-2023 12:52:09

11.2

తమిళనాడు ఆర్థిక వ్యవస్థ ముఖ్యాంశాలు (Highlights of Tamil Nadu Economy)

- 2005 వ సంవత్సరము నుండి భారతదేశ రాష్ట్రాలలో తమిళనాడు అభివృద్ధి SGDP అత్యంత వేగవంతమైనది.
- పేదరిక నిర్మూలన పనితీరు తమిళనాడు నందు ఇతర రాష్ట్రాల కంటే మెరుగ్గా ఉన్నది.
- భారతదేశ వ్యాప్తంగా ఇతర రాష్ట్రాల కంటే పేదల జనాభా తమిళనాడు నందు చాలా తక్కువ నిష్పత్తిలో ఉన్నది.
- స్థూల జాతీయ ఉత్పత్తి GDP నందు తమిళనాడు రెండవ స్థానము వహించియున్నది.
- మానవ అభివృద్ధి సూచిక HDI నందు మూడవ స్థానమునందున్నది (ఆధారం UNDP-2015)
- మూలధన పెట్టుబడుల యందు (₹ 2.92 లక్షల కోట్లు) మొత్తం పారిశ్రామిక ఉత్పత్తుల యందు (₹ 6.19 లక్షల కోట్లు) మూడవ స్థానము వహించియున్నది.
- దేశంలో తమిళనాడు కర్మాగారాల సంఖ్యాపరంగా 17% వాటా మరియు పారిశ్రామిక శ్రామికుల పరంగా 16% వాటితో తమిళనాడు మొదటి స్థానంలో ఉన్నది.
- NITI AAYOG నివేదిక ప్రకారం తమిళనాడు ఆరోగ్య సూచికలో మూడవస్థానంలో ఉన్నది.
- తమిళనాడులో ఉన్నత విద్య నమోదు నిష్పత్తి అత్యధికంగా ఉన్నది.
- తమిళనాడులో ఇంజనీరింగ్ కళాశాలలు అధిక సంఖ్యలో ఉన్నాయి.
- పునరుత్పాదక శక్తి కోసం తమిళనాడు నందు ముఖ్యమైన హబ్‌లు (HUB) అవతరించి ఉన్నాయి.
- తమిళనాడు వాణిజ్య మరియు సహకార బ్యాంకుల యందు అత్యధిక నిష్పత్తిలో క్రెడిట్ డిపాజిట్లు ఉన్నాయి.
- తమిళనాడు పెట్టుబడి, ప్రతిపాదనల యందు, మైక్రో, స్మాల్ మరియు మీడియం సంస్థలు (MSMEs) ద్వారా మొదటి స్థానమును కలిగి ఉంది.

11.3

తమిళనాడు ఆర్థిక వ్యవస్థ పనితీరు (Performance of Tamil Nadu Economy)

మహారాష్ట్ర, గుజరాత్ వంటి రాష్ట్రాలు కొన్ని ఆర్థిక సూచికల యందు మంచి ప్రదర్శన సాధించియున్నది. కేరళ అక్షరాస్యత నందు, శిశు మరణాల రేటు (IMR), ప్రసూతి మరణాల రేటు (MMR), మొదలగు వాటి యందు అగ్రస్థానము వహించియున్నది. కాని తమిళనాడు ఆరోగ్య రంగం, ఉన్నత విద్య, MSMEs అభివృద్ధి, పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన యందు మిక్కిలి ప్రఖ్యాతి గాంచి ఇతర రాష్ట్రాల కంటే మెరుగ్గా ఉన్నది.

మూడవ స్థానంలో తమిళనాడు ఆరోగ్య సూచిక (Tamil Nadu is placed third in health index)

తమిళనాడు ఆరోగ్య సూచిక కేరళ, పంజాబు రాష్ట్రాల వరుసలో మూడవ స్థానంలో ఉన్నది. తమిళనాడు నందు శిశుమరణాల రేటు 14%. ఇది ఇతర రాష్ట్రాల కంటే అతి తక్కువ. 5 సంవత్సరాలలోపు పిల్లల మరణ శాతం 2014 నందు 21 గాను, 2015 నందు 20 తక్కువగానున్నది. ఆరోగ్యమైన రాష్ట్రాల, ప్రగతిశీల భారతదేశం నివేదిక (***2018***) ***-NITI AAYOG***

తమిళనాడులో అత్యధిక జనాభా యందు సామాజిక విధానాలు విస్తరించడం సాపేక్ష విజయానికి కారణములుగా నున్నది. ఉదాహరణకు ప్రజా పంపణీ వ్యవస్థ, మధ్యాహ్న భోజనం, ప్రజారోగ్యం మరియు మౌలిక సదుపాయాలు సార్వత్రికంగా విస్తరించియున్నది.

11th_Economics_Telugu_Medium_Chapter-11.indd 227 17-03-2023 12:52:09

11.4 సహజ వనరులు (Natural Resource)

11.4.1 నీటి వనరులు (Water Resources)

ఇతర రాష్ట్రాలతో పోల్చి చూచినపుడు తమిళనాడులోని ప్రకృతి వనరులు తక్కువగా ఉన్నది. భారత జనాభా నందు 6% ఉన్నప్పటికిని, నీటి వనరులు 3% భూ వైశాల్యము నందు 4% మాత్రమే ఉన్నది.



ఈశాన్య ఋతుపవనాలు, ఆ తర్వాత నైరుతి ఋతుపవనాల వర్షపాతము దీనికి ప్రధాన వనరుగా నున్నది. తమిళనాడులో 17 నదీ పారివాహక ప్రాంతాలు ఉన్నాయి. పాలారు, చెయ్యారు, పెన్నా, కావేరి, భవాని, వైగై, సిత్తారు, తామ్రపర్ణి, వెల్లారు, సిరువాణి, నొయ్యల్, వైప్పారు, కుండారు మొదలగు ముఖ్య నదులు కలవు. తమిళనాడులో (56%) బావుల నీటి పారుదల కలిగి ఉంది. అతి పెద్ద వనరుగా ఉన్నది.

పట్టిక 11.1 నీటి వనరులు

నీటి పారుదల ఆధారం	సంఖ్య
జలాశయాలు (రిజర్వాయర్లు)	81
కాలువలు	2239
ట్యాంకులు	41262
ట్యూబ్‌వెల్స్	3,20,707
ఓపెన్ వెల్స్	14,92,359

(ఆధారం: తమిళనాడు ప్రభుత్వ ఋతుకాల పంట నివేదిక 2012-13)

11.4.2 ఖనిజ వనరులు (Mineral Resources)



టైటానియం, లిగ్నైట్, మేగ్నసైట్, గ్రాఫైట్, లైమ్‌స్టోన్, గ్రానైట్, బాక్సైట్ వంటి మైనింగ్ ప్రాజెక్టులు తమిళనాడు నందు కలవు. దీనిలో మొదటిదిగా నైవేలి లిగ్నైట్ కార్పరేషన్ (NLC) సంస్థను సూచించవచ్చును. దీని వృద్ధి వలన పరిసర ప్రాంతాలు పారిశ్రామిక సముదాయాలు (complex) అభివృద్ధి చెందెను కడలూరు జిల్లాలోని నైవేలి యందు థర్మల్ పవర్ ప్లాంటు, ఎరువులు మరియు కార్బనైజేషన్ ప్లాంటు వంటి పెద్ద పరిశ్రమలు నిర్వహించబడుచున్నది. ఇదే విధంగా సేలంలో మాంగనీసు మైనింగ్ ప్రాజెక్టు, ఏర్కాడులో బాక్సైటు మైనింగ్ ప్రాజెక్టు, కంజమలై నందు ఇనుప ధాతువు మైనింగ్ ప్రాజెక్టులు ఏర్పడియున్నది. మాలిబ్డినం అనే రసాయనిక ధాతువు భారతదేశం నందు మధురై జిల్లాలోని కరడికుట్టం అనే గ్రామంలో మాత్రమే లభ్యమగుచున్నది.

పట్టిక 11.2 ఖనిజ వనరులు

ఖనిజము	నిల్వ (టన్నులలో)	భారతదేశ నిల్వలో తమిళనాడు భాగస్వామ్యం
లిగ్నైట్	30,275,000	87%
వెర్మికులేట్	2,000,000	66%
గార్నెట్	23,000,000	42%

11th_Economics_Telugu_Medium_Chapter-11.indd 228 17-03-2023 12:52:09

ఖనిజము	నిల్వ (టన్నులలో)	భారతదేశ నిల్వలో తమిళనాడు భాగస్వామ్యం
జిర్కాన్	8,000,000	38%
గ్రాఫైట్	2,000,000	33%
లెమనైట్	98,000,000	28%
రూటైల్స్	5,000,000	27%
మోనాసైట్	2,000,000	25%
మేగ్నసైట్	73,000,000	17%

(ఆధారం: భూగర్భ మరియు మైన్స్ డిపార్టుమెంట్)

11.5 జనాభా (Population)

2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశ జనాభా 121 కోట్ల నందు 7.2 కోట్లు జనాభా తమిళనాడు నందు కలదు. ఇది దేశవ్యాప్తంగా జనాభా నందు ఆరవ స్థానమును ఆక్రమించియున్నది. అయితే ఐక్య దేశాల (UN) నివేదిక ప్రకారం తమిళనాడు జనాభా అనేక దేశాల జనాభా కంటే ఎక్కువగా ఉన్నదని తెలిపినది.

పట్టిక 11.3 జనాభా

రాష్ట్రం / దేశం	జనాభా (కోట్లలో)
తమిళనాడు	7.2
యు.కె (U.K.)	6.5
ఫ్రాన్స్	6.5
ఇటలీ	5.9
దక్షిణాఫ్రికా	5.6
స్పెయిన్	4.7
శ్రీలంక	2.1

(ఆధారం: 2017 ప్రపంచ జనాభా ప్రకారం యునైటెడ్ దేశాల అంచనా)

11.5.1 జన సాంద్రత (Density)

2001 వ సంవత్సరము జనాభా లెక్కల ప్రకారం తమిళనాడు జనసాంద్రత 1 చ.కిమీ 480 మంది గాను, 2011 వ సంవత్సరమున 555 మంది గాను దేశవ్యాప్తంగా తమిళనాడు జనసాంద్రత 12 వ స్థానమున ఉన్నది. దేశవ్యాప్త సగటు సాంద్రత 382 అగును.

11.5.2 పట్టణీకరణ (Urbanisation)

భారతదేశ వ్యాప్తంగా పట్టణీకరణ సగటు 31.5% అయితే తమిళనాడు పట్టణీకరణ 48.4% సాధించియున్నది. దేశవ్యాప్త జనాభా నందు 6% జనాభా గల తమిళనాడు పట్టణ ప్రజల జనాభా నందు 9.6% వాటా కలిగి యున్నది.

11.5.3 లింగ నిష్పత్తి (1000 మంది పురుషులకు స్త్రీల సంఖ్య) (Sex ratio (Number of females per 1000 males))

సమతుల్య లింగ నిష్పత్తి స్త్రీల జనాభా యొక్క జీవన అభివృద్ధిని సూచిస్తుంది. తమిళనాడు లింగ నిష్పత్తి 995 అగును. ఇతర రాష్ట్రాలతో పోల్చినట్లయితే ఈ నిష్పత్తి చాలా ఎక్కువగా ఉన్నది. లింగ నిష్పత్తి యందు కేరళ, పాండిచ్చేరి తర్వాత తమిళనాడు మూడవ స్థానంలో ఉన్నది.

11.4 ఆరోగ్య మరియు సమాజ సూచికలు

వ. సంఖ్య	సూచిక	తమిళనాడు	భారతదేశం
1	IMR	17	34
2	MMR	79	159
3	ఆయుర్దాయం మొత్తం పురుషులు స్త్రీలు	 70.6 68.6 72.7	 67.9 66.4 69.6

11th_Economics_Telugu_Medium_Chapter-11.indd 229 17-03-2023 12:52:10

4	అక్షరాస్యత రేటు మొత్తం పురుషులు స్త్రీలు	 80.33 % 86.81 % 73.86 %	 74.04 % 82.14 % 65.46 %
5	లింగ నిష్పత్తి	995	940

11.5.4 శిశుమరణ నిష్పత్తి (ఒక సంవత్సరం లోపు) (Infant Mortality Rate (mortality before completing 1 year))

తమిళనాడు ఇతర రాష్ట్రాల కంటే శిశు మరణ నిష్పత్తి తక్కువగా ఉన్నది. NITI AAYOG నివేదిక, 2016 ప్రకారం తమిళనాడు శిశు మరణ నిష్పత్తి 17:1000) ఇది దన్రశ వ్యాప్త సగటు నిష్పత్తి 34 నందు సగ భాగమగును.

11.5.5 ప్రసూతి మరణ రేటు (MMR) - ప్రసూతి సమయాల్లో ఒక లక్ష మందికి తల్లి మరణాల సంఖ్య) (Maternal Mortality Rate (MMR) (Mother's death at the time of delivery per 1 lakh))

తమిళనాడుకు MMR నియంత్రణలో మంచి రికార్డు ఉంది. ఈ నియంత్రణలో తమిళనాడు 79 మంది మరణాల సంఖ్యతో మూడవ స్థానమునున్నది. (కేరళ 61, మహారాష్ట్ర 67). ఇది దేశ వ్యాప్త సగటు 159 నందు తమిళనాడు సగ భాగం వహించియున్నది (NITI AAYOG).

11.5.6 ఆయుర్దాయ కాలం (Life Expectancy at birth)

ఒక వ్యక్తి జీవించడానికి ఆశించిన సగటు కాలాన్ని ఆయార్ధాయం అంటారు. అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చిన మన దేశ ఆయుర్దాయ కాలం తక్కువగా ఉన్నది. భారతదేశ ఆయుర్దాయ కాలం 67.9 సంవత్సరములు. పురుషులు 66.4 సంవత్సరములు, స్త్రీలు 69.6 సంవత్సరములు అగును. అయితే తమిళనాడు ప్రజల ఆయుర్దాయ కాలం 70.6 సంవత్సరములు. (పురుషులు 68.6 సంవత్సరములు, స్త్రీలు 72.7 సంవత్సరములుగా ఉన్నది.

11.5.7 అక్షరాస్యత (Literacy)

తమిళనాడు అక్షరాస్యత శాతం ఇతర రాష్ట్రాలతో పోల్చి చూచిన ముందంజలో ఉన్నది.

11.6 స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి (GSDP) (Gross State Domestic Product (GSDP))

స్థూల దేశీయ ఉత్పత్తి వంటిది లాగే స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి అగును. స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి అనునది ఒక సంవత్సర కాలంలో ఒక రాష్ట్రంలో ఉత్పత్తి చేయబడ్డ వస్తువులు మరియు సేవలు మొత్త విలువలను సూచిస్తుంది.

తమిళనాడు ఆర్థిక మరియు డైరక్టరేట్ ఆఫ్ ఫైనాన్స్ గణాంకాల పరిశోధన ప్రకారము మొత్త రాష్ట్ర దేశీయ ఉత్పత్తి GSDP 2016-17 వ ఆర్థిక సంవత్సరమున 207.8 మిలియన్ డాలర్లుగా నున్నది. మన రాష్ట్ర స్థూల దేశీయ ఉత్పత్తి ప్రపంచ వ్యాప్తంగా కువైట్ దేశ స్థూల దేశీయ ఉత్పత్తికి (GDP) సమముగాను, వినియోగశక్తి ఆధారంగా UAE దేశముల GDP కి సమముగానున్నది.

ఇతర రాష్ట్రాల GDP లతో పోల్చునపుడు తమిళనాడు మొత్త రాష్ట్ర దేశీయ ఉత్పత్తి (GSDP) కి అధికముగా నున్నది.

11.5 ప్రపంచ దేశాలతో తమిళనాడు (GSDP) ని పోల్చుట

రాష్ట్రము / దేశము	మొత్త జాతీయ ఉత్పత్తి
తమిళనాడు (GSDP)	$ 207.8
ఇరాక్ (GDP)	$ 171

11th_Economics_Telugu_Medium_Chapter-11.indd 230 17-03-2023 12:52:10

న్యూజిలాండు (GDP)	$ 184
శ్రీలంక (GDP)	$ 81

(ఆధారం: IMF Outlook ఏప్రిల్ 2017)

11.6.1 వృత్తుల వారి విభజన (Sectoral Contribution)



తృతీయ రంగమైన సేవారంగం తమిళనాడు GSDP లో 63.7% ప్రధాన భాగస్వామ్యం వహించి ప్రథమ స్థానంలో ఉన్నది. పారిశ్రామిక రంగం 28.5% భాగస్వామ్యంలో రెండవ స్థానంలో ఉన్నది. ఉద్యోగవకాశాల విషయంలో వ్యవసాయం ముఖ్యపాత్ర వహించినప్పటికి దాని GSDP భాగస్వామ్యం 7.76% కు తగ్గినది. సేవారంగం, పారిశ్రామిక రంగం వేగంగా అభివృద్ధి చెందినది. దేశవ్యాప్తంగా తమిళనాడులో కూడా వ్యవసాయం ద్వారా అనేక మందికి ఉపాధి, ఆహారం లభ్యమగుచున్నది. కాని దాని అభివృద్ధి నెమ్మదిగా ఉన్నది. ఈ ధోరణి వలన స్థిరమైన అభివృద్ధికి అవకాశాలు తక్కువగా నున్నది.

11.6.2 తలసరి ఆదాయం (Per capita Income)

తమిళనాడు తలసరి ఆదాయం 2200 డాలర్లుగా భారతదేశములో పలు రాష్ట్రాల కంటే అధికంగా ఉన్నది. 2018 వ సంవత్సరము గణాంకముల ప్రకారము తమిళనాడు తలసరి ఆదాయం భారతదేశపు సగటు తలసరి ఆదాయం కంటే 1.75 రెట్లు ఎక్కువ. ఇదే విధంగా పలు దేశములతో పోల్చునపుడు ఆ దేశాల GDP కంటే అధికముగా నున్నది. రూపాయి విలువ ఆధారంగా 2010 – 11 వ సంవత్సరము తమిళనాడు GDP రూ. 103600 గా నున్నది. 2017 – 18 బడ్జెట్ నివేదికల ఆధారంగా రూ. 188492 తలసరి ఆదాయం అధికమైయున్నది.

11.6 తలసరి ఆదాయం

రాష్ట్రము / దేశము	తలసరి ఆదాయం USD
తమిళనాడు	2200
ఇండియా	1670
నైజేరియా	2175
నికరోగ్వ	2151
పాకిస్థాన్	1443
బంగ్లాదేశ్	1358
జింబాబ్వే	1029
నేపాల్	729

(ఆధారం: ప్రపంచ బ్యాంకు మరియు అకౌంట్స్ డేటా మరియు OECD జాతీయ అకౌంట్స్ డేటా. -https://data.worldbank.org/indicator/NY.GDP.PCAP.CD)

తమిళనాడు తలసరి ఆదాయంతో ఇతర రాష్ట్రాల తలసరి ఆదాయం పోలిక:

పట్టిక 11.7 తలసరి ఆదాయం

రాష్ట్రం	తలసరి ఆదాయం రూ (₹)
తమిళనాడు	1,57,116
కేరళ	1,55,516
కర్ణాటక	1,46,416
తెలంగాణ	1,58,360
ఆంధ్రప్రదేశ్	1,37,000

(ఆధారం: RBI న్యూడిల్లీ February 2017)

11th_Economics_Telugu_Medium_Chapter-11.indd 231 17-03-2023 12:52:10

ఉత్పత్తి ప్రాంతాలు



11.7 వ్యవసాయం (Agriculture)

చారిత్రికంగా తమిళనాడు ఒక వ్యవసాయ రాష్ట్రం ప్రస్తుత తమిళనాడులో ఏడు వ్యవసాయ వాతావరణ మండలములు (Agro Climatic Zones) కలవు. ఇక్కడ వైవిధ్యమైన మట్టి రకాలు ఉన్నందున పండ్లు, కూరగాయలు, సుంగధ ద్రవ్యాలు, తోట పంటలు, పువ్వులు మరియు ఔషద మొక్కలు వంటివి పైరు చేయుటకు అనుకూలముగా ఉన్నది. తమిళనాడు జాతీయ పువ్వుల ఉత్పత్తి యందు మొదటి స్థానమును, పండ్లు ఉత్పత్తి యందు మూడవ స్థానమును ఆక్రమించి యున్నది. ప్రస్తుతం భారతదేశ వరి సాగుబడి యందు తమిళనాడు రెండవ పెద్ద ఉత్పత్తి దారునిగా పశ్చిమ బెంగాల్‌కు తర్వాతి స్థానమున ఉన్నది. పసుపు ఉత్పత్తి చేయు రాష్ట్రము గాను, సజ్జలు, మొక్క జొన్న, వేరు శెనగ, నూనె విత్తనములు, చెఱుకు మొదలగునవి ఉత్పత్తి చేయుటలో ప్రాధాన్యత వహించియున్నది. తోట పైర్లు అయిన అరటి, కొబ్బరి ఉత్పత్తి యందు మొదటి స్థానమును రబ్బరు ఉత్పత్తి యందు మూడవ స్థానమును చెఱుకు ఉత్పత్తి యందు నాలుగవ స్థానమున ఉన్నది.

2013-14 వ సంవత్సరమున అన్ని రకముల పైరులు ఉత్పత్తి చేయు భూ వైశాల్యము 58.97 లక్షల హెక్టర్లుగా ఉన్నది. ఆహార ధాన్యముల ఉత్పత్తుల భూ వైశాల్యము 72.9% గాను ఇతర పంటల

11th_Economics_Telugu_Medium_Chapter-11.indd 232 17-03-2023 12:52:10

భూ వైశాల్యము 27.1% గాను ఉన్నది. ఆహార పంటలలో వరి ముఖ్య పాత్ర వహించుచున్నది. ఇతర పంటలలో వేరుశెనగ, కొబ్బరి ముఖ్యపాత్ర వహించుచున్నది. నికరంగా పైరు చేయు ప్రాంతాలు క్రమంగా తగ్గుచున్నది మరియు గ్రామీణ భూములు, శ్రమ మరియు మూలధనం పట్టణ ప్రాజెక్టులకు దోహదపడుతుంది. ఫలితంగా గ్రామాలు ఖాళీ చేయబడుతున్నాయి. నగరాలు అధిక జనాభాతో అధిక రద్దీతో ప్రాదేశక అసమతుల్యతకు గురి అవుతున్నవి.

11.7.1 ఆహార ధాన్యాల ఉత్పత్తి (Foodgrain Production)



ఆహార ధాన్యాల ఉత్పత్తి యందు వరి 79.49 లక్షల టన్నుల (2014-15) ఉత్పత్తితో ప్రధమ స్థానము వహించియున్నది. 40.79 లక్షల టన్నుల చిరు ధాన్యములు ఉత్పత్తి యగుచున్నది. పప్పుల ఉత్పత్తి, 2011-12 నందు 3.59 లక్షల టన్నుల నుండి 2014-15 నందు 7.67 లక్షల టన్నులుగా అధికమై ఉన్నది. 2015-16 నందు ఋతు పవనాలు సహకరించనందున ఉత్పత్తులు కొద్దిగా తగ్గినవి.

11.7.2 ఉత్పాదకత స్థానంలో తమిళనాడు మరియు భారతదేశం (Productivity Position of Tamil Nadu and India)

తమిళనాడు ప్రభుత్వం వ్యవసాయ ఉత్పాదకతలకు మరియు ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇస్తుంది. దీని కారణంగా ఆహార ధాన్యములు మరియు చిరుధాన్యముల ఉత్పత్తి సామర్థ్యంలో తమిళనాడు మొదటి రాష్ట్రంగా ప్రఖ్యాతి చెందియున్నది.

మొక్కజొన్న, సజ్జలు, వేరుశెనగ, నూనె విత్తనాలు, ప్రత్తి మొదలగు ఉత్పత్తుల యందు మొదటి స్థానాన్ని, నెయ్యి, కొబ్బరి మొదలగువాటి యందు రెండవ స్థానాన్ని, చెఱకు, సూర్యకాంతి, మొక్కజొన్న మొదలగు వాటిలో మూడవ స్థానాన్ని ఆక్రమించి ప్రకాశించుచున్నది.

పట్టిక 11.8 భారతదేశ వ్యాప్తంగా తమిళనాడు ఉత్పత్తుల సామర్థ్య స్థితి

ధాన్యాలు రకాలు	దేశవ్యాప్తంగా తమిళనాడు సామర్థ్యస్థితి
మొక్కజొన్న	1
సజ్జలు	1
వేరుశెనగ	1
నూనె విత్తనాలు	1
ప్రత్తి	1
కొబ్బరి	2
వరి	2
చెఱకు	3
సూర్యకాంతి	3
జొన్నలు	3
గట్టి ధాన్యాలు	4
ధాన్యాల మొత్తం	8

(ఆధారం: 2017-18 తమిళనాడు ప్రభుత్వ వ్యవసాయ రంగ విధానాల వివరములు)

11.8 పారిశ్రామిక రంగం (Industry)

చెన్నై భారతదేశపు ఆరోగ్య రాజధాని అనియు బ్యాంకుల రాజధాని అనియు తరచుగా పిలువబడుచున్నది. ఇది ప్రపంచ బ్యాంకు మరియు ఇంటర్నేషనల్ ఫైనాన్స్ సంస్థల ద్వారా పెట్టుబడులు ఆకర్షిస్తున్నది. దీనిని ఆసియా యొక్క డెట్రాయిడ్ (*Detroit of Asia*) అని కూడా పిలుస్తారు.

11th_Economics_Telugu_Medium_Chapter-11.indd 233 17-03-2023 12:52:10

తమిళనాడులోని పారిశ్రామిక సమూహ ప్రాంతాలు



రాణిపేట – తోలు
ఆంబూర్ – తోలు
వానియంబాడి – తోలు
సేలం – మరమగ్గాలు, చేనేత, ఉక్కు, సగ్గుబియ్యం
సంగగిరి – లారీ ప్లీట్ ఆపరేటర్లు
తిరుచెంగోడు – బోర్‌వెల్ సేవలు
నామక్కల్ – రవాణా, కోళ్ళకమతం
కరూర్ – వాహన నిర్మాణం, మరమగ్గాలు
ఈరోడు – మరమగ్గాలు, పసుపు
కోయంబత్తూరు – నూలు మిల్లులు, ఇంజనీరింగ్ పరిశ్రమలు
తిరుప్పూర్ – రెడీమేడ్ వస్త్రాలు నిట్వీర్లు (బనియన్లు)
రాజపాళయం – ప్రత్తి, శస్త్రచికిత్సా వస్తువులు
శివకాశి – అగ్గిపెట్టెలు, ముద్రణ, బాణసంచాలు

తమిళనాడు నందు సుమారు 110 పారిశ్రామిక పార్కులు అవసరమైనంత మౌలిక సదుపాయాలతో నిర్వహించబడుచున్నది. అలాగే తమిళనాడు ప్రభుత్వం ఇతర పార్కులను ప్రోత్సహిస్తుంది. రబ్బర్ పార్క్, గార్మెంట్స్ పార్క్ (దుస్తుల పార్క్), పూల పెంపకపు పార్క్, TICEL పార్క్, బయోటెక్నాలజి పార్క్, సిరిసేరి IT పార్క్ మరియు వ్యవసాయ ఎగుమతి మండలాలు మొదలగునవి అభివృద్ధి చెందియున్నది.

భారీ ఇంజనీరింగ్ తయారీ సంస్థలు చెన్నై శివారు ప్రాంతాలలో కేంద్రీకృతమై ఉన్నవి చెన్నై అంతర్జాతీయంగా కారు ఉత్పత్తిదారుల నగరముగా ఉన్నది.

బస్సుల బాడీ నిర్మాణ పరిశ్రమకు పేరుగాంచిన కరూర్ దక్షిణభారత బస్సుల బాడీ నిర్మాణ పరిశ్రమలో 80% భాగస్వామ్యము పొందియున్నది. కరూర్‌లో గల తమిళనాడు పేపర్ సంస్థ TNPL ఆసియా ఖండము నందే పర్యావరణ రహిత కాగిత పరిశ్రమగా ఉన్నది. స్టీలు నగరంగా పేరుగాంచిన సేలంలో సగ్గుబియ్యం తయారీ సంస్థలు, ఖనిజ సంపదలు ఉన్నవి. శివకాశి ముద్రణ పరిశ్రమల యందును, టపాసుల పరిశ్రమల యందును, అగ్గిపెట్టెల తయారీలోను ముందు ఉన్నది. అగ్గిపెట్టెల తయారీలలో శివకాశి 90% వాటా సాధించియున్నది. తమిళనాడు ముఖద్వారమైన తూత్తుకుడి రసాయనిక వస్తువుల తయారీ నందు చెన్నైకి తర్వాత రెండవ స్థానంలో ఉన్నది.

11.8.1 వస్త్ర పరిశ్రమ (Textiles)



భారతదేశమున తమిళనాడు అతిపెద్ద వస్త్ర పరిశ్రమ కేంద్రంగా ఉన్నది. తమిళనాడును నూలు గిన్నె (***Yarn Bowl***) అని కూడా పిలుస్తారు. దేశ వ్యాప్తంగా తమిళనాడు నందు 41 శాతము నూలు ఉత్పత్తియగుచున్నది. భారతదేశ ఆర్థిక వ్యవస్థ నందు వస్త్ర పరిశ్రమ ముఖ్య భాగస్వామ్యమును వహించియున్నది. 35 మిలియన్ ప్రజలకు ఉపాధి కల్పించుట వలన GDP నందు 4% స్థూల ఎగుమతి ఆదాయం యందు 35% వస్త్ర పరిశ్రమ ద్వారా లభించుచ్నది. ఉత్పత్తి రంగమందు 14% వస్త్ర పరిశ్రమ ద్వారా లభించుచున్నది. వస్త్ర పరిశ్రమకు ఉత్పత్తుల సంబంధించి అన్ని వసతులు తమిళనాడు నందు కలదు.

11th_Economics_Telugu_Medium_Chapter-11.indd 234 17-03-2023 12:52:11

తమిళనాడు పశ్చిమ ప్రాంతాలైన కోయంబత్తూరు, తిరుప్పూర్, ఈరోడ్, దిండుక్కల్ మరియు కరూర్ వంటి జిల్లాలో కూడా స్పిన్నింగ్ మిల్లుల యందు తయారు చేయబడు ప్రత్తి పాలిస్టర్ మిశ్రమ నూలు వంటివి, పట్టు నూలు ఉత్పత్తి చేయబడు పరిశ్రమలు కలవు. వీటిని ఇక్కడ నుండి చైనా, బంగ్లాదేశ్ వంటి ఇతర దేశాలకు ఎగుమతులు చేయబడుచున్నది. అల్లెడు నగరం (**Knitting City**) అని పిలువబడు తిరుప్పూర్ 3 మిలియన్ అమెరికన్ డాలర్లు విలువ గల వస్త్రాలను (garments) ఎగుమతి చేయుచున్నది. కరూర్ నందు ఇండ్లలో ఉపయోగించు వస్త్ర తయారీకి ప్రసిద్ధమైనది. (కర్టెన్ల వస్త్రాలు, బెడ్‌షీట్లు, వంట గది కర్టెన్లు, టేబుల్ క్లాత్, toilet క్లాతులు, గోడకు వేలాడే అలంకరణ వస్త్రాలు మొదలగునవి) కరూర్ ఇటువంటివి ఎగుమతులు చేసి మొదటి స్థానాన్ని వహించియున్నది. దక్షిణ భారతదేశంలో ఈరోడ్ రెడీమేడ్ వస్త్రాల ప్రధాన హోల్‌సేల్ మరియు రీటైల్ మార్కెట్ కేంద్రంగా ఉన్నది.

11.8.2 తోలు వస్తువులు (Leather)

భారతదేశమున తమిళనాడు తోలు వస్తువులు ఎగుమతిలో 30% తోలు వస్తువుల తయారీ యందు 70% భాగస్వామ్యము పొందియున్నది. వందల కొలది తోలు మరియు చర్మ శుద్ధి పరిశ్రమలు వేలూరు, దిండుక్కల్ మరియు ఈరోడ్ జిల్లాలలో ఉన్నాయి. ప్రతి సంవత్సరం చెన్నైలో ఇంటర్నేషనల్ లెదర్ ఫెయిర్ (తోలు వస్తువుల ప్రదర్శన) జరుగుతుంది.

11.8.3 ఎలక్ట్రానిక్స్ పరికరాలు (Electronics)

ఇండియాలో చెన్నై EMS హబ్ ఆఫ్ ఇండియాగా అవతరించింది. అనేక బహుళ జాతీయ సంస్థలు దక్షిణాసియా సంస్థలు చెన్నైని తయారీ కేంద్రంగా ఎన్నుకొన్నారు.

11.8.4 వాహనాల ఉత్పత్తి (ఆటోమొబైల్స్) (Automotives)

ఆసియా డెట్రాయిట్ అని పిలువబడు చెన్నై అతిపెద్ద వాహన విడిభాగాలు తయారు చేయు స్థలముగా గుర్తింపు పొందినది. దేశవ్యాప్తంగా తమిళనాడు వాహనములు మరియు వాహన విడిభాగాలు ఉత్పత్తిలో 28 శాతమును, లారీల తయారీలో 19% ను, పయనించు కార్లు మరియు ద్విచక్ర వాహనముల ఉత్పత్తిలో 18 శాతము తయారు చేయుచున్నది.

11.8.5 సిమెంటు పరిశ్రమ (Cement Industry)

దేశవ్యాప్త సిమెంట్ ఉత్పత్తి యందు తమిళనాడు మూడవ స్థానమునందున్నది. (ఆంధ్రప్రదేశ్ మొదటి, రాజస్థాన్ రెండవ స్థానము) 2018 వ సంవత్సరమున భారతదేశమున 10 అతిపెద్ద పరిశ్రమలలో తమిళనాడుకు చెందిన రామ్‌కో సిమెంట్, ఇండియా సిమెంట్ పరిశ్రమలు ముఖ్య స్థానాన్ని పొందియున్నవి. సిమెంటు స్థూల పరిశ్రమల యందు తమిళనాడు 21 యూనిట్లు (units) సాధించి రెండవ స్థానమున 35 యూనిట్లు (units) సాధించి ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానమున ఉన్నవి.

11.8.6 బాణాసంచా వస్తువులు (Fire works)



శివకాశి నగరం ముద్రణ పరిశ్రమ టపాసులు, అగ్గిపెట్టెలు ఉత్పత్తిలో ప్రథమ స్థానములో ఉత్పత్తి చేయబడుచున్నది. పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ గారు ప్రేమగా దీనిని లిటిల్‌జపాన్ అని పిలిచేవారు. దేశవ్యాప్తంగా టపాసుల ఉత్పత్తిలో 80% శివకాశిలో తయారు చేయబడుచున్నది. దేశవ్యాప్తంగా ఆఫ్‌సెట్ ప్రింటింగ్ నందు శివకాశి 60% అందిస్తుంది.

11th_Economics_Telugu_Medium_Chapter-11.indd 235 17-03-2023 12:52:11

11.8.7 ఇతర పరిశ్రమలు (Other Industries)

ప్రపంచ వ్యాప్తంగా విద్యుత్ ఉపకరణముల తయారీలో మిక్కిలి పెద్ద సంస్థలలో ఒకటైన BHEL సంస్థ తిరుచ్చి మరియు రాణిపేట నందు కలదు. కరూర్ జిల్లా నందు అమరియున్న తమిళనాడు (పేపర్) కాగిత తయారీ సంస్థ ప్రపంచంలో కెల్ల మిక్కిలి పెద్ద సంస్థ అగును. సిమెంటు ఉత్పత్తి నందు అరియలూరు, విరుదునగర్, కోయంబత్తూరు మరియు తిరునేల్వేలి వంటి ప్రదేశాలలో తయారీ సంస్థలు కలిగి తమిళనాడు మొదటి స్థానములో ఉన్నది. సేలం చుట్టు ప్రక్కల గల ప్రాంతములు ఖనిజ సంపదతో కూడుకొన్నది. భారతదేశమున మిక్కిలి పెద్ద ఇనుము, ఉక్కు కర్మాగారము SAIL సేలం నందు ప్రభుత్వ రంగ ఆధీనములో ఉన్నది.

భారతదేశ వ్యాప్తంగా మోటర్లు మరియు పంపు సెట్లు తయారీనందు కోయంబత్తూరు మూడింట రెండు భాగములు తయారు చేయుట వలన దీనికి పంపుల నగరం (pump City) అని పేరు కూడా కలదు. ఆభరణములు, గ్రైండర్స్ మరియు ఆటోరిక్షా విడిభాగాలు పెద్ద ఎత్తున ఎగుమతులు చేయుట వలన దీనిని కోయంబత్తూరు వెట్ గ్రైండర్ (Coimbatore Wet Grinder) అని భౌగోళికంగా సూచించబడుతుంది.

తమిళనాడు యొక్క ముఖద్వారము (Gateway of Tamil Nadu) గా తూత్తుకుడిని పిలువబడుచున్నది. రాష్ట్ర వ్యాప్తంగా రసాయనిక వస్తువుల ఉత్పత్తుల యందు తమిళనాడు మొదటి స్థానము పొందియున్నది. ఉప్పు తయారీ యందు దేశవ్యాప్తంగా 30 శాతము రాష్ట్ర వ్యాప్తంగా 70% తూత్తుకుడి యందు ఉత్పత్తి చేయబడుచున్నది.

11.8.8 సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా సంస్థలు (MSMEs)

సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా సంస్థలు MSMED 2006 చట్ట ప్రకారము సూక్ష్మ చిన్న మరియు మద్యతరహా సంస్థలను నిర్వచించబడినది. ఇది సంస్థలు మౌలిక సదుపాయాలు, యంత్రాల పరికరాల పెట్టుబడులు ఆధారంగా తీసుకొని తయారీ సంస్థలు మరియు సేవా సంస్థలని రెండుగా వర్గీకరించారు. (భూమి మరియు భవనములు మినహాయించి)

MSME సంస్థలు తమిళనాడు 15.07 శాతము వాటాతో దేశవ్యాప్తంగా మొదటి స్థానము పొందియున్నది. 6.89 లక్షల నమోదు చేయబడిన సూక్ష్మ చిన్న మరియు మధ్యతరహా సంస్థలు

శివకాశి – బాణసంచాలు తయారీ హబ్

* తమిళనాడులో విరుదనగర్ జిల్లాలో శివకాశి గలదు.
* బాణసంచాల ఉత్పత్తి యందు ప్రపంచ ప్రసిద్ధి గాంచినది.
* 2013-14 లెక్కల ప్రకారము 80 మిలియన్ USD అగ్గిపెట్టెలు, ముద్రణ మరియు బాణసంచాల ఎగుమతి.



90% భారత బాణ సంచాల ఉత్పత్తి	450 బాణ సంచాల పరిశ్రమలు
0.5 మిలియన్ల ప్రత్యక్ష ఉపాధి	0.2 మిలియన్ల పరోక్ష ఉపాధి
60% అగ్గిపెట్టెల ఉత్పత్తి	4500 అగ్గిపెట్టెల సంస్థలు



11th_Economics_Telugu_Medium_Chapter-11.indd 236 17-03-2023 12:52:11

కలవు. ఇవి 8000 వివిధ రకములైన వస్తువులను ₹ 32,000 కోట్ల పెట్టుబడితో ఉత్పత్తి చేయుచున్నది.

ఇవి అన్ని రంగములకు సంబంధించిన వస్తువులను ఉత్పత్తి చేయుచున్నది. దీనిలో ముఖ్యమైనది ఇంజనీరింగ్ వస్తువులు, ఎలక్ట్రికల్ వస్తువులు, రసాయినిక వస్తువులు, ఇనుము, కాగితము, అగ్గిపెట్టెలు, చేనేత మరియు వస్త్రాలకు సంబంధించినవి అగును. ₹ 1,68,331 కోట్ల పెట్టుబడులతో నమోదు చేయబడిన 15.61 లక్షల వ్యవస్థాపకులతో 99.7 లక్షల మందికి జీవనోపాధి కల్గించుచున్నది.

ఆధారం MSMEs 2017–18 ప్రణాళిక

11.9 విద్యుచ్ఛక్తి (Energy)

విద్యుత్ ఉత్పత్తిలో తమిళనాడు దక్షిణ రాష్ట్రాల కంటే అగ్రస్థానములో ఉన్నది. దీనిని క్రింది పట్టిక ద్వారా తెలుసుకొనవచ్చును.

దక్షిణ ప్రాంతములలో ఉన్న వివిధ రాష్ట్రాల విద్యుత్ ఉత్పత్తుల వ్యవస్థాపికతను తెలుసుకొనవచ్చును.

పట్టిక 11.11 విద్యుచ్ఛక్తి

రాష్ట్రము	యూనిట్లు	ర్యాంకు
తమిళనాడు	26,865 MW	I
కర్ణాటక	18,641 MW	II
ఆంధ్రప్రదేశ్	17,289 MW	III
తెలంగాణ	12,691 MW	IV
కేరళ	4,141 MW	V
	79,627 MW	

(ఆధారం: Central Electricity Authority, Ministry of Power, Government of India. Retrieved Jan.2017.)

పైన కనబరచిన విద్యుత్ వ్యవస్థాపికత సామర్థ్యము నందు తమిళనాడు అగ్రస్థానమున ఉన్నది. ముప్పాండాల్ పవన క్షేత్రాల (Muppandal wind farm) ద్వారా గ్రామ ప్రజలకు వీరి వృత్తులకు కావలసిన విద్యుత్ లభించుచున్నది. ఇది పునరుత్పాదక శక్తి వనరు అగును. కోయంబత్తూరు, పొల్లాచ్చి, ధారాపురం మరియు ఉడుమలై పేట్టై వంటి ప్రాంతాలలో ఇది స్థాపించబడియున్నది. నాగర్‌కోయిల్ మరియు తూత్తుకుడి వంటి ప్రాంతాలలో ఈ పవన క్షేత్రాలు క్రొత్తగా స్థాపించబడినది. ఇది భారతదేశ విద్యుత్ ఉత్పత్తి యందు 2% భాగస్వామ్యం పొంది భారత పవనశక్తి ఉత్పాదకత యందు సగ భాగం భాగస్వామ్యం వహించియున్నది (2,000mw).

11.9.1 అణువిద్యుచ్ఛక్తి (అణుశక్తి) (Nuclear Energy)

కల్పాక్కం అణుశక్తి కేంద్రం మరియు కూడాంకుళం అణుశక్తి కేంద్రం ముఖ్యమైన అణుశక్తి కేంద్రములగును.



పట్టిక 11.12 అణు విద్యుచ్ఛక్తి

యూనిట్స్	ఇప్పటికి ఉన్న వ్యవస్థాపికత సామర్థ్యం 2018
కూడాంకుళం	1834 MW (2 x 917)
కల్పాక్కం	470 MW (2 x 235)



11th_Economics_Telugu_Medium_Chapter-11.indd 237 17-03-2023 12:52:12

11.9.2 థర్మల్ విద్యుచ్ఛక్తి (Thermal Power)

తమిళనాడులో ఉత్పత్తియగు థర్మల్ విద్యుచ్ఛక్తి అధిక భాగము అత్తిపట్టు (ఉత్తర చెన్నై), ఎన్నూరు, మెట్టూరు, నైవేలి మరియు తూత్తుకుడి ప్రాంతములందు లభ్యమగుచున్నది.

వివిధ వనరుల నుండి లభించు విద్యుచ్ఛక్తి యూనిట్లను క్రింద ఇవ్వబడియున్నది.

పట్టిక 11.13 ఉష్ణ విద్యుచ్ఛక్తి

వనరు	మిలియన్ యూనిట్లు	% శాతము
థర్మల్ విద్యుచ్ఛక్తి	13304	49.52
జల విద్యుచ్ఛక్తి	2203	8.20
అణు విద్యుచ్ఛక్తి	986	3.67
ఇతర (పవన సౌరశక్తి విద్యుచ్ఛక్తి)	10372	38.61
స్థూల	26865	100.00

(ఆధారం: సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ శక్తి మంత్రిత్వశాఖ భారత ప్రభుత్వం సేకరణ తేది జనవరి, 2017)

11.9.3 జల విద్యుచ్ఛక్తి (Hydel Energy)

తమిళనాడు నందు సుమారు 20 జల విద్యుచ్ఛక్తి కేంద్రములున్నది. వాటిలో ముఖ్యమైనది హుండా, మెట్టూరు, పెరియార్, మరవకండి, పార్సన్‌వ్యాలీ మొదలైనవి.

11.9.4 సౌర శక్తి (Solar Energy)

కింద కనబరచిన పట్టిక ద్వారా సౌర విద్యుత్ ఉత్పత్తిలో తమిళనాడు అగ్రస్థానములో ఉన్నదని తెలియుచున్నది.

దక్షిణ తమిళనాడు ప్రాంతములందు సౌరశక్తి ప్రాజెక్టులు నిర్మించి అభివృద్ధి పరచుటకు సరియైన ప్రాంతములుగా పరిగణించబడినది.

పట్టిక 11.4 సౌరశక్తి

ర్యాంకు	రాష్ట్రము	మొత్తం సామర్థ్యము (MW) 2017
1	తమిళనాడు	1590.97
2	రాజస్థాన్	1317.64
3	గుజరాత్	1159.76
4	తెలంగాణ	1073.41
5	ఆంధ్రప్రదేశ్	979.65

(ఆధారం: డేటా ప్రకారం MNRE)

11.9.5 పవన శక్తి (Wind Energy)

భారతదేశంలో తమిళనాడు నందు పవన విద్యుచ్ఛక్తి అధికంగా ఉత్పత్తి చేయు రాష్ట్రముగా నున్నది. సముద్ర తీర పవనముల సామర్థ్యం ద్వారా మిక్కిలి నాణ్యమైన విద్యుచ్ఛక్తి తిరునెల్వేలి సముద్ర తీర ప్రాంతము నందును, దక్షిణ తూత్తుకొడి మరియు రామేశ్వర తీర ప్రాంతముల నుండి ఉత్పత్తి చేయబడుచున్నది.

11.10 సేవలు (SERVICES)

బ్యాంకింగ్, భీమా, శక్తి, రవాణా మరియు కమ్యూనికేషన్ తృతీయ రంగం పరిధిలోకి వస్తుంది. (i.e) సేవలు

11.10.1 బ్యాంకులు (Banking)

తమిళనాడు నందు జాతీయము చేయబడ్డ బ్యాంకులు 52 శాతము (5327 శాఖలు) ప్రైవేటు, వాణిజ్య బ్యాంకులు 30% (3060 శాఖలు) భారతీయ స్టేట్ బ్యాంకు మరియు దాని అనుబంధ సంస్థలు 13% (1364 శాఖలు) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు 57% (537 శాఖలు) మరియు 22 విదేశీ బ్యాంకులు సేవలందించుచున్నవి.

ప్రతి సంవత్సరం 14.32% ఆధిక్యతతో తమిళనాడు బ్యాంకులు స్థూల డిపాజిట్లు, మార్చి

11th_Economics_Telugu_Medium_Chapter-11.indd 238 17-03-2023 12:52:12

2017 నాటికి ₹ 6,65,068.9 కోట్లుగా నమోదు చేసుకొన్నది. ప్రతి సంవత్సరం బ్యాంకుల క్రెడిట్లు 13.5% పెరిగి మార్చి 2017 నాటికి ₹ 6,51,500.31 కోట్లుకు పెరిగినది. ప్రాథమిక రంగాల క్రెడిట్లు 45.5 శాతము (జాతీయ సగటు 40%) గా వుంది. వ్యవసాయ రంగము క్రెడిట్లు మార్చి 2017 నాటికి 19.81% గాను (జాతీయ సగటు 18%) గా ఉన్నది. తమిళనాడు భారతదేశములోనే అత్యధిక క్రెడిట్ డిపాజిట్ల నిష్పత్తి 119.15% కలిగియున్నది. దేశ వ్యాప్తంగా క్రెడిట్ డిపాజిట్లు నిష్పత్తి 77.5 శాతము మాత్రమే ఉన్నది.

11.10.2 విద్య (Education)

అ. ప్రాథమిక విద్య

విద్యార్థుల నికర నమోదు నిష్పత్తి (NER) తమిళనాడులో ఎక్కువగుతున్నది. 2015-16 NITI AAYOG నివేదిక ప్రకారము విద్యార్థులు నికర నమోదు నిష్పత్తి తమిళనాడులో (89.24 శాతము) కేరళ నందు (79.94 శాతం) కంటే ఎక్కువ మరియు దేశీయ సగటు 74.74% గా ఉన్నది. ఇది ప్రపంచ వ్యాప్తంగా 59 శాతముగానున్నది.

పట్టిక 11.15 తమిళనాడు ప్రాథమిక విద్య దత్తాంశ సేకరణ 2016-17

పాఠశాలల సంఖ్య	ప్రాథమిక పాఠశాలలు	35,414
	మాధ్యమిక పాఠశాలలు	9,708
	ఉన్నత మరియు మహోన్నత పాఠశాలలు	12,911

(ఆధారం: తమిళనాడు రాష్ట్ర పోర్టల్, రాష్ట్ర మధ్యంతర బడ్జెట్ 2016-17)

ప్రాథమిక విద్య స్థూల విద్యార్థుల నమోదు నిష్పత్తి 118.8% (1-5 తరగతులు) గాను మాధ్యమిక విద్య స్థూల విద్యార్థుల నిష్పత్తి 112.3% (6-8 తరగతులు) గాను, ఉన్నత విద్య స్థూల విద్యార్థుల నమోదు నిష్పత్తి 62.7% (9-10 తరగతులు) గాను, మహోన్నతర విద్య స్థూల విద్యార్థుల నమోదు నిష్పత్తి 49.26% (11-12 తరగతులు) గాను ఉన్నది. ప్రాథమిక విద్యలో విద్యార్థుల నమోదు శాతం పెరగడానికి కారణం ఉచిత భోజనం, దుస్తులు, చెప్పులు, ఉపకార వేతనాలు, ల్యాప్‌టాప్ మొదలగునవి.

ఆ. ఉన్నత విద్య (Higher Education)

ఉన్నత విద్య (తృతీయ స్థాయి) నందు స్థూల విద్యార్థుల నమోదు నిష్పత్తి ఇతర రాష్ట్రాల కంటే తమిళనాడు మొదటి స్థానంలోనే కొనసాగించుచున్నది. తమిళనాడు స్థూల నమోదు నిష్పత్తి (GER) 46.9% ఇతర రాష్ట్రాల కంటే మరియు జాతీయ సగటు కంటే అధికముగా ఉన్నది. ఉచిత మధ్యాహ్న భోజనం, యూనిఫారం, పాదరక్షలు, ల్యాప్‌టాప్ మరియు స్కాలర్‌షిప్‌ల పంపిణీలు అధిక GER కు కారణమైనందున ధన్యవాదము తెలుపవలసియున్నది.

పట్టిక 11.16
మొత్త నమోదు నిష్పత్తి%
(Gross Enrolment ratio %)

రాష్ట్రము	2015-16	2016-17
తమిళనాడు	14.3	46.9
మహారాష్ట్ర	29.9	30.2
ఉత్తర ప్రదేశ్	24.5	24.9
ఒరిస్సా	19.6	21.0
బీహార్	14.3	14.4
ఆల్ ఇండియా	24.5	25.2

ఆధారం: ఉన్నత విద్యపై ఆల్ ఇండియా సర్వే (AISHE) మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ విడుదల జనవరి 2018

తమిళనాడు నందు 59 విశ్వవిద్యాలయములు, 40 వైద్య కళాశాలలు, 517 ఇంజనీరింగ్ కళాశాలలు, 2260 ఆర్ట్స్ మరియు సైన్సు కళాశాలలు, 447 పాలిటెక్నిక్ కళాశాలలు మరియు 20 దంత వైద్య కళాశాలలు ఉన్నవి. దేశంలో అత్యధికంగా ప్రతి సంవత్సరం సరాసరి 4 లక్షల మంది ఇంజనీరింగ్

11th_Economics_Telugu_Medium_Chapter-11.indd 239 17-03-2023 12:52:12

మరియు పాలిటెక్నిక్, శిక్షణ పొందిన విద్యార్థులను తమిళనాడు తయారు చేయుచున్నది.

11.10.3 విద్యా రుణాలు (Educational Loans)

2013-14 నుండి 2015-16 వరకు ప్రభుత్వ రంగ బ్యాంకులు ముఖ్య రంగాలకు పంపిణీ చేయు రుణాలలో 20.8 శాతము విద్యా రుణాలు కల్పించియున్నది. ఆంధ్రప్రదేశ్ 11.2 శాతముతో రెండవ స్థానమును, 10.2 శాతముతో మహారాష్ట్ర మూడవ స్థానమునందున్నవి.

ఇదే సమయంలో ప్రైవేటు రంగ బ్యాంకులు కేరళ నందు 37.5 శాతమును తమిళనాడు నందు 24.8 శాతము విద్యా రుణాలు పంపిణీ చేసియున్నది. కేరళ మరియు కర్ణాటక రాష్ట్రాలు ప్రైవేటు రంగ బ్యాంకుల ద్వారా 60% విద్యా రుణాలు పంపిణీ చేసియున్నవి.

11.10.4 ఆరోగ్యము (Health)

తమిళనాడు మూడంచెల ఆరోగ్య, మౌలిక సదుపాయాలు కలిగియున్నది. అవి ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య విభాగాలు, సమాజ ఆరోగ్యకేంద్రాలు మరియు ఉపకేంద్రాలగును. 2015 మార్చి నాటికి రాష్ట్రము నందు 34 జిల్లా ఆసుపత్రులు, 229 సబ్ డివిషనల్ ఆసుపత్రులు, 1254 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 7555 ఉప కేంద్రాలు, 313 సమాజ ఆరోగ్య కేంద్రాలు కలవు.

11.10.5 కమ్యూనికేషన్ (సమాచారం) (Communication)

భారతదేశమున ఇంటర్నెట్ ఉపయోగము నందు మహారాష్ట్ర మొదటి స్థానమున ఉన్నది. ఆ రాష్ట్రంలో 29.47 మిలియన్ ప్రజలు ఇంటర్నెట్ ఉపయోగించుచున్నారు. దాని తర్వాత క్రమముగా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ మరియు కర్ణాటక రాష్ట్రాలున్నవి.

మార్చి 2016 వ సంవత్సరం ప్రభుత్వ డేటాల ప్రకారం భారతదేశమున 342.65 మిలియన్ చందా దారులు ఇంటర్నెట్‌ను ఉపయోగిస్తున్నారు. తమిళనాడు నందు 28.01 మిలియన్ చందా దారులు ఆంధ్రప్రదేశ్ నందు 24.87 మిలియన్ చందా దారులు, కర్ణాటక 22.63 మిలియన్ చందా దారులు ఉన్నారు.

11.10.6 రవాణా (Transport)

తమిళనాడు మంచి ప్రసిద్ధియైన రవాణా వ్యవస్థను కలిగియున్నది. ఇది రాష్ట్రములో అన్ని నగర ప్రాంతాలను కలుపుచున్నది. ఇది రాష్ట్రంలో కొంత వరకు పెట్టుబడుల కోసం బాధ్యత వహించుచున్నది. తమిళనాడు విస్తృతమైన రోడ్ల నిర్మాణ, నెట్‌వర్క్‌ల ద్వారా సేవలు అందించుచున్నది. ఇది పట్టణ కేంద్రాల మధ్య శాశ్వత సంబంధమును వ్యాప్తి చేయుచున్నది. దీని ద్వారా వ్యవసాయ మార్కెటు స్థలాలు గ్రామీణ ప్రాంతాల గ్రామీణ నివాసాల అభివృద్ధి చెందుటకు అవకాశమున్నది.

అ. రహదారి (Road)

రాష్ట్రంలో 28 జాతీయ రహదారులు కలిగి ఉంది. ఇది 5036 కి.మీ దూరాన్ని కలుపుతున్నది. మన రాష్ట్రపు రహదారుల పొడవు స్థూల 167000 కి.మీ కలిగి ఉంది. అందులో 60628 కి.మీ హైవేస్ డిపార్టుమెంట్‌ల చేత నిర్వహించబడుతుంది. ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగ భాగస్వాముల ద్వారా 20% రహదారి ప్రాజెక్టులు నిర్వహించబడుచున్నది. రహదారి రవాణా యందు దేశవ్యాప్తంగా రెండవ స్థానమున ఉన్నది.

ఆ. రైలు మార్గము (Rail)

తమిళనాడు అత్యంత అభివృద్ధి చెందిన రైలు మార్గం కలిగి ఉంది. దక్షిణ రైల్వే కార్యాలయం చెన్నైలో కలదు. ప్రస్తుతం దక్షిణ రైల్వే, నెట్‌వర్క్ భారతదేశంలో చాలా వరకు విస్తరించి ఉన్నది. ఇది దక్షిణ ద్వీపకల్ప రాష్ట్రాలైన తమిళనాడు కేరళ, పాండిచ్చేరి, ఆంధ్రప్రదేశ్ మరియు కర్ణాటకలో కొంత భాగాన్ని విస్తరించియున్నది. తమిళనాడు రైల్వే లైను పొడవు 6693 కి.మీ కలిగి ఉంది

11th_Economics_Telugu_Medium_Chapter-11.indd 240 17-03-2023 12:52:12

మరియు 690 రైల్వే స్టేషన్లు కలిగియున్నది. ఈ వ్యవస్థ ద్వారా దేశంలోని ప్రధాన నగరాలను చాలా వరకు కలుపుతుంది. చెన్నై, కోయంబత్తూరు, ఈరోడ్, మధురై, సేలం, తిరుచిరాపల్లి మరియు తిరునేల్వేలి రాష్ట్రంలో ప్రధాన రైల్వే జంక్షన్లు కలవు. చెన్నై నందు బాగా అభివృద్ధి చెందిన సబర్బన్ రైల్వే నెట్‌వర్క్ వ్యవస్థ స్థాపించబడి ఉన్నది. ప్రస్తుతం రైల్లలో జనాభా ఒత్తిడి వలన రవాణా వ్యవస్థ మెట్రో వ్యవస్థగా అభివృద్ధి చెందుచున్నది. మే 2017 నుండి అతివేగ మెట్రో వ్యవస్థ ప్రారంభించబడియున్నది.



ఇ. వాయు రవాణా (Air)

తమిళనాడులో నాలుగు ప్రధాన అంతర్జాతీయ విమానాశ్రయాలు ఉన్నాయి. ఇండియాలో ముంబై, ఢిల్లీ తర్వాత చెన్నై మూడవ పెద్ద అంతర్జాతీయ విమానాశ్రయము. కోయంబత్తూరు, మధురై, తిరుచిరాపల్లిలలో అంతర్జాతీయ విమానాశ్రయాలు కలవు. తూత్తుకుడి, సేలం మరియు మధురై వంటి ప్రాంతములందు స్వదేశీ విమానాశ్రయములు కలవు. ఇది దేశంలోని అనేక ముఖ్య ప్రాంతాలను కలుపుతుంది. పెరిగిన పారిశ్రామిక కార్యకలాపాల వలన ప్రయాణికుల రద్దీ పెరిగింది. అయితే సరకుల రవాణా సంవత్సరానికి 18% పైగా పెరుగుతున్నది.

ఈ. ఓడరేవు (Ports)

చెన్నై, ఎన్నూరు, తూత్తుకుడి తమిళనాడులో గల ముఖ్యమైన ఓడరేవులగును. నాగ పట్టణం మధ్యస్తమైన (Intermediate) ఓడరేవు. ఇవిగాక 23 చిన్న ఓడరేవులు కలవు. ఇది ప్రస్తుతం సంవత్సరమునకు 73 మిలియన్ మెట్రిక్ టన్నుల సరకులను నిర్వహించు సామర్థ్యము కలిగి ఉంది. దేశ సగటులో 24 శాతం చిన్న ఓడరేవులను తమిళనాడు మేరిటైల్ బోర్డు చెన్నై ద్వారా నిర్వహించబడుచున్నవి. చెన్నై ఓడరేవు కంటైనర్లను నిర్వహించు సామర్థ్యము గల భారతదేశములోని రెండవ ముఖ్య కృత్రిమ ఓడరేవగును. ఇది 400000 కార్ల సామర్థ్యము గల వాహనములను అంకిత స్వభావముతో నిర్వహించబడుచున్నవి. ఈ మధ్యనే ఎన్నూరు ఓడరేవును మధ్యస్తమైన ఓడరేవు నుండి పెద్ద ఓడరేవుగా మార్చబడినది మరియు దీని ద్వారా తమిళనాడు నందు నేలబొగ్గు, ఖనిజ రవాణాను నిర్వహించుచున్నది.



11.11 పర్యాటకం (Tourism)

పూర్వ కాలము నుండి తమిళనాడు ఒక ప్రసిద్ధి చెందిన పర్యాటక కేంద్రముగా ఉండెను. నవీన కాలమందు మన రాష్ట్రం స్వదేశీ మరియు విదేశీ పర్యాటక యాత్రికులకు ప్రధాన పర్యాటక కేంద్రంగా ఉన్నది. తమిళనాడు నందు తమిళనాడు టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (TTDC) ద్వారా టూరిజం చేత నిర్వహించబడుచున్నది. ఇది ప్రస్తుతం దేశంలోని రాష్ట్రాలలో 25 కోట్ల పర్యాటక యాత్రికులతో (2013) మొదటి స్థానాన్ని పొందియున్నది. దీని సగటు వార్షిక అభివృద్ధి 16 శాతమగును. సుమారుగా 24 లక్షల విదేశీ యాత్రికులు మరియు 11 కోట్లు స్వదేశీ యాత్రికులు తమిళనాడును దర్శించుచున్నారు.

11th_Economics_Telugu_Medium_Chapter-11.indd 241 17-03-2023 12:52:13



11.12

నిరుద్యోగం మరియు పేదరికం (Unemployment and Poverty)

నిరుద్యోగం యొక్క జాతీయ సగటు రేటు 50 (1000 మందికి) గా ఉన్నది. తమిళనాడు నందు 1000 మందికి 42 మంది నిరుద్యోగులుగా ఉన్నారు. దేశవ్యాప్తంగా తమిళనాడు 22 వ స్థానమున ఉన్నది. ఆర్థిక పరిస్థితులకు తగినట్లు





11th_Economics_Telugu_Medium_Chapter-11.indd 242 17-03-2023 12:52:16

పలు విధములైన నిరుద్యోగము సంభవించుచున్నది. వీటిని గూర్చి పూర్తిగా అవగాహన చేసుకొన్నట్లయిన ఉద్యోగవకాశములు గురించి తెలుసుకొనవచ్చును.

తమిళనాడు భారతదేశంలో అత్యంత ధనవంతుల రాష్ట్రంలో ఒకటిగా 1994 సం॥ నుండి ఉన్నది. అప్పటి నుండి పేదరికంలో క్షీణత కనబడుచున్నది. ఇతర రాష్ట్రాలతో పోల్చినపుడు తమిళనాడు పేదరికంలో చాలా తక్కువగా ఉన్నది. సేవా రంగం అభివృద్ధి కారణంగా 2005 తర్వాత భారతదేశ రాష్ట్రాలలో తమిళనాడు వేగంగా అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ఉంది.

11.13 ముగింపు (Conclusion)

తమిళనాడు ఆర్థిక వ్యవస్థ నందు పుష్కలమైన ప్రకృతి వనరులు లేనప్పటికి వ్యవసాయాభివృద్ధి, పారిశ్రామికాభివృద్ధి, మౌలిక సదుపాయములు మొదలగు వాటి యందు ప్రత్యేకమైన అభివృద్ధి సాధించియున్నది. బ్యాంకులు, విద్య, రవాణా మరియు పర్యాటక రంగముల యందు ఉన్నత అభివృద్ధి సాధించియున్నది. తమిళనాడు ఆరోగ్య సూచిక విద్య మరియు సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల సంస్థలు మొదలగువాటి అభివృద్ధి మొదటి మూడు స్థానములో ఉన్నది. పేదరిక నిర్మూలన మరియు ఉపాధి కల్పించుట యందు ఉన్నత అభివృద్ధి సాధించియున్నది. అయినప్పటికిని, దేశవ్యాప్తంగా మరియు తమిళనాడు ఇంకనూ కొన్ని సేవలను చేయవలసియున్నది. ఆడశిశు హత్య, మురికివాడలలోనివసించువారినితగ్గించుట, రహదారి ప్రక్కన నిద్రించువారు (భిక్షము ఎత్తుకొనువారు) యాచకులును నిర్మూలించవలసియున్నది. పైన చెప్పినవి నిర్మూలించకపోయినట్లయిన అభివృద్ధి అర్థములేనిదగును.

అనుబంధం 1

తమిళనాడు జనాభా పెరుగుదల (2011 జనాభా లెక్కలు) ఒక జ్ఞాపిక	
• మొత్తం జనాభా	72138958
• పురుషులు	36158871
• స్త్రీలు	35980087
• జననరేటు (1000 కి) • మరణరేటు (1000 కి) • వృద్ధి రేటు (1000 కి)	15.7 7.4 8.3
• అత్యధిక జనాభాగల జిల్లాలు	(చెన్నై, కాంచీపురం, వేలూరు, తిరువళ్ళూరు)
• తక్కువ జనాభా గల జిల్లాలు	(పెరంబలూరు, నీలగిరి, అరియలూరు, తేని)
• జనసాంద్రత (1 చ.కిమీ):	555 (2011), 480 (2001)
• అత్యధిక జనసాంద్రత	చెన్నై (26903); కన్యాకుమారి (1106)
• తక్కువ జనసాంద్రత	నీలగిరి (288); తిరుచిరాపల్లి (602)
• లింగ నిష్పత్తి (1000 పురుషులు)	995 స్త్రీలు (2011) 987 స్త్రీలు (2001)

11th_Economics_Telugu_Medium_Chapter-11.indd 243 17-03-2023 12:52:16

• అధిక లింగ నిష్పత్తి గల జిల్లాలు	నీలగిరి (1041 స్త్రీలు) తంజావూరు (1031 స్త్రీలు) నాగపట్టణం (1025 స్త్రీలు)
• తక్కువ లింగ నిష్పత్తి జిల్లాలు	తేని (900 స్త్రీలు) ధర్మపురి (946 స్త్రీలు)
• పిల్లల లింగ నిష్పత్తి (0–6 వయసు గల పిల్లలు)	946 బాలికలు (2011) 942 బాలికలు (2001)
• అత్యధిక పిల్లల లింగ నిష్పత్తి జిల్లాలు	నీలగిరి (985), కన్యాకుమారి (964)
• తక్కువ పిల్లల లింగ నిష్పత్తి జిల్లాలు	కడలూరు (896); అరియలూరు (897)
• అక్షరాస్యత రేటు	80.33% (2011) 73.45% (2001)
• పురుషులు అక్షరాస్యత	86.81% (2011) 82.33% (2001)
• స్త్రీల అక్షరాస్యత	73.86% (2011) 64.55% (2001)
• అత్యధిక అక్షరాస్యత గల జిల్లాలు	కన్యాకుమారి (92.14%); చెన్నై 90.33%)
• తక్కువ అక్షరాస్యత గల జిల్లాలు	ధర్మపురి (64.71%; అరియలూరు (71.99%)

పదకోశం

- **తలసరి ఆదాయం (రాష్ట్రం)** : స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి / రాష్ట్ర జనాభా (GSDP / రాష్ట్ర జనాభా)
- **GSDP స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి** : ఒక రాష్ట్రంలో ఒక సంవత్సర కాలంలో ఉత్పత్తి చేయబడిన వస్తువులు మరియు సేవల మొత్తం ద్రవ్య విలువలు
- **నవజాత శిశు మరణాలు** : పుట్టిన వెంటనే పిల్లలు మరణించడం
- **శిశు మరణాల రేటు** : ఒక సంవత్సరం వయస్సు రాకముందే మరణించిన పిల్లల మరణ రేటు
- **పిల్లల మరణాల రేటు** : ఐదు సంవత్సరాలు వయస్సు రాక ముందు మరణించిన పిల్లల మరణ రేటు
- **C-D నిష్పత్తి** : బ్యాంకు అడ్వాన్సు, డిపాజిట్ల యొక్క నిష్పత్తి
- **బయో డీజల్** : మొక్కల నుండి తీయు నూనె (జిత్రోఫా వంటివి)
- **MSMEs** : సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా సంస్థలు
- **సూక్ష్మ ఎంటర్‌ప్రైజస్** : రూ. 25 లక్షలు మించని మూలధన పెట్టుబడులతో నిర్వహించు సంస్థలు
- **చిన్న ఎంటర్‌ప్రైజస్** : రూ. 25 లక్షల కంటే ఎక్కువగాను, రూ. 10 కోట్ల కంటే తక్కువగాను, మూలధన పెట్టుబడులతో నిర్వహించు సంస్థలు.

11th_Economics_Telugu_Medium_Chapter-11.indd 244 17-03-2023 12:52:16

నమూనా ప్రశ్నలు

భాగం – అ సరియైన సమాధానమును ఎన్నుకొనుము.

1. ఆరోగ్య సూచిక యందు తమిళనాడు కంటే ముందున్న రాష్ట్రం

అ. కేరళ

ఆ. పంజాబు

ఇ. గుజరాత్

ఈ. పైన చెప్పినవన్నీ

2. లింగ నిష్పత్తి యందు తమిళనాడు స్థానం

అ. మొదటిది

ఆ. రెండవది

ఇ. మూడవది

ఈ. నాలుగవది

3. తమిళనాడులో ఏ వనరు పుష్కలముగా నున్నది.

అ. అడవుల వనరు

ఆ. మానవ వనరు

ఇ. ఖనిజ వనరు

ఈ. పైన చెప్పిన వన్నీ

4. తమిళనాడులో నీటి పారుదల యొక్క ముఖ్య ఆధారం

అ. నదులు ఆ. ట్యాంకులు

ఇ. బావులు ఈ. కాలువలు

5. అల్లిక వస్త్ర ఉత్పత్తి (knitted garment production) ఎక్కడ కేంద్రీకృతమై ఉన్నది.

అ. కోయంబత్తూరు

ఆ. తిరుప్పూరు

ఇ. ఈరోడ్

ఈ. కరూర్

6. క్రింది వానిలో ఏది తప్పుగా జతపరచియున్నది?

అ. తమిళనాడు ముఖద్వారము – తూత్తుకుడి

ఆ. గృహ వస్త్రాల నగరం – ఈరోడ్

ఇ. స్టీల్ నగరం – సేలం

ఈ. పంపుల నగరం – కోయంబత్తూరు

7. క్రింది వాటిలో ఏ నగరంలో అంతర్జాతీయ విమానాశ్రయం లేదు?

అ. మధురై

ఆ. తిరుచిరాపల్లి

ఇ. పరమకుడి

ఈ. కోయంబత్తూరు

8. క్రింది వానిలో తమిళనాడు ఏ పంట ఉత్పత్తి నందు అగ్రగణ్యంగా లేదు

అ. అరటి

ఆ. కొబ్బరి

ఇ. తోటల పెంపకం

ఈ. ఏలకలు

9. ఏ పంట సాగుకోసం భూమిని ఎక్కువగా ఉపయోగించబడుతుంది

అ. వరి

ఆ. చెఱకు

ఇ. వేరుశెనగ

ఈ. కొబ్బరి

10. అక్షరాస్యత నందు తమిళనాడు స్థానం

అ. రెండవ

ఆ. నాలుగవ

ఇ. ఆరవ

ఈ. ఎనిమిదవ

11. MSMEs లు దాఖలు చేసిన పెట్టుబడి ప్రతిపాదనలో తమిళనాడు స్థానం

అ. I ఆ. II

ఇ. III ఈ. IV

11th_Economics_Telugu_Medium_Chapter-11.indd 245 17-03-2023 12:52:17

12. తమిళనాడు నందు ఏ జిల్లాలో అధిక లింగ నిష్పత్తి కలదు?

అ. నాగపట్టణము

ఆ. నీలగిరి

ఇ. తిరుచిరాపల్లి

ఈ. తంజావూరు

13. ఏ జిల్లాలో పిల్లల లింగ నిష్పత్తి తక్కువగా ఉన్నది

అ. మధురై ఆ. తేని

ఇ. అరియలూరు ఈ. కడలూరు

14. ఏ కేంద్రపాలితము నందు లింగ నిష్పత్తి అధికముగానున్నది.

అ. చండీఘర్

ఆ. పాండిచ్చేరి

ఇ. లక్షదీవులు

ఈ. అండమాన్ నికోబార్ దీవులు

15. తమిళనాడు రాష్ట్ర మొత్త జాతీయ ఉత్పత్తి (GSDP) నందు అధిక భాగస్వామ్యము పొందునది

అ. వ్యవసాయము

ఆ. పరిశ్రమలు

ఇ. గనులు

ఈ. సేవలు

16. మానవ అభివృద్ధి సూచిక నందు తమిళనాడు స్థానం

అ. రెండవ ఆ. నాలుగవ

ఇ. ఆరవ ఈ. మూడవ

17. SPIC ను ఈ క్రింది వాటిలో ఎక్కడ స్థాపించబడియున్నది

అ. చెన్నై

ఆ. మధురై

ఇ. తూత్తుకుడి

ఈ. పుదుక్కోట్టై

18. TICEL పార్క్ దేనికి సంబంధించినది

అ. రబ్బర్ పార్క్

ఆ. టెక్స్‌టైల్ పార్క్

ఇ. ఆహార పార్క్

ఈ. బయో పార్క్

19. భారతదేశ వ్యాప్తంగా సిమెంటు ఉత్పత్తి నందు తమిళనాడు స్థానం

అ. మూడవ

ఆ. నాలుగవ

ఇ. మొదటి

ఈ. రెండవ

20. దక్షిణ రైల్వే యొక్క ప్రధాన కార్యాలయం ఉన్న చోటు

అ. తిరుచిరాపల్లి

ఆ. చెన్నై

ఇ. మధురై

ఈ. కోయంబత్తూరు

సమాధానాలు (భాగం - అ)

1	2	3	4	5	6	7	8	9	10
ఇ	ఇ	ఆ	ఇ	ఆ	ఆ	ఇ	ఈ	అ	ఈ
11	**12**	**13**	**14**	**15**	**16**	**17**	**18**	**19**	**20**
అ	ఆ	ఇ	ఆ	ఈ	ఈ	ఇ	ఈ	అ	ఆ

11th_Economics_Telugu_Medium_Chapter-11.indd 246 17-03-2023 12:52:17

భాగం – ఆ ఈ క్రింది ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యములలో సమాధానములు వ్రాయుము

21. ఏదేని అనుకూలమైన లింగ నిష్పత్తి గల రెండు జిల్లాలు వాటి నిష్పత్తిని వ్రాయండి
22. GSDP ని నిర్వచింపుము
23. తమిళనాడుకు అనుకూలించిన ఏదేని నాలుగు ఆహార పంటల పేర్లను వ్రాయుము
24. తమిళనాడులో గల ముఖ్య ఓడరేవులేవి?
25. వారసత్వ పర్యాటకము (heritage tourism) అనగానేమి?
26. తమిళనాడు నందు గల అణువిద్యుత్ కేంద్రాలేవి?
27. మైక్రో పరిశ్రమ (Micro industry) ని నిర్వచింపుము

భాగం – ఇ ఈ క్రింది ప్రశ్నలకు సమాధానమును ఒక పేరాలో వ్రాయుము

28. తమిళనాడులో గల ఖనిజ సంపదను గూర్చి వ్రాయుము.
29. తమిళనాడు నందు GSDP గూర్చి వివరించుము
30. తమిళనాడు నందు వస్త్ర పరిశ్రమ అభివృద్ధిని వివరించుము
31. తమిళనాడు మరియు భారతదేశపు నందు ఏదేని రెండు ఆహారపు పంటల ఉత్పాదకను పోల్చుము
32. పర్యాటక (tourism) అభివృద్ధికి గల అవకాశాలను వివరించండి.
33. తమిళనాడులో గల పునరుత్పాదక శక్తి వనరులేవి?
34. తమిళనాడు నందు వైద్య రంగము పని తీరును వివరించుము

భాగం – ఈ ఈ క్రింది ప్రశ్నలకు ఒక పేజీలో సమాధానములు వ్రాయుము

35. జనాభా యొక్క గుణాత్మక అంశాలను వివరించండి?
36. తమిళనాడులో వివిధ శక్తి వనరులను వివరించండి
37. తమిళనాడులో ప్రజా రవాణా వ్యవస్థను వివరించండి

కార్యాచరణ

1. మీ సమీప గ్రామాన్ని సందర్శించండి. పంటల ఉత్పత్తుల గురించి, నీటి పారుదల వనరుల గురించి, రైతుల జీవన స్థితిని గూర్చి అక్కడికక్కడే అధ్యయనం చేయండి.

సంప్రదింపు గ్రంథాలు

1. A. G. Leonard - **Tamil Nadu Economy** – 2006, Laxmi Publications
2. V. Rajalakshmi - **Tamil Nadu Economy** – 1 Jun 2002, BPI (India) PVT Ltd

https://www.ibef.org/states/tamil-nadu.aspx

https://www.quora.com/Can-Tamil-Nadu-become-the-biggest-economy-in-India

https://www.indiatoday.in › India

statisticstimes.com/economy/economy-of-tamil-nadu.php

11th_Economics_Telugu_Medium_Chapter-11.indd 247 17-03-2023 12:52:17

అధ్యాయము

12 ఆర్థికశాస్త్రమునందు గణిత పద్ధతులు

(Mathematical Methods for Economics)

అరుదైన పలు విభిన్న కళల యందు ఆరిదేరినవారే ఆర్థిక వేత్త. అతడు గణితం, చరిత్ర, రాజకీయం, తత్వశాస్త్రం మొదలైన రంగంలోను ప్రావీణ్యం పొందియుండును.

-జె.ఎం.కీన్స్

అభ్యసన లక్ష్యాలు

1. ఆర్థికశాస్త్రమునకు గణితశాస్త్ర అవసరమును అర్థము చేసుకొనుట.
2. గణిత పద్ధతుల పరిజ్ఞానాన్ని వివరణాత్మక ఆర్థికశాస్త్రములోనే కాకుండా, పరిమాణాత్మక ఆర్థికశాస్త్రములో కూడా స్వీయ వ్యక్తీకరణకు అనుగుణముగా తెలుసుకొనుట.

12.1 పరిచయం (Introduction)

ఆర్థిక విశ్లేషణ అనునది ఒక క్రమమైన విధానం: (అ) అరుదైన వనరుల వాంఛనీయ వినియోగాన్ని నిర్ణయించుట మరియు (ఆ) అందుబాటులో ఉన్న ప్రత్యామ్నాయాలను ఎన్నుకొనుట మరియు ఒక నిర్ధిష్ట లక్ష్యాన్ని సాధించుటకు ఉత్తమమైన ప్రత్యామ్నాయాన్ని ఎంచుకొనుట. ఆర్థిక విశ్లేషణ లక్ష్యాలను సాధించుటకు గణిత పద్ధతులు సహాయపడును.

12.1.1 గణిత శాస్త్రాన్ని ఎందుకు అధ్యయనం చేయాలి? (Why Study Mathematics?)

ఆర్థిక శాస్త్రం అనే పాఠ్యాంశము, వినియోగం, ఉత్పత్తి, పంపిణీ మరియు విధాన రూపకల్పనలో అనేక పరిమాణాత్మక చలరాశులు మరియు ఫలములతో వ్యవహరిస్తుంది. అందువలన, గణిత పద్ధతులు ఆర్థిక వేత్తలకు పరిమాణాత్మక చలరాశులను మెరుగైన పద్ధతిలో ఉపయోగించుటకు మరియు ఖచ్చితమైన ఫలితాలను పొందుటకు సహాయపడును.

సుదీర్ఘమైన మరియు వివరణాత్మక ఆర్థిక విషయాలను స్పష్టముగా మరియు సులభముగా అవగాహన చేసుకొనుటకు సాధారణ సంకేతాలతో గణిత పద్ధతులను స్పష్టముగా మరియు సులభముగా అమర్చబడియున్నవి.

ఉదాహరణకు: మహోన్నతర పాఠశాలలో వేనా ధర పూజ్యం అయినప్పుడు ఒక నిర్ధిష్ట వ్యవధిలో అవసరమైన పెన్నుల సంఖ్య 200, పెన్నుల ధర ఒక్కొక్క రూపాయిగా పెరిగినప్పుడు, దాని డిమాండు 10 కి తగ్గుతుంది.

ఇది గణిత రూపంలో $Q = 200 - 10\ P$ గా వ్యక్తీకరించబడినది. ఇచ్చట Q అనునది అవసరమైన పరిమాణం. మరియు P అనునది ధర. అందువలన విస్తృత సమాచారము సాధారణ ఫలం (విధులు) మరియు సమీకరణాలతో వ్యక్తీకరించబడుతుంది మరియు వివరించి చెప్పబడుతుంది.

12.1.2 ఆర్థిక శాస్త్రంలో గణిత శాస్త్రం (Mathematics in Economics)



సర్ విలియం పెట్టి
1623-1687

సర్ విలియం పెట్టి రాజకీయ, ఆర్థిక విషయాలను సంఖ్య, బరువు మరియు కొలతలను సూక్ష్మరూపంలో తగ్గించాలని కోరుకున్నట్లు ప్రకటించారు. ఆర్థిక శాస్త్రంలో గణితాన్ని ఉపయోగించిన మొదటి వ్యక్తి ఇతనే. ఆర్థిక సమస్యలకు గణిత పద్ధతిని ప్రయోగించిన మొట్టమొదటి రచయిత ఇటలీకి చెందిగియోవన్నీ సేవా (1711) అగును.

12.1.3 ఆర్థిక శాస్త్రంలో గణిత పద్ధతులు వలన కలిగే లాభాలు (Uses of Mathematical Methods in Economics)

1. గణిత పద్ధతులు ఆర్థిక సమస్యలను మరింత ఖచ్చితమైన రూపంలో ప్రదర్శించడానికి సహాయపడతాయి.
2. గణిత పద్ధతులు ఆర్థిక అంశాలను వివరించడానికి సహాయపడతాయి.
3. గణిత పద్ధతులు ఆర్థిక విశ్లేషణలలో పెద్ద సంఖ్యలో చలరాశులను ఉపయోగించడానికి సహాయపడతాయి.
4. గణిత పద్ధతులు ప్రభుత్వం లేదా ఎవరైనా అమలు చేసే ఏదైనా ఆర్థిక కార్యకలాపాల ప్రభావము, లేదా ఫలితాన్ని లెక్కించడానికి సహాయపడతాయి. దీంతో పాటు అనేకమైన ఇతర ఉపయోగాలు కూడా ఉన్నాయి.



ఆలోచించి చేయుము

- ఆర్థికశాస్త్రం పితామహుడు ఎవరు? అతడు తన రచనలలో గణిత సాధనాలను ఉపయోగించారా? అవును అయితే, జాబితాను తయారు చేయండి.
- మీ రోజువారీ జీవితంలో మీరు ఉపయోగించే గణిత సాధనాలను కనుగొనుము..

12.2 ఫలం (Functions)

12.2.1 నిర్వచనము (Definition)

ఒకటి లేదా అంతకంటే ఎక్కువ సంఖ్యలోని స్వతంత్ర చలరాశుల విలువల ద్వారా ఒక ఆధారిత చలరాశి విలువలో ఏర్పడు ప్రభావాన్ని తెలిపెడి గణిత సంబంధమే 'ఫలములు' (functions) అనబడును.

ఒకే స్వతంత్ర చలరాశి ఉన్న ఫలములు సాధారణ ఏకీకృత వైవిధ్య విధులు (ఫలములు) అంటారు. ఒకదానితో ఒకటి సంబంధము కలిగి ఉంటుంది. ఒకటి కంటే ఎక్కువ స్వతంత్ర చలరాశులున్న విధులను (ఫలం) బహుళ వైవిధ్య విధులను (ఫలంలు) అంటారు. స్వతంత్ర చలరాశి తరుచుగా X చే గుర్తించబడినది. ఆధారిత చలరాశి తరచుగా Y చే గుర్తించబడినది. ఉదాహరణకు Y అనునది X యొక్క (విధి) ఫలం, అంటే Y అనునది X పై ఆధారపడి ఉంటుంది లేదా Y యొక్క విలువ X విలువ ద్వారా నిర్ణయించబడుతుంది. గణితశాస్త్ర పరముగా ఇలా వ్రాయగలరు. $Y = f(X)$.

12.2.2 రేఖీయ సమీకరణము (Linear Equation)

రెండు పరిమాణాల మధ్య సంబంధం యొక్క ప్రతిపాధనను సమీకరణము అందురు. ఒక సమీకరణములో స్వతంత్ర చలరాశి యొక్క అతిపెద్ద ఘాతము ఒకటి అయినచో దానిని సరళ సమీకరణము అందురు. ఇటువంటి సమీకరణాలను గ్రాఫులో (రేఖా చిత్రము) గుర్తించినపుడు సరళరేఖలుగా రూపొందును. ఉదాహరణకు $Y = 100 - 10X$.

ఒక సరళ రేఖ గీయుటకు రెండు చలరాశులు కావలెను. అవి X మరియు Y ఇచ్చట X అనునది స్వతంత్ర చలరాశి మరియు Y అనునది ఆధారిత చలరాశి అగును.

X విలువలో ఒక యూనిట్ పెరిగినప్పుడు Y విలువలో సంబంధిత మార్పును రేఖ యొక్క వాలు అందురు. రేఖ యొక్క వాలు ఈ క్రింది సూత్రము ద్వారా పొందవచ్చును.

ఇచ్చట m = వాలు (ఉపాంత మార్పు)

$$m = \frac{Y_2 - Y_1}{X_2 - X_1}, \quad \frac{Y \text{ లో మార్పు}}{X \text{ లో మార్పు}}.$$

ఇచ్చట (X_1, Y_1) మరియు (X_2, Y_2) రెండు స్వేచ్ఛా బిందువులు

రేఖ యొక్క వాలు లేదా ఏటవాలు రేఖలు లంబంగాను మరియు క్షితిజ సమాంతర రేఖలలో మార్పుల నిష్పత్తిని సూచిస్తుంది.

సరళరేఖను నిర్మించటానికి సూత్రము

$$(Y - Y_1) = m(X - X_1)$$

ఇచ్చట రెండు బిందువులు (0, 0) మరియు (X, Y) అయినచో సూత్రము $Y = mX$

ఉదాహరణ 12.1

వరుసగా (X_1, Y_1) మరియు (X_2, Y_2) అనే రెండు బిందువులు (2, 2) మరియు (4, –8) గుండా వెళ్ళే సరళ రేఖ సమీకరణమును కనుగొనుము.

గమనిక: సరళ రేఖను గీయుటకు కనీసము రెండు బిందువులు కావలెను. ఒకే బిందువు గుండా అనేక సరళ రేఖలు వెళ్ళగలవు.

సాధన

ఇచ్చట $X_1 = 2, \quad Y_1 = 2$

$X_2 = 4, \quad Y_2 = -8$

సరళరేఖను నిర్మించుటకు సూత్రము

$$\frac{Y - Y_1}{Y_2 - Y_1} = \frac{X - X_1}{X_2 - X_1}$$

విలువలను ప్రతిక్షేపించగా

$$\frac{Y-2}{-8-2} = \frac{X-2}{4-2}$$

$$\frac{Y-2}{-10} = \frac{X-2}{2}$$

$$2(Y-2) = -10(x-2)$$

$$2Y-4 = -10x+20$$

$$2Y = -10x+24$$

$$\boxed{Y = -5x + 12}$$

ఇచ్చట వాలు – 5 అగును. దీనిని m గా సూచించవచ్చును. Y అంతర్ ఖండము, C = 12. 'C' స్థిరమైన సంఖ్యగా సూచించబడును.

సూత్రము $Y = mX + c$

$Y = 12 - 5X$ ఇక్కడ $X = 0; Y = 12$

ఇక్కడ $Y = 0$; అయిన $X = 12/5 = 2.4$

(సూక్ష్మ ఆర్థిక శాస్త్రములో ఈ రేఖను డిమాండ్ రేఖ అని అందురు)



పటము 12.1

12.2.3 ఆర్థిక శాస్త్రములో అనువర్తనము (Application in Economics)

పై పద్ధతిని ఉపయోగించుట వలన డిమాండు మరియు సరఫరా ఫలంను పొందవచ్చును.

డిమాండు (ఫలం) $Q_d = f(P_x)$, ఇచ్చట Q_d అనునది ఒక వస్తువు యొక్క పరిమాణ డిమాండును మరియు P_x అనునది ఆ వస్తువు యొక్క ధరను గుర్తించును.

సరఫరా ఫలం $Q_s = f(P_x)$, ఇచ్చట Q_s అనునది ఒక వస్తువును సరఫరా చేసిన పరిమాణము మరియు P_x అనునది ఆ వస్తువు యొక్క ధరను గుర్తించును.

ఉదాహరణ 12.1 లో $Y = -5X + 12$ అను సమీకరణముగా నున్నది. ఇది ఒక సరళ ఫలం అగును. ఇచ్చట వాలు ఋణాత్మకముగా నున్నందున దీనిని డిమాండు ఫలము అనవచ్చును.

డిమాండ్ రేఖ



పటము 12.2

సప్లై రేఖ



పటము 12.3

డిమాండు ఫలంలో ధర మరియు పరిమాణము ఋణాత్మకముగా ఉన్నందున $Q_d = 12-5X$ లేదా $Q_d = 12-5P$ ఇచ్చట P = 2, అయిన $Q_d = 2$ అగును.

ఇక్కడ P ని 0 అని అనుకొన్న యెడల ఈ సమీకరణములో 12 మాత్రమే మిగులుతుంది. దీనిని అంతరఖండము లేక స్థిర సంఖ్య అని అందురు. ఇచ్చట $P = 0$ మరియు $Q_d = 12$.

మార్షల్ విశ్లేషణలో ద్రవ్య విలువను Y అక్షములోను మరియు భౌతిక యూనిట్లను X అక్షములోను గుర్తించారు. దాని ప్రకారము ధరను Y అక్షములోను మరియు డిమాండు పరిమాణమును X అక్షములో కొలుస్తారు.

ఉదాహరణ 12.2

ఒక వస్తువు ధర రూ. 5 లేక అంతకన్నా తక్కువ ఉన్నప్పుడు సరఫరా చేయబడిన పరిమాణము సున్నాగా ఉండును. ధర రూ. 5 కంటే ఒక్కొక్క రూపాయి 10 యూనిట్లు స్థిరమైన రేటుతో పెరుగును. ఒక వస్తువు యొక్క సరఫరా (ఫలమును) కనుగొనుము.

సాధన

సరఫరా ఫలము (సరళరేఖ) నిర్మించడానికి కనీసం రెండు బిందువులు కావలెను. ధర రూ. 5 గా ఉన్నప్పుడు సరఫరా పరిమాణం పూజ్యం నుండి సరఫరా ఫలం మొదటి బిందువు లభించును. ఆ బిందువు (0, 5) అగును.

ధర ఒక్కొక్క ఒక రూపాయి అధిమగుచున్నప్పుడు సరఫరా 10 యూనిట్లు అధికమగు వాదన నుండి సరఫరా ఫలం యొక్క రెండవ మరియు మూడవ బిందువులు లభించుచున్నది. అవి (10, 6) మరియు (20, 7) అగును.

> p = 5 అయిన సరఫరా పూజ్యం అగును. p = 6 అయిన సరఫరా 10 అగును. p విలువ 5 కన్నా తక్కువ ఉన్నప్పుడు, అనగా 4 అనుకొనుము అప్పుడు సరఫరా 10 అగును. ఇది గణిత శాస్త్రములో మాత్రమే సాధ్యమగును. కానీ ఇది ఆర్థిక శాస్త్రములో అర్థరహితము. సాధారణముగా సరఫరా రేఖ ఆది బిందువు నుండి ప్రారంభమగును. ధర పూజ్యమైనప్పుడు సరఫరా కూడా పూజ్యమగును.

(10,6)మరియు (20,7) అను రెండు బిందువులను కలుపు సరళరేఖ సమీకరణము క్రింద ఇవ్వబడడియున్నది.

$$\frac{Y-Y_1}{Y_2-Y_1} = \frac{X-X_1}{X_2-X_1}$$

(x_1, y_1) మరియు (x_2, y_2) విలువలను (10, 6) మరియు (20, 7) లను పై సమీకరణములో ప్రతిక్షేపించగా

$$\frac{Y-6}{7-6} = \frac{X-10}{20-10}$$

$$\frac{Y-6}{1} = \frac{X-10}{10}$$



పటము 12.4

కావున $$Y-6=\frac{X-10}{10}$$

$$10(Y-6)=X-10$$

$$10Y-60=X-10$$

$$10Y-60+10=X$$

$$10Y-50=X$$

$$-X=-10Y+50$$

రెండు వైపులా మైనస్ (–) తో గుణించగా

$$X=-50+10Y$$ లభించును.

ఇచ్చట X సరఫరా పరిమాణము మరియు Y ధర అగును.

కావున $X=10P-50$ (లేదా)

$$\boxed{X=-50+10P}$$

ఇక్కడ ధర పూజ్యం అయిన $Q=-50$ మరియు $Q=0$ అయిన $P=5$

గమనిక: 'P' యొక్క గుణకము – (మైనస్) అయిన దానిని డిమాండు ఫలం అందురు.

'P' యొక్క గుణకము + (ప్లస్) అయిన దానిని సరఫరా ఫలం అందురు.

12.2.4 సమతుల్యము (Equilibrium)

డిమాండు రేఖ మరియు సరఫరా రేఖ యొక్క ఖండన బిందువును సమతుల్యము అందురు. రెండు సమీకరణాలను సాధన చేయుట ద్వారా సమతుల్యపు బిందువు లభించును. రెండు సమీకరణములను సాధన చేయుట ద్వారా తెలియనటు వంటి రెండు విలువలను పొందవచ్చును. సమతుల్యపు బిందువు వద్ద డిమాండు సరఫరా సమముగా ఉండును.

(ఇవి ఊహాత్మక ఉదాహరణలు)

$$100-10P=50+10P$$

$$100-50=20P$$

$$50=20P$$

$$\frac{50}{20}=P$$

$$P=2.5$$

ఇచ్చట $P=2.5$,

అయిన డిమాండు $=100-10(2.5)$

$=75$

ఇచ్చట $P=2.5$, అయిన సరఫరా $=50+10(2.5)$

$=75$

ఉదాహరణ 12.3

ఈ క్రింది డిమాండు మరియు సరఫరా ఫలంలను క్రమముగా $Qd=100-5P$ మరియు $Q_s=5P$ అయిన, దీనిని ఉపయోగించి సమతుల్యపు ధర మరియు పరిమాణమును కనుగొనుము.

సాధన



పటము 12.5

సమతుల్యతను సాధించినప్పుడు,

$$Q_s=Q_d$$

$$5P=100-5P$$

$$10P=100$$

$$P=10$$

ఇచ్చట $P=10$ ని సరఫరా ఫలంలో ప్రతిక్షేపించగా

$$Q_s=5P=5\times10=50$$

P = 10ని డిమాండు ఫలంలో ప్రతిక్షేపించగా

$Q_d = 100 - 5\ P = 100 - 5(10) = 50$

కావున

$P = 10, Q_d = 50,$ మరియు $Qs = 50.$

ధర ₹10 గా ఉన్నప్పుడు డిమాండు పరిమాణము మరియు సరఫరా రెండును 50 యూనిట్ల వద్ద సమానముగానున్నవి.

ఉదాహరణ 12.4

మార్కెట్ డిమాండ్ వక్రరేఖ $D = 50 - 5P$ గా ఇవ్వబడినది. వస్తువును ఎవరు కొనలేని గరిష్ట ధరను కనుగొనుము.

సాధన



పటము 12.6

ఇచ్చినవి

$Q_d = 50 - 5P$

$5P = 50 - Q_d$

$5P = 50$ ఇచ్చట Q_d is zero.

$$P = \frac{50}{5}$$

$P = 10$ అయిన డిమాండు పూజ్యం

ఇచ్చట $P = 10$ అయిన ఈ గరిష్ట ధరను మించి ఎవరూ ఈ వస్తువును కొనలేరు.

ఉదాహరణ 12.5

పాలకు డిమాండు ఈ క్రింద ఇవ్వబడినది

ధర (Y)	1	2	3
డిమాండు (X)	100	50	0

సరళ డిమాండు ఫలంను మరియు వాలును కనుగొనుము.

సాధన



పటము 12.7

రెండు బిందువులను (100, 1) మరియు (50, 2) ను కలిపే డిమాండు ఫలం యొక్క సమీకరణము వరుసగా (x_1, y_1) మరియు (x_2, y_2).

సూత్రము $\dfrac{Y - Y_1}{Y_2 - Y_1} = \dfrac{X - X_1}{X_2 - X_1}$

$$\frac{Y-1}{2-1} = \frac{X-100}{50-100}$$

$$\frac{Y-1}{1} = \frac{X-100}{-50}$$

$$-50\ (Y - 1) = 1\ (X - 100)$$

$$-50Y + 50 = X - 100$$

$$-50Y + 50 + 100 = X$$

$$-50Y + 150 = X$$

$$X = 150 - 50Y$$

కావున, డిమాండు ఫలం

$Q_d = 150 - 50P$ మరియు వాలు $m = -50$

ఆలోచించి చేయుము



మీ ప్రాంతములో నీటి నిర్వహణ గురించి ఆలోచించుము

మీ వీధిలో నీటి కొరకు డిమాండు ఫలంను మరియు అన్ని ప్రయోజనముల కొరకు లీటరులలో రోజువారి మొత్తము డిమాండును కనుగొనుటకు ప్రయత్నించుము.

12.3 మాత్రికలు (Matrices)

12.3.1 మాత్రికలు (Matrices)

మాత్రిక ఏకవచనము అయితే మాత్రికలు బహువచనము మాత్రిక అనునది దీర్ఘచతురస్రాకార సంఖ్యలు సంఖ్య. ఇది క్రమముగా కుండలీకరణములోని స్థితిజ సమాంతర వరుసలు (rows) మరియు నిలువు (coloumns) వరుసలలో అమర్చబడి ఉంటుంది. మాత్రికలో స్థితిజ సమాంతర వరుసలు మరియు నిలువు వరుసల సంఖ్య సమానముగా ఉన్న యెడల దానిని చతురస్ర (చదరపు) మాత్రిక అని అందురు.

12.3.2 నిర్ణయకాలు (Determinants)

ప్రతి చతురస్రపు మాత్రికకు ఒక నిర్ణయాధికారి ఉంటుంది. ఈ నిర్ణయాధికారి నిలువ వరుసలను జతచేయడము ద్వారా సంబంధిత మాత్రిక యొక్క ఒకే మూలకాలను స్థితిజ సమాంతర వరుసలు మరియు నిలువు వరుసలుగా అమర్చబడియున్నవి.

ఉదాహరణకు,

$\begin{pmatrix} 1 & 3 & 5 \\ 6 & 2 & 4 \\ 7 & 8 & 9 \end{pmatrix}$ ఇది 3×3 తరగతిగా గల చతురస్ర మాత్రిక

$\begin{vmatrix} 1 & 3 & 5 \\ 6 & 2 & 4 \\ 7 & 8 & 9 \end{vmatrix}$ ఇది నిర్ణాయకం

$\begin{pmatrix} 2 & 3 \\ 5 & 7 \end{pmatrix}$ ఇది 2×2 తరగతిగా గల చతురస్ర మాత్రిక

$\begin{vmatrix} 2 & 3 \\ 5 & 7 \end{vmatrix}$ ఇది ఒక నిర్ణాయకం

సాధారణముగా $A = \begin{pmatrix} a_{11} & a_{12} & a_{13} \\ a_{21} & a_{22} & a_{23} \\ a_{31} & a_{32} & a_{33} \end{pmatrix}$ ఇది ఒక మాత్రిక,

అయినచో $\begin{vmatrix} a_{11} & a_{12} & a_{13} \\ a_{21} & a_{22} & a_{23} \\ a_{31} & a_{32} & a_{33} \end{vmatrix}$ ఇది మాత్రిక యొక్క నిర్ణాయకం దీనిని $|A|$ గా వ్రాయవచ్చును.

నిర్ణాయకవిలువ ఒకేసంఖ్యగావ్యక్తీకరించబడుతుంది.

2×2 మాత్రిక కొరకు నిర్ణాయక విలువ యొక్క లెక్కింపు క్రింద ఇవ్వబడినది.

$|A| = \begin{vmatrix} a_1 & b_1 \\ a_2 & b_2 \end{vmatrix}$ అయిన $|A| = a_1b_2 - a_2b_1$

3×3 మాత్రిక కొరకు నిర్ణాయక విలువ యొక్క లెక్కింపు క్రింద ఇవ్వబడినది.

$$\begin{vmatrix} a_1 & b_1 & c_1 \\ a_2 & b_2 & c_2 \\ a_3 & b_3 & c_3 \end{vmatrix} = a_1 \begin{vmatrix} b_2 & c_2 \\ b_3 & c_3 \end{vmatrix} - b_1 \begin{vmatrix} a_2 & c_2 \\ a_3 & c_3 \end{vmatrix} + c_1 \begin{vmatrix} a_2 & b_2 \\ a_3 & b_3 \end{vmatrix}$$

$$= a_1(b_2c_3 - b_3c_2) - b_1(a_2c_3 - a_3c_2) + c_1(a_2b_3 - a_3b_2)$$

ఉదాహరణ 12.6

ఈ క్రింది మాత్రికకు నిర్ణాయక విలువను కనుగొనుము $A = \begin{pmatrix} 3 & 4 \\ 10 & -2 \end{pmatrix}$

సాధన

ఇచ్చిన మాత్రిక $A = \begin{pmatrix} 3 & 4 \\ 10 & -2 \end{pmatrix}$ అయిన

నిర్ణాయకము $|A| = \begin{vmatrix} 3 & 4 \\ 10 & -2 \end{vmatrix} = 3(-2) - 10(4)$

$= -6 - 40$ ఇచ్చట నిర్ణాయకము విలువ $= -46$

ఉదాహరణ 12.7

ఈ మాత్రిక యొక్క నిర్ణాయకము విలువను కనుగొనుము

$$A = \begin{pmatrix} 3 & 4 & 7 \\ 2 & 1 & 3 \\ 7 & 2 & 1 \end{pmatrix}$$

సాధన

ఇచ్చిన మాత్రిక యొక్క నిర్ణాయకము

$$|A| = \begin{vmatrix} 3 & 4 & 7 \\ 2 & 1 & 3 \\ 7 & 2 & 1 \end{vmatrix} = 3\begin{vmatrix} 1 & 3 \\ 2 & 1 \end{vmatrix} - 4\begin{vmatrix} 2 & 3 \\ 7 & 1 \end{vmatrix} + 7\begin{vmatrix} 2 & 1 \\ 7 & 2 \end{vmatrix}$$

$$= 3\,(1-6) - 4\,(2-21) + 7\,(4-7)$$

$$= 3\,(-5) - 4\,(-19) + 7\,(-3)$$

$$= -15 + 76 - 21$$

$$\boxed{|A| = 40}$$

నిర్ణాయకము విలువ = 40.

12.3.3 క్రామెర్స్ నియమము (Cramer's Rule)



జి.క్రామర్
(1704-1752)

n చలరాశులు మరియు **n** సమీకరణాలతో గల సరళ సమీకరణాల వ్యవస్థలకు క్రామర్ నియమము పరిష్కారాన్ని ఇస్తుంది. ఇది తెలియనటువంటి అనేక సమీకరణాలతో సరళ సమీకరణాల వ్యవస్థకు ఏకైక పరిష్కారాన్ని కనుగొనుటకు తోడ్పడును.

ఇచ్చినటు వంటి సమీకరణాలు

$$a_{11}x + a_{12}y + a_{13}z = b_1$$

$$a_{21}x + a_{22}y + a_{23}z = b_2$$

$$a_{31}x + a_{32}y + a_{33}z = b_3$$

కావున

$$x = \frac{\Delta x}{\Delta},\quad y = \frac{\Delta y}{\Delta},\quad z = \frac{\Delta z}{\Delta}$$

ఇచ్చట, $\Delta = \begin{vmatrix} a_{11} & a_{12} & a_{13} \\ a_{21} & a_{22} & a_{23} \\ a_{31} & a_{32} & a_{33} \end{vmatrix}$

$$\Delta_x = \begin{vmatrix} b_1 & a_{12} & a_{13} \\ b_2 & a_{22} & a_{23} \\ b_3 & a_{32} & a_{33} \end{vmatrix}, \Delta_y = \begin{vmatrix} a_{11} & b_1 & a_{13} \\ a_{21} & b_2 & a_{23} \\ a_{31} & b_3 & a_{33} \end{vmatrix},$$

$$\Delta z = \begin{vmatrix} a_{11} & a_{12} & b_1 \\ a_{21} & a_{22} & b_2 \\ a_{31} & a_{32} & b_3 \end{vmatrix}$$

ప్రత్యేక గమనిక

ప్రత్యేక గమనిక: నిర్ణాయకము $\Delta = 0$ అయితే దీనికి పరిష్కారము లేదు.

ఉదాహరణ 12.8

$x + 3y = 1$ మరియు $3x - 2y = 14$ అను సమీకరణములను క్రామెర్స్ నియమమును ఉపయోగించి x మరియు y విలువలను కనుగొనుము.

సాధన

ఇచ్చినటువంటి సమీకరణములు

$$x + 3y = 1$$
$$3x - 2y = 14$$

పై సమీకరణములు మాత్రిక రూపములో:

$$\begin{pmatrix} 1 & 3 \\ 3 & -2 \end{pmatrix}\begin{pmatrix} x \\ y \end{pmatrix} = \begin{pmatrix} 1 \\ 14 \end{pmatrix}$$

Δ ను లెక్కించగా, $\Delta = \begin{vmatrix} 1 & 3 \\ 3 & -2 \end{vmatrix}$

$$= -2 - 9$$
$$= -11$$

$\Delta \neq 0$, కాబట్టి పరిష్కారము ఉన్నది.

$$\Delta_x = \begin{vmatrix} 1 & 3 \\ 14 & -2 \end{vmatrix} = -2 - 42 = -44$$

$$\Delta_y = \begin{vmatrix} 1 & 1 \\ 3 & 14 \end{vmatrix} = 14 - 3 = 11$$

కావున $x = \frac{\Delta x}{\Delta} = \frac{-44}{-11} = 4$, $y = \frac{\Delta y}{\Delta} = \frac{11}{-11} = -1$

$\therefore x = 4$ మరియు $y = -1$

సమాధానమమును సరిచూచుట:

x మరియు y విలువలను సమీకరణములలో ప్రతిక్షేపించగా

$4 + 3(-1) = 1,$

$3(4) - 2(-1) = 14$

ఉదాహరణ 12.9

ఈ క్రింది సమీకరణముల వ్యవస్థకు సమాధానమును కనుగొనుము

$$5x_1 + 3x_2 = 30$$

$$6x_1 - 2x_2 = 8$$

సాధన

పై సమీకరణములకు గుణకము మరియు స్థిర సంఖ్యలను క్రింద ఇవ్వబడినది.

$$\Delta = \begin{vmatrix} 5 & 3 \\ 6 & -2 \end{vmatrix} = -10 - 18 = -28$$

$$\Delta x_1 = \begin{vmatrix} 30 & 3 \\ 8 & -2 \end{vmatrix} = -60 - 24 = -84$$

$$\Delta x_2 = \begin{vmatrix} 5 & 30 \\ 6 & 8 \end{vmatrix} = +40 - 180 = -140$$

$$\therefore x_1 = \frac{\Delta x_1}{\Delta} = \frac{-84}{-28} = 3$$

$$x_2 = \frac{\Delta x_2}{\Delta} = \frac{-140}{-28} = 5$$

$\therefore x_1 = 3,$ మరియు $x_2 = 5$

ఉదాహరణ 12.10

ఈ క్రింది సమీకరణ వ్యవస్థకు సమాధానమిమ్ము

$$7x_1 - x_2 - x_3 = 0$$

$$10x_1 - 2x_2 + x_3 = 8$$

$$6x_1 + 3x_2 - 2x_3 = 7$$

సాధన

ఇచ్చిన సమీకరణములను మాత్రిక రూపములో వ్రాసినచో

$$\begin{bmatrix} 7 & -1 & -1 \\ 10 & -2 & 1 \\ 6 & 3 & -2 \end{bmatrix} \begin{bmatrix} x_1 \\ x_2 \\ x_3 \end{bmatrix} = \begin{bmatrix} 0 \\ 8 \\ 7 \end{bmatrix}$$

$$\Delta = \begin{vmatrix} 7 & -1 & -1 \\ 10 & -2 & +1 \\ 6 & 3 & -2 \end{vmatrix}$$

$$= 7(4-3) - (-1)(-20-6) + (-1)(30+12)$$

$$= 7(1) + 1(-26) - 1(42)$$

$$= 7 - 26 - 42 = -61$$

$$\Delta x_1 = = \begin{vmatrix} 0 & -1 & -1 \\ 8 & -2 & 1 \\ 7 & 3 & -2 \end{vmatrix}$$

$$= 0(4-3) - (-1)(-16-7) + (-1)(24+14)$$

$$= 0 + 1(-23) - 1(38)$$

$$= -23 - 38 = -61$$

$$\Delta x_2 = = \begin{vmatrix} 7 & 0 & -1 \\ 10 & 8 & 1 \\ 6 & 7 & -2 \end{vmatrix}$$

$$= 7(-16-7) - 0(-20-6) + (-1)(70-48)$$

$$= 7(-23) + 0 - 1(22)$$

$$= -161 - 22 = -183$$

$$\Delta x_3 = = \begin{vmatrix} 7 & -1 & 0 \\ 10 & -2 & 8 \\ 6 & 3 & 7 \end{vmatrix}$$

$$= 7(-14-24) - (-1)(70-48) + 0(30+12)$$

$$= 7(-38) + 1(22) + 0$$

$$= -266 + 22 = -244$$

$$x_1 = \frac{\Delta x_1}{\Delta} = \frac{-61}{-61} = 1$$

$$x_2 = \frac{\Delta x_2}{\Delta} = \frac{-183}{-61} = 3$$

$$x_3 = \frac{\Delta x_3}{\Delta} = \frac{-244}{-61} = 4$$

12.3.4 ఆర్థిక శాస్త్రములో అనువర్తనాలు (Application in Economics)

ఉదాహరణ 12.11

అన్ను 2 పెన్నులు, 3 పెన్సిల్స్ మరియు 1 నోటు పుస్తకము కొన్నారు. బరాకాత్ 4 పెన్నులు, 3 పెన్సిల్స్ మరియు 2 నోటు పుస్తకములు కొన్నారు ఛార్లెస్ 2 పెన్నులు, 5 పెన్సిల్స్ మరియు 3 నోటు పుస్తకములు కొన్నారు. వారు క్రమముగా ₹32, ₹52 మరియు ₹60 ఖర్చు చేశారు. అయినచో పెన్ను, పెన్సిల్ మరియు నోటు పుస్తకములకు వారు చెల్లించిన ధరను కనుగొనుము.

సాధన

ఇక్కడ ఒక పెన్ను ధర x పెన్సిల్ ధర y మరియు ఒక నోటు పుస్తకము ధర z అనుకొందుము.

సమీకరణములలో:

$2x + 3y + 1z = 32,$

$4x + 3y + 2z = 52,$

$2x + 5y + 3z = 60$

మాత్రిక రూపములో

$$\begin{bmatrix} 2 & 3 & 1 \\ 4 & 3 & 2 \\ 2 & 5 & 3 \end{bmatrix} \begin{bmatrix} x \\ y \\ z \end{bmatrix} = \begin{bmatrix} 32 \\ 52 \\ 60 \end{bmatrix}$$

$$\begin{aligned} \Delta &= 2(9-10) - 3(12-4) + 1(20-6) \\ &= 2(-1) - 3(8) + 1(14) \\ &= -2 - 24 + 14 = -12 \end{aligned}$$

Δ_xను కనుగొనుము

$$\Delta_x = \begin{vmatrix} 32 & 3 & 1 \\ 52 & 3 & 2 \\ 60 & 5 & 3 \end{vmatrix}$$

$$\begin{aligned} \Delta_x &= 32(9-10) - 3(156-120) + 1(260-180) \\ &= 32(-1) - 3(36) + 1(80) \\ &= -32 - 108 + 80 = -60 \end{aligned}$$

Δ_yను కనుగొనుము

$$\Delta_y = \begin{vmatrix} 2 & 32 & 1 \\ 4 & 52 & 2 \\ 2 & 60 & 3 \end{vmatrix}$$

$$\begin{aligned} \Delta y &= 2(156-120) - 32(12-4) + 1(240-104) \\ &= 2(36) - 32(8) + 1(136) \\ &= 72 - 256 + 136 = -48 \end{aligned}$$

Δ_zను కనుగొనుము

$$\Delta_z = \begin{vmatrix} 2 & 3 & 32 \\ 4 & 3 & 52 \\ 2 & 5 & 60 \end{vmatrix}$$

$$\begin{aligned} \Delta z &= 2(180-260) - 3(240-104) + 32(20-6) \\ &= 2(-80) - 3(136) + 32\ (14) \\ &= -160 - 408 + 448 = -120 \end{aligned}$$

$$x = \frac{-60}{-12} = 5 \quad \text{(ఒక పెన్ను యొక్క ధర)}$$

$$y = \frac{-48}{-12} = 4 \quad \text{(ఒక పెన్సిల్ యొక్క ధర)}$$

$$z = \frac{-120}{-12} = 10 \quad \text{(ఒక నోటు పుస్తకము యొక్క ధర)}$$

సమాధానమును సరిచూచుట:

$2(5)+3(4)+1(10)=32$

$4(5)+3(4)+2(10)=52$

$2(5)+5(4)+3(10)=60$



ఆలోచించి చేయుము

ఫాతిమా ₹49 ఖర్చు చేసి 6 పెన్నులు మరియు 5 పెన్సిల్ కొన్నది రాణి ₹32 ఖర్చుచేసి 3 పెన్నులు మరియు 4 పెన్సిల్స్ కొన్నది. అయిన పెన్ను మరియు పెన్సిల్ ధరను కనుగొనుము

$$\begin{bmatrix} 6 & 5 \\ 3 & 4 \end{bmatrix} \begin{bmatrix} x_1 \\ x_2 \end{bmatrix} = \begin{bmatrix} 49 \\ 32 \end{bmatrix}$$

సాధన: పెన్ను ధర ₹4 మరియు పెన్సిల్ ధర = ₹5

12.4 అవకలన గణితము (DIFFERENTIAL CALCULUS)

12.4.1 అర్థము (Meaning)

గణన విధానము యొక్క ప్రాథమిక కార్యము అవకలనము (differentiation) అగును. ఏదేని ఫలం మార్పు రేటును వివరించడానికి ఉత్పన్నమును ఉపయోగించెదరు. స్వతంత్ర చలరాశులలో ఏర్పడు స్వల్ప మార్పు వలన సున్నాకు దగ్గరగా స్వతంత్ర కాని చలరాశులలో ఏర్పడు మార్పును ఉత్పన్నము (Derivative) అని అందురు.

ఫలం $y = f(x)$

x కు సంబంధించి y ని వేరు చేయడము

$$\frac{d(y)}{dx} = \frac{df(x)}{dx}$$

12.4.2 అవకలనము యొక్క కొన్ని ప్రామాణిక రూపాలు (Some Standard Forms of Differentiation)

(స్థిరాంకము, కూడిక మరియు తీసివేత మాత్రమే)

1. $\frac{d(c)}{dx} = 0$ ఇచ్చట C ఒక స్థిర సంఖ్య

   (x దృశ్య C యొక్క అవకలనము అని చదువవలెను.)

2. $\frac{d(x^n)}{dx} = nx^{n-1}$

3. $\frac{d(x)}{dx} = 1x^{1-1} = 1x^0 = 1$

4. $\frac{d(u+v)}{dx} = \frac{du}{dx} + \frac{dv}{dx}$

5. $\frac{d(u-v)}{dx} = \frac{du}{dx} - \frac{dv}{dx}$

ముఖ్య గమనిక

ఏదైనా సున్నా కాని వాస్తవ సంఖ్య యొక్క ఘాతము పూజ్యం అయినచో దాని విలువ 1.
$x \neq 0$ అయితే $x^0 = 1$

ఉదాహరణ 12.12

$Y = 4$ అయిన $\frac{dy}{dx}$ ను కనుగొనుము

సాధన

$Y = 4$ ఇచ్చట 4 ఒక స్థిర సంఖ్య, స్థిర సంఖ్య యొక్క అవకలనము సున్న (0)

కాబట్టి, $\frac{dy}{dx} = \frac{d(4)}{dx} = 0$

ఉదాహరణ 12.13

x విలువ ఏదైనప్పటికిని ప్రమేయము (ఫలం) $y = 6x^3$ యొక్క వాలును కనుగొనుము?

సాధన

ఇచ్చిన ఫలంను $y = 6x^3$

వాలు $= \frac{dy}{dx}$

$\frac{dy}{dx} = 6(3)x^{3-1} = 18x^2$ x విలువ ఏదైనప్పటికి.

ఉదాహరణ 12.14

x విలువ 10 అయినప్పుడు ప్రమేయము (ఫలం) $y = 5x^4$ యొక్క వాలును కనుగొనుము?

సాధన

ఇచ్చిన ప్రమేయము (ఫలం) $y = 5x^4$

వాలు $= \frac{dy}{dx}$

$\frac{dy}{dx} = 5(4)x^{4-1}$

$= 20x^3$

$x = 10$ అయిన, వాలు $= 20\ (10)^3$

$= 20{,}000,$

$\therefore$ వాలు 20,000.

ఉదాహరణ 12.15

x దృశ్య $Y = 3x^2 + 16x^3$ ప్రమేయమును అవకలనము చేయుము

సాధన

ఇచ్చిన ప్రమేయమును (ఫలం) $Y = 3x^2 + 16x^3$

అవకలనము చేయగా:

$$\frac{dy}{dx} = 3(2)x^{2-1} + 16(3)x^{3-1}$$

$$= 6x^1 + 48x^2$$

$$\therefore \quad \frac{dy}{dx} = 6x + 48x^2$$

ఉదాహరణ 12.16

$Y = 2x^3 - 6x$ అయిన $\frac{dy}{dx}$ ను కనుగొనుము

సాధన

$Y = 2x^3 - 6x$

x దృశ్యతో 'y' ను అవకలనము చేయగా

$$\frac{dy}{dx} = 2(3)x^{3-1} - 6(1)x^{1-1}$$

$$= 6x^2 - 6x^0$$

$$\therefore \quad \frac{dy}{dx} = 6x^2 - 6$$

12.4.3 అవకలన గణితము యొక్క అనువర్తనము (Application of Differential Calculus)

రెండు లేదా అంతకంటే ఎక్కువ చలరాశుల మధ్య సంబంధము ఏర్పడిన, దానిని ఫలములు ద్వారా వివరించవచ్చును. క్రమ ఫలములను (ఫలంలు) మాత్రమే అవకలనము చేయవచ్చును ఉదాహరణకు, క్రింది వాటిని కనుగొనుటకు అవకలన గణన విధానము వర్తించును.

(1) ధరకు సంబంధించి డిమాండు మార్పులో రేటు. (సూక్ష్మ ఆర్థిక శాస్త్రములో)

(2) పెట్టుబడికి సంబంధించి ఆదాయములో మార్పు రేటు. (స్థూల ఆర్థిక శాస్త్రములో)

12.4.4 ఉపాంత భావనలు (Marginal concepts)

ఉపాంత భావన Y యొక్క వైవిధ్యాలకు (X యొక్క ఉపాంతముపై) సంబంధించినది. అనగా, ఇది X లో ఏర్పడు చిన్న వైవిధ్యానికి తగినట్లు Y లో ఏర్పడు అనుగుణమైన వైవిధ్యాలను ఉపాంత భావన అనబడును. (X అనునది స్వతంత్ర చలరాశి మరియు Y అనునది స్వతంత్రం కాని చలరాశి).

12.4.5 ఉపాంత ఉత్పత్తి (Marginal Product)

ఉత్పత్తి కారకం యొక్క ఉపాంత ఉత్పత్తి అనునది ఒక అదనపు యూనిట్ ఉత్పత్తి కారకాన్ని ఉపయోగించుట ద్వారా మొత్తము ఉత్పత్తిలో ఏర్పడు (సంభవించు) అదనపు పరిమాణమగును.

$$MP = d(TP)/dQ = \Delta TP/\Delta Q$$

12.4.6 ఉపాంత ఖర్చు (Marginal Cost)

ఉపాంత ఖర్చు అనునది ఒక యూనిట్ ఉత్పత్తి అధికరించుట వలన మొత్తము వ్యయంలో ఏర్పడునటు వంటి అదనపు వ్యయం అగును.

$$MC = \frac{d(TC)}{dQ} \text{ లేదా } MC = \frac{\Delta(TC)}{\Delta Q}$$

ఇచ్చట ΔTC అనునది మొత్తము వ్యయంలో ఏర్పడునటువంటి మార్పును గుర్తించును. ΔQ అనునది పరిమాణము లేదా ఉత్పత్తిలో ఏర్పడునటువంటి చిన్న మార్పును గుర్తించును. (ఆర్థిక శాస్త్రములో ఒక కార్మికుడు, ఒక ఉత్పత్తి అనునవి చాలా చిన్న యూనిట్లుగా గుర్తించబడుచున్నవి).

ఉదాహరణ 12.17

$TC = 15 + 3Q^2 + 7Q^3$ అనునది మొత్తము వ్యయం ప్రమేయము (ఫలం) గా ఇచ్చిన, ఉపాంత వ్యయం ప్రమేయమును (ఫలం) తెలుపుము?

సాధన

$$TC = 15 + 3Q^2 + 7Q^3$$

$$MC = \frac{d(15)}{dQ} + \frac{d(3Q^2)}{dQ} + \frac{d(7Q^3)}{dQ}$$

$$= 0 + 3(2)Q^{2-1} + 7(3)Q^{3-1}$$

$$MC = 6Q + 21Q^2$$

12.4.7 ఉపాంత రాబడి (Marginal Revenue)

ఒక అదనపు ఉత్పత్తిని అమ్ముట వలన లభించు ఆదాయమును (రాబడిని) ఉపాంత రాబడి అని అందురు. వేరు విధముగా చెప్పవలెననిన, ఉపాంత రాబడి అనునది ఒక యూనిట్ అదనపు వస్తువును అమ్ముట వలన మొత్తము రాబడిలో ఏర్పడు అదనపు రాబడి అగును.

$$MR = \frac{d(TR)}{dQ} \text{ లేదా } \frac{\Delta TR}{\Delta Q}$$

లేదా ఇచ్చట ΔTR అనునది మొత్తము రాబడిలో ఏర్పడు మార్పు మరియు ΔQ అనునది ఉత్పత్తిలో ఏర్పడు మార్పును గుర్తించును.

ఉదాహరణ 12.18

$TR = 50Q - 4Q^2$ అని ఇవ్వబడియున్నది. ఇచ్చట $Q = 3$ అయిన, ఉపాంత రాబడిని కనుగొనుము

సాధన

$TR = 50Q - 4Q^2$

$MR = d(TR)/dQ$

$MR = 50(1)Q^{1-1} - 4(2)Q^{2-1}$

$= 50(1)Q^0 - 8\,Q^1$

$= 50(1) - 8Q \quad (\because Q^0 = 1, Q^1 = Q)$

$MR = 50 - 8Q$

$Q = 3$ అయిన

$\therefore \quad MR = 50 - 8(3) = 26$

ఉదాహరణ 12.19

ఒక ఉత్పత్తిదారుని మొత్తము వ్యయ ఫలం (ప్రమేయము) $TC\ (Q) = Q^3 - 18Q^2 + 91Q + 10$ అగును. ఇచ్చట ఖర్చులు రూపాయలలో ఇవ్వబడినవి. $Q = 3$ అయిన ఉపాంత ఖర్చు (MC) మరియు సగటు చర వ్యయం (AVC) ను కనుగొనుము.

సాధన

ఇచ్చినటు వంటి

$TC(Q) = Q^3 - 18Q^2 + 91Q + 10$

Q సంబంధముతో ఉపాంత వ్యయ ఫలంను కనుగొనుము.

$$MC\ (Q) = \frac{d(TC)}{dQ} = 3Q^{3-1} - 18(2)Q^{2-1} + 91(1)Q^{1-1} + 0$$

$= 3Q^2 - 36Q^1 + 91Q^0 + 0$

$MC\ (Q) = 3Q^2 - 36Q + 91 \quad \therefore (Q^0 = 1)$

ఇచ్చట $Q = 3$ అయిన

$MC(Q) = 3(3^2) - 36(3) + 91$

$= 3(9) - 108 + 91$

$= 27 - 108 + 91$

$= 118 - 108$

$= 10$

సగటు చరవ్యయం కనుగొనుము AVC

$TC(Q) = Q^3 - 18Q^2 + 91Q + 10$ తెలుసును

$TVC\ (Q) = Q^3 - 18Q^2 + 91Q$ ($\therefore$స్థిరమైన విలువ అనునది స్థిర వ్యయము అగును)

$AVC(Q) = TVC(Q)/Q$

$$\boxed{AVC(Q) = Q^2 - 18Q + 91}$$

ఇచ్చట $Q = 3$ అయిన

$AVC(Q) = 3^2 - 18(3) + 9$

$= 9 - 54 + 91$

$= 100 - 54 = 46$

$$\therefore AVC(Q) = \frac{Q^3 - 18Q^2 + 91Q}{Q}$$

$= Q^2 - 18Q + 91$

గమనిక: స్థిర వ్యయం = 10

సగటు స్థిర వ్యయం $= \frac{10}{Q}$.

$$\text{సగటు వ్యయం} = \frac{Q^3 - 18Q^2 + 91Q + 10}{Q}$$

$$= Q^2 - 18Q + 91 + \frac{10}{Q}$$

కావున సగటు వ్యయం = AVC + AFC

$AC = AVC + AFC$

$$AC = \frac{TC}{Q}$$

ఉదాహరణ 12.20

ఒక వస్తువును ఉత్పత్తి చేయుటకు ఉత్పత్తిదారుడు ప్రతినెల మొత్తము వ్యయం ఈ విధముగా అంచనా వేశాడు. అది $TC(Q) = 128 + 60Q$ అయిన ఉపాంత వ్యయమును, సగటు వ్యయము, స్థిర వ్యయము, చర వ్యయము, సగటు స్థిర వ్యయము మరియు సగటు చర వ్యయమును కనుగొనుము?

సాధన

$TC(Q) = 128 + 60Q + 8Q^2$ అని ఇవ్వబడియున్నది

TC = స్థిర వ్యయము + చర వ్యయము అని మనకు తెలియును

$$MC(Q) = \frac{d(TC)}{dQ}$$

$$= 0 + 60(1)Q^{1-1} + 8(2)Q^{2-1}$$

$$= 0 + 60Q^0 + 16Q^1 \text{ (అయినచో, } Q^0=1)$$

$$\boxed{MC = 60 + 16Q}$$

$$\text{సగటు వ్యయము} = \frac{TC}{Q}$$

$$= \frac{128 + 60Q + 8Q^2}{Q}$$

$$AC = \frac{128}{Q} + 60 + 8Q$$

స్థిరమైన విలువను స్థిర వ్యయము అని అందురు.

$$\text{స్థిర వ్యయము} = 128$$

$$FC = 128$$

$$\text{సగటు స్థిర వ్యయము} = \frac{128}{Q}$$

$$AFC = \frac{128}{Q}$$

సగటు చర వ్యయము $= 60 + 8Q$ (మొత్తము చర వ్యయము Q చే భాగించగా)

$$\therefore AVC = 60 + 8Q$$

12.4.8 వ్యాకోచ డిమాండు (Elasticity of Demand)

ఒక వస్తువు యొక్క ధరలో ఏర్పడు అనుపాత మార్పుకు, దాని పరిమాణం డిమాండులో ఏర్పడు అనుపాత నిష్పత్తి మార్పును "వ్యాకోచ డిమాండు" అని అందురు.

$$\text{గణిత రూపంలో } e_d = \left(\frac{P}{x}\right)\left(\frac{dx}{dp}\right)$$

డిమాండు ఫలములో $Q = a - bP$ అయిన

$$e_d = (dQ/dP)(P/Q)$$

ఉదాహరణ 12.21

డిమాండు ఫలం $x = \frac{100}{P}$ అయితే, ధరకు సంబంధించి $P = 2$ అయిన e_d అని కనుగొనుము

గమనిక:

సరఫరా ఫలమును ఉపయోగించుట ద్వారా, సరఫరా యొక్క వ్యాకోచము ను లెక్కించవచ్చును.

సాధన

ఇచ్చినటు వంటివి:

$$x = \frac{100}{P} = 100P^{-1}$$

$$\therefore \frac{dx}{dp} = 100(-1)P^{-1-1}$$

$$= 100(-1)P^{-2}$$

$$= -100(P^{-2})$$

$$= \frac{-100}{P^2}$$

P=2, అయిన

$\frac{dx}{dp} = \frac{-100}{4} = -25$ మరియు $x = \frac{100}{2} = 50$

సూత్రములో విలువలను ప్రతిక్షేపించగా

$$e_d = \frac{Pdx}{xdp} = \left(\frac{2}{50}\right)\left(\frac{-100}{4}\right) = \frac{-200}{200} = -1$$

$$e_d = -1$$

12.5 సమాకలన గణితము (Integral Calculus)

12.5.1 సమాకలనము (Integration)

అవకలన గణన విధానము ఫలముల మార్పు రేటును కొలుస్తుంది. ఆ మార్పు రేటు F(x) అనే ఫలంను కనుగొనుటకు అవకలన వ్యతిరేక ప్రక్రియ అవసరమగుచున్నది. దీనినే సమాకలనము అందురు. F(x) అనే ఫలం అనేది f(x) అనే ఫలం యొక్క సమాకలనము లేదా వ్యతిరేక అవకలనము అని అందురు.

ప్రమేయము f(x) యొక్క సమాకలనము గణిత శాస్త్రములో ఈ క్రింది విధముగా వ్యక్తీకరించబడినది.

$$\int f(x)dx = F(x)+C$$

ఇచ్చట సమీకరణము యొక్క ఎడమవైపు 'x' కు సంబంధించి f(x) యొక్క సమాకలనము అని చదవబడుచున్నది. ఇచ్చట '∫' దీనిని సమాకలన గుర్తుగాను, f(x) ను సమకలనము C ని సమాకలన స్థిరాంకం మరియు F(x)+c ని నిర్ధిష్ట సమాకలనంగా గుర్తించును. దీనిని x యొక్క ప్రమేయము (ఫలం) అగును పిలుస్తారు. ఇక్కడ దీనిని గుర్తించలేదు. అందువలన దీనిని అనేక విలువలుగా భావించవచ్చును.

12.5.2 అర్థము (Meaning)

x కు సంబంధించి F(x) యొక్క అవకలన గుణకము f(x) గా నున్నది మరియు

x కు దృశ్య f(x) యొక్క సమాకలన F(x) గా నున్నది.

ఇది అవకలన ప్రక్రియకు వ్యతిరేకం. దీనిని

$$\frac{d[F(x)]}{d_x} = f(x), \text{ అయిన } \int f(x)dx = F(x)+C$$

ఈ క్రింది గుర్తుంచుకోవలసిన అంశములు:

అ. సమాకలనము అనునది '∫' అను గుర్తతో గుర్తించబడినది. ఇచ్చట 'SUM' అను ఆంగ్ల పదము యొక్క మొదటి అక్షరమును గుర్తించునట్లు పోలియున్నది.

ఆ. సమకలన ఫలమునకు ప్రక్కన అవకలన గుర్తు 'dx' వ్రాయబడియున్నది.

ఇ. $\int f(x)dx = F(x)+C$, ఇచ్చట C అనునది సమకలన స్థిర సంఖ్య

$\int f(x)dx$ అనునది x సంబంధములో f(x) యొక్క సమకలనమగును.

12.5.3 సమాకలనము యొక్క ప్రాథమిక నియమము (Basic Rule of Integration)

(i) ఘాత నియమము $\int x^n\,dx = \frac{x^{(n+1)}}{n+1}+C$

(ii) $\int k.dx = kx + c$, ఇచ్చట k అనునది స్థిర సంఖ్య

(iii) $\int a.x^n\,dx = a\int x^n\,dx$

ఉదాహరణ 12.22

$$\int 4x^3dx = 4\int x^3dx$$
$$= 4\frac{x^{3+1}}{3+1}+c$$
$$= 4\frac{x^4}{4}+c$$
$$= x^4+c$$

ఉదాహరణ 12.23

$$\int (x^2+x-1)dx = \int x^2dx + \int xdx - \int dx$$
$$= \frac{x^{2+1}}{2+1} + \frac{x^{1+1}}{1+1} - x + c$$
$$= \frac{x^3}{3} + \frac{x^2}{2} - x + c$$

ఉదాహరణ 12.24

$$\int 5dx = 5x + c$$

ఉదాహరణ 12.25

$$\int 4xdx = 4\frac{x^{1+1}}{1+1}+c$$
$$= 4\frac{x^2}{2}+c$$
$$= 2x^2+c$$

12.5.4 సమాకలనము యొక్క అనువర్తనాలు (Application of Integration)

ఉదాహరణ 12.26

ఒక సంస్థ యొక్క ఉత్పత్తి x గా ఉన్నప్పుడు దాని ఉపాంత వ్యయ ఫలము $100-10x+0.1x^2$ అయిన ఆ సంస్థ యొక్క స్థిర వ్యయం ₹500 అయినప్పుడు మొత్తము వ్యయ ఫలమును కనుగొనుము.

సాధన

$$MC = 100 - 10x + 0.1\,x^2$$

$$TC = \int \left(100 - 10x + 0.1x^2\right) dx$$

$$= 100x - 10\frac{x^2}{2} + 0.1\frac{x^3}{3} + c$$

$$= 100x - 5x^2 + \frac{x^3}{30} + c$$

ఇచ్చినటు వంటి స్థిర వ్యయము ₹500

$$\therefore TC = 100x - 5x^2 + \frac{x^3}{30} + 500$$

$$= \frac{x^3}{30} - 5x^2 + 100x + 500$$

ఉదాహరణ 12.27

x యూనిట్లను ఉత్పత్తి చేయుటకు ఉపాంత వ్యయము ఫలము $y = 23 + 16x - 3x^2$ అగును మరియు పూజ్యం యూనిట్లను ఉత్పత్తి చేయుటకు మొత్తము వ్యయము ₹40 అగును. మొత్తము వ్యయ ఫలము మరియు సగటు వ్యయ ఫలమును కనుగొనుము.

సాధన

ఇచ్చినటు వంటి ఉపాంత వ్యయ ఫలము $y = 23 + 16x - 3x^2$; $c = 40$

స్థిర వ్యయము ₹40 అగును

మొత్తము వ్యయ ఫలము యొక్క విలువ = $\int$ (ఉపాంత వ్యయ ఫలము) dx+c

$$TC = \int y\,dx + c$$

$$= \int (23 + 16x - 3x^2)dx + c,$$

ఇచ్చట c ఒక స్థిర సంఖ్య

$$= \int 23dx + \int 16x dx - \int 3x^2\,dx + c$$

$$= 23x + 16\left[\frac{x^2}{2}\right] - 3\left[\frac{x^3}{3}\right] + c$$

$$TC = 23x + 8x^2 - x^3 + c$$

ఇచ్చట $c = 40$ అని ఇవ్వబడియున్నది

$$TC = 23x + 8x^2 - x^3 + 40$$

$$\text{సగటు వ్యయ ఫలము} = \frac{TC}{x}$$

$$= 23 + 8x - x^2 + \frac{40}{x}$$

12.5.5 వినియోగదారుని మిగులు (Consumer's Surplus)

ఈ సిద్ధాంతమును ఆల్ఫ్రెడ్ మార్షల్ అభివృద్ధి చేశారు. ఇచ్చిన ధర వద్ద ప్రజలు కొనుగోలు చేసే పరిమాణాల మధ్య సంబంధాన్నే డిమాండు ఫలము P(x) గుర్తించును. దీనిని

$P = f(x)$ అని అనవచ్చును

వినియోగదారుని మిగులు అనునది ఒకరు చెల్లించడానికి సిద్ధముగా ఉన్న ధరకు మరియు వాస్తవానికి చెల్లించవలసిన ధరకు మధ్య గల వ్యత్యాసము అగును.



పటము 12.8

దీనికి పై రేఖాచిత్రం ద్వారా వివరించవచ్చును.

వినియోగదారుని మిగులు (CS) ను గణిత పద్ధతిలో ఈ క్రింది విధముగా నిర్వచింపవచ్చును.

CS = (x = 0 నుండి $x = x_0$ వరకు ఉన్న డిమాండు వక్ర రేఖ లోపల ఉన్న వైశాల్యము) – (దీర్ఘ చతురస్రము OX_0BP_0 యొక్క వైశాల్యము).

$$CS = [\int_0^{x0} p(x)\,dx] - x_0p_0$$

ఉదాహరణ 12.28

డిమాండు ఫలము $P = 35 - 2x - x^2$ మరియు డిమాండు $x_0 = 3$ అయిన వినియోగదారుని మిగులును కనుగొనుము.

సాధన

ఇచ్చినటు వంటి డిమాండు ఫలము,

$$P = 35 - 2x - x^2$$
$$x = 3 \text{ అయిన}$$
$$P = 35 - 2(3) - 3^2$$
$$= 35 - 6 - 9$$
$$P = 20$$

కాబట్టి,

CS = (డిమాండు వక్రరేఖ క్రింది భాగమున ఉన్న 0 నుండి 3 వరకు గల వైశాల్యము) – (దీర్ఘ చతురస్రము యొక్క వైశాల్యము $20 \times 3 = 60$)

$$CS = \int_0^3 (35 - 2x - x^2)dx - (20 \times 3)$$
$$= \left[35x - 2\frac{x^2}{2} - \frac{x^3}{3}\right]_0^3 - 60$$
$$= 35(3) - 2\left(\frac{3^2}{2}\right) - \frac{3^3}{3} - 60$$
$$= 105 - 9 - 9 - 60$$
$$= 27 \text{ యూనిట్లు.}$$

12.5.6 ఉత్పత్తిదారుని మిగులు (Producer's surplus)

$$PS = P_o x_o - \int_o^{x_o} g(x)\,dx$$

ఉదాహరణ 12.29

డిమాండు ఫలం $P_d = 25 - Q^2$ మరియు సరఫరా ఫలం $P_s = 2Q + 1$ ఇవ్వబడియున్నవి. సంపూర్ణ పోటీగా ఉన్నప్పుడు (అ) వినియోగదారుల సరఫరా మరియు (ఆ) ఉత్పత్తిదారుల సరఫరాను కనుగొనుము (P_d డిమాండు ధర P_s సరఫరా ధర)

సాధన

మార్కెట్ సమతుల్యములో, $P_d = P_s$

$$25 - Q^2 = 2Q + 1$$
$$0 = -25 + Q^2 + 2Q + 1$$
$$0 = -24 + Q^2 + 2Q$$
$$Q^2 + 2Q - 24 = 0$$
$$Q^2 + 6Q - 4Q - 24 = 0$$
$$Q(Q + 6) - 4(Q + 6) = 0$$
$$(Q + 6)(Q - 4) = 0$$

కాబట్టి $Q = 4$ లేక $Q = -6$. ఆర్థిక శాస్త్రములో Q యొక్క విలువ – 6 గా ఉండుటకు వీలులేదు. కావున $Q = 4$ ఉన్నప్పుడు

$$P_d = 25 - 4^2 = 9;$$
$$P_s = 2(4) + 1 = 9$$

వినియోగదారుని మిగులు $= \int_0^4 (25 - Q^2)dQ - (9 \text{ X } 4)$

$$= \left[25Q - \frac{Q^3}{3}\right]_0^4 - 36$$
$$= [(25)(4) - \frac{1}{3}(4)^3] - (0) - 36$$
$$= [100 - \frac{64}{3}] - (0) - 36 = 42.67$$

ఉత్పత్తిదారుని మిగులు PS

$$(PS) = (9\times4) - \int_0^4 (2Q+1)dQ$$

$$= 36 - \left[(Q^2+Q)\right]_0^4$$

$$= 36 - (16 + 4) = 16$$



ఆలోచించి చేయుము

- ఏదైనా ఒక పాఠమును అదనపు గంట చదువుట ద్వారా మీ మార్కులలో ఏర్పడు మార్పును కనుగొనుము
- అదనపు కిలోమీటర్ ప్రయాణించుటకు అగు పెట్రోల్ వినియోగ కొలతను కనుగొనుము.
- ప్రతి అదనపు వేతనం లేదా జీతం లేదా ఆదాయానికి సంబంధించి మీ తల్లిదండ్రులు చేయు ఖర్చులో మార్పు గురించి తెలుసుకొనుము.

12.6 సమాచారం మరియు సాంకేతిక విజ్ఞానం (Information and Communication Technology (ICT))

సమాచారం మరియు సాంకేతిక విజ్ఞానము (ICT) అనునది సమాచారంను వేగముగాను మరియు తుల్యముగాను సంకలనం చేసే మౌళిక సదుపాయమగును. ఈ క్రింది పట్టిక (ICT) వర్గములోకి వచ్చే సాంకేతిక పరిజ్ఞానం యొక్క శ్రేణి గురించి తెలియజేయుచున్నది.

వ.సంఖ్య	సమాచారం	సాంకేతిక పరిజ్ఞానం
1	సృష్టించుట	వ్యక్తిగత కంప్యూటర్లు, డిజిటల్ కెమెరా స్కానర్, స్మార్ట్ ఫోన్,
2	సంవిధానం (ప్రాససింగ్)	కాలిక్యులేటర్, PC స్మార్ట్ ఫోన్
3	నిలువ చేయుట	CD, DVD, పెన్‌డ్రైవ్, మైక్రోచిప్, క్లౌడ్
4	ప్రదర్శించుట	PC, TV, ప్రొజెక్టర్, స్మార్ట్ ఫోన్
5	ప్రసారము	ఇంటెర్నెట్, టెలికాన్ఫరెన్స్, వీడియో కాన్ఫరెన్సింగ్, మొబైల్ టెక్నాలజీ, రేడియో
6	మార్పిడి	E mail, సెల్‌ఫోన్

ICT అభివృద్ధి 5 దశలలో సాగింది. అవి

(అ) కంప్యూటర్ (సంగణకం)

(ఆ) PC

(ఇ) మైక్రోప్రోసెసర్ (సూక్ష్మసంకలిని)

(ఈ) ఇంటర్నెట్ (అంతర్జాలం)

(ఊ) వైర్‌లెస్ లింక్స్ (వితంత్రి)

ఆర్థిక శాస్త్రములో, గణాంకాల సంకలనం (సవరించుట) నేర్పుగా పనిచేయుట మరియు ఫలితాలను ప్రదర్శించడానికి గణిత మరియు దత్తాంశ సాధనముల ఉపయోగమునకు ICT మద్దతు అవసరమగుచున్నది. సాధారణముగా, SPSS మరియు Excel ప్యాకేజీలను తరచుగా ఆర్థిక శాస్త్ర పరిశోధకులు ఉపయోగిస్తారు. ఇటువంటి మృదు సామగ్రి (సాఫ్ట్‌వేర్) కొన్ని ప్రత్యేకమైన పనులకు ఉపయోగపడుచున్నది. WORD PROCESSOR, SPREAD SHEET మరియు WEB BROWSER మున్నగునవి ఆర్థిక శాస్త్ర అధ్యయనంలో తరుచుగా ఉపయోగించే కొన్ని మృదు సామగ్రి అగును.

12.6.1 MS Word

MS WORD ఒక వోర్డు ప్రాసెసర్ (word processor) ఇది భవిష్యత్తులో తిరిగి పొందడము మరియు సూచనల కొరకు పత్రాలను సృష్టించడానికి, సవరించడానికి, ముద్రించడానికి మరియు భద్రపరచుటకు ఉపయోగపడుచున్నది.

వోర్డు ప్రాసెసర్ యొక్క లక్షణాలు

అ) పత్రాన్ని (document) సృష్టించవచ్చును, కాపీ చేయవచ్చును, సవరించవచ్చును మరియు ఆకృతీకరించవచ్చును (formatted).

ఆ) పదములు మరియు వాక్యములు మధ్యలో చొప్పించుట (చేర్చుట) మార్చుట, లేదా తొలగించవచ్చును.

ఇ) ఆకృతీకరణను ఉపయోగించవచ్చును. (ఆకృతీకరణ వర్తించును)

ఈ) పుట (పేజీ) పరిమాణాన్ని మరియు అంచులను (మార్జిన్) సర్దుబాటు చేయవచ్చును.

ఉ) అక్షర దోషము సరిచేయు అవకాశమున్నది.

ఊ) బహుళ పత్రాలను (documents) మరియు దస్తాలు (files) ఒకటిగా విలీనం చేయవచ్చును.

పద పత్రాన్ని *(Word Document)* ఎలా తెరవాలి?

వివిధ ఐచ్ఛికాల (ఆప్షన్) నుండి MSWord ను తెరవచ్చును.

Click start → All program → MS word లేదా desktop లో MS word ఐకానును (ICON) రెండు సార్లు క్లిక్ చేయవలెను.

Menu యొక్క ఉపయోగములు *(Uses of Menu)*

ఎంపిక జాబితా (హోం మెను) (Home Menu) → అక్షరములు (fonts) అక్షరముల ఆకృతి (font size) మున్నగు వాటిని మార్చుటకు ఉపయోగపడుచున్నది. అక్షర ఆకార రంగును మార్చుటకు అక్షర శైలిని పెద్దదిగా ఉంచుట, ఏటవాలుగా వ్రాయుట, క్రింద గీత గీచి వ్రాయుట మున్నగునవి ఉపయోగించుటకు వీలగును.

ఇన్‌సర్ట్ (చొప్పించు) (Insert) → ఇది (పేజీ) పుట సంఖ్యలు, చిత్రాలు, పట్టికలు, ఆకారాలు, పద కళారూపాలు, సమీకరణాలు, చిహ్నాలు మరియు చిత్రాలను చొప్పించడానికి ఉపయోగపడుతుంది.

పుట (రూపకల్పన) (Page Layout) → పుటల అంచుల పరిమాణాన్ని సర్దుబాటు చేయుటకు, సందేశాలను వేర్వేరు నిలువ వరుసలుగా విభజించుటకు, మరియు పుట యొక్క నేపథ్య రంగును మార్చుటకు ఉపయోగపడుచున్నది.

సూచన (Reference) → విషయ క్రింది భాగమున గమనిక, (footnote) ముగింపు గమనిక (endnote), రచయితల గురించిన పట్టికలను చొప్పించవచ్చును.

సమీక్ష (Review) → తప్పులను సవరించుట, వ్యాకరణం, భాష అనువాదం చేయుటకు ఉపయోగపడును.

చూచుట (View) → రూపకల్పన చేసిన (రూపొందించిన) పుటలను ముద్రించుట, సంపూర్ణ తెరలో చదువుట, పత్రాలను వీక్షించుట.

12.6.2 Microsoft Office Excel

ఇది సూత్రములను ఉపయోగించి సమాచారంను విశ్లేషించుటకు ఉపయోగపడుచున్నది. అడ్డు మరియు నిలువు వరుసలు కలిగిన పెద్ద కాగితపు పుటను spread sheet అని అందురు. అడ్డు మరియు నిలువు వరుసలు ఒకదానికొకటి ఖండించుకొను చిన్న గదులను 'cell' (గది) అని అందురు. MS Excel 2007 సంస్కరణ (version) 10 లక్షల అడ్డు వరుసలు మరియు 16 వేల నిలువు వరుసలను

కలిగిన (ఫలం) పని కాగితములో (work sheet) వివరములను సేకరించవచ్చును.

ప్రారంభం *(Start)*

మీరు వివిధ ఎంపికల నుండి MS excel ను ప్రారంభించవచ్చును.

- Click Start → Program → Micro Soft Excel లేదా.
- Desk top లో MS Excel ఐకానును (ICON) రెండు సార్లు క్లిక్ చేయుము.

పని కాగితము *(Work Sheet)*

సూత్రము మరియు సమాచారం (నమూనా) తో కూడిన అడ్డు మరియు నిలువు వరుసలు కలిగిన డాక్యుమెంట్స్ వంటి పట్టికనే పనికాగితము (work sheet) అని అందురు. ఇందులో నాలుగు రకములైన లెక్కింపు ఆపరేటర్లు (నిర్వాహకులు) ఉన్నవి. అవి అంకగణితం, పోలిక, వచన సంగ్రహణ (ఒకటిగా చేర్చుట) మరియు సూచన అగును. MS Excel అనునది బొమ్మలు, రేఖా చిత్రములు, ప్రాంతీయ పటములు, రేఖా పటముల రూపములో సమాచారమును (నమూనాను) విశ్లేషించుటకు మరియు సమాచారమును ప్రదర్శించుటకు ఉపయోగపడుచున్నది.

12.6.3 Microsoft Power Point

ఇది కంప్యూటర్ ద్వారా సమాచారమును ప్రదర్శించుటకు ఉపయోగించు ఒక మృదు సామగ్రి software సమాచారమును ప్రదర్శించుటకు గల దశలు:

(i) ప్రారంభ మెను (Menu) ను క్లిక్ చేయుము.

(ii) అంశాల జాబితాను (Program) క్లిక్ చేయుము.

(iii) Microsoft Power point ని ఎన్నుకొని క్లిక్ చేయుము.

(iv) క్రొత్త Power Point ఫైలు తెరుచుకుంటుంది. ఆ తరువాత శీర్షిక మరియు ఉప శీర్షికలను కావాలనుకుంటే టైపు చేయుము.

(v) క్రొత్త స్లైడ్ new slide అను చిహ్నంపై icon లేదా 'Ctrl + M' అనే చిన్న బటన్‌ను క్లిక్ చేయడము ద్వారా క్రొత్త స్లైడ్‌ను చేర్చవచ్చును.

(vi) పాఠ్యాంశముతో పట్టికలు, బొమ్మలు, సినిమాలు, శబ్దాలు మున్నగువాటిని అంతర్గత ప్రదేశము చేయవచ్చును.

(vii) స్లైడ్‌లను రూపకల్పన చేయుటకు Tab రూపకల్పన ఉపయోగపడును. అన్ని స్లైడ్ slides కొరకు సాధారణ రూపకల్పన లేదా ప్రతి స్లైడ్‌కు ప్రత్యేకమైన రూపకల్పనను ఎన్నుకొనవచ్చును.

(viii) స్లైడ్ ప్రదర్శన slide show ఐకానును క్లిక్ చేయుట ద్వారా ఒకరు స్లైడ్ ప్రదర్శనలను ప్రారంభం నుండి లేదా ప్రస్తుత స్లైడ్ ప్రదర్శన నుండి ప్రారంభించవచ్చును.

నిర్ధిష్ట అంశాన్ని అర్థము చేసుకొని కీలకమైన అంశాలను జ్ఞాపక శక్తిలో ఉంచుకొనుటకు power point presentation (PPT) అవకాశము కల్పించును. ఇటీవల, సమాచారాన్ని సమర్థవంతముగా అందించడానికి, బోధన నాణ్యతను పెంచడానికి (స్మార్ట్ తరగతి) power point presentation ఉపయోగపడుచున్నది.



ఆలోచించి చేయుము

- "నమ్మశక్యం కాని భారతదేశం" అనే శీర్షికతో MS word డాక్యుమెంట్‌ను (పత్రము) తయారుచేయుము.
- గత నెలలో మీ రోజు వారి ఖర్చులను ఒక్కొక్క రకమైన / వస్తువు ప్రకారము Excel Sheet ను తయారుచేయుము.
- మీ తల్లిదండ్రులలో విహారం కొరకు వెళ్ళి వచ్చిన దానిని గురించి "Power Point" ను సిద్ధం చేసి ప్రదర్శించుము.

ముగింపు

ఈ అధ్యాయములో సరళ బీజగణితం, అవకలన గణితం మరియు సమాచారం సాంకేతిక పరిజ్ఞానాన్ని చదువుట ద్వారా ఆర్థిక శాస్త్రంలో గణితం యొక్క ఆవశ్యక జ్ఞానాన్ని తెలుసుకొనవచ్చును. ప్రత్యేకముగా ఫలముల పరిజ్ఞానం, మాత్రికలు, అవకలన గణన విధానము, సమాకలన గణన విధానము, MS word, MS Excel మరియు Power Point Presentation తగిన అనువర్తనాలతో వర్ణించబడ్డాయి. ఆర్థిక శాస్త్రంలో గణిత పద్ధతుల ఉపయోగము గురించి విద్యార్థులు వాస్తవికతను తెలుసుకొనుటకు ఈ కార్యకలాపాలు జోడించబడ్డాయి.

సూత్రములు

1. వాలు $m= y_2-y_1/x_2-x_1$
2. సరళ రేఖ $(y-y_1) = m\ (x-x_1)$
3. 3×3 తో కూడిన A అను మాత్రిక విలువ $|A| = a_1(b_2c_3 - b_3c_2) - a_2(b_1c_3-b_3c_1)+a_3(b_1c_2-b_2c_1)$
4. స్థిర సంఖ్య యొక్క అవకలనము పూజ్యం
5. x^n యొక్క అవకలనము $nx^{(n-1)}$
6. e_d = ఉపాంత ఫలం / సరాసరి ఫలం
7. $e_d = \frac{-P}{x}\frac{dx}{dp}$
8. x^n యొక్క సమకలనము $\frac{x^{n+1}}{n+1}+C$
9. వినియోగదారుని మిగులు

   $CS=\left[\int_0^{x_0} f(x)dx\right]-x_op_o$
10. ఉత్పత్తిదారుని మిగులు

    $PS = x_op_o - \int_0^{x_0} g(x)dx$

ICT అంతర్జాల కృత్యము

దత్తాంశాల ఆధారంగా రేఖా చిత్రాల నిర్మాణం.

ఇచ్చిన దత్తాంశాల ఆధారంగా EXCEL ను ఉపయోగించి రేఖా చిత్రం నిర్మించుట.



సోపానాలు:

- భారతదేశంలోని గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో 1961 నుండి 2011 వరకు గల కాలము నందలి శిశు జనాభా (0–6 సంవత్సరాలు) దత్తాంశాలు ఇవ్వబడినది. ఈ దత్తాంశానికి రేఖ చిత్రం నిర్మించుదాం.
- మైక్రోసాఫ్ట్ ఎక్సెల్ వర్క్‌బుక్‌ను ఓపెన్ చేసి, First column లో X–అక్షమును టైప్ చేయుము. తర్వాత ఆ గదులలో దత్తాంశాలను నింపుము.
- దత్తాంశాలను ఎంపిక చేసుకొని “Insert” పై క్లిక్ చేయుము. మెనూ క్రింది వైపు వెళ్ళడానికి స్క్రాటర్ టైప్‌ను ఎంచుకొనుము.
- “Scatter with Smooth Lines and Markers” ఎంచుకొనినచో మీకు కావలసిన (graph) రేఖా చిత్రం కనబడును.
- కుడివైపు గల 3 ఐకాన్‌లను ఎంచుకొని, “chart elements” ను ఎడిట్ చేయవచ్చు. ప్రధానంగా boxes Axis Titles and Chart Title.
- చార్ట్ టైటిల్‌కు తర్వాత x-అక్షము మరియు y-అక్షమును టైపు చేయుము. స్థాన మార్పు కావాలంటే “Legend” ను క్లిక్ చేయుము.
- ఇప్పుడు కుడి వైపు గ్రాఫుపై క్లిక్ చేసి, ఆ గ్రాఫును కాపీ చేయవచ్చు, తరువాత word page లో సేవ్ చేయవచ్చు లేదా ఇంకొక ఎక్సెల్ పేజీ కావాలంటే move chart ను ఎంపిక చేయుము. కొత్త షిట్‌లోకి తరలించుటకు Menu కనబడును.
- ఇప్పుడు నీకు బార్ గ్రాఫు లేదా ఇతర రకమైన గ్రాఫు కావాలన్నచో గ్రాఫుపై క్లిక్ చేయుము. top menu లో గ్రాఫుపై మరోసారి క్లిక్ చేయుము


మెట్టు 1



మెట్టు 2



మెట్టు 3


మెట్టు 4



మెట్టు 5



మెట్టు 6


మెట్టు 7



మెట్టు 8

చిత్రాలు సూచనకు మాత్రమే*

URL:

https://youtu.be/Xn7Sd5Uu42A

(లేదా) QR కోడ్‌ను స్కేన్ చేయండి



ICT అంతర్జాల కృత్యము

వినియోగదారుని మిగులు మరియు ఉత్పత్తిదారుని మిగులు

వినియోగదారులు మరియు ఉత్పత్తి దారుల మిగులును **Integration** ఉపయోగించి కనుగొందుము.



సోపానాలు:

- ఇవ్వబడిన URL లేదా QR కోడ్‌ల సాయంతో అంతర్జాల పేజీకి వెళ్ళుము.
- తెరపై "XI STD ECONOMICS" అనబడు GeoGebra వర్క్‌బుక్ కనబడును. ఇందులో "Consumer's and Producer's Surplus Ex:12.29" అనబడు వర్క్‌షీట్‌ను తెరువుము.
- వక్రరేఖ అధ్వర్యంలోని వైశాల్యమును Integration చేయకుండా కనుగొనలేము. ఉన్నత తరగతులందు 'ఇంటీగ్రేషన్' అంటే ఏమిటి ? దాని అవసరం ఏమిటి? అనుట మీరు గ్రహించియుంటారు.
- వర్క్ షీటు నందు పచ్చరంగు Demand Curve ను నీలి రంగు Supply curve ను సూచించును. ఇవి బిందువు A (4,9) వద్ద ఖండించుకొనును. ఇందులో x అక్షంలోని 4 డిమాండ్ ధర. మీరు 0 మరియు 4 ల మధ్య డిమాండ్ కర్వ్‌ను ఇంటిగ్రేట్ చేసినచో, వైశాల్యం లభించును. దీని కొరకు "Show Area Integral1" పై క్లిక్ చేయాలి.
- ఆ విధంగా క్లిక్ చేసినచో పొడవు 4 మరియు వెడలు 9 కొలతలతో దీర్ఘచతురస్రం యొక్క వైశాల్యం లభించును (Point A(4,9)
- ఒక వేళ తీసివేత చేయాలంటే : PD - దీర్ఘచతురస్ర వైశాల్యం, రూపంలో వినియోగదారుని మిగులు లభించును.
- ఇప్పుడు "Show Area Integral 2" పై క్లిక్ చేయుము. నీలి రంగులో సరఫరా ధర రేఖ 0-4. ల మధ్య వైశాల్యం లభించును. Subtract line PS ద్వారా ఉత్పత్తిదారుని మిగులు పొందవచ్చును. 'm' మరియు 'c'. ల సాయంతో PS రేఖను మార్చవచ్చు. తద్వారా వినియోగదారుని మరియు ఉత్పత్తి దారుని మిగులులో మార్పులు చూడవచ్చు..





మెట్టు 1



మెట్టు 2



మెట్టు 3



మెట్టు 4

చిత్రాలు సూచనకు మాత్రమే*

URL:

https://ggbm.at/ddY3wkjp

(లేదా) QR కోడ్‌ను స్కేన్ చేయండి

నమూనా ప్రశ్నలు

భాగం - అ సరియైన సమాధానమును ఎన్నుకొనుము.

1. _____ యొక్క అనుసంధానము గణిత ఆర్థిక శాస్త్రమగును

   అ. గణితము మరియు ఆర్థిక శాస్త్రం

   ఆ. ఆర్థిక శాస్త్రం మరియు గణాంకశాస్త్రము

   ఇ. ఆర్థిక శాస్త్రం మరియు సమీకరణములు

   ఈ. గ్రాఫులు మరియు ఆర్థిక శాస్త్రం

2. డిమాండు రేఖను లేదా సరఫరా రేఖను నిర్మించుటలో_____ ఉపయోగపడుచున్నది.

   అ. మాత్రికలు

   ఆ. గణన విధానం

   c. బీజగణితం

   ఈ. విశ్లేషణాత్మక (జ్యామితి రేఖా) గణితము

3. ఆర్థిక శాస్త్రంలో గణిత శాస్త్రంను మొట్టమొదటిగా ఉపయోగించిన వ్యక్తి _____ .

   అ. సర్ వినియమ్ పెట్టి

   ఆ. జియోవాని సేవా

   ఇ. ఆడమ్ స్మిత్

   ఈ. ఇర్వింగ్ ఫిషర్

4. ఒక స్వతంత్ర చలరాశితో కూడిన ఫలంను _____ అందురు.

   అ. బహుచర ఫలం

   ఆ. ద్విచర ఫలం

   ఇ ఏకచర ఫలం

   ఈ. బహుపద ఫలం



5. రెండు పరిమాణములకు మధ్య సమతుల్యం అను వాక్యమును _____ అందురు

   అ. అసమతుల్యం

   ఆ. సమతుల్యం

   ఇ. సమీకరణములు

   ఈ. ఫలములు

6. స్వతంత్ర చలరాశిలో ఏర్పడిన మార్పు వలన స్వతంత్రం కాని చలరాశిలో పెరుగుతున్న మార్పును _____ అందురు.

   అ. వాలు ఆ. అంతర్ ఖండం (ఖండించు)

   ఇ. చలరాశి ఈ. స్థిరాంకము

7. $(y - y_1) = m(x - x_1)$ అనునది _____ ను గుర్తించును.

   అ. వాలు ఆ. సరళ రేఖ

   ఇ. స్థిరాంకము ఈ. వక్రరేఖ

8. $D = 50 - 5P$ అనుకొనుము. $D = 0$ అయిన, P విలువను కనుగొనుము

   అ. $P = 10$ ఆ. $P = 20$

   ఇ. $P = 5$ ఈ. $P = -10$

9. $D = 150 - 50P$ అయిన వాలు విలువ _____ .

   అ. -5 ఆ. 50

   ఇ. 5 ఈ. -50

10. మాత్రిక యొక్క నిర్ణాయకము $\Delta = 0$ అయిన దానికి సాధన _____ .

    అ. గలదు

    ఆ. లేదు

    ఇ. అనంతం

    ఈ. సున్న

11. విశ్రాంతి స్థితి అని పిలువబడు బిందువును _____అని అందురు

అ. సమతుల్యం

ఆ. అసమతుల్యం

ఇ. కనిష్ట బిందువు

ఈ. గరిష్ట బిందువు

12. స్థిరాంకం యొక్క అవకలనము _____ అందురు

అ. ఒకటి

ఆ. సున్న

ఇ. అనంతం

ఈ. అంతము కలది

13. x^n యొక్క అవకలనము

అ. $nx^{(n-1)}$

ఆ. $n\ x^{(n+1)}$

ఇ. సున్న

ఈ. ఒకటి

14. గణిత పద్ధతిలో సూచించబడిన మొత్త వ్యయఫలము నందు స్థిరవ్యయమును దేనితో గుర్తించవచ్చును _____ .

అ. మధ్య

ఆ. ధర

ఇ. పరిమాణం

ఈ. స్థిర విలువ

15. మొత్తము రాబడి ఫలం యొక్క మొదటి అవకలనము _____ అగును

అ. సగటు (రాబడి)

ఆ. లాభము

ఇ. ఉపాంత రాబడి

ఈ. సున్న

16. వ్యాకోచ డిమాండు యొక్క నిష్పత్తి _____ .

అ. ఉపాంత డిమాండు ఫలం మరియు రాబడి ఫలం

ఆ. ఉపాంత డిమాండు ఫలం నుండి సగటు డిమాండు ఫలం

ఇ. స్థిర మరియు చర రాబడి

ఈ. ఉపాంత డిమాండు ఫలం మరియు మొత్తము డిమాండు ఫలం

17. $x+y = 5$ మరియు $x-y= 3$ అయిన x విలువ _____ అగును.

అ. 4 ఆ. 3

ఇ. 16 ఈ. 8

18. సమాకలనము అనునది _____ యొక్క వ్యతిరేక ప్రక్రియ అగును.

అ. వ్యత్యాసము

ఆ. కలపడం

ఇ. మిశ్రమము (సమ్మేళనం)

ఈ. అవకలనం

19. Data processing _____ తో నిర్వహించబడును

అ. PC మాత్రమే

ఆ. కాలిక్యులేటర్ మాత్రమే

ఇ. PC మరియు కాలిక్యులేటర్ రెండును

ఈ. Pen drive

20. **Ctrl + M** అను ఆదేశము _____ ఉపయోగించబడుచున్నది

అ. నిల్వ

ఆ. అనుకరణ నకలు (Copying)

ఇ. కొత్త స్లైడ్‌ను పొందుట

ఈ. స్లైడ్‌ను తొలగించుట

సమాధానాలు (భాగం - అ)

1	2	3	4	5	6	7	8	9	10
అ	ఈ	ఆ	ఇ	ఇ	అ	ఆ	అ	ఈ	ఆ
11	12	13	14	15	16	17	18	19	20
అ	ఆ	అ	ఈ	ఇ	ఆ	అ	ఈ	ఇ	ఇ

భాగం - ఆ ఈ క్రింది ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యములలో సమాధానములు వ్రాయుము

1. $62 = 34 + 4x$ అయిన x యొక్క విలువను కనుగొనుము (సమాధానము : x is 7)
2. డిమాండు ఫలం $q = 150 - 3p$, అయిన ఉపాంత రాబడి (MR) ఫలంను ఉత్పాదించుము.
3. మొత్తము వ్యయ ఫలం $TC = 60 + 10x + 15x^2$ అయిన సగటు వ్యయ ఫలంను కనుగొనుము.
4. డిమాండు యొక్క స్థితిస్థాపక (వ్యాకోచము) $x = 20 - 2p - p^2$ లో క్రమముగా 'p' ధరను మరియు x పరిమాణమును గుర్తించును. ఇచ్చట $p = 2.5$ అయిన వ్యాకోచ డిమాండును కనుగొనుము.
5. ఒక వస్తువు ధర p గాను మరియు పరిమాణము Q గాను మధ్య గల సమీకరణం సంబంధము $q = 30 - 4p - p^2$ అయిన (i) e_d వద్ద $p = 2$ (ii) ఉపాంత రాబడి (MR) యొక్క విలువలను కనుగొనుము.
6. సరఫరా ఫలం ఇచ్చినప్పుడు సరఫరా వ్యాకోచము సూత్రమును పేర్కొనుము?
7. MS Word లోని మెయిన్ మెనువులు Main (menu) పేర్కొనుము?

భాగం - ఇ ఈ క్రింది ప్రశ్నలకు సమాధానమును ఒక పేరాలో వ్రాయుము

1. ఆర్థిక శాస్త్రంలో ఉపయోగించు గణిత శాస్త్ర పద్ధతులను ఉదాహరణలతో వివరింపుము?
2. $16x - 4 = 68 + 7x$ అయిన డిమాండు పరిమాణము x విలువను సాధించుము (సాధన $x = 8$)
3. ఒక సంస్థ యొక్క రాబడి ఫలం $R = 600q - 0.03q^2$ మరియు వ్యయ ఫలం $C = 150q + 60,000$ అయిన (ఇచ్చట q అనునది ఉత్పత్తి చేసిన యూనిట్లు) ఆ సంస్థ యొక్క సగటు రాబడి ఫలం, సగటు వ్యయం ఫలం, ఉపాంత రాబడి ఫలం మరియు ఉపాంత వ్యయ ఫలం మున్నగువాటిని కనుగొనుము?
4. క్రామర్ నియమాన్ని ఉపయోగించి ఈ క్రింది రేఖా సమీకరణములను సాధించుము.

   $x_1 - x_2 + x_3 = 2$: $x_1 + x_2 - x_3 = 0$: $-x_1 - x_2 - x_3 = -6$
5. ఒక సంస్థ యొక్క మొత్తము వ్యయ ఫలం $TC = 5 + x^2$ అగును. ఇచ్చట $x = 10$ అయిన మొత్తము వ్యయమును కనుగొనుము.
6. $TC = 2.5q^3 - 13q^2 + 50q + 12$ అయిన ఉపాంత వ్యయ ఫలం, సగటు వ్యయ ఫలం మున్నగు వాటిని ఉత్పాదించుము.
7. MS Excel Sheet ను అమలు చేయుటలో ఉన్న దశలను పేర్కొనుము?

భాగం – ఈ ఈ క్రింది ప్రశ్నలుకు ఒక పేజిలో సమాధానములు వ్రాయుము

1. ఒక తాజా ఆవు పాలు మార్కెట్‌పై పరిశోధన చేయుచున్న పరిశోధనా వేత్త $Qt = f(Pt, Y, A, N, Pc)$ ని తీసుకొన్నాడు. ఇచ్చట Qt అనునది అవసరమైన (డిమాండ్) పాల పరిమాణం, Pt అనునది తాజా ఆవు పాలు ధర, Y అనునది సగటు (కుటుంబ) గృహ ఆదాయము, A అనునది ప్రాసెస్ చేయబడిన పాల ప్రకటనల వ్యయం, N అనునది జనాభా మరియు Pc అనునది ప్రాసెస్ చేయబడిన pocket పాల ధర.

   (a) $Qt = f(Pt, Y, A, N, Pc)$ అనుదానిని వివరించుము?

   (b) స్వతంత్ర చలరాశులను గుర్తించుము.

   (c) ఈ ఫలంకు ఒక నిర్ధిష్ట రూపాన్ని (ఇవ్వుము) రూపొందించుము. మీ ఆర్థిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి విభిన్న స్వతంత్ర చలరాశుల గుణకాలు అనుకూలమా లేదా ప్రతికూలమా అని గుర్తించుము.

2. అవకలన గణన విధానమును ఉపయోగించి డిమాండు సమీకరణము $P = 60 - 0.2Q$ గా ఉన్నప్పుడు (i) P = 0, (ii) P = 20 (iii) P = 40. అయినప్పుడు డిమాండు వ్యాకోచము విలువను కనుగొనుము.

3. క్రమముగా డిమాండు మరియు సరఫరా ఫలములు $p_d = 1600 - x^2$ మరియు $p_s = 2x^2 + 400$ అగును. సమతుల్య బిందువు వద్ద వినియోగదారుని యొక్క మిగులు మరియు ఉత్పత్తిదారుని యొక్క మిగులు విలువలను కనుగొనుము.

4. ఆర్థిక శాస్త్రంలో ఉపయోగించే ప్రసార మరియు సమాచార సాంకేతిక పరిజ్ఞానం ఎట్లు ఉపయోగపడుచున్నదో పేర్కొనుము.

కార్యాచరణ

1. మీ కారుకు ఒక లీటరు పెట్రోలు ఉపయోగించుట వలన అది 16 కిలో మీటర్లు పయనించును. కావున మీరు ప్రయాణించ వలసిన దూరము x కిమీ పెట్రోలు ధర p అని అనుకొనిన దానికి కావలసిన (demand) పెట్రోలును కనుగొనుము.
2. ఒక డిమాండు ఫలంను ఏర్పరచి దాని నుండి ఉపాంత ఫలమును కనుగొనుము. ఉపాంత ఆదాయము పూజ్యంగా ఉన్న యెడల మొత్తము ఉత్పత్తిని కనుగొనుము.
3. Excel spreadsheet ను ఉపయోగించి $Q = 100 - 10P$ అను ఫలంకు అనేక ధరల వద్ద Q ఫలము యొక్క డిమాండు పరిమాణం విలువను కనుగొనుము. ఈ విలువలను రేఖా చిత్రములో గుర్తించి డిమాండు రేఖను గీయుము.
4. MS-Word ను తెరచి హాజరైన, హాజరుకాని విద్యార్థులను గుర్తించి పట్టికను తయారు చేయుము. మీ పాఠశాలలో ఉన్న అన్ని తరగతులలో హాజరైన, హాజరు కాని విద్యార్థుల సంఖ్యను (నమూనాను) సేకరించి నమోదు చేయుము. ఒక నెలలో అధిక సంఖ్యలో హాజరుకాని విద్యార్థులు గల తరగతిని కనుగొనుము. దానికి గల కారణములను MS Word ను ఉపయోగించి ఒక పేరా పరిమాణములో వివరించుము.

సంప్రదింపు గ్రంథాలు

1. Chiang A.C. and K. Wainwright, Fundamental Methods of Mathematical Economics,Tata McGraw-Hill Education; Fourth edition (2013).
2. Dowling E.T, Introduction to Mathematical Economics, 2nd Edition, Schaum'sOutline Series, McGraw-Hill, New York, 2003(ETD).
3. Henderson, J. M. and R.E. Quandt (1980), Microeconomic Theory: A Mathematical Approach, McGraw Hill, New Delhi.
4. James Bradfield, Jeffrey Baldani, An Introduction to Mathematical Economics, Cengage Learning India Pvt Ltd (2008)
5. Koutsoyiannis.A Modern Microeconomics, Palgrave Macmillan; 2nd Revised edition (2003)
6. Mike Rosser, Basic Mathematics for Economists, Second Edition, Routledge Taylor& Francis London 2003.
7. *Mehta and Maddani, Mathematics* for *Economics, Sultan Chand and Sons 9th editions 2008*

https.pdfdrive.net/fundamental methods of mathematical economics.

https.researchgate.net/mathematical economics

పదకోశము (GLOSSARY)

Accelerator	వేగత్వరణం
Advertising elasticity of demand	ప్రకటనల వ్యాకోచ డిమాండు
Alternative uses	ప్రత్యామ్నాయ ప్రయోజనాలు
Annual plan	వార్షిక ప్రణాళిక
Act	చట్టం
Assumption	ప్రమేయాలు / ఊహలు
Average cost	సగటు (సరాసరి) వ్యయం
Average product	సగటు ఉత్పత్తి
Barter	వస్తు మార్పిడి
Behavioural Economics	మనో ప్రవర్తనా ఆర్థిక శాస్త్రము
Business	వాణిజ్యము / వ్యాపారము
Capability	సామర్థ్యం
Capital	మూలధనం (K)
Cardinal Utility Analysis	కార్డినల్ ప్రయోజన విశ్లేషణ
Cash Reserve Ratio (CRR)	నగదు నిల్వ నిష్పత్తి
Characteristics	లక్షణాలు / గుణములు
Child sex Ratio	6 సం।। నిండని పిల్లల లింగ నిష్పత్తి
Classical	సాంప్రదాయ
Coefficient	గుణకము
Colonial capitalism	వలస నాదం
Concealed unemployment, Disguised unemployment	ముసుగు వేసుకొన్న / దాచిన నిరుద్యోగం
Concentration	ఏకాగ్రత
Constant Returns to Scale	స్థిర ప్రతిఫలాలు
Consumer	వినియోగదారుడు
Consumer's Surplus	వినియోగదారుని మిగులు
Consumption	వినియోగము
Contraction of demand	డిమాండు సంకోచత్వం
Criticism	విమర్శలు
Crop insurance	పంటల భీమా
Cross elasticity of demand	క్రాస్ వ్యాకోచ డిమాండు
Crude Birth rate	జనన శాతము
Crude Death Rate	మరణ శాతము
Data /Statistics /information	దత్తాంశ / గణాంక / విషయసంగ్రహణము
Decentralization	వికేంద్రీకరణ
Decrease in demand	డిమాండు తగ్గుట
Deductive Method	నిగమన పద్ధతి
Definition	నిర్వచనం
Delicensing	లైసెన్సుల ఉపసంహరణ
Demand	గిరాకీ / డిమాండు

11th_Economics_Telugu_Medium_Glossary.indd 276 06-02-2023 15:59:14

Democracy	ప్రజాస్వామ్యం
Demographic dividend	జనాభా అంశాలు
Demonstration effect	ప్రదర్శనా ప్రభావం
Density of population	జనాభా సాంద్రత
Determinants	నిర్ధాయకాలు
Determinant	నిర్ణయాధికారి
Development Economics	ఆర్థిక అభివృద్ధి
Development	అభివృద్ధి
Differential calculus	అవకలన గణితము
Diminishing Returns to Scale	తరహాననుసరించి క్షీణించు ప్రతిఫలాలు
Diseconomies of Scale	తరహాలననుసరించి నష్టదాయకాలు
Disinvestment	పెట్టుబడుల ఉపసంహరణ
Dismal Science	చీకటి విజ్ఞానశాస్త్రము
Distribution	పంపిణీ
Division of labour	శ్రమ విభజన
Domain	దేశం / రాజ్యం / సంస్థానం
Dualism	ద్వందవాదం
Duopoly	ద్విదాధిపత్యం
Dynamic	చలనతత్వం
Economics	ఆర్థికశాస్త్రము
Economies of scale	ఆర్థిక ఆదాలు
Economy	ఆర్థికము
Elasticity of demand	వ్యాకోచ డిమాండు
Elasticity of Supply	వ్యాకోచ సరఫరా
Empowerment	సాధికారత
Enterprise	సంస్థ
Entrepreneurship	నిర్వహణ/ వ్యవసాపక లక్షణం
Entrepreneur	వ్యవస్థాపకుడు
Environmental Economics	పర్యావరణ అర్థశాస్త్రం
Equal- Marginal utility	సమోపాంత ప్రయోజనము
Equation	సమీకరణము
Equilibrium	సమతుల్యము
Ethical	నైతికమైన
Exchange	మార్పిడి
Expansion of demand	డిమాండు వ్యాకోచత్వం
Explicit cost	ప్రకటన వ్యయం
Export promotion zone	ఎగుమతుల ప్రేరణమండలి
Export	ఎగుమతి
External Diseconomies	బహిర్గత నష్టదాయకం
External Economies of Scale	బహిర్గత ఆర్థిక ఆదాలు
Factors of Production	ఉత్పత్తి కారకములు
Factors	కారకములు
Facts	వాస్తము
Famine	కరువు
Features	ప్రత్యేకాంశములో లక్షణములు
Finance Capital	ఆర్థిక మూలధనం
Financial Economics	ద్రవ్య అర్థశాస్త్రము

11th_Economics_Telugu_Medium_Glossary.indd 277 06-02-2023 15:59:14

Fiscal reforms	కోశ సంస్కరణ
Fixed cost	స్థిర వ్యయము
Floating cost	తేలెడి వ్యయం
Foreign Capital	విదేశీ మూలధనం
Frictional unemployment	సంగృష్ట నిరుద్యోగిత
Gender equality	లింగ సమానత్వము
General equilibrium	సాధారణ సమతుల్యము
Globalization	ప్రపంచీకరణ
Goods / Products/ Commodities / things	వస్తువులు / ఉత్పత్తులు / సరుకులు / వస్తువులు
Goods and Services Tax(GST)	వస్తువులు మరియు సేవా పన్ను
Gross sown Area	విత్తనములు చల్లిన మొత్త భూ వైశాల్యము
Government Spending	ప్రభుత్వ వ్యయము (ఖర్చులు)
Green revolution	హరిత విప్లవము
Gross National Happiness Index	స్థూల జాతీయ ఆనంద / సంతోష సూచిక
Gross state domestic Product	స్థూల రాష్ట్ర జాతీయ ఉత్పత్తి
Growth	పెరుగుదల
Health Economics	ఆరోగ్య ఆర్థిక శాస్త్రము
Human Development Index	మానవ అభివృద్ధి సూచిక
Human welfare	మానవ సంక్షేమం
Hypothesis	ఊహా / పరికల్పనలు రూపొందించుట
Imitation	అనుకరణ
Imperfect competition	అసంపూర్ణ పోటీ
Implicit cost	అప్రకటిత వ్యయం
Import	దిగుమతి
Income elasticity of demand	ఆదాయ వ్యాకోచ డిమాండు
Income	ఆదాయం
Increase in demand	డిమాండు అధికమగుట
Increasing Returns to Scale	పెరుగుతున్న ప్రతిఫలాలు
Index	సూచిక
Indicators	కనబరుచువారు / మార్గదర్శకులు
Indifference curve	ఉదాసీనత వక్రరేఖ
Indifference Map	ఉదాసీనత వక్రరేఖా పటం
Indifference schedule	ఉదాసీనత వక్రరేఖా పట్టిక
Inductive Method	ఆగమన పద్ధతి
Industrialization	పారిశ్రామీకరణ
Industrial Policy resolution	పారిశ్రామిక విధానతీర్మానము
Infant Mortality Rate (IMR)	శిశు మరణ రేటు
Innovation	నవకల్పనము
Integral calculus	సమాకలన గణితము
Interest rate	వడ్డీ (రేటు) శాతము
Internal Economies of Scale	అంతర్గత ఆర్థిక ఆదాలు
Investment	పెట్టుబడి
Invisible hand	అదృశ్యశక్తి
Involuntary unemployment	స్వచ్ఛంద నిరుద్యోగము
Iso- quants	సమోత్పత్తి రేఖలు
Labour	శ్రమ

11th_Economics_Telugu_Medium_Glossary.indd 278 06-02-2023 15:59:15

Land Tenure	భూస్వామ్యపద్ధతి
Land use pattern	భూమిని ఉపయోగించు పద్ధతి
Law of variable proportions	చర అనుపాతాల సిద్ధాంతము
Laws of Returns to Scale	తరహా అనుసరించి ప్రతిఫలాల సిద్ధాంతం
Liberalization	సరళీకరణము
Life Expectancy at Birth	ఆయుర్దాయ కాలం
Linear Equation	రేఖీయ సమీకరణం
Liquidity preference	ద్రవ్యత్వాభిరుచి
Literacy Ratio	అక్షరాస్యత నిష్పత్తి
Long – run	దీర్ఘకాలము
Macro – Economics	స్థూల అర్థశాస్త్రము
Mahalwari system	మహల్వారీ పద్ధతి
Management	యాజమాన్యం
Marginal cost	ఉపాంత వ్యయం
Marginal product	ఉపాంత ఉత్పత్తి
Marginal Rate of substitution	ఉపాంత ప్రత్యామ్నాయ రేటు
Marginal Rate of Technical Substitution	సాంకేతిక ప్రతిక్షేపణ యొక్క ఉపాంతరేటు
Marginal utility	ఉపాంత ప్రయోజనము
Market	సంత
Material wealth	వస్తుసంపద
Maternal Mortality Rate (MMR)	ప్రసూతికాలమరణ రేటు
Matrix / Matrices	మాత్రికలు
Merchant Capital	వాణిజ్య మూలధనం
Micro, small and medium Enterprises	సూక్ష్మ, చిన్న మరియు మీడియం / మాధ్యమిక సంస్థలు
Micro-Economics	సూక్ష్మ అర్థశాస్త్రము
Migration	వలస
Modern age	నవీనయుగం
Monetary Reforms	ద్రవ్య సంస్కరణలు
Money Cost	ద్రవ్య వ్యయము
Monopolistic competition	ఏకస్వామ్య పోటీ
Monopoly	ఏకస్వామ్యం
Morbidity Rate	అనారోగ్య శాతం
MRTP ACT	ఏకస్వామ్యమును నియంత్రించు చట్టం
Multiplier	గుణకం
National Income	జాతీయ ఆదాయం
Nationalization	జాతీయము చేయుట
Need	జీవించుటకు ప్రాథమిక అవసరములు
Neo – classical	నూతన సాంప్రదాయ పద్ధతి
Net sown Area	విత్తనములు చల్లిన నికర భూ వైశాల్యము
NITI Aayog	జాతీయ పరివర్తన సంస్థ
Nominal income/Money income	నామమాత్రపు ఆదాయం / ద్రవ్య ఆదాయం
Non renewable Energy sources	పునరుత్పత్తి చేయుటకు వీలుకాని శక్తి వనరులు
Normative Science	నిర్ణయాత్మక శాస్త్రం
Oligopoly	పరిమిత స్వామ్యం
Opportunity cost	అవకాశ వ్యయం
Organisation	సంస్థ / వ్యవస్థాపన
Particular / partial equilibrium	ప్రత్యేక / పాక్షిక సమతుల్యం

11th_Economics_Telugu_Medium_Glossary.indd 279 06-02-2023 15:59:15

Per capita income	తలసరి ఆదాయం
Perfect Competition	సంపూర్ణ పోటీ
Physical quality of life index	భౌతిక నాణ్యత జీవన సూచిక
Plan Holiday	ప్రణాళిక సెలవు
Point of inflexion / point of inflection	స్వర వైవిధ్య బిందువు / విభక్త వైవిధ్య బిందువు
Political Economy	రాజకీయ అర్థశాస్త్రము
Positive Science	నిశ్చయాత్మక శాస్త్రము
Poverty	పేదరికం
Price determination	ధర నిర్ణయం
Price discrimination	ధర వివక్షణ
Price Elasticity of demand	ధర వ్యాకోచ డిమాండు
Price line	ధర రేఖ
Prime cost	ప్రాథమిక వ్యయం
Privatization	ప్రైవేటీకరణ
Producer's Equilibrium	ఉత్పత్తిదారుల సమితాస్థితి
Producer's Surplus	ఉత్పత్తిదారుల మిగులు
Production Possibility curve	ఉత్పత్తి అవకాశ రేఖ
Production Possibility Frontier	ఉత్పత్తి అవకాశ సరిహద్దు రేఖ
Production Possibility Schedule	ఉత్పత్తి అవకాశ పట్టిక
Production	ఉత్పత్తి
Public Economics	ప్రభుత్వ ఆర్థిక శాస్త్రం
Public Finance	ప్రభుత్వ విత్తము
Public sector enterprises	ప్రభుత్వ రంగ సంస్థలు
Quasi – rent	కృత్రిమ భాటకం
Quotation	ధరల పట్టిక
Rational	హేతుబద్ధమైన
Real Cost	వాస్తవ వ్యయం
Real income	వాస్తవ ఆదాయము
Rectangular Hyperbola	అతిపరావలయం / ఆర్థ జల్లెడ పరావలయం
Redeemable Energy	పునరుత్పత్తి చేయగల శక్తి వనరులు
Regional development	ప్రాంతీయ అభివృద్ధి
Rent	భాటకం / అద్దె
Repo rate Repurchase Rate	కేంద్ర బ్యాంకుల నుండి వాణిజ్య బ్యాంకులు పొందే స్వల్పకాలిక వడ్డీరేటు
Reserve Requirements	అవసరపు నిల్వలు
Resources	వనరులు
Revenue	రాబడి
Reverse Repo Rate (RRR)	రాబడి వాణిజ్య బ్యాంకులు కేంద్ర బ్యాంకు వద్ద ఉన్న స్వల్పకాలిక డిపాజిట్లకు కేంద్ర బ్యాంకు ఇచ్చు వడ్డీరేటు
Risk bearing	నష్టాన్ని భరించుట
Risk	నష్టం / ధైర్యంగా ఎదుర్కొనుట
Rolling Plan	నితంతర ప్రణాళిక (1978–79వ సం॥ మాత్రం అమలులో ఉండెను)
Ryotwari system	రైత్వారీ పద్ధతి
Savings	పొదుపు
Scale	ఆదాలు
Scarcity	కొరత
Scope	పరిధి

11th_Economics_Telugu_Medium_Glossary.indd 280 06-02-2023 15:59:15

Secularism	లౌకికవాదం
Self – Help Groups	స్వీయ సహాయ సంఘాలు
Services	సేవలు
Sex ratio	లింగ నిష్పత్తి
Shift in demand curve	డిమాండు రేఖ కదలిక
Short –run	స్వల్పకాలం
Skewed distribution	అసమాన పంపిణీ
Slope	వాలు
Social Cost	సాంఘిక వ్యయం
Social Infrastructure	సాంఘిక మౌలిక సదుపాయాలు
Social justice	సాంఘిక న్యాయం
Special Economic Zone	ప్రత్యేక ఆర్థిక మండలి
Static equilibrium	స్థిరమైన సమతుల్యం
Statutory Liquidity Ratio(SLR)	చట్టబద్ధమైన ద్రవ్యత్వాభిరుచి నిష్పత్తి
Structural unemployment	వృత్తిపర నిరుద్యోగం
Sunk cost	మునిగెడి వ్యయం
Super Multiplier	సూపర్ గుణకము
Supply	సరఫరా
Tangible	ప్రత్యక్షమైన
Tax	పన్ను
Theories	సిద్ధాంతములు
Total cost	మొత్త వ్యయము
Total product	మొత్త ఉత్పత్తి
Trade /international trade	వాణిజ్యం / అంతర్జాతీయ వాణిజ్యం
Uncertainty	అస్థిరత్వము
Urbanisation	పట్టణీకరణ
Utility	ప్రయోజనము
Util	పరిమాణం / యూనిట్
Values	విలువలు / మధింపు వేయుట
Value	విలువ
Variable cost	చరవ్యయం
Variable	చలనము
Voluntary unemployment	స్వచ్ఛంద నిరుద్యోగం
Wants	కోరికలు
Y intercept	Y అక్షాన్ని ఖండించు చోటు
Zamindari system	జమిందారీ పద్ధతి

11th_Economics_Telugu_Medium_Glossary.indd 281 06-02-2023 15:59:15

Higher Secondary - Class XI - Economics
List of Reviewers & Translators
TELUGU MEDIUM

Academic Coordinator

Dr. M.Ethirajulu,
Senior Lecturer,
SCERT,
Chennai-6.

Reviewers

K. Harinathan,
P.G.T. (Economics),
G.H.S.S. Uthokottai,
Thiruvallur District

K. Penchil rao
P.G.T. (Economics),
Chennai Girls Higher Scecondary School
Rottler Street, Chennai

T. Gangulappa,
P.G.T. (Economics`),
G.H.S.S. Pallipattu,
Thiruvallur District

V. Iyyappa,
S.G.T.
PUP School, Medimuthukota,
Denkanikota,
Krishnagiri District.

Translators

B. Leelavathy
P.G.T. (Economics),
Dr R.K.B. G.H.S.S, Thiruthani,
Thiruvallur District

K. Jayanthi,
P.G.T. (Economics),
G.H.S.S. K.G. Kandigai,
Thiruvallur District

P. Natarajan
P.G.T. (Economics),
G.H.S.S. K.G. Podatturpet,
Thiruvallur District

Proof Work

V.V. Neeraja,
B.T. Assistant (Social Science)
C.H.S, Nammalwarpet,
Chennai-12.

P. Thulasiram,
B.T. Assistant (Telugu)
P.G.H.S.S, Egmore,
Chennai-08

D. Nagalakshmi,
S.G. Assistant
C.M.S, V.K Pillai Street,
Choolai, Chennai-112.

ICT

D. Vasuraj
P.G.T. & H.O.D., (Maths),
KRM Public School, Chennai.

EMIS Technology Team

R.M. Satheesh
State Coordinator Technical,
TN EMIS, Samagra Shiksha.

K.P. Sathya Narayana
IT Consultant,
TN EMIS, Samagra Shikaha.

R. Arun Maruthi Selvan
Technical Project Consultant,
TN EMIS, Samagra Shiksha.

Wrapper Design

Kathir Arumugam

In-House QC

Ashok kumar S
Danny A
Santhosh S
Balasubramani R
Prasanth C

Co-ordinator

Ramesh Munisamy

This book has been printed on 80 G.S.M.
Elegant Maplitho paper.

Printed by offset at:

11th_Economics_Telugu_Medium_Glossary.indd 282 06-02-2023 15:59:15